Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

B3

శ్రీ

భాగవతసారము.

ఇది

మతత్రయ భగవద్గీతోపన్యాస విద్వాన్

శ్రీమాన్ శతావధాని పండిట్

టి. లక్ష్మణాచార్యుల వారి

యుపన్యాసముల సంగ్రహ

సహితము,

శశిలేఖా పత్రికాధిపతియు, వాల్మీకి రత్నములను గ్రంథకర్తయు

శ్రీవాల్మీకి రామాయణ వ్యాఖ్యాతయు నగు

గట్టుపల్లి - శేషాచార్యులచే

చెన్నపురి

శశిలేఖా ముద్రాక్షరశాలలో

ముద్రింపఁబడి ప్రకటింపఁబడినది.

1914

కాపిరైట్ రిజిస్టర్డు.

దేశము, (...
ములను వినునట్టి భాగ్య...
వ్రాసి యుంచుకొని, మను...
మణుల ప్రోత్సాహముద్వార...
నేర్పాటు చేయబడినది.

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

పీ ఠి క.

అఖిల పురాణాగమేతిహాస కథార్థ స్మృతియుతులును, విచిత్రశతావధానులును, మతత్రయ భగవద్గీతోపన్యాసకులును, నగు శ్రీమాన్ పండిట్. టి. లక్ష్మణాచార్యుల వారి గీతోపన్యాసములను విని వానినుండి కొన్ని యంశములు వ్రాసియుంచుకొని, మును ముందుగ నీయంశములను శశిలేఖాపత్రికలోను, పిదప తెనుగు అరవ భాషలలో గ్రంథ రూపముగను ముద్రించబడినవి కదా.

మరియు శ్రీపండితులవారు 1914 సం॥ మేనెలనుండి ఒక సం॥ చెన్నపురి హిందూ థియొలాజికల్ పాఠశాలలో గూడుచుండు శ్రీభగవద్గుణామృతవర్షిణి సభలో పురాణ రత్నమనంబరగు శ్రీభాగవతమును యీదిగువ నుదహరించిన రీతిగ 42 కాలక్షేపములుగ నుపన్యసించిరి. అనగా,

శ్రీభాగవతావతారము, పరీక్షిన్మహా రాజచరిత్రము, ప్రపంచసృష్టి, (వరాహావతారము, హిరణ్యాక్షవధము,) (కపిలావతారము, కపిలదేవహూతి సంవాదము,) దక్షాధ్వర విధ్వంసనము, ధ్రువచరిత్రము, దక్షప్రచేతస్వరజననము, ఋషభావతారము, అజామిళో పాఖ్యానము, వృత్రాసురవధము, (శ్రీనృసింహావతారము, ప్రహ్లాదచరిత్రము,) త్రిపురా సుర సంహారము, గజేంద్రమోక్షము, (కూర్మావతారము,సముద్రమథనము),(మోహినీ అవ తారము, అమృతదానము,) (వామనావతారము,బలిచక్రవర్తిఉపాఖ్యానము),(మత్స్యా వతారము, సత్యవ్రతరాజచరిత్రము,) అంబరీష ఉపాఖ్యానము, మాన్ధాతరాజచరిత్రము, హరిశ్చంద్రోపాఖ్యానము, (సౌదాసరాజచరిత్రము, శ్రీరామావతారము),(గాధిరాజచరిత్రము, పరశురామావతారము,) (వసుదేవరాజ జననము, శ్రీకృష్ణావతారము, బలరామావ తారము), శ్రీకృష్ణజననము, యమళార్జునభంగము, వత్సాపహారము, కాళియమర్దనము, రాసక్రీడ, అక్రూరాగమనము, కంసవధము, శ్రీకృష్ణబలరాముల ఉపనయనము, విద్యా భ్యాసము, రుక్మిణీకల్యాణము, సత్యభామాదిపరిణయము, నరకాసురవధము, ఉషాకల్యా ణము, శిశుపాలవధము, శ్రీకృష్ణ బలరాముల మహిమను, కుచేలోపాఖ్యానము,ఉద్ధవోప దేశము, (కలివైభవము, కల్కిఅవతారము,) మార్కండేయచరిత్రము, ఈ42 కాలక్షేప ములను వినునట్టి భాగ్యము సహా నాకు లభించినందున, వీనినుండియు కొన్ని అంశములను వ్రాసి యుంచుకొని, మునుముందుగ శశిలేఖాపత్రికలో ముద్రించి, పదంపడి, నాసోదరీ మణుల ప్రోత్సాహముద్వారా వీని నన్నిటిని నేర్చి కూర్చి యీ చిన్నగ్రంథముగ నేర్పాటు చేయబడినది.

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

శ్రీభాగవతము పురాణరాజమనందగును. దీనిలో శ్రీమహావిష్ణువుయొక్క అవతారములు, ఆతని ఉపదేశములు, అతడు ఆయాఘట్టములలో జరిగించిన అద్భుతవ్యాపారములు మిగుల బాగుగ విశదీకరింపబడియున్నవి. మరణము ఆసన్నమైయుండు పరీక్షిత్తుకు మోక్షసామ్రాజ్యము లభించుటకై శ్రీవిష్ణుదేవునిచరిత్రమును శుకమహర్షి ఆరాజునకు దెలిపి, ఆతని కడతేర్చెను. కనుక ముముక్షువులకు భాగవతమునకంటె తారకమైన సత్గ్రంథము యింకొకటిలేదని బాగుగ చెప్పవచ్చును

ఆంధ్రభాగవతములో నొకఘట్టములో పరమ భాగవతోత్తముడగు బమ్మెర-పోతనామాత్యుడు యిటుల వ్రాసియున్నాడు.

క॥ చిత్రంబులు త్రైలోక్య ప
విత్రంబులు భవలతా లవిత్రంబులు స
న్మిత్రంబులు మునిజనవన
చైత్రంబులు విష్ణుదేవు చారిత్రంబుల్.

ఈపద్యములో వ్రాయబడిన యొక్కొక్క అక్షరము నిజమని చెప్పవచ్చును. భాగవతములో శ్రీవిష్ణుమూర్తి ఆయాయవతారములనెత్తి దుష్టరక్షణ శిష్టపరిపాలన చేసిన విధము, అందులోను శ్రీకృష్ణుడుగ అవతరించి యొనర్చిన అద్భుతచర్యలు విశేషముగను విపులముగను వర్ణింపబడినవి. కనుకనే యీ 42 ఉపన్యాసములలో 16 ఉపన్యాసములు శ్రీకృష్ణుని చరిత్రములోనే నిండియున్నవి.

శ్రీఆచార్యులవారి యుపన్యాసములు అనేకవిధములలో అతివిచిత్రములుగ నుండుట వానివినినవారికి విశదముకదా. అట్టి యుపన్యాసములనుండి కొన్ని అంశములను వ్రాసియుంచుకొని, వానినొక పుస్తకముగ నేర్పరచి ముద్రించుట గొప్ప సాహసమని నాకు విశదముగనే యున్నది. అయిన నేమి. మహాపండితులగు పురుషపుంగవులకని యిది యేర్పడలేదు. నావంటి మితజ్ఞురాండ్రగు నాసోదరీమణుల కిది కొంతవరకు ఉపకరించునని నమ్మెదను. శ్రీభగవద్గీత పీఠికలో నిటుల వ్రాసియుంటిని— దీనిలో లోపములుండినచో నవి నావేయనియు, గుణమేదేని యుండినచో అది శ్రీమాన్ పండితులవారిదేనియు నీగ్రంథమును జదివినవారు గ్రహించవలయును, ఈ మాటలను మరియు సంస్మరించవలయునని పాఠకులను ప్రార్థించుచుండు,

భక్తాంఘ్రిరేణువు,
గట్టుపల్లి- నరసమ్మ.

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.



శ్రీమాన్ - పండిట్ టి. లక్ష్మణాచార్యులవారు.

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

శ్రీమాన్ పండిట్ శతావధాని
తిరువాది - లక్ష్మణాచార్యులవారి జీవితచరిత్ర సంగ్రహము.

తలిదండ్రులు, జననము.

దాదాపుగ ౨౦ సం॥లనుండి చెన్నపురిలో భగవద్గీత, రామాయణము, భాగవతము, భారతము, హరివంశము యిత్యాది గ్రంథములను నుపన్యసించుచు, భగవత్కథాకాలక్షేపములు సలుపుచు, మహాజనులకు నీతి మత వేదాంతోపదేశము చేయుచుండు శ్రీమాన్ శతావధాని పండిట్ తిరువాది లక్ష్మణాచార్యులవారు నళసం॥ జ్యేష్ఠమాసములో తంజావూరు సమీపమున కావేరితీరమున శ్రీపంచనదీక్షేత్రమను తిరువాదిలో జన్మించిరి. సకలపురాణ శాస్త్రపారీణులగు శ్రీకృష్ణాచార్యులు వీరితండ్రి. వీరితల్లిపేరు భాగీరథమ్మ. ఆమె పరమసాధ్వి. స్త్రీలకు గ్రంథములలోఁ దెలుపఁబడిన సద్గుణసంపద యంతయు

ఉపనయనము, వివాహము, విద్యాభ్యాసము.

నీమెయందు మూర్తీభవించి యుండెను. శ్రీపండితులకు తిరుపతిలో శ్రీవేంకటేశ్వరుని సన్నిధిలో ౭ వ సం॥లో నుపనయనము, ౯ వ సం॥లో వివాహము జరిగినవి. వివాహమైన ౬ నెలలకు వీరికి మాతృవియోగము సంభవించినది. మధ్వులలో సాధారణముగ శాస్త్రాభ్యాసము వాడుక. వేదాధ్యయనము సకృతు. వీరివంశమున నుపాధ్యాయవృత్తి కలదు. ఈవృత్తికి నుపయుక్తమైన మంత్రభాగము వీరికి నేర్పి, కావ్యాదులను జదివించుటకు వీరితండ్రిగారు ప్రారంభించిరి. వీరియన్నగారు గొప్పపండితులుగనుండిరి. మన పండితులకు వేదాభ్యాసము రాదనియు, సాధారణముగ మధ్వులకు వేదాభ్యాసము పట్టదనియు, వీరియన్నగారు వీరితండ్రికిఁ దెలిపి, మనపండితులను కావ్యాభ్యాసమునకే తీసికొనిపోయిరి. ఉపాధ్యాయవృత్తికి వలసిన మంత్రములు మనపండితులకు బాగుగ వచ్చినం

వేదాధ్యయనము.

దున, వీరియుపాధ్యాయులు వీరికి వేదాధ్యయనము బాగుగవలవడుననియుఁ, గనుక నిలుపక, వీరికధ్యయనము చెప్పించవలయుననియు వీరితండ్రికిఁ దెలిపిరి. ఈయుపాధ్యాయులకు వీరికి వేదము పూర్తిగఁ జెప్పుటకు యోగ్యతలేకుండెను. వీరితండ్రికిని నన్నకును శాస్త్రపరిచయమేకాని అధ్యయనము తెలియకుండెను. ఇటులుండఁగా, నొక అయ్యవ్రాహ్మణుఁ డాయూరికి సబ్ మేజస్ట్రేటుగ వచ్చిరి. ఇతనితమ్ముఁడు వేదములో నిపుణుఁడు. ఘనాంతము నేర్చినవాఁడు. ఇతఁ డన్నతోడ నీయూరికివచ్చి చేరిరి. మన పండితులవారి తండ్రిగారి యభిప్రాయమునకుఁ దగినటుల వీరి కధ్యయనము చెప్పుటకు హఠాత్తుగ నుపాధ్యాయుఁడు లభించెను. ఈసబ్ మేజస్ట్రేటు తమ్ముఁడు ముత్తుఘనపాఠి ఈగ్రామములో నుండువారి కధ్యయనము చెప్పుటకుఁ గోరియుండిరి. ఈసంగతివిని ౧౫౦ మంది యధ్యయనము చేయుటకు వచ్చిచేరిరి. ఆఱుమాసము లధ్యయనము కొల్లలుగ జరుగుచుండినను, మనపండితులను వీరితండ్రి యచటికిఁ బంపక నేపోయిరి. పిదప, వీరితండ్రి

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

వీరి ధారణాశక్తి.

గారు వీరిని నీవేదపాఠశాలలోఁజేర్చిరి. ఒకరాత్రిసుమారు ౩౪ గంటలకు ఉపాధ్యాయులు సంతచెప్పుచుండఁగాఁ, బైవాక్యము వారికి స్ఫురింపకపోయెను చీకటిలో గ్రంథమును జూచుటకు వీలుపడక యుపాధ్యాయులు చింతించుచుండగా, మన పండితులవారు ౫, ౬ సార్లే సంత చెప్పుకొనినవారై యుండియు, ఉపాధ్యాయులకు స్ఫురించని 'ప్రాణా వై ధవిత్రాణి' అనువాక్యమును నెత్తియిచ్చిరి. ఇందు కుపాధ్యాయులు మిగులసంతోషించి యాచీకటిలో వచ్చి మనపండితులవారిని గౌగిలించుకొని యానందబాష్పములు విడిచి, వీరి ధారణాశక్తికి మిగుల నాశ్చర్యపడిరి. ఈవాక్యము మనపండితులు చెప్పినపుడు వీరి తండ్రి యచటనేయుండిరి. అపు డుపాధ్యాయులు సంతోషించి, మనపండితులకు,౧౪సం

ప్రత్యేకముగ అధ్యయనము చెప్పుట.

మందిలో విద్యచెప్పుట తగదని, వీరిని వారియింటికిఁ బిలుచుకొనిపోయి ప్రత్యేకముగ నధ్యయనము చెప్పి, వీరి జన్మాంతర సంస్కారమువల్ల ౨, ౫ సంతలకే యీగొప్పవిద్య లభించుచున్నదనియు, నీయధ్యయనము నిమిత్తమాత్రమనియుఁ జెప్పిరి. ౧౪సం॥లలోనే ర్చుకొనవలసిన ఘనాంతవిద్య ౩౪సం॥లలోనఁగా వీరి ౮,౧౦,౧౧,౧౪సం॥లలో వీరికి సంపూర్ణముగ లభించినది. అనఁగా౧౪సం॥లకు వీరికిఘనాంతాధ్యయనము సంపూర్ణముగ లభించినది. ఆకాలములో మధ్యార్జునక్షేత్రములో రాజఘనపాఠియను గొప్పపండితులుండిరి. వీరు ఘనపాఠులకు రాజనందగియుండిరి. వీరివంటిఘనపాఠి బ్రహ్మసృష్టిలో నే లేదనవచ్చును. వీరుపుదుకోటసంస్థానములో నవరాత్రిసభలో వేదవిద్యాపరీక్షకులుగ నుండిరి. వీరు పుదుకోటకుఁబోవుచుఁ దిరువాదికి వచ్చిరి. మనపండితులతండ్రిగారు వీరిని నాగొప్పపండితునివద్దకుఁ బిలుచుకొనిపోయిరి. ఈగొప్పపండితులు మనలక్ష్మణాచార్యులవారిని వేదములోఁ బరీక్షించిరి. ఈరాజఘనపాఠితల్లి మీనాంబగారు, మైసూరిలో నాస్థానపండితులుగను మహాపండితులుగనునుండిన రామశేషశాస్త్రిలవారి కూతురు. అధ్యయనములో వీరికిఁ గల పాండిత్యము అద్వితీయము. వీరికూతురగుటంజేసి యీమీనాంబగారికి గొప్పగ వేద

గొప్పఘనపాఠి వీరినిమెచ్చుకొనుట.

ములో శ్రుతపాండిత్యము లభించియుండెను ఈ మెపుత్రుఁడైనరాజఘనపాఠి మనలక్ష్మణాచార్యుల పాండిత్యమునకు మిగుల సంతోషించి వారితల్లిని బిలిచి యిటు లనిరి — "అమ్మా ప్రపంచములో నాకొడుకుకు సమానుండగు ఘనపాఠి లేఁడని గర్వపడుచునుంటివే. అగర్వమునకు నేఁడిచట భంగము గలిగినది" అనిచెప్పిరి. ఈమాట విని మీనాంబగారు మిగుల సంతోషించి మన పసిలక్ష్మణాచార్యులవారిని గౌగిలించుకొని సంతోషించి దీవించిరి. రాజఘనపాఠి మనపండితులను పుదుకోటసభకుఁ బిలుచుకొనిపోవుటకుఁ గోరికిం పరమబాల్యుఁ డగుటచేత రాజదృష్టి తగులునని భయపడి, పైసం॥లోఁ బంపున

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

టుల వీరితండ్రి రాజఘనపాఠికి సమాధానము చెప్పిపంపిరి మఱుసటి సం॥లో నవఁగా, ప్రజోత్పత్తి సం॥లో రాజఘనపాఠిగారు వచ్చి మన వసీయాచార్యులవారిని పుదుకోట సభకుఁ బిలుచుకొనిపోయిరి. పుదుకోటలో వచ్చినపండితులను నర్ధగంట, పావుగంట పరీక్షించుట వాడుకయైనను, మన లక్ష్మణాచార్యులను నాలుదినములు పరీక్షించిరి. ఈపరీక్షలో నొకసంగతిలోనైనను దప్పక బదులుచెప్పిరి ఈపరీక్షకు చెంగల్పట్టు జిల్లాలో పుళ్ళపాకం-వెంకటాచార్యులను ౨౦సం॥ల గొప్పఘనపాఠియు వచ్చియుండిరి ఈపుదుకోటలో దానాధికారి, మఱికొందఱు పండితులు శ్రీవైష్ణవులగుటచేత నీవేంకటాచార్యలవారిని మిగుల మెచ్చుకొని వీరికే గొప్పగ మర్యాదచేయుటకు యత్నించిరి పిదప, రాజఘనపాఠి పరీక్ష జరిపినపు డీయాచార్యులవారు ఒకసంగతిలోఁ దప్పిపోయిరి. ఆఱుసార్లు అవకాశమిచ్చినను బదులుచెప్పలేకపోయిరి ఇటుల వీరు తప్పినసంగతిని మనపండి

పుదుకోట సంస్థానములో గొప్పగౌరవము.

తులవా రనాయాసముగఁ దెలిపిరి అపుడు రాజఘనపాఠి వారి ౩వ స్థానమును మనపండితుల కిచ్చిరి. వారు నాలవవారైరి. ఇందు కందఱు సంతోషించిరి. అయితే, తుదకుసంభావన నిచ్చుటలో నీవేంకటాచార్యులకును మన లక్ష్మణాచార్యులకును సరిసమానముగ బహుమానమిచ్చిరి. పుదుకోటరాజు దినదినము సభలోజరిగిన విశేషముల నతనిభార్యకుఁ దెలుపుచుండెను కడపటిదినము, రాజఘనపాఠికంటె గొప్పవాఁ డనిపించుకొనిన యీ మనబాలపండితుని కేమిబహుమాన మిచ్చిరని రాజుభార్య రాజు నడిగిరి. అందఱికివలెనే

రాజు, రాణి వీరిని గౌరవించుట.

బహుమాన మిచ్చినటుల రాజు చెప్పఁగా, రాణిగారు చింతించి మన లక్ష్మణాచార్యులను పిలిపించుకొని వీరికి తోడా శాలువలు వస్త్రములు హెచ్చుగ బహుమానమిచ్చిరి. ఈ తోడాను రాజు, రాణి యిద్దరు పట్టుకొని మనయాచార్యులచేతికి వేసిరి. పిదప రాణి "నీకుఁ దల్లియున్నారా?" యని యడిగిరి. ఆదినములకు మనయాచార్యులవారికిఁ దల్లి కాలముచేసియుండియు నీసంగతి తెలుపుట కాలస్యము చేసిరి. ఇట్టియాలస్యమునకుఁ గారణమేమని రాణిగా రడుగగా శ్రీలక్ష్మణాచార్యులవా రిటులనిరి. "నన్ను గనినతల్లి కాలముచేసినను, బోషించుతల్లి మీ రుండఁగాఁ దల్లిలేదని చెప్పుటకు నోరాడదే" దని బదులు చెప్పిరి. ఇటుల చమత్కారముగ బదులుచెప్పినందుకు రాణిగారు మనబాలపండితులను మిగుల మెచ్చుకొనిరి. అదిమొదలు వీరి కీయాస్థానములో ప్రతిసం॥బహుమానము

శాస్త్రాభ్యాసము.

జరుగుచుండెను. పిదప కావ్య, చంపు, నాటకములు, వ్యాకరణము, తర్కము, వేదాంతము ఆయావిషయములను బాగుగ నేర్చినపండితులవద్ద వీరు బాగుగ నేర్చుకొనిరి. ఈరీతిగ వీరి విద్యాభ్యాసము ౨౧ సం॥ల వయసులో ముగిసినది. ఘనాంతము నేర్చిన పిదప, నితడు

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

యుపదేశములేక, వారిబుద్ధికుశలతను నుపయోగించి వేదలక్షణమును నేర్చుకొనిరి వీరికి ౨౩వ సం॥మగు ప్రమాది సం॥లో చెన్నపురి వేదవేదాంతవర్ధనిసభవారు వీరిని వేదము వ్యాకరణము, అలంకారశాస్త్రములం బరీక్షకులుగ నేమించిరి.అపుడీసభలో వీరిని బండితులు పరీక్షించి, వీరికి పుదుకోటవా రిచ్చిన తోడాలో నవరత్నములు పొదిగిన వీరఘం

వేదవేదాంతవర్ధనిసభ వీరిని గౌరవించుట.

టామణిని జేర్చి బహుమానమిచ్చిరి. ఈసభలో సర్. టి ముత్తుస్వామిఅయ్యరు, మె పి. చెంచలరావు, మె. టి. వెంకాస్వామిరావు మొదలగు గొప్పవా రనేకులుండిరి. ఈసభకు వచ్చుటకుమునుపు వీరికి వేదములో వర్ణక్రమ మనుభాగము తెలియకుండెను. మాయవరములో నొకండు మాలతీమాధవనాటకమును దెచ్చి పాఠము చెప్పవలయునని కోరిరి. ఈ పుస్తకమును విప్పిచూడఁగాఁ, గడపట దీనిలో మన యాచార్యులకు వలసిన వేదవర్ణక్రమము సమగ్రముగ వ్రాయఁబడియుండెను. దీని వీరుపుచ్చుకొని,యొకవారములోఁ గంఠపాఠము చేసి, వేదవేదాంతసభకువచ్చి, ౨౦ మంది పండితులకు బదులు చెప్పి, వారిని మెప్పించిరి. ఈవేదవర్ణక్రమపుస్తకమును నీశ్వరుఁడే యిప్పించి మన పండితులకు సహాయముచేసెరని చెప్పవచ్చును

తంజావూరు సభలో మర్యాద.

ఆసమయములోనే, తంజావూరులోజరిగిన స్కాంధషష్టి పండితసభలో నలంకారములోను, వేదములోను, బరీక్షకులుగ శ్రీవారు నేమింపబడిరి అళిశూరు-సింగరాచార్యులను శ్రీవైష్ణవఘనపాఠి ఈసభకువచ్చిరి ఇతఁడువృద్ధుగనుండుటచేత,యువానుఁడగు మన యాచార్యులితని బరీక్షించుట తగదని యచటి వైష్ణవులు వివాదమేర్పఱచిరి తంజావూరురాజుగా రందుకు సమ్మతించక, యువానుఁడైనను బరీక్షకుడు వయసుచెల్లిన విద్యార్థిని బరీక్షించవచ్చునని తీర్మానించిరి. వీరికి ఘనాంతము మాత్రమే వచ్చుననియు, వర్ణక్రమము తెలియదనియు, వీరివర్ణక్రమము అంగీకరించుటకు వీలుపడదనియు లక్ష్మణాచార్యులనిరి. అపు డాసభలోనుండిన యయ్యంగార్లు కుట్రచేసి యీయయ్యంగారికి వర్ణక్రమమువచ్చుననియు, లక్ష్మణాచార్యులకే వర్ణక్రమము తెలియదనియు, రాజుగారికిఁ దెలిపిరి. కనుక, పండితులందఱుచేరి మనయాచార్యులవారిని వేదములోఁబరీక్షించిరి. అందటికిని వీరు సమాధానము చెప్పి మెప్పించిరి. పిదప, నాసింగరాచార్యులవారికి వర్ణక్రమమే తెలియదని శ్రీవైష్ణవపండితులే తీర్మానించి మన లక్ష్మణాచార్యుల పాండిత్యమును మెచ్చుకొనిరి. వేదరహస్యము మనలక్ష్మణాచార్యులకువలె నింకొకరికి బోధపడలేదనియా పండితులు మనయాచార్యులవారికి సర్టిఫికేట్ వ్రాసియిచ్చిరి సభాధ్యక్షులు వర్ణక్రమదర్పణమనుజూడకయే యీసభకువచ్చిన సింగరాచార్యులవారినిఖండించిరి.ఈసింగరాచార్యులు రాజసభలో వేదములో నష్టావధానము చేయునటులచెప్పిరి. ఈసంగతిని రాజు మనసం

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

డితులను నడుగఁగా, మొత్తముమీద శతావధానము చేయునటుల చెప్పిరి. అంతట యీ

శతావధానములు చేయుట.

ప్రశంస నిలిచిపోయినది పిమ్మట, మనపండితులవారు తిరువాదిలో నూర్గురిని నేర్పఱచుకొని శతావధానము చేయుట నుపక్రమించిరి. ఇది తప్పక జరిగినది పిదప, కుంభకోణములో రాయిబహదర్ టి గోపాలరావుగారు బి. ఎ, అగ్రాసనాధిపతిగ నుండు సభలోను, తిరువాదిలో స్వామిసన్నిధిలో గొప్పవిద్వత్సభలోను శ్రీలక్ష్మణాచార్యులవారు శతావధానము చేసిరి. ఈ రెండుసభలవారు శ్రీపండితులవారికి గొప్పసన్మానము యోగ్యతా

శ్రీవానమామలస్వామి వీరిని గౌరవించుట

పత్రికలిచ్చిరి. ఇంకొక సంǁలో మనయాచార్యులవారు తిరువల్లిక్కేణి వేదవేదాంతసభకు బరీక్షకులుగ వచ్చిరి అప్పుడు తంజావూరులో భంగపడిన అ. సింగరాచార్యులవారువచ్చి వేదవర్ణక్రమములో తనపక్కి సరి యని లక్ష్మణాచార్యులపక్కి సరి కాదని వివాదము నేర్పఱచెను. అపు డీసభకు ప్రెసిడెంటుగ నుండిన బాంకి పెద్ద సింగరాచార్యులవారా యాచార్యులను, మనపండితులను, నపుడు తిరువల్లిక్కేణికి వచ్చియుండిన యధ్యయనవేత్తలను, వానమామలస్వామిసన్నిధికిఁ బిలుచుకొనిపోయిరి. ఈస్వామివారు వీరిద్దరిని నీవేదవర్ణక్రమములో మూడుదినములు పరీక్షించి. ఆ సింగరాచార్యులవారి కీవర్ణక్రమపద్ధతే తెలియదని పరిష్కారముగ, జెప్పి, మనయాచార్యులవారిని మిగుల శ్లాఘించిరి అప్పుడే,

మూఁడవసారి శతావధానము చేయుట

తిరువల్లిక్కేణిలో దవనోత్సవ బంగళాలో దివాన్ బహదర్ రఘునాధరావుగారియగ్రాసనాధిపత్యముక్రింద మన లక్ష్మణాచార్యులవారతి విచిత్రముగ శతావధానము జరిపిరి. ఇందుకు మెచ్చి యీసభవారు రు. ౧౦౦౦ లు, నవరత్నములతోడాలు, బహుమానమిచ్చిరి. ఈశతావధాన ప్రక్రియ, రయిల్వేస్టేషనులో టిక్కెట్ మేస్టర్ ఆయా అరనుండి ఆయాయూరి టికెట్ అనాయాసముగ నెత్తియిచ్చునటుల నుండినదని దివాన్ బహదర్ రఘునాధరావుగారు ఉపన్యసించిరి.

స్త్రీపునర్వివాహ ఖండనము.

ఒకసారి, ఉత్తరాదిమఠము స్వామి, పునర్వివాహ మశాస్త్రీయమని స్థాపించుటకు చెన్నపురికి వచ్చి రెండువేల విద్వాంసులసభను గూర్చిరి. ఈసభలో నీవాదము విశేషముగ జరిగినది. ఒకనాఁ డేపండితు లేమిచెప్పిరని విచారించవలసినపుడు మనయాచార్యులవారు ౨౦, ౩౦. మంది పండితులు రెండు, మూడుదినములు చేసిన యుపన్యాసములను

ఉత్తరాదిమఠము స్వామి వీరిని గౌరవించుట.

పూసగుచ్చినటుల ౨ గంటలలోఁ దెలిపిరి. ఇందుకుస్వాములవారు మిగుల సంతోషించి యీ సభను జరుపుటలో వీరిని దన సన్నిధానములో నే యుంచుకొని గౌరవించిరి మతి

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

యు, మనయాచార్యులవారు విధవా వివాహఖండనము అను గ్రంథము వ్రాసి శ్రీస్వామివా రికిప్పించిరి. ఇందుకు సంతోషించి శ్రీస్వామివారు మనయాచార్యులవారికి పల్లకి, కరవ స్త్రము(చేతిగుడ్డ)కరదీపము, ఛత్రము, చామరము,అస్తాగిరి, మొదలగుబిరుదులు యిప్పించిరి. అనంగా, వారుధరించిన కాషాయవస్త్ర మొకటితప్ప నాంకిం గల బిరుదుల నన్నిటిని మన లక్ష్మణాచార్యులవారికిప్పించి, వీరిని విశేషముగ గౌరవించిరి.అపుడు మనయాచార్యులవారి వయసు ౨౫ సం॥లు.

తిరువాది సంస్కృత పాఠశాల.

మఱియు, తిరువాదిలో నొకసంస్కృతశాస్త్రపాఠశాల లోకల్ ఫండువారి విచారణలోనుండెను తగుమైన యుపాధ్యాయులు లేక యిది క్షీణించుచుండెను. అపుడు తంజావూరు కలక్టరుగ నుండిన మె ఇ గిబ్సన్ మనపండితులవారి యోగ్యతనువిని వీరిని నీకాలేజికి హెడ్ మేస్టరుగ నేమించిరి జీతము రు ౪౦ లు. ఈపాఠశాలను శ్రీపండితులవారు బాగుగం బరిపాలించినందు కాడివిజన్ ఇన్స్పెక్టర్ మె మన్రో మిగుల సం

లార్డు కానిమారా గవర్నరు వీరిని గౌరవించుట

తోషించిరి. ఆసంధిలోనే చెన్నపురిగవర్నర్ లార్డు కానిమారా తంజావూరికిం బోయి యుండినపుడు మనపండితులు అనేకశ్లోకములు వ్రాసి, గవర్నర్ గారిని శ్లాఘించిరి. గవర్నర్ గారు పండితుల పాండిత్యమునుగురించి యర్ధగంట యుపన్యసించి, వీరిని నేత్రస్థానముగ నుంచుకొని కాపాడవలయునని శ్రీగవర్నర్ గారు కలక్టర్ గారికి శిఫారసు చేసిరి. పిదప, వీరికిముందు తిరువాదిపాఠశాల హెడ్ మేస్టర్ చేసిన అపీలును గొట్టివేసి మనపండితుల కీపాఠశాల హెడ్ మేస్టర్ పనిని స్థిరముగ నిచ్చిరి. ఈరీతిగ మన పండితులవారిని శ్రీగవర్నర్ గారు గొప్పగ సన్మానించిరి. వీరిపాండిత్య పటిమకు అచ్చెరువందిరి.

ఈపాఠశాలలో టీచరుగ నుండినకాలములో వీరికి నుద్యోగస్థులతో విశేషముగం బరిచయము గలిగినది. పండితులవారు వీరిపాండిత్యమును నుపయోగించి హరికథ చేయవలయునని వీరిని నా యుద్యోగిజనులందరును బ్రోత్సాహపఱచిరి ఆదిమొదలు, శ్రీవారు

హరికథలు చేయుట.

అప్పుడప్పుడింటిలోనే హరికథలు చేయుచుండిరి అపుడు వీరితండ్రిగారుఉండిరి. వీరికథలను విని యీరీతిగం గథలుచెప్పుచమత్కారమును వృద్ధిచేసికొనవలయునని మనయాచార్యులవారి కుత్తరువు యిచ్చిరి. ఈపాఠశాలపనిలో నుండునపుడు, పండితులవారికిం బితృవియోగము సంభవించినది. ఆసమయములో 3 నెలలు సెలవుపుచ్చుకొని,తిరుపతికిం బోయి

చెన్నపురి చేరుట.

స్వామిదర్శనము చేసికొని, చెన్నపురికి వచ్చిరి తిరువల్లిక్కేణిలో పురాణము కాలక్షేపములు జరుపుచుండిరి. తిరువల్లిక్కేణిలో నుండిన గొప్పవారు వీరి నిచటనే యుండ

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

సేలమున ముసలం గోరినంతన, వీరప్పటప్పుడు సెలవుపుచ్చుకొని, తుదకు రాజీనామా మిచ్చి తిరువల్లిక్కేణిలోనే స్థిరవాసమేర్పరచుకొనిరి. పురాణము, కాలక్షేపములు చెప్పుటలో మధ్యమధ్య గీతాశ్లోకములకు విచిత్రముగ నర్థము చెప్పుచుండుట కనేకులు సంతోషించి, ప్రత్యేకముగ గీతను నుపన్యసించవలయునని కోరిరి. ఈరీతిగ కాలక్షేపములు

శ్రీవైష్ణవగ్రంథములతో పరిచయము.

చెప్పుటలో శ్రీవైష్ణవులగు శ్రోతల కనుకూలముగ నుండుటకై వీరు ద్రావిడప్రబంధమును, భాష్యాదులనునభ్యసించి యుపన్యసించుచుండిరి అయినను నీయుపన్యాసములు అర్థవిచారము సంప్రదాయానుకూలముగ నుండునో లేదో యని శంకించుచుండగా నొకనాటి రాత్రి ౧౨ గంటలకు ముందుగ నమ్మాళ్వారు పిదప ఉడయవరులు స్వప్నములోనగుపడి "నమ్ముడైయ ద్రావిడప్రబంధంగళై నీర్ ధైర్యమాయ్ ప్రవచనంపణ్ణలామ్ నాంగళ్ పక్కత్తిల్ నిన్ఱు నడత్తివైప్పోమ్" అని చెప్పినటుల స్వప్నములో మనపండితులకు విశదమైనది. అదిమొదలు వీరికి ద్రావిడప్రబంధము భాష్యములాదిగాంగల సంస్కృత గ్రంథములు పండు వలిచి అఱచేత నిడినటుల యర్థమగుచున్నవి. ఇపుడు తెంగల వడగల సాంప్రదాయ రహస్యములు మనలక్ష్మణాచార్యులకు బోధపడినటుల శ్రీవైష్ణవ స్వాములకును బోధపడలేదని బాగుగం జెప్పవచ్చును. ఉడయవరులవద్ద భాష్యాదిగ్రంథములను పాఠము చదివినటులను, ఉడయవరులు వీరికిం పాఠము చెప్పినటులను వీరికి స్ఫురించినది.

చెన్నపురిలోను, నితరజిల్లాలలోను గీతాకాలక్షేపములు చెప్పుట.

చెన్నపురిలో కాలక్షేపములు జరుగుచుండు కాలములోనే యప్పుడప్పుడు పాలక్కాడు కళ్ళికోటలో భగవద్గీత కాలక్షేపములు చెప్పిరి అనేకులు శిష్యులయి విలక్షణ మర్యాదలు చేసిరి దక్షిణదేశయాత్రలో శ్రీరంగములో నుండు శ్రీవైష్ణవులు ౧౦ మాసములు వీరిద్వారా భగవద్గీతార్థములు విని, మతాంతరులు అను నీర్ష్యాదులు లేక, మనపండితులను విశేషముగ గౌరవించిరి. రామనాథపురము రామేశ్వరములలో గీతోపన్యాసములు

శృంగేరిస్వామి వీరిని గౌరవించుట.

జరిగినవి అపుడు, శృంగేరిమఠ స్వాములవారు రామనాథపురములో మన పండితులవారిని సంధించిరి. శ్రీస్వాములవారు వారిసన్నిధిలో మనపండితులద్వారా గీతోపన్యాసములు కాలక్షేపములు జరిపించి, వీరుచెప్పిన విశేషార్థములు విని సంతోషించి, జగద్గురు శృంగేరిమఠ సంస్థానము అని విలాసముతోడ నొకబంగారుతోడా ఉన్నతమైన పవిత్రఉంగరము, ఉత్కృష్టమైన శాలువలు వారిచేతులార అనుగ్రహించి బహుమాన మిప్పించిరి. అనేకులు పండితులు బలిసియుండు సభలో మనపండితులవారిని శ్లాఘించియుపన్యసించి, గీత, పురాణములు, హరికథలు విని యానందించి విషయము తెలిసికొనుటకు గోరినవారు మన లక్ష్మణాచార్యులవారివద్దనే వినవలయునని, మతాంతరస్థులు అను దురభిమానము అంత

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

బువిడిచి, శ్రీరి గురుపుంగ జేశేకోనసల మునని, యాశృంగేరిమఠ స్వాములవా రుపన్యసిం

శివగంగస్వామి శ్రీవారిని గౌరవించుట.

చిరి. శివగంగమఠస్వామివారు పుదుచ్చేరిలో చాతుర్మాస్యములో నుండినపుడు మనయాచార్యులవారివద్ద సంగ్రహముగ గీతను, నొకకాలక్షేపమును విని విశేషముగ మర్యాదలు చేసి, "మీరు గీతకుం జెప్పు అర్థమే సరియైనయర్థము. ఇటుల చెప్పువా రింకొకరు లేరని

అనేక మర్యాదలు.

ప్రమాణము చేసి చెప్పుచున్నాను" అని. ఇత్యాది సన్మానములు శ్రీవారి కెన్నెన్నియో జరిగినవి. శ్రీవారి కచ్చటచట సభలలో విచిత్రకతానధాని, విద్వన్మణి, మహాభాగవతాచార్య, సలక్షణవర్ణక్రమ ఘనపాఠి, సుప్రియభగవద్గీతోపన్యాస విశారద, సరససంగీత విద్వద్వైదిక హరికథాకథకసింహ, అని బిరుదులు సర్టిఫికేట్లు యిచ్చియున్నారు. శ్రీ

భగవద్గీతకు వ్యాఖ్యవ్రాయుట.

పండితులవారు భగవద్గీతకు మూడుభాష్యములు, వీనిననుసరించిన యనేకగ్రంథములలోం గల రహస్యార్థములను వీరిపు డుపన్యసించుచుండునటుల, యింతకంటె దశగుణములు హెచ్చుగనుండునట్టి భగవద్గీతోపన్యాస దర్పణము అనుగ్రంథమును వ్రాసిముగించిరి ఇది ముద్రణలోనున్నది. భగవదనుగ్రహమువల్ల ప్వెలలో నరవము, తెనుంగులోను నీ గ్రంథము ముద్రింపంబడును.

శ్రీభగవద్గీతను నుపన్యసించుటలో నింతటిపండితుండు మనరాజధానిలో నింకొకండు లేండని బాగుగం జెప్పవచ్చును. గవర్నమెంటువారు శ్రీమనపండితులకు మహామహోపాధ్యాయ యిత్యాది బిరుదు లీయవలయును. శ్రీవారు ఆయురారోగ్యాభివృద్ధి కలిగి యిట్టి కాలక్షేపము జరుపుచుండవలయునని శ్రీ పార్థసారథిని బ్రార్థించుచు యీ సంగ్రహ చరిత్రమును ముగించుచున్నాము

—

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

శ్రీ

భాగవతసారము.

అనగా

అఖిల పురాణాగమేతిహాస కథార్థ స్మృతియుతులును, శతావధానులును నగు

శ్రీమాన్ పండిట్ టి. లక్ష్మణాచార్యులవారి

భాగవత కాలక్షేపముల సంగ్రహము.

1 భాగవతముయొక్క మహిమ—దానియుత్పత్తి.

శ్రీభగవద్గీతలో భక్తి ప్రధానముగ జెప్పబడియున్నది. అట్టి భక్తి లభించుటకు భాగవతము మంచిసాధనము. ఈ భాగవతమందలి యొకశ్లోకమునైనను లేక అర్ధ, పాద, శ్లోకమునైనను వినుటచేత ననేక గోదానముల ఫలము కలుగునని చెప్పబడెను. ఈ భాగవత శ్రవణముద్వారా ప్రకృతిబంధము వీడి నిత్యానంద ది ముక్తులు లభించును. భగవత్కృపచేత నైహికాముష్మికములు సహా లభించును. కర్తుమకర్తుమన్యథాకర్తుం శక్తియుతుడగు భగవంతుడు భక్తిచే కట్టుబడును. కులశీలాదులు కలిగియుండియు భక్తిలేనియెడల నవి శవాలంకారము లగును. భాగవత శ్రవణముచేత భక్తి సంపాదించి విషయవిరక్తి పొంది, మాయాబంధమును తొలగించుకొని, మోక్షమునకు బోవలయునెడి యాశ కలుగును. దుష్టయుగమైన కలియుగము సంప్రాప్తమై, మనము కలిచేత నాక్రమింపబడియున్నాము. సకలసాధనములును నిర్వీర్యము లాయెను. మనకు ముఖ్యముగ మనశ్శుద్ధి కావలసియున్నది. కీర్తనము శ్రవణము స్వాధీనములుగ నున్నవి. భగవద్గీత ౧౩ అధ్యా॥ ౨౪, ౨౫ శ్లో॥లలో ఉత్తమ, మధ్యమ, అధమ, అధమాధమ సాధనములు చెప్పబడియున్నవి. ధ్యానము, పరోక్షజ్ఞానము, కర్మయోగమును నెరిగి యాచరించుట, యిట్లు తెలిసిచేయుటకు లేకుండుపక్షమున నితరులవద్ద దెలిసికొని కర్మనాచరించుట, ఈ నాల్గువిధములే కాక వినియును దెలియనివారికి కేవల శ్రవణమే చాలునని చెప్పబడెను. శ్రవణముద్వారా క్రమేణ విషయములు తెలియ నారంభించును ఇన్ని సాధనము లుండియును కలిచేత నాక్రమింపబడియుండు ప్రజలకీకార్యము శ్రమగనున్నది. కలి కలియని భయపడుటకు వాడేమైన మనలను గరచునా, వా డెవడు, ఎట్లున్నాడు, ఏమిచేయుననగా, వాడుదుష్టుడు, వాడు మనల నాక్రమించియున్నాడు, మనకు భగవంతు డిచ్చియుండు బుద్ధిచేత నసత్యమాడరాదనియు, గామక్రోధంబుల ద్యజింపవలయుననియు దెలిసియున్నది. కలి మనల వేధించుచుండుటచేత నట్లాచరింపలేకున్నాము. మనకు భగవత్కథా శ్రవణము, వాని చరణధ్యానము లావశ్యకములై యున్నవి. ఇతరగ్రంథములందంత తత్వజ్ఞాన మేర్పడదు. భాగవతము బహు మోక్షసాధనములను నిచ్చును. ఎందుచేతననగా, దీనిలో భగవంతుని యనేక

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

కల్యాణగుణములు నిరూపింపబడి యున్నవి. శ్రీమద్రామాయణమునందు వేదతత్త్వము నిమిడియుండినను, పైకి కావ్యముగ నగపడుచున్నది. దీనిలో శృంగారరస మున్నది భారతము వీరరసముగనున్నది. రామాయణమున శృంగారరసము, భారతమున వీరరసము, అంగముగనుండి భక్తిరసము అంగిగనున్నది భాగవతమున అంగమును అంగియును భక్తిరసముగనే యున్నవి. ఇతరమేమియును వలదనువారికి గావలసిన గ్రంథము భాగవతమే. దీనివలన అవిచ్ఛిన్న స్నేహధారా ప్రవాహముగ భక్తి కలుగును. అహంకార మమకారములను విడచి అనన్యభావముతో భగవంతుని భక్తి సల్పినయెడ నతనికి కృపకల్గును. అందుచేత జ్ఞానము కలిగి మాయాబంధము వీడును. భగవద్గీత ౫ అధ్యా॥ ౧౬ శ్లో॥ వలె జ్ఞానముచేత నజ్ఞానము నశించెనేని ఆత్మస్వరూపము, సూర్యునియట్లు ప్రకాశించును. మనకు భగవత్స్వరూప జ్ఞానము కలుగవలసి యున్నది. అందుకు భగవంతునికృప కలుగవలయు. దానిని సంపాదించుటకు భక్తి సల్పవలయు. ఆభక్తి కలుగుటకు భాగవతశ్రవణమే సాధనము. శ్రీభగవద్గీత ౧౫ అధ్యా॥ ౩ శ్లోకమున మోక్షప్రతిబంధకమైన సంసారవృక్షమును అసంగము (అనగా పరమాత్మయందు సంగమును, తదితరమునందు సంగము లేకపోవుట) అను శస్త్రముచేత ఛేదింపవలయునని చెప్పబడియున్నది శ్రీభాగవత శ్రవణముచేత నీమంచిశస్త్రము మనకు లభించును. అనగా, మోక్షసాధనమైన భక్తి రక్తి యీ సచ్ఛాస్త్రముచేతనే కలుగునని భావము.

శ్రీభాగవత కాలక్షేపము చేయునపుడు ప్రతి కథారంభమునకు పూర్వము మొదటి రెండవ, మూడవ శ్లోకముల ననుసంధించవలయును అందు ప్రథమశ్లోకమున, సకల పురాణతత్త్వములును చేరియున్నవి. ఆ యాదిశ్లోకము యొక్క సంగ్రహార్థ మేమనగా, సృష్టిస్థిత్యాది కార్యములన్నియు భగవంతునివలననే కలుగును. అతడు జ్ఞాని, స్వతంత్రుడు, బ్రహ్మకును నుపదేశకర్తగాన నాదిగురువు. బ్రహ్మాదులకు సహా అందరానిమహిమము కలవాడు (అద్వైత) పంచభూతములచేత నేర్పడు ప్రపంచము మిథ్యయో, (ద్వైతము, విశిష్టాద్వైతము) సత్యమో, ఆప్రపంచ మతనికి లేని ప్రయోజనమును గలుగజేయదు. మాయ, కపటము, దోషముల దొరయనివాఁడు, నిర్దోషుడు, జ్ఞానానంద స్వరూపుడు, సకలకల్యాణ పరిపూర్ణుడు, అట్టివాని దలచెదమని వ్యాసులు స్తుతించిరి. ద్వితీయ శ్లోకాభిప్రాయము. దోషముగల కామ్యకర్మయును. నిర్దోషమైన అకామ్యకర్మయును జెప్పబడును. మదమాత్సర్యాదులను దొరసినవారికి తెలియదగినది. నిజమైనది. ఆశ్రయించినవారికి మంగళము కలిగించునది. వినువారితాపత్రయమును బోగొట్టునది. ఇట్టిదిగ పరబ్రహ్మము చెప్పబడును. ఐహికాముష్మికముల ప్రసాదించుభాగవతము పరమాత్మవలన బ్రహ్మకును, బ్రహ్మచేత నారదునకును, అతనిచేత వ్యాసునకును, అతనిచేత శుకునకును, ఆశుకునివలన పరీక్షిత్తునకును నిట్లుపరంపరగ నుపదేశింపబడెను. భాగవతశ్రవణముచేసి యాశ్వాకర్ణనముచేసి, వానిముఖోల్లాస

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

ముని బడసినయెడల నీశ్వరుడు హృదయము నలంకరించును భగవంతుడు లేచిపోవద లడను సాధ్యపడన ట్లతని భక్తి చేత గట్టనగును తృతీయ శ్లోకాభిప్రాయము. భాగవత రసమును బానముచేయుడు. శరీరము లయముపొందువరకును దీనిని వినుడు. ఇది నవరసశోభితము, లక్ష్మీనివాసమునకును శోభకరమైనది. ఇది యుపనిషత్తులనెడి కల్పవృక్షము నుండి వచ్చినఫలము. దీనిని శుకమహర్షి యనుభవించెను. (చిలుక తినిన పండు అతి రుచికలిగియుండుననుట) దీనియందు మోక్షరసమున్నది. దీనిని వినుడీ (యని నాల్గుపర్యాయములు సంబోధించి పలికిరి) సకల దేవతలకును స్థానమైన నైమిశారణ్యమున శౌనకాదులు సత్రయాగ మాచరించుచుండగా నచటికి వ్యాసశిష్యుడగు సూతుడు పోయెను. శౌనకాదు లతనిబూజించి వ్యాసునివలన వినిన విషయములం దేనినైన జెప్పుమని ప్రార్థించిరి కర్మ, జ్ఞాన, భక్తి, ధ్యానముల నాచరించితిరికదా మీరు మహర్షులైతిరి. మీకు దెలియనిది కలదాయని సూతుడనగా, శౌనకాదులు భాగవతుడుచెప్పగా వినవలసినదేను. వ్యాసుని హృదయమును మీ రెరిగియుందురు. మోక్షేచ్ఛ గలవాడు పలుమరు పెద్దలవద్ద శ్రవణము సేయుచుండునా? భగవద్గీత ౧౦ అధ్యా॥ ౯ శ్లోకమ ట్లన్యోన్యము బోధించుకొనవలసినదేకదా? అట్లగుటచేత, మీరు చెప్పవలసినదని ప్రార్థించిరి. విని, చెప్పి, యుండువారయ్యును మీకింకను యీవిషయమున దృప్తి కలుగలేదా యని సూతుడడుగగా, శౌనకాదులు మాకిచాలనని తృప్తికలుగలేదు. భగవత్కథలు ఆరంభమున చేదైయుండినను వినవిన మధురమై యుండుననిరి. నేనే చెప్పవలయునా యని సూతుడడుగ, భవసాగరోత్తారకుడు లభించగా, నతని నెవరు విడుతురు. జననమరణ రూపసంసారమున, కలిదోషముచేతను, కామాదులచేతను జిక్కి యల్లాడుచున్నాము. ఇట్టిసమయమున భగవంతుడే మిము బంపెను. అందుచేత మీరు చెప్పవలయునని శౌనకాదు లనిరి. ఇట్లనినవారితో నిది మంచికాలము, జ్ఞానులుండు ప్రదేశము. నాభాగ్యవశమున నిట హరికథచెప్ప దటస్థించెనని, సూతు డీక్రిందివిధమున జెప్పందొడగను.

భగవన్మహిమములు వినినను చెప్పినను తృప్తికలుగదు భగవద్గీతయందు జెప్పబడినట్లు స్వకర్మచేయువారి పాపముల బోనడచు భగవంతునికి ముఖోల్లాసము కలుగును. కామక్రోధరహితుడైనవాని హృత్పీఠమున భగవంతుని గూర్చుండబెట్టి నామస్మరణములచేత బూజింపవలయును. కామక్రోధమిళితమై యుండుటచేత, భగవంతుడు హృదయమున నిలువడు. తన కథాశ్రవణము చేయువారి కర్ణములద్వారా భగవంతుడు లోపల ప్రవేశించి, అశుద్ధముగనుండు హృదయమును శుద్ధపరచును. పరమాత్మునిచేత నీయబడిన సాధనములచేత క్రమముగ ధ్యానముచేయుట తటస్థించెనేని జన్మము కలుగదు. సుఖము కలుగును. భగవద్గీత ౮ అధ్యా॥ ౭ శ్లోకరీతిగ నతడు ఉపకారికాన నతని దలపవలయును మీకిపుడు భాగవతము చెప్పెదను. భగవంతుడు నిలువక నామ,రూప, ప్రపంచ

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

ముచు జేయుచుండును. బుద్ధిశుద్ధిలేనివా డతని విఖ్యాతులను లీలావిశేషములను నెరుగడు. ఆసంగతి తెలియుటకు భక్తిసల్పవలయును. భాగవతమును వినుటచేత నామనసును నీవే దిద్దవలయునని భగవంతుని బ్రార్థించునంతటి జ్ఞానము కలుగును భక్తిచేయువానికే సాత్త్వికజ్ఞానము కల్గును. వ్యాసులు వేదస్వరూపమయిన భాగవతమును భక్తికలుగుటకై రచించి దీని దనపుత్రుడగు శుకునకు జెప్పగా నతడు గంగయొద్ద ఆహారనిద్రాదులు విడిచి ప్రాయోపవేశుడైన పరీక్షిత్తునకు జెప్పెను. అనేకవేలఋషు లచట నుండిరి. నేనును అపు డచట నుంటిని. ఆకథను మీకు జెప్పుచున్నాను. అని పలికిన సూతునితో శౌనకాదులు పాండవుల మనుమడగు చక్రవర్తి ప్రాయోపవేశ మెందులకై చేసె నంతయును విస్తరముగ నెరిగింపుమనగా సూతు డిట్లుచెప్పెను యయాతి పుత్రులలో నైదవవాడు పూరువు. అతని వంశజుడు వసువు. దేవమనుష్యాదు లతనికథ నాదరముతో విందురు. శిశుపాలుడుండిన చేదిదేశమును వసువు పాలించుచుండగా నాదేశమున నుండిన శుక్తిమతియను నదియు, కోలాహలపర్వతము నొక్కటిగ జేరెను. పర్వతమున పురుషప్రాణము, నదియందు స్త్రీప్రాణము లుండెను నది పర్వతగుహలో బ్రవేశించుట గని వసువు భగవద్ధ్యానము చేసి పర్వతమును దన్నగా నది విరిగి ప్రవాహ మెప్పటియట్ల ప్రవహించెను. లోకక్షేమము కలిగెను. ఆపర్వతనదుల చేరికవలన నొకయాడుబిడ్డ మగబిడ్డ పుట్టిరి. వసురాజు అందుబుట్టిన ఆగిరికను బెండ్లియాడి, ఆమెసహోదరుని దన సేనాధిపతిగ జేసికొనెను ఒకనాడు వసువు యమునదాటి వేటకై పోయియుండి, ఋతుస్నాతయైన తనభార్యను దలచినందున నతనివీర్యము స్ఖలితమాయెను దానినతడొకగిన్నెయందుంచి తన పెంపుడుడేగచేత భార్యకు బంపునపుడు, మరియొకడేగ దాని గ్రహింపబోవగా నది ప్రవాహమునబడెను అద్రికయను గంధర్వకన్యక శాపకారణమున మత్స్యరూపమున నుండి దాని మ్రింగి గర్భము ధరించెను. చెంబడివాండ్రా చేపను దరిగి అందొక యాడుబిడ్డ మగబిడ్డలుండుటగని వారిని దాశరాజునకప్పగించిరి రాజు మత్స్యుడనుబాలుని మత్స్యదేశాధిపుని చేసెను. రాజాజ్ఞచేత బాలిక దాశరాజకన్య, మత్స్యకన్యయను పేరులతో నావికునియొద్ద పెరుగుచుండెను. పరాశరు డీమెను జూచి మోహించెను. భగవద్గీత ౭ అధ్యా॥ ౧౪ శ్లో॥ రీతి భగవన్మాయనుతప్పించుకొనుట కెట్టివారును సమర్థులుకారు పరాశరుడు భగవంతుని మనుమనికి మనుమడు. బ్రహ్మకు మునిమనుమడు. వసిష్ఠుని మనుమడు. శక్తికిబిడ్డ. నిగ్రహానుగ్రహములు కలవాడు. భగవత్సంకల్పమాత్రమున నతని పుత్రుడగు మన్మథుడు ప్రేరేపించగా నత డీకన్యను ప్రేమించి కోరి, యామెచేత బ్రార్థింపబడి ఇతరుల కగోచరమగునట్లు మంచు క్రమ్మునట్లుచేసి, కన్యాత్వమునకు భంగము రాకుండజేసి, మత్స్యగంధము పోగొట్టి, సుగంధము కలుగజేసి, యోజనగంధినిగ జేసి, యామెతోడ గూడెను. విష్ణుపురాణమును వ్రాసి యుపదేశించినవాడు పరాశరుడు. తోషనే వ్యాసుడు

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

పుట్టి తల్లికి నమస్కరించి తలచినపుడు వచ్చెదనని చెప్పి, యామెయాజ్ఞవడసి చనెను. పిమ్మట ఆమెను శంతను చక్రవర్తి పెండ్లియాడగా చిత్రాంగద విచిత్రవీర్యులు పుట్టిరి. వ్యాసుడు పుట్టినది ద్వాపరయుగము. కాలక్రమమున వేదము పాడగునని యెంచి నాలుగు వేదములను చిన్నచిన్న భాగముల జేయదలచి యా వాట్రింటిని ౨౧, ౧౦౧, ౧౦౦౦, ౯, భాగములుగ జేసెను. వేదవ్యాసులన వేదమును విభాగించినవారని యర్థము. వేదార్థమునకై వేదాంత సూత్రమును బ్రహ్మమీమాంస శాస్త్రమును నితడు చేసెను. ౧౮ పురాణములను వ్రాసిరి నాల్గువేదముల సారముగ, పంచమవేదమను భారతము చేసెను. వేదాధికారములేని స్త్రీ శూద్రులకై యీ యుపకారము చేసెను ఇన్ని కార్యముల జేసియు, మనసు స్థిమితము లేనందున సరస్వతీ తీరమున నొక వృక్షమూలమున గూర్చుండి చింతించుచుండగా నారదు డచటికివచ్చి, చింతకు గారణ మడిగెను. సూర్యునియట్లు పై సంగతులను గాలియట్లు లోసంగతులను నీవు తెలిసుకొను. నీ వాత్మసాక్షివి నీవే ఆ కారణము జెప్పుమని వ్యాసుడనగా నారదుడు భగవత్ప్రీతి కల్గునట్లుతని కల్యాణగుణ గణ వర్ణనమును నీవు చేయలేదు. ఇదియే నీవ్యాకులమునకు గారణము. నీవు యీ కార్య మాచరింపుమనెను. వ్యాసు డపుడు తనకు శక్తితగ్గినదని యెంచెదనన భగవంతునియందు మనసుంచినవారు శబ్దార్థాలంకారాదుల పాటింపరు. వ్యాకరణసహితము కాకున్నను భగవన్మహిమము లగుటచేతి దోషములన్నియు వీడిపోవును (శుకిమునుగు నీటియందు టు బేసుని మానససరోవరమున విహరించు హంసము వీరయుగొనునా. భగవన్మహిమములు లేని కావ్యము వృథయనుట) ఇట్లని నారదుడు పలుక నేనీకార్యము చేయగల్గుదునా యని వ్యాసుడనెను. ఇందునకనియే పుట్టితివి నీవుకాక మరెవ్వరీకార్యము చేయగలుగుదురు. మనస్సంతోషము కల్గుటకై యీకార్యము చేయుమనలేదు. అఖిలబంధముక్తులకై చెప్పుచున్నానని నారదుడనెను. నీకేల యింతటి భగవద్భక్తి కలిగెనని వ్యాసుడడుగగా నారదుడు తన పూర్వవృత్తాంతమును జెప్ప నారంభించెను.

నాకువాల్గుజన్మములైనవి. ప్రథమమున బ్రహ్మపుత్రుడనై యుండి యతనియాజ్ఞచొప్పున నొక భార్యను బెండ్లాడి ప్రజాసృష్టి చేయనందువనతని చేతశపింపబడినవాడనై, రెండవజన్మమున ఉపబర్హణుడనుగంధర్వుడనైపుట్టి, చిత్రరథునియేబదికన్యలపెండ్లియాడితిని. ఒకదినము బ్రహ్మ సమ్ముఖమున మేనకనుగాంచి మట్టుమీరి, సరసమాడినందున బ్రహ్మ చేతిశపింపబడి, ఆగంధర్వ రూపమునువదలి మూడవజన్మమునశూద్రుడనై పుట్టితిని. కన్యాకుబ్జదేశమున ద్రమిళుడనువాని భార్య కళావతి యనునామె భర్తయనుజ్ఞవడసి, కశ్యపమహర్షివలన నొకసత్పుత్రుని బడయనెంచెను. అందున కాతడు సమ్మతింపలేదు. అపుడు మేనకరాగా, కశ్యపుని వీర్యము స్ఖలితమాయెను. దానినెత్తియుంచగా కళావతి భుజించినందున. నామెగర్భమున నేనుబడితిని. నేను నాతల్లితోడ వేదవాదులైన బ్రాహ్మణులయింటిపని చేయుచుంటిని. మే

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata, Digitization: eGangotri.

మును వారితోడ యాత్రకుబోయితిని. నే నా పెద్దలకు శుశ్రూష చేయుచుండుటకు వారు చెప్పెడుకథలను వినుచుండి వారి యనుమతిచేత వారి యుచ్ఛిష్టంబును భుజించుచుంటిని. వారి సేవ యుచ్ఛిష్టములచేత నా పాపము లణగి భగవత్కథలం దభిరుచి కలిగెను. ఇంతలో మాతల్లి సర్పదష్టయై మృతినొందగా బంధము వీడెనని తలంచి, యొకచోట ధ్యానము చేయుచుంటిని. అపుడొకప్రకాశము కలిగి, దివ్యమంగళవిగ్రహ మొకటి కాన్పించి, మరల మరియొకజన్మమున నీకు దర్శనము నిప్పింతునని యీజన్మమున లేదనియు దుఃఖించుచున్న నాకు జెప్పిపోయెను. అపుడు శరీరము విడిచి ఈజన్మమున మరీచాదులతోడ జన్మించితిని. వేదములచేతను, శ్రవణమననాదులచేతను దెలియదగినట్టిదియును ప్రాప్యమును అనగా భగవంతుడు, అతనిబొందుట కుపాయమగు నివృత్తికర్మమును దెలుపునట్టి యొక గ్రంథమును రచింపుమనియు, నీకపుడధికసంతోషము కలుగుననియు జెప్పి నారదుడేగెను.

కేవల భగవంతుని కథయే కాన భాగవతమనిపేరు. భాగవతము పండ్రెండువేలగ్రంథము, ౧౨ సంహితలుగలది. వినునపుడే భక్తికలుగును. శోకమోహముల బోగొట్టును జరామృత్యువులు వీడును. ఇట్టి భాగవతము నుపదేశించుటకు దనకొక పుత్రుడుండవలయునని వ్యాసుడు తలచెను. ఘృతాచియను అప్సరస వ్యాసుని దృష్టిపథమునబడి చిలుకరూపమున నుండెను. ఆమెదర్శనముచేత వ్యాసుని వీర్యస్ఖలితము కాగా నదియొక బిడ్డయాయెను ఆయనయే శుకుడు. దానిదర్శనముచేత బుట్టినవాడగుటచేత వ్యాససూనునికి చిలుకముఖము కలిగెను. ఆరంభము మొదలు భగవద్గుణముల దెల్పు భాగవతమును వ్యాసుడు తనపుత్రుడైన శుకునికి జెప్పెను. అతడు పరీక్షిత్తునకు జెప్పెను. దానినిపుడు మీకు నేను జెప్పుచున్నాను అని సూతుడు శౌనకాదులకు దెల్పెను.

2. పరీక్షిన్మహారాజు చరిత్ర.

వ్యాసుడు తనపుత్రునికి భాగవతము నుపదేశించుట సరియేను. క్షణకాల మొక్కచోట నిలువనివాడును జగత్తును దృణముగ నెంచినవాడును నగు శుకుడేల పరీక్షిత్తునకు భాగవత ముపదేశించెనని శౌనకాదులడుగ సూతుడు పరీక్షిత్తుసంగతిని జెప్పెను.

దుర్యోధను డతని యవసాన కాలమున జెప్పిపోయిన మాటయందు విశ్వాసముంచి అశ్వత్థామ పాండవులను, తదితర సకలమైనవారిని నిదురించునపుడు చంప దలపగా నీసంగతి నెరిగిన కృష్ణుడు పంచపాండవులతో గలసి వారితో మాటలాడుచు, మరియొకస్థలమున కేగెను. ఇంతలో నశ్వత్థామ యుపపాండవులు మొదలగువారి నందరిని జంపెను. పుత్రశోకమున విలపించు ద్రౌపది యాగ్రహమును మాన్పనెంచి భీము డశ్వత్థామను కట్టి ఆమెయెదుట పడవేసెను. వేదవిదుడగు గురుపుత్రునియందు కరుణ కలిగి యతని విడువుమని ద్రౌపది చెప్పెను. ఆతతాయి గాన, వీని విడువరాదని కృష్ణుడనెను. వీరి

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

లోనెవరి మాటను బరిపాలించుటకు వారికి తోచక కృష్ణు నడిగిరి. చెప్పుటకు మారుగ అశ్వత్థామశిరమున గల మణినిగోసికొని ఆతని పంపివేసెల మీ రిరువురిమాటప్రకారము నడచినట్లగునని కృష్ణుడు పలుక వారట్లే యొనర్చి బ్రాహ్మణుని విముక్తుని గావించిరి. కృష్ణుడు ధర్మరాజ పట్టాభిషేకానంతరము తనపురికి బోవనెంచి ఉద్ధవుడు, సాత్యకుల తోడ రథమునెక్కి పయనమాయెను. పాండవులు నిరుత్సాహులై యుండినను, కృష్ణుని పూనికపై అశ్వత్థామ కోపము గలవాడై పాండవుల వంశనాశము చేయనెంచి అస్త్రప్రయోగము చేసెను. గర్భిణియై యుండిన విరాటరాజు కుమారితయగు నుత్తర ఆయస్త్రమును జూచి భయమొంది తత్క్షణము పరుగున కృష్ణునిసమీపమునకు వచ్చి బాగుగ కాలియుండిన అస్త్రములు గర్భమున ప్రవేశించుటచేత గర్భమున నేమో వ్యాకులముగ నున్నదనియు, గర్భస్థుడగు బాలుని రక్షింప నినువినా రక్షకులు లేరనియు. తనగర్భస్థుని నే పాండవులు నమ్మియున్నారనియు, అందుచే నీవే కాపాడవలయుననియు కృష్ణుని వేడెను పోనిమ్మని విడిచినందున నశ్వత్థామ అపాండవేయాస్త్రమును అనగా పాండవులను నాశము చేయగల అస్త్రమును బ్రయోగించెనని తెలిసి, వానిపై కోపగించి కృష్ణుడు రథము దిగెను. ఇంతలో నైదుబాణములు పాండవులమీదికి వచ్చుటయు వారు తమప్రాణరక్షణోపాయమును వెదకుచుండుటయు గని కృష్ణుడు తన సుదర్శనముచేత నాయస్త్రముల నాశము కావించెను

ఉత్తరగర్భస్థుడగు బాలుని జుట్టిచుట్టివచ్చు అస్త్రమును సర్వాంతర్యామియైన కృష్ణపరమాత్మ అడ్డగించుచు ఆ బాలునికి అంగుష్ఠమాత్రుడై, సుందరరూపుడై నీలమేఘచ్ఛాయ గలవాడై, పీతాంబరధారియై, ప్రకాశమానుడై దివ్యాభరణాయుధుడై దర్శనమొసగుచు, సహస్రకిరణుడు మంచును బోగొట్టునట్లు ఆయస్త్రమును నాశముచేసి ఆ శిశువును రక్షించెను. తన్ను గాపాడ యత్నించిన వాడెవ్వడని యా గర్భస్థుడు పరీక్షించినందున ఆశిశువునకు బరీక్షిత్తని పేరుకలిగెను. కృష్ణుడు ఉత్తరకు ధైర్యముచెప్పి కుంతీసమీపమునకు బోయి యావద్వృత్తాంతమును దెలుపగా, నామె కృష్ణా! విషాగ్నులనుండియు బకాసురుని బారినుండియు, అనేకశూరుల బాణములనుండియు పాండవుల గాపాడితివి ద్రౌపది మానమును రక్షించితివి. మేము వనవాసము చేయుకాలములందు పలుమారు మా సమీపమునకువచ్చి ధైర్యము చెప్పుచుంటివి. నిన్ను మించిన యుపకారి యింకొకడు కలడేయని కృష్ణుని నుతించెను. అసంగతు లటుండనిమ్ము. నావలన నిపుడేమైన కార్యము జరుగవలయునా యని కృష్ణుడడుగగా కష్టకాలమున నీస్మరణము, దర్శనమును గలుగును గాన మాకు పలుమరు కష్టములు ప్రాప్తించనిమ్మని కుంతి కోరెను. పలుమరు వచ్చుచుండుమని కోరుటకు మారుగ ఆపద నేల కోరితివని కృష్ణు డడుగ, నా యాపద సంపదలు గణన సేయతగ్గవికావు. నిన్ను మరచుటే యాపదయగును. ఈయాప

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

ద యెన్నటికిని కలుగకుండును గాక. నిను జూచుటే సంపద యగును ఈసంపద సదా
మాకు గలిగియుండును గాక యని కుంతి కృష్ణునితో చెప్పెను. కుంతియొద్ద సెలవు గైకొ
ని కృష్ణుడు ధర్మరాజాదులతోడ భీష్మునియొద్దకు జనెను. శరతల్పుడైన భీష్ముడు కృష్ణుని
నైదైన తత్త్వ ముపదేశింపుమని కోరెను నీవే చెప్పుమని కృష్ణుడనగా, భీష్ముడు భారత
ము యొక్క ౧౨, ౧౩ (శాంతి అనుశాసనిక) పర్వముల నుపదేశించెను. భీష్ము డష్టవసు
వులలో నొకడగుటచేత, దేవతలతని పిలువగా స్వచ్ఛంద మరణముకలవాడగుటచేత, ప్రా
ణములు విడువదలచి హరిని ధ్యానించెను కృష్ణునియొక్క దివ్యమంగళ విగ్రహము భీష్ము
నికి హృదయమునను వెలుపలను నొకేరీతిగ గనుపడెను. అప్పుడిట్లు స్తుతించెను. ఆహా
నాలోపల వెలుపలను గృష్ణుడు దర్శనమిచ్చుచున్నాడు ఇట్టి పరమాత్ముని వీక్షణముచే
త, యుద్ధమున, నాశక్తి తడవతడవకు తగ్గుచువచ్చెను. ఇట్టివాడు నాహృదయమున ని
ల్చుగాక తన ప్రతిజ్ఞయైనను పోనిమ్మని యెంచి యుత్తరీయములేకయే సుదర్శనముతోడ
మాకెదురుగ వచ్చునపుడు భూమియంతయు దుమ్ములురేగెను. అట్టివానిని దలచెదను అని యి
ట్లిరువదియొక్క శ్లోకములచేత భీష్ముడు కృష్ణుని స్తుతించెను.

భీష్ముని మరణానంతరము కృష్ణుడు తనపురమునకు బోవగా నతనిరాక తెలిసి యె
ల్లవారును అతని బాగుగ జూడుడని ప్రశంసించిరి. రాజులు కానుకలు సమర్పించిరి గా
నము ఆశీర్వచనములు చేయబడెను. అతనిపై పుష్పవర్షము కురిసెను. రాత్రింబవళులు
చూచినను నాశదీరదని యెంచితిమే అట్టివాడువచ్చెను నేడె సూర్యోదయమాయెనని ప్రే
జలుప్రశంసించిరి. హరిరాకచేత బదియారువేల నూటయెనమండ్రు భార్యలును మనస్తాప
ము శరీరతాపము వాసెను. కొంతకాలమునకు పిమ్మట ధర్మరాజు అశ్వమేధయాగమున
కైపిలువనంపగా, గృష్ణుడు పోయెను. అపుడుత్తర ప్రసవకాలము గనుండెను. తానుజేయు
చుండు ఉపకారమును వారు మరువకుండవలయునని యెంచి కృష్ణుడు తానుగాపాడుచుం
డు గర్భస్థుని దృష్టిపథమున బడకుండ మరిగిపోయెను. తోడనే మృతశిశువు జన్మించెను.
ఆగృహమంతయు నల్లకల్లోలమైన పిమ్మట ఉత్తర కృష్ణునివేడగా నతడాశిశువును కాలి
తోదన్నెను. శిశువు ఊపిరిగలిగి యేడువనారంభించెను అబిడ్డయే పరిక్షిత్తు అంద
రు పోయినపిదప పుట్టినవాడని యర్థము. గర్భమున గృష్ణుని పరీక్షించి చూచినందు
నపరీక్షిత్తు. శ్రీకృష్ణునిచేత నీశిశువు నామము బొందెను. పరమాత్మచేత కాపాడబడినవాడ
గుటచేత విష్ణురాతుడని మరియొకపేరు, ఈశిశువు సుందరపురుషుల జూచినపుడు నాడు
గర్భమునజూచిన పురుషునియట్టున్నాడను చుండుటచేత పరీక్షిత్తు అని యిట్లు నామముల
బడసి వృద్ధియగుచుండెను. అశ్వమేధయాగ కాలమున తీర్థయాత్రచాలించి విదురుడును
విచ్చేసి ధర్మరాజుచేత బొగడబడెను. సకలబంధువులు యుద్ధమున మడసిన పిమ్మట దా
యాదియింట గుడుచుచుండుట తగదని విదురుడు ధృతరాష్ట్రునికి బోధించి ధృతరాష్ట్రు

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

ని గాంధారిని అనేవులకు దోడ్కొనిపోయెను. వారితోడ కుంతియు పోయెను. మాండవ్యుని శాపముచేత శూద్రుడై యుండిన విదురునిరూపముననుండిన యముడు తన యిప్పటిశరీరమును వదలెను. ఆజ్యోతి ధర్మతనయునియందు ప్రవేశించెను. (అనగా తద్వారా యముడు తనస్థానమును బొందెనని యర్థము.) అడవిలో నీముగ్గురును గార్చిచ్చునదగిలి మడిసిరి. అపు డశుభములు కనబడుచుండినందున ధర్మరాజాదులు భయపడుచుండిరి. ఇంతిలోపల అర్జునుడువచ్చి కృష్ణనిర్యాణమగునని నారదుడు చెప్పెననియు, ఎవ్వనిమహిమచే దాను ఇంద్రాదులచేత గొనియాడబడెనో, పరమశివుని గెల్చెనో, ద్రౌపది వివాహకాలమున నెవ్వరికిని యెంతటి సాహసకృత్యమును జేసెనో, అట్టి కృష్ణపరమాత్మ తన తేజస్సునంతయు గ్రహించి పరలోకమునకు బోయెననియు, అప్పటిరథము బాణము, గట్రములు మొదలగువానినే నేను గలిగియుండియు మార్గమున స్వల్పునిచేత జయింపబడితిననియు, తన యపరాధములను, తండ్రి కొడుకుయొక్క, సఖుడు సఖునియొక్క ప్రియుడు ప్రియురాలియొక్క తప్పుల మన్నించునటుల, కృష్ణుడు మన్నించుచుండెననియు. అయోగ్యునియెడ దానము, రిత్తనేలలో విత్తు, బూడిదెయందు హోమము వృథయగునటుల నాయెడల అన్నియు వ్యర్థమాయెననియు, కృష్ణునివంశమే నాశమాయెనయు చెప్పి విలపింపగా, నతనితోగూడ నందరును దుఃఖించిరి. అపుడె కలిప్రవేశించెను. ఆకార్యము లారంభమాయెను. లోభ, అనృత, కపటములు ప్రబలెను. ధర్మరాజు పరీక్షిత్తును హస్తినాపురమునకు ప్రభునిగజేసి ద్రౌపదితోడను తమ్ములతోడను యోగశక్తిచేత ప్రాణత్యాగము చేసెను. పరీక్షిత్తు ఉత్తరునికూతురు ఇరావతిని వివాహమాడి జనమేజయుడు, శ్రుతసేనుడు, ఉగ్రసేనుడు, భీమసేనుడు అను నల్గురు పుత్రులబడసి పరమాత్మను నమ్మి రాజ్యముచేయుచుండెను. కలిబాధకు సహించక మూడుకాళ్ళుపోయిన ధర్మదేవతయు, పరమాత్మను బాసినందున పరితపించు భూమియు, గోరూపముల ధరించి తమస్థితికై దుఃఖించుచుండిరి సరస్వతీ నదీతీరమున గోరూపములతోనుండు ధర్మ, భూదేవతలను కలి రాజై కొయ్యతోగొట్టుచుండగా పరీక్షిత్తు దుఃఖించుచుండు ఆదేవతల కభయమిచ్చి, కలిని జంపబోవగా, కలి భయపడె పరీక్షిత్తు ప్రాణపర్యంతము తనయాట నాడించనని చెప్పి, జూదము, కల్లంగడి, సత్యము దయ శౌచములేని తావులలోను, స్త్రీలలోను, హత్యచేయువారిలోను, సువర్ణవ్యాపారమునను దన కునికిపట్లుగ పరీక్షిత్తుచేత బ్రసాదింపబడి తా నచ్చోటుల యథేచ్ఛగనుండెను. ఒకనాడు పరీక్షిత్తు వేటకుబోయి దప్పిగొని, సమాధ్యవస్థలో నుండుటచేత తన్ను సత్కరింపని శమీకమునిమీద కోపముకలిగి అతనిమెడకు చచ్చినపామును వేసిపోయెను. అతనిపుత్రుడగు శృంగియీసంగతి దెలిసి, తన తండ్రిస్థితికై దుఃఖించి యిట్టిపాముచేతనే పరీక్షిత్తు యేడుదినములలో మృతుడగునని శపించెను. శమీకుడీసంగతివిని తనపుత్రుడు దేవాసురస్వభావము నెరుగక యిట్టి దారుణ

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

కృత్యము చేసినందుకును, పాండవుల మనుమడును, చక్రవర్తియు కలిని జయించినవాడు నునగు పరీక్షిత్తునకు గలిగినగతికి చింతించి, జాగరూకుడై బ్రహ్మజ్ఞానమును సంపాదించుటకై పరీక్షిత్తున కీస గతిని శిష్యుడగు గౌరముఖునితో జెప్పిపంపెను. మహాత్ముల కపరాధముచేసి చచ్చుటకు వ్యథకలిగినను, పరీక్షిత్తు తన మరణమునకు సంతోషించి కుమారుడగు జనమేజయునకు రాజ్యము నిచ్చి, తనకుగల యేడుదినములును హరికథలతో గడపి, సుదినములుగ నుండవలయుననియు, దన్ను ముందు కాపాడిన పరమాత్ముడే యిపుడును గాపాడవలయుననియు నెంచి గంగాతీరమున జలమునందే దివ్యసౌధము కట్టించి యందు సర్వసంగపరిత్యాగుడై ప్రాయోపవేశము చేసెను. (ప్రాయోపవేశమనగా ఆత్మత్యాగము వరకు నిరాహారములు విడిచిపడియుండుట.) పరీక్షిత్తు ప్రాయోపవిష్టుడగుట నెరిగి పదునారువేల ఋషులు తీర్థయాత్ర చేసి యచటకు వచ్చిరి. (ఋష్యాదులు తీర్థయాత్రతో నేమిపనియన. తీర్థయాత్రియను నెపమున దీర్ఘములలో స్నానమాచరించి అతీర్థములకు శక్తి కలిగించుట.) భగవత్ప్రేరణచేత, శుకు డచటికి వచ్చెను. నిజస్వరూపలాభము కలిగియుండువా డగుటచేతను, లోకమును దృణముగ నెంచియుండుటచేతను, శుకుడు దిగంబరుడై పిచ్చివానివలె వచ్చెను. అపుడొక ప్రకాశముకలుగగా నచట నుండిన ఋషులందరు లేచి శుకుని గౌరవించిరి. పరీక్షిత్తు ఆతనికి నమస్కరించి వేదాంతము నుపదేశింపుమని వేడెను. పాలధార పడునంతకాల మొకచోట నుండినయెడ సంగమేర్పడునని యెంచి అంతకాల మొకచోటనుండని శుకుడు తనకు యేడుదినము లచటనుండుటకు వీలుపడదని చెప్పెను. నాప్రార్థన నంగీకరించిరేని మిమ్ము నిచ్చుటకే భగవంతుడు పంపెననియు నుపదేశము సేయుమనియు దీనముగ వేడినందున, అనన్యభావేన వేడినవారిని, అంత్యకాలమున దలచిన వారిని రక్షించుట భగవంతుని కార్యము కాన నతనియాజ్ఞ ననుసరించి పరీక్షిత్తున కుపదేశింప శుకుడు అంగీకరించెను. ఋషులందరు వినుచుండిరి. ఒకడు అవసానకాలమం దేమి చేయవలయు, సత్త్వగుణము వృద్ధిలోనుండునపుడు మరణము కలుగు విధమెద్ది. జన్మసార్థకమెట్లు చేయవలయు, దేనిని వినవలయు, చెప్పవలయు, స్మరింపవలయు, ఏసత్కర్మలను జేయవలయు, దేనిని భజించవలయు, దేనిని త్యజింపవలయును ఈసంగతులను జెప్పుము. ఇట్లడిగి పరీక్షిత్తు సర్వమును మరచియుండెను. వ్యాసపుత్రుడగు శుకుడు సంతోషించెను. శుకుడు ధర్మము, సామర్థ్యము గలవాడు.

ద్వితీయస్కంధము.

3. సృష్టిక్రమము.

ఇపుడు కర్తవ్యమును దెలుపుమని పరీక్షిత్తు శుకునినడుగగా నతని ప్రశ్నమునకు శుకుడు సంతోషించి ఆతనిస్థితిని యోజించి తనకుదెలిసిన దానిని చెప్పుటకు నిశ్చయించుకొ

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

నెను. అట్లుపదేశింప నెంచియుండియు శుకుడు సంగతిచెప్పక పరీక్షిత్తును స్తోత్రము చేయ సాగెను. సాధారణముగ నేదైననొక ప్రశ్న నడుగువారు కొంత భయపడుదురు. పరీక్షిత్తు నిర్భయముగ ప్రశ్న చేయగా నందులకు శుకునికి సంతోషము కలిగెను. ఆకారణమే కాక పరీక్షిత్తుఅడిగినప్రశ్న వలన దనకుత్సాహ మధికమగుచున్నదని తెలుపుటకు శుకుడట్లుస్తోత్రము చేయ నారంభించెను.

శు॥ ఓరాజా నీవు మహాత్ముడవు. నీకు దెలియనిదిలేదు. నీవుభగవదనుగ్రహపాత్రుడవు. నీకు గర్భమందే భగవత్కటాక్షముకలిగెను నీవు లోకులక్షేమార్థమై ప్రశ్న చేయుచున్నావు. సకలశాస్త్రములు తెలిసినవాడే యిట్టి ప్రశ్నలడుగును.

పరి॥ నేనడిగినప్రశ్న సరియైనదేనా. అది యంతగొప్పప్రశ్నగ నున్నదా.

శు॥ నీప్రశ్న యంతగొప్పదనికాదు ఆప్రశ్నకు విషయభూతుడు గొప్పవాడు.

పరి॥ పరమాత్ముని మాహాత్మ్యమడిగిన మీరింత సంతోషించితిరి లోకులునవ్వుదురే.

౧ శు॥ అతని సంగతి దెలిసినవారు సంతోషింతురు. జ్ఞానులకు సంతోషమగును.

పరి॥ నేనడిగినవాడు జ్ఞానులకు సమ్మతుడా, నేజేసినప్రశ్న సరియైనదియేనా.

శు॥ ఇట్లడుగవలయునా. అడుగవలసిన చెప్పవలసినవిషయములలో హెచ్చైనసంగతి యిదియే.

పరి॥ కాలముతీరినవాడు భగవద్విషయమును గోరవలయునుకాని తక్కినవారలకు వినవలయునని ఆవశ్యకమేమి.

శు॥ తీరినపుడు భగవద్ధ్యానము చేయవచ్చుననిన తీరికయెన్నటికిని కలుగదు. నూరు సంవత్సరము లాయువన్నను నిద్రయందు యేబదియు, అత్యంతశైశవము బాల్యము యౌవనము, వ్యాధులు. మనోదుఃఖములలో మిగతకాలము గడచిపోవును. ఈజన్మము దుర్లభమైనది. భగవత్తత్వవిచారముచేయు జన్మముగనే యుండవలయును. అట్లుకాక కాలయాపనము చేయునెడ మృగములకు మనుజునికి నేమిభేదము. (కుక్క మొదలగు జన్మములకు పాపభయములేనందున నిస్సందలపకుండుటకైనను కుక్కనైపుట్టెదనని యొకమహనీయులవాక్యము) అందుచేత రేపని యుండరాదు. జ్ఞానేంద్రియ కర్మేంద్రియములను, శరీరమనోబుద్ధులను భగవంతుడు ప్రసాదించెను. వీని వినియోగించి భగవత్కటాక్షమునకు పాత్రులు కావలయునని భాగవతులు దివ్యసూక్తులు చెప్పుటచేత, భారతా! మనుష్యజన్మము ప్రాప్తించినందున, దీనిని దగినట్లుపయోగింపవలయునని తలంపవలయు. ప్రతివారును నేనువినవలయును నేను వినవలయును అనియెంచి వినవలయు. భగవంతుడు సర్వస్వామి.

పరి॥ వానిలో నీడుపడినట్లైన గాపాడునా.

శు॥ భగవంతుడై, హరియై, ఈశ్వరుడై యుండుటచేత గాపాడుటకు, పాపముల బోనడుపసమర్థుడు. ఇట్లుచేసి యేలుటకు సమర్థుడై యున్నాడు. చెప్పుటకు యో

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

గ్యముగలవారు చెప్పవలయును, వినుటకు యోగ్యతగలవారు వినవలయును. అటు పిమ్మట జ్ఞాపకముంచుకొని ధ్యానించవలయును. ఇట్లు చేసిన మాయవీనును క్షేమము కలుగును భగవద్గీత 2 అధ్యా. 40శ్లో. వలె మహాపాపమునుండి కాపాడును.

పరి॥ ఎందు వినవలయును.

శు॥ క్షేమము కావలయువారు.

పరి॥ అంతిమస్మృతి ఏల కావలయును.

శు॥ అది కలిగిననే జన్మసాఫల్యము. ఎన్ని సత్కార్యముల జేయుచుండినను మరల నీతకన్న మంచిజన్మము కలుగవలసియుండుటచేత భగవద్గీత 8అధ్యా.6శ్లో. వలె అంతిమస్మృతిచేత సజ్జన్మము కలుగుటచేత భగవద్గీత 8అధ్యా. 5శ్లో. యెవడెవడు దేహదేనిని దలచునో ఆయారూపమును బొందునని చెప్పియుండుటచేత నిత్యముగనుండవలయును. జ్ఞానధ్యానకర్మయోగముల ప్రయోజన మంతిమస్మృతియేను. (అందునను కులశేఖరులు కృష్ణా నీ పాదపంకజములనుపంజరమున నామనస్సనెడు హంసరాజమును యిపుడే ప్రవేశింపనిమ్మనిరి పెరియాళ్వారు అప్పటికై యిప్పుడే విన్నవించెదననిరి. వరాహపురాణములో శరీరము మనసు సరిగానుండునపుడు నన్ను దలచినటులైన రాతికాష్ఠసమానులై యుండునపుడు అట్టివారిని నేను కాపాడుదునని భగవద్వాక్యము. అందుచేత వానిస్మరణ నిత్యమై యుండవలయును.

పరి॥ నీతిక మహాగొప్పగ నున్నది ఏడుదినముల ఆయుష్యము చాలునా యని తోచుచున్నది

శు॥ భగవత్కృపాపాత్రుడైనయెడల క్షణమైనను చాలును.

పరి॥ ఎవరికైనను అట్లు క్షణమున మోక్షముగలిగెనా.

శు॥ దేవాసురయుద్ధములో దేవతలకుసహాయముగ దేవలోకమునకు బోయియుండిన ఖట్వాంగరాజు తనకాయుష్య మొకముహూర్త మున్నదని బృహస్పతివలన దెలిసికొని భూలోకమునకురాగా, అరముహూర్తము గడచెను. మిగత యరముహూర్తమున వసిష్ఠునివలన నుపదేశముపొంది మోక్షమునకు బోయెను. నీకు గావలసినంత కాలమున్నది. భగవద్భాగవతారాధకుడై యుండిన ఖట్వాంగరాజువలె వానిజీవనములో కొలదికాలమైన చాలును బుద్ధిశుద్ధిలేక సంశయాత్ముడైనవాడు కాకివలె నెంతకాల ముండినను ప్రయోజన ముండదు. రాజా! నీకు భక్తి బుద్ధిశుద్ధి యున్నవి నేనుపదేశించుచున్నాను. భయము లేదు.

పరి॥ మరణమాసన్నమైన వారేమి చేయవలయును.

శు॥ మనోబుద్ధులను విరాట్‌రూపమునజేర్చి ధ్యానింపవలయును. (ఈసంగతి గీత 10 అధ్యా. 42 శ్లో. చెప్పబడెను) మనస్సు చంచలముగాన దానిని బుద్ధిచేత దిద్దవలయు.

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

లేకుండినగీత 12 అధ్యా. శ్లోకమువలె మనోబుద్ధులను రెంటిని దిద్దుకొనవలెను. 3 అధ్యా 42 శ్లో వలె ఇంద్రియములను జయింపవలయును

పరీ॥ ఎట్లు ధ్యానింపవలెను.

శు॥ పాతాళమున పాదముగలిగి సత్యలోకమున శిరస్సుకలిగి యీ మధ్యలోకము లందు ఆయా అవయవముల గలిగినట్లు ధ్యానింపవలయును. (పాదములనేల పుట్టెనని చెప్పవలయుననిన నతఁడే కాపాడునని యగుటచేత పెద్దలును యిట్లే అనుసంధించి యున్నారు గీత 6 అధ్యా. 11 శ్లో వలె శుచియైన స్థలమున కూర్చుండి, ధ్యానింపవలయును. అట్లుచేసిన నంతిమస్మరణ దానివలన మోక్షము కల్గును.

పరీ॥ భగవంతుని ధ్యానించిన విశేషమా, మనుబోటివారలా, మీమబోటివారలా ధ్యానించుట.

శు॥ నాభిస్థానమందైన బ్రహ్మ సహా ధ్యానింపవలయును, భగవత్పాదస్మరణచేతనే కదా అతని కృపాపాత్రుఁడై సందేహింపక ప్రళయము ను పూర్వముండినట్లే బ్రహ్మ సృష్టి చేయుచున్నాడు. అందుచేత మనము ధ్యానింపవలయును. అందును స్మరణము, కీర్తనము, శ్రవణము చేయవలయును. గీత 9 అధ్యా॥ 14, 1 శ్లో॥ వలె భగవంతుని నుపాసించవలయును. భక్తిగలుగుటకై వీణాది వాద్యములతో భజించవలయు. సర్వభూషణాలంకృతమైన ప్రాణములేని ప్రతిమను దానముచేసిన నేమి ప్రయోజనము. అట్లే భక్తిలేనిభజన ప్రయోజనకారి కాదు. ఆభక్తికి కారణములు వాద్యవిశేషములు. ఇట్లుచేసిన జ్ఞానయజ్ఞముగ పరిణమించును. గీత 8 అధ్యా. 10 శ్లో॥ వలె హఠయోగము కన్న) ఫలప్రదమగును. (భాగవతముయొక్క ద్వితీయస్కంధము మూడవ యధ్యాయమున ఆరోగ్యైశ్వర్యాదులు కలుగుటకై అన్యదేవతారాధనములు సహా చెప్పబడెను ఇది తగునాయనిన,)

ప్రథమమున నితరదేవతారాధనములను జెప్పి యిట్లు వేదమున జెప్పినమాట ప్రకారము నమ్మ చేయుదురు. అది తగదు కామ్యమో, అకామ్యమో భగవంతు డున్నాడు. వేడినవారికి కృపచేయును. కాన నతనినే తలపవలయునని చెప్పబడును. (ఈసంగతి గీత 7 అధ్యా. 20 శ్లో. మొ. 23 శ్లో. వరకు జెప్పబడెను ఇతరదేవతారాధనల ఫలము స్వల్పమని. గీత 4 అధ్యా. 11 శ్లో. 5 అధ్యా 12 శ్లో. లందు నిష్కర్మముక్తిరీతియే. బంధమోక్షములకు అభిసంధిభేదమేయని చెప్పబడెను. అని శుకపరీక్షిత్తుల సంభాషణమును సూతుఁడు దెలిగింపగా.

శౌన॥ యథావిధిగా హరికథల జెప్పుము.

సూతు॥ మీకింత యిష్టమున్నదా.

శౌన॥ ఆయుస్సు యొక్క విధి. ఆయువు దినదినమే క్షీణించుచున్నది. సూక్ష్మము తెలియబడదు. భగవంతుని విషయమున నుపయోగపడిన కాలమునిజా, తక్కిన కాలము

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation Kolkata. Digitization: eGangotri.

పృథయగును భగవద్విషయమున నుపయోగింపబడిన కాలము సుఖమునకు గారణమగును. మనుష్యజన్మమును భగవంతుడు కటాక్షించినపుడు వానినెవడు తెలపడో వాడు కుక్క పంది మొదలగు పశుప్రాయుడగును. ఇట్టి కారణములచేతనే భగవత్కథల చెప్పుడు.

సూ॥ నేను చెప్పునవి ప్రమాణము లగునా. శుకుడు పరిక్షిత్తునకు జెప్పిన భగవద్గుణములను జెప్పెదను. భగవంతునియొక్క కీర్తనము, స్మరణము, ఈక్షణము, వందనము, శ్రవణము, పూజనము యివి తత్‌క్షణమే సకల పాపపరిహారముచేయును (విఘ్నములు కలుగకుండుటకై భాగవతమున నిట్టి యనేకశ్లోకములు చెప్పబడి యున్నవి) శౌనకాది మహర్షులారా! నేను చెప్పబోవునది పరంపరగ వచ్చినసంగతి. బ్రహ్మ నారదునికి జెప్పెను. ఆసంగతిని పరీక్షిత్తునకు శుకుడు చెప్పెను. దానిని మీకు నేను చెప్పెదను.

సత్యలోకము మొదలుగాగల లోకము లెట్లేర్పడెను. వాని కధిపతి యెవడు. నీవెట్లు పుట్టితివి ఎట్లు కూర్చుంటివి. ఈ మొదలగు సంగతుల జెప్పుమని నారదుడు బ్రహ్మ నడుగగా, భగవంతుడు నిర్గుణుడైనను, సృష్టిస్థితిలయములకై సాత్విక రాజస తామస గుణముల ననుసరించును. ఏలన (ద్వై) భగవదిచ్ఛచేత, (విశి, అతని సంకల్పముచేత, (అద్వై) మాయచేత. భగవంతునియొక్క ప్రకృతి పంచభూతములు, మనోబుద్ధ్యహంకారములై యున్నవి వాటిని గీత 9 అధ్యా 8శ్లో వలె (ద్వై) ఉపాదానముగనుండుటచేత(అద్వై) ఆశ్రయించి, (విశి) అనేకవిధములుగ జేసికొనుచుకొని సృష్టిచేయును గీత13 అధ్యా 6,7 శ్లో. వలె పంచభూతములు, పంచతన్మాత్రలు, అహంకారము, బుద్ధి, అవ్యక్తము (ప్రకృతి) మొదలగు తత్వములచేత బాహ్యాంతరసృష్టి చేసినట్టుల బ్రహ్మచెప్పెను.

నార॥ వటపత్రశాయి సృష్టియెట్లు చేసెను.

బ్ర.— నాకన్నను ముందుగ తత్వములను, పిమ్మట దేవతలను బుట్టించెను. వారు నివసించుటకై స్థలములేక స్వామిని బ్రార్థించిరి. పిమ్మట స్వామి తాను తత్వములందు బ్రవేశించి వానికి శక్తికల్పించగా 24 తత్వములచేత బ్రహ్మాండ మేర్పడెను. (ఈసృష్టిసంగతి మూడవస్కంధమున విస్తరముగ జెప్పబడును) భగవంతుని పురుషసూక్తమున, చరాచర ప్రపంచమును వ్యాపించి మీదపోయిరని చెప్పియున్నది స్వామి ఆ ప్రకారమే మహత్తుగా మహత్తయి, అణువులో నణువై యున్నాడు. 14 లోకములను, ప్రాణులను సృజించి ఘనుడైయుండియు గీత 8 అధ్యా 22 శ్లో. వలె భక్తికి ప్రియుడుగాన, నిట్టివానికి బ్రహ్మదేవుడు నమస్కరించెను అట్లె శుకుడు నమస్కరించెను. ఇట్లుచెప్పి సూతుడును అట్లె చేసెను

భగవంతుడు వేదములను బ్రహ్మకునుఅందనివాడు (అనేకవాదులును యిట్లె చెప్పిరి గీత1అధ్యా. 7శ్లో. వలె, లోకోద్ధారణచేయునట్టివాడు. భాగవతముయొక్క 2స్కంధము7అధ్యాయమున బ్రహ్మ వరాహాది భగవదవతారముల చెప్పుచు, కృష్ణావతారము

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

ను 10 శ్లోకములచే జెప్పెను. ఎవరికిని సాధ్యముకానట్టి కార్యములను జేసియుండుటచేత కృష్ణావతారము గొప్పగ భావింపవలెననియు చెప్పెను. భూమిలోని అణువులను లెక్కింప వచ్చును కాని భగవన్మహిమములను దెలియవలను కాదు.

నారాయణుడు పవళించియుండగా నాభికమలము వికసించెను. అందు బ్రహ్మ పుట్టెను. అతనికి సృష్టిచేయుట కేమియు దోపదయ్యె. అంతయు జలమయమై యుండెను. అపుడతనికి క మొదలు మ వరకుగల యిరువదియైదక్షరములలో పదునారవ అక్షరమగు త, ఇరువదియొకటవదియగు ప, రెండుచేరి తప అని రెండుమారులు చెప్పినట్లు వినబడెను. సర్వమును వదలిన మహర్షులకేది ధనమో, 16-21 అక్షరములు చేరిన సాధనమగునో దానిని చేయుమని వినబడగా ఆ ప్రకారము బ్రహ్మ వేయిసంవత్సరములు తపమాచరించెను. తోడనే దివ్యదృష్టి కలిగెను పద్మనాభుని నాభికమలము యొక్క నాళమున తోవ కనబడగా బ్రహ్మ అందు పోయి పోయి వైకుంఠమును జేరెను. సుముఖుడను స్వామిద్వారపాలుడు ప్రకృతిబద్ధుడగు బ్రహ్మను సన్నిధిలోనికి రావల దనినందున అపచారపడి మరుజన్మమున ప్రహ్లాదుడై పుట్టెను. బ్రహ్మ 'నిత్యసూరులచేత సేవింపబడుచుండు శ్రీమన్నారాయణుని దర్శించుచు ఆనందించునపుడు స్వామి దృష్టిని మరపెను. అపుడు బ్రహ్మకు జ్ఞానము మాత్రముండెను. ఈసంగతి లోకులకు దెల్లముగుటకై బ్రహ్మయాజ్ఞచేత నారదుడు వ్యాసున కుపదేశించి భాగవతమును రచింపుమనెను వ్యాసుడీకథనురచించి శుకునికి జెప్పగా నతడు పరీక్షిత్తునకు దెలిపెను. నేను మీకు దాని జెప్పుచున్నానని సూతుడనెను. భూమిమొదలగు పంచమహాభూతములు తమవలనగలిగిన ఘటపటాదులయందు చేరియుండునట్లు పంచభూతములవలన గలిగిన భూతములందు భగవంతుడు చేరియుండును. ఇంద్రచంద్ర వరుణులును ఆతడే. స్వరాట్, ఆత్మ అన్ని అతడే. ఏలన శరీర శరీరిసంబంధ ముండుటచేత. 84 లక్షల ప్రాణిభేదములు కలవు. అవి దేవతిర్యఙ్మనుష్యాది రూపమున నున్నవి. అని సూతుడెఱింగింప సూతుడా! భగవంతుడు చేయునట్టి సృష్టిసంగతి సంగ్రహముగ చెప్పితిరి విపులముగ జెప్పుడు. తీర్థయాత్రకు బోయివచ్చినవిదురుడు మైత్రేయునివద్ద అనేక సంగతులను గ్రహించి జ్ఞానియై వచ్చెనని తెల్పియుంటిరి. విదురమైత్రేయుల కచ్చట సంభాషణ జరిగెను. వారి స్నేహమెట్లేర్పడెను. మైత్రేయునొద్ద విదురు డేరహస్యములను దెలిసికొనెను. ఆ సంగతులను మాకు దెలుపుమని శౌనకాదులు అడిగిరి, ఈసంగతియే పరీక్షిత్తు శుకుని నడుగగా నాతడీరీతి దెలిపియుండె. దానినే మీకు జెప్పెదనని సూతుడు చెప్పదొడగను

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

తృతీయస్కంధము.

వరాహావతారము, హిరణ్యాక్షవధము.

లోభియైన దుర్యోధనుడు సంధిచేయుటకై వచ్చిన కృష్ణుని మాటను సహా లక్ష్యపెట్టక పాండవులకిచ్చినట్లయిన గ్రామములే కాక సూదిమోపునంతతావు నిచ్చుటకు సహా సమ్మతింపకపోయెను. దుర్యోధనుని పితృవాదమువలన వంశనాశన మగునని ధృతరాష్ట్రుడు విదురునితో జెప్పి విలపించెను. పిమ్మట విదురుడు దుర్యోధను నుద్దేశించి నీ యఖండ భూమండలాధిపత్యమునకు సమభాగులగు పాండవులకు గొన్ని గ్రామములైన నీయకపోతివేని యుద్ధము కలుగునని బుద్ధిచెప్పబోవగా తను కాలమునాడు విపరీతబుద్ధి కలవాడై. నాకు బుద్ధిచెప్ప నీవెవ్వడవు. నీవు ధృతరాష్ట్రుని సహోదరుడవై తలచుచున్నావు కాని దాసీపుత్రుడవే కద అని విదురుని దూషించెను. దుర్యోధనుడు చెప్పిన మాట నిజముకదా యని యెంచి విదురుడు విరాగుడై ధనుర్బాణములను దుర్యోధనునింటి వాకిట బడవైచి, దుర్యోధనుని గురునిగ భావించి తీర్థయాత్రకు జనెను. భగవద్గీత 7 అధ్యా. 14 శ్లో. వలె దుర్యోధనుని దుర్బుద్ధికి భగవన్మాయయే కారణమని విదురుడు తలచెను. ఇదియే విదురుని తీర్థయాత్రకు గారణము. విదురు డనేకతీర్థములందు స్నానము చేయుచు పోయి యమునానదియందు కృష్ణుని మంత్రియు శిష్యుడును జ్ఞానియునగు ఉద్ధవుని సంధించి కృష్ణునియొక్క ఆతని బంధువులయొక్క క్షేమమును విచారించెను. ఉద్ధవుడపుడు కృష్ణునియందుగల భక్తివిశేషము చేత నానందబాష్పములనింపి కృష్ణజననము మొదలు కంసవధమువరకు సకలసంగతులను నుడివెను. ప్రకృతిబద్ధులగు జీవులు తన్ను సాక్షాత్తుగ నారాధింపజాలరని యెంచి నారాయణుడు కృష్ణరూపుడై జనించి, 9 అధ్యా. 26 శ్లో. వలె పత్రంపుష్పం ఫలంతోయం అని ప్రీతితో నిచ్చు స్వల్పమునైనను గైకొందునని పరమకృపతో నానతిచ్చెను. స్వల్పసంతోషులై గొప్ప ఫలప్రదుడుగనుండు యితని నారాధింపరాదా. ఇట్టి మహాత్ముడిక లోకమును విడిచిపోవ నున్నాడేయనియు, లోకముయొక్క దౌర్భాగ్యమనియు జెప్పి దుఃఖించెను. భగవద్గీత 10 అధ్యా 9 శ్లో. వలె వీరు పరస్పరము ఆనందించుచుండిరి. ఉద్ధవుడు సకలకథలు చెప్పి విదురుడా యని పిలువగా నతడు హరి యీలోకమును వదలిపోవుటకైయేడ్చి యతని యంతర్ధానమునకు గారణమడిగెను. దుష్టశిక్షణ శిష్టరక్షణము లాయెను. యదుకులము భూభారము కాగా స్వకులమును జంపజాలక కృష్ణు డూరకుండెను. కృష్ణుని సంబంధమైన కులము నొక్కశత్రుడైనను యెదిరింప సాహసింపలేదు. హృషీకేశుని ప్రేరణచేత యాదవులకు దుర్బుద్ధిపుట్టగా వారు కృష్ణుని పుత్రుండగు సాంబునికి గర్భిణీస్త్రీ వేషమువేసి యొకఋషియొద్దకేగి ఆగర్భమందుండు శిశువు ఆడుదా మగవాడా యని యడిగిరి. అపుడామహర్షి కోపించి మీవంశనాశనకరమగు ముసల

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation;Kolkata. Digitization: eGangotri.

ము (అనగా రోకలివంటి ఆయుధము) పుట్టునని శపించగా నది యట్లె పుట్టెను. వారు దానిని రాచి సముద్రమందు గలిపిరి. అది తుంగయై పుట్టెను. ప్రభాసతీర్థమునకు యాదవులు పోయియుండి పరస్పరము కలహించి యచట మొలచియుండిన తుంగలతో కొట్టుకొని చచ్చిరి. కృష్ణుడొక యశ్వత్థవృక్షముక్రింద గూర్చుండి నేను వైకుంఠమునకు బోయెదను నీవు బదరికాశ్రమమునకు పోయి వ్యాసునివద్ద నుపదేశముపొందుమని చెప్పెను. అట్టి కాలము రాబోవుచున్నది. అని యుద్ధవుడు విదురునితో జెప్పి దుఃఖించెను కృష్ణుడు నీకు జెప్పిన సంగతులను జెప్పుమని విదురుడడుగగా గంగాతీరమున వసించు మైత్రేయుడునూ అప్పుడా సంగతులను వినెను. అతనియొద్ద, తెలిసికొనుమనిచెప్ప ఉద్ధవుడు బదరికాశ్రమమునకు పోయెను. విదురుడు మైత్రేయుని దర్శించి తన్ను ఉద్ధవుడు పంపెననిచెప్పి తత్త్వోపదేశము చేయుమని వేడెను. తన్ను భగవత్కథలడిగినందున పరమానందభరితుడై మైత్రేయుడు విదురుని యాలింగనము చేసికొనెను. భగవత్కథలందు రుచియుండుటచేతి దాని నారదాదులనుభవింతురు భగవద్గీత 7 అధ్యా. 14 శ్లో॥ ఎలె నతడు పరమసులభుడు. భక్తిసులభుడు అట్టివాని భగవద్గీతయందు 7అధ్యా. 15 శ్లోకమున చెప్పబడినపాపులు (అనగా మొదలే తత్త్వములను విననివాడు, వినియు దెలియనివాడు, తెలిసియునమ్మనివాడు, వినియు, దెలిసియు, తానునమ్మక చెడి,అంతయేకాక నితరులనుసహా చెరచువాడు యిట్లు ఒకనికన్న నధికపాపియగు నొకడును) పరమాత్మని నెరుగరు. నీవు వ్యసనపడవలసినవారికన్నను అధికముగ వ్యసనపడదగినవారు. లోక మిట్లుండగా నా భాగ్యవశమున నీవిట్లుపదేశింపుమని యడిగితివని మైత్రేయుడు విదురుని కొనియాడి సంతోషించెను. (మనశ్శుద్ధిలేనివారు భగవంతుని భక్తిసేయరు. ఇతరసుఖములు ఒక్కొక ఇంద్రియమునకు సుఖమిచ్చును, భగవంతుని విషయము సకలేంద్రియముల కానందము కలిగించును.) మైత్రేయుడు సంగతిని జెప్ప నారంభించెను

నారాయణుడు మహాప్రళయమున జలమందు పవళించియుండి, తన సంకల్పముచేత నిరువదినాల్గు తత్త్వముల సృష్టించి దేవతలను బుట్టించెను వారిచేత ప్రార్థింపబడి తానిరువదినాల్గు తత్త్వములందు ప్రవేశించి బ్రహ్మాండమును సృష్టించెను. వానికి కావలసినదేమియు లేకుండినను వానికిది లీల అని మైత్రేయుడనగా నీకథ సవిస్తరముగ జెప్పుమని విదురుడడిగెను. చరాచర ప్రపంచమంతయు నీటమునిగియుండగా నారాయణుడు యోగనిద్రయందుండెను. పిమ్మట బ్రహ్మాండమును సృష్టించి వేయిసంవత్సరములు శేషతల్పమున బరుండియుండెను. పిమ్మట సృష్టిజరుగవలయునని తోచెను. తోడనే నాభికమలము వికసించగ నందు బ్రహ్మపుట్టెను. అతనికి మిన్నుమాత్రము గోచరమగుచుండెను. అపుడాత డాకసమున నాల్గుప్రక్కల పరికించిచూచెను అందుచేత నాల్గుముఖము లేర్పడెను. అపుడతడు యోజించి తామరతూడులో ప్రవేశించెను అతనికి తపతపయను శబ్దము విన

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

బడెను. అతడట్లే వేయి సంవత్సరములు తపమాచరించెను స్వామిదర్శన మాయెను. బ్రహ్మదేవుడపుడు తన జన్మసాఫల్యముగ నేదైన నొక కార్యమును నియోగించి దానిసజేయుటకు శక్తిసహా కలిగింపుమనియు లేనన్న నంతర్ధానము కావింపుమనియు వైకుంఠుని బ్రార్థించెను. భగవద్గీత ౪ అధ్యా॥ ౧౧ శ్లో॥ (ద్వైత, అద్వైత) చిల్లరఫలములో, జ్ఞానముద్వారా మోక్షమో, దేనిని కోరినను యిత్తును (విశి) గాయుడో, కృష్ణుడో యేరూపమునదలచిన నట్లు రక్షింతును అనినవాడ వీవు అనియును స్తోత్రముచేసెను. స్వామి సంతోషించి నన్వ అభయమిచ్చి ఉపనిషత్తునుపదేశించి సృష్టివిధముచెప్పి, శక్తినిచ్చెను. పిమ్మట దేవతలును సృష్టింపబడిరి. కాలము యేర్పరుపబడెను. ఇన్నిటికిని నియామకుడు స్వామియేను. అని మైత్రేయుడుచెప్పగా స్త్రీపురుషులే సృష్టికి గారణమని తోచుచున్నదే యని విదురుడడిగెను. బ్రహ్మ తానొక్కశ్రమ పడనేలయని తలచి తనరూపమును స్త్రీపురుష రూపములుగ జేసికొనెను. అపుడు స్త్రీరూపమున స్త్రీశిశువును, పురుషరూపమున పురుషశిశువును బుట్టిరి వారే శతరూప స్వాయంభువ, మనువు అనువారు వారు భార్యాభర్తలై, ప్రియవ్రతుడు, ఉత్తానపాదుడు అను పుత్రులను, ఆకూతి, దేవహూతి, ప్రసూతి యనుపుత్రికలఁబడసిరి స్వాయంభువమనువు యీ పుత్రికలను క్రమముగరుచిప్రజేశ్వరునకు, కర్దమప్రజేశ్వరునకు, దక్షప్రజేశ్వరునకు నిచ్చి వివాహముచేసెనని మైత్రేయుడనెను. స్వాయంభువు యేమిచేసెనని విదురుడడుగగా సృష్టిచేసెనని మైత్రేయుడనెను. ఆసంగతి చెప్పుమని విదురుడు కోరెను ప్రళయానంతరము మాత్స్యసృష్టిగనుండెను సృష్టికార్యము చేయుమని బ్రహ్మచేత నియోగింపబడిన మనువు తానును సకలప్రజలును నివసించుటకు భూమి కావలయునని యడుగగా, సముద్రమున మునిగియున్న భూమినెట్లు లేవనగునని యోచించి బ్రహ్మచింతించెను. అపు డంగుష్ఠమాత్రమైన పందిపిల్ల బ్రహ్మనాసికారంధ్రమునుండి వెడలి ప్రత్యక్షమై అంతలోపల మహత్తంతయు వ్యాపించెను. బ్రహ్మ ఆతని హరియని తెలిసి స్తోత్రము చేసి తనకోర్కెను దెల్పెను. ఆవరాహము పాతాళములోనుండిన భూమిని పంటితో గ్రుచ్చితెచ్చునపుడు హిరణ్యాక్షుడు గదతోడవచ్చి అడ్డగించెను. అపుడు స్వామి వానిచక్రముతో జంపి బ్రహ్మకు భూదానముచేసెను. అతడే ఆదివరాహుడు. బ్రహ్మ ఆ యాదివరాహమునుద్దేశించి, స్వామీ! నీవు అఘటనఘటనా సామర్థ్యుడవు. అందుచేత నే ప్రార్థించినపుడు వచ్చి రక్షించుచుండుమని స్తుతించెను దేవతలు నారదాదులు స్తుతించిరి అని మైత్రేయుడు చెప్పగా హిరణ్యాక్షు డెచ్చటనుండి వచ్చెను. వాని కథ చెప్పుమని విదురుడడిగెను. భగవద్గీత ౧౦ అధ్యా. ౬ శ్లో. వలె మరీచి బ్రహ్మకు మానసపుత్రుడు. అతని పుత్రుడు కశ్యపుడు దక్షునికూతురు దితి. వీరిరువురును దంపతులై యుండిరి. దితి యొకనాడు సంధ్యాకాలమున కామపీడితురాలై సంధ్యావందనమునకు బోవు తనభర్తను ఆటంకపరచెను ఇది కూడనికాలము. శివుడు వృషభా

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

రూపుడై తనగణములతోడ సంచరించుచుండెను. భోగస్త్రీలకేకద యిట్టికోరిక. నీవంటిసాధ్వికిట్టి యిచ్ఛ కూడదని కాశ్యపు డనేకవిధముల భార్యకు బుద్ధిగరపెను. ఈసంగతులన్నియు నే నెరుగనా, యిదివరలో నెన్నడైన నిట్లడిగియుంటినా. సహింపజాలనని దితి భర్తను కొంగుపట్టి వదలక అనేకవిధముల బ్రార్థించెను ఇంతన కొడబడిననో ధర్మహాని ఒడబడనినో ధర్మపత్నికి శిక్ష అని యోజించి, యేమియును తోచక కశ్యపుడు భగవంతుని నుద్దేశించి బలులు చెప్పుమని ప్రార్థించెను. భగవదిష్టము సహా తెలియదయ్యెను ఇది భగవత్సంకల్పమేయని తలచి భార్యయిచ్ఛను దీర్చెను. తోడనే ఆమె గర్భము దాల్చెను. ఇంతమూర్ఖురాలివై నన్ను నిర్బంధించినందున నీగర్భమందు బుట్టబోవు యిద్దరు పుత్రులును త్రైలోక్యకంటకు లగుదురని కశ్యపుడు శపించెను. దితి యనేకవిధముల బ్రార్థించగా ప్రహ్లాదుడను మనుమడు పుట్టి నీకు సంతోషము కలుగజేయునని ఆయన వరమిచ్చెను దితి గర్భస్థులకై భయమొంది నూరుసంవత్సరములు ప్రసవింపకయుండెను ఈగర్భస్థులు వృద్ధియగుకొలదిని లోకములన్నియు చీకటికమ్మెను. ఇట్లుచీకటి కలుగుటకు కారణమేమని దేవతలు బ్రహ్మను స్తోత్రము చేసి యడుగగా వారు ద్వారపాలురు మాకు ముందటినాడైన సనకాదులు వైకుంఠమునకు బోయిరి ఆవైకుంఠము కల్పవృక్షములతోను దివ్య పరిమళము గల పుష్పములతోను ఫలములతోను నిండియున్న వృక్షములతోను ప్రకాశించుచుండెను. రత్నమయవిమానములందు ముక్తులు సంచరించుచుండిరి. పాదసరములను గలిగి శృంగారముతో నడచుచుండిన లక్ష్మీదేవి హస్తమున గల పద్మముతో రత్నఖచితమగు గోడలను అచటి భూమిని తుడిచి ముగ్గిడుచుండినది. నవరత్నములలో ప్రతిఫలించు లక్ష్మీదేవి యొక్క రూపము సహస్రములుగా దోచి స్వామి కనేకపరిచారికాస్త్రీ లుండినటుల ముక్తులకు తోచుచుండెను ఆమె కటాక్షమునకై బ్రహ్మాదులు తపమాచరింతురు. అట్టి లక్ష్మి భగవంతుని పరిచారికయై యుండెను. ఇట్టి వైభవముతో నున్న వైకుంఠము చేరి సనకాదులు వైకుంఠుని జూడగోరిరి. జయవిజయులను ద్వారపాలురు వీరి నాటంకపరచిరి. భగవద్దర్శనమునకు భంగము గలిగించిన మీరు యిచట నుండదగరు భూమియందసురులై జన్మింపుడని సనకాదులు శపించిరి. స్వల్పతప్పిదమునకింత ఘోరశాపమీయనగునా యని వారు వాదింపసాగిరి. ఈసంగతి నెరిగి హరి తానుస్వయముగ వీరిసమీపమునకు రాగా, ద్వారపాలురు తమకు గలిగిన యన్యాయమును స్వామికి విన్నవించిరి నాభక్తులమాటను దప్పించుటకు నాకు శక్తిలేదు. మీరాజన్మముల ననుభవింపవలసినదేను. అయితే వారు యిన్ని జన్మములని చెప్పలేదు కావున మూడుజన్మము లెత్తుడని నేను మీ కాజ్ఞ యిచ్చుచున్నాను. నేనే మిమ్ములపంపి పిలుచుకవత్తును అని స్వామి వారికిచెప్పి, ఋషులను జూచి మరల వీరిచటికి వచ్చుటకు నాజ్ఞ యిండని కోరెను. వారపుడు సిగ్గుపడి ద్వారపాలురశాపవిముక్తి చేయరాదాయని ప్రార్థించిరి. మీరు చెప్పినను నేనుచెప్పినను ఒ

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

క్కలేను. భక్తులమాటను ద్రోయను వశుసపడదనెను. ద్వారపాలురు సదా మీసమీప మందుండి కైంకర్యముచేయువారు. మేమందులకు విరుద్ధులము వారికపకార మొనర్చితిమి. వారి ననుగ్రహింపుడని సనకాదులు హరిని ప్రార్థించిరి. మీయపయమున నపచారప డకేని నాభుజముసైనను ఛేదింతుననిచెప్పి హరి భక్తులమీదగల ప్రీతినివ్యక్తపరచెను నా నా మము సుక్కమాంసభక్షకునిసహా ముక్తునిచేయగలదు. భక్తులగు మీవల్ల నాకద నాకు కీర్తిక లుగుచున్నది అని స్వామిచెప్పగా నీచరణభజనచేయు భక్తులకంత ప్రభావమాయని సన కాదులడిగిరి. మంత్రముచెప్పి యజ్ఞముచేసి హవిస్సును యిచ్చినను నాకంతతృప్తిలేదు అ గ్నిముఖమున నంతతృప్తిగ భుజింపను. స్వవర్ణాశ్రమోచిత కర్మముచేయుచు నాకఫలను విని సరిగానడచు బ్రాహ్మణునకిచ్చు ఒక్కొక కబళమును భుజింతును అనిచెప్పి బ్రాహ్మ ణులగౌరవమును దెలిపిరి. ఏలన అట్టివాడు — అధ్యా — శ్లో ఎలె నివృత్తిః ర్మస్వారా అంతఃకరణశుద్ధిగలవాడుకద. వీరికతియింతేయనియు యీశాపము నేనే యిచ్చితినని తె పుడనియు స్వామి చెప్పెను. సనకాదులు హరిని సేవించి పోయిరి. దేవతలారా, అ ద్వార పాలురె దితిగర్భస్థులైయున్నారు. మన కందరకును సంకటము గల్గింపక మానరు అని బ్రహ్మ చెప్పెను. గతియేమియని దేవత లడుగగ నాకును స్వాతంత్ర్యము లేదనియు,హ రిని ప్రార్థింతమనియు, సృష్టిస్థిత్యాదుల నెవడు చేయునో, యెవ్వని మాయను సనకాదు లు, నేను, నారదుడు దాటజాలమో అట్టి భగవంతుడే త్రైలోక్యనాశకుడగును. బాల్య యౌవన, వృద్ధాప్య అవస్థలకు నాథుడైనవాడే యీకార్యము చేయవలయును నావలన కాదు. అని బ్రహ్మ దేవతలకు జెప్పెను. విదురా! నూరేండ్లు గడచిన పిదప దితి యిద్దరుపు త్రులగనెను. వారే హిరణ్యాక్ష, హిరణ్యకశ్యపులు హిరణ్యాక్షుడు, పాతాళమునకు దిగ్విజయమునకై పోయియుండెను. అపుడే వరాహునిచేత జంపబడెను. అని మై త్రేయుడు తెలిపెను.

(4) కపిలావతారము, కపిలదేవహూతి సంవాదము.

బ్రహ్మదేవుడు పదునాల్గు మనువులను సృజించెను. వారిలో స్వాయంభువమను వు మొదటివాడు. ఈతనికథను మైత్రేయుడు విదురునకుజెప్పగా శుకు డాసంగతిని పరీక్షి త్తునకు జెప్పెనని సూతుడు శౌనకాదులతో జెప్పెను. శతరూప స్వాయంభువమనువు లకు ప్రియవ్రతుడు, ఉత్తానపాదుడు అను పుత్రులును, ఆకూతి దేవహూతి ప్రసూతి యను పుత్రికలును గల్గిరి. ఆపుత్రికలలో రెండవకూతురిని కర్దమప్రజేశ్వరున కిచ్చి వివా హముచేసిరి. ఆవివాహమెట్లు సంఘటించె ననగా,

భగవత్సంకల్పమున బ్రహ్మ పుట్టెను. బ్రహ్మ తానుబుట్టించిన కర్దమప్రజేశ్వరుని సృష్టిచేయుమని యాజ్ఞాపించెను. తపముగావింపక ప్రజాసృష్టి చేయవలయునా యని

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

యొసగి కర్దముడు పదివేలసంవత్సరములు తపమాచరించగా పరమాత్మ తృప్తుడై ప్రత్యక్షమై
నీకేమి కావలయునని యడిగెను. నిన్నుదప్ప నితరమును గోరిన కామ్యకర్మముగ పరిణమిం
చునుకదా. భగవద్గీత ౭ అధ్యా. ౨౦,౨౩, ౧౮ శ్లోకములందు కామ్యకర్మములను కామ్యక
ర్మలను నిందించితివికదా. నాకేమియు నక్కరలేదని కర్దముడనెను నీకు భక్తివైరాగ్యము
లు సంపూర్ణముగ నున్నవి. నివృత్తికర్మము నే చేసితివి. అట్లును మనసున నేదో కోరిక
యుండలేదాయని భగవంతుడడుగ వివాహము చేసికొన నిచ్ఛయున్నదని కర్దముడనెను
ఇందునకింతతపమాచరించవలయునాయని భగవంతుడడుగ, వివాహము స్త్రీరూప మాయయని
యు భగవద్గీత ౭ అధ్యా ౧౪ శ్లో॥లో చెప్పినమాయ అదియేయగుటను, ఆమాయ నతిక్రమిం
చుటకు వలనుపడదనియే, నందుచేత దనకు ప్రాప్తించు భార్య సర్వసద్గుణరాశి యుండ
వలయుననియు, సత్ప్రజాభివృద్ధికి కారకురాలైనదిగ నుండవలయుననియు, కేవల మాత్రీచేత
చిక్కినట్టుండకూడదనియు, ఇన్ని కష్టములేల పెండ్లి యాడకుండగాదాయనిన బ్రహ్మగారాజ్ఞా
పించినాడనియు, గాన యిట్టిసంకటములలో జిక్కకుండునట్లు కటాక్షింపుమనియు కర్దము
డు భగవంతుని ప్రార్థించెను. కామ్యాకామ్యకర్మలకు రెంటికిని నీవేఫలమిచ్చువాడవు కల్ప
వృక్షమువంటివాడవు అన్నిటికి మూలము నీపాదారవిందము. దాని నాశ్రయించితి నని
కర్దముడనగా, నివృత్తికర్మ చేసితినంటివి ఇపుడిటులేల అనుచున్నావని భగవంతుడడు
గగా దురాశచేతను, భగవద్గీత 4 అధ్యా॥ 16 శ్లో॥వలె వారువారుకోరు అపేక్షితముల ని
చ్చువాడవుగాన నీచరణము లాశ్రయించితినని కర్దముడనెను వివాహమునకై యత్నము
కావింపుమని స్వామిచెప్పగా నాభారము నీయదియని కర్దముడనెను స్వాయంభువమనువు
తనకూతురిచ్చుటకు నిన్ను వెదకికొని యెల్లుండి కిచటికి వచ్చునని చెప్పి హరి అంతర్ధానమా
యెను. ఆమనువట్లే తనసతితోడ పుత్రికను బిలుచుకొని కర్దమప్రజేశ్వరుని సన్నిధికి వచ్చి
తన కొకగొప్ప యుపకారము కావింపుమని ప్రార్థించెను. వివాహకుతూహలుడై యత్యా
తురతతోనున్న కర్దము డందులకు సమ్మతించెను. మనువు తనకుమారిత నంగీకరింపుమని కో
రగా విధ్యుక్తముగ వివాహము గావింపుడని కర్దముడనెను. భర్తయనుమతిని గైకొని
శతరూప తనపుత్రికనుగాంచి, అమ్మా! నీకీవరుని యందనురాగ మున్నదా యని యడుగగా
నామె తల్లితో జననీ కోటిసూర్యప్రకాశుడై తపస్సుచేత బ్రకాశించెడు యీపతి నాక
త్యంత ప్రియతముడని చెప్పెను. ఆతలిదండ్రులు తమకుమారితను కర్దమ ప్రజేశ్వరునకు వి
వాహముచేసి ఆమెనువదలి తమపట్టణమగు బర్హిష్మతికి బోయిరి స్వామి వరాహావతార
మెత్తినపుడు రెక్కలను విదిలించగా పడిన ముండ్లు దర్భలై పుట్టెను. ఆదర్భలు పడిన
యూరని యర్థము దేవహూతి భక్తిశ్రద్ధలతో పతిశుశ్రూష చేయ నారంభించెను ఆ
మె కాననమున నేమిసౌఖ్యములు లేకున్నను పతియోగ్యతను చాటించి ఆనందించు
చు శుశ్రూష చేయుచుండెను. కేవల యోగ్యతకై ప్రీతి కలుగునా యనిన పార్వతికి

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

శివునియం దనురాగ ముద్భవించలేదా. పేదవారి పడుచైన నిర్బంధించి పని చేయించనగును గొప్పవారింటి కన్యకు పని చెప్పుటకే భయము శ్రీమంతుం డాతురయ్యెను దేవహూతి సకల కైంకర్యములను చేయుచుండగా భర్త సంతోషముకలిగి నీకేమి కావలయును ఏమి యడిగినను నాతపస్సు ప్రభావమువలన గలుగునని చెప్ప దేవహూతి భర్తను గాంచి మీభార్య నగుటచేత నాకాముష్మికసుఖమునకు కొరతయుండదు. ఐహికసుఖము కలుగలేదు. అందుచేత నాశరీరము బహుశుష్కించి యున్నది. మీవిషయమున నాకీసుఖము కలిగెను మీరిందుకు సమ్మతింపరేని నాప్రాణహాని కల్గును. ఆపాపమునకు మీరే పాత్రులగుదురు నా యాత్మ మనస్సు అల్లాడుచున్నదని యు చెప్పెను. అందుకు కాంత కీపుణ్యమేమి చేయవలయుననగా నొక భవనమును నిర్మించుడని దేవహూతి యడిగెను. ఈమె కోరినతోడనే రత్నఖచితమైన విమానము తలచినచోట దీసికొనిపోవునట్టిది యేర్పడెను. దేవహూతి తన భాగ్యమునకై సంతసించి యట్టిదివ్యభవనమున పరిచార రహితముగ నుండవలయును గదా యని యోజించగా దాని సేరిగి కర్దమప్రజేశ్వరుడు తాను విమానమున గూర్చుండి భార్యను సరస్వతీ నదిలో స్నానముచేసి వచ్చి కూర్చుండుమని యాజ్ఞాపించెను. ఆమె భర్త యాజ్ఞచొప్పున నదికిపోయి నీట మునుగగా నామె భర్త తపఃప్రభావముచేత నాతీర్థమున వేయిమంది స్త్రీలుండి దేవహూతికి నానోపచారములు సేయదొడగిరి (తపస్సనగా గీతాచార్యునిచరణధ్యానమే). ఆకన్యలు తామరస నీలోత్పలములవంటి దేహపరిమళము కలిగి యుండిరి. దేవహూతి భర్త సమీపమునకు బోవలయునని తలచినతోడనె విమానము అందుండెను ఇంకను నీకే కోరిక గలదని కర్దమప్రజాపతి యడుగ ఇంద్ర వరుణ కుబేర మొదలుగాగల లోకములను జూడవలయునని దేవహూతి కోరెను. అట్లె వారు అన్ని లోకములకును బోయి యచ్చటచ్చట కొన్ని దినములు గడపుచుండిరి. నక్షత్రమండలమధ్యమందు చంద్రునియట్లు రత్నఖచిత విమానమున కర్దముడు ప్రకాశించెను. రోహిణి యటు దేవహూతియు, ఉపనక్షత్రములట్లు పరిచారికలును గానబడిరి. ఇటులైహికసుఖములనుభవించుచు నూరు సంవత్సరములుగడిపిరి. దేవహూతితొమ్మండ్రగుకూతులం గనెను. అయినను వారత్తవారిండ్లకు బోవువారు పతి తపమాచరించునపుడు తనకు సహాయుడై యుండుటకై దేవహూతి యొకసత్పుత్రుని ననుగ్రహింపుమని భర్తను ప్రార్థించి యతని యనుగ్రహంబున నతికి వశుడై యుండు భగవంతుని గర్భమునదాల్చి ప్రసవించెను అరణికర్రలోనుండి నిప్పుపుట్టినట్లు భగవంతుడు గర్భయాతనాసంబంధములేక పుట్టెను. అతడె కపిలుడు. శ్రవణమననముల చేసి అధ్యాత్మ ధ్యానము చేయువారితో గలసి తిరుగువాడగు సర్వేశ్వరు డవతరింపగా విచారించుటకై బ్రహ్మ తానుస్వయముగ వచ్చి వీరిని సేవించి స్తోత్రముచేసి పోయెను. కర్దముడు తన తొమ్మిది కుమారితలను తగు మహర్షుల

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

కిచ్చి వివాహము చేసెను. వీరిలో నొకతె అరుంధతి ఈమె వసిష్ఠుని భార్య. కర్దముడు భార్యను కొడుకునకు నప్పజెప్పి తాను తపస్సునకు పోఁగోరగా కపిలుఁడు తండ్రి నుద్దేశించి, జనకా! మాతల్లి యిహసౌఖ్యము ననుభవించెను. పరమునకై నే నుపదేశించెదను మీరు యథేష్టముగ తపమునకు గుడను చెప్పి యంపెను. పిమ్మట దేవహూతి కపిలుని జూచి నీవు పరమాత్ముఁడవు నిన్ను నమ్మినవారి సంసారబంధమునుండి విడిపించువాడవు నిన్ను శరణము పొందెదను ప్రకృతి పురుషులచేరిక. తత్వము తెలియగోరెద. నీవు మంచి మనసుతో నుపదేశించిన నాకేమి కొరత యుండును అనెను. అపుడు కపిలుడై యవతరించిన స్వామి ఉపదేశించెను. ఆయుపదేశమునకు కపిలదేవహూతిసంవాద మని పేరు.

క.—అమ్మా! ఐహికాముష్మికములకు సుఖదుఃఖములకు నన్నిటికిని మనసేకారణము. గీత అధ్యా 6, శ్లో వలె మనసే శత్రుమిత్ర పక్షముల నవలంబించును. మనసును దిద్దిన నొకని బంధువగును. అట్లు చేయనివానికి శత్రువగును. కర్మ, జ్ఞాన, ధ్యాన, ధర్మముల నేదిజేసినను మనసు సరిలేకుండిన ప్రయోజనములేదు. అది శబ్దస్పర్శరూపరసగంధాది విషయములందు సంబంధపడునేని సంసారహేతువగును భగవంతునియందు సంబంధపడునేని మోక్షహేతువగును

దే.— భగవంతునియందు దీడుపడు టెట్లు.

క.— భగవద్గుణముల వినిన భక్తికల్గును.

దే.— భగవత్కథ లెవ్వరు చెప్పుదురు.

క.— పెద్దలు.

దే.—గీత 13అధ్యా 11 శ్లో. వలె,జనులతోడ చేరరాదు. దాని రుచి నెరుగుటకు నితరుల సహవాసము చేయవలదా.

క.— భక్తికి. వేదాంతవిచారమునకు మోక్షమార్గమునకు విరోధులగువారితో జేరరాదుకాని సాధువుల నాశ్రయించియే తీరవలయు, వైరములేక వైరాగ్యముకలిగి సంగము లేకయుండువారు సంగదోషముల పోగొట్టుదురు.

దే.— వారి నాశ్రయించుటచేత నెట్లు లాభము కలుగును.

క.— భగవత్కథల జెప్పుదురు. అందుచేత మనసును చెవులకు ఆనందమగును. మధురముగ నుండును. హరికథాశ్రవణముచేత మోక్షమార్గమగు భక్తి శీఘ్రముగ గల్గును. అది శ్రద్ధతో గూడియుండును. అచట భక్తికలుగగనే విషయములందు విరక్తికలుగును. ధ్యానము కల్గును. ఇట్లు భక్తివైరాగ్యధ్యానములు కుదిరినవాడు పరుగెత్తు స్వభావముగల మనసును నిలుపును. అందుచేత యత్నము చేయును. భగవద్గీత 6అధ్యా.వలె మనసు నిలుచును. త్రిగుణములందును మనసు మారదు ధ్యానము కలిగిన అపరోక్షజ్ఞానము కలుగును.

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

మహాభక్తి కలుగును. సాధనభక్తిపోయి సాధ్యభక్తి కలుగును. సాధనభక్తిచేత జగదీశుడైన నన్ను పొందుదురు

7 అధ్యా 19 శ్లో వలె అనేక జన్మములకుగాక 5 అధ్యా॥ 19 శ్లో. వలె సాధుసహవాసముచేత యీజన్మముననే మోక్షము కలుగును. అందుచేత నన్ను మీగోష్ఠియందు చేర్చుకొనుడని సాధులను ప్రార్థింపవలయు. ఉపదేశమననేమి మనసు స్థిరిచేసికొనవలయు.

దే— అట్లు కలుగునా.

క.— ప్రకృతిబంధముండినసే జన్మము కలుగును. అప్రకృతిబంధకములు భక్తిచేత పోవును

దే— పెద్దలన వయస్సుచే పెద్దలగువారా. లేక విద్యవలన పెద్దలా.

క.— కేవలపాండిత్యముండువారు కారు గీత 4 అధ్యా॥ 38 శ్లో॥లో జ్ఞానమే శ్రేష్ఠమని చెప్పబడెను అట్టిజ్ఞానము గలవారు

దే— జ్ఞానముండిన చాలునా.

క— కేవలజ్ఞానము ప్రయోజనకరము తత్త్వదర్శులుగ నుండవలయు.

దే— విద్వాంసులేల అర్హులుకారు

క.— గీత 3అధ్యా॥ 39 శ్లో. వలె పండితులైనవారును కామముచేత నణచివేయబడుదురు.

దే—అజ్ఞాను లెట్లుందురు

క గీత 10అధ్యా॥ 9శ్లో వలె అజ్ఞానులు సదా భగవత్కల్యాణగుణములను జెప్పుకొనుచు ఆనందింపుచుందురు. అపుడు భగవంతుడు ప్రత్యక్షమై మోక్షమిచ్చెదననినను ఆమాట చెవిని పడనీయడు. (ధ్రువు డిట్టివాడు) గీత 7 అధ్యా॥ 3శ్లో, వలె ననేక సహస్రజనులలో సిద్ధిపొందిన యట్టి మహానుభావుని యొద్ద వినవలయును, అట్టివారిని నాశ్రయించినటులైన వారు కర్మజ్ఞానభక్తి వైరాగ్యముల గరపి మోక్షమునకు బంపుదురు.

దే. ఎవరికథల వినవలయును.

క. నాకథల విని భక్తిసేయవలయును.

దే. మోక్ష మెవ్వ రిత్తురు.

క. నే నిత్తును.

దే. నీవా మోక్ష మిత్తువు.

క. నే నెవడను? కర్దముని తపఃప్రభావముచేత నిట్లవతరించిన విష్ణుమూర్తిని కదా

దే. ఇంద్రుడు చంద్రుడు సూర్యు డుండలేదా.

క. సర్వదేవతలకు నేనే యధిపుడను. నీవెవ్వరివరిని పెద్దలని తలచెదవో వారందరును నాకు క్రిందివారని తెలిసికొనుము.

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

దే. అటులైన నిన్ను కన్న పుత్రుడని తలపను.

క. అప్రీతి యుండనిమ్ము. ఈశ్వరుడనని తలచి తెలిసియుండుము. (సృష్టిక్రమము ఉపదేశింపబడెను) ప్రకృతి మురికియట్లనాదిగ నాత్మను సంబంధించియున్నది. ఈప్రకృతియుండిన మోక్షమునకు బోవీలుపడదు. బంధము వీడుటకు భగవంతుని నాశ్రయింపవలెను. గీత 14 అధ్యా. 5 శ్లో. వలె ప్రకృతిసంబంధమైన సత్వరజస్తమోగుణములు ఆత్మను బంధించును. అట్లుగాక, ప్రకృతివలన మేలుకలుగునట్లుండవలయును. అనగా, మోక్షసాధన కార్యములు చేయుట కుపయోగించునట్లుండవలయును.

దే. భక్తిపుట్టగా నేమి చేయవలెను.

క. 6 అధ్యా 10 శ్లో. వలె నన్ను ధ్యానింపవలయును.

దే. నిన్నెట్లు ధ్యానింపవలయును.

క. దివ్యమంగళవిగ్రహుడనైన నన్ను పాదాది కేశపర్యంతము సమగ్రముగ ధ్యానింపవలయును.

దే. ప్రథమమందే యవయవమును ధ్యానింపవలయు.

క. పాదములను.

దే. పాదము నాశ్రయింపనేల

క. భగవంతునితో సంబంధపడుటకై దిగుట కదియొకమార్గముగ నున్నది. (వైష్ణవ సంప్రదాయమగు ద్వయమంత్రమునను, రంగనాథుని విషయమై తిరుప్పాణియాళ్వారుచేత వ్రాయబడిన అమలనాధపిరాన్ నందును, వేదాంతదేశికులచే వ్రాయబడిన భగవద్ధ్యానసోపానమందును, పాదములనాశ్రయింపవలెనని యున్నది.) దివ్యలాంఛనములుగల భగవంతుని పాదధ్యానము చేసినట్లైన ప్రళప్రళమెరయుచుండు పాదములయందలి శ్రేష్ఠ నఖముల ప్రకాశముచేత మనసునందు చీకటియంతయు ధ్వంసమైపోవును.

దే. ఆపాద మంతగొప్పదియా.

క. పలుమాటలేల. బ్రహ్మదేవుడు విష్ణుపాదము కడుగగా నది గంగయై వచ్చెను. దానిని శివుడు శిరమునందు ధరించెను. భూతప్రేతనాథుడును, శ్మశానవాసియునై యుండియు శివుడు భగవత్పాదజలస్పర్శచేత మంగళకరుడని నామము వడసినాడు. కొండంత పాపమును ఖండించు వజ్రాయుధ మది.

దే. మోకాలునందేమి విశేషమున్నది.

క. బ్రహ్మాదులను కనిన లక్ష్మీదేవి పట్టుచున్నది. (ఇట్లే మహామహిమములతో గూడిన భగవంతుని దివ్యమంగళవిగ్రహమును సమగ్రముగా ధ్యానింపవలయు.) ఇట్టిధ్యానముచేత నపరోక్షజ్ఞానముద్వారా మోక్షము కలుగును. లోకమునందు సృష్టిలో నాల్గు జాతులు శ్రేష్ఠము. వీరిలో బ్రాహ్మణుడు శ్రేష్ఠుడు, వానికంటె వేదజ్ఞుడును, వానికంటె

4

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

వేదార్థమును దెలిసినవాడును, వానికంటెను పదుగురికి చెప్పుచు సంశయపరిహారము చేయువాడును, శ్రేష్ఠుడు. తాననుష్ఠించువాడింకను శ్రేష్ఠుడు. ఇట్టి పెద్దలవద్ద విని ధ్యానింపవలయును

దే. ఇంతటి మహిమయుతుడగుభగవంతుని దలపరు. జననమరణాదులు వానివలన నని యెఱుగరె.

క గాలి యొక మేఘమును కొట్టుకొనిపోయిపోయి మరియొక మేఘముతో జేర్చును అల్లాడించును. గాలి యిట్టి కార్యము చేయుచుండినను లోకులు గమనింపరు అట్లె భగవంతు చేత జేయబడు కార్యములు తెలియబడవు గీత 13అధ్యా 21 శ్లో వలె పుత్రదారాదులందు ప్రేమయుంచి ఆనందించుచుందురు.

దే. విషయసుఖము లనుభవింపవలదా.

క. విషయములందు సుఖమెక్కడిది అందలి యాభాసముల దలచిచూచిన అశవీదును. తాను దైవసమానముగ నెంచి యాదరించిన దారపుత్రాదులు సహాశక్తి యుడిగినపుడు, ముసలి యావును విధిలేక కాపాడునట్లు, కాపాడుదురు. భగవద్గీత 8 అధ్యా 5 శ్లో. వలె యిట్టి ఆయోగ్యులను దలపక అవసానకాలమందైనను నన్ను తలచినయెడల నేనపుడు రక్షింతును. నన్ను తలపక బంధుమిత్రులనే గతిగనమ్మి సంసారమున పరిభ్రమించినవానిగతి వినుము. తాను నమ్మియుండిన బంధుకోటి యెపుడు ప్రాణము పోవునాయని కాచియుండును. అపుడు యమదూత దర్శనముకాగా భయముచేత మలమూత్రవిసర్జన మగును. యమకింకరులు పాశముచేతనీడ్చి 99 యోజనముల దూరముగల యమలోకమునకు మూడు ముహూర్తములలో తమ శక్తిచేత గొనిపోయి యమునికిజూపి, మరల గొనివచ్చి యాతనాశరీరమున నుంచుదురు. వాడపుడు ఆకలి దాహములచేఅల్లాడుచు చీకటిలోను మూడలోను నడచుచు, పోలేక నిలవబడగ, నడువలేని యెద్దును బండివాడు తోకనుబట్టి మెలివేయువిధమున, దూతలు తన్ను బాధింపుచుండగా పోలేక దారివెంబడిపోయి, పోయి యమలోకముచేరి, యచ్చట యమయాతనల ననుభవించి,పిమ్మట జలముననో సస్యములనో ఫలములలోనో పడి, పురుషునియందు ప్రవేశించి, నోట నుడువరాని స్థలమును తనకు స్థానముగ జేసికొనియుండి, పిమ్మట రేతోద్వారా నారీగర్భమున బ్రవేశించి, తోడనె జిగటగల జల మట్లుండి 10 దినములకు రేగుపండువలెను, పిమ్మట అండముగనో గర్భసంచిగనో అయి, 1 నెలకు తలయు, 2 నెలలకు కాలుసేతులును తోలుగోళ్ళును స్త్రీపురుషచిహ్నాలు పడసి, 3, నెలలో నఖ, రోమాస్థిచర్మ లింగ రంధ్రములు కలిగి, 4 నెలలో 7ధాతువులేర్పడి, 5 వ నెలలో ఆకలిదప్పులు కలిగి, 6వ నెలలో స్వతంత్రుడై ఆకలి దాహములకై గర్భమునందు తిరుగుచు తల్లిగుడుచు ఆహారము గుడుచుచు మలమూత్రములందు మురుగుచు జంతువులతోడ నొక జంతువై యుండి వాటిచే

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

త హింసింపబడి మూర్ఛనొంది తెలివి పొందుచుండి, 7వ నెలలో తెలివికలిగి పూర్వజన్మ వాసన గలిగి మరల తనకు లభింపబోవు జన్మమునకై వగచి తన్ను రక్షింపుమని భగవంతుని ప్రార్థించి, 10వ నెలలో భగవంతుడు ప్రసూతివాతమును త్రిప్పగా జన్మించి మలమూత్రములలో పొర్లుచు కీటకాదులవలన బాధల జెందుచు బాల్యమున నతికష్ట మనుభవించి పెద్దవాడై పెండ్లి చేసికొని యౌవనమున, కోతులవాని చేతి కోతియాడునట్లు, భార్యచేత నాడింపబడి యోగ్యతతగ్గి అల్లాడుచుండును. అది నా మాయ.

దే. నీమాయ కింత సామర్థ్యమా.

క. శ్రీరూపమగు నామాయ రాజాధిరాజులనుసహా ఆడించును. బ్రహ్మాదుల సహా విధేయుల జేయును

దే. వివేక ముండలేదా.

క. నాశక్తి అట్లు మరపును.

దే. భయమగుచున్నదే.

క. నీకే భయమగునెడ పురుషులకెంత భయావహమగును. కాన స్త్రీ పుణ్యమున కనుకూలముగ నుండవలయును. యౌవనమునందింత ప్రభావమున్నది. పిమ్మట జరావస్థ చెప్ప నక్కరలేదు. ఇట్లగుటచేత సదాచార్యులనాశ్రయించి మరల జన్మమును పొందనట్లు నడువవలయు.

దే. ఈజన్మపరంపర కెప్పు డంతము.

క. ప్రళయకాలమున నే. నాల్గు ఆశ్రమములలోను, గృహస్థాశ్రమము శ్రేష్ఠమైనది భగవంతుని స్వాధీనపరచుకొనుటకు జ్ఞాన భక్తి వైరాగ్యములు కావలయును.

దే. నాయనా, నిన్ను చాలా శ్రమపెట్టితి. వయసులోను మనస్సునను నీవు తక్కువైనవాడవైనను నీవు నా కాచార్యుడవు. నానమస్కారము గైకొని నన్ను గాపాడుము

క. మన మాచార్యశిష్యుల మైతిమి. ఇక నేను బోయివచ్చెదను (అని కపిలు డంతర్ధానమాయెను. దేవహూతి భగవద్ధ్యానము సేయుచు, ముక్తినొందెను. ఆమె శరీరము కరిగి మహానదియై ప్రవహించెను. ఇట్లని పరీక్షిత్తునకు శుకుడు చెప్పెను. ఈకథ వినినవారు చెప్పువారు దేవహూతి పొందిన మోక్షమును పొందుదురు. గరుడధ్వజుడు వారిని రక్షించును.

చతుర్థస్కంధము.

(5) దక్షాధ్వర విధ్వంసనము.

స్వాయంభువమనువు తన పెద్దకుమారిత యగు ఆకూతిని రుచిప్రజేశ్వరునకిచ్చి వివాహము చేయగా నాదంపతులకు విష్ణ్వంశచేత యజ్ఞుడను పుత్రుడును, దక్షిణ యను

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

పుత్రికయును జన్మించిరి, యజ్ఞుడు తాతయగు మనువద్దనె పెరుగుచుండి కొంతకాలమునకు పిమ్మట తన సహజయగు దక్షిణను వివాహమాడెను. ఈసహోదరుల వివాహము తప్పుగ భావింపబడదు. స్వాయంభువ మనువుయొక్క పుత్రికయును కర్దమప్రజాపతి భార్యయునగు దేవహూతి తొమ్మండ్రుపుత్రికలును బ్రహ్మర్షుల భార్యలైరి. అందనసూయ యనునామె అత్రిమహర్షికి పత్నియై త్రిమూర్త్యంశంబున నమృతాంశుడు, దత్తాత్రేయుడు, దూర్వాసుడు అను మువ్వురు పుత్రుల గనెను. స్వాయంభువమనువుయొక్క మరియొక పుత్రికయగు ప్రసూతి బ్రహ్మమానసపుత్రుడగు దక్షప్రజేశ్వరుని వివాహమాడి పదునార్గురు పుత్రికలగని యందు పదుమువ్వురిని యమునికి పాణిగ్రహణ మొనర్చి, మరి ముగ్గురిని అగ్నికి, పితృదేవతలకు, శివునికిని యిచ్చెను. యమునికీయబడిన పదుముగ్గురిలో నొకతెయగు మూర్తియను నామెకు నర నారాయణులు పుట్టిరి. ఆనరనారాయణులే బ్రహ్మచేత ప్రార్థింపబడి కృష్ణార్జునులై జన్మించిరి. మున్నొకకాలమున ప్రజేశ్వరులెల్లరును కలసి యాగ మాచరించు సమయమున దక్షప్రజేశ్వరుడును రాగా బ్రహ్మయు శివుడును తప్ప తక్కినవారందరును లేచి యతనికి సత్కరించిరి. తన యల్లుడగు శివుడు తన్ను మర్యాదచేయలేదను కోపముచేత దక్షుడు శివుని ననేకవిధముల దూషించి యతనికి యజ్ఞమున హవిర్భాగము లేకపోవలయునని శపించెను. పిమ్మట దక్షుడు బృహస్పతిసవన మనుయాగము సేయబూని యందునకు శివుని బిలువలేదు. దక్షాధ్వరమునకై ఆకాశమున బోవుచుండిన సిద్ధసాధ్య కిన్నర కింపురుషాదులను జూచి దాక్షాయణి తానును బోవలయునని కోరి భర్త అనుమతివేడి, పిలువని పేరంటమునకు బోరాదని శివుడు చెప్పగా తల్లిగారింటిమీదగల ప్రీతిచేత స్త్రీస్వభావము ననుసరించి భర్తకు దెలుపక దుశ్శకునములను పాటింపక పోయెను. దాక్షాయణి తనతల్లిగారింటికిబోయి అందు తనతల్లిదండ్రులుసహా తన్ను పలుకరింపకుండుటకు వగచుచు నిలబడెను. దక్షుడుహోమము సేయుచుండిన భృగుమహర్షితో శివునికి హవిర్భాగ మీయవలదనిచెప్పి అంతటనూరకుండక శివుని ననేకవిధముల దూషించెను. గురువును,తండ్రిని,భర్తను దూషించుటను శిష్యుడు, పుత్రుడు, పత్నివినిరేని అట్లుదూషించువారిని శపింపవలయును. లేకున్న ప్రాణత్యాగము సేయవలయును. కాన శివదూషణ వినగనే పార్వతిదేహము గడగడవడకెను. ఆమెయొక్క యోగశక్తిచేత దేహమున నగ్నిజ్వాలలు పుట్టగా నామె యందె పతిచరణముల ధ్యానించుచు భస్మమాయెను. శివపార్షదులపుడు ఖడ్గపాణులై ఆసభయందున్న వారిని జంప నారంభింపగా భృగుమహర్షి ఆభిచారికహోమముచేసెను. తోడనే యజ్ఞమునను చెరుపుచుండినవారెల్లరును అగ్నియందుపడ నారంభింపగా మిగిలినవారు యీవర్తమానము శివునికెరిగించిరి. శివుడపుడుగ్రమూర్తియై తనతలయందలిజటనొకటినిదీసి కోపమున క్రిందకొట్టగా వీరభద్రుడుపుట్టి శివునియాజ్ఞగొని శివపార్షదులతోడ దక్షునియాగశాలకో

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

చ్చి దక్షుఁడాదిగాఁగలవారిని జంపి యాగశాలను పాడుచేసి, అరకమంటుచుండిన అగ్నిని తన్ని యజ్ఞగుండమున మలమూత్రవిసర్జనచేసి దక్షునిరొమ్ముమీఁద కాలుంచి, దక్షా! నీవు పశువును జంపి యాత్మార్పణము చేసితివి. మేము దుష్టనిగ్రహ మనుయజ్ఞము గావింతు మని చెప్పి ఘోరముగ హింసింప నారంభింపగా, దేవతలు భయముచెంది బ్రహ్మకడకేగి ఆతనితో మొఱబెట్టుకొనిరి. బ్రహ్మ కైలాసమునకు బోయి శివుని స్తుతించి యతని కోపమును, మాన్పి, నీకు యథాప్రకారము హవిర్భాగ మిప్పించెదమని చెప్పి, నాపుత్రుడగు దక్షునియందు కోపము మానుమనివేడి, శివునితోడ యాగశాలకుబోయెను. అట్లుపోయి చచ్చిపడియుండిన దక్షుని శరీరమునకు పశుశిరస్సుంచి సజీవుని చేసిరి. బెదరిపారిపోయినవారిని సమాధానపరచి పిలిచి కూర్చుండబెట్టిరి. పునర్జీవితుడైనదక్షుడు శివుని తనయపరాధము మన్నింపుమని వేడెను. యాగసమాప్తికాగా విష్ణువు ప్రత్యక్షమై త్రిమూర్తులమగు మమ్ములను సమానముగ భావింపవలయుననిచెప్పెను. పార్వతిదేవి హిమగిరీంద్రునికిని మేనకకును పుట్టి తపమాచరించి శివుని పెండ్లియాడెను

(7) ధ్రువచరిత్రము.

భగవత్కటాక్షము కలుగవలయుననిన భక్తియే ముఖ్యమయినది. భగవంతునికిగల సకలైశ్వర్యమును విని యానందించుటకన్నను ఆతడు భక్తులను రక్షించినసంగతి వినినపుడత్యానందము గలుగును ఆతనిమీద భక్తికలుగును. అందుకు నిదర్శనముగ ధ్రువచరిత్రము చెప్పబడుచున్నది. భక్తులను పాలించుటకుదగిన ఆసుగుణములాతనికికలవు అతడు భక్తునికి గలిగినసంకటముచూచి సహింపడు అందుచేతనే ప్రహ్లాదునిశ్రమచూచి రక్షించెను. శరణన్నవాని కులశీలములంజూడడు. కనుకనే విభీషణుని రక్షించెను. ఆర్తిచేసినవానినెక్కడనుండియైనను వచ్చి రక్షించును. కాబట్టియే గజేంద్రుని రక్షించెను. యాచకులడిగినందున కొన్నికోట్లో యధికముగనిచ్చుదాత. కావుననే ద్రౌపదికనేకవస్త్రముల దానమిచ్చె మనపాపములు పరిహారమగుటకు ధర్మశాస్త్రములందుగల ప్రాయశ్చిత్తములు చాలవు. ప్రాయశ్చిత్తయోగ్యతలేని పాపులకు సహా పాపవిముక్తిచేయువాడు కనుకనే అహల్యను పవిత్రనుగావించెను, శరణాగతిచేసినవానివయస్సు, ఆతడుచేసినతపముయొక్క కాలముచూడనివాడు. కనుకనే అయిదుసంవత్సరములబాలుడు ధ్రువుడుకొన్ని నెలలు తపమాచరింపగనే ప్రత్యక్షమాయెను ధ్రువునిగూర్చి విదురమైత్రేయులకు జరిగిన సంవాదమును శుకుడు పరీక్షిత్తునకు జెప్పెనని సూతుడు శౌనకాదులకు జెప్పెను.

స్వాయంభువమనువు పుత్రుడగు ఉత్తానపాదునికి సునీతి సురుచి అను నిరువురు భార్యలుండిరి. సునీతి గుణములచేతను సురుచి యందముచేతను నొప్పుచుండిరి గుణవతియగు సునీతియందుసహా అతిప్రీతిగలిగి వర్తించువాడును, తనరూపమును జూచి మోహపాశమునబడి కార్యాకార్యవివేచన లేనివాడును, అగు ఉత్తానపాదునికి అనేకమాయమాటలు

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

చెప్పి సురుచి తన సవతిని నరణ్యమునకు బంపెను. సురుచి పట్టమహిషియాయెను. పిమ్మట నొకనాడు మహర్షులచేత నాహ్వానము చేయబడి రాజు మృగయా విహారార్థము కాననమునకు జని, యచ్చట నాడుకొనుచుండిన బాలుర జూచి, పుత్రవాంఛగలిగి సుమతియను మంత్రిని వేటాడుమనియు తానువచ్చుపర్యంతము రాజ్యమును గాపాడుమనియు చెప్పి తాను తపమాచరించగా నప్పుడు భగవంతుడు ప్రత్యక్షమై మామిడిపండొకటినిచ్చి నీభార్యకిమ్మని మరియు నాపండుయొక్క యేభాగముగాని వృథాకాగూడదనియు జెప్పి యంతర్థానమాయెను. రాజాప్రకారమే తనభార్యకిచ్చి పండంతయు భుజింపుమని చెప్పగా మహాగర్వమున దేలుచుండు సురుచి యాఫలము యొక్క కండను మాత్రము భుజించి ముట్టెను వీథిలోవేయ దాది చేతికిచ్చెను. ఇంతలో భగవత్సంకల్పమునెరిగి నారదుడు సురుచియింట కాచియుండి వారు పారవేయబోయిన ముట్టెను తనకిమ్మని ప్రార్థించి దాని దీసికొని యరణ్యమునందుండు సునీతికుటీకి వచ్చెను. ఆమె నారదునినర్ఘ్యపాద్యాదులచేత నర్చించి తన్ను త్యజించిన భర్త నేమాత్రము నిందింపక తనదౌర్భాగ్యమే తన్నీస్థితికి తెచ్చెనని విన్నవించెను. నారదుడాసంగతివిని తాను దెచ్చిన ముట్టె నామెకిచ్చి పుత్రుడు కల్గునని యాశీర్వదించెను. అందుకామె పుత్రుడెట్లు కలుగునని శంకింప, నారదుడు ఆఫలము నిచ్చినవానికే యాచింతయుండును. నీగర్భమున బోయినముట్టె వృథయగునేని అయగౌరవ మాఫలమిచ్చినవానిదేను భగవద్గీత 7 అధ్యా 14 శ్లో. వలె వానికి సాధ్యముకాని కార్యమేదియని చెప్పి నారదుడదృశ్యుడాయెను. అడవిమృగముల బాధ బొత్తిగ తీరనందున ఋషులచేత మరలపిలువబడి ఉత్తానపాదుడు వేటకైవచ్చి వేటాసి అపుడు భగవత్సంకల్పముచేత వర్షించిన గొప్పవర్షమునకు దాళలేక తమచతురంగబలములు తలదాచుకొనుటకు తగుస్థలముదొరకునేమో చూడుమని మంత్రికాజ్ఞాపించెను. ఇంతలో దైవసంకల్పమున సునీతి కుటీరమొక దివ్యభవనమాయెను. సునీతి నారదవచనము స్మరించుకొనియుండగా రాజుపంపున సుమతి సునీతి భవనముజొచ్చి సైన్యములతోడ విడియుటకు గోరెను. సర్వమును రాజుగారిదని యామె బదులుచెప్పి, వారువచ్చుట కంగీకరించగా పిమ్మట రాజు తనసైనికులతోడ నాదివ్యమందిరమున విడిసెను. సునీతి తనభర్తకనేకవిధముల స్వయముగ పరిచర్య సేయుచుండగా నుత్తానపాదుడామెయొకఋషిపత్నియని యెంచియుండెను, కాని భోజనాదికార్యములు కాగనే సుమతి, రాజునొక నవరత్నఖచితమైనశయనగృహమునకు హంసతూలికాతల్పముపైపరుండజేసి తానువిసరుచుండెను భగవత్సంకల్పముచేత నారాజు తనచెంత శుశ్రూష చేయుచుండిన యామెను మోహించి తనయిచ్చదీర్పుమని వేడెను. అందునకామె సమ్మతించెను. తాను సుమతిననియు, నారదుడు ముట్టెనిచ్చెననియు, దైవసంకల్పమే యిదివచ్చుటకు గారణమనియు, నామె రాజునకెరిగింపగా రాజు, హర్షాశ్చర్యమానసుడాయెను. సురుచితనచిన్నభార్యను జెప్పనిదే పెద్ద

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukoṭe Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

భార్యను బిలుచుకొనిపోవుటకు భయపడి రాజు ఆమెనరణ్యమున దిగనాడి రాజ్యమునకు బోయెను. కొన్నిదినములకు సురుచికి ఉత్తముడు, సునీతికి ధ్రువుడు, అను కుమారులు కలిగిరి. ఈకథయంతయు వామనపురాణమున నున్నది మన్మథవికారమున కాముకుడు వివేకము లేక పోవును. స్త్రీలు అబలలనబడుచున్నారు గాని రాజు రాజు జయించుటకు చతురంగబలములు గావలసియున్నవి. స్త్రీలకు కేబలము లున్నవి? తమవీక్షణముచేత బ్రహ్మాదులను వశులం గావించుకొందురు. వీరలబలు లెట్లగుదురు. కాన నుత్తానపాదుని నిందింపరాదని యొకకవి చెప్పెను. ధ్రువుడైదు సంవత్సరముల బాలుడై తనతోడిబాలురు నాయనయని ప్రస్తావించుచుండుట విని తనతండ్రి యెవరని బాలురనడిగి వారివలన సంగతిదెలిసి తనతండ్రియొద్దకు బోయెను. సురుచిపక్కను నిలుచుచుండగా నుత్తానపాదు డుత్తమునితొడపై నిడుకొని ముద్దాడుచుండెను. అదివరకే సంగతి దెలిసియుండినందునను రాజచిహ్నములు గనబడుచుండినందునను ద్వారపాలకులు ధ్రువుని నడ్డపరచకుండిరి. ధ్రువుడు అంతఃపురము ప్రవేశించి తండ్రినిసమీపించి మరియొక తొడపైగూర్చుండెను. రాజు ప్రతిబింబమువలె నుండు బాలుని జూచి సురుచి నీవు రాజునకు బుట్టినను నాగర్భమున బుట్టలేదు. అదౌర్భాగ్యురాలికడుపున బుట్టితివి. కాన నీవు రాజుతొడమీద గూర్చుండ నర్హుడవు కావనిచెప్పి బాలుని ద్రోసివేయుగా, రాజు బదులాడకుండెను. బాలు డేడ్చుచుండెను. పిమ్మట సురుచిబాలునియందు చాల దయతలచి బాలకా నీవాదౌర్భాగ్యురాలి గర్భమున బుట్టితివి. నాగర్భమున బుట్టవలెనని తపమాచరించి యవ్వలపుట్టి రాజు తొడమీద గూర్చుండుమనెను. ధ్రువుడు నిట్టూర్పులు విడుచుచు యేడ్చుచుపోయెను. అట్లుపోయి బాలుడెచ్చటపోయెనో యని తల్లడించి దుఃఖించుచుండు తల్లివద్దచేరి యావద్వృత్తాంత మెఱుగజేసెను. సునీతి మిగులదుఃఖించి సవతిచెప్పినమాట నిజమేకదా యనెను. అపుడా తల్లిబిడ్డల కిట్లు సంభాషణ జరిగెను.

ధ్రు. అమ్మా! యిపుడు నేనేమి చేయవలయును.

సు. తల్లిమాట వేదతుల్యము తప మాచరింపుము. అయితే దానికడుపున బుట్టగోరుము.

ధ్రు. అడవికి బోయి యేమి చేయవలయును.

సు. తపస్సు.

ధ్రు. ఎట్లు.

సు. స్వామిని తలంపుము.

ధ్రు. ఏ స్వామిని.

సు. మనకులదైవమును. నీముత్తాత బ్రహ్మయేదేవుని కృపచేత సత్యలోకమును పొందెనో, మనవంశస్థులే స్వామికృపచేత నైహికాముష్మికముల చెందుదురో, నీతండ్రి

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

యేదైవమును బూజించునో, మూడు గుణములకు కారణముగనుండుకొని సృష్టిస్థితిలయము లే దేవుడు చేయునో, యోగులే దేవుని చింతించుచుందురో వానిదలచి తపమాచరింపుము

ధ్రు॥ అమ్మా! తాతముత్తాతలచేత నారాధింపబడినవాడు గొప్పవాడు గాన, చిన్న దైవము నైనరినైనను జెప్పరాదా.

సు॥ ఏదిల్లరదైవమును పూజించినను ఒక్కొక్క కష్టమున్నది వానివే తెలంపుము.

ధ్రు॥ సాంతము తెలియదే.

సు॥ భక్తియుండిన చాలును భగవద్గీత 2 అధ్యా 40 శ్లో. చింతలేదు. వాడు భక్తవత్సలుడు. ఆతనికి సౌలభ్యమున్నది.

ధ్రు॥ అ తపములకుడా, సు మహర్షులకు సహా అందనివాడు.

ధ్రు॥ తపస్స నేమి

సు॥ భక్తివైరాగ్యములుకల మనసుతో భగవద్గీత 6 అధ్యా. 10 శ్లో వలె ధ్యానము చేయుట.

ధ్రు॥ నీవు శిఫారసు చేయుటకు రమ్ము అమ్మా.

సు॥ నాయనా యేతంత్రిని నాశ్రయించబోవుచున్నావో ఆతల్లినే శిఫారసు చేయుమని కోరుము, అని భగవద్గీత 9 అధ్యా 22 శ్లోకమును, భగవంతుని నమ్మి చాలని తపసు కనుసీతి పంపెను.

ఇట్లు నమ్మినవారిని రక్షింపనుండిన "అనన్యాశ్చింతయంతో" అనెడుశ్లోక మబద్ధమగును భక్తిజ్ఞాన వైరాగ్యములు లేని వీనికి ప్రసన్నమైనయెడల వేదాంత విరోధమగునని రోజించుచుండిన హరియొద్దకు నారదుడు వచ్చి యతని యాజ్ఞ ప్రకారము ధ్రువునికి నుపదేశించుటకై వచ్చెను. బ్రహ్మాదులు హాహాయనునట్లు ఎల్లవారు నమస్కరించునట్టును మావంశస్థులచేత నిదివరకు పొందకుండిన స్థానమును నాకు గల్పించి యిచ్చుశక్తి నీకు ఉండెనేని నీవు నాకు గురువుగనుండుమని ధ్రువుడు చెప్పగా, నారదుడందుల కంగీకరించి, "ఓం నమో వాసుదేవాయ" యనుమంత్ర ముపదేశించి, యమునానదిలో స్నానముచేసి తప మాచరింపుమని చెప్పి యంతర్ధానమాయెను. పిమ్మట నారదు డుత్తానపాదుని మనస్సునరయుట కాతనివద్దకు బోయెను. రాజు నాయంతటి స్త్రీలోలుడు మూర్ఖుడెవడుండడని తనచేసిన కార్యమునకై చాల వగచి నారదునివలన బాలునివృత్తాంతము విని పుత్రునితపము వాపుటకై కోరి యతివేగముతో బాలుడుండుస్థలము చేరెను. అట్లు పోయి నీకే రాజ్యమిచ్చెదనని యనేకవిధముల చేత బాలుని వేడియు, వాని మనోభావమును మార్పజాలక తుదకు వాని పాలిట నారదడున్న యీశ్వరుడును నున్నారని మనసును దృఢపరచుకొని తన యూరువచ్చి చేరెను. ధ్రువుడు యమునానదికిపోయి యచ్చట మొదటినెలలో మూడుదినముల కొకసారి రే

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

గుప్పెడ్లు మొదలగువానిని భక్షించియు, రెండవనెలలో 6 దినముల కొకపర్యాయము క్రిందరాలిపడిన పండ్లు భుజించియు, మూడవనెలలో తొమ్మిదిదినముల కొకతూరి యొకయుద్ధరణీతీర్థము పుచ్చుకొనియు, నాల్గవనెలలో 12 దినముల కొకసారి గాలిని భక్షించియు, అయిదవనెలలో నిరాహారముగను క్రిందనొక కాలు పైననొక కాలునుంచియు, ఘోరతపమాచరించెను. ఇంద్రుడు తపోభంగము గావింప నప్సరసలను బంప వారతని జూచి పాలుగుడుచు బాలునియొద్దకు దమ్ము బంపిన ఇంద్రునిచర్యకు నవ్వుకొనిపోయిరి. భూతప్రేతములను మృగములను నెన్నిటినో పంపి ఇంద్రుడనేకవిధముల బ్రయత్నించి విఫలమనోరథుడాయెను. ఇంత చిన్నవాడు యింతస్వల్పకాలమున తపమాచరించెను వీనికి తగు ఫలమిచ్చినయెడల దేవాదులు స్వామి పక్షపాతియని దలతురనియు, వారినోటనే ధ్రువుడు కోరిన ఫల మీయవలయునని తన్ను ప్రార్థించునట్లు చేయవలయుననియు భగవంతుడు తలచెను. తోడనే త్రిలోకములలో నుండు ప్రాణులశ్వాస మాడకపోయి పొట్ట లుబ్బగా, బ్రహ్మ మొదలగువారు నారాయణుని సమీపించి ఆబాలు డేమికోరినను అట్టివరమిచ్చి మమ్ము రక్షింపుమని ప్రార్థించిరి. స్వామి యందున కంగీకరించి సకలపరివారముతోడను, లక్ష్మీదేవితోడను ధ్రువుడు తపమాచరించుచుండు స్థలమునకు పోయెను. అట్లుపోయి ధ్రువుని పిలిచినను ఆతడు ధ్యానమునుండి మరలకుండగా ధ్రువునిహృదయమున నుండు మూర్తి మరగిపోయెను. స్వామి యిట్లు మరగినతోడనే నిదురించుచుండి స్తన్యమును గుడుచుచుండిన బిడ్డ దానినివదలి యులికిపడునటుల యులికిపడి కన్నులు తెరచెను. తోడనే భగవద్దర్శన మాయెను. ధ్రువుడు నీవే నా వాసుదేవుడవనియు నారదు డుపదేశించినవాడవు నీవే నాయనియు స్వామి నడిగి తెలిసికొని కన్ను మూసికొని తనలో గాన్పించువానికిని వెలుపలనుండువానికిని భేదములేదుకదా యని చూచుకొని, ఆతడే వాసుదేవుడని తెలిసి అత్యాశతో నతని నాకి తనకుగల ప్రేమను కనపరచెను. స్వామి బాలుని తన శంఖముతో దుడువగా ధ్రువునికి వేదాంతజ్ఞానము కలిగి, తనలో నుండిన జ్ఞానమును పైకి స్వామితే పెని తెలిసికొనెను. ధ్రువుడు తన్ను సహా వైకుంఠమునకు బిలుచుకొని పొమ్మని శ్రీమన్నారాయణుని ప్రార్థించెను. స్వామి అందున కియ్యకొనక, నీవు యిరువదియారుసహస్రవర్షములు రాజ్యముచేసి రావలసినదని చెప్పెను ఆయువు పెరుగకూడదని కాలకోపః పత్తు చెప్పుచున్నదే, శతవర్షంబులు జీవించుటే కష్టముగ నుండునే యని ధ్రువుడడుగ నాప్రసాదముచేత నీ కేకష్టమయుండదని స్వామిచెప్పి యంతర్ధానమాయెను. ధ్రువుడు సాక్షాత్తుగ స్వామిని సేవించియు సర్వానర్థములకు గారణమగు శరీరమును వదలుభాగ్యము కలుగలేదుకదా యని పొర్లిపొర్లి యేడ్వ నారంభించెను ఉత్తానపాదుడీసంగతి దెలిసి తన యిరువురుభార్యలతోడ పుత్రునిసమీపమునకు వచ్చెను. ధ్రువుడు తనసవతితల్లియొక్క యుపదేశముచేతనే కద తన కీలాభము కలిగెనని యెంచి యామెకు ప్రథమమున నమస్కరిం

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

చి తల్లికి వినుక నమస్కరించి తండ్రిని అటు పిమ్మట సేవించెను. రాజు ధ్రువుని కొక శుభదినమున బట్టాభిషేకము గావించి తపస్సుకు బోయెను ధ్రువుడు శింశుమారప్రజాపతి కూతురు భ్రమి యను నామెయందు కల్పవత్సరులను పుత్రులను, వాయుపుత్రికయగు యిలయందు ఉత్కలుడను పుత్రుని, మరియొకకూతురిని బడసెను పిమ్మట ధ్రువుని సవతితల్లి కొడుకగు ఉత్తముడు వివాహాత్పూర్వమే వేటకైపోయి హిమవత్పర్వతమున యక్షునిచేత జంపబడెను ఆదుఃఖముచేత నాతనితల్లి సురుచియు నడవికిబోయి యుండెమడిసెను. ధ్రువుడంతచేత కోపోద్దీపితుడై ఉత్తరమువచని హిమవద్గిరిసాను దేశమున గుహ్యకసంకులము రుద్రానుచరసేవితమునగు నలకాపురమున కరిగి కుబేరునియనుచరులను జంపుట కారంభించగా, నతనితాతయగు స్వాయంభువ మనువు వచ్చి ధ్రువునికి శాంతికల్గించెను అట్లు శాంతించిన ధ్రువునికి కుబేరుడు కానుక లిచ్చి గౌరవించిపోయెను. ధ్రువుడు 26 వేల సంవత్సరములు రాజ్యమేలుచు సభనలంకరించియుండ నొక్కనాడు దేదీప్యమానమగు విమానము వచ్చిదిగెను. అతడు అపుడు కమలలోచనులు చతుర్భుజులు నీలగాత్రులు కిరీటకుండల హారకేయూరా ద్యాభరణయుతులునగు నంద సునందులను విష్ణుదూతలువచ్చి పిలువగా ధ్రువుడు పుత్రునికి పట్టాభిషేకముచేసి యెల్లవారి యాజ్ఞగొని విమానమునకు మ్రొక్కి దానినెక్కి తనతల్లికీసుఖము లభింపనిదే తానుబోవుట కిష్టములేక యోజించునంతలో, ఆదూతలామహాత్ముని భావ మెరిగి యిటువైపున దిరిగి చూడుమనగా నతడట్లే చూచి తనతల్లి యింద్రాణి మొదలగువారిచేత గొనియాడబడుచు పోవుటకు సంతోషించెను ధ్రువుడు పొందినట్టి స్థానము బ్రహ్మలోకమునకు క్రిందను స్వర్గములోకమునకు పైగను నుండెను. చంద్రసూర్యులచేతను గ్రహనక్షత్రములచేతను, తారలచేతను ప్రదక్షిణము చేయబడునట్టిదిగ నుండెను.

(7) దక్షప్రజేశ్వరుని జననము

భగవత్స్వరూపమునదప్ప తదితర ప్రపంచమున తుచ్ఛభావము గలిగియుండవలయును. భగవంతునియందే దీక్షపడవలయును. అట్లుచేసిన దురిత నివృత్తియగును. భగవంతుని భక్తిచేసి సౌఖ్యపడినవారును, భక్తిచేయక నశించినవారును అనేకు లున్నారు. భగవదితర దేవతల నారాధించినవారికి స్వల్పఫలము గలుగును. భగవంతుని అనన్యభావముతో నారాధించి జన్మసాఫల్యము గావించుకొనవలెను. సంసారమున బడరాదు. నిత్యానందమును పొందవలయును భక్తివిరక్తులు గలిగి, మనోబుద్ధీంద్రియాదులు సరిగా ప్రవర్తించి, జన్మసాఫల్యము గలుగవలయునని ప్రపంచమందలి దోషములును, భగవంతునియందలి విశేషములును తెలియవలయును. ఇట్లు తెలియుటకు గ్రంథసామగ్రి యుండవలయును. భక్తియే ప్రధానముగనుండు గ్రంథము భాగవతము. దీని దెలియుటవలన భక్తికలుగును. పరమభాగవతుడగు ధ్రువుడు యీలోకము విడిచిపోవగనే అతనికి వాయుపుత్రిక యు

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

సునీథయందు బుట్టిన యుత్కలుడు విరక్తిచెంది రాజ్యము వలదనెను. భ్రమియను మరియొక భార్యకు బుట్టిన వత్సరుడు రాజ్యమేలెను. కాలక్రమమున నతనివంశజుడు అంగుడను రాజు రాజ్యమేలుచుండెను. అతనిభార్య మృత్యుదేవుని కూతురగు సునీథ. అంగు డశ్వమేధయాగము సేయదొడగెను యాగము శాస్త్రసమ్మతముగ జరిగినను రాజనపత్యుడగుట చేత దేవతలు హవిర్భాగముల గొనలేదు. అంగు డీసంగతి సదస్యులవలన దెలిసికొని ఆస్థలముననే పుత్రకామేష్టి గావించి, అగ్నిగుండమునుండి యొక మహాపురుషుడు తెచ్చియిచ్చిన దివ్యపాయసమును తనభార్యకిచ్చి, అశ్వమేధమును నిలిపి పుత్రోత్పత్తికై తనరాజ్యమును జేరి యొక దినమున వేనుడను పుత్రునిగనెను. మృత్యుదేవతకు మనుమడైనందున నాబాలుడు చిన్ననాటినుండియు గడుదుష్టుడై చరించుచుండెను వానిదౌష్ట్యములకు సహింపక అంగరాజొకనాడు నిశీథమందు తనభార్యను, రాజ్యమును, సకల సామ్రాజ్యమును వదలి తపమాచరింప వనమునకేగెను. సునీథ తనభర్తను వెదకించగా ఆతడెందును గానరాకుండెను వేనునివలన నెట్టియిక్కట్టులు సంప్రాప్తమగునోయని భీతిల్లి వానిరాజుగానుండుట కిష్టపడని ప్రజల నిరాకరించి వేనునితల్లి యితనికి బట్టముగట్టించెను ఆదుష్టుడు రాజ్యమునకు రాగనే యాగములును, ఈశ్వరార్పణమైన దానములును, ఔపాసనాది నిత్యహోమములను చేయరాదని ప్రజలకు భేరీముఖమున దెలిపించెను. ఈ యక్రమకార్యమునకు మహర్షులును బ్రాహ్మణులును చింతించి రాజానుద్దేశించి రాజా నీ వక్రమముగ వర్తించినను నీవు దిద్దవలసినవాడవు. నీవు త్రిమూర్త్యంశమును, అష్టదిక్పాలుర యంశముగలవాడవు అందుచేత న్యాయముగ వర్తింపవలయునని బోధించిరి. వేనుని కీయుపదేశము విపరీతముగ దోచి నేనీయంశసంభూతుండ నగుదు నేని మీరందరు నాయాజ్ఞ నవశ్యము శిరసా వహింపవలయుననియు, నన్నే దేవునిగ భావించి యారాధింపవలయు ననియు కఠినముగ నాజ్ఞాపించెను. భగవద్గీత 3 అధ్యా 16 శ్లో జగచ్చక్రమునకు సహాయపడనివాడు బ్రతికియుండ నక్కరలేదని భగవ దభిప్రాయము. దీనినెరిగిన పెద్దలు నీవు తప్పక మామాటవిని సన్మార్గమున వర్తింపవలయునని వేనుని కాజ్ఞాపించగా, వాడందుల కొడబడలేదు. తోడనే మహర్షులు తమహుంకారముచేత నాదుష్టుని భస్మముగావించిరి వేనునితల్లి కొంతకాలికాలకయుంచిన పుత్రునిశరీరమును పదిలపరచి యుంచుకొని, వానియపరాధముల సహింపక యీకార్యముచేసిన ఋషులను దూరుచు రాజ్యము రాజకమగును కదా యని చింతించెను అపుడు మహర్షులు వేనునితొడను తరిచిరి. అందుండి నల్లనై పొట్టిగనుండిన భీకరపురుషుడొకడుపుట్టి నన్నేల పుట్టించితిరని ఋషులనడిగెను. వారందుకు "నిషీద"= కూర్చుండుము అనిరి. అందుచే వాడు నిషాదుడనువాడై వేనమహారాజుయొక్క పాపరాశిగనుండెను. ఆజాతి నిషాదజాతి యనబరగెను. మరల వారు వేనునిభుజముల తరిచిరి. అందొక్కభుజమున నారాయణాంశసంభూతుడగు పృథు

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

చక్రవర్తియు, మరియొక భుజమున లక్ష్మ్యంశసంభూత యగు అర్చిస్సనునామెయు, వేనునివలన భూమికి ప్రజలకుగలిగిన కష్టమును బరిహరించుటకై జన్మించిరి పృథువను పేరేలననగా వేనునియొక్క ప్రభుత్వమున రాజులకు గలిగియుండిన అపకీర్తిని బోగొట్టి సత్కీర్తిని వ్యాపింపజేయువాడుగాన ఆపేరు వచ్చెను. అగ్నితేజస్సువలె జన్మించెనుగాన నర్చిస్సని యామెకు పేరు కల్గెను. ఈస్త్రీపురుషులు దంపతులైరి ఆపృథురాజు సకలసద్గుణనిధియై వెలసియుండెను. వేనునియధర్మముచేత భూమి అన్నముసహా లేక ప్రజలుపలుకష్టముల బడుచుండిరి. అట్టికష్టాత్ములు పృథురాజును దమ్ముక్షుద్బాధనుండి కావుమని మొరలిడగా నారాజు భూమిని యెప్పటియట్లు సకలపదార్థముల నిచ్చుటకు నాజ్ఞాపించెను. అందుకామె సమ్మతింపలేదు. పృథురాజామెను బాణములతోగాల్ప యత్నింపగా భూమి గోరూపిణియై పరువులిడెను. రాజాగోవునుబట్టగా, నామెవశవర్తినియై నిలిచి తన నుండు సకలపదార్థములను పిండుకొనుడని చెప్పెను. వారపుడు ధనధాన్యరత్నములను ఓషధులను సమస్తమునుపిండిరి అపుడేభూమికిపృథివియనిపేరుగలిగెను. భూమి పృథురాజుచేత గాపాడబడుచు నతనికూతురై వెలసెను. పైనుదహరించిన యిద్దరురాజులకథవలన నధార్మికులవలన సర్వనాశమును, ధార్మికులవలన మిగుల క్షేమమును గలుగునని విశదమగుచున్నది. పృథురాజు తొంబదితొమ్మిది యశ్వమేధయాగములుచేసి, నూరవయాగము సేయ నారంభించెను. ఇంద్రుడు తాను పదభ్రష్టుడు గావలసివచ్చునను భయముచేత యాగాశ్వము నపహరించెను ఆధ్వర్యుడగు అత్రివలన నీసంగతివిని పృథురాజు జితాశ్వుడను తనపుత్రుని ఇంద్రునిమీదికి బంపెను. అతడింద్రునిపట్టగా నింద్రుడశ్వమును వదలి మాయమైపోయెను. అసూయాపరుడై యాకాశముననుండు ఇంద్రుని జంపనెంచి పృథురాజు బాణముప్రయోగింప నుద్యుక్తుడాయెను. అపుడు ఋత్విజులు యాగదీక్షగలవాడు పశుహింసతప్ప నితరహింసచేయరాదనియు, తామే మంత్రబలచేత నింద్రుని జంపెదమనియు జెప్పి మంత్రప్రయోగము గావింపనెంచిరి. ఇంతలో బ్రహ్మ వచ్చి వారి నాకార్యము మానుడని యనేకవిధములవేడి, పృథురాజు నుద్దేశించి, ఓరాజా! ఇంద్రుడు ప్రవృత్తికర్ముడు (శతక్రతువులు నేసి యింద్రపదవిపొంది సుఖము లనుభవించుచుండువాడు). వానితో నీవు పోటీవలదు. నూఱు కాక అంతకన్న నెక్కుడు యజ్ఞములుగావింప నీవు సమర్థుడవు మిగులజ్ఞానివగు నీవు నివృత్తిమార్గమున నుండుము నీచేత జావసిద్ధుడుగనుండు ఇంద్రునిపై దయదలచి యతనికన్న నెక్కుడనువాడనిపించుకొనుము అనిచెప్పి, ఇంద్రునిబిలిచి పృథుచక్రవర్తి పాదములపడి నీ యపరాధముల క్షమింపవేడుకొను మనిరి. ఇంద్రు డట్లే యొనరించెను. పిమ్మట వారిరువురును స్నేహమునవర్తించిరి అపుడు భగవద్గీత 9అధ్యా. 24శ్లో. యజ్ఞస్వరూపుడగు స్వామి తానాయజ్ఞశాల నధిష్టించి భూమిని ప్రజలను గాపాడుమని పృథురాజు నాశీర్వదించి, నీకేవరము గావలెనని యడుగగా, నాకేమియు వలదనిరా

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

జనెను భగవంతు డపుడు అవిచ్ఛిన్నభక్తిని ప్రసాదించి, దీనిచేజ్ఞానముగలిగి, 7 అధ్యా 14 శ్లో॥ చెప్పిన నామార్గము నతిక్రమించెదవని చెప్పి, 10 అధ్యా 10 శ్లో॥ వలె నన్నుభజించిన యెడల జ్ఞానము నిత్తునని యు బ్రహ్మాదుల సముఖమున పృథురాజునకు వరమిచ్చి యంతర్ధాన మాయెను పృథురాజు సత్రియాగము చేసెను. ఆయాగస్థలమున బ్రహ్మ దేవతలు దేవర్షులు రాజర్షులు పితృదేవతలు నిండియుండిరి. పృథురాజు వారిని తన నడవడికయందు గల దోషముల మన్నించి గుణముల గ్రహింపుడని ప్రార్థించెను. వారందులకు లక్ష్మీనారాయణులకులెను కన్నతండ్రితలివలెను ప్రజల నేలుచున్నావని చెప్పి, తమతమ స్థానములకు జనిరి అపుడొక ప్రకాశముగలిగి సనకసనందన సనాతన సనత్కుమారులు ప్రత్యక్షమై వారిలో సనత్కుమారుడు పృథుచక్రవర్తికి జ్ఞానోపదేశము చేసెను. ఇంకనెన్నో సంగతులు గ్రహింపవలసియున్నదేయని రాజు యోజించెను. సనత్కుమారుడందుకు పరీక్షిత్తువలెను నీయట్లే సందేహముకలుగగా తెలియవలసినసంగతి బహుస్వల్పమైనదని యతనికి జెప్పెను. అది యేదియన ఆత్మపరమాత్మ తత్వమునందు ప్రీతియు, తదితరమందు వైరాగ్యముకలిగి యుండుట భగవద్గీత 15 అధ్యా 3 శ్లో. కమున సంసారమును ఛేదించుటకు అసంగము (అనగా ఆకారవాచ్యుడగు పరమాత్మయందు సంగము, తదితరమున సంగములేకపోవుట) అను శస్త్రము కలిగియుండవలయునని చెప్పబడెను కాన కేవలవైరాగ్యముండిన నేచాలును, నిర్గుణబ్రహ్మమందు (అద్వైత) గుణరహితునియందు (ద్వైత విశిష్టాద్వైతములందు) బహుగుణములు గలవాడును ప్రాకృతశరీరగుణములు లేనివాడును అగు పరమాత్మయందు, భక్తిపరుడై యుండవలయును. ఇట్లు చేసిన మాయానివృత్తియు, భగవదనుగ్రహమును మోక్షము కలుగును. ఇట్లుపదేశించి సనకాదు లంతర్ధానమైరి పిమ్మట పృథురాజు కుమారునకు భూమిని కుమారులవశముచేసి భార్యతోడ తపోవనమునకు బోయెను. ఈపృథుచక్రవర్తి కథ వినినను చెప్పినను పోయినవిభవములెల్లమరలగల్గును ఐహికాముష్మికసుఖములు గలుగును. భగవద్గీతయందు 16 అధ్యాయమున దేవాసురస్వభావము నిరూపింపబడియున్నది. దేవస్వభావము మోక్షహేతు వగును. అసురస్వభావము నరకహేతు వగును. అసురస్వభావము నాశ్రయించిన వేనుని యట్లు ప్రవర్తించినట్లైన నాశనహేతువగును. దేవస్వభావము ననుసరించి పృథురాజువలె బ్రవర్తించిన సమస్తశుభములు గల్గును. శునకముగ బుట్టియుండినట్లైన భగవంతుని స్మరింపు డందుమా! శ్రవణమననాధికారము ఉండుటం బట్టియే మనుష్యుడా కార్యముల జేయవలయును. లేకున్న వానిని తిర్యగ్జాతిలో చేర్చవలసినదే అట్లు స్మరించిన నరకనాశన మగును. భగవన్నామము స్మరించి యతని మనసా ధ్యానింపకుండునట్టివాడు గుడుచు దాహము, కట్టుగుడ్డ, యెట్టిపాపమొనర్చెనోయని పెరియవాచ్చాన్పిళ్ళగారు విష్ణుధర్మోత్తర గ్రంధము ననుసరించి ఆనతిచ్చిరి. వేదాధ్యయనశీలుడగు బ్రాహ్మణుని కడుపున బడుటకు బియ్యము మహాసంతోషముతో కోరుచుండును.

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

ఇందుకు విరుద్ధముగ నుండువారి కాహారముగబోవుటకు ధాన్యాదులు దుఃఖించును, అట్టి బ్రాహ్మణుడు బ్రహ్మబంధు వనబడును తదితరుడు బ్రాహ్మణుడో కాడోయని సందేహింపవలసిన స్థితిలోనుండి, తానొక ప్రసిద్ధబ్రాహ్మణునికి మిక్కిలి కావలసినవాడనని చెప్పి తనకులమును స్థిరపరచుకొనును. అపాత్రులకు వినియోగపడుననియెంచి భూమియు దనయందన్ని వస్తువుల దాచుకొనును ఇట్లగుటచేత సత్కర్మాచరణుడగు పృథుచక్రవర్తి యట్లు ధర్మమార్గమున వర్తించుటకై యత్నింపవలయును.

పృథురాజునొడుకు జితాశ్వుడు. అతనివంశజుడు ప్రాచీనబర్హిస్సు అతడు ప్రాచేతస్సులని యేకనామములుగలిగిన పదుగురు పుత్రులగని భగవత్సంకల్పమునను సరించి మీరు ప్రజావృద్ధిచేయుడని వారికాజ్ఞాపించి తాను తపసుకు బోయెను. ప్రాచేతస్సులు సముద్రమున తపమాచరించ నెంచి యొక తటాకసమీపమునకు బోయిరి నాంకపుడు పరమశివుడు దర్శనమిచ్చి రుద్రగీత నుపదేశించి, భగవద్గీత 6 అధ్యాయమునవలె ధ్యానముచేసిన నారాయణుడు ప్రత్యక్షమగునని చెప్పి యంతర్ధానమాయెను న్యాయమార్గమున వర్తించువారికి తిర్యగ్జాతియు సహాయముచేయును. రామునికి కోతులు సహాయముచేసినవికదా అన్యాయమునవర్తించువాని సోదరులును త్యజింతురు. రావణుని విభీషణుడు వదలలేదా. ప్రాచేతస్సులు పదివేల సంవత్సరములు తపమాచరింప నెంచి తపమునకు దిగిరి. వీరి తండ్రియగు ప్రాచీనబర్హిస్సుకు నారదుడు ప్రత్యక్షమై తత్వోపదేశముచేసెను ఆతత్వ మీకథారూపముగ నున్నది.

పూర్వము పురంజనుడను రాజుండెను అతనికి విజ్ఞాతుడను మంత్రియుండెను. ఆ రాజు హిమవత్పర్వతమున నవ ద్వారములుగల పట్టణమున బ్రవేశించి యందొక్కస్త్రీ పదునొకండు పరిచారికలచేత సేవింపబడుచును, ప్రక్కన నయిదుతలలపాము రక్షించుచు నుండగా, ప్రకాశించుచుండుటను జూచి, మోహించి, యామె దయ సంపాదించి ఆమెయాజ్ఞానుసారముగ వర్తింతునని ప్రతిజ్ఞ చేసి తా నామెవద్ద నుండెను ఈ రాజొకనాడు వేటకుబోయియుండి భార్యను తలచి మరల నామెను చేరెను. రాజు తన్ను వదలిపోయినందున కామె మిగుల కోపించి దుఃఖించి యిక తన్నెన్నడును వదలనని శపథముచేయించుకొనెను. ఈరాజొక గొప్పకుటుంబి యాయెను. అపుడు చండవేగుడనువాడు మున్నూటయరువది స్త్రీపురుషులతోడవచ్చి యుద్ధముచేసెను చంపునట్టి కాలకన్యయను నొకదుష్టస్త్రీ భయరాజునొద్దకువచ్చి తన్ను పెండ్లాడుమని కోరెను. (భార్యయైన గోషాలో నుంచవలసియుండునని యెంచి) యతడు తనచెల్లెలుగ నంగీకరించెను. భయుని సహోదరుడగు ప్రజ్వారుడును కాలకన్యయు ప్రజానాశముచేసివచ్చి పురంజనుని రాజ్య మాక్రమించుకొనిరి. పురంజనరాజు భార్యను తలచుచు ప్రాణము విడిచి, భగవద్గీత 8 అధ్యా. 6 శ్లో. వలె అంతిమస్మరణచేత స్త్రీయై జన్మించి మలయధ్వజుడనువాని వివాహ

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

చూచి. ఆరాజును చావగా నతనిచితిలో బెట్టి తానును జానసిద్ధమై దుఃఖమున మ్రుఁగి
యుండెను అపుడు పజ్ఞాతుఁడను పూర్వస్నేహితుఁడువచ్చి నామాట వినక పోరానిస్థలము
నకుబోయినందున కదా నీ కీగతిపట్టెనని చెప్పెను.

నవద్వారపురి దేహము. స్త్రీ బుద్ధి. పంచప్రాణములు రక్షించుచుండిన 5 తలలపా
ము. పదనొకండుసఖులు జ్ఞానేంద్రియ కర్మేంద్రియ మనస్సులు. వేఁటకుబోవుట తీర్థయాత్ర
చేయుట, సత్కార్యములు చేయుట. మరల స్త్రీని జేరుట బుద్ధిస్వాధీనమై చెరుట పెద్దను
లుంచియుగుట అనేక దుష్కర్మముల జేయుచుండుట మరల స్త్రీయైపుట్టుట కర్మఫలాను
సారమైత్తిన జన్మము ఆజన్మమునందును కష్టపడుట, విజ్ఞాతుఁ డనువాడు పరమాత్మ. చెట్టు
లో రెండుహంస లున్నట్టు శరీరమున జీవాత్మ పరమాత్మ లున్నారు అందొకపక్షి భుజిం
చును ఒకపక్షి భుజింపక చూచుచుండును అనగా జీవాత్మ కర్మఫలము ననుభవించును.
పరమాత్మ సాక్షియై చూచుచుండును. కాన కడపట సహాయము సేయవలసినవాఁడను నేనే
కదా. భగవత్తత్త్వానుసంధానము ఉండవలదా దుర్బుద్ధి నాశ్రయించితిదా యనేకకష్టము
లనుభవించితివి నన్ను విడనాడకుండిన నీకీగతి ప్రాప్తించియుండదు కదాఅని భగవంతుడుప
దేశించెనని నారదుడు ప్రాచీనబర్హిస్సున కుపదేశించెను. పిమ్మట ప్రాచేతస్సులకు నారా
యణుడు ప్రత్యక్షమై యింతగొప్ప తపమాచరించిన మీరు ప్రజావృద్ధిచేయ బనిలేదు. మీ
కుపదుగురొక్కతెనువివాహమాడియొకపుత్రునిగనుడు. వాడు ప్రజావృద్ధిచేయుననెను. కం
డుమహర్షి తపమాచరించుచుండి తన్ను మోసముచేయుటకై వచ్చిన ప్రమ్లోచతోడ ననేక
సంవత్సరములు విషయము లనుభవించుచుండి మరలజ్ఞానముకలిగి ఆమెను నదలించి పంపె
ను. గర్భవతిగనుండిన యాగంధర్వస్త్రీ స్వేదరూపమున తనగర్భమును చెట్లకురాయుచు
పోయెను. గొప్పవాని వీర్యమైనందున వాయువాపదార్థము నొక్కచోట జేర్చగా నాపిం
డ మొక యాడుశిశువై జన్మించెను. ఆమెను చంద్రుడు పెంచుచున్నాడు. ఆమెను వివా
హమాడు డని యాజ్ఞాపించి యంతర్ధానమాయెను. ప్రాచేతస్సులు తమరాజ్యమునకు బో
వగా నచట రాజులేకుండినందున రాజ్యమంతయు వృక్షములతో నిండియుండెను వారు
తమదృష్టిచేత వృక్షజాలమును గాల్చ దొడగిరి. బ్రహ్మదేవు డపుడు ప్రత్యక్షమై
వృక్షముల నన్నిటిని భస్మము చేయకుడు. మీ కుపయోగము లేనివానినే కాల్చుడని
చెప్పి ప్రాచేతస్సులతో మీయందుబుట్టిన మారిష యనుకన్యను ప్రాచేతస్సులకిక్కి
యుడని వృక్షముల కాజ్ఞాపించెను. ప్రాచేతస్సులట్టి మారిషను వివాహమాడి దక్షప్రజే
శ్వరుని గనిరి. బ్రహ్మయంగుష్ఠమున బుట్టినవాడు శివునిశాపముచేత నిచట పుట్టెను ప్రా
చేతస్సులకును నారదుడు తత్త్వోపదేశము చేసిపోయెను. ప్రాచేతస్సులును నారదునియు
పదేశమును విని లక్ష్మీశుని పదాంబుజములు దలచుచు వైకుంఠమును జేరిరి

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

పంచమస్కంధము.

8 ఋషభావతారము.

సాధారణముగ ప్రకృతిబంధము వదలిపోవుటకు సాధనము భక్తివైరాగ్యములని చెప్పబడుచున్నది అంతమాత్రము చాలదు. వారువారు వర్ణాశ్రమోచితకర్మమును జేయుచు భక్తివైరాగ్యములతో నుండవలయును. ఔపాసనాది కార్యములు తప్పక చేయువాడై నను ఉపనయనము కానివాడు భ్రష్టుడేకదా ఒకబాలునికి వానితలి దొంగజందెమును వేసియుండెను వాడు ఉపాధ్యాయునివద్ద చదువుచు సకలశాస్త్ర పారంగతుడాయెను. పదునారు సంవత్సరములవరకు ఉపనయనము కాకుండెనంగాన వారాసగతి నితరులతో జెప్పుటకు సంకోచించి యూరకుండిరి పిమ్మట వివాహమై సంతానము గలిగి, అనేకుల కుపదేశకర్తయై అగ్నిష్టోమమను యజ్ఞమును చేసి వాజపేయయజ్ఞము చేయ నారంభించెను. వాని బాల్యమునుండియు బాగుగ నెరిగియుండిన వాడొకడు నీకు ఉపనయనమాయెనా, అదికానిదే యజ్ఞమెట్లు చేయగలిగితివని యడిగెను ఇట్లె స్వధర్మమును వదలినవారు గొప్పకార్యముల జేసినను అధములుగ భావింపబడుదురు

అయిదవస్కంధారంభమున నిదిచెడ్డయుగముగాన స్వకర్మ చేయుమని చెప్పబడును. సకలవర్ణాశ్రమధర్మములును, స్త్రీధర్మ ఆపద్ధర్మ మోక్షధర్మము లుపదేశింపబడును.

స్వాయంభువమనువుయొక్క మరియొక్క కొడుకగు ప్రియవ్రతుడు రాజ్యమేలుటలో రాజసగుణము ప్రధానమై యుండునని యెంచి బాల్యమునందే విరక్తుడై తపమాచరించుటకుగోరి యడవికిబోవ సమకట్టెను క్షత్రియుడు స్వధర్మమాచరించి ప్రజలచేతననుష్ఠింపజేయవలసియుండగా తనమనుమడగు ప్రియవ్రతు డట్లుచేయక విరక్తుడై కాననమున కేగుచుండుటకు చింతించి బ్రహ్మ ప్రియవ్రతునియొద్దకు వచ్చెను. రాజు బ్రహ్మను ననేకవిధముల నారాధించి అంజలిబద్ధుడై నిలిచెను. వారికీ సంభాషణ జరిగెను. బ్ర.— నీవేలయడవికి పోయెదవు. ప్రి — రాజ్యమున ప్రవేశించినయెడల భక్తివైరాగ్యములుతగ్గిపోవును బ్ర.— అదిసరియైనమాట కాదు. కామక్రోధలోభమోహ మదమాత్సర్యములను అంతశ్శత్రువులను వదలించుకొనక నడవికిపోయినను భయావహమగును అన్నిటిని వదలించుకొనక నడవికిపోయినను మరల ఆశకల్గును. ఈశత్రువుల జయించినయెడల గృహమే యరణ్యమగును. వానిని జయింపకున్న అడవియే అంతఃపురమగును భగవద్గీత 3 అధ్యా 20శ్లో.వలె, జనకుడును కర్మయోగము నే చేయుచుండెను. అతనికి తన అంతఃపురమే ఆశ్రమమైయుండెను. విశ్వామిత్రుడు మేనకనుగలిసియరణ్యమును అంతఃపురముగ భావించెను. భగవద్గీత 2 అధ్యా. 60 శ్లో.వలె అడవియందున్నను మిగులబలముగల యింద్రియము లీడ్చును. ఏలనవీడు అరిషడ్వర్గములను శత్రువులతోడ వసించుచున్నాడుకదా. కనుక ప్రియవ్ర

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

దాశీవుజితేంద్రియుడవై 2అధ్యా॥ 55శ్లో. వలె, మనసును ఆత్మయందు లయింపజేసి నీస్వధర్మము ననుష్ఠించుచు రాజ్యమేలుము అటులచేసినయెడల గృహమే కాపాడును. అట్లుచేయకున్న నడవియె చెరచును ప్రి.—మంచిచేసినవాడు చెడునా (బ్ర)—ఇంద్రద్యుమ్న మహారాజు తపమాచరించుచుండెను. స్వధర్మమునువదలి పరధర్మమగు ధ్యానముచే యచ్యుతున్నారాధింపకయుండు ఆరాజును అగస్త్యుడు యేనుగవై పుట్టుమని శపించి, ఐనను మంచి కార్యమే చేసితివిగాన నాజన్మమునందును పూర్వజన్మస్మృతి కల్గి సద్గతికల్గునని చెప్పెను)

రాజునకును ఋషియనియే పేరు. రాజును (రాజర్షియని) రెండక్షరము లధికము. (ఒకబ్రాహ్మణుడు భార్యతో కలహించి కాశికిబోయి సన్యాసియై పదుగురికి నుపదేశకర్తయైయుండెను. ఇతడు పోవునప్పుడతనిభార్య పూర్ణగర్భవతియైయుండెను. ఆమె ఆడుశిశువును గనెనో లేక మగశిశువును గనెనో యని అతనిమనసు సదా కలవరపడుచుండెను తన్ను సేవింపవచ్చువార లందరితోను కింజాత=ఏ మాయెను. అనుచుండెను. ఈయర్థ మెవరును గ్రహింపకుండిరి ఇతని వాక్యమునకుం తెరింగియుండినబ్రాహ్మణుడొకడు రాగా వానినిసహా యీబ్రాహ్మణుడుయథాప్రకారముగ నాబ్రాహ్మణుడప్పు డూరకుండి, వాని భార్యను యెనిమిది సంవత్సరముల పుత్రుని బిలుచుకొనివచ్చి మరుగుననుంచి తాను మరల దండముపెట్టెను. బ్రాహ్మణు డెప్పటియట్లె కింజాతమనెను. వాని భార్యపుత్రులను వానిముందుకునెట్టిబ్రాహ్మణుడు ఏవంజాతం=ఇట్లాయెననెను కాన, యింద్రియజయములేనివానిగతి యిట్లగును) భగవద్గీత 3అధ్యా॥ 35 శ్లో. వలె స్వధర్మము స్వల్పమయినదైనను శ్రేష్ఠము. పరధర్మము గొప్పదైనను భయావహము. కాన ప్రియవ్రతా నీవు సమస్తరాజ్యసుఖముల ననుభవింపుము, యింటియందే తప మాచరింపుము. నీవు తపమాచరించుటకై రహస్యమయిన తావు చెప్పెదను. అరవిందనాభుని పాదారవిందములే అభద్రమయినతావు. వానిచరణములందు మనసులయించి యీడుపడినటులైన నితరములువీడిపోవా భగవద్గీత 2 అధ్యా 55 శ్లో. వలె జ్ఞాని కామక్రోధములను వదలి భగవంతునియందులయించును. అనేకజన్మములనుండి పామ్మనినపోని క్రోధము 2అధ్యా 61 శ్లో. వలె భగవంతునికి మనసును సమర్పించినటులైన పోవును. ఇట్లుచెప్పి బ్రహ్మదేవుడు అంతర్ధానముకాగా ప్రియవ్రతుడు బర్హిష్మతిని పెండ్లాడి యామెయందు పదుగురు పుత్రులను ఒక్క పుత్రికను బడసెను. అందుమువ్వురు విరక్తులైరి ప్రియవ్రతుడు తనరాజ్యమును జంబూప్లక్షవర శాల్మలి కుశ క్రౌంచ శాకశాల్మల పుష్కరములను నేడు భాగములుగజేసి తనపుత్రులైన అగ్నీధ్రేధ్మజిహ్వ యజ్ఞబాహు, హిరణ్యరేతో ఘృతపృష్ఠ సవనమేధాతిథివీతిహోత్రులకు నిచ్చెను

ప్రియవ్రతుడు తన పుత్రికయగు ఊర్జస్వతిని శుక్రునికిచ్చెను. ఆమెపుత్రిక దేవయాని. ప్రియవ్రతుడు బర్హిష్మతియను భార్యతోడగలిసి వేదాంతవిచారము సేయుచుండెను. అగ్నీధ్రుడు పూర్వచిత్తియను అప్సరసను గాంచి ఆమెయందు మనఃప్రవేశముకల్గి ఆమె

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

సమ్మతి నొసఁగి తొమ్మండ్రు బిడ్డలఁగని భగవద్గీత 3 అధ్యా. 21 శ్లో. వలె రాజ్యమే లుచుండెను. తనరాజ్యమును తొమ్మిదిఖండములఁజేసి తన పుత్రులగు నాభికింపురుషహరివర్షేలావృతరమ్యక హిరణ్మయకురు భద్రాశ్వకేతుమాలలకు నిచ్చి తాను వైరాగ్య మొందెను. నాభి మొదలగువారు వివాహమాడి రాజ్యమేలుచుండిరి ఆగ్నీధ్రుని పెద్దకుమారుఁడు నాభియనువాఁడు విధ్యుక్తముగ యజ్ఞము చేసెను. భగవంతుఁ డత్యంత తృప్తుడై ప్రీత్యర్థమై నాభిచే ప్రార్థింపఁబడి తనయంతటివాఁ డితఁడింకొకఁడు లేఁడుగాన తానే బిడ్డగాఁబుట్టునట్లు సెలవిచ్చి ఆట్లై నాభిభార్యయగు మేరుదేవి గర్భమున ఋషభుఁడను పేరుతో నవతరించెను. పిమ్మట ఋషభమూర్తి జయంతియను చక్కనియామెను వివాహమాడి ఆమెయందు నూర్గురుపుత్రులఁ గనెను. అందు మొదటివాఁడు భరతుఁడు.

మరియు తొమ్మండ్రుగురు రాజ్యమేలిరి. తొమ్మండ్రుగురు నవకాసులట్టి వారైరి. 81 మంది విశ్వామిత్రునియట్లు బ్రాహ్మణులైరి. ఋషభుఁడు పుత్రులకు తత్త్వోపదేశము సేయనెంచి వారిని వినుటకు రండని పిలిచెను. మాకేల యుపదేశము సేయవలయునని వారడిగిరి. తండ్రి పుత్రుని కుపదేశము సేయవలయును. పుత్రులకు విద్యచెప్పని తలిదండ్రులాబిడ్డలకు శత్రువులేను. ఏతండ్రి గురువు, పుత్రునికి శిష్యునికి బుద్ధి చెప్పమరో వారు నాలోకమునకు వత్తురు అటు చేయకున్న వారివిద్యవలన నేమి ప్రయోజనము. వారికి కామక్రోధములను, రాగద్వేషములను వదలవలెనని బోధింపవలెను అని ఋషభుఁ డుపదేశించెను. పుత్రు లందుకు పెద్దలు పిన్నలకు బోధింపవలసినదే వా యని యడిగిరి. ఏతండ్రి తెలిసియుండియు పుత్రునికి దెలుపఁడో వాఁడు తండ్రి కాఁడు. వాఁడు సంపాదించి యుంచిన ధనమంతయు పుత్రులు చెడుటకే కారణమగును. ప్రకృతిని వదలుటకు దారి చెప్పనివాఁడు గురుఁడు కాఁడు. అట్లు చెప్పని బంధువులు బంధువులే కారు వేదాంతవిచారము సేయుమని చెప్పని తల్లి తల్లి కాదు. కడుపార సుఖిపించి పెంచినంతనే ప్రయోజనముండదు భక్తివైరాగ్యములు గల్గించని దైవము దైవమే కాదు. ధర్మమార్గమున చరించుమనియు వేదాంతవిచారము చేయుమనియు భగవత్సన్నిధికి పొమ్మనియు బోధించని భర్త భర్తకాఁడు. అన్నవస్త్రభూషణాదు లిచ్చి పోషించుటతో ప్రయోజన ముండదు ఏన మృత్యురూపమౌనను దాటుటకు చెప్పకుండిన నిట్టివారివలన ప్రయోజనముండదు భాగవతంబున బ్రహ్లాదుడును తండ్రి హరిజేరుమనియెడు తండ్రి "తండ్రి" యనెను. ఇదికాక బ్రాహ్మణభక్తి యుండవలయును వారికిసమానులితరు లుండరు బ్రాహ్మణుని కిచ్చు ఒక గరిటెడు నెయ్యి సహా నేను ప్రీతిపూర్వకముగ నారగి[illegible]ను యజ్ఞముఖమున గూడ నంత ప్రీతితో భుజింపను. అ[illegible] ఋషభుఁడు పుత్రుల కనేకవిషయముల బోధించి, భరతాదులకు రాజ్యమొప్పజెప్పి

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

తా నడవికిబోయి అందు కార్చిచ్చునబడి యంతర్ధానమాయెను. భరతుడు పంచజనియను నామెయం దయిదుగురు పుత్రులగని రాజ్యము పుత్రులవశముచేసి తా నడవికి బోయెను. ఇతడే జడభరతు డనబడుచున్నాడు. దుష్యంతుని పుత్రుడు భరతచక్రవర్తియనువాడొకడు. జడభరతుడు పిచ్చివానివలె యుండును. ప్రపంచవాసనయే లేదు. ఇట్టివాడు స్నానమాచరింపబోయి ప్రారబ్ధవశమున నచ్చట నీరు ద్రావుచుండిన పూర్ణగర్భముదాల్చిన జింకనుజూచెను. అపుడొక సింహము గర్జింపగా జింకభయపడి యెగిరినందున గర్భమునుండి పిల్ల పడిపోయెను తల్లి మృతినొందెను. భరతుడీ జింకపిల్ల గతికై వగచి దానినెత్తి జాగ్రతతో గాపాడుచుండి దానియందే మనసు కలిగియుండి మృత్యువాసన్నముకాగా నీపిల్లగతి యేమగునోయని చింతించుచు ప్రాణము విడిచి, భగవద్గీత 8 అధ్యా 6 శ్లో॥వలె జింకయై పుట్టెను. కర్మజ్ఞాన ధ్యానములకు ఫలము జన్మసాఫల్యము అంత్యకాలమున నారాయణస్మరణము కలుగుటయేయని పరీక్షిత్తునకు శుకుడు చెప్పెను. జింకయై పుట్టిన భరతుడు పూర్వజ్ఞానముకలిగి యా జన్మమున నతిజాగ్రతగ మెలగి అంత్యకాలమున భగవద్ధ్యానముచేసి అంగిరస కులజుడగు నొక సద్బ్రాహ్మణునికి పుత్రుడై పుట్టి, పూర్వవాసన చేత విరక్తుడై వనమునకుబోయి, యందితరులు రాలురువ్వినను, యెంగిలి యుమిసినను గమనింపక యూరకుండుచుండె. వృషలరాజు కాళికాదేవికి బలియిచ్చుటకై భరతుని బట్టుకపోయి స్నానముచేయించి పూలహారమాలతో శృంగారించి బలియిచ్చుటకు సిద్ధముగ నుండెను. భరతుడు వారాడించ నట్లాడుచుండెను. భరతుని మెడలో కత్తిపడబోవు సమయమున నాకాళి యట్టిమహానుభావుని నాహారముగ జేసికొన భయపడి విగ్రహమునుండి లేచివచ్చి భరతుని జంపుటకు సిద్ధముగనుండు రాజును ఆకత్తితోనే నరికి వాని యనుచరులను జంపి తనస్థానముజేరెను. పిమ్మట భరతుడు తన దారిబోవుచుండగా, రహూగణుడను రాజు గురూపదేశమునకై పల్లకిలో బోవుచుండెను అతని పల్లకిమోయు బోయలు భరతుని కూడ బిలుచుకొనిపోయి యతని భుజముమీద పల్లకినుంచి తమతోడ నతని నడిపించిరి. భరతునికి వల్లకానందున కొంత వ్యత్యాసముగ నడచెను. రాజందులకు గోపించి ఓరీ!నీవు బాగుగ బలసియున్నవాడవే సరిగా నేలమోయకున్నావనెను. అందున కాతడు పెరుగునది చిక్కునది ఆత్మకాదు. బాల్యయౌవనములు వృద్ధాప్యము వ్యాధి, మరణాంతి మొదలగునవి శరీరమునకుగాని ఆత్మకుగాదు. నీశరీరము బలసియున్నదనవలెనుగాని నీవు బలిసియున్నావనరాదు. అనిచెప్పగా రాజీత డొక మహాత్ముడని యెరిగి పల్లకి దిగి నీవెవడవని యడుగ నారంభించెను నేనెవడైన నేమి;నీవు తప్పుగ మాటలాడినందున నేనట్లు కాదని చెప్పితిని ఇకమీద బాగుగ పల్లకి మోసెదనని భరతుడనెను. మీరు బ్రాహ్మణులేమో యని భయపడి యడుగుచున్నానని రాజనెను. బ్రాహ్మణుల కంతభయమాయని భరతు డడుగ, ఇంద్రుని వజ్రాయుధమునకు, పరమశివుని శూ

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

లమునకు, యమదండమునకు, అగ్ని చంద్రసూర్య కుబేరాదులయొక్క శస్త్రములకుపహా
నేను భయపడను. బ్రాహ్మణుల కవమానము కలిగినయెడల వంశనాశనకారణ మగును,
అని రాజు చెప్పగా నితడు తనవృత్తాంతము తెలిపి తనకట్టిప్రారబ్ధ ముండినదనియు నది
తప్పిపోయిన దనియు చెప్పెను. రాజు నీవే నాకుపదేశింపుమని బ్రాహ్మణుని బ్రార్థిం
చి అతనివలన సకలధర్మములను దెలిసి రాజ్యమునకు బోయి బ్రాహ్మణుని యాజ్ఞానుసార
ముగా రాజ్యమేలి మోక్షమునకేగెను భరతుడును వనములందు తిరుగుచుండి మోక్షము
పొందెను. ఋషభుని పుత్రుడగు జడభరతుని వంటటి రాజెంకొక డుండునా యని శుక
డు పరీక్షిత్తునకు చెప్పెను. జడభరతుని మొదటిపుత్రుడు సుమతి.కడపటివాడు విరజుడు.
ఇట్లు సంగతుల దెలుపగా నీ భూమిని 7భాగములును అందొక్కటిని తొమ్మిదిభాగము
లు చేసిరని చెప్పితివి. ఆభూమి యెంతపొడవు గలది దానిసంగతి సముద్రముల సంగతి
మొదలగువానిని దెల్పుమని పరీక్షిత్తు శుకుని నడిగెను. శుకుడు భూమియొక్క భాగముల
సంగతుల జెప్పుచు వచ్చి మేరుపర్వతమున నవరత్నఖచితమైన పురమున్నది. దానిలో గం
గ ప్రవేశించెను. విష్ణు త్రివిక్రమావతార మెత్తినపు డొకపాదమును నేలపెట్టి మరియొ
క పాదమును బ్రహ్మాండమునకుమీద బోనిచ్చెను అపుడు విష్ణుబొటన వ్రేలిగోరు తగిలి
అందు రంధ్రమై బ్రహ్మాండమున కావలనుండిన జలము ఆరంధ్రముగుండ ప్రవహించున
పుడు విష్ణుపాద స్పర్శచేత పవిత్రజలమై పళపళమనెడు కాంతికల్గి బ్రహ్మనుల పాపము
ను హరించునదై స్వర్గమున చేరెను. దానికి విష్ణుపదియనియు పేరుగల్గెను. ఇట్లు వేదము
నను చెప్పబడును.ధ్రువుడపుడే యచటికి పోయియుండెను తనకులదేవత పాదతీర్థమనిశిర
మందు ధరించెను. పరమభక్తియోగముతో దేహము గగుర్పాటుతో భగవంతునిం దలచి
యేడ్చెను. ఇట్టితీర్థమున సమస్తమైనవారలు స్నానమాచరించుచున్నారు. అని శుకుడుప
రీక్షిత్తునకు హరిచరణారవింద మహిమముచెప్పి పిమ్మట జ్యోతిశ్చక్రము దానిలో ధ్రువుడుం
డుసంగతిని, సూర్యుడు అతనిరథము సంగతిని,ఎనిమిది గ్రహముల సంచారమును,క్రింది 7
లోకములను చెప్పి, కడపటభూమిని మోయుచుండు ఆదిశేషుని సంగతిచెప్పి
గమనింపవలసినది మరియొకటి యున్నది. అది యమలోకము మూడులో
కముల కావల దక్షిణమునకు క్రింద నరకము లుండును. ఆసమీప
మున తమ వంశస్థులను రక్షించుటకై పితృదేవతలు వసించుచు తమవంశస్థుల నాశీర్వదించు
చుందురని చెప్పి, అసంఖ్యాకములైన నరకములలో నిరువది యెనిమిది నరకములు ఘోర
మైనవి. యిచ్చటవాటిని జెప్ప నలవికాదు. వాటిసంగతిని వేరుపురాణములందు వినవలయు
ను అట్లువినిన నీవు మూర్ఛనొందుదువనెను. అయినను చెప్పుమని పరీక్షిత్తడుగగా శుకు
డా 28నరకముల సంగతిని దెలిపెను. అది విని పరీక్షిత్తు నేనిన్ని పాపములలోను బడవల
సినటులున్నది నేజేసిన పాపములిచ్చట కొన్ని చెప్పబడలేదని మూర్ఛనొందెను. శుకుడా

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

తనిఁకేపి పాపిభయపడవలయునుగాని భగవత్సంబంధముండు నీవుభయపడనవసరములేదు. భగవంతునినామము, భావము లేకయే, నారాయణుడను నామముగల పుత్రుని బిలిచి నారాయణుని కృపకు పాత్రుడై మోక్షమునకు బోయిన అజామిళునికథ చెప్పెదను వినుమని పరీక్షిత్తునొద్ద శ్రీశుకుఁడు యమునితలను నాయెడమకాలితో తన్నుదను. ఏలన నీనామము నాహృదయమందున్నది భగవత్సంబంధ ముండువారివద్ద మీకార్యము జరుగదు. చెంపలు వాయించుకొనుడు అని గొప్పగ యమదూతేల కెదిరింతురు నీనామమువలన నాపంచేంద్రియములు నా స్వాధీనమైయున్నవి. భగవద్గీత 2 అధ్యా॥ వలె ఇంద్రియ మనోనిగ్రహమును జేసికొని పాపగాశిని సవాసనతో ఛేదించితిని. నీనామమే యిందుకు గారణము. నీవు మహాప్రళయమున మాకులోకముల మ్రింగి మరల విడుచువాడవు నీవన్నిట నున్నావు. అన్నియు నీలోనున్నవి. కాన నీనామమున కట్టి గౌరవము అని ఆళ్వారులు అనుభవించియున్నారు

షష్ఠస్కంధము.

10 అజామిళోపాఖ్యానము

నరకములో ఘోరములగు నిరువదియెనిమిది నరకముల సంగతులను విని పరీక్షిత్తు మిగుల భీతిజెందగా భగవత్కథాశ్రవణము ధ్యానము గలవారికి యమయాతనల భయము లేదనియు, కలియుగమున భగవన్నామ స్మరణమే మోక్షసాధనమనియు. అందున కుదాహరణము అజామిళుడే యనియు, శుకుడు పరీక్షిత్తునకు జెప్పి యతనికథ చెప్పనారంభించెను.

కన్యాకుబ్జదేశమున అజామిళుడను విప్రుడు సకలవేదవేదాంగపారంగతుడై యుండెను ఇట్టివాడైనను జ్ఞానరహితుడౌటచేత నతనిబ్రతుకనర్థదాయక మాయెను. జ్ఞానశత్రువు కాముడు. వివేక యుక్తమైన బుద్ధిచేత కామమునకు చోటీయక మోక్షమార్గమున బోవువాడే జ్ఞానికాని తదితరుడు కాడు. అజామిళుడు తండ్రియాజ్ఞచే పూజాద్రవ్యములగొని వచ్చునపుడు మార్గముతప్పి పొద్దుపోవుటచేత దారిలో నొకచోట దాసియొకతె యొకనితోగలసియుండ గని దానిసరసమైన మాటలకుని దానిపై మమతజెంది దానితోడ నుండినవాడు పోగా బ్రాహ్మణుడు దానివలలోబడి దానింటికిబోయి తన స్వధర్మము లకుగంటజేసి తన తలిదండ్రుల కెరుకపరుపక తనయింట నుండిన సొత్తంతయు దానియింట జేర్చెను అఘటనఘటనా సామర్థ్యుడగు భగవత్సంకల్పముచేత బ్రాహ్మణు నిగతి యిటులాయెను. అజామిళుని తలిదండ్రులతనికొక కన్యను వివాహము చేసిరి. వివాహమైనను నాతనింటనుండక భగవద్గీత 2 అధ్యా 62 కాలండరు శ్లోకమట్లు బుద్ధిచెడి భగవద్గీత 5 అధ్యా 23 శ్లో. వలె కామక్రోధ వేగమున బడి ఆత్మసుఖ మెరుగక తలిదండ్రులమాట వినక యుక్తవయస్కురాలగు భార్యముఖము చూడక దాసియందే మోహ

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

ముంచి పదుగురు పుత్రులనుగని ఆదాసీపుత్రుల ముచ్చటల జూచుచు కుటుంబభారము వహించియుండెను. ఇట్లే యెనుబదియెనిమిది సంవత్సరముల వయస్కుడై కాలముగడుపుచుండగా నీపాపి సమీపమునకు ముగ్గురు యమకింకరులు వచ్చిరి బ్రాహ్మణుడపుడు భీతిజెంది తన్ను యమభటులు పిలుచుకొనిపోవుచుండి దాసికి పుట్టిన తన పదియవ పుత్రుడు నారాయణుడనువానిమీద నతిప్రేమయుండుటచేత వానిని నారాయణా యని పెద్దధ్వనితో రెండుమారులుపిలచెను. ఇటుఆజామిళుడు పరమమంగళమైన నారాయణనామమును బిలువగనే విష్ణుదూతలు పీతాంబరధారులు కుండలములధరించిన దివ్యరూపులు నల్గురు ఫళఫళమను వెలుగుతో కాన్పించి యమదూతలను వదలించిరి. వీడు యెనుబదియెనిమిది సంవత్సరములవాడు యీనీచస్త్రీయింట వసించియున్నాడు ఈపాపిని యమసదనమునకు గొంపోయి యచ్చట పాపపరిహారము గావించెదము. మీరు చెప్పినట్లు మేము వీని పాశముల వదలిపము. పాపులను గట్టుటన్నది మాకాజ్ఞయని, మేమాయాజ్ఞ నతిక్రమింపపమని వారనిరి. యమదూతలారా! వీనికి అనేకజన్మకోటులందు జేసిన పాపప్రాయశ్చిత్తమాయెను. తిరుమంత్రార్థపరిభావము గల గౌరవమైన నారాయణనామ మీతనినోట వచ్చెను. కాన వీని వదలుడని విష్ణుదూత లనిరి. వీడు నారాయణుని నుద్దేశించి పిలువలేదు వీడు వీనిపుత్రుని బిలచెనని యమదూతలనిరి. మాప్రభువుపేరు నారాయణ యనునాల్గక్షరములు వీనినోటవచ్చెను. నామ దేయోద్దేశముతో చెప్పినను మేము గమనింపము. మాప్రభు నామోచ్చారణచేత చౌర్య మద్యపాన బ్రహ్మహత్య గో శిశు పితృ హత్య మొదలగు పాపములు సమూలముగ నశించును. పరిహాసమునకైనను నవ్వులకైనను యుక్తికైనను యేవిధముననైనను వాని నామోచ్చారణము చేయుటె ముఖ్యము. (ఏ ధమున నుచ్చరించినను తిరుమంత్రము దానిపరిభావమును మానదని ముముక్షుపడి చెప్పుచున్నది) ద్రౌపది గజేంద్రుని రక్షించినవాడువాడేను ఆజరుద్రాదులచే పొగడబడెను శ్రీరామచంద్రుడనియును తెలిసియైనను తెలియకయైనను వానినామము నుచ్చరించినవారును (భగవద్గీత 7 అధ్యా 16 శ్లో వలె నాల్గువిధములైన పుణ్యవంతులున్నారు. వారిని స్వామి కాపాడునని విష్ణుదూతలనిరి, అజ్ఞానముతో భగవన్నామోచ్చారణచేసిన నెట్లు వీనిపాపహరణ మగునని యమభటులడుగ, తెలిసియో, తెలియకయో, స్పర్శించినయెడల నిప్పు కాల్చివేయును. ప్రసిద్ధౌషధము దాని పనిచేయకమానదు. పాతకములను భగవన్నామ మీరీతిగ భస్మముగావించును. కానమీరు వీని వదలుడని విష్ణుదూతలనిరి. మా ప్రభువు ఆజ్ఞకానిది మేము వీని వదలమని యమదూతలు మొండిపట్టుపట్టిరి విష్ణుదూతలు వారితో పోరి వారిని తరుమగా వారు పారిపోయి తమపతియగు యమునితో, ఓరాజా విష్ణుదూతలు మహాపాపియగు అజామిళుని నారాయణనామోచ్చారణచేత పవిత్రుడైనవాడని చెప్పి మమ్ముల పారదోలిరి. ఇట్టియన్యాయ మెందైనగలదా మాకిక నీయుద్యోగ మేలయని విన్నవించిరి.

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

యమదూతలు అజామిళుని విడిచిపోయినతోడనే విష్ణుదూతలున్ సహా అంతర్ధానమాయిరి. విష్ణుదూతల సందర్శనమాత్రమున అజామిళునకు జ్ఞానము కల్గి తనకులమును తన మామగారికులమును పాటింపక పతివ్రతయగు భార్యాముఖముచూడక, స్త్రీద్రోహియై వృద్ధులగు తలిదండ్రుల గాపాడక మహాపాపియై నీచస్త్రీయింట కాలము వ్యర్థపుచ్చినందుకై చాల చింతించి, తన కామవేగమునకై పరితపించి, తన్ను యమభటుల బారినుండి తప్పించి రక్షించిన మహాత్ములెచ్చటికేగిరోయని ప్రలపించి, శ్రీరామచంద్రా నన్ను కావుమని భగవంతుని వేడెను. భాగవత సహవాస మొక్క నిమిషమునకే యింతజ్ఞానము కలిగించె.. సదా అట్టివారిని నాశ్రయించిన నెంత లాభకరమగును. అజామిళునికి కొంతకాల మాయువుండుటచేత వైరాగ్యయుక్తుడై గంగానదీతీరమునజేరి అందు స్నానమాచరించి తలిదండ్రులను భార్యను దుఃఖములపాలు చేసిన మహాపాపిని నేను ఓపతితపావననామా నీవే నాసర్వవిధబంధువు అని భగవంతు వేడి, ధ్యానయోగము చేయుచు తాను పూర్వమెరిగిన శాస్త్రములన్నియు జ్ఞాపకమునకు రాగా తనహృదయాకాశమున దివ్యస్వరూపుడగు భగవంతుని నిలిపి ఆపై కాలముగడపి యచ్చటనే శరీరత్యాగము చేసెను. అంత్యకాలమున నారాయణస్మరణ చేసినందున అజామిళుడు విలక్షణదేహము ధరించి తనకై విష్ణుదూతలు తెచ్చి సిద్ధముగనుంచియున్న విమానమునెక్కి వైకుంఠమునకు బోయెను

యమభటులు తమగతికై యమునితో చింతింపగా, నతడు పాపులను తప్పక తీసుకొనిరండు. సకల పాపప్రాయశ్చిత్తమయిన నారాయణ నామోచ్చారణ చేయువారిని మీరంటవలదని చెప్పెను ఎట్టివారిని తేవచ్చును, నెట్టివారిని తేరాదను సంగతి విశదముగ జెప్పుమని దూతలడుగ భక్తియోగపరులను, పాపిష్ఠులయినను అంత్యకాలమున హరిని స్మరించువారిని, మీరు ముట్టకుడు. భగవచ్చరణారవిందామృతపానము సేయనివారిని తెండు. శుకశౌనకాదుల నడిగి మధు ముండు తావు తెలిసి పానముచేయువారి నంటకుడు. కృష్ణయని నుడువువాని, భగవన్నామస్మరణగలవాని, భగవద్భక్తిగలవాని, భక్తిలేకున్నను వాని నామోచ్చారణగలవాని భగవంతునియం దీడుపడువానివద్దకు పోకుడు అని యముడు తనభటుల కాజ్ఞాపించెను. వైష్ణవుల భక్తుల యొద్దకుపోయిన నపచారము సిద్ధించును. అన్యశేషము కలుగని మహానుభావులైన వైష్ణవులవద్దకు బోకుడు అని యముడు పలుకగా దూతలు రాజగు మీరు యిట్లు వణకుచున్నారేల యనిరి. నేనును పరమాత్ముని యాజ్ఞను మీరకుండ నడువవలసినవాడ నని చెప్పి హరినామమహిమను దూతలకు దెల్పెను. దూతలు గడగడవణకుచు భక్తపరాధీనుని మహిమ నెరిగిరి. ఇట్లు అజామిళోపాఖ్యానమును శుకుడు పరీక్షిత్తునకు జెప్పి నీకు నరకభయములేదని యూరడించెను.

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation Kolkata. Digitization: eGangotri.

11. వృత్రాసురవధము.

ఇదివరలో దక్షప్రజాపతియొక్క జననము, అతని కథ ప్రస్తావింపబడెను గాని యతని వంశోత్పత్తినిగూర్చి ప్రశంస రాలేదు ఇపుడాసంగతి తెలుపబడుచున్నది దక్షుడు సంతతికలుగుటకై స్వామినిగూర్చి హంసగుహ్యస్తోత్రమును చేయగా భగవంతుడు ప్రత్యక్షమై పంచజనుని కూతురగు పాంచజనిని వివాహము చేసికొని యామెవలన ప్రజావృద్ధి చేయుమని చెప్పి యంతర్ధానమాయెను. దక్షుడు ఆమెవలన హర్యశ్వులను కని ప్రజాసృష్టి చేయుడని వారి కాజ్ఞాపించగా నారదుడు వారికి వేదాంతోపదేశము చేయగా వారు వేదాంతులైరి దక్షుడు యీయన్యాయమునకు చింతించి శబళాశ్వులను గనెను నారదుడు వారినిసహా వేదాంతులజేసెను. దక్షుడు పుత్రులుగనుటమాని పుత్రికలను గని వారిలోన నేకులను కశ్యపుని కిచ్చెను. ఆస్త్రీలలో పెద్దకుమరితె అదితి. ఆమె త్వష్ట అనుపుత్రునిగనెను. త్వష్ట దైత్యసహోదరియగు రచన యను నామెను పెండ్లాడి విశ్వరూపుడనువానిగనెను. ఆ విశ్వరూపుడు ఇంద్రునికి గురువై యతనిచేత జంపబడెనని శుకమహర్షి చెప్పగా. ఇంద్రుడేల గురువును జంపెనని పరీక్షిత్తు ఆమహర్షి నడుగను. శుకుడాసంగతి నిరీతి చెప్పెను. బృహస్పతితో విరోధము సంభవించినందున ఇంద్రుడు విశ్వరూపుని పురోహితునిగ వరించి యతనిని చంపెను. తనపుత్రుని జంపినందుకు త్వష్ట యింద్రునిమీద నాగ్రహించి యింద్రుని జంపుటకై కోరి వృత్రాసురుడను పుత్రునిగనెను. వాడింద్రుని జంపుటకుమారుగ నతనిచేత జంపబడెనని శుకుడు చెప్పెను. ఇంద్రుని జంపుటకై పుట్టినవాడతనిచేతనేల చచ్చెనని రాజడుగ నావృత్తాంతమును సవిస్తారముగ శుకుడెరిగించెను

శూరసేన దేశమున చిత్రకేతుడను రాజు రాజ్యమేలుచుండెను. వాడే వృత్రాసురుడై జనించెను చిత్రకేతుడు ధార్మికుడును భాగవతుడునై యుండెను. అతని కనేక భార్యలుండియు నొక్కతెకైనను పుత్రులు గలుగలేదు. ఆకొఱందు చేత చింతించుచుండగా భగవత్ప్రేరణచేత నంగిరసుడచటికివచ్చి రాజుచేత పూజింపబడి, యతని మనోవ్యాధికి కారణమడిగెను రాజు నాకనేకభార్యలున్నవారు. నేనును యౌవనవయస్కుడనై యున్నాను కేవల విషయ సుఖానుభవముతోనే నా కాలము గడచిపోవుచున్నది. పుత్రులు కలుగలేదు భగవత్సంకల్ప మిట్లున్నది. తల్లితండ్రి గురుదైవము సర్వము వాడేయని నమ్మియున్నాను. నాయందనుగ్రహము చూపబడలేదు. ఒక్క పుత్రుని నిచ్చి వానిముద్దుచూచిన చాలునని రాజనెను నీయంతటివానికి వరమీయని పక్షమున భగవంతుని గౌరవమునకే హాని సంభవించునని అంగిరసుడు పుత్రుడు గల్గుటకై యజ్ఞముచేయించి యజ్ఞశేషమును రాజు శ్రేష్ఠరాణియైన కృతద్యుతి కిచ్చెను. కోటి మన్మథాకారుడగు పుత్రుడు కలిగి శుక్లపక్షచంద్రునియట్లు వృద్ధిపొందుచుండెను. రాజు బిడ్డముచ్చట చూచుటకై పెద్దభార్యవద్దనే అధిక

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

కాలము గడపుచుండెను. తదితర భార్యలు జ్యేష్ఠరాణిపై యసూయజెంది యాకృతద్యుతి రాజప్రీతిపాత్రురా లగుటకు బిడ్డయే కారణముకదా యని తలచి అసూయాప్రేరితులై అంగిరస వరప్రసాదుడనియు, భగవదనుగ్రహముచేత గలిగినవాడనియు, తమ యందరి భాగ్యమువలననే గలిగినవాడనియు, తమభర్తకు ఆనందముగలిగించువాడనియు దలపక దారుణ చేతస్కులై దివ్యాభరణ భూషితుడై ఉయ్యాలలో బరుండియుండినబిడ్డకు విషముపోసిచంపిరి. జ్యేష్ఠరాణి చాలసేపిద్దురనను బిడ్డ లేవలేదనియెంచి బాలు నెత్తబోయి చచ్చిపడియుండిన వానిజూచి మూర్ఛనొందెను. అపుడచట నల్లకల్లోలమాయెను. ఈసంగతి దెలిసి రాజుసహా మితిలేనిదుఃఖసాగరమున మునిగియుండెను. ఇట్టి యల్పవయస్కుడగు పుత్రుని అంగిరసు డేలయిచ్చి తన్ను దుఃఖసాగరమున ముంచవలయునని రాజు తలచెను. తోడనే అంగిరసుడు నారదునితోడవచ్చి, పుత్రుని కని వేడుకచూచి చాలనని యంటివిగాన నిట్టిపుత్రుని నిచ్చితిని భగవద్గీత 2 అధ్యా 12 శ్లో॥ వలె ఆత్మ నిత్యము. 14 శ్లో॥ వలె యీ దేహముపోయి వేరే వచ్చును. 28 శ్లో॥ వలె మన్ను శరీరమై మరల మన్నగును ఆత్మ కర్మశేషమున నిచటికివచ్చెను ఆశరీరముయొక్క కర్మము తీరగా వాడు పోయెను. ఇందునకు నేనేమిచేయగలను. మంత్రి మబద్ధమా ఒకఆత్మ నీకు పుట్టుట యబద్ధమా అని అంగిరసుడు రాజుకెఱింపగా నతడు నాకు ఆబిడ్డకు సంబంధములేదాయని అడిగెను నీకుసంబంధముండిన నా బాలుని బిలిచి నీయొద్దనుంచుకొనుమని చెప్పి అంగిరసుడు బాలుని పిలిచి మీతలిదండ్రులు దుఃఖించుచున్నారుగాన నీశరీరమునను౦డుమని చెప్పెను. అందుకు కాస వత్సరపుబిడ్డ తల్లియెవరు తండ్రియెవరు. నాకెందరు తలిదండ్రులైరి దేవమనుష్య తిర్యగ్యోనులలో నెన్ని మారులు పరిభ్రమించితిని. ఎందరి స్తన్యము గుడిచితి నెందరిసొమ్ము ననుభవించితి నెందరిని దుఃఖముల పాల్జేసితిని అజ్ఞానులగువారితోడ పెద్దలగుమీరును నన్నిటు లడుగ నగునా. ఇక నెందరినో చూడబోవుచున్నాను. ఈశరీరమునకును నాకును సంబంధము తీరెను. నేను నామార్గమున బోయెదను అని చెప్పి మాటలు నిలిపెను. (చలివేంద్రియందు గలిసినవారి స్నేహమట్లు మనుష్యులసంబంధమని పురాణములలో చెప్పియున్నది) పొగబండిలో బోవువారొకటిగగూడి యెక్కడలేని స్నేహముకల్పించుకొని మాటలాడుచుండిలమయమురాగ నేచెప్పనైనను చెప్పక బండిదిగిపోవుదురు అధికద్రవ్యమిచ్చిటిక్కట్టు కొనినవాడు పొగబండియెంతదూరము పోవునో అంతవరకు బోవలసియుండును. స్వల్పధనముతోటిక్కట్టుకొనినవాడు మార్గమధ్యముననే నిలిచిపోవును. సంసారమందుండు మన సంబంధమును నిట్టిదే. కర్మమేటిక్కట్టుగనున్నది కాలమురాగనే చెప్పకయేవారివారి దోవ పోవుదురు. ఈచిన్నబిడ్డమాటల కందరాశ్చర్యపడి వైరాగ్యయుక్తులైరి. ఆత్మ చిన్నది కాదు. ఆత్మ శరీర సంబంధముచేత నల్లెంచబడును. రాజు విరక్తుడాయెను. అంగిరసుడు రాజుమీద కనికరముగల్గి యిపుడుండు సుఖమునకన్న విలక్షణమగు సుఖము లభించుటకై మం

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

త్రోపదేశముచేసెను రాజామంత్రమును యేడహోరాత్రములు జపించగా నాదిశేషుడు ప్రత్యక్షమై యతని కనేకవరములిచ్చెను. ఆదిశేషుని యనుగ్రహముచేత చిత్రకేతుడు విద్యాధరులకు రాజై అనేక అప్సరస్త్రీలతో దివ్యమగున విమానములో నాకాశమార్గమున సంచరించుచుండెను. విద్యాధరులు యింద్రునిసభలో గాయకులు. వాద్యములలో గొప్పపాండిత్యముగలవారు. చిత్రకేతు డాకాశమార్గమున సంచరించునపుడు కైలాసమును సమీపించియు, పార్వతీపరమేశ్వరులను దర్శింపకయే పోవుచుండెను అట్లు దర్శింపకపోవుటయే కాక ఋషుల మధ్యలో నుపనిషదర్థవిచారము సేయుచుండిన శివుని జూచి కూర్చున్నది ఋషులమధ్యమున, చెప్పునది ఉపనిషదర్థము. ఇట్టి సందర్భమున తొడలో పెండ్లాము. ఇదియేమి యన్యాయము, యితనిట్లనుష్ఠించి తదితరులకు దోవజూపుచున్నాడు. అని శివుని హేళనముసేయుచు పోవుచుండెను శివుడు శతరుద్రీయాదిస్తోత్రములచేత ఋషులచేత కొనియాడబడుచుండెను. అతడు మన్మథుని జంపినవాడు. చిత్రకేతుడన్ననో మన్మథునికి జిక్కినవాడు. ఇట్టివా డిట్లు పరిహాసముసేయగా తన్నెవరు పరిహాసముసేయుదురో యని శంకతో శివునితొడలో గూర్చుండిన పార్వతి యీసంగతి తెలిసి తాను ప్రజలను అనుగ్రహించుటకై భర్తతోడ గూర్చుండుటను చిత్రకేతు డెరుగలేదనియు, తల్లిదండ్రులగు తమ్మిట్లు పరిహాసముసేయుట తగదనియు దలచి ఓరి! నీకు అసురజన్మము ప్రాప్తించుగాక యని శపించెను. చిత్రకేతు డీసంగతి నెరిగి విమానము దిగి భయభక్తులతో పార్వతీపరమేశ్వరులసన్నిధికి పోయి. నేజేసినతప్పున కింతస్వల్పదండన విధించితిరి అది నాకు మేలేను మీరట్లు శపింపక నామహైశ్వర్యము మనసున నుంచుకొనియుండినయెడల నాయాత్మకు నాశముకల్గియుండు నని నమ్రతతో బల్కగా పరమశివుడు చిత్రకేతు డింతభక్తితో శాపమును గ్రహించుటకు పశ్చాత్తప్తుడై యిట్టి భాగవతుని కిట్టిశాప మీయుతగునాయని పార్వతికి జెప్పి. నీవు అసురుడవై పుట్టినను భక్తిజ్ఞానములు కలవాడవై అంతిమస్మరణగలవాడవై సద్గతికిపోదువని అనుగ్రహించెను పిమ్మట త్వష్ట యింద్రునిజంపుటకై హోమముసేయగా చిత్రకేతుడు దక్షిణాగ్నిముఖమున అసురుడై పుట్టెను. ఇంద్రుడు విశ్వరూపుని పురోహితునిగ గ్రహించి చంపిన సంగతి బాగుగ దెలుపు మని పరీక్షిత్తడుగగా శుకు లాసంగతి చెప్పెను

ఇంద్రుడు అప్సరస్త్రీలతోడ సరససల్లాపము లాడుచు నానందాబ్ధియందు మునిగియుండెను అపుడచటికి తనగురువగు బృహస్పతి వచ్చుటను సహా తెలిసికొనజాలకుండెను. ఇట్టి యగౌరవముకలుగుటచేత బృహస్పతి తానుండుస్థలము విడిచిపోయెను ఇంద్రుడతని మరల బ్రార్థించినను అతడు ఇంద్రునివద్దనుండుట కిష్టపడలేదు. పురోహితుడు లేకుండగా నింద్రునిస్థలమును బలిచక్రవర్తి యాక్రమించెను ఇంద్రుడు బ్రహ్మతో తనగతిని చెప్పగా నతడు త్వష్టపుత్రుడగు విశ్వరూపుని నాచార్యునిగ గ్రహింపు మనెను ఇం

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

దుండు విశ్వరూపుని ప్రార్థించి యతని పురోహితునిగ జేసికొనెను. ఇంద్రుడు నారాయణ కవచమును దానిమర్మమును దెలిసికొని శత్రుని జయించెను. విశ్వరూపుడు హోమము చేయునపుడు మంత్రము చెప్పి దేవతలకును, మంత్రము చెప్పక నిశ్శబ్దముగ నసురులకును, ఆజ్యము నొసగుచుండెను. దైత్యసహోదరియగు రచనపుత్రుడగుటచే విశ్వరూపునకు దైత్యులయందు విశ్వాసముండెను. ఇంద్రుడాసంగతి దెలిసికొని యిట్టి దైత్యపక్షపాతి తనరాజ్యమును సహోదరులకిచ్చునని తలచి యతని మూడుతలలను నరికెను. తోడనే యింద్రుని బ్రహ్మహత్యాపాతక మాక్రమించెను. గుంటచేయబడిన భూమి మరల నెప్పటియట్లౌ సంవత్సరమునకు పూడిపోవునట్లు భూమికి వరమిచ్చి యింద్రుడు తనపాతకమున నాలుభాగ మామెకిచ్చెను. చవిటిభూములయందు పచ్చిక మొలువదు. అచ్చటనే యింద్రుడిచ్చిన పాతకమున్నది. ఆస్థలము యజ్ఞార్హముకాదు. ఛేదింపబడిన వృక్షము మరలనధికముగ చిగిరించునట్లు వృక్షమునకు వరమిచ్చి యింద్రుడు మరియొక నాలుభాగపాతకము వారాసెను. వృక్షములందుగల బంకయే యింద్రుడిచ్చినపాతకము. స్త్రీలకు గర్భధారణముతోడనే భర్తసమాగమము సరిపోకుండ నటుపిమ్మటసహా వారనురక్తలుగ నుండునట్లు వరమిచ్చి యింద్రుడు తన మూడవభాగపాతకము త్యజించెను. స్త్రీలు రజస్వలలగుటయే యింద్రుడిచ్చినపాతకము ఆదినములందు వారితోడ కూర్చుండరాదు స్పృశింపరాదు. మాట్లాడరాదు. భుజింపరాదు. అన్నిటిలోమిగుల నుపయోగకరమయినదిగ నుండునట్లు జలమునకింద్రుడు వరమొసగి తననాల్గవ భాగపాతకమును బాసెను. కావుననే నీరులేందే అన్నము లోపల దిగదు. జీర్ణముసహా కాదు. జలములోని నురుగు యింద్రుడిచ్చిన పాతకము. తన పుత్రుని శంకించినందున నింద్రుని పై పగగొని త్వష్టహోమము చేసెను. అందు పార్వతిచేత శపింపబడిన చిత్రకేతుడు వృత్రాసురుడై పుట్టి యింద్రునిచేత జంపబడెను. ఇంద్రుచేత త్వష్టవేద మశుద్ధమయినదని తలచి వేదపుస్తకములగాల్ప బ్రియత్నించెను. భగవంతుడపుడు ప్రత్యక్షమై నీవు వేదస్వరమును తప్పుగ నుచ్చరించితివిగాన నీయిష్టమునకు విరుద్ధమాయెనని చెప్పెను. నేనేల అట్లుస్వరము తప్పుగ నుచ్చరించితినని త్వష్ట యడుగ హృషీకేశుడనైన నాప్రేరణచేత నట్లుచ్చరించితివని చెప్పెను. నీవేల యట్లు ప్రేరేపించితివని త్వష్టయడుగ నింద్రుని కాపాడుటకని స్వామి చెప్పి యంతర్ధాన మాయెను.

పిమ్మట వృత్రాసురుడు పెద్దవాడై క్రొవ్వి దేవతలను హింసింపనారంభించగా వారు భగవంతునితో మొరపెట్టిరి. వీడు నారదుని అంగిరసుని మంత్రోపదేశము వడసినవాడు. త్వష్ట మంత్రబలముచేత బుట్టినవాడు. కాన సాధారణముగ జావడు. దధీచి మహర్షియొక్క అస్థిని తెచ్చి విశ్వకర్మ ఆయుధముచేసి యిచ్చినట్లైన దానితో వీని జంపనగునని భగవంతుడానతిచ్చెను. దేవతలు దధీచిని ప్రార్థించి సంతోషపూర్వకముగ నతడిచ్చిన అస్థిని గొనిరి.

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation Kolkata. Digitization: eGangotri.

మీరిప్లేల నాయస్థి నడిగితిరని దధీచి యడుగగా యాచకుడు తనకార్యము నేపాటించును. అదిగాక యాచింపబడువారు తమకన్న నెక్కుడైనవారని యెంచియుండును. దాత యిచ్చిన నీయనగును లేకున్న లేదననగును. అందుననే మిమ్ముడిగితి మనిరి. దధీచి తనఅస్థి నిచ్చి లీనయోగముచేత దగ్ధమాయెను. పిమ్మట నీయస్థిని విశ్వకర్మ ఆయుధము చేసి యీయగా దానిదీసికొని యింద్రుడు వృత్రాసురునిమీదికి యుద్ధమునకు బోయె. ఆయసురుడపుడు యింద్రునితో పోరి, నాకుపెద్ద, నీకుగురువును, మహానుభావుడునగు విశ్వరూపు నిహాపినై, లోభమతివై చంపితివి. నిన్ను జంపి ఋణవిముక్తుడ నయ్యెదనుఅని ప్రతాపముల పల్కుచు ఘోరముగపోరుచుండి మిగుల డస్సినవాడై పార్వతియొక్క శాపానుగ్రహముల చేతను, త్వష్టపుత్రుడైనందునను శ్రమలేక శరీరముపోవునట్లు కటాక్షింపుడని పార్వతీశులను ప్రార్థించెను. ఇంద్రుడును వృత్రాసురునితో పోరజాలక దధీచియొక్క యెముకలెచ్చియు సార్థకముకాలేదని చింతించి భగవంతుని ప్రార్థించి దధీచియొక్క శల్యప్రభావముచేత నమితధైర్యము కలిగి వృత్రాసురుని కుడిభుజము ఛేదించెను. ఆయసురుడు నోరు తెరవగా నింద్రుడు వానికుక్షిలోనికిబోయి యచ్చటకూర్చుండి తనగతికై వగచి భగవంతుని స్తోత్రముచేసి తనకు ధైర్యము తేజస్సునిమ్మని ప్రార్థించెను ఇంద్రునికపు డతిధైర్యముకలిగి తనయందు దుదాసీనుడై యత్యాగ్రతగనున్న వృత్రాసురుని పొట్టచీల్చి ఐరావతముతోడ బయటవచ్చి తోడనె వానిశిరశ్ఛేదము చేసెను. వానితల పర్వతశిఖరముపడినట్లు క్రిందపడెను. ఇంద్రుడు బ్రహ్మహత్యను వదలించుకొన్నను శుద్ధుడు కానందున కుబేరుని మానససరస్సులోని తామరతూండ్లలో దాగియుండెను. నహుషుడనువాడు ఇంద్రునికిబదులు పరిపాలించుచుండెను. వాడు యింద్రాణినికోరి ఆమెకు సంగతి చెప్పిపంపెను. ఆమె బృహస్పతి కీన్యాయము దెల్పెను. సప్తఋషులు పల్లకిపట్టుకొనియుండగా నీవాపల్లకిలో నెక్కి రావలసినదని వానికి చెప్పిపంపుమని బృహస్పతి యామెకు యుక్తిచెప్పగా నామెయట్లే వానికి చెప్పిపంపెను వాడు కామవేగమున వివేకముచెడి సప్తర్షులచేత పల్లకిమోయించి తానందు గూర్చుండి సవారిచేయుచు సర్పసర్ప అనగా బజగెత్తు పరుగెత్తు అనుచుండెను. నీవేసర్పము కమ్మనివారు శపింప వాడు సర్పమై క్రిందపడెను. అట్లుపడినవాని నీవెవడవని ధర్మరాజడుగ వాడాతనికి తనసంగతి చెప్పెను. ధర్మనందనుని దర్శనము సంభాషణముచేత వానికి మంచిజన్మము లభించెను. దేవతలు తమయింద్రునికే ప్రాయశ్చిత్తము చేసి అశ్వమేధయాగము చేయించి యతని నతనిస్థానమున నిలిపిరి. ఇంద్రునివద్దకు గురువువచ్చి చేరెను. ఇంద్రునికి కష్టమువచ్చినరల జయశ్రీతోడ వృత్రాసురుని జంపినాడనుకీర్తి వచ్చెను. ఈకథ వినిన లక్ష్మీవిలాసము, దురితహాని, గతధనలాభము కలుగును.

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

సప్తమస్కంధము.

12 శ్రీనృసింహావతారము — ప్రహ్లాదచరిత్రము.

భగవంతుడు భక్తవత్సలుడనుట కుదాహరణము ప్రహ్లాదచరిత్రము. ఈకథ రాజసూయయాగకాలమున నారదుడు ధర్మరాజున కెఱింగించెను. సనకసనందనాదులు భగవద్దర్శనార్థము వైకుంఠమున కేగి సన్నిధిలో బ్రవేశించునపుడు ద్వారపాలురు వారి నాటంకపరచిరి. మేము యోగీశ్వరులము వాడు యోగిజనప్రియుడు మహాప్రభువు. భక్తవత్సలుడు. మీరీ మహాత్ముని యోగ్యతను తగ్గించువారుగ నున్నారు. మీరిందుండతగరు అసురులై పుట్టుడని యోగులు జయవిజయులను శపించిరి. ఈసంగతి నారాయణుడెరిగి లక్ష్మితోడ వెంచేయగా ద్వారపాలురు తమదుస్థితిని హరికెఱింగించిరి. భక్తులమాట దప్పింప నాతరము కాదు. ఇన్నిజన్మములని వారు చెప్పలేదు. కాన మూడుజన్మములం దసురులై పుట్టుడు. మిమ్ము నేనే వధించి నావద్ద చేర్చుకొనెదనని స్వామి వారి నట్లు సమాధానపఱచి పంపెను వారు దితి గర్భమున బుట్టిరి. అందు హిరణ్యాక్షుడు వరాహమూర్తిచే జంపబడుట యిదివరకే తెలుపబడెను. తమ్ముని మరణముచేత హిరణ్యకశిపునికి భగవద్భాగవతద్వేషముకలిగి విష్ణువును జంప గోరెను. శూరుడగు తమ్ముని జంపినవాడు సామాన్యుడైయుండడుగాన తపమాచరించి బలము వడసి వాని జంపనెంచెను. దైత్యుడు ఇంద్రాదులు తనయాజ్ఞ చెల్లించువారగుటచేత వారిప్రసాదము గోరలేదు. విష్ణువుశత్రువనియు, శంకరుడు తన్ను మించిన కోపియనియు వారి నారాధింపలేదు. గొప్పదైవమై సృష్టికర్తయై సదా వేదాధ్యయనశీలుడైయుండు బ్రహ్మదేవుని గూర్చి తపమాచరింపగోరి మందరపర్వతమునకు బోయి బొటనవ్రేళ్ళపై నిలిచి చేతులెత్తి, ఊర్ధ్వముగ జూచుచు ఘోరతపమాచరించెను. వాడు నిరోధించిన శ్వాసము వాని బ్రహ్మరంధ్రముద్వారా పైలోకములకు వ్యాపించి దేవతలకు శ్రమగలిగించగా, వారు బ్రహ్మతో మొరపెట్టిరి. నారదుడు, దక్షుడు భృగువు మొదలగువారితోడ బ్రహ్మదేవుడపుడు హిరణ్యకశిపునికి వరమిచ్చుటకు బోయెను. వానిమీద పుట్టపెట్టి చెట్లుమొలచియుండెను. బ్రహ్మ పుట్టనుదోసి యందు శల్యప్రాయుడైయుండిన హిరణ్యకశిపునిమీద తనకమండలజలము ప్రోక్షించి మునుపటికన్న నెక్కుడుబలము కాంతిగలవానిగజేసెను. దైత్యుడు బ్రహ్మదేవుని జూచి నీవెవడవు ఏలవచ్చితివని యడిగెను నేను బ్రహ్మను నీకు వరమిచ్చుటకై వచ్చితినని బ్రహ్మచెప్పెను. నేను వరములడుగ నారంభించిన వెనుక నీవరముబడయుట కీతపము చాలదని చెప్పరాదు. వలయునేని యింకకొంతకాలము తపమాచరించెదనని హిరణ్యకశ్యపుడనెను నీవడిగినవరములిచ్చెదను, ఇదివరకెట్టి తపమాచరించినవారు లేరు. యికను నిట్టి తపమాచరించువారుండరని పొగడగా నధికప్రసంగము వలదు. వచ్చినపని జూచుకొనిపొమ్ము అనిచెప్పి దైత్యుడు బ్రహ్మకు ప్రదక్షిణ

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation, Kolkata. Digitization: eGangotri.

ముగావించి జరామరణములు లేకుండునట్టు వరమడిగెను. బ్రహ్మదేవు డందులను యోచింప దొడగెను. దానిజూచి కంకకశ్యపుడు యోజనయేమని గద్దించెను. బ్రహ్మదేవుడప్పు డుఃఖి పడెను. దీనిని కన్నులారచూచిన శుకుం డాశ్చర్యపడి పరీక్షిత్తున కాసంగతి నిట్లుచెప్పెను. రాజా బ్రహ్మదేవుడప్పుడు నాకునహా జరామరణములున్నవి. నేనుగొప్పతపమాచరించియట్టి వరమువడసి, నీ వడిగినప్రకారము వరమీయజాలినదేను కాబట్టి నావల్లకాదు. నీవు వేరువిధమున నడుగుము చెప్పెను. పంచభూతముల చేతను, దిక్కులచేతను, సూర్యచంద్రులచేతను, దేవ యక్షరాక్షస కిన్నరకింపురుష వ్యాఘ్రాదులచేతను, ఆయుధములచేతను. భూమ్యాకాశములందును, చచ్చునట్టి చావని పదార్థముల చేతను, రాత్రిపగళ్ళలందును, లోపల వెలుపలను, చావుహొందని దైత్యుడువరము లడిగెను. చచ్చుటకు సమ్మతించినయెడల నేవిధమునవైన తనలెంద్రియగు విష్ణు వానిజంపునని యెంచి బ్రహ్మ వాడడిగిన వరము లిచ్చి యంతర్ధానమాయెను. తనబుద్ధిచేత బ్రహ్మను మోసపుచ్చినట్లెంచి దైత్యుడు సంతోషించి లోపలనే అష్టదిక్పాలుర జయించి యింద్రునిసింహాసన మాక్రమించెను వేదమంత్రములందు దేవతలకు హవిర్భాగము లిచ్చునట్లుండు తావులమార్చి తననేయు వ్రాసియుంచెను. దిక్పాలుర స్థానములందు తనవారినుంచెను. యమలోకమం దుండిన దైత్యుల విడిపించి యాస్థలములందు మహర్షులనుంచెను రాక్షసులను విడిపించి దేకాక వారికి గొప్పయుద్యోగము లిప్పించెను. వినాశకాలమునకే వానికట్లు విపరీతబుద్ధి పుట్టెను.

ప్రతిష్ఠానగరమును నొకరాజు పాలించుచుండెను వాడు పూర్వాచారముల నడుగంటజేసి నవీనాచారములు స్థాపింపదలచెను ఇకమీద రాత్రి పగలుగను, పగలు రాత్రిగను నెంచి. సకలకార్యము లట్లె జరుపవలయునని యూరిలో చాటించెను. కార్తికమాస ద్వాదశినా డిద్దరు పరదేశు లాయూరికి వచ్చిరి పురద్వారపాలురు యిది రాత్రిగాతె లుపుతీయమనిరి. పరదేశులు వారిని ప్రార్థించి పురములోపల ప్రవేశించి వంటచేసికొ పారణసేయుటకు సిద్ధులైయుండిరి. రాజీసంగతి నెరిగి వారినిబట్టి కారాగృహమునందుంచి వారుచేసిన తప్పునకై వారి మరునాటి యుదయమున యాజ్ఞాపించి, ఉరితీయుసమయమున తానును పురజనులును వేడుకజూడబోయిరి. నేను మొదలు నేను మొదలని యాపరదేశులు కొట్లాడుచుండిరి దుఃఖించుటకు మారుగ మీరిట్లు ఉరిమాలినందుకొరకు సిద్ధపడుచున్నా రేల నని రాజడిగెను. కాశిలో భరద్వాజాశ్రమమున నొకగుహ కలదు. అందొకపూదోట. ఆతోటలో నొకమేడిదివృక్షము లొకపోట మున్నది. అచ్చట నార్గురు సిద్ధులుండిరి. వారు ప్రతిష్ఠానగరమున నిద్దరురిమాలి నెక్కుదురు అందు మొదటెక్కువాడు రాజై పుట్టును. రెండ్మట నెక్కినవాడు మంత్రియై పుట్టునని. అందుచేత రాజపదవి లభింపవలయునని యిట్లు జగడమాడుచున్నా మనిరి మరుజన్మమున సహా రాజగుటకు కోరి రాజు తానే యెక్కి చనిపోయెను. మంత్రి యీపరదేశులకు బహుమతులిచ్చి యువరాజునకు బట్టము గ

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

రి హిరణ్యకశ్యపు గతియు నిట్లు కాగలదేను. దేవతలు హవిర్భాగములు లేక అలాడు టను నేను కన్నులార జూచితినని నారదుడు ధర్మరాజున కెరింగించెను. నారదుడు యిందుపై దేవతలుచే బ్రహ్మయొద్దకు బోగా బ్రహ్మయు వారితోడ విష్ణువుయొద్దకు బోయెను. వైకుంఠమున భక్తులు పోవువారియొకటి, ఉద్యోగస్థులగు బ్రహ్మాదులు పోవువారి యొకటి కలవు. సుముఖుడు, సుప్రతిష్ఠుడు అను ద్వారపాలకులు ప్రకృతిబద్ధులగు మీరు లోపలపోరాదని బ్రహ్మాదుల నాటంకపరచిరి. బ్రహ్మ కాగ్రహముకల్గి నీవసురుడవై పుట్టుదువు. నీతండ్రి నిన్నుజంపుటకు యత్నించుననని యొకనికి శాపమిచ్చుచుండగా మరియొకడు భయముజెంది పారిపోయి స్వామికీసంగతి దెల్పెను. హరి బ్రహ్మను పిలువగా నతడు సన్నిధిలోపలపోయి దైత్యుని సంగతి విన్నవించి యిందున కేదైన నుపాయమును నీవే యోజింపుమని చెప్పెను. హిరణ్యకశ్యపుని నపుడు చంపిన నీయోగ్యత తగ్గిపోవును. కాన కొన్నిదినములు శ్రమపడవలసినదేను. వానికొక పుత్రుడు కల్గును. ఆదైత్యు డాబాలుని హింసించును నేనపుడు వానిజంపెదనని చెప్పి స్వామి బ్రహ్మాదులను బంపివేసెను. సుముఖుడు తనగతికై చింతించగా పూర్వమిచట ద్వారపాలుడై యుండి యిపుడు హిరణ్యకశిపుడుగ నుండు వానిగర్భమునబుట్టి పరమభాగవతుడవై యుండుము. నీకు నారదోపదేశమౌను అనిచెప్పి స్వామి వానిని బంపివేసెను. ఈసంగతి స్కాందపురాణమున సింహాచల మాహాత్మ్యమున నెనిమిదవ యధ్యాయమున నున్నది. హిరణ్యకశ్యపునికి పుత్రోత్పత్తికై బ్రహ్మాదులు తపముగావించిరి. సుముఖుడు కయాధుదేవి (లీలావతి) గర్భమున బడెను. అపుడాగర్భస్థునికి నారదోపదేశమాయెను. అతడె ప్రహ్లాదుడై పుట్టి అయిదు సంవత్సరములవాడైయుండినపుడు ధ్యానయోగమున నుండెను. అతనితల్లి యతనిబిలువగా ధ్యానముకలిసిపోయినందున వీధిలోపడి పొరలి యేడ్వనారంభించెను.

ఆంధ్రభాగవతమున

శా॥ పానీయంబులు ద్రావుచుం గుడుచుచున్ భాషించుచున్ హాసలీ।
లానిద్రాదులు సేయుచుం దిరుగుచున్ లక్షించుచున్ సంతత।
శ్రీనారాయణపాదపద్మయుగళీచింతామృతాస్వాదసం।
ధానుండై మఱచెన్ సురారిసుతుఁ డేతద్విశ్వమున్ భూవరా॥

దైత్యుడు తనతనయుని శిక్షగాభ్యాసముచేయగా త్రైలోక్యులావేడుక చూడవచ్చిరి. శుక్రపుత్రులగు చండామార్కులు ప్రహ్లాదునికి పదుగురు బాలురతోడ విద్యగరప నారంభించిరి. మూడు నెలలు గడచిన పిదప దైత్యుడు తన ప్రేమాస్పదుడును సుందరుడును అగు పుత్రుని నోటిమాటల వినగోరి పిలువనంపి, బాలకా! నీవు చదివినయంశమున గొప్పదియు సారమైనదియు చెప్పుమని యడుగగా, వివేకియైనవాడు గృహదారపుత్రధనాదుల వదలి కాననమునకుబోయి హరిని ధ్యానింపవలయును. అట్లు చేసిన నత

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

డు మ సకలదుఃఖములఁ బాపి యిహపరములందు గాపాడునని ప్రహ్లాదుఁ డనెను. గురువులు భక్తిపద్ధతి యీదుర్బోధ మేముచేయలేదని చెప్పిరి హిరణ్యకశిపుఁ డాగ్రహుఁడై వీరిరాజపుత్రుని సమాచక శిక్షించి విద్యగరపుడని చెప్పి యాచార్యులతోడ బాలు నంపెను. రాజాజ్ఞానుసారముగ గురువులు బాలుని కేకాంతమున విద్యగరప నారంభించగా నాతఁడు వారిబోధనలకుఁ బ్రతివిరుద్ధముగఁ జెప్పుచుండెను. వారు బాలుని గొట్టిరి దైత్యవంశమను చందనవనమున ముల్లువలె నెక్కడనో పుట్టితివి నాయని నిందించిరి. దైత్యేశుఁడు మరల బాలుని బిలిపించి. నాయనా! ముందు తెలియక పలికితివి ఇపుడు సరిగా జెప్పుమనెను. ప్రహ్లాదుఁ డిట్లనెను, తండ్రీ! ముందు నీవు నన్నడిగినపుడు నాకు జ్ఞానము తక్కువైయుండెను. అందుచేత భక్తి గలుగుండిన జాలు నంటిని ఇపుడన్ననో,

ఆంధ్రభాగవతమున

మ॥ తను హృద్భాషల సఖ్యమున్ శ్రవణమున్ దాసత్వమున్ వందనా।
ర్చనముల్ సేవయు నాత్మలో నెఱుకయున్ సంకీర్తనల్ చింతనం।
బను నీతొమ్మిది భక్తిమార్గముల సర్వాత్మున్ హరిన్ నమ్మి స।
జ్జనుఁడై యుండుట భద్రమంచు దలఁతున్ సత్యంబు దైత్యోత్తమా॥

అని యీ బాలుని పలుకులు విని దైత్యుడు తన శత్రునియందు బాలునికి దుర్బుద్ధిచేత భక్తికలుగుచున్నదని తెలిసి వాని తన తొడపైనుండి నెట్టిగొట్టెను. (ప్రహ్లాదునియట్టి సత్పుత్రుని చేరదీసి ముద్దుబెట్టుకొనుటకు నోచని నిర్భాగ్యుడని కవియనెరి) ప్రహ్లాదుడీశ్వరునియందు మనసు లయించియుండినందున తండ్రి పిలువగా బలుకలేదు. అందుచేత దండ్రి మరింత యాగ్రహుడై వాని నాచార్యుల కప్పజెప్పి బహుజాగ్రతతో జూడుడని యాజ్ఞాపించెను. వారు సామదానభేదదండోపాయములచేత బాలుని దిద్దిరి గాని వారిప్రయత్నములు సాగకపోయెను. ఆచార్యులొకనాడు భుజించుటకై పోయియుండిరి ఆసమయమున ప్రహ్లాదుడు పదుగురుబాలుర గూర్చుకొని వారికి ట్లుపదేశించెను.

బాలులారా! గురువులు చెప్పినటుల చెప్పకుడు, నామాటలు వినుడు, మనుష్యజన్మము దుర్లభము, శరీర మనిత్యము, ఉండినను స్వస్థముగనుండదు. కాన తనదారిని వెలకికొనవలయును, జరావ్యాధులచేత నాక్రమింపబడుటకు మునుపే శరీరమున బల ముండునపుడే భగవద్విషయమున నిడుపడవలయు, సత్కార్యముల జేయవలయు, నూరేండ్లాయువన్న నిద్రయందే బదియు, బాల్యకౌమారంబులలో నిరువదియు, వృద్ధాప్యమున నిరువది సం॥లు గడచిపోవును. మిగత పదసం॥లు యౌవనకోలాహలమునకే చాలవు. కనుక భగవద్భజనకు గాని జన్మమేల, సకలసంపదలు క్షణభంగురములు, వీనివలన సుఖములేదు, ఈవస్తుజాలమంతయు నుండవచ్చును, తదధికారి పోవచ్చును. లేక వాడుండవచ్చును, ఇవి యన్నియు పోవచ్చును, యజ్ఞము లాచరించి పొందుస్వర్గముసహా పుణ్యము క్షీణింపగా

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

వదల్లవలసి యుండును. కనుక శాశ్వతమయిన మోక్షమే కోరదగినది. భక్తవత్సలుడగు హరిని అనన్యభావముతో నారాధించిన మోక్షము లభించును. అతని నారాధించుటకు దేవ బ్రాహ్మణ మహర్షులై యుండబనిలేదు. తపము యాగము చేయబనిలేదు. విద్యయుండవలయునను నియమ మక్కరలేదు. అవిచ్ఛిన్నభక్తిచేత నతనికృపకల్గును. అందుచేత మీరాభక్తవత్సలునియందు భక్తినేయుడు వానినామస్మరణ చేయుడు ఇట్లుచెప్పిన ప్రహ్లాదుని మాటలు విని బాలురు ప్రహ్లాదునితోగూడి భక్తిసాగరమున మునిగి యతనితోడ భగవన్నామోచ్చారణ చేయ నారంభించిరి. మీబాలు డూరివారి బాలురసహా చెడుపుచున్నాడని గురువులు రాజున కెరింగింపగా వాతడు "యిట్టిపాపి నాకు పుత్రుడుగాడు. వీని నాయుధముతోగొని చంపుడని యాజ్ఞాపించెను. ధ్యానమునను౦డిన ప్రహ్లాదుని భటులు పొడువగా నాత డదరిపడి మర్యాదమీరి నన్నేల బాధించెదరని వారినడిగెను. మీతండ్రి యాజ్ఞయని వారనిరి. ఈతండ్రి హింసించుమన్న నాతండ్రి రక్షించుననియెంచి ప్రహ్లాదుడు, తండ్రీ! రక్షింపుమని భగవంతుని వేడెను. తోడనే ప్రహ్లాదుని నోటిలో నృసింహమూర్తి భటులకు గనుపడగా భయపడివారు పరుగులిడిరి. ప్రహ్లాదుని సాన్నిధ్యస్పర్శముచేత పాపులైనను ఆభటులకు స్వామిదర్శన మాయెను. రాజునకీసంగతి తెలిసి నిన్ను హింసించునపుడేమి చేయుచుంటివని బాలునినడుగగా చిన్నతండ్రిని జంపినవాని దలచుచుంటినని ప్రహ్లాదుడు చెప్పెను. హిరణ్యకశ్యపుడు మరింతయాగ్రహుడై బాలుని నగ్నియందు ద్రోయ నాజ్ఞాపించి తానావేడుక చూచుచుండెను. ప్రహ్లాదుడగ్నిచల్లారగనే పుటముపేసిన బంగారమట్లు మరింతకాంతిగల్గి తండ్రియెద్దకువచ్చి యగ్నియందేమి చేయుచుంటివని యడిగిన తండ్రికి హరిధ్యానము చేయుచుంటినని చెప్పెను. హిరణ్యకశిపుడు బాలుని కొండమీదినుండి త్రోయించగా భూదేవి వానిగాపాడెను. రాజీసంగతివిని విష్ణుడు వానిభార్య బాలునికి సహాయముచేసిరని తెలిసి వానిసముద్రమున ద్రోయించెను. భృత్యులు ప్రహ్లాదుని మెడకు పెద్దరాళ్ళనిగట్టి యతనిసముద్రమునద్రోసి యతనిశిరసున పెద్దరాతినివేయగా నతడు స్తోత్రముచేయగనే జలమునను౦డిన నారాయణుడువచ్చి యతనిభారముదీసి వరుణునిబిలిచి బాలుని దరిజేర్పుమని యాజ్ఞాపించెను. వరుణు డట్లేచేసెను. దానవేశుడు ప్రహ్లాదుని దేహమును భూమియందుపూడ్చి తలను పన్నెండేనుగులచేత ద్రొక్కింప నాజ్ఞాపించెను. బాలుని ద్రొక్కుటకైవచ్చిన యేనుగుల కతనితల సింహమట్లుగానిపింప నాయేనుగులు పరుగెత్తుచు బోయెను. అపుడు సాధులు దుఃఖించిరి అసాధులు సంతోషించిరి తనప్రయత్నములు వృధయగుటగని దానవనాథుడు పతివ్రతయగు తనభార్యచేతినుండి విష మిప్పించిన బాలుడు తప్పకచచ్చునని యెంచి ఆమెయొద్దకు బోయి తనమనోభావ మెరింగించెను. ఈవార్తవిని కయాధుదేవి మిగులచింతించి తన పాతివ్రత్యమును గాపాడుకొనుట మంచిదనియు, నదివరలో బాలుని గాపాడుచుండువాడే

8

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

యిపుడుసహా కాపాడుననియెంచిభర్తయాజ్ఞను శిరసావహించెను. సకలవిధములైన విషములను
జేర్చి అనాల్గుశేరుల విషమును దానవేశ్వరుడు భార్యచేతి కిచ్చెను. ఆభరణములను క్షీరా
న్నము బెట్టిన చేతితో బాలునికి విషమీయ తటస్థించెనని యామె మిగుల పరితపించుచుండె
ను. అపుడు అమ్మా! నాతల్లియెవరని ప్రహ్లాదుడడుగ తల్లియైనది విషమిచ్చి, చంపదలపదు
గాన నేను నీతల్లినిగాను మహాలక్ష్మియే నీతల్లియని కయాధుదేవి బదులుచెప్పెను. ఇందుచే
తనే నాతల్లితోడబుట్టిన యీవిషము నాకుమామయగును నాకేమియుహానిజేయదు. విష
మిచ్చి నీపతియాజ్ఞ చెల్లించుమని తల్లి నూరడించి యామెచే విషము గైకొని ప్రహ్లాదుడు
దానిని త్రాగెను. బాలుడు చావకున్న కయాధుదేవి పతివ్రతాతనమునకు గౌరవము తగ్గు
ను ఇతడుచావకుగాదు అనియెంచి అంతరాత్మ త్రానావిషము నోరుతెరచియుండి మ్రింగె
ను. ఈప్రయత్నమును వ్యర్థమగుటగని రాజు బాలుని కాగుచున్ననూనెలో ద్రోయించెను.
బాలుడానూనెలో నీదులాడుచుండెను. అతనికి నూనె శీతలమైతోచెను. ఈబాలునికిచా
వుకలుగదు. వీనిమూలమున నాకుచావుకలుగుటనిజము అనియెంచి హిరణ్యకశ్యపుడు, బాల
కా! అన్నిటికని యీశ్వరుడనుచున్నావు. నన్ను వినా యీశ్వరుడెవడుచూపుమనెను. అ
పుడాతండ్రికొడుకుల కిట్లు సంభాషణము జరిగెను. ప్ర-తండ్రీ! వాను దేవుడంతట నున్నా
డు. హి. ఈవేదాంతపుమాటలను విలువుము నాకుబదులుచెప్పుము. ప్ర- అతడంతటనున్నాడు
అణువులోనణువై మహత్తులో మహత్తై యున్నాడు అంతట నుండువాని నొక్కచోట
నున్నాడనుట అపచారహేతువగును నీవేగురిపెట్టి యొకచోటడుగుము. (అని ప్రహ్లాదు
డు తండ్రికిచెప్పి, స్వామీ! నీవొక్కచోట గాన్పించిన నచ్చటనున్నాడందురుకదా. సర్వత్ర
కాన్పించుచున్నావేయని స్వామినివేడెను.) హి- ఈస్తంభమునను న్నాడా ప్ర- ఉన్నాడు.
(దైత్యేశుడేస్థలమున జూపునని యడుగునోయని యెంచి స్వామి సృష్టియందుగల సకలప
దార్థములలోను నృసింహరూపుడై యుండెననియు, స్తంభమమాత్రము ప్రసవించెనని
యు అన్నిగర్భములట్లే యుండెననియు, నాలస్యమైన భాగవతాపచారమగునని యెంచి
యేస్వామియట్లు సిద్ధుడైయుండెననియు వేదాంతదేశికుల వాక్యము.) హి- నేనడిగినతావు
న లేకుండిన? ప్ర- ఉండిన? హి- లేకుండిన నిన్నుజంపుదును ప్ర- ఉండిన నిన్నుజంపును
హి- లేడె, ప్ర- ఉన్నాడే. హి- అటులైన వచ్చునా. ప్ర- వచ్చును. హి- రమ్మనెదవా
ప్ర- రమ్మనుము అనగా దైత్యుడాగ్రహించి తనబలముతోడ స్తంభమునుపాడిచెను. స్వామి
లోపల గర్జించగా నాశబ్దమునకు బ్రహ్మాండము పగిలెను తనకు కాలము సన్నమాయెనని బ్ర
హ్మతలచెను ప్రహ్లాదునిమాట నిలుపుటకును అతనిగురువగు నారదునికొరకును హరి బ్ర
[illegible] సరించి నృసింహమూర్తియై యావిర్భవించెను. ఆమూర్తి నూర్యో
దుల తేజస్సువలె [illegible] సంకోటి ప్రకాశుడైయుండెను. ఎర్రనికండ్లుకలిగి కేసరము
లను [illegible] ౨ను [illegible] కౌస్తుభారు స్వామి విసరుజాలుతగిలి ఈ

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

యపడు చుండిరి. మృగమును మనుష్యుడును కాని నృసింహరూపముతోను, లోపల వెలుపల గాక ద్వారమునను, రాత్రిపగలును గాక సంధ్యాకాలమునను, ప్రాణముండు లేని పదార్థములు గాక నఖములచేతను పైనక్రింద కాక తనతొడమీదను, దైత్యునిజంపి పేగులు మెడలో వేసికొని దీర్ఘశ్వాసవిడుచుచు నృసింహమూర్తి కూర్చుండెను. బ్రహ్మదేవుడీయుగ్రరూపును సమీపింప వెరచి స్వామియాగ్రహమాపుము లక్ష్మీదేవిని వేడెను. ఆమెయు ముందెన్నడిట్టి యుగ్రరూపమును జూచియెరుగనందున స్వామిసమీపమునకు బోవ వెరచెను. బ్రహ్మ ప్రహ్లాదుని బంపగా నతడు నమస్కరించుచు స్వామిని సమీపించెను. స్వామి ప్రహ్లాదునిపై కరుణాకటాక్షము జూపి తనహస్తమును నతనిశిరముపైనుంచి దీర్ఘకాలము సుఖముగ నుండుమని యాశీర్వదించెను. ప్రహ్లాదుడు, స్వామీ! నిన్ను జూడ భయమగుచున్నదనెను. స్వామి తనయుగ్రరూపమును గొంచెము కొంచెముగ శాంతిపరచుచు వచ్చెను. అపుడు లక్ష్మీదేవియు స్వామితోడ గూర్చుండెను. ప్రథమదర్శనము నృసింహుడనియు, హిరణ్యకశ్యపుని జంపినరూపు కరాళ నృసింహుడనియు, లక్ష్మీదేవితో గూడియుండురూపు లక్ష్మీనృసింహుడనియు స్వామియొక్క రూపులు మూడు. అందు రెండు దేవతలకును, కడపటిది మనకును నారాధ్యమైన రూపము. ప్రహ్లాదుడపుడు స్వామిని స్తోత్రము చేసెను బ్రహ్మాదులు స్వామిని సేవించిరి నృసింహమూర్తి, బ్రహ్మ! యికముందిట్టివరము లీయకుమని చెప్పి, లక్ష్మీదేవిని ప్రహ్లాదు నాలింగనము చేసికొనెను. ప్రహ్లాదుడు తలచినపుడు సేవయిచ్చునట్లు స్వామి యతనితో జెప్పెను ప్రహ్లాదునిచేత బూజింపబడు నృసింహుడు లక్ష్మీదేవితోడ నంతర్ధానమాయెను.

13. త్రిపురాసుర సంహారము.

(భక్తివిరక్తులు మోక్షసాధనములైయున్నవి. భక్తి శివునియందా, లేక విష్ణువందా సలుపవలయుననిన, నెవరికెవడు కులదైవమో అతనియందు సలుపవలయును. త్రిపురాసురసంహారమున విష్ణువుయొక్కయు ఘనకార్యములు దెలుపబడుచున్నవి. ఈత్రిపురాసుర కథ భారతమునందును వేదమునందును యింక ననేక గొప్ప గ్రంథములందును నుదాహరింపబడియున్నది)

తారుడనువాని పుత్రుడు తారకాసురుడు. వానికి తారకాక్షుడు, విద్యున్మాలి, కమలాక్షుడు అను మువ్వురపుత్రులు. వీరు భూమిమీద నొకకాలుంచి నూరేండ్లును, నిరాహారులై వేయిసంవత్సరములును, తలక్రిందై వేయిసంవత్సరములును, చేతులెత్తి నూఱుసంవత్సరములును బ్రహ్మనుగూర్చి తపమాచరించిరి. వీరి తపఃప్రభావముచేత గలిగిన వేడికి తాళలేక దేవతలు బ్రహ్మయొద్దకేగి ఆయసురులకు ప్రసన్నుడవు కమ్మని ప్రార్థించిరి. అట్లు దేవతలచేత బ్రార్థింపబడిన బ్రహ్మదేవుడు నారదునితోడను దేవతలతోడను తారకాక్షాదులకు బ్రత్యక్షమాయెను. మేమడుగబోవు ప్రయోజనము గొప్పదియగుటచేత మరియొ

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

క వేయుసంవత్సరములు తపమాచరించెదము. మేము వరము లడుగనారంభించిన పిమ్మట
మీరడుగునట్టిగొప్పఫలమైన కీతపముచాలదని చెప్పరాదనివారనిరి. గొప్పతపమాచరించితిరి.
ఇంక శ్రమవలదు. వరమిచ్చుటకు సిద్ధుడనైయున్నానని బ్రహ్మ వారితో చెప్పెను. పిమ్మ
ట వారులేచి బ్రహ్మకు ప్రదక్షిణముచేసి తమకు జరామరణము లుండరాదని వర మడిగిరి.
నాకు సహా జరామరణములు కలవు. అందుచేత నాకట్టి వరమీయశక్తిలేదు. మీరు మరి
యొక వరమడుగుడని బ్రహ్మ చెప్పెను. మరల నడుగబోవుదానికిని యీరీతియే యందు
వా యని వారనిరి. మరణమును సమ్మతించి మరి యేప్రకారమయినను అడుగుడని
అజుడనెను. మాకు స్వర్ణరజత లోహపట్టణములు కావలయును. ఆకాశ, భూ
ములం దుండవలయు. మే మందు రాజ్యము చేయుచుండవలయును వే
యిసంవత్సరముల కొక పర్యాయము మాపట్టణములు సంధించి క్షణకాల
ముల్లైయుండి మరల యథాస్థానముల జేరవలయును. ఆపట్టణములు సంధించినకాలమున నె
వడైన నొక్కబాణములో పట్టణములపాడుచేసి మమ్ము జంపునెడల మేము చావ సమ్మతిం
తుమనివారనిరి. బ్రహ్మఅందునకు సమ్మతించి వారికి వరమొసగి యంతర్ధానుడాయెను. తా
రకాక్షుడు బంగారుపట్టణమునను, కమలాక్షుడు వెండిపట్టణమునను, విద్యున్మాలిలోహ
పట్టణమునను రాజ్యమేలుచుండిరి. నవరత్నఖచితమయిన గృహములను అద్భుతమయిన
విమానములనుఅచట వసించుటకు తగు స్త్రీలను అసురశిల్పియగు మయుడేర్పాటుచెను. పూ
ర్వము వీరు యింద్రియ నిగ్రహము మనోనిగ్రహము చేసి ధ్యానముచేసినవారు కాన పూ
ర్వవాసనచేత భక్తిజ్ఞానధ్యానములుకలిగి, దానము ధర్మముచేయుచు సన్మార్గమున చరిం
చుచుండిరి. ఇట్లుండియు క్రొవ్వి దిగ్విజయమునకు బయలుదేరి యింద్రునిమీద ధ్వజమె
త్తి తమయోగబలముచేత జగత్తును నాడింప నారంభించిరి. సర్వప్రాణులును వీరి చర్యకు
భయపడుచుండిరి. దేవతలు తమయవస్థను పద్మభవుని కెరింగించగా నతడు నేనుంచిన దీ
పము నేనేఆర్పతగదు, గాన శివునివేడుడని చెప్పి వారిని బంపివేసెను. దేవతలు శివుని స
మీపించి, యతని స్తోత్రముచేసి, తమశ్రమ పరిహరింపుమనివేడగా నాదైత్యులు ధర్మమార్గ
మున చరించుచుండువరకు వారినేమియు జేయవలనుపడదని శివుడనెను. సురలుమరల విష్ణు
యొద్దకుబోయి శంకరుడన్న మాటలు తెల్పిరి. ఆదైత్యులను ధర్మపథమునుండి త్రిప్పుభార
ము నాది మీరుపోయి యాగముచేసి శివుని నారాధింపుడని విష్ణువనెను. భగవదాజ్ఞాను
సారులై దేవతలు యజ్ఞమాచరించి శివుని నారాధించిరి. పదివేల శివలింగములను మన్ను
తో జేసి యాలింగములను నారాధించిరి. ఆలింగములనుండి భూతములు పుట్టగా నాదైత్యు
లను దహించి మర్దింపుడని శివుడాజ్ఞాపించెను. పిమ్మట విష్ణువొకనిని బుట్టించెను. భగవంతు
డుపదునారువేలశ్లోకములుగల శాస్త్రమొకటి యేర్పరచి దానినాతనికి బోధించిఈమాయా
శాస్త్రమును తారకాక్షాదులకుబోధించి వారినిధర్మపథమునుండి తప్పింపుమనియు, నీశాస్త్ర

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

ము గాను వ్వరికిదప్ప నితరుల కుపదేశింపవలదనియు, ఈమాయాశాస్త్రము నాదైత్యులకు బోధించి పిమ్మట కలియుగము వచ్చువరకెవరికిని ఆశాస్త్రము బోధింపవలదనియు భగవంతు డాపురుషుని కాజ్ఞాపించెను. హింసకూడదనునది యామతోద్దేశము. తమనోటి యావిరిసోకిన ప్రాణికోటికి సంకటముకలుగును గాన వారు సదా నోటినిగుడ్డతో కట్టుకొనియుందురు. నడచునపుడు జీవకోటి కపాయముకలుగకుండుటకై నెమలిరెక్కలతో విసరుచు నడచుచుందురు. అరిహాన్ అను స్మరణచేయుదురు. భగవంతుడు పుట్టించినవాడు నలుగురుశిష్యుల నేర్పరచుకొనెను వారిలో మొదటివాడు పూజ్యుడు. ఋషి, యతి ఉపాధ్యాయుడు, ఆచార్యుడుఅనువారుతక్కినవారు. అరిహాన్ అనగా శత్రులజంపువాడాయని యర్థము. ఈగురుశిష్యులకు సదా యీస్మరణయే. ఈయయిదుగురును దైత్యుల పూదోటలోజేరి తమమతమును ననుష్ఠించుచుండగా నీమతము మంచిమతమని ప్రజలుతలచిరి. కాని రాజభయమువలన వారీమతమున గలియలేదు. మతప్రచారము కాలేదని భగవంతునికి చింతగలిగి నారదుని స్మరించగా తోడనే యతడు భగవద్దర్శనార్థమైవచ్చెను. తనకొక చింతగలదని స్వామిచెప్పెను. నీచరణారవింద ధ్యానము చేయువారికే చింత లేకయుండగ నీకేల చింతగల్గునని నారదుడు భగవంతుని స్తుతించి యతనిచేత సంగతి గ్రహించి పూజ్యుడు మొదలగువారియొద్దకువచ్చి వారిని దోడ్కొని వీధుల గ్రుమ్మరుచు. పూజ్యుడు తనయాచార్యుడని ప్రజలతో జెప్పుచు, అడుగడుగునకు ప్రణామము లాచరించుచు పోవుచుండెను. రాజునకీసంగతి దెలిసి వారిని తనయొద్దకు బిలిపించెను. నారదుడు గురునితోడ రాజసభకేగి గురూపదేశమును అడుగడుగునకు మిగుల భక్తిశ్రద్ధలతో గ్రహించుచుండెను ఇదియంతయు జూచుచుండిన రాజు తానును, ఆమతరహస్యములు దెలిసికొనగోరెను. నీవిదివర కాచరించుచుండు ధర్మముల బొత్తిగవదలి యితనికి శిష్యుడవైతివేని నీకీగురువు తత్వోపదేశము నేయుననిచెప్పి నారదుడు దైత్యుని తనగురునికి వశునిగజేసి తనయిచ్ఛంజనెను. ఈగురువా దైత్యులను వేదమార్గమునుండిత్రిప్పి దుష్టమార్గమున బ్రవేశింపజేసెను. వారిశాస్త్రము, ధర్మము, స్మరణము మారిపోయెను. భగవంతు డీసంగతిదెలిసి శివునికి వారిని జంపవచ్చునని తలచి లక్ష్మీదేవి నిచ్చట విలాసముతగ్గింపుమని యాజ్ఞాపించి, జ్యేష్ఠాదేవి నాచోటికి బొమ్మనిచెప్పి, యిక వారిని జంపుమని శివునితో జెప్పెను. శివుడపుడుయోచించుచుండగా ముప్పదిమూడుకోట్లు దేవతలతనివద్దకు వచ్చి యధర్మవర్తులై తమ్ము హింసించుచుండు దైత్యుల జంపుమని ప్రార్థించిరి. ఇంతలోపల దైత్యులు దేవతలను గొట్టనారంభించగానీసంధిలో శివుడు లోపలబ్రవేశించెను. శివునియుద్ధమునకు పేరేపుమని దేవతలు భగవంతునడిగిరి. మీరే యతని స్తోత్రముచేయుడు. అతడు ప్రసన్నుడగునని స్వామిచెప్పెను. దేవతలపుడు మహాశివమంత్రమును (అనగా ఓంనమఃశివాయశుభంకుర శుభంకుర శివాయనమః ఓం) కోటిమారులు జపించిరి. శివుడు తామసించెను. పుర

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation Kolkata. Digitization: eGangotri.

షకారము సేయుమని దేవతలు పార్వతిని ప్రార్థించిరి. అందువలన ప్రయోజనము లేకపోయెను. వారు భక్తిసల్పిరి. అపుడు విష్ణువువచ్చెను. ఇది గొప్పసంహారముకాన తగురథము, బాణము యుండవలయునని శివుడు కోరెను. సర్వలోకమయము, సర్వభూతమయము అగు భూమిరథమాయెను. అది నవరత్నఖచిత రథము కుడిప్రక్క చక్రము సూర్యుడు, ఎడమప్రక్క చక్రము చంద్రుడుగనుండిరి. రథమునకు గంటలు నక్షత్రములు. ఋతువులు రథముయొక్క ఆరు స్తంభములు. రథమధ్యభాగము మందరపర్వతము. గంగా గోదావరి కృష్ణానదులు చామరములు వేయుస్త్రీలు. బ్రహ్మదేవుడు సారథి, ఓంకారము చబుకు. నాల్గువేదములు గుర్రములు. ఇన్నిచేరి రథమాయెను. ఇట్లేర్పడినరథము క్రుంగగా విష్ణువపుడు వృషభమూర్తియై భూమిని పైకియెత్తెను. సరస్వతి రథముయొక్క పెద్దగంటలు. పగ్గములు వాసుకి, విల్లు మహామేరుపర్వతము, మహావిష్ణుబాణము. ముక్కోటిదేవత లీరథోత్సవమును జూడవచ్చిరి. శివుడు పార్వతితోడ రథారోహణముచేసెను. నారదాదులు స్తోత్రము చేయుచుండిరి. ఈరథము దైత్యపట్టణసమీపమునకు వచ్చిచేరెను. శివుడు దేవతల కభయమిచ్చి ధనుస్సంధానముచేసి త్రిపురములందుండు జనులజంపుచుండెను. తారకాక్షుని కుమారుడు హరి యనువాడు తపమాచరించి యమృతవాపియను కాలువను బడసియుండెను. మయుడీకాలువలో చచ్చినవారిని వేయుచుండగా వారు తోడనే సజీవులగుచుండిరి. ఈసంగతి తెలిసి విష్ణుగోరూపమునను బ్రహవత్సరూపమునను బోయి యానీరంతయు త్రాగిరి. అనేకకోటి బ్రహ్మాండములను గర్భమున గలవాడగుటచేత నీకార్య మనాయాసముగ జేసెను. భగవద్గీత 7అధ్యా, 14శ్లో. అట్లు భగవన్మాయచేత కాపరి వారు గోవత్సముల దరుమకుండిరి విష్ణు బ్రహ్మయు స్వస్వరూపములం దాల్చిరి. శివుడు మరల జనులజంప నారంభింపగా నమృతవాపి యెండిపోవుటగని మయుడేమి చేయలేకపోయెను. సకలజనసంహార మాయెను. అపుడే త్రిపురములు సంధించగా శివుడు మూడవ కన్ను తెరచెను. మూడుపట్టణములు కాలెను. తోడనే అతడు బాణమువిడిచెను. సర్వనాశ మాయెను. శివుడు ప్రళయమున త్రైలోకముల గాల్చునట్లు దైత్యకోటిశతమును చంపెను. దేవతలు త్రిమూర్తులను స్తోత్రముచేసి తమస్థానములకు బోయిరి.

అష్టమస్కంధము.

14 గజేంద్రమోక్షము.

వేదశాస్త్ర పురాణములను విచారించునపుడు భగవంతు డనేక కల్యాణగుణములు కలవాడు, జ్ఞానానందస్వరూపుడు, వైకుంఠుడు, లక్ష్మీపతి, నిత్యసూరిసేవ్యుడు, అని తెలియుచున్నది. ఇట్లుతెలిసి యతనియందు మనకు గొంతభక్తికలిగినను, మహదైశ్వర్య సంపన్నుడగు సర్వేశ్వరునివలన మనకేమి ప్రయోజనముకలదని తోచుటచేత నాభక్తి దృఢ

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

ముగగలుగదు. భగవంతు డుభయవిభూతినాయకుడైనాక భక్తులను గాచుటకు ముఖ్యము
గ సారగుణములను గలిగియున్నాడని తెలియుటచేత నతనియందు దృఢభక్తి కలుగును. గ
జేంద్రమోక్షకథను దెలిసికొను నెడ భగవంతుని గుణపరిభావము తెలియును. దక్షిణదేశ
మున పాండ్యదేశమును యింద్రద్యుమ్నుడనురాజు పాలించుచు, మహావైష్ణవాగ్రేసరుడై,
పరమధార్మికుడై, అనేకభూపాలసేవ్యుడై, సకలప్రజలకు నీతిమార్గమునను ధర్మమార్గమున
ను బ్రవర్తింపజేయుచు, తాను నట్లే చరించుచుండి, భగవద్ధ్యానమున మనసు లయింపజే
యుటకై మలయపర్వతమునకు బోయెను. మలయపర్వతమున బుట్టి వచ్చుగాలియే మలయ
మారుత మనబడుచున్నది అది అగస్త్యుని ప్రదేశమగుటచేత నచట ననేక ఋష్యాశ్ర
ములు సహా యుండెను. ఇంద్రద్యుమ్ను డీస్థలముననే భగవద్ధ్యానముసేయ నారంభిం
చెను. అగస్త్యుడా దేశమున కప్రయత్నముగవచ్చి ధ్యానమున లయించియుండు రాజును
జూచి, ఈతడు నారాకనెఱిగి లేచి నమస్కరించి పూజించి సత్కరించుటకు బదులు బా
హ్యావాసనలేక తమవంటి మహర్షులరీతి కన్నుమూసికొని ధ్యానముచేయుచు, స్వధర్మమగు
ప్రజారక్షణము చేయక గజమువలె మదించియున్నాడు భవిష్యత్కాలమున నెందరుమ
హాత్ములకో అపరాధ మొనరింపనున్నాడనియెంచి, యేనుగు జన్మము వచ్చునటు శపించెను.
ఇంద్రద్యుమ్నుడు కన్నులుతెరచి మహర్షివలన దనకుకలిగిన శాపమును దెలిసి తనయపరా
ధమునకు దగినప్రాయశ్చిత్తమని యెంచి శాపమును శిరసావహించెను. భగవద్గీత 3అధ్యా॥
35 శ్లో. ఇతరధర్మము శ్రేష్ఠమైనదైనను యిహపరములందు హానిచేయు ననురీతి యింద్ర
ద్యుమ్నుడు నారదాదుల ధర్మమగు ధ్యానమాచరించి, శాపపాత్రుడాయెను. శ్రీరామాయ
ణ మరణ్యకాండ 6 సర్గలో ‘‘రాజగు నీవు మమ్ము రక్షింపవలయు. నీస్వధర్మమది. లేకు
న్న పాపముకల్గును. మేము మీపోష్యవర్గమున నుండువారము, అని మహర్షులు శ్రీరా
మునికిజెప్పిరి. సకలశాస్త్రములు తెలిసియు స్వధర్మము చేయకపోయినను భగవత్కృపలే
క యెన్ని నేర్చినను. గీతాదిసచ్ఛాస్త్రములకువిరుద్ధముగ నేమిచేసినను ప్రయోజనములేదు.
ధ్యానముచేయుచుండు నేను ఏనుగనైన నాగతి యెట్లని రాజు ఋషిని ప్రార్థించగా, వే
యిసంవత్సరములకు పిమ్మట నిన్ను శ్రీపతికాపాడునని మహర్షి చెప్పెను. అప్పటికైనను
దనకు శాపవిమోచన మగునుకదా యని సంతోషించి, అయినను హితాహిత పరిజ్ఞానము
లేని యేనుగుజన్మము కలిగిన మరలహీనజన్మమే కలుగునని రాజు చింతించెను. పరధర్మాచ
రణచేత నేనుగుజన్మము కలిగినను పూర్వజన్మజ్ఞానము కలిగిజాగరితగ నుండవలయునని తో
చునటుల అగస్త్యుడు కటాక్షించెను. మరియర్చనాఫలముచేతజ్ఞాపకముకలిగనని శుకుడనెను.
క్షీరసముద్ర మధ్యమున త్రికూటము (అనగా మూడు శిఖరములుగల) పర్వతము పదివేల
యోజనములయెత్తు వెడల్పుగలిగియుండెను. ఆపర్వతమధ్యమున ఋతుమతు అను పేరుగలవరు
ణుని పూదోట యొకటి యుండెను. ఋతుమ తనగా నారురుతువులను గలిగినదని యర్థ

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation Kolkata. Digitization: eGangotri.

ము ఒక్కొక ఋతువునంగలుగు పుష్పములను సదా కలిగియుండుటచేత నారుఋతువులను గలిగినదని చెప్పబడెను. ఇట్టిస్థలమున నింద్రద్యుమ్నుడు యేనుగురాజై సంచరించుచుండెను. ఇంద్రుని సభలో పాటకుడగు హూహూయను గంధర్వుడు అప్సరసలతోడ నావూదోటయందుగల కొలనుకు వచ్చి యాస్త్రీలతోడ జలక్రీడల సల్పుచుండెను. అచట తపమాచరించుచుండిన దేవలమహర్షి మధ్యాహ్న అర్ఘ్యప్రదానార్థమై యచటికిరాగా వస్త్రహీనులైన స్త్రీలతని చూచి సిగ్గుపడిరి హూహూ గంధర్వుడపుడు నీళ్ళలోకిపోయి ఋషిపాదములబట్టి యీడ్చి నీటబారవేయగా దేవలుడు క్రోధముతో గట్టెక్కి యీయకార్య మెవడు చేసెననియడిగి, నేనేయాకార్యము చేసితినని హూహూచెప్పగా దెలిసికొని, గొప్పవాడవగు నీకిట్టిదుర్బుద్ధిపుట్టి యిట్టిదుష్కార్య మాచరించితివి. ఇకముందెందరి నిట్లుచేయుదువో, కాన పెద్దలయెడ నపరాధపడినవారి కిట్టిగతికల్గునని తెల్పుటకై నీటియందిట్టికార్యములు చేయు మొసలివై వేయుసంవత్సరము లీకొలనునందే యుండునట్లు శాపమిచ్చితినని అనెను. నాకీశాపవిమోచన మెట్లగునని గంధర్వుడడుగగా, నీస్థలమున కొకరేనుగు వచ్చును. దానిపాదముల విడువక పట్టుకొనినయెడల దాని గాపాడుటకై వచ్చు విష్ణు నీశాపవిమోచనము చేయునని ఋషి చెప్పెను. గంధర్వునికి మొసలిజన్మము కలిగెను. తోడవచ్చిన అప్సరసలెల్ల తమదారిన్ బోయిరి అసరస్సునందుండిన తామరపువ్వములయొక్క ధూళితో గలసి మందమారుతము వీచుటగని గజేంద్రుడుతోడిగజముల గలిసి యిచటికివచ్చి, తొండముతోడ నీరెత్తి ఆడుయేనుగులమీదచల్లుచు, నీరుద్రావుచు పైన చల్లుకొనుచునుండుసమయమున, మకరము కాలుపట్టెను. ఏనుగుభయపడక కాలువిదిలించిచూచెనుగాని మొసలిపట్టువదలక లోనికీడ్వనారంభించెను. గజము పైకీడ్చుచుండెను. తోడియేనుగులు తొండమిచ్చియీడ్చుసహాయము చేసిచూచియు, ప్రయోజనము లేనందున నవియెల్లవిడిచిపోయెను. ఇట్లైసకలబంధువులచేతను వదలబడి మనమును నొకసమయమున నొంటిగ దొరకినపుడు మృత్యుసంసారరూపమైన ఆపదను తొలగించు ఆపద్బాంధవుని తలపవలయును. పిమ్మట నాగజేంద్రుడశేషధముల భగవంతునిదలచిధ్యానించి, సర్వేశా! నాకు నేను లేక, యితరులు రక్షకమనుకొంటి నదియబద్ధమని తెలిసెను. నీవు వచ్చిరక్షించిన నేగతి. భగవద్గీత 8ఆధ్యా. 5,6శ్లో॥లట్లు నిన్నుదలచుచున్నాను. వచ్చినరమ్ము, లేకున్న నేజేయుస్మరణ అంతిమస్మరణగనే యుండనిమ్ము అని స్తోత్రముచేసెను. ఒకప్రాణి యిట్లల్లాడునపుడు యోగ్యులగుబ్రహ్మాదులు రక్షింపగాదాయనిన, గజముజగన్మూలమాయనిపిలచెనుకావున నేను జగన్మూలము కాను. నీవు రక్షింపబొమ్మ అని బ్రహ్మాదులు పరస్పర మనుకొనుచుండినందున నెవరును గజమును రక్షింపరారైరి. అప్పుడుస్వామి, గజరాజా! భయపడకు. నీవు పిలచిన జగన్మూలమగు నే నున్నానని గజమును రక్షింపవచ్చెను. భగవంతుడేల గజమును రక్షింపక తామసించెననిన బ్రహ్మాదులు తా మాదిమూలము కామని తెలిసికొ

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

నుటుకేను. వారట్లు తెలిసికొనినపిమ్మట నేనే దేవోత్తముడను పురుషోత్తముడను అని తెలుపుచు వచ్చి రక్షించెను. గజేంద్రుడు మిగుల ఆర్తిజెంది పిలిచిన సమయమున శ్రీమహావిష్ణు లక్ష్మితోడ విలాసముగనుండెను. శృంగారమునకిది సమయము కాదని తలచి పర్యంకమునుండి లేచి, నీళాదేవిని చూడక, ఎచటికి పోయెదవని అడ్డముగవచ్చిన భూదేవిని త్రోసికొని, మాట్లాడునట్టి జ్ఞానముగల శయనమగు అనంతునిపైనుండి యెప్పటియట్లు మెల్లగ లేవక ఆతనికి శ్రమకలుగునట్లు లేచి, అతివేగముగ పోవలసియుండుటచేత ప్రార్థించినను గరుడునిపై గూర్చుండలేదు. తమ ప్రీతిపాత్రుడగువాని చూడగోరెదనని గరుడు డనేకవిధముల ప్రార్థింపగా స్వామి యతనిపై గూర్చుండి, ఆతడు పోవువేగము చాలనందున తనతొడలతో నదిమి దిగెను. ఆతనిపేరేమని గరుడుడు స్వామి నడుగ, గ, యని వైకుంఠము నజెప్పి, జ, యని గజమును సమీపించి చెప్పిరి.

ఆనగా, రెండక్షరము లుచ్చరించులోపల వచ్చిచేరిరి. శ్రీరంగరాజశతకము ఉత్తరార్థము 56,57,58 శ్లోకములలో స్వామి వచ్చిన వేగమును మూడువిధములుగ వర్ణించిరి. 1గజము తానును యితరులనుతనకు రక్షకులుకారని తెలిసి భగవంతుని పిలువ నారంభించినపుడు స్వామి లక్ష్మిదేవిని గాఢాలింగనముచేసికొని ఆమెతో నేకశరీరమైయుండి, తదితరదేవులచేత కాలుపట్టించుకొనుచుండెను. ఆపద్బాంధవుడపుడు తనదివ్యపాదము దేవులచేతులనుండి విదిలించి తీసికొని, వారి దేమియని యోజించునంతలో పడకలోనుండి కదలకుండ్లు తుడుచుకొని నిదురపోవునట్లుంచిన కండ్లను బెద్దవిగజేసికొని లేచిపోబోవగా లక్ష్మివక్షస్థలముననుండిన కుంకుమపువ్వు అంటుకొనియుండుటచేత పోవిలుపడక శ్రీమతో లేచిపోయెను. గజరాజుకష్ట మట్లుండగా స్వామి కిట్టికష్టముకలిగనేయని చింతించి అట్టివాడు మమ్ము రక్షించుగాక యనిరి. 2 బైట వచ్చునప్పటికి గజముయొక్క శ్రమ అధికమై స్వామిని బిలువగా నామహాత్ముడు విష్వక్సేను డిచ్చు కైదండగొనక, గరుడునిమీద జీని మొదలగునవిలేక నీ యెక్కి నారదాదులతో భాషింపక, బిడ్డ బావిలోపడియుండ వాకి మర్యాదలేలయని వారిని నిరాకరించెను. గజేంద్రునికి యోగ్యతయుండినందున స్వామి స్వయముగ నతని గాపాడెను ఆస్వామి మనల కాపాడబులేదు. గజేంద్రుని రక్షించుటయందతనికి గలిగిన వేగము మనల గాపాడిన చాలునని. 3స్వామి గరుడునిమీద నెక్కి కొంతదూరము వచ్చునప్పటికి గజేంద్రుని యార్తనాద మతిశయించి వినబడెను. శీఘ్రముగ పొమ్మని గరుడుని తన్నితరిమినను అతనికి స్వామి కోరునంతశీఘ్రముగ బోవుటకు సాధ్యపడనందున స్వామి తానే గరుడుని నీడ్చుకొనిపోయెను. గజరాజు ప్రకృతిబద్ధుడు కాన గష్టపడుట సరి. సర్వేశ్వరుడగు నీట్లు శ్రమపడుట దలచిన దుఃఖమగుచున్నదనిరి. గజేంద్రుని రక్షించుటలో వానికిగల త్వర యీవిధమున తెలుపబడెను. నాడు పూచియుండిన తామరపువ్వును స్వామికి సమర్పించుటకుగోరి యేనుగు నీటదిగెను. గజమారీతి

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

మొనర్చునా యనిన నాగజము సామాన్యమైనది కాదు. యమళార్జునులకును గజేంద్రునకును పూర్వజన్మజ్ఞాన ముండెను. ఆత్మనిత్యమైనది దేహమనిత్యమైనది. భగవద్గీత 2అధ్యా.13శ్లో మట్లు యీ శరీరముపోయిన వేఱ శరీరమువచ్చును జ్ఞానులకు హీనజన్మను కలిగినను వారు దానితో సంతోషించెదరు. ఏలయనగా తామాచరించిన దుష్టకార్యమునకు ఫలముగ మోక్షసామ్రాజ్యమే అభావము కాక, హీనజన్మమను స్వల్పదండనతో సరిపోయెగదా యని తలంతురు అజ్ఞానులకు హీనజన్మముకలిగినను తమ పూర్వజన్మముసంగతి తెలియునందున పరిస్థితము లభించియుండు జన్మముతోనె సంతోషించెదరు. చోరునిచేత తనబంగరు కడియము లపహరింపబడి యందుకు ప్రతిగ నొక మిఠాయిపొట్లమును బడయుబిడ్డ దానితో సంతోషించును. పూర్వజ్ఞానముగలగజము యీజన్మమెత్తినది మొదలు భగవంతుని పూజింపలేదుకదాయని తలచి పూవునుదీసికొనుటకై కొలనులోదిగి పుష్పమును సమర్పించుటకై చేతులెత్తి మొరపెట్టగా స్వామి వచ్చెను. స్వామి గరుడునితన్ని త్వరితముగ వచ్చినది గజేంద్రుని శరీరదుఃఖము మాన్పుటకా, మనోదుఃఖమును దీర్చుటకా యనిన, యేనుగు జ్ఞానికాన శరీరదుఃఖము దీర్చుమని పిలిచియుండదు. కావున గజముయొక్క మనోదుఃఖముదీర్చుటకే స్వామివచ్చెను. నీచరణములువినా వేరుగతిలేదని దీర్ఘముగ స్తోత్రముచేయువాని మనోదుఃఖమును దీర్చుటకై భగవంతుడు వచ్చెనని నమ్మాళ్వారులు చెప్పిరి. భక్తులుండు తావునకు పరుగెత్తిపోవ సిద్ధముగ నుండు నట్టిస్వామి పాదము పరుగెత్తెను. కృష్ణుడును ద్రౌపదిప్రార్థన విని పరుగెత్తెకదా. గజేంద్రుడు స్వామికై పుష్పమును గిల్లి యుంచుకొనియుండగా మకరము కాలుపట్టియీడ్చి, నీట ముంచుచుండెను. గజేంద్రునికి తనతొండముకొననుండు పూవువాడిపోవులోపలస్వామి వచ్చి రక్షింపవలయుననియు, వాడిపోవులోపల నాపూవును భగవంతుని పాదములయందు సమర్పణము చేయవలయుననియు, తానింతగా ప్రార్థించుచున్నను తన్నుగావలేదను అపకీర్తి స్వామికిగలుగగూడదనియు మూడు వేదనలుండెను. స్వామిఅంతర్యామియు,సర్వజ్ఞుడును అగుటచేత గజరాజా! నీకీ మూడువేదనలు వలదని వచ్చిరని మణవాళమహామునులానతిచ్చిరి. స్వామి ఆదిమూలము నేనేయని గరుడారూఢుడై వచ్చి, దేవతలు స్తోత్రము చేయుచుండగదిగెను. వేదస్వరూపుడగు గరుడుడు స్తోత్రముచేయుచువచ్చెను. విష్ణుధర్మోత్తరమున స్వామి మొసలికష్టమునకుగాను, గజముచేతి పుష్పమునకై వచ్చెననిచెప్పబడినది. గజేంద్రుడు దేవతలతోడను చక్రముతోడను వచ్చియాకాశమున గరుడునిమీదనుండు స్వామిని జూచియీశ్వరా ప్రార్థించితిని వచ్చితివి, సంతోషము నారాయణా పుష్పమును దీసికొమ్ము అనిపలికెను. స్వామికిందికివచ్చి గజరాజును వద్దరమ్మని పిలువగా గజము స్వామివద్ద పోజాలకుండెను. అందుచేత స్వామి తానే చేతినిచ్చి యీడ్వగా మొసలితోన బయటకివచ్చెను. స్వామి గజముకాలు విడువుమని మకరమున కాజ్ఞాపించియు దేవలుని

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

యాజ్ఞచేత మకరము గజేంద్రునిపాదము విడువలేదు. భగవంతుడు గంధర్వునిశాపము దీర్చుటకై రాకపోయినను గజేంద్రునికైవచ్చి గంధర్వునిశాపము దీర్చెను. రాజపుత్రుని చెరసాలలోనుంచిన నచటి కావలివానికిని పాలన్నములభించురీతిగ స్వామి చక్రముచేత మకరముయొక్క ముఖమును ఛేదించి, పుష్పముగైకొని గజేంద్రుని విడిపించెను. మొసలిశరీరమునుత్యజించి స్వస్వరూపముపొందిన హూహూ గంధర్వుడు స్వామిని సమీపించి శిరసా వందనమాచరించి ప్రదక్షిణము చేసి తనత్రోవకుబోయెను. ఓగజరాజా! పోయినజన్మమున మంచికార్యము చేసియు స్వధర్మమును దప్పినందుననే నీకీగతికల్గెను. పుష్పముగైకొనుమని పిలచితివిగాన వచ్చి తీసికొంటిని. నీపాదస్పర్శచేత గంధర్వుడు కాపాడబడెను. నీకేమి కోరల రమ్ము మోక్షమునకని చెప్పి స్వామి గజమును గరుడునిమీద గూర్చుండబెట్టెను. గజమంతలో తనశరీరముపోగా నాల్గుభుజములు ఆయుధములు పీతాంబరముగల్గి సారూప్యముపొంది గరుడునిమీదనెక్కి స్వామితోడ బోయెను.

15 కూర్మావతారము, సముద్రమథనము.

దేవదానవులు అమృతమునకై క్షీరసాగరమథనము చేసిరని శుకుడుచెప్పిన విని యాకథను వివరముగ జెప్పుమని పరీక్షిత్తు ప్రార్థింపగా శుకుడతనికాసంగతిచెప్పెను. ఈ కథ రామాయణ, భారత, భాగవతములయందును, యితర పురాణములయందును, కావ్య నాటకములుగను చెప్పబడియున్నది.

అనేక సత్క్రియలచేత పొందదగిన స్వర్గలోకమున నమరావతియను పట్టణమును యింద్రుడు పాలించుచుండెను. అచటి రంభాసంభోగాది సకలసుఖములసంగతి శ్రీభగవద్గీత 9 అధ్యా॥ 21, 22శ్లో॥ పూర్వార్థమున చెప్పబడెను. భగవదంశమయిన ఐరావతముపై గూర్చుండి యింద్రుడు వినోదార్థమై బయలువెడలగా నతనితోడ సేనాపతులగు గంధర్వ విద్యాధరులును, నాట్యమాడుచు రంభాది యప్సరసలును, మృదంగాది వాద్యములవాయించుచు కిన్నర కింపురుషులును, అభిముఖులై స్తోత్రములుచేయుచు సిద్ధచారణులును పోవుచుండిరి. నృత్యముసల్పు అప్సరసల కాలిగజ్జల ధ్వనియు, వాద్యవిశేషముల, పాటకులశబ్ద మేకీభవించి నాదబ్రహ్మస్వరూపముగ నుండెను. అపుడు భగవదంశసంభూతుడును, నిగ్రహానుగ్రహశక్తి గలవాడును అగు దూర్వాసమహర్షి యింద్రునికడకై, తాను పార్వతి నారాధించి యామె ప్రసాదమునపొందిన పుష్పమాలను, సకలసౌభాగ్యములు వృద్ధియగుటకైకోరి యింద్రునికిచ్చెను. కౌపీనధారియై భిక్షుకరీతినుండిన ఋషిమహిమమును మరచిన యింద్రుడాతడనుగ్రహించియిచ్చిన పుష్పమాలను తన యేనుగు మెడలో వేసెను. ఐరావత మాదండను కాలిక్రింద వేసికొని నలిపెను. ఐశ్వర్యమదాంధమనస్కుడు యింద్రునిచేత పుష్పమాల రూపమునగనుండు పార్వతియనుగ్రహమునకు కలిగి

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

న పరిభవయనుజూచి దూర్వాసమహర్షి చేతులు పిసికికొని కన్నులెర్రజేసి చూచెను. అచటనుండిన వారెల్లరును నేదో కీడు మూడనున్నదని తలచి చూచుచుండిరి ఇంద్రా! యీస్థానమునకు వచ్చుటకే అనేక సత్క్రియలు సలుపవలయును. ఇట్టి స్థానమునకు నీవు ప్రభువుగనున్నావు. దీనిని నీవు కాపాడుకోజాలవైతివి నేను నిందాస్తుతులను సమముగ జూచువాడను. కాన నీవు నన్నవమానించితివని కోపించను. మదాంధమయిన జంతువు కాన నేనుగుపై దోషమెంచరాదు. పార్వతి యనుగ్రహమును వ్యర్థపుచ్చినందున నీ కీగొప్పపదవి పోవుకాలము సమీపించినది నీవు నీయిల్లు చేరునంతలోపల నీరైశ్వర్యము నీశత్రులపాలగును అని దూర్వాసమహర్షి శాపమిచ్చెను. భగవద్గీతయందు కామ్యకర్మచేసి స్వర్గమును గోరరాదనుచుండగ స్వర్గము నింత కొనియాడనగునా యనిన, వేదము కర్మకాండమును జ్ఞానకాండమును జెప్పి స్వర్గముయొక్క సౌఖ్యమునుదెలిపి యీసౌఖ్యమునే యెల్లవారును కోరుదురని అనూయజెంది స్వర్గము తక్కువయినదని చెప్పినదని చమత్కారముగ సమాధానము చెప్పబడెను. శాపగ్రస్తుడయిన యింద్రుడైరావతము దిగి క్షమింపుమని ఋషిని ప్రార్థింపగా నతడు తనశాపము ననుభవించి తీరవలసినదేయనియు, విష్ణువును శరణుపొందుమనియు జెప్పియంతర్ధానమాయెను. ఇంద్రుడు రాత్రియంతయు చింతించుచు కాలముగడిపెను. బలిచక్రవర్తి యీసంగతిదెలిసి చతురంగబలములతోడ నింద్రునిమీదికి దండెత్తివచ్చి యతనితో ఘోరముగ పోరి రాజ్యమును వశపరచుకొని యింద్రుని సింహాసన మాక్రమించుకొనెను. అధికారమునుండి తొలగింపబడినవాని జాబు తన పూర్వపు కింది యధికారులకు భయము కలిగింపనిరీతి, పూర్వము దానవులను దునుముచుండిన దేవతలబాణము అపుడు పనిచేయకపోయెను. ఇంద్రాది దేవతలు రాజ్య, మాన, భ్రష్టులై పారిపోయిరి. బలిచక్రవర్తి సుధర్మ యనుదేవసభ నలంకరించి, తేనవారికి గొప్పయుద్యోగము లిప్పించి యమయాతనల ననుభవింపుచుండిన దైత్యులను విడిపించి, యమునిస్థానము నధిష్ఠించియుండు దైత్యునికి యుద్యోగమిచ్చుటకై మహర్షుల నాయమలోకమున బడద్రోసి, వాయు యింద్రాదులపరముగ వేదముచెప్పు మహర్షుల నెన్నితరిమివేసి, వేదమంత్రముల తన, తనమంత్రుల, పరముగ జెప్పునట్లాజ్ఞాపించి హవిర్భాగములు, తాను తనమంత్రులు పొందుచుండిరి. అచ్చటచ్చట దాగియుండిన యింద్రాదిదేవత లొక్కటిగ మందరపర్వతమున గలిసికొని తమగతికై చింతించి, భగవద్గీత 2 అధ్యా॥ 7 శ్లో॥న అర్జునుడు మతిచెడి కృష్ణుని శరణుజొచ్చినట్లు వారు తమయాచార్యుడగు బృహస్పతిని శరణుజొచ్చిరి. పైవారి శరణాగతివలన కష్టమున నాచార్యుని నాశ్రయించి చేరవలసినతావున చేరవలయునని భావమేర్పడుచున్నది. ఇంద్రాదులు గొప్పయపరాధము చేసియుండుటచేత వారిని కాపాడుటకై యత్నించినయెడల తనకుసహా శాపముకల్గునని యెంచి బృహస్పతి తనతాతయగు బ్రహ్మదేవునియొద్దకు వీరలను బిలుచుకొనిపోయెను.

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

బృహస్పతితోడబోయిన యింద్రాదులు బ్రహ్మదేవునికి నమస్కరించి స్తోత్రముచేసి యం జలిబద్ధులయి మదాంధకారమున తాముచేసిన కార్యమాతనికి విః పించి, నీచే సృష్టింపబడి నీబిడ్డలమైయుండు మమ్ము తండ్రివగు నీవు కష్టమున గాపకున్న నితరసాధనమేమున్న దని విన్నవించిరి ఇట్లు విలపించు యింద్రాదులజూచి మీరు పార్వతి ప్రసాదోల్లంఘనము చేసియున్నారు. నారాయణి (పార్వతి) తిరస్కారమునకు నారాయణ ప్రసాదము కావలయునని బ్రహ్మచెప్పెను. ఇంద్రాదులీమాటలువిని ప్రకృతిబంధముగల మీవద్దవచ్చుటకే భయపడిన మేము ప్రాకృతరహితుడగు నారాయణునివద్దకేగి యతనితో నెట్లు విన్నవించుకొనగలమని చెప్పిరి ఇంద్రాదిదేవతలారా! మిమ్ముగావ నాతరముగాదు. మీరు క్షీరసముద్రమునకు చేరుడు. నేనువచ్చి నారాయణునికి మీదుస్థితి నెరిగించెదనని బ్రహ్మచెప్పగా యింద్రాదులు క్షీరసముద్రమునకు బోయి బ్రహ్మకై యెదురుచూచుచుండిరి. బ్రహ్మదేవు డంతలో నచటికిబోయి తాను ప్రకృతిబద్ధుడగుటచేత స్వామిసమీపమునకు పోజాలక గట్టుననుండియే నారాయణా (అనగా క్షీరసముద్రశాయీ) అనిపిలచెను. స్వామి ఆలస్యము చేయుటగని బ్రహ్మ భగవద్గీత 9 అధ్యా, 22శ్లో. అనన్యభావముతో తలచువారి యోగక్షేమములను వహింతునంటివి. ఇపుడాలస్యమేల చేయుచున్నావు. లక్ష్మయైనను నీకు చెప్పలేదా, నిన్ను మించినదైవములేదని నిరంతరము నీకీర్తిని నెంతోకొనియాడుచున్న నాపై కోపమాయని ప్రార్థించెను. బ్రహ్మవేదములనుపఠించి తనకీర్తిని ప్రచారింపుచుండుట నిజమెకదాయని తలచి స్వామి ప్రత్యక్షముకాగా బ్రహ్మదేవుడతనికి సకలసంగతులు విశదపరచెను. యుద్ధముచేసి రాజ్యము సంపాదింపుడని స్వామి యుక్తిచెప్పెను. శాపమున్నది. ముందు నష్టపడియున్నారము, బలహీనులము, స్వల్పసంఖ్యగలవారము అని వారు మొరపెట్టిరి. క్షీరసముద్రమందలియమృతమును పానముచేయుడు అసురులతో స్నేహము కల్పించుకొని వారితోగూడి మందరపర్వతము తెచ్చి పాతాళముననుండు వాసుకిని దారముగజుట్టి సముద్రమును జిలికి అందువచ్చు అమృతము భుజించిన మీకు బలము కలుగునని స్వామిచెప్పెను. ఇంద్రాదు లపుడు బలముగల యసురులుసహా ఆయమృతపానము చేసినటులైన బలహీనులమై యుండుమాకన్న నెక్కువ బలాఢ్యులగుదురేయనియడుగ, అన్ని శ్రమలు పడుటకు వారు, అమృతము భుజించుటకుమీరు అధికారు లగుదురు. మీరుప్రార్థించినపుడు దర్శనమిచ్చెదను అనివాగ్దత్తముచేసి నారాయణుడంతర్ధానమాయెను. బృహస్పతి దైత్యులతో సంధిచేసికొనుటకై శుక్రాచార్యునింటికిపోయి యతనిచే పూజింపబడి నాశిష్యులకును నీశిష్యులగు దైత్యులకును సంధిచేయుమనిచెప్పి బలిచక్రవర్తిని జూడగోరి యతనితోడ సభకుపోయెను. బలి బృహస్పతిని పూజించి సంధితనకు సమ్మతమనియు నితర దైత్యులభావము తానెరుగననియుచెప్పి బృహస్పతితెచ్చిన సందేశమును దైత్యుల కెరింగింపగావారుఅమృతమునందాశచెందిసంధికిసమ్మతించిరి. కశ్యపుని పెద్దభార్యయగు అదితిపు

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

తుడుగనుంకట చేతదేవాదులుతమకుజపూనీయులనియెంచిబలితానెవారిసందర్శనార్థమైపోయెను ఈకార్యమంతయుమహర్షీకేశునిసంకల్పము చేతజరిగెను. ఇంద్రుడు కపటస్నేహభావముతోబలి నెదుర్కొని మీరుమహాసామర్థ్యముని కొనియాడి, అమృతార్థమై క్షీరసముద్రమథనము చేయగోరెను. దేవదానవులు అనేక సహస్రయోజన పరిమాణము కలిగి పర్వతములతోను ఆశ్రమములతోను వృక్షములతోను గూడియుండు మందరపర్వతమును భగవత్సంకల్పమున కదలించిరి గాని దాని నెత్తుకొని పోజాలకుండిరి. భగవంతు డాపర్వతమున ప్రవేశించగావారనాయాసముగపర్వతముదెచ్చిక్షీరసముద్రమునవేసిరి. అపుడాపర్వతములోపలపడిపోయెను ఉభయపక్షులవారు స్వామిని ప్రార్థించగా భగవంతుడపుడు కూర్మరూపియై పర్వతమును పైకి దెచ్చి సరియైనస్థలమున నిలిపెను.

భగవద్గీత 10 అధ్యా. 28 శ్లో॥న చెప్పబడిన భగవదంశసంభూతమైన గొప్పశరీరముగల వాసుకిని దేవతలుపిలిచిరి. భారముచేత రాజాలకపోగా స్వామిదానిని పైకిదెచ్చెను. అనేకసహస్రయోజనములు గల పర్వతమును వాసుకి రెండున్నరచుట్లుగ చుట్టుకొని నూరుయోజనము లొక్కొకప్రక్క దేవదానవులు పట్టుకొనుటకై కొంతశరీరమును విడిచియుంచెను. పాముయొక్క శిరోభాగ మెవరుపట్టుటయని యుభయులు యోజించుచుండగా స్వామివచ్చి గౌరవార్హులగు దేవతలే శిరోభాగము పట్ట నర్హులని తీర్మానించెను మేమే యాగౌరవమునకు దగినవారమని చెప్పి దానవులాసర్పము శిరమును బట్టుకొనిరి. భగవంతుడిట్టి యుక్తిచేసి విషపార్శ్వము నసురులచేత బట్టించెను. భగవద్గీత 7 అధ్యా. 14 శ్లో॥ అట్లు భగవన్మాయ వానికి తెలియకపోయెను- ఉభయపక్షులు చిలుక నారంభించినపుడు శ్రమకలిగి వాసుకిశ్వాసవిడిచెను. ఆవిషమునకు సహించక దైత్యులు మూర్ఛనొందుచుండిరి. స్వల్పసంఖ్యాకులగుటచేత దేవతలును మూర్ఛనొందుచుండిరి. సర్పమునకధిక శ్రమ కల్గెను. పర్వతము కదలుచుండెను. ఈకార్యమగుట కష్టమని యోచి స్వామి యనేకరూపములెత్తి అసురులందును దేవతలందును వాసుకియందును జొరబడగా వానికపుడు విశేషబలము కలిగెను. అడుచుండు పర్వతముయొక్క కొనలో స్వామికూర్చుండి వేదమున వర్ణిపబడునట్లు సహస్రబాహువులతో నాపర్వతమును బట్టుకొని, ఆపర్వతమును మరియొక పర్వతమణచినట్లు ప్రకాశించెను. బ్రహ్మాదిదేవతలపుడు పుష్పవర్షము గురిపించిరి. స్వామి పర్వతముపైన మధ్యక్రిందనుండి, సర్వశరీరములందుండి సర్పమునందుండి యాకార్యము జరిగించెను. స్వామి కొంతశ్రమయని కుకుడనెను. ఆసమయమున జలజంతువు లల్లాడుచుండెను. అపుడును ప్రయోజనము లేకుండుట గని స్వామి దట్టికట్టి దేవతలతోడ క్షీరసముద్రమును మథించెను. అపు డతనిరూప మెట్లుండిన దనిన మేఘశ్యామలుడై, కనక పీతాంబరుడై కర్ణకుండలములు వెలుగగా పురుషోత్తమ లక్షణములతో నాల్గుభుజములతోనుండి, భక్తులకభయము అభక్తులకు భయముకలుగుటకై తాను

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

చలించెను. స్వామిని దూరమునజూచునపుడు పర్వతమిదియో అదియో యని తోచుచుండె
ను. కష్టమయిన కార్యమును తగువైనవానిని పట్టి సాధింపవలయు నని నీతి.

16 మోహినిఅవతారము, అమృతదానము.

అమృతాపేక్షులగు దేవదానవులు మందరపర్వతమునకు వాసుకినిజుట్టి శ్రీహరితో
డ క్షీరసముద్రము చిలుకగా సముద్రమునందుండిన చెట్లుతీగెలు మొదలగువానియొక్క
విషముకూడ నీటిపైకి పొంగివచ్చి తేలెను. అపుడు గాఢాంధకారము క్రమ్ముకొని సూ
ర్యచంద్రాగ్నులను పగటిదీపములట్లు చేసెను. అనగా ప్రకాశములేకుండునట్లు చేసెను.
విషగాలి నక్షత్రలోకమునకు వ్యాపించి తారలు రాలజొచ్చెను. పొంగుచుండిన సముద్ర
పునీటియలలు కొండలమోది యవి పిండియగుచుండుటయు, వృక్షములు పశుపక్షిసరీసృప
ములు తిమితిమింగలములు అత్యల్పమైన నీటిస్పర్శచేత నాశమగుచుండుటయు గాంచి దే
వదానవులు నలుముఖముల పారిపోయిరి. భగవంతుడే శరణమని దృఢముగ నమ్మియుం
డిన బ్రహ్మయొక్కడచ్చట నిలిచియుండి చింతించి. యీవిషముచేత చావవలసినదియేనా,
కడపట అమృతమే పైన పుట్టునాయని భగవంతుని నడిగెను. హరియపుడు, బ్రహ్మా! భయ
పడకుము. మనమును పారిపోయిన కార్యసాధనమెట్లగును తగునేర్పాటు చేసెదనని చె
ప్పి శివునిస్మరించగా నతడు పార్వతీసమేతుడై ప్రత్యక్షమాయెను. భగవంతునికీకార్య
ము కష్టమైనది కాన అతడు శివునిదలచెనని అద్వైతులును, స్వల్పకార్యము తానేల చేయ
వలయునని యెంచి తనకు కింకరుడైన శివునిచే నాకార్యము చేయింపదలచెనని ద్వైత
విశిష్టాద్వైతులును చెప్పుచుందురు. శివునియాజ్ఞచేత విషములోలగి దూరముననిలచినను, మ
రలవచ్చునను భీతిచేత దేవాదులొక్కరుగ శివునికిమనసారశిరసానమస్కరించితమ్ముకావు
మని ప్రార్థించిరి. భగవద్గీత 10 అధ్యా॥ 22శ్లో॥వలె సామవేదస్వరూపుడగు భగవంతుని
పాడుచుండు శంకరుడు హాలాహలమును మ్రింగుటకైయెంచి పార్వతి యనుమతికోరగా
నాసాధ్వి పరులకు హితమగు నీకార్యమును తప్పకచేయుడని చెప్పెను. పరు
లకు హితముచేయుమనిచెప్పు భార్యయే భార్య. ప్రమథగణములు తామువిషముద్రావెద
మని శివునియాజ్ఞ కోరగా, బ్రహ్మాదులు పడుపాట్లు చూడుడు. మీకాకార్య మసాధ్య
ము. స్వామిభక్తిని దెల్పు మీమాటలకే సంతసించితినని చెప్పి కరుణానిధియగు శి
వుడావిషము నరచేతనుంచి నలిపి నోటవేసికొనెను. విషము లోపలపోయి తనపతికేమి
హానిచేయునోయని పార్వతి చింతించెను. లేకదేవీభాగవతమున జెప్పబడినటుల శివునిగర్భ
మున నుండు ప్రాణికోటికి హానిగలుగునని యెంచి పార్వతి తనవామకర మతనికంఠము
ననుంచెను. ఆమెకరస్పర్శచేత నావిషము కంఠముననే నిలిచెను. ఆశ్రితులను సంసారబం
ధమునుండి విడిపించునదియును, తనచేతినుంచినచోట నమృతము పుట్టించునదియు నగు

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation, Kolkata. Digitization: eGangotri.

పార్వతీకరస్పర్శచేత శివునికి గొంతునందు కాగియుండిన యుష్ణ మారిపోయెను. విషము కంఠమునగలవాడగుటచేత నీలకంఠుడను, విషకంఠుడు, శ్రీకంఠుడని శివునికి పేరుకలిగెను నిర్మలమైయుండిన జగత్తును భగవంతుడు బ్రహ్మకు జూపెను. దేవాసురులు మరల సముద్రమును మథించగా నందుండి ఐరావతము, ఉచ్చైశ్శ్రవము, అప్సరసలు, కౌస్తుభమణి, పారిజాతవృక్షము, చంద్రుడు పుట్టిరి. సముద్రమున బుట్టినవాని నొక్కొక్కరొక్కటిగ నెత్తుకొనిరి. పిమ్మట శ్రీశబ్దముచేత చెప్పబడు లక్ష్మీదేవి పుట్టెను. శ్రీశబ్దమున కర్థమేమనగా ప్రజలప్రార్థన విని స్వామికి వినిపించునదనియు, పురుషకారమునకై ప్రజలచేత నాశ్రయింపబడి తనభర్త నాశ్రయించునదనియు, భక్తుల కామక్రోధదోషముల పరిహరించి, జ్ఞానభక్తివైరాగ్యము లిచ్చి మోక్షయోగ్యులను చేయునదనియు నేర్పడుచున్నది. శ్రీశబ్దవిచారమే సకలార్థముల నిచ్చునని యామునాచార్యులవారి చతుశ్శ్లోకియందు లక్ష్మీవైభవము చెప్పబడియున్నది. లక్ష్మీదేవిపుట్టగనే విచ్ఛిన్నమైన మెఱుపువలెగాక అవిచ్ఛిన్నమైన ప్రకాశము కలిగెను. దేవదానవులామెను నివ్వెరపడి చూచుచుండగా పుష్పమాల చేతనుంచుకొనియే పుట్టినయామహాలక్ష్మి వారినందరి నిరాకరించి యోజించి పీతాంబరధరుడును ప్రభువైనవాడును పరోపకారార్థముగ సముద్రమును చిలుకుచుండువాడును నగు హరిని సమీపించి యెల్లవారిసమక్షమున తన చేతిపూలహార మాతనికి కంఠసీమ నలంకరింపజేసి యతని తనభర్తగవరించి ప్రక్కనిలచెను. అపుష్పహారమందలి మకరందపానమునకైవచ్చిన తుమ్మెదలు ఝుంకారముసేయుచుండెను. తన్నువరించి తనప్రక్కనిలుచున్నలక్ష్మీదేవిని వైకుంఠమునకు బంపుటయు లేక తనప్రక్కన నుంచుకొనుటయు తగదనితలచి హరి యామెను తనయురమునందు నియమింపగా నామె తాను స్వయముగ హరిని వరించినందుకు కొంతసిగ్గుపడి యతని వక్షస్థలము తనకు వాసస్థానముగ జేసికొనెను. లజ్జాభయములవీడుమని హరియామెను తనహస్తముతో నదిమిరొమ్మున గూర్చుండబెట్టుకొనెను. హరివక్షస్థలమున వెల్గు లక్ష్మీదేవి దేవతలపై తనకటాక్షమును బ్రసరింపజేయగా వారికి ధైర్యస్థైర్యబలములు కలిగెను. బృహస్పతియు, దేవతలును, తామరపుష్పాసనమున మహాలక్ష్మినిగూర్చుండబెట్టి గొప్పమేఘములు తెచ్చిన జలమును దిగ్గజములు కలశములతో తేగా స్తోత్రములుచేయుచు ఆమెకభిషేకము గావించిరి. నీభర్తయందు నీకిట్టిగౌరవము చేయబడినందున నీవెట్టిఘనురాలవని వేదాంతదేశికులు మహాలక్ష్మిని స్తోత్రము చేసియున్నారు. కశ్యపునిపుత్రులు అమృతముకలుగకుండుటజూచి యోగభ్రష్టులట్లు కార్యభ్రష్టులగుదుమేమో యని యోజించి, స్వామినాభికమలమున బుట్టినవాడును, అతనిపుత్రుడును, 'అతనిప్రక్కన నుండువాడును అగు బ్రహ్మను జూచి భవిష్యద్వృత్తాన్త మెట్లగునని యడుగగా బ్రహ్మ ఆసంగతి సర్వేశ్వరుడెఱుగునేగాని నాకు తెలియదనిచెప్పెను. అప్పుడొక వెలుగుకలిగి అందొకపురుషుడు పుట్టెను.

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

పరీక్షిన్మహారాజా! వినుము. అతఁడు స్వర్ణకలశమున అమృతముఁ దెచ్చెను. అతఁడు కోటిమన్మథాకారుఁడై ఒకే తేజఃపుంజమై యుండి ప్రకాశించెను. అతఁడు లక్ష్మీదేవిని పెండ్లాడిన, దేవతలకై సముద్రము చిలుకుచుండిన, భగవద్గీత 5 అధ్యా 29 శ్లో॥నను, 9 అధ్యా 24 శ్లోకమునను చెప్పఁబడిన విష్ణ్వంశసంభూతుఁడు ధన్వంతరి నామకుఁడు. అతఁడు తెచ్చిన యమృతము యొక్క వాసనఁగని, అతఁడే ఆయమృతమును మ్రింగునేమోయని యోజించి, దైత్యులాతనియొద్దనుండి అమృతమును బలాత్కారముగ దీసికొని పారిపోసాగిరి. దేవతలీయన్యాయమును జూచి, స్వామీ! అమృతమును మాతోడ దిలికి తెప్పించితివి, నీవే మావద్ద నుండియిప్పించవలయును. నిన్ను నమ్మియే మేమింత శ్రమపడితిమి ద్వేషులగువారు మాకమృతమీయరు నీవూరకుండిన మాగతియెట్లు అని హరిని స్తోత్రము చేసి శరణుఁజొచ్చిరి. హరియు ధన్వంతరియు నంతర్ధానమైరి. ఏనమ్మికతో మీతండ్రిని బిలుచుకొనివచ్చితివి. ఇపుడతని పిలుచుకొనిరమ్ము అని దేవతలు బ్రహ్మదేవుని పీడింప నారంభింపగా నతఁడు, తండ్రీ! రక్షింపుమని హరిని ప్రార్థించెను అపుడు గొప్పప్రకాశముతోడ స్వామి మోహినిగ నవతరించెను. సామదానభేదదండోపాయ నిపుణుఁడగు హరి దైత్యుల యకృత్యమునకు కోపించి వారమృతము బడయుట కనర్హులని యెంచి చరాచరప్రపంచమును మోహసముద్రమున ముంచునటులను, కవులకు వర్ణింపశక్యముకాకుండునటులను, ఇట్టిరూపమని చెప్పనలవికాకుండునటులను నుండు రూపము నెత్తెనని తలఁచెను శత్రులు తమ్ము తరుముదురను భయముచేత వెనుకకు తిరిగిచూచుచు పోవుచుండిన దైత్యులు చంద్రునియట్లు చల్లగనుండు స్వామిని జూచి యతని కడకంటిచూపుల చేత సమన్మథవికారులై పోవుటమాని నిలిచిరి.

హరి వారిని జూచినపుడు యెవ్వని బాధింప నాజ్ఞాపించునోయని మన్మథుఁడు సిద్ధుఁడైయుండెను ఒక్కొక దైత్యుఁడును ఆజగన్మోహిని నన్నే చూచుచున్న దనుకొనునట్లు చేసి హరి వారినట్లు కొంతవశపరచుకొని, నాకు అణఁగని వారినిట్లు తునిమి వేయుదునని తెల్పునట్లు చెండునొకటిని క్రిందికి కొట్టుచు ఆడుకొనుచు, మేఘసమూహమునుండి వీడిపడిన మెరుపుతీగవలె ప్రకాశించెను. దివ్యాభరణభూషిత యగు మోహినీదేవత రాక్షసులకుగొంతదూరమున పాడుచును చెండు నాడుచునుండి తన సంకల్పము చేత నాచెండు రాక్షసుల మధ్యలో వేసి దాని నెత్తుకొనుటకై పోయినటుల పరుగెత్తిపోయి జారిపోవుచుండిన పయ్యెద సిగ్గుతో కప్పుకొనుచు దానవులమధ్య నిలచెను. దేవతలా దివ్యరూపమును జూచి యీమె భగవంతునిచేత బంపబడినదో లేక భగవంతుడే యీరూపున వచ్చెనో యని తలచిరి. హరినిజూచి చిత్రాకారులైయుండిన దానవులు యీమె ననుభవించువాఁడే పురుషుఁడని తలచి నీవెవ్వరిదానవు, నీపేరేమి, నీవెందుకిట్లొంటరిగ సంచరించుచున్నావు. ఇచటికేలవచ్చితివి అని యడుగగా హరి అమృతవాక్కులతో ఓరా స్త్రీని జూచి యిట్లాడుటతగునాయని కోపముతో బల్కెను. దానవులు, అమ్మా! నీవు తల్లివలెనున్నావుగాన జ్ఞానులనుగ మా

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

కీ యమృతమును పంచియిమ్ము అనియడుగగా మోహినియందఱకు నేనెవరికెంతయిచ్చిన నంతతో తృప్తిపడవలయును, హెచ్చుతగ్గులుగ నున్నదని నన్నడుగరాదు. మీరిందుల కొడంబడుదురేని మీ కీయమృతమును నేనే యిచ్చెదనని చెప్పెను. దేవతలామెయందలి భక్తివిశ్వాసములచేతను దైత్యులామెసౌందర్యమునందలి మోహముచేతను అందునకియ్యకొనిరి దేవదానవుల నిరుప్రక్కల నిలువబెట్టి అమృతకలశము చేతబూని నడువలేని యట్లొయ్యారముతో నడచుచు తనకాలిగజ్జెధ్వనిచేత రాక్షసుల యుల్లముల ఝల్లుమన చేయుచు, తనవీక్షణములచేత వారిని మోహసముద్రమున ముంచుచు యెల్లవారిని గూర్చుండ నియోగించి తానటునిటు తిరుగుచుండెను. వివాహసమయమున గౌరీదేవిని బూజించి వచ్చుచుండిన రుక్మిణీదేవిఁజూచి రాజులెల్ల మూర్ఛనొందినటుల, వీరమోహినియు సుమధ్యయు రత్నఖచితమైన ఒడ్డాణమును ధరించినదియునగు మోహినినిజూచి దైత్యులు మూర్ఛనొందుచుండిరి గాలిచేత పయ్యెద వీడిపోవుచుండుటకు సిగ్గుజెంది మోహిని దేవదానవుల కన్నులు మూసికొనుడనియు నిట్లన్నందుకు కోపింపకు డనియు వారిని వేడి వారిమధ్యతిరుగుచుండగా నామెను జూచి దైత్యులు నీవే మాపాలిధనము, రాజ్యము,బలము,ప్రాణమునుసర్వమునీవేను. నీవెట్లుచేసినను సరియేను. మాకమృతము లభించినను లభింపకున్నను సరియేను అనిరి కన్నులు మూసికొని నోరులు తెరచికొనియుండు దేవదానవులమధ్యసంచరించుచుండిన మోహిని నవరత్నఖచితమైన గరిటెతో అమృతమునెత్తి దేవతలనోట వేయనారంభించెను. ఆమెకాలిగజ్జలధ్వని విని నానోటవేయును నానోటవేయునని ప్రతిదైత్యుడును తలచుచుండెనుగాని అమృతము ఆయిపోవుటచేత పాత్రకు తగులుచుండు గరిటెశబ్దమువిని అందొక్కదైత్యుడు లేచి దేవతలప్రక్క గూర్చుండెను. మోహిని వానినోటసహా కొంతయమృతముం బోయగా సూర్యచంద్రులతడసురుడని తెల్పిరి. వాడాయమృతమును మ్రింగులోపల హరి వానికంఠమును చక్రముచేత ఛేదించెనుగాని అమృతస్పర్శచేత వాడు సజీవుడై వానితుండెములు రాహుకేతువులై ఆదిత్యాది గ్రహములతోడ చేరెను. పట్టిపాత్రశబ్దమువిని తదితరదానవులు మోసము జరుగుచున్నదని తెలిసి కన్నులుతెరచిమాడగా మోహిని రిక్తఅమృతపాత్ర వారిముందుంచెను. మోసకత్తె దీని నూరకవిడువరాదు కొట్టుడని రాక్షసులు పలుకుచుండ, పరీక్షిన్మహారాజా, మాయావేషధారియగు హరి తననిజరూపుజూపి గరుడారూఢుడై వైకుంఠమునకేగెను. మమ్ము మోసపుచ్చితిరికదా యని దైత్యులు దేవతలమీదికి యుద్ధమునకుబోయిరి. అమృతపానముచేత బలాఢ్యులైయుండిన దేవతలసురుల గెల్చిరి అని శుకుడెఱిగించెను.

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation Kolkata. Digitization: eGangotri.

17 వామనావతారము, బలిచక్రవర్తి యుపాఖ్యానము

అమృతపానముచేత నధికబలాఢ్యులైన దేవతలు అసురులనుజంప శక్తికలిగినవారై యట్లైచేసిరి. కాని యందు నముచియను అసురుని జంప నింద్రునివశము కాకపోయెను. వరప్రసాదియగు వీడు రాత్రింబవళులందును, తడిగల తడిలేని వస్తువులచేతను చావడని యశరీరవాణి పలుకగా నింద్రుడాసంగతి దెలిసి, వాని దివసప్రారంభమునకు మునుపు, రాత్రియొక్క అంతమునందును అనగా ప్రాతఃకాలమున, తడియై వేడియైయుండు నురుగుతో జంపెను. ఈసంగతి వేదమునం దున్నది. దీని శుకుడు పరీక్షిత్తునకుచెప్పెను. సూర్యోదయాత్పూర్వము స్వామి గరుడారూఢుడైవచ్చి శుభము కలిగించెను. శంకరుడు దానవుల మోసపుచ్చినట్టి మోహిని యవతారమును జూపుమని హరినిగోరగా నతడు నీవారూపమును జూచి సహింపజాలవని చెప్పిచూచెనుగాని శివుడు మొంకిపట్టుపట్టుటచేత స్వామి తన మోహినియవతార మాతనికి జూపెను నానావిధపుష్పములచే నలంకరింపబడియుండినముడి జారగా సవరించుకొనుచుండునదియును, తనకటాక్షవీక్షణముచేతమనసును హరించునదియును, జారినపైట కప్పుకొనుచు చెండాడుచు పాడుచువచ్చినదియునగు మోహినీదేవిని జూచి పార్వతీశుడు భగవద్గీత 7 అధ్యా॥ 14శ్లోకమట్లుభగవన్మాయచేత నాక్రమింపబడి ఆదివ్యరూపునందు మిగుల అభిలాషజెంది పార్వతి చూచుచుండుటను పరియోజింపక ఆజగన్మోహినివెంటబడి పోవ నారంభించెను. కొంతకాల మిట్లు తనచిద్విలాసము చూపి హరి శివుని నూరడించి వైకుంఠమున కేగెను. పిమ్మట రెండధ్యాయములందు శుకుడు మనువులసంగతి చెప్పి బలిచక్రవర్తిసంగతి చెప్ప నారంభించెను.

దేవదానవుల యుద్ధమున బలి యోడిపోవుటయే కాక యింద్రునిచేత జంపబడగా శుక్రుడతని సంజీవినియను విద్యవలన బ్రతికించెను. అప్పటినుండియు బలి తన యాచార్యునిపట్ల మిగుల భక్తిశ్రద్ధలతో మెలగుచుండెను. తన్నత్యంతాదరమున జూచుచుండు బలియందు శుక్రునికి కృపగలిగి యతనిచేత విశ్వజిత్తను యాగము చేయించగా మంత్రబలముచేత రథమును రథ్యంబులు సింహధ్వజము కలిగెను. శుక్రునిదయచే యుద్ధసాధనము లేర్పడెను. బలి వాటిసహాయముతో నింద్రునిజయించెను. పలుమరీగతి ననుభవించుచుండు యింద్రాదుల నారాధింపరాదనియు, పునరావృత్తిరహితమైన మోక్షమునే గమనింపవలయు ననియు శుకుడనెను. ప్రహ్లాదుని పుత్రుడు విరోచనుడు. ఆతనిపుత్రుడు బలి. ఈబలి తనపుత్రునిరాజ్యమపహరించుట గని కశ్యపుని పెద్దభార్యయగు అదితి దుఃఖించుచుండెను. కశ్యపు డాహ్నికమునకు బోయినపు డామె దుఃఖించుట గని మనమునేయు ఔపాసనమున కేమైన హానిసంభవించెనా. అతిథి సత్కారమున కేమైన భంగము కలిగెనా. లేక, నీ వాచరించుచుండు పాతివ్రత్యమున కేమైన తక్కువాయెనా యని పరిపరివి

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

ధముల దనపత్ని నడిగెను. మోహిని యవతారము అమృతపానము మొదలగు కార్యములెల్ల వ్యర్థయగునట్లు నాపుత్రునికి రాజ్యచ్యుతి కలిగెనని యామె తనపతికిజెప్పి దుఃఖింపగా నాతడు యజ్ఞబలము కలిగియుండువారిని జయించుట కష్టమైన కార్యమైనను యుక్తిగ నీపుత్రునికి రాజ్యమిప్పించెదను. నీవు నారాయణునిగూర్చి తపమాచరింపుమని యాజ్ఞాపించెను. భర్తయాజ్ఞగొని అదితి క్షీరము నాహారముగ జేసికొని నారాయణుని గూర్చి తపమాచరించెను గాని స్వామి ప్రత్యక్షము కాకుండుటగని యామె స్వామీ! పతియాజ్ఞగొని సదా నిన్నేతలంచుచు వ్రతమాచరించుచుండు నాశరీర మాహారము లేకపోవుటచేత కృష్ణపక్షచంద్రునిపగిది క్షీణించుచున్నది. ఇకనైనను నాకు ప్రసన్నుడవగుమని ప్రార్థింపగా, స్వామి శంఖచక్రధరుడై పీతాంబరధారియై ప్రత్యక్షమాయెను. ఆపరమాత్మని గని యదితి లేచి భక్తితో నమస్కరించి స్తోత్రముచేసి తనదుఃఖమును దెల్పగా నతడామెతో నీగర్భమున బుట్టి నీ కోర్కె కొనసాగించెదనని చెప్పెను. అపుడామె నీపేరుచెప్పినను, చెప్పదలచినను పంచమహాపాతకములు పోవును. నీనామస్మరణచేత గర్భవాసముండదు. అట్టి ప్రభావముగలనీవు నాగర్భంబున వాసంబుసేయుట విస్మయావహముగ నున్నదని స్వామితో విన్నవింపగా మహాత్ముడు నేను వైకుంఠమున నుండినను సూర్యమండలమున నుండినను సాధులహృదయమున నుండినను నీగర్భమున వాసముసేయుచుండినను నిత్యానందజ్ఞానస్వరూపుడనయ్యే యుందును. కర్మలేపముచే బుట్టు ఆత్మలకే కష్టమనిచెప్పి యంతర్ధానుడాయెను. మరియు హరి పయోవ్రతమాచరించిన యదితిగర్భమున ప్రవేశించెను. (పూర్వమునపృశ్నియను నామె తనభర్తతోడతపమాచరింపగా స్వామి ప్రత్యక్షమాయెను. ఆదంపతులపుడు నీవంటిపుత్రుడు కావలెనని ముమ్మారడుగ హరియట్లే యగుగాకయని ముమ్మారుత్తరమిచ్చి తనంతటివాడు తానెయగుటంజేసి తా నామెగర్భమునబుట్టి పృశ్నిగర్భుడను పేరంబరగెను. రెండవజన్మమున నదితి కాశ్యపులకు వామనుడైపుట్టి, మూడవజన్మమున దేవకీవసుదేవులకు గృష్ణుడై పుట్టెను. భగవద్గీత 4 అధ్యా॥ 6 శ్లో॥ భగవదిచ్ఛచేతనే అట్లవతరించెను.) సాధుగర్భమును విడువనిష్టము లేనందున భగవంతు డవతరింపకుండుట గని బ్రహ్మాదులు ప్రార్థించగా హరి యపుడు ప్రకాశముతోడను ప్రసవయాతనారహితముగను దివ్యలాంఛనములతోడను అమృతమును మోక్షమునిచ్చు ప్రభువై అరణికట్టెలో పుట్టిన నిప్పువలె అవతరించెను. అపు డాపరమాత్ముడు చతుర్భుజములతోడను శంఖచక్ర గదాయుధములతోడను పీతాంబరముతోడను పుండరీకాక్షుడై దివ్యతేజస్సుతోడను మకరకుండలంబులతోడను వేయిచంద్రుల ప్రకాశముతో శ్రీవత్స చిహ్నముతో కంకణహార కిరీటాదులతో దివ్యసూత్రముతో నవరత్నఖచిత పాదసరంబులతో వనమాలతోడను ప్రకాశించెను. వైదికుడగు కశ్యపునింటిదీపము ప్రకాశము లేకుండజేసి హరి తనమేనికాంతిచేత ప్రకాశము గల్పించెను. కశ్యపుడును అదితియును

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

హరి ననేకవిధముల స్తుతించి యీతఁ డారాధింపబడవలసినవాఁడేగాని మనకు బిడ్డగ్రాయుం
డి కార్యమును సాధించువాఁడు కాఁడని దలచిరి. నాటకము లాడువారు వేషమును మార్చు
నట్లుగ నారాయణుఁడు యజ్ఞోపవీతము కృష్ణాజినము త్రిదండము మొదలగు బ్రహ్మచారి
లక్షణములతోఁగూడి బాలుఁడై వెలసెను. ఆదంపతు లాబ్రహ్మచారి రాజ్యమెట్లు సంపా
దింపగలడని చింతించిరి. ఆసందర్భముననే బలిచక్రవర్తి యశ్వమేధయాగము చేయ నా
రంభించుట చేసి వామనుఁ డాయాగశాలకు బోవనెంచి బయలుదేరెను. వామనుఁడైనను అ
తఁడు పాదము నుంచునపుడు భూమి క్రిందికి పైకి కదలుచుండెను సర్వలోకములను దనగ
ర్భమునం దుంచుకొనియుండువాఁడు కాన నాప్రాణులకు శ్రమ కలుగుచుండుటకై ఒయ్యా
రముతో తిన్నగ నడచుచు తన్ను జూచువారికి నీటిబుడగలో యనునట్లగపడుచు వారి మా
నసముల నాకర్షించుచు యితఁడు వేదస్వరూపుఁడని తోఁపించుచు ఆశ్చర్యము పుట్టించు
చు యాగశాలకు బోయెను. సదస్యులు, ఋత్విక్కులు మొదలగువారు వామనుని సంద
ర్శించుచు మీఁదిప్రయోగము తోఁచక యేమియు చేయకుండిరి. యాచించువారి శరీరము
సంకోచముచేత తగ్గినదగునని చూపుటకు స్వామి వామనుఁడయ్యెను స్వామి శేకారతశే
షున్నను బలిని అనుగ్రహించుటకు, యింద్రునికి రాజ్యప్రదానము సేయుటకు, యాచన
హేయమని చూపుటకు వామనుఁడాయెను. సేతువును జూచునంతఁ బాపము, యాచించు
వరకు గౌరవము నిలిచియుండును. కాబట్టి యాచన శునకవృత్తియేను బలి వామనుని
జూచి, మీ రెవరు, మీ రేదియైనను నన్నడిగి నావలన గ్రహించవలయును. మహానుభావుఁడ
వైన నీ కేదియైన దానమిచ్చియే యజ్ఞ మారంభింతునని చెప్పగా వామనుఁడు నాకేమియు
కావలసినదిలేదు. అయినను నీప్రీతికై నాపాదముతో మూఁడడుగుల భూమి నిమ్మని య
డిగెను. బలి యంధులను నాయంతటి యైశ్వర్యవంతుని నింతస్వల్పముగ యాచింపరాదు. నీ
వడిగిన భూమిచేత నీకును నీతోఁ జేరినవారికిని సుఖము గలుగదు. నన్నాశ్రయించినవాఁ డిత
రుని నాశ్రయింపరాదు కాన నింకనేమైన యాచింపుమనెను ధర్మమోక్షములందు తృప్తి
కూడదు. అర్థకామములందు తృప్తి యుండవలయును. అట్లు కాకున్న సంసారము బంధహే
తువగును. భగవద్గీత 4 అధ్యా॥ 22శ్లో॥ లభించినదానిలో తృప్తిపడవలయును ఈసంగ
తి దెలిసియే నిట్లన్నట్లడిగితిని. నా కింతకన్న నెక్కువ యేమియు వ
లదని వామను డొకేపట్టుపట్టుట గని బలి యీతనిమాటలు పండితునియట్లున్న
వి. బుద్ధి బాలుని మూఢునియట్లున్నదని యెంచి చింతించెను. నే నడిగియుండు మూఁడడు
గు లిచ్చుటకు వీనికి శక్తి లేదు కదాయని స్వామి చింతించెను. మూఁడడుగులైన నీ మహనీ
యునికి దానమిచ్చిన చాలునని యెంచి సంతోషించి బలి వామనునికి దానమీయ సిద్ధు
డాయెను. దారపోయుటకై బలిభార్య వింధ్యావళి జలకలశము నెత్తెను.

బలిచక్రవర్తి భార్యాసహితుఁడై వామనమూర్తికి మూఁడడుగులు దానమిచ్చుటకు సి

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

ద్ధుడు కాగా శుక్రాచార్యుడు శిష్యుని జూచి యాతడెవరని యెంచితివి. నీ సర్వస్వమున
గైకొని యింద్రుని కీయబోవువాడు. నీ వీతనడిగిన మూడడుగులుసహా యీయలేక అ
గ్నికుడవగుదువు సుమా. నీ కిపుడు చిన్న పాదమును జూపి పిమ్మట సర్వలోకములను నా
క్రమించునంతటి పాదముగ జేయును. సర్వమును గోల్పోయిన పిదప నబద్ధీకుడవగుటకు
డులు యిపుడు నీ నీయనని యబద్ధమాడుము. ఒక్కయాచకునికి తనసర్వస్వమును దా
పోసి రేపటికి పంచయజ్ఞములు మొదలగు కార్యములకు ధనము లేకుండునట్లు చేసికొను
చేత పుణ్యము కలుగ నేరదని బాగుగ బోధించెను. బలి యందులకు, ఆచార్యా! నీశిష్యు
యుండి, బలిచక్రవర్తియని పేరువడసి, ఇంద్రుని జయించి, ప్రహ్లాదునిమనుమడనై యుం
పదునాల్గులోకముల నాడించి, యీచిన్న బ్రహ్మచారికై భీతిజెంది మూడడుగులభూ
లేదందునా? గురూపదేశ మిదియేనా? నాకెట్టి యిడుమలు ప్రాప్తించినను నరకముప్రా
ప్తమైనను నాసర్వస్వము పోయినను యింద్రపదవిపోయి యాతనిచే జంపబడినను సహిం
దునుగాని యాడినమాట తప్పి యీతనికి దానమిచ్చుట మాననని దృఢముగ నాచార్యు
జెప్పి, వామనునికి భూమిని ధారపోసెను. బలి మంత్రపూర్వకముగ జలమును విడుచున
డు శుక్రుడు నీటిధారపడకుండుటకై జలకలశమునందు రంధ్రమునకు తనకన్నును అ
మువెట్టగా వామను డాసంగతి దెలిసి దర్భతో తిన్నగ పొడిచెను. అప్పటినుండియు శు
క్రుడు యేకాక్షుడాయెను. ఈసంగతి మహాశివపురాణమున నున్నది దాతలచేతి కడ్డప
వారిగతియు శుక్రునివంటిదే యగును. వారికి అంతర్బాహ్యదృష్టులు నష్టమగును. దా
మును పరిగ్రహించిన వామనమూర్తి త్రివిక్రముడై భూమ్యంతరిక్షములందునిండి సత్యలో
కమునకు వ్యాపించెను. త్రిగుణాత్మకమయిన ప్రాకృత వస్తువులన్నియు నామహాత్ము
లో నిమిడియుండెను. అతనియం దొక్కప్రక్క లోకములును మరియొకప్రక్క మహ
ర్షులు మొదలగువారు ఉండిరి. బలి అతనియాచార్యుని, ఋత్విజులు సదస్యు
మొదలగువారిని స్వామియందు జూచెను. త్రివిక్రము డొక్కపాదమును పైలోకముల
ను మరియొకపాదమును క్రిందిలోకములకును శరీరము నంతరిక్షమునకును వ్యాపింపజేయు
టగని శుక్రుడు నామాట విననందున నీకెట్టిఫలము గలిగెనో చూడుమని శిష్యుని నెత్తి
దువ నారంభించెను బలి తనకుగలిగియుండిన భాగ్యమందు స్వల్పభాగ్యముకూడ వ్యర్థ
కాక త్రివిక్రమునియంతటి మహాత్మునికీయబడి సార్థకమాయెనని యెంచి పరమానంద
భుడాయెను. భగవంతు డపుడు బలియొక్క యైశ్వర్యమంతయు గ్రహించి ఆసంగతి
మస్తలోకములందును చాటించెను. జాంబవంతుడే ఆకార్యము చేసినవాడు. ఈగొప్ప
ర్యము సేయునపుడు మహామేరుశిఖరమునకు తగిలి కాలు నొప్పి గలిగియుండెను. అ
ననే యతడు సీతాన్వేషణమునకై నూరుయోజనములు గలిగియుండిన లంకను బో
తొంబదితొమ్మిదియోజనములు మాత్రము పోజాలినవాడై యుండెను సర్వలోకములను రం

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation, Kolkata. Digitization: eGangotri.

గులుగ గ్రహించిన నారాయణుడు మూడవయడు గెచ్చట నుంచుమనెదవని బలి నడిగెను. బలి యంతలను, స్వామీ! నాసర్వస్వమును యుక్తిగ రెండడుగులలో గ్రహించితివి. నేను నీసంగతి నెరింగి నిన్ను నేమరించుటకై నాసొత్తుగ నాశిరము నుంచుకొనియున్నాను దానినే మూడవయడుగుగ గ్రహింపుము అని వేడెనుగాని స్వామి నీతలతో నాకేమి కార్యము కాగలదు. నాకు వలసినది భూమియేకదాయనెను. బలియపుడు, జగదీశ్వరా! ఉత్తమశ్లోకా! భక్తితోను నిర్వంచనతోను మనఃపూర్వకముగను సమర్పించిన యీసామ్రాజ్యముతోనే తృప్తిజెందుము. నన్ను బద్ధునిగ భావించి నరకమున బడద్రోయకుము. ఎందుచేతననగా భాగవతాగ్రగణ్యుడును, నీచేత నడుగడుగునను కాపాడబడినవాడును,నీసంబంధము గలవాడునునగు ప్రహ్లాదుని మనుమడనుకదా నేననిదీనముగవేడ భగవంతుడు ప్రహ్లాదుడు నాసంబంధము గలవాడేనాయని ప్రశ్న చేసెను గర్భమునందుండు శిశువు నడిగినను ఆసంగతి జెప్పునని బలి యుత్తరమిచ్చెను. ప్రహ్లాదునిప్రసక్తి రాగనే శరత్కాలమందలి కళంకరహితుడైన చంద్రునియట్లు పరమభాగవతశిఖామణి యగు ప్రహ్లాదుడు వచ్చెను. ప్రహ్లాదునిరాకకై స్వామి సంతోషించెను. ప్రహ్లాదు డపుడు హరిని జూచి,స్వామీ, యీబలికి యన్యాయముగ యింద్రుని రాజ్యము లభించినపుడు నేను సంతోషింపలేదు. నీవారాజ్యము గ్రహించితివి.ఇపుడే సంతోషమాయెను.ఇదియే క్షేమకరము. ఇది నామనఃపూర్వకమైన మాట. నాపౌత్రునియందు మీరు పూర్ణకటాక్షముంచితిరని యెంచితిని. అసురుడు భగవద్విరోధి. యిట్టివాడేల పుట్టెనని కుందుచుంటిని. ఇపుడు గర్వనాశముచేసితివి. ఇందుకై నేనానందించుచున్నాను. అని పల్కుచుండు ప్రహ్లాదుని బలిని మిత్రముగ జూడగల్గెనని స్వామి పరమానందభరితు డాయెను. బలిచక్రవర్తి భార్యయగు వింధ్యావళి వరుణపాశబద్ధుడైయుండు తనభర్తసమక్షమున నంజలి బద్ధురాలై భగవంతునితో, స్వామీ, నాభర్త అసురుడు భగవద్భాగవతాపచారముల జేసినట్టివాడు. తమపాదస్పర్శచేత నీతనిశరీరము పావనమాయెను. ఇతని పాపిగజేయక నాకు మంగళసూత్రభిక్ష యిచ్చి రక్షింపవలయును అని వేడుకొనెను.

ఒక పుష్పమునైనను భక్తితో సమర్పించువాని విషయమున నేనెంతో దయచూపుచుండగ తనకుగల సర్వమును నాకర్పించి తన శిరమునుసహా యిచ్చినట్టి యీతని నేనెన్నటికైనను చెరుపుదునా భయపడకుమని స్వామి వింధ్యావళిని సమాధానపరచి బలిచక్రవర్తిని అతల వితల సుతలలోకములకు క్రిందిలోకమునకు, స్వర్గమునందుండువారు సహా కోరుచుండునట్టి రమణీయమయిన లోకమునకు జ్ఞాతులతోడ బొమ్మని యాజ్ఞాపించెను. బలి శత్రులచ్చటికిని వచ్చి హింసింతురనిభయపడగా, స్వామి గదాపాణియై బలియింటివాకిట కావలి కాచుచుండునట్లు చెప్పి యట్లె చేసెను. ఉపేంద్రునిచే రక్షింపబడి బలి నిర్భయముగనుండెను. స్వామి యింద్రునికి రాజ్యమిచ్చెను. ఈకథనంతయు విని పరీక్షిత్తు త్రివిక్ర

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

మునికథ ముగిసినదా యని శుకుని నడుగగా నతడు త్రివిక్రమావతారమెత్తి బలిని నిగ్రహించి అనుగ్రహించిన స్వామిచరిత్రమును చెప్పవలయుననిన భూమిలోని అణువులను లెక్కింప సాధ్యపడనట్లుల సాధ్యపడదని చెప్పెను. బ్రహ్మాదులచే స్తోత్రము చేయబడిన స్వామి తనపాదమును పైలోకములను దాటించి బ్రహ్మాండముదాక తాకించగా స్వామి యెడమపాదపు బొటనవ్రేలు తగిలి బ్రహ్మాండముపగిలి బాహ్యజలము లోపల ప్రవేశించెను. అదియే గంగ. బ్రహ్మదేవుడాజలము లభింపనిదని తెలిసి ఆజలమున భగవంతుని పాదము కడిగెను. ఆజలమే ధ్రువమండలమునకు రాగా ధ్రువుడు తన కులదేవతపాదజలమని శిరసున ధరించెను. ఆత్రివిక్రముని గంగను వర్ణించుట భూరేణువుల వర్ణించుటతో సమమే

18 మత్స్యావతారము, సత్యవ్రతరాజచరిత్రము.

రెండవ స్కంధమున శుకుడాయాయవతారముల సంగతి తెల్పెదనని చెప్పి యాప్రకారమే అనేకయవతారముల జెప్పుచువచ్చి వామనావతారమును జెప్పి ముగించగా. పరీక్షిత్తు మత్స్యావతారవిషయము చెప్పుమని వేడెను. భగవదవతారము నిర్బంధమువలన కలుగదనియు, ఆతడు తన యిచ్చచేత నవతరించుననియు, భగవద్గీత 4 అధ్యా 6 శ్లోకమట్లు లీలార్థమై యనేక శరీరముల పొందుననియు చెప్పి శుకుడు మత్స్యావతారకథను జెప్ప నారంభించెను.

చతుర్యుగంబులైన నొక్క మహాయుగము, లేక, దివ్యయుగమనంబడును వేయిమహాయుగంబులు బ్రహ్మకొక పగలును అంతమాత్రమే రాత్రియు నగుచున్నది అట్లు దినముగడచి రాత్రిప్రారంభముకాగా బ్రహ్మ శ్రమపరిహారముకై విశ్రమింపగోరెను హయగ్రీవుడను అసురుడు బ్రహ్మ నిద్రించుసమయమును వేచియుండి వేదంబుల నపహరించెను. వాచా నుడువనుమాత్రము సాధ్యమగు వేదంబుల నెట్లపహరింపనగును. అవి దృష్టికి గోచరించు వస్తువులవంటివి కావుకదా యనిన వేదాభిమానియైన దేవత యపహరింపబడెనని గ్రహింపవలయును. ప్రళయములు మూడువిధములుగనున్నవి. యుగము మారునపుడు సముద్ర ముప్పొంగి భూలోకము మునిగిపోవుట యుగప్రళయం బనబడును. బ్రహ్మకు రాత్రియైనపుడు మూడులోకములు సముద్రమున మునుగుట దినప్రళయ మనబడును. బ్రహ్మకు నూరువత్సరములైన యతని యవసానకాలమున కల్గునది మహాప్రళయమనబడును. అపుడు భగవంతు డొక్కడే మిగిలి యుండును బ్రహ్మాండము నీట మునుగును. నైమిత్తికలయము కల్గి త్రిలోకములు మునిగి యంతట నేకప్రళయజలముగ నుండెను. బ్రహ్మ శయనింపవలెనని యెంచెను. వేదము లపహరింపబడినందున బ్రహ్మకు సృష్ట్యాదికార్యములు సేయుటకు శ్రమకలుగుననియెంచి స్వామి దా

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

తేనేలయందని యెంచి మత్స్యరూపముతో ప్రళయోదకమున సంచరించుచుండెను. నారాయణుడు లక్ష్మీదేవితోడ మాటలాడుచుండినపు డామె తన కంటె సౌందర్యమునుగూర్చి ప్రస్తావింపగా నీకంటె యుల్లె నేను తలచినంతమాత్రమున నయ్యెద, అందేమి యతిశయమున్నది చూడుమని చెప్పి, స్వామి మత్స్యావతార మెత్తెనని యొకకారణము చెప్పబడుచున్నది. మత్స్యావతారుడు నీటియందు వెలయుచుండగా నైనదినములు గడచెను. భగవంతు డపుడు పాంచరాత్రమను గ్రంథ మేర్పరచి బ్రహ్మ కుపదేశించి వేదములు లభించువరకు దీనినుంచుకొని కార్యముల నడుపుచుండుమని యాజ్ఞాపించెను భగవంతునకు ఒకనాడు భగవద్భక్తుడును, రాజర్షియు, కేవల యుదకపానము సేయుచు తపమాచరించు చుండువాడును అగు సత్యవ్రతుని జూచెనని శుకుడు చెప్పినవిని ఆరాజెవరు అతనియునికి యెద్ది. ప్రళయకాలమున నతడెందుండెనని పరీక్షిత్తు ప్రశ్నచేయగా శుకు డాసంగతిజెప్ప దొడగెను వైభు లేక కృతమాలయను నదీతీరమున పాండ్యరాజగు సత్యవ్రతుడు తపమాచరించుచుండి అర్ఘ్యప్రదానమునకై జలమెత్తగా నందొక్క చిన్నచేపపిల్ల చేతజిక్కెను ఆరాజు జలముతోడ నాచేపనుదార విడువగా నామత్స్యము, రాజా! నిన్నాశ్రయించిన నన్నుదిగనాడనగునా, పెద్దచేపలువన్నిచట మ్రింగివేయును గాన వెరగొంది నిన్నాశ్రయించితిని. కాపాడు మనెను. రాజు దానినెత్తి తనకమండలమున నుంచెను గాని యది పెరిగి తావుచాలదనగా మరియొక పెద్దజలముతోనున్న పాత్రయందుంచెను దానిని నిండి వేరు స్థలముకోరగా నారాజు మత్స్యము నొక్క కాలువయందు విడిచెను, అదియు చాలనంత పెరిగి మరియొక స్థలమపేక్షింపగా నారాజు మత్స్యము నొక సరోవరమున విడిచెను. మత్స్యమున కందు సహ చోటు చాలకపోగా రాజు దాని నొక నదిలో బడవేసెను. అచ్చటసహ స్థలము చాలదని మత్స్య మడుగగా రాజు దాని మాటలును పెరుగుటను జూచి యది సామాన్యమగున చేప కాదనియు భగవంతుడే ఆరూపమున దన్ను బరీక్షింప వచ్చెననియు నెంచి మత్స్యము నుద్దేశించి నీకు సముద్రమే తగిన స్థలము. నిన్నందు వేసెద నీవెవరవు చెప్పు మనెను.

భగవద్గీత 4 అధ్యా 7 శ్లో. వలె నే నధర్మము వృద్ధియై ధర్మము క్షీణించినపుడు అవతరించి దుష్టశిక్షణము శిష్టరక్షణము గావించుదును. ఇపుడొక కార్యార్థమై యీయవతార మెత్తితిని. నేటి కేడవదినము నాల్గుసముద్రము లేకముగ నుప్పొంగి త్రిలోకములు మునిగిపోవునని మత్స్యమూర్తి చెప్పగా విని యిక నాగతి యెట్లని రాజు చింతించెను. ఇది తెలిసి స్వామి భయమునుచున్నదా యనెను. రాజపుడు స్వామీ! నీవు మత్స్యరూపివి నీటికి తగిన గొప్పరూపమెత్తు శక్తిగలవాడవు. అదియుగాక నీవుండుచోటు క్షీరసాగరము. ఈకారణములచేత నీకు భయముండదు మాకు భయములేకుండునా. కాన నాయొక్క మహర్షులయొక్క గతియేమని యెంచుచు

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

స్తానని స్తోత్రపూర్వకముగ చెప్పెను. మత్స్యావతారధరుండును, రాజా! నీస్వధర్మాచరణమునకు మెచ్చివచ్చితిని. మీరుసప్తాహ నీట మునుగుదురైన నొకయోడ ప్రాప్తించును. అందు గూర్చుండి అది పొర్లునట్లుండినను భయపడక నన్నుధ్యానించుచుండుడు. నేనపు డీరూపతోడ వత్తును. అపుడే సర్పమొక్కటివచ్చును. నాశిరసుననుండు కొమ్ములకు మీరుండు పడవను చేర్చి ఆసర్పముతో గట్టుడు. నేనపు డీయోడను నీడ్చుకొనిపోయి నానాప్రదేశములం తిరిగి మీకు సమస్తమును తెలియపరచి నాసామర్థ్యము గనబరచెదనని చెప్పెను. సత్యవ్రతుడు మహర్షులతోడ జాగరూకుడైయుండి స్వామి చెప్పియుండినరీతి గావించెను. స్వామి యోడనీడ్చుకొనిపోవుచు అనేకతత్త్వార్థములు వారికి యుపదేశించెను. బ్రహ్మకు పగలగునరకు వారట్లె సంచరించుచుండిరి. ప్రళయము అంత్యమున స్వామి అసురుని జంపి వేదములను బ్రహ్మకిచ్చి యంతర్ధానమాయెను. తానిపుడు రక్షించినందున మరుకల్పమున సత్యవ్రతుడు యేడవ మనువగునట్లు భగవంతు డాజ్ఞాపించెను. (అట్లు భగవంతునిచే కటాక్షింపబడిన సత్యవ్రతుడే యిపుడు వైవస్వతమనువై యున్నాడు. మనము సంకల్పముచేయునపుడు వైవస్వతమన్వంతరే యని చెప్పున దతనిపేరను.)

నవమస్కంధము

సత్యవ్రతుడు సూర్యునికి సంజ్ఞయనుభార్యయందు బుట్టెను. వివస్వానవగా సూర్యుడు. వైవస్వతుడనగా సూర్యపుత్రుడని యర్థము. ఆతనికి శ్రాద్ధదేవుడను పేరుండెను. ఆశ్రాద్ధదేవు డనపత్యుడైనందున పుత్రునికై వసిష్ఠునియాజమాన్యము క్రింద నధ్వర్యుల నేర్పరచుకొని యాగ మాచరించెను. పుత్రుడుకలుగక పుత్రికపుట్టెను. వేద మబద్ధమైనదా లేక వసిష్ఠునికి శక్తిలేకపోయెనా యనిన నారెండును కాదు. రాజుభార్యయగు శ్రద్ధాదేవి హోతాధ్వర్యులను వశపరచుకొని ఆడుబిడ్డపుట్టునట్లు చేయుడన వారు రాజుభార్యను పయోవ్రతము గావింపుమనిచెప్పి హోత ఆడుబిడ్డ పుట్టుమంత్రముచెప్పగా అధ్వర్యుడుహోమముచేసెను. హోత యెడమచేతివెనుక నాడుబిడ్డ పుట్టినిలిచెను. ఆడుబిడ్డపేరు యిల. దీని జూచి యిదేమి యన్యాయమని రాజు వసిష్ఠునినడుగ నతడు యోగదృష్టియందు సంగతి తెలిసికొని యిది హోతాధ్వర్యుల కార్యమని తెలిపెను. రాజు వారినడుగగా వారురాణి యాజ్ఞయనిరి. రాజుభార్య నడుగగా పుత్రుడొక్క కులమును పుత్రిక రెండుకులములను వృద్ధిచేయునని యోజించి అధికఫలమైన పుత్రికను కోరితినని యామె చెప్పెను. రాజాగ్రహము కలవాడై వసిష్ఠునితో మీశ్రద్ధాజాడ్యమే యిందునకు కారణమనెను. వసిష్ఠుడిది భగవత్సంకల్పమని యెంచి భగవద్ధ్యానముచేసి స్వామీ ప్రథమమున నేయుద్దేశముతో కార్యమాచరించితిమో అట్లే ఫలముకలుగవలయును. లేకున్న నేనబద్ధుడ నగుదుననగా భగవత్కృపచేత నాయాడుబిడ్డ మగబిడ్డయై సుద్యుమ్న నామముతో నిలిచెను. పుం త్రవీర్యము వసిష్ఠుని యనుగ్రహము చేరినందున నత డతిప్రకాశముతో నుండెను. సుద్యు

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

మ్నునికి వేటకుఁబోవ నిచ్ఛకల్గి యట్లైపోయి పురుషులు చొరరాని కుమారవనముసొచ్చి స్త్రీరూపము బడసెను. అతనియశ్వముసహా ఆడుదాయెను. అని పలుకగా పరీక్షిత్తు అసంగతిచెప్పుమని యడుగ శుకుఁడా కథ దెల్పెను. పార్వతీపరమేశ్వరు లచ్చట వస్త్రహీనులై యుండగా నాసమయమున ఋషులు వారిదర్శనార్థమైపోయిరి. పార్వతి సిగ్గుచేత వస్త్రమును చుట్టుకొని చింతించెను. శివుడపుడు ఆవనమున బ్రవేశించు పురుషులు స్త్రీరూపుల గుదురని చెప్పి పార్వతిమనసునకు శాంతి కల్గించెను, ఆ కారణముననె సుద్యుమ్నుడు స్త్రీయై అతికాంతితో నావనమున చరించుచుండెను. చంద్రునికి తారకుబుట్టిన బుధుడచటికివచ్చి ఆసుందరిని మోహింపగా నామెయు సమ్మతించెను. ఆదంపతుల కపుడు పురూరవుడు పుట్టెను. ఇతనికి ఆయుస్సను పుత్రుడు కలిగెను. అతనికి నహుషుడును, అతనికి యయాతియు, యయాతి కైదుగురు పుత్రులు కలిగిరి. వారిలో నొకడు పూరుమహారాజు. ఈవంశమున దుష్యంతుడు భరతుడుపుట్టిరి. ఆయిదుగురిలో నింకొకడు యదువు. ఆయదుకులముననె గీతాచార్యుడగు కృష్ణుడు అవతరించెను.

సుద్యుమ్నుడు స్త్రీయైనందున దనరాజ్యమున కారూపముతోబోవ నిష్టములేక లేమకులగురువగు వసిష్ఠుని దలచగా నామహర్షి యచటికి వచ్చెను. ఇల తనదుస్థితిచెప్పి కాపాడుమని వేడెను. కాని వసిష్ఠుడు మునుపు తాను మనుష్యులుచేసిన కార్యమును మార్చినటుల యిపుడు పరమశివుని కార్యమును మార్ప వలనుపడదనిచెప్పి శివునివద్దకేగి సుద్యుమ్నుని నిజరూపమున వానికి నన్నుజూచి దానముచేయుమని వేడెను. ఆరూపము పొందవలసిన దేయని శివుడనగా నారూపమును పొందియూనా నికరక్షింపుమని వసిష్ఠుడు ప్రార్థించెను. శంభుడపుడు తనమాట వసిష్ఠునిమాట నిలుచునట్లుగ నారునెలలు సుద్యుమ్నుడుగను మరి యారునెలలు యిలగను నుండునట్లనుగ్రహించెను. వసిష్ఠుడపుడు శిష్యునిగని యింతతోతృప్తిపడుము. పురుషుడైనపుడు రాజ్యమేలుము స్త్రీయైనపుడు బిడ్డలకనుమని చెప్పి పంపెను. సుద్యుమ్నుడు స్త్రీ పురుషరూపముల బొందుచుండి పురుషుడైయుండినపుడు ముగ్గురుబిడ్డలగని, పురూరవునికి రాజ్యమొసగి తాను వైరాగ్యభాగ్యమునుపొంది తపస్సుకై వనమునకేగెను. వైవస్వతుడు పరమాత్మునిగూర్చి తపమాచరించి ఇక్ష్వాకు, నృగు, శర్యాతి మొదలగు పదుగురిని కనెను. శర్యాతియనురాజు తనకూతురగు సుకన్యయిం దతియనురాగముంచి పెంచుటచేత వేటకును తనతోడ పిలుచుకొనిపోయి చ్యవనమహర్షి యాశ్రమమున విడిసెను. సుకన్యతనతోడవచ్చిన కొందరు చెలులతోడ నావనమంతయు వినోదముల జూచుచుపోయి అందొకచోట నొకపుట్టను దానిమీదచెట్లును ఆపుట్టయందు రెండు రంధ్రము లుండుటయు జూచెను. ఆపుట్టక్రింద చ్యవనమహర్షి తపమాచరించుచుండెను. మహర్షియొక్క రెండుకండ్లును వెలుగుచు పుట్టయం దుండిన రెండురంధ్రములందు గనుపడగా సుకన్య అదియేమో యెరుగజాలక ముల్లుతో పొడిచెను. ఋషికన్నులనుండి రక్త

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

ము స్రవించగా సుకన్య భయమొంది చెలులతోడ పారిపోయెను. ఎవరిట్టి కార్యముచేసి రోయని మహర్షి చింతించగనే శర్యాతిరాజునకు సమస్తపరివారములతోడ మలమూత్రబంధము కలిగెను. రాజు పెద్దల కపచారము సంభవించెనని తెలిసి తనపరివారమును విచారించెనుగాని నిజ మరయ లేకపోయెను. పిమ్మట నొకబాలికవలన తనపుత్రిక చేసిన యపరాధమేయని తెలిసి రాజు పుట్టను సమీపించి దానిమీదనుండిన చెట్లుచేమలు తీయించి యందు శల్యప్రాయుడై యుండిన మహర్షిం జూచి తనపుత్రిక తెలియక చేసిన యపరాధమును మన్నించి యెల్లవారికిని మలమూత్రములు ధారాళముగ పోవునట్లనుగ్రహింపుమని వేడెను. నాకీకాలమున శుశ్రూషచేయువారు కావలెనని మహర్షి చెప్పెను. రాజేంద్రులకు వలసినసేవకులనిచ్చెదననెను. పురుషునికి అర్ధాంగియైన భార్యపూజించిననే సుఖముగాన నీపుత్రికను వివాహముచేయుమని మహర్షికోరెను. రాజనకపుడు కడువృద్ధుడగు వానికి పరిచర్య చేయుటకై తన ముద్దుపుత్రికనిచ్చుటకు నిష్టము లేకుండెను ఈయకుండిన తాము పడుబాధతోడ శాపము నపా కలుగునని భయముకలిగెను ఎటుబోవుటకును దోచక చింతించుచుండిన తండ్రినిచూచి సుకన్య తండ్రీ నేపుట్టినది నిన్నుసంతోషింప జేయుటకే కదా. ఆడుబిడ్డ నెవ్వరికైనను యీయవలసినదానవే కదా. నే నీమహర్షిని వివాహమాడిన నిహలోకసుఖము మాత్రము కొరతయైనను పరలోకసుఖము తప్పక కలుగును అనిచెప్పిన పుత్రికమాటవిని రాజు సంతసించి ఋషికి తనకన్యనిచ్చెదనని చెప్పెను. ఆమహర్షి యనుగ్రహమున వారిబాధ తొలగెను. రాజు కన్యాదానముచేసి కన్యనచ్చటనే విడిచి తనరాజ్యమునకేగెను. సుకన్య పట్టువస్త్రములను దివ్యాభరణములను వర్జించి నారవస్త్రములను నలంకరించుకొనెను. వృద్ధులకు అంగహీనులకు కోపమధికముగుటచేత నామహర్షి యధికముగ కోపించుచుండినను సుకన్య చింతించక తాను బ్రహ్మజ్ఞానికి భార్యయైనందుకు సంతోషించుచు పతిశుశ్రూష చేయుచుండెను. నారదుడు వైకుంఠమున కేగి వైకుంఠునిగని. స్వామీ! నీవు లక్ష్మితోడ శేషశయ్యమీదనుండి సదా సుఖము లనుభవింపుచున్నావుగాని పతివ్రతాతిలకమైన సుకన్యగతి చింతింపవు. అవ్యాజకరుణానిధియను బిరుదు వహించితివేమని చెప్పెను. భగవంతుడపుడు అశ్వినీదేవతలపిలిచి సుకన్య సుఖపడునట్లు చేయుడని యాజ్ఞాపించెను. చ్యవనమహర్షి కన్నుపోయి బాహ్యవాసనలేక యోగనిష్ఠలోనుండు సమయమున సుకన్య నభ్యాగతుల నర్చించుచుండెను అట్లై అశ్వినీదేవతలు రాగా వారిని నానావిధోపచారములతో సత్కరించుచుండెను. కొన్నిదినములైనతరువాత నాయశ్వినీదేవతలు సుకన్యనుగాంచి యతిసౌందర్యవతివగు నీవీ ముసలివృద్ధబ్రాహ్మణునికి ల్లాలవై పలుకష్టములబడుచు కామసుఖము నెరుగక యున్నావు అశ్వినీదేవతలమగు మాలో నొకని వరించి సౌఖ్యమనుభవింపుము. మన్మథ రతులయట్లు మనము వయోలావణ్యములం దీడుజోడై యుందమనిరి ఈదారుణమైనమాట లాపతివ్రతాతిలకము చెవిని పడగనే

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation Kolkata. Digitization: eGangotri.

యామె మఱిపడి యింకవరకు వచ్చుచుండువారు మనోనిగ్రహము కలిగి పతివ్రతాధర్మమున గాపాడుకొనుము: చెప్పుచుండిరి మీరలు మహాత్ముడగు నాభర్తను దూషించి పలికితిరి. ఇదిగో మీ యుష్మ నాశము చేసెదను. అంతలో వారు భీతిచెంది అమ్మా! మేము దుర్దోషులము నీపతివ్రతామహిమ మఱచుటకై యిట్లంటిమి మమ్ము రక్షింపుమని వేడ యామె వద్దనుండి బయలుదేరి చ్యవనమహర్షి సమీపమునకు బోయి సుకన్యయొక్క పతివ్రతాత్వమును వర్ణించి చెప్పి యామె పతిభక్తి తప్ప మరేమియు నెఱుగకున్నది. మీ కేదయే మైన నడుగుడనిరి చ్యవను డంతలకు వారిని జూచి పతివ్రతయగు నాభార్య కిహలోక సౌఖ్య మబ్బునట్లు చేయుడు. దానిద్రోహము నాకుసూచెదు అది యొక రాజకుమారుని పెండ్లియాడి యుండిన నెంత సౌఖ్యపడియుండునో అంతకన్నను రెట్టింపుగ సుఖపడునట్లు చేయుడనెను అశ్వినీదేవత లపుడా మహర్షిని ఉత్తరము గాపించుకొనిపోయిరి సుకన్యయు వారి వెంబడించెను అదేవతలా మహర్షి నూరి యొక చెయిపట్టుకొని నీటమునిగి తిరిగి మైటరాకైరి సుకన్య యపుడు నాభర్త దైవమని యున్మనువని యెంచియుంటినే. అతని జపి తాము తమ దౌత్త్యము నారంభింపవలయునని వీరెంచిరి దైవమా పతిభక్తితో మెలగుచుంటినే, నట్లు చేయుట న్యాయమాయని చింతించెను. అపుడు నీటినుండి మహారూపసంపన్నులగు మువ్వురు యౌవనపురుషులు దివ్యాభరణాలంకృతులై సువాసన గలవారై కమలమాలలు కనకపీతాంబరములు ధరించినవారై స్త్రీల నెల్ల మోహింపజేయువారై మన్మథుల యట్లు వెలుపలికి వచ్చిరి. వారలజూచి సుకన్య యీ మువ్వురిలో నొకడా నాభర్త, లేకున్న నతడు మునిగిపోయెనా, దేవతలారా చెప్పుడని వగచి వేడగా నశరీరవాణి యామెపతిని దెలియచేసెను. వారు నలుగురును ఆశ్రమము చేరిరి. చ్యవనమహర్షి తమకు గలిగిన మేలుదలచి ప్రత్యుపకార మేమైనగోరుడని దేవతల నడుగ వారు తమకు సహా హవిర్భాగములు లభింపవలయునని కోరిరి. నేటినుండి మీకే ప్రథమమున హవిర్భాగ మీయబడవలెనని ఋషియానతిచ్చి పంపి, తన తపోమహిమచేత దివ్యవనము భవనము కల్పించుకొని యందు భార్యతోడ నిండుప్రీతియట్లు సుఖ మనుభవింపుచుండెను. శర్యాతి యొకయజ్ఞ మాచరింపదలచి చ్యవనుని అధ్వర్యునిగ జేసికొనుటకై వచ్చి దివ్యవనమును భవనమును జూచి గుర్తించలేక స్థలముమాత్ర మదియేయని గుర్తించి తనపుత్రిక భర్తను జంపి పరపురుషునితోడ నిసౌఖ్యము లనుభవించుచుని తలచి దుఃఖించెను సుకన్య తండ్రిరాక దెలిసి యెదురుగబోగా నతడు మహాయసియేచ్చి నీవు మహానుభావుడయిన నీపతిని జంపి పరునితో రెండు కులములను చెరిపితివి. మాగతి యధోగతిగ జేసితివి నీ కీయాభరణములు వనము లేలయని దుఃఖించెను. ఈమాటలువిని తనపురుషుని పరపురుషుడని యెంచి రాజు చవుననితలచి సుకన్య తండ్రీ అవసరపడకు. మునుపొక మహాత్ముడొక రాజునకు నేకార్యమునకయిన నవసరపడరాదు దీర్ఘాలోచన చేయవలయునని వ్రాసియిచ్చెను. రాజు దానిని తన కత్తివరలో నుంచియుం

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

చెను. రా జొకకార్యాంతరమున ద్వీపాంతరమునకు బోయియుండగా గాలివానవచ్చి పదునెనిమిదియేండ్లు తన స్వరాజ్యమునకు రాజాలకుండెను. రాజు ఊరు విడచునపు డతనిభార్య పూర్ణగర్భవతియై యుండెను పిమ్మట నొకపుత్రునిగని పెంచుచుండెను. పదునెనిమిది సంవత్సరములు గడచినపిమ్మట రాజు స్వరాజ్యమునకువచ్చి తన యంతఃపురము ప్రవేశించి అం దొకగదియందు నిద్రించుచుండిన తనపుత్రుని తనదేవి యుంచుకొన్న భోగపురుషుడని యెంచి వానిశిరము ద్రుంచవలయునని ఆతురతతో వరలో కత్తి దూసెను. అందుండి శాగితము క్రిందబడెను దానిజూచి రాజు శాంతించి యావలకువచ్చి పరిచారకులవలన నా బాలుడు తనపుత్రుడేయని తెలిసి తాను జేయబోవుచుండిన అకార్యమునకై చింతించి పుత్రునిప్రాణము దక్కినందున సంతోషించెను. కాన నీయితిహాసము విని శాంతింపుము. ఇచట నుండునతడు నాభర్తయేను అనిచెప్పిన పుత్రికమాటలు నమ్మి రాజు అల్లునితోడ కూతురిని సంతోషముతో ప్రతిష్ఠాననగరమునకు దోడ్కొనిపోయి యజ్ఞమాచరించెను. చ్యవనునిచేత యాహుతిని ఒడయుటకు యింద్రుడు స్వయముగ వచ్చెను. చ్యవనుడపుడు అశ్వినీదేవతలకు ప్రథమమున హవిర్భాగ మిప్పించుటగని యింద్రు డాగ్రహపడి యామహర్షిని జంప వజ్రాయుధమెత్తెను. ఋషిజలమును ప్రోక్షించగా యింద్రునిచేయి యట్లె అచట నిలిచెను. ఇంద్రుడపుడు మహర్షి ననేకవిధములవేడి తన భాగముసహా వారికేయిచ్చి తనబాధ తీర్పుమనెను. చ్యవనుడట్లె బాధపడుమనగా ఇంద్రుడు బ్రహ్మను శరణుజొచ్చెను. బ్రహ్మదేవుడు చ్యవనునిగని నేను వారికి భాగము లేదనలేదుకద. అయిందున్ని పనికిరాని మాటకేమి. ఇకముందు వారికే ప్రథమ హవిర్భాగముగ నుండును. వీని గాపాడుమనెను. ఇంద్రుడును అందుకు సమ్మతించెను.

19 అంబరీష ఉపాఖ్యానము

వైవస్వతమనువు పౌత్రుడు, నభగుని పుత్రుడు నగు నాభాగునిపుత్రు డంబరీషుడను వాడు. అతడు అఖిల భూమండలమునకు చక్రవర్తియై పరమధార్మికుడుగ నుండెను. అతని చరితము రోమహర్షణము. దానిని వినుమని శుకుడు పరీక్షిత్తునకు తెలికథ చెప్పదొడగెను. సూర్యవంశసంభూతుడైన మహాత్ము డగు అంబరీషుడు అవినీతి యధర్మము లేక జాగ్రత్తతో రాజ్యమేలుచుండెను. మహాత్ము డనుటచేత రాజుల కుండదగిన శౌర్యము లేదాయనిన భగవద్గీత 18 అధ్యా॥ 43 శ్లో॥ల రణరంగమున నితడు సింహమట్లుండి శత్రువులను ఉచ్ఛమృగముల జేయును. ఇతని నామశ్రవణముచేతను లేక యితని జూచుటచేతను శత్రువులు పలాయనమగుదురు. అంబరీషుడు శాంతగుణముకలిగి సదా భగవద్భక్తసాంగత్యము కలిగి భగవచ్చరణారవిందధ్యానము సేయుచు, మనసు నితరవిషయములందు బోరనీయక నీతిధర్మపరుడై యుండునపుడు అతనిప్రజలు ఆధివ్యాధిరహితులై, హాయిగ

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation Kolkata. Digitization: eGangotri.

రై, ధర్మరతులై యుండిరి. నూర్గురిలో నొకడు శూరుడగును వేయిమందిలో నొకడు శాస్త్రమును విని పండితుడగును పదివేలమందిలో నొకనికి వాగ్ధోరణికల్గును. దాతయగుట దుర్లభము. అప్పయ్యదీక్షితుల పౌత్రుడు నీలకంఠదీక్షితు లిట్లనిరి. శివా! ఏమి నీమాయ! దరిద్ర్యాశయందు టతిశయము కాదు. వడ్డీకైయాశించి తన గొప్పధనమును పత్రము నాధారముగ జేసికొని పరుల కిచ్చివేయుదురు. ఆకాగితము చినిగిపోయినను కాలిపోయినను ప్రయోజనపడదు. సాక్షులుండుట నిజము కాదు. నూటికి నొకటిగాన స్వల్పలాభము. దీని గోరుదురు. దానము చేసినటులైన నొక్కటికి వేయిగ ఫలము కలుగును భారతాది గ్రంథము లందుకు పత్రములు. ఆపత్రము వ్రాసినవాడు శాశ్వతుడగు వ్యాసుడు. యాజ్ఞవల్క్యాదులు సాక్షులు. దీనిఫలము కోరినస్థలమున లభించును. (పరలోకమున లభించును) ఆహా! యిట్టిపత్రమును నమ్మి దానముచేయరు. ఆపత్రమును నమ్మి తమసర్వస్వము నితరుని కిత్తురుకదా యిదియే నీమాయయని చెప్పెను. ఇందుచేత దానముచేయుటకు జన్మాంతర పుణ్యశేష ముండవలయును. అంబరీషు డట్లె ధర్మాత్ముడై నీతిపరుడై పరాక్రమశాలియై భగవద్భక్తి కలిగియుండెను భగవద్భక్తి తదితరగుణముల కలంకారమగును. భగవద్గీత 9 అధ్యా॥ 30 శ్లో॥ ఆచారము లేకున్నను భక్తి ముఖ్యమని చెప్పబడెను భగవద్భక్తి గుణములకు కడపటి యెల్లవంటిది అంబరీషుడు రాజ్యమేలునపు డెట్లుండెననగా,

భాగవతమున

సీ॥ చిత్తంబు మధురిపు శ్రీపాదములయంద పలుకులు హరిగుణపఠనమంద।
కరములు విష్ణుమందిరమార్జనములంద శ్రవణముల హరికథాశ్రవణమంద।
చూపులు గోవిందరూపవీక్షణమంద శిరము కేశవనమస్కృతులయంద।
పదము లీశ్వరగేహపరిసర్పణములంద కామంబు చక్రికైంకర్యమంద॥
తే॥ సంగ మచ్యుతజనతనుసంగమంద।
ఘ్రాణ మసురారిభక్తాంఘ్రి కమలమంద।
రసన దులసీదళములంద రతులు పుణ్య।
సంగతులయంద యారాజచంద్రమునకు॥

ఆచటి ప్రజ లెట్లుండిరన స్వర్గసుఖమును తుచ్ఛమని యెంచి భగవత్కథా శ్రవణముచేయుచు భక్తికల్గి కైంకర్యము సేయుచుందురు. ఇక యీలోకసుఖముల గోరుదురా. అది అట్లుండగా నారాజు రాజ్యమేలునపు డొకచిత్రము జరిగెను. రాజా దాని వినుమని శుకుడుచెప్పెను. అతడు పవిత్రశ్రేష్ఠమయిన ఏకాదశీవ్రత మాచరించెను. దశమి ద్వాదశియం దేకభుక్తమును ఏకాదశినాడు నిరాహారముగను ఆనాటి రాత్రియు ద్వాదశిపగలును నిద్రించకను యుండి భగవత్కథాశ్రవణముతో కాలముగడపి ద్వాదశి పారణసేయవలయును. ఈమూడుదినములందు క్షురకర్మము స్త్రీసంగము అభ్యంజనము కూడదు. రాజు

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

తాను తన ప్రజలతోడ నియమముగ వ్రతమాచరించుచు ద్వాదశినాడు లక్షబ్రాహ్మణు
మున కన్నముపెట్టి తా భుజించుచుండెను కార్తిక శుక్లపక్షదశమి యేకాదశిగనుపి ద్వా
దశినాడు బ్రాహ్మణులకు భోజనంబుపెట్టి అల్పద్వాదశి గాన తానును అవసరముగ భు
జింపబోవు సమయమున పరీక్షార్థమై దూర్వాసముని వేవుశిష్యులతోడవచ్చెను. అంబరీషు
డాతని భోజనమునకు రావలసినదని చెప్పగా వారంగీకరించి స్నానాది యనుష్ఠా
నములు చేసికొనుటకై పోయి మరల రాకుండ అంబరీషుడు ముక్తి వేచియుండిన ద్వా
దశిపోవును భుజించి అపరాధము సంభవించును గాన నేమితోచక తీర్థపానము చేసినట్లయి
న భుజించినట్లు, భుజించనట్లగునను వేదవాక్యమును పాటించి బ్రాహ్మణుల యనుమతి
పొంది తీర్థపానము చేసెను. యమునలో స్నానమాచరించుచుండిన ముని యోగదృష్టి
చే నిసంగతి నరసి మహాగ్రహముతో నీతని పాతకప్రభావమున నాశము గాంచెదన
పలుకుచు రాజుకడ కేతెంచెను రాజు భయభక్తులతో నతని నెదుర్కొని తనగతి దే
వునోయని భగవంతుని ధ్యానించుచుండెను ముని యపుడు ఓరీ బ్రాహ్మణుని భుజింప
బిలిచి నీవు పూర్ణముగ భుజించితివి. నీవు భక్తుడవా యని అనేకవిధముల నిందించి కోపా
వేశముతో తన తలజడను విప్పి గిరగిర త్రిప్పి క్రిందకొట్టగా నందుండి ప్రళయాగ్నియట్టి పి
శాచ మొకటివచ్చి అంబరీషుని మ్రింగబోయెను. అంబరీషుడును అచటివారును దే
మియు చేయనేరక చూచుచుండిరి. ముని మహాక్రోధుడై పిశాచమునుబంపి నిలిచియుండె
ను. శ్లో. నివాసవృక్షస్సాధూనాం ఆపన్నానాం పరాయణమ్। భక్తార్తిభంజన శ్రీమాన్
కృష్ణ వ గతిర్మమ॥ అని రాజు తలపగనే కోటిసూర్యప్రకాశముతో తిరువారాధన
యింటినుండి చక్రమువచ్చి గరుడుడు పామును భక్షించినట్లు పిశాచమును భస్మము చే
సెను. భగవద్భక్తులకు కీడుతలచువారు తామే పాడగుదురు. రామునిచే తాటక, కృష్ణుని
చే పూతన, బ్రహ్మవిద్యచే నవిద్యవలె చక్రముచే పిశాచము నాశమాయెను అంబరీషు
డు చక్రమును బిలువనులేదు. వచ్చునని యెంచనులేదు భగవద్గీత 9 అధ్యా 31శ్లో. నమే
భక్తః ప్రణశ్యతి యను ప్రభువుగాన తన గౌరవమును గాపాడుకొనుటకై చక్రము నం
చుకొని యున్నాడు. భక్తుడు కాన నంబరీషుని గావ నాచక్రము వచ్చి పిశాచమును మ్రిం
గి య తటితో దృప్తిజెందక దూర్వాసునివెంటనంటెను. ఆముని భూమండలమంతయు
జుట్టి రక్షకుని గానక సత్యలోకమునకు పోగా మహర్షులతోడ నుపనిషదర్థ విచారము
చేయుచుండిన బ్రహ్మ తనవద్ద రావలదని ఖండితముగ జెప్పెను. ముని తనగతికై దుః
ఖించి కైలాసమునకేగి నారదాదులచేత శతరుద్రీయ స్తోత్రములచే పొగడబడుచు నుపనిష
దర్థ విచారము చేయుచుండు అర్ధనారీశ్వరుని శరణుచొచ్చెను శివుడు విష్ణుచక్రము నా
పుటకు తనకు శక్తిలేదనెను దూర్వాసుడంతటను నీకు శక్తిలేదా యని యడుగ నింద్రు
ని యేనుగు గొప్పదైనను సింహమును మ్రింగజాలనట్టుల తాను గొప్పవాడైనను విష్ణుచక్రి

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

ము పాపజాలననెను ఆముని చింతించగా నాచక్రిలమెవ్వరిదో వారి శరణు పొందుమని చెప్పి యిపుడు దూర్వాసుని బంపివేసెను. దూర్వాసుడు వైకుంఠమున కేగి యందు స్వర్ణమణి మంటపమున ననంతభోగిపై లక్ష్మితో గూడియుండు విష్ణుని జూచి రక్షింపుమని వేడగా తనచేత గాదని హరి యనెను. దూర్వాసుఁ డందులకు, స్వామీ! దయాళు దీనబంధువని నమ్మితిని. నేను నీతో చేరినవాడనుగానా. నాకు నీవు చేయవలసినది వేరేమున్నది యిపుడుకదా రక్షింపనగును నేనపరాధినైనను భగవద్గీత 9అధ్యా 29శ్లో. సర్వసముడనని చెప్పిన ప్రభువగుటచేత నానేర మెంచక రక్షింపవలదా. నీచక్ర మగుటచేత దానినెత్తి నీభుజమున ధరించరాదా యని దీనముగ వేడుకొనెను. హరియందులకు నేను వైకుంఠనాథుడనే అది నాచక్రమేను. నేను పొమ్మనిన నరపోవును. అయినను అది భక్తునికైవచ్చియున్నది. నేనిపుడు రక్షించితి నేని భక్తునికి భక్తికిఅగౌరవముకల్గును నేనుభక్తపరాధీనుడను భక్తియను పాశముతో కట్టబడియున్నాను. నానామేమునకు భక్తికి భక్తునికియుండు శక్తినాకు లేదుఅనెను. అదివిని దూర్వాసు డాగ్రహము చెంది స్వామీ నేనపరాధినై కష్టపడితిని, నన్నుమన్నించి రక్షింపవైతివి నన్నెంతో గౌరవించువాడ విపుడుసడ్డచేయవైతివి. బ్రహ్మరుద్రులు నన్నుత్రోసిపుచ్చినది సరి. నీకునునాయందింత దయకలుగదా నేనేమనసుతో నల్లాడుచున్నానో నీవామనసున నంతరాత్మవైయుండియు నీకింతగర్వముండుటచేత నీచక్రము కాంతిహీనమగుగాక యని శపించెను. హరి యందులకు పరమానుగ్రహము. యెవరికేదిలేదో అదిలభించిన సంతోషమగును. నాకు చీకటిలేదు. లక్ష్మికి వైకుంఠమునకు చీకటిలేదు. (భగవద్గీత 15 అధ్యా॥ 6శ్లో॥ భగవత్ప్రకాశము చెప్పబడెను.) ఈచీకటియగు చక్రము నొకసమయమం దొకభక్తుని గాపాడుటకై యుంచుకొనెదను భారతయుద్ధమున జయద్రథుని సాయంత్రములోపల జంపువట్లును లేకున్న నగ్నిలోబడునట్లును బ్రతిజ్ఞచేసి ప్రతిపక్షులచే పాతాళమున గాపాడబడుటచే వానిజంపలేక అగ్నిప్రవేశము సేయబోవు అర్జునునిరక్షించుటకై చీకటిగలచక్రమునుసూర్యునికి అడ్డముపెట్టి అగ్నిప్రవేశంచేయుచున్న అర్జునుని చూడగోరి శత్రువు నిలువగానీచక్రమునుదీసివేసి అర్జునుని చే వానిజంపించి భక్తునిగాపాడెదను అనగావిని దూర్వాసుడునాగతియేమని యడిగెను. శ్రీవల్లభుడపుడు నాచరణారవింద ధ్యానము చేయుచుండు అంబరీషుని శరణుపొందుమని చెప్పగా ముని భక్తితో నీవేగతియని అంబరీషుని పాదములబడెను దూర్వాసుడొకసంవత్సరము నానాప్రదేశములుతిరిగి మరలవచ్చునప్పటికిఅంబరీషుడు నిరాహారుడై మునుపు నిలిచియున్నస్థలమున నేనీమునిగతి యేమాయెనోయని చింతించుచుండెను. మహాత్ముడగు దూర్వాసుడు తనకాలబడుటకు చింతించి సిగ్గుపడి యంబరీషుడు ప్రళయకాలాగ్నిసమమైన చక్రమునుజూచి స్తోత్రముచేసి నేనువిహితధర్మమునుజేతునేని నాద్రవ్యము సత్పాత్రుల కిచ్చియుంటినేని బ్రాహ్మణులనుదైవమనియెంచితి నేనియీ

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

చక్రము శాంతించుగాక యనినతోడనే చక్రము శాంతించి యథాస్థానముచేరెను. రాజును
దూర్వాసుడును ప్రీతిసన్ననలను పొందిరి. రాజు మునిని భుజింపజేసి తా భుంజించెను.
నీవు నాతిప్పమరువవేని నేను నాశమగుదును. మరచియే మన్నించితివి. ధన్యుడ నైతి. సదా
నీక్షేమమునుగోరెద పోయెదనని చెప్పి దూర్వాసుడు భక్తుల కపరాధులగతి యిదియని తె
లియపరచెను. కాన భగవంతునియందు, భక్తులందు, భక్తియందు జాగరూకులై యుండ
వలయును.

మాంధాతృచరిత్రము

కశ్యపసూనుడైన సూర్యపుత్రుడు వైవస్వతమనువు. ఆమనుపౌత్రుడును యిక్ష్వాకు
కులవంశజుడు యువనాశ్వమహారాజు. ఆరాజనేకయాగములు చేసి బ్రాహ్మణుల కపరిమి
తధనము నిచ్చి భోజనములు పెట్టించి సత్కరించెను. ఈమహారాజనపత్యుడై చింతించిరా
జ్యమును మంత్రివశముచేసి తన నూర్గురు భార్యలతోడ మహాత్ముల.యనుగ్రహము పొంద
టకై తపోవనమున కేగెను ఈకథభారతమందువనపర్వ,ద్రోణపర్వ,శాంతిపర్వములందును,యి
తరపురాణములందును నున్నది. సంతతిఃలుగని వ్యర్థవిషయసుఖమునం దభిరుచి లేక త
పోవనమున కేతెంచిన రాజుంగాంచి మహర్షులుచింతించి యతనికి పుత్రుడుకలుగుటకై
యింద్రుడు దేవతగ గలయొకయిష్టి నాచరింప నిశ్చయించిరి. యాగశాలలో వారువారు
వారినియమితస్థానములం దుండగా రాజు యజమానస్థానమున జాగరూకుడై యుండెను
త్రికాలములందు మంత్ర తంత్రలోపములు లేక సవనములు జరుపబడుచుండెను. సకలక్రి
య లాచరించి పరుండుటకు మునుపు మహర్షులు అభిమంత్రితజలకుంభమును దెచ్చి యగ్ని
వేదికయొద్ద నొకచోటనుంచి తెల్లవారగనే యాజలమును బుత్రుడు కల్గుటకై రాజుభా
ర్య కిచ్చునట్లు నిశ్చయించి నిద్రించిరి యువనాశ్వరాజారాత్రియందు మిగుల దప్పిగొని
యగ్నివేదికయొద్ద నుండిన శీతలమయిన పుత్రప్రదమయిన జలమును పానము చేసి, మరల
తనస్థానమున స్వస్థుడైయుండెను. ఆటుపిమ్మట ఋత్విజులు నిదురలేచి రిక్తకుంభముం
గాంచి యాశ్చర్యపడి, యజ్ఞకర్మసమారాధ్యుడైనస్వామికి సహా చోర నలవికాని యీస్థ
లముసొచ్చి యెవ్వ డీసత్పుత్రుని గల్గింపజాలిన జలమును పానముచేసియుండునని వి
మర్శించుచుండ నారాజు తానే యాకార్యముచేసితినని చెప్పెను మహర్షు లామాటకు
కాశ్చర్యపడి యీజలము త్రాగువా డెవడైనా గర్భము దాల్చవలసియుండురు. అందుచేత
మనమందరము గూడి రాజుప్రాణమునకే హాని దెచ్చుటకు సమకట్టితిమి. అన్యథా చింతి
తంకార్యం దైవమన్యత్ర చింతయేత్॥ తానొకటి తలచినదైవ మొకటి తలచును. అని చిం
తించి ఆయినను మంత్రమబద్ధము కాకుండుటకును, రాజుచావకుండుటకును, గర్భములోని
శిశువునకు హానికలుగకుండుటకును సర్వేశ్వరుడే గతియనిమహర్షులు దైవముపైభారముంచి

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation Kolkata. Digitization: eGangotri.

యతః కృపతో కాచియుండిరి. రాజు తనస్థితికి భయము చెందగా మహర్షులు దైవప్రేరణచే తనడచిన కార్యమాతడే చక్కబెట్టును. భయపడకుమని రాజునూరడించిరి. యువనాశ్వడునూరుసంవత్సరములాగర్భము ధరించియుండెను గాని భగవత్కటాక్షమున నావంతయైన బాధలేకుండెను. భగవదాజ్ఞచేత నశ్వనీదేవతలు రాజును జాగరూకతతో చూచుచుండిరి ప్రసవకాలమున సకలజనులును దైవప్రార్థనలు సేయుచుండిరి. అపుడు రాజుగర్భము మొక్కయెడమపార్శ్వమును భేదించుకొని సూర్యప్రకాశుడైన పుత్రుడొకడు పుట్టెను. ఇదియాశ్చర్యమే యనెను. ఇంద్రప్రసాదమున బుట్టినవాడు గాన నింద్రుడాబాలునికి తనతర్జనియందలి యమృతమును గుడిపించి కాపాడుచుండెను. ఆబిడ్డను మాంధాత అనగా మాం=నన్ను, ధాస్యతి=పానముచేయును, అనియింద్రుడు దేవతల మహర్షులముం దావేళ పెట్టెను ఆకారణముచేతనే బిడ్డలు తమ వ్రేలినిప్పటికిని నోటనుంచుకొనుచున్నారు. తల్లికనిన తండ్రికిని సొంతముండునట్లు తండ్రికనినను తల్లికి సొంతముకాన తలిదండ్రులు బాలుని గారాబముతో పెంచిపెద్దచేసివిద్యాబుద్ధులుచెప్పి ఉపనయనముచేసిరి రాజఋషియగు శశిబిందుకూతురు బిందుమతి యనునామెను మాంధాత వివాహముచేసికొని గృహస్థాశ్రమియై అనేకయజ్ఞములు చేసెను

ఇతను అనేకక్రతువులచేత విష్ణువునారాధించెను. యజ్ఞమూర్తిని, సర్వకర్మసమారాధ్యుని నారాధించిన ఫలమేమనగా వాని నారాధించినటులైన నింద్రాదుల నారాధింప బనిలేదు ఎల్లవారినారాధించినట్లై యగును వృక్షమూలమునకు నీరుపోసిన శాఖలు వృద్ధియగునట్లు జగదాదిమూలభూతుడగువాని నారాధించిన నందరుతృప్తులగుదురు. భగవద్గీత 11 అధ్యా॥ 12శ్లో॥మట్లు ప్రకాశుడతడు. సర్వదేవమయుడు కాన నతనియారాధన సకలచరాచరప్రపంచారాధనతో సమము. ద్రౌపదియిచ్చిన యొక యన్నియాకుచేత కృష్ణుడు తృప్తుడు కాగా, పాండవులను పరీక్షింప వచ్చిన దూర్వాసాదుల పొట్టలుబ్బి అనేక భక్ష్యపాయసములతో భుజించినట్లాయెను. భగవద్గీత 9 అధ్యా॥ 16 శ్లో॥ 4 అధ్యా॥ 24 శ్లో॥ మట్లుసర్వమతడేను. మాంధాత యిట్టివానినారాధించెను. మాంధాతకు పురుకుత్సుడు అంబరీషుడు ముచుకుందుడు అను ముగ్గురు పుత్రులును యేబదిమంది కూతుండ్రు కలిగిరి. సౌభరియను యోగీశ్వరుడు యమునయొద్దనను, నీటియందును తపమాచరించుచుండెను. అతడొకనాడు మీనమిధునమును ప్రారబ్ధవశమున జూచి తాను నట్లె యొకభార్యతోడ సుఖము ననుభవింపగోరెను. ఇచ్ఛకలిగినపు డనుభవించినయెడల పిమ్మట అసుఖమునిస్సారమని తోచివైరాగ్యము కలుగును. లేకున్న కన్నుమూసిన నదేజ్ఞాపకముగ నుండును. కాన అనిషిద్ధసుఖము ననుభవింపవలెనని యుపనిషత్తు చెప్పుచున్నది భగవద్గీత 18 అధ్యా॥ 38 శ్లో॥ విషయేంద్రియసంబంధముచే కలుగు సుఖము ప్రథమమున నమృతమై యుండి పిమ్మట విషముగనుండునని చెప్పబడెను. అదిరాజససుఖము సౌభరి మాంధాతయొద్దకేగి యతని పు

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

త్రికలలో నొకతెనిమ్మని యడుగగా నారాజీయెముకలవాడుతో సముద్రై యుండిశీర్ణవస్త్రముల ధరించియుండిన సౌభరిని తనపుత్రికలలో నొకతెయు పరిణయముమాడదని యెంచిహేళనతో నిన్నుకోరుదాని వరింపుమని చెప్పి యంతఃపురమునకు బంపెను సౌభరి రాజుగర్వమడపదలచి యోగబలమున కోటి మన్మథాకృతియై భార్యలకు గాన్పింప వారంద రితని నేనే వివాహమాడెదను అని అన్యోన్యము కలహింపసాగిరి. మాని తానందరిని వివాహమాడునట్లు చెప్పి వారిని స్నేహభావముతో మెలగను యాజ్ఞాపించి సమాధానపరచెను యోగమనగా భగవద్గీత 6 వ అధ్యాయమున చెప్పబడిన ధ్యానమేను రాజుచేత నేబదిపిల్లలను గైకొని సౌభరి తనభార్యలతోడ సుఖము లనుభవింపుచుండెను. ఋషి తనతపఃఫలము నుపయోగించి యేబది బంగళాలను, పుష్పఫలములతో నుండు చెట్లతోనిండిన తోటలును, శయ్యాసన వాహన చందనపుష్పాదులను, అనేక దివ్యాభరణ వస్త్రభోజన స్నానములను, పాదాదికేశపర్యంతము దివ్యాభరణములతో నలంకరించుకొనియుండు దాసీజనులను గల్పించి భార్యలతోడ సర్వసుఖము లనుభవింపచుండెను. సౌభరియట్లు తన తపోధనమును గోల్పోయి గొప్ప కుటుంబియాయెను. ఇంతటికి కారణ మామీనసహవాసమేను. సౌభరి యంతటివానికి యిట్లుండనిక సంసారులగతి యెట్టిదియగును. యోగియగుటచేత నాత్మస్వరూపమును చేకకాపాడుకొని తప్పించుకొనెను. సౌభరి యొక నాడు తెలివికలిగితాను పరమవిషయాసక్తుడై తపోధనమెల్ల గోల్పోయితినని చింతించి, భార్యలపిలిచి నే నొకదృఢవ్రతునగు యోగినైయుండి విషయవాంఛచేత నిట్టిరూపముధరించిమిమ్ము వివాహమాడి యిన్ని దినములు సుఖముగనుంటి. నాతపోధనమును గోల్పోయి నాశనమైతి నిక తపమాచరింపబోయెదనని చెప్పి, విరక్తుడై వారినివిడిచి తపోవనమునకేగెను. ఆపతివ్రతలగు రాజపుత్రికలు భర్తను నిందింపకభర్తపోవుతావు మోక్షమనియెంచి తామును అతనితోడ పోయిరి మునికి విషయసుఖమే మోక్షమని తోచినపుడు దానిననుభవించి తపోధనముతగ్గగా మరల విడిచెను. వివేకులు భార్యాపుత్రాదులనుభగవత్కైంకర్యమున కనియెంచి యనుభవింపవయు, సౌభరి వానప్రస్థాశ్రమియై యుండి పత్నులతోడ మోక్షమున కేగెను.

హరిశ్చంద్రోపాఖ్యానము.

మాంధాతయొక్క వంశజుడగు త్రిశంకునికి ప్రసిద్ధుడైన హరిశ్చంద్రుడుపుత్రుడు ఈ హరిశ్చంద్రునిగూర్చి వసిష్ఠవిశ్వామిత్రులకు వివాదముకలిగెను. హరిశ్చంద్రునపత్యుడై నారదుని యాజ్ఞగొని పుత్రార్థియై వరుణునిగూర్చి తపమాచరించెను వరుణుడు పుత్రభిక్ష పెట్టుట కంగీకరించెనుగాని యాపుట్టుశిశువును మరల తనకిమ్మని (అనగా వాని యజ్ఞపశువుగజేసి నరమేధముచేసి తన్నారాధింపుమని) కోరెను. ఎట్లనే

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation, Kolkata. Digitization: eGangotri.

నొకపుత్రుని బడసిన జాలునను ఆశతో నుండుటచేత రే వంకుల కిచ్చుకొని వరుణప్రసాదమున రోహితుడులేక లోహితుడులేక లోహితాక్షుడను అనుపేరుగల పుత్రుని బడసియు వరుణునికీయకుండెను. ఇందు మొదటిపేరు భాగవతమునను, రెండవది మార్కండేయ పురాణమునను నున్నది. వరుణుడు శిశువునిమ్మని కోరగా రాజు పల్లు రాకున్న పశువు కాదు గాన తాళుమని చెప్పి అటుపిమ్మట సహా వరుణునికీయక పోయెను. దంతములు వచ్చుటగని వరుణుడు బాలుని నిమ్మని కోరగా రాజు తనపుత్రుడు మనుజుడు అంతన క్షత్రియుడనియు, ధనుర్విద్యయందు పారీణుడైననే రాజగునినియు అంతవరకు తాళుమనియు చెప్పిపంపెను. లోహితాక్షుడు యౌవనవంతుడై క్షత్రియ వీరధీరశూరుడై తండ్రిచే తనకు గలుగబోవు గతి తెలిసి తనప్రాణరక్షణార్థమై పారిపోయెను. లోహితాక్షుకి వయసు వచ్చునంతకాలము పేక్షించుటచేత తప్పు రాజుదేయని యెంచి వరుణుడు హరిశ్చంద్రునికి మహోదరవ్యాధిని కల్పించెను. లోహితాక్షుడు తనతండ్రికి ప్రాప్తించిన బాధ తెలిసి తనసౌఖ్యములు చాలుననియెంచి తండ్రివద్దకేగి తన్ను వరుణదేవుని కిమ్మని కోరగా నా రాజు బాధనైన సైతుగాని నిన్నిచ్చి సైచనని చెప్పి పుత్రుని బంపివేసెను. లోహితాక్షుడు సంవత్సరమున కొకతూరివచ్చి తండ్రిబాధచూచి పోవుచుండి తుదకారు పర్యాయములు గడువగా నీపర్యాయమెల్లనైన తనజనకుని బాధ నివారింపవలయునని నిశ్చయించి తండ్రివద్దకు వచ్చుచుండ మార్గమధ్యమున బ్రాహ్మణకుటుంబమును గాంచి యాబ్రాహ్మణుని ముువ్వురుపుత్రులలో నొక్కని యజ్ఞపశువుగ నుండుటకు తనకిమ్మనికోరి, యందు జ్యేష్ఠుని తండ్రియు కనిష్ఠుని తల్లియు పరిగ్రహింపగా మిగిలినమధ్యస్థుడగు శునశ్శేపుడను వాని తనవెంటబెట్టుకొనివచ్చి తనతండ్రికీసంగతి దెలిపెను. వరుణునికి నరమేధము ముఖ్యముగాని వీడు వాడనుట ముఖ్యముకాదు. కాన హరిశ్చంద్రుడు యజ్ఞమాచరింప నిశ్చయించెను. బ్రాహ్మణుడు తన్ను గావుమని విశ్వామిత్రుని పాదములబడి యతనియనుగ్రహమున నొకమంత్రమును గ్రహించి తన్ను యూపస్తంభమునకు గట్టినపుడామంత్రము జపింప నింద్రుడు ఉపేంద్రుడు తృప్తులైతిమని పలికిరి. వరుణుడును సంతసించెను. బ్రాహ్మణుడు బ్రతికెను. ఎల్లవారికిని మేలుకలిగెనని శుకుడు పరీక్షిత్తునకు చెప్పగా నతడు హరిశ్చంద్రునిగూర్చి వసిష్ఠవిశ్వామిత్రుల కేల వివాదము కలిగె చెప్పుమనెను. విస్తరమగుటచేత నాసంగతులిప్పుడు చెప్పవలనుపడదు వాటిని పురాణములందు తెలియవలయునని శుకుడనెను. హరిశ్చంద్రుని కథ మార్కండేయపురాణము 7,8, అధ్యాయములందున్నది. (మంచికథ యగుటచేత శ్రీమాన్ పండితులవారీకథను సహా కాలక్షేపము చేసిరి.)

దేవాధిపతియగు ఇంద్రుడు పాలించు అమరావతియను పట్టణమునకు పోవలయునేని వేదమంత్రముల చేత యజ్ఞము లాచరించియే పోవలయును. అట్టివారికధిష్ఠానము భగ. వద్గీత 9అధ్యా 19శ్లోకమునందు కామ్యకర్మముచే నింద్రు నారాధించి యాస్థానమునకుబో

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

వనగుననిచెప్పబడెను. అచ్చట రంభాసంభోగాదులు లభించును విషయసుఖము గొప్పగ భావించువారి కది హెచ్చైనది ఇట్లని వేదము చెప్పుచున్నది ఆపట్టణమును పాలించు దేవర్షులు బ్రహ్మర్షులు సకలదేవతలు మొదలగువారితో: సంసేయుండిన సుధర్మ యనుసభలో దేవేంద్రుడు సింహాసనాసీనుడైయుండి చింతించుచుండెను. నారదుడప్పుడు ఇంద్రా! భగవంతుడిచ్చిన యీవిభవములు చాలవా చింతయేలయని యడుగుచువచ్చెను. ఎల్లవారును కుశలప్రశ్నల జేసికొన్నతరువాత నింద్రుడు త్రిలోకసంచారియగు నారదా! స్వధర్మనిరతుడు సత్యవ్రతుడు అనువాడెవడైన నున్నాడాయని యడుగ నారదుడట్టివాడు బ్రహ్మసృష్టి యందొక్కడున్నాడని యొకసుదునని చెప్పి ఆతడెవరోయని యోజించుచుండు సభ్యులనుం దతడు హరిశ్చంద్రుడను నామముగలవాడనియు మహాపదయందైన నబద్ధమాడడనియు జెప్పిస్తోత్రము చేసెను ఇదియంతయు విని పరమానందభరితుడై వసిష్ఠుడువీడు నాశిష్యుడే యనెను, పుత్రుని, శిష్యుని, ప్రశంసించిన దండ్రికి గురునికి ఆనందమగును. ఆయిదుగురు తండ్రిలలోనొకడగుటచేత వసిష్ఠుడుతనశిష్యుడింత గొప్పసభలో నారదునంతటివానిచే బ్రశంసింపబడుటవు సంతోషించుటగని యోర్వలేక విశ్వామిత్రుడు కన్నులెర్రజేసి యొడలుపడకగ వసిష్ఠునియందు మహాగ్రహముతో నీశిష్యునియోగ్యత, గాన్పించెదనని పలికెను. నిర్హేతుకముగ కోపించు విశ్వామిత్రునిగాంచి వసిష్ఠుడు నారదుడుచెప్పినది చాలదని యెంచెదను. ఆహరిశ్చంద్రునియట్టివ్వాడుండును. అతనికతడే సముడు. నాభాగ్యమున నట్టివాని శిష్యునిగ బడసితినని పలికెను. విశ్వామిత్రుడు మరింత సాగ్రహుడై నేను వాని సత్యహీనుని చేసెదనని పలికెను. ఇంద్రుడు శాంతిపుడనిచెప్ప విశ్వామిత్రు డందులకు నీవూరక సాక్షివైయుండుమని పలికెను. హరిశ్చంద్రుడసత్యమాడెనేని తానిదివరకు జేసియుండిన తపమును వదలివేసెదనని వసిష్ఠుడు సభలో పలుకగా విశ్వామిత్రుడు తానుసహా తనతపముదారపోసెదనని నారదునితో జెప్పెను. నీతపనువసిష్టునితో సమమైనదికాదు కాన వేరేదియైన శపథముగావింపుమని నారదుడుపలుక విశ్వామిత్రుడు తన తపము, ధారపోసి తన మహర్షియనుపేరు త్యజించి మందీయింద్రసభకువచ్చుట మానెదనని యింద్రుడు మొదలగువారిముందు ప్రతిన బట్టెను. పిమ్మట, నారదుడు హరిశ్చంద్రునియొద్ద కేగి జరిగిన సంగతిచెప్పి జాగరూకుడవై యుండుమని తెలిపి తన యిచ్చంజనెను ఘనుడగు విశ్వామిత్రుడు తనశిష్యునెట్టిపాటుల బెట్టునోయనియు, అతడసత్యమాడిన తనతపము పోవుననియు సత్యసంకల్పుని సంకల్ప మెట్లున్నదోయనియు, చింతించివసిష్ఠుడు కాపాడుమని భగవంతుని ప్రార్థించుచుండెను. అసత్యమాడింపదలచి విశ్వామిత్రుడు తనరాకను శిష్యునిద్వారా హరిశ్చంద్రునకెరింగించగా రాజెదురేగినమస్కరించి అర్ఘ్యపాద్యాదుల చేపూజించి నాభాగ్యముచే మహాదధూళి నాయింటబడెనని కొనియాడెను. (పెద్దలపాదధూళి పడినదియే భవనము

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation Kolkata. Digitization: eGangotri.

శేషన్న పనమేయగును పెరియాళ్వారు లిట్లు దెలిపిరి పెద్దలు స్వల్పధనమున కొంతదూర మయినపోవుదురు. వారి కాక హెచ్చాయన వారికిలోచవలెను. ఇంటి నానికి యింటికి గాయి యిసుక సున్నమునకు అదృష్ట ముండవలయును. రాయి మొదలగునవి కొన్ని (ప్రాప్తానుసారముగ తిరువారాధన గృహమునకు మరికొన్ని మరియొక చోటికిని నుపయోగించుచుండలేదా) ఏనుగమీద నొకమనిషి నిలిచి రాయి రువ్విన నెంతదూరము పోవునో అంత ధనము యాగార్థమై ఋషి యాచింప రాజు తనభాగ్యమని సంతోషించి భగవద్గీత 17 అధ్యా 20 శ్లో వలె సాత్త్వికదానము చేసెను. కొంచము కొంచముగ తీసికొని పోవునట్లు చెప్పి విశ్వామిత్రుడు పోయెను. విశ్వామిత్రుని యాజ్ఞచే సింహవ్యాఘ్రము లయోధ్యను నాశము గావించుచుండ రాజు వేటాడపోయి మృగబాధ తీర్చి తెలియనందున గర్భిణియైన జింకను సహా చంపెను. ఆజింక విశ్వామిత్రుని పుత్రికచే గారాబముతో పెంచబడునదగుటచే నామె దుఃఖించి అవినీతుడగు యీరాజును తగునట్లు దండింపుమని తండ్రికి నివేదించెను. విశ్వామిత్రునిచే సృష్టింపబడిన చండాలస్త్రీలు రాజునకు లేమ యాటపాటల నేర్పుజూపి అందుకుపారితోషికముగ రాజుయొక్క అంగసంగమును గోరగా రాజుకోపించి మంత్రిచే వారిని వెడలనడిపించెను. వారీసంగతి విశ్వామిత్రుని కెరిగింపనతడు మహాగ్రహముఖ నాస్త్రీలతోడ రాజుసమీపమునకు వచ్చి నేను పంపిన వారయ్యు వీరి నేల పెండ్లాడవని యడిగెను. వారు జాతిహీనులని రాజు తెలుపగా నుత్తమవసిష్ఠునిచే శపింపబడి చండాలుడైన త్రిశంకునిపుత్రుడవు నీవు జాతిహీనుడవు. వీరిని వివాహమాడినతప్పగునాయని విశ్వామిత్రుడడుగగా రాజు నారదునివచనము నుస్మరించియిది పరీక్షయేయని యెంచి దాష్టీకమునీ! నే పరనారీసోదరుడను వివాహమాడియే వీరినంగీకరింపవలయు వీరందుకర్హులుకారు. నా రాజ్యమురథగజతురగపదాతులనీమన్నయాచ్ఛెదగాక సత్యముతప్పను వీరిని పెండ్లాడనని నెను (నీవే చండాలుడన్నవాడుగాన విశ్వామిత్రుడు దాష్టీకముని.) ఇట్లనవిని ఋషి ఓరీ శాస్త్రవిరుద్ధముగ జింకనుజంపియు మహాదాతయట్లు మాటలాడెదవని నిందింప రాజు జింకనుజంపినందుకై అగ్నిప్రవేశము చేసెదననియు ఉపవాసాదులు చేసెదననియు, అసాధ్యవ్రతము లాచరించెదననియు భూమి నిచ్చెదననియు చెప్పగా విశ్వామిత్రుడు రాజ్యమిమ్మని యడిగెను. మహాభారతమున నశ్వమేధసహస్రమొక్క ప్రక్కను సత్యమొక్కప్రక్కను తూచిన సత్యమే హెచ్చునని చెప్పిన వాక్యమును యోజించి రాజు తనసర్వస్వమును అనగా నాల్గుసముద్రములకు గోబసినపట్టణములు దుర్గములు అగ్రహారములు ఆశ్రమములు గ్రామములు మొదలగువాటిని జింకను జంపిన. ఋషియాజ్ఞ మీరిన పాపపరిహారార్థము విశ్వామిత్రునికి దానమొసగియతనియాజ్ఞచేత తనభార్యయగు తారామతి, సుతార, లేక చంద్రమతి యను నామెతో దను పుత్రుడగు లోహితాస్యునితోను బయలుదేరి పోగా ప్రజలందరుహోయని యేడ్చి

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

రి. వారు కొంతదూరముపోగా వారికిబిలి విశ్వామిత్రుడు వారలంకరించుకొని యుంచిన వస్త్రాభరణముల గైకొని నారవస్త్రములిచ్చి పంపెను. విశ్వామిత్రుడింతటితో తృప్తి జెందక రాజును మరల బిలిచియాగార్థమై తాను దాచియుంచుకొనిన ధన మిమ్మనియడుగగా హరిశ్చంద్రుడొక్కటిన్నర నెలలో నిచ్చుటకుగడువడిగెను. విశ్వామిత్రుడొక్క మాసమే గడువిచ్చెను. నాధనమెట్లార్జింతువో చెప్పుమని ఋషియడుగ రాజుబిచ్చమెత్తియో, భార్యాబిడ్డల నమ్మియో యిత్తునని చెప్పి కాశీయాత్రకు వెళ్ళెను. అతి సుకుమారుడైన బిడ్డ కాలి యందములు గ్రుచ్చుకొని నడువలేక యల్లాడుచుండ తల్లివాని నెత్తుకొనిపోయెను. వారు సత్యమెగొప్పదని భావించి సత్యసంకల్పుడగు భగవంతుని ధ్యానించుచు పోయిరి

నవరత్నఖచితమైన పల్లకీలో బోవదగిన హరిశ్చంద్రాదులు కాలినడకతో కాశీయాత్రపోవగా పురజనులు దుఃఖించి, తపముగావించి వేదము లెరిగి, బ్రహ్మర్షియైయుండియు విశ్వామిత్రుని కిట్టి దుర్బుద్ధిపుట్టెనని నిందించిరి విశ్వామిత్రుడు శుక్రునితలచి రప్పించి బ్రాహ్మణరూపముతో హరిశ్చంద్రాదుల వెంట బోయి వారిని పలుకష్టముల బెట్టుమనియు, ధనము సంపాదించుటకై వారిని అవసరపరచుచుండుమని యు చెప్పిపంపెను నక్షత్రుడైవచ్చిన శుక్రుడు విశ్వామిత్రునాజ్ఞచే తావచ్చిన సంగతి హరిశ్చంద్రున కెరిగించి వారితోడ పోవనారంభించి దారియందు వారునడుచునపుడు తాను నడువజాలననియు, వారు నడువలేనపుడు తా నతిశీఘ్రముగ నడచియు, ఆకలిదప్పులనియు, వారిచ్చుపదార్థములు బాగుగ లేవనియు, తన్నెత్తికొని పొమ్మనియు. వారిచేత కాళ్ళుపట్టించుకొనియు యింకను చెప్పనలవికాని కష్టముల బెట్టెను. అపుడొక్కపిశాచము విశ్వామిత్రునాజ్ఞచే వచ్చి బ్రాహ్మణుని బట్టెను. రాజు బ్రాహ్మణుని వదలి తెన్నైనను లేకతమ్మైనను దినుమని యనేకవిధముల బ్రార్థించియు నామూర్ఖపిశాచము బ్రాహ్మణునే కోరుటచూచి ఒక్కబాణమును వేసెను రాజుయొక్క సత్యమును బ్రాహ్మణభక్తిని బలమునుజూచి పిశాచము పారిపోయెను. హరిశ్చంద్రాదులు కాశిపట్టణముచేరి అందొక్కతోటలో విశ్వామిత్రునాజ్ఞచే వచ్చిన కార్చిచ్చు తమ్మెదురుపడుట చూచిభయపడిరి నాకపుడే ధనమిచ్చియుంటివ నేనుప్రాణములతో పోయియుందునే మీరెట్లైన నాకేమికావలయునని బ్రాహ్మణుడు దుఃఖించెను. చంద్రమతి యపుడు తతిమ్మావారి తనవెనుకరండని చెప్పి, అగ్ని నుద్దేశించి నే పతివ్రతనైతినేని, మేము విశ్వామిత్రుని దూషింపక అతనిమేలు కోరుచుంటిమేని, నాభర్త సత్యవ్రతుడయ్యేనేని అగ్ని ఆరిపోవునని చెప్పెను. అనాదియైన భగవంతుని, ఆచార్యుడగు వసిష్ఠుని, కృప యుండెనేని, రాజుయొక్కసత్యవ్రతము సత్యముగా నడచెనేని రాజును నేనేకపత్నినైతినేని యీయగ్ని దోవనిచ్చునని పలుకగా అయగ్నిదోవనిచ్చెను ఇట్టిభర్యను కష్టపెట్టవలసివచ్చినందుకై రాజుచింతిం

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation, Kolkata. Digitization: eGangotri.

చెను. వారు గంగాస్నానమాచరించి విశ్వేశ్వరుని దర్శించుచుండగా బ్రాహ్మణుడు మీరుధ
నార్జనోపాయములజూచుచున్నారని నిష్ఠురములాడెను. హరిశ్చంద్రుడుభార్యనమ్మదలచి
భార్యతోడకాశీవీధిని బ్రవేశించి భార్యనమ్మెద కొనువారున్నారాయని కేకవేయగావచ్చు
వారామెనుజూచి ప్రదక్షిణనమస్కారముల జేసిపోవుచుండిరి కాని ఒక్కరైన కొనరైరి.
ఇల్లిల్లుతిరుగుచుండియు తనభార్య నొక్కరైన అడుగనందుకు రాజు చింతించెను. రాజిట్ల
మ్మునపుడు దేవతలు ఋషులు తమ చెవులం దగ్నిజ్వాలశిఖలు దూరినట్లుతల్లడిల్లిరి. కొను
వారెవ్వరు లేకుండుటనువిశ్వామిత్రుడు జ్ఞానదృష్టిచేత దెలిసికొని అగ్నిని పిలిచిచంద్రమ
తినికొని అనేకకష్టముల బెట్టుమని చెప్పిపంపెను. అగ్నిదేవుడుకాలకౌశికుడను వృద్ధబ్రా
హ్మణునిరూపమున వచ్చి వీరియుందు నిలిచి అమ్మా నిలువుము. పుణ్యస్త్రీవగు నిన్ను నీభ
ర్తఅమ్ముచున్నాడా నీతండ్రియుండిన నిందుకు సహించునా. నీకైన నడుగరాదానీవనాథ
వా, నీకైయడుగువారు లేరా, నీచేయిపట్టినవాడు చక్రవర్తియై యుండవలసియుండనీక
ట్లెట్లు దరిద్రుడాయెను. పుణ్యనిధియే నీకరస్పర్శచేసి నిన్ను పెండ్లాడి యుండవలయును.
నీయూరేది నీముఖము చంద్రునిబోలియున్నది. మాగృహము పాపమునకు స్థానమైయు
న్నది. ఇట్టిస్థలమునకు పనికత్తెవగుటకు నీవిష్టపడుచున్నావు నీభర్తయు సమ్మతించుచు
న్నాడు. అనగా చంద్రమతి యందులకు బ్రాహ్మణోత్తమా సత్యమేప్రధానము. నన్నొ
క క్రియమిచ్చికొనుడు. మీయింటి కార్యములెల్ల జేసెదను అని పలికెను. రాజు అతని
వద్ద ధనముగైకొని భార్యనిచ్చితినని చెప్పి బ్రాహ్మణునియింట కార్యముల జేయుచుండు
మని భార్యకాజ్ఞాపించెను. హరిశ్చంద్రుడు భగవద్గీత 6అధ్యా 34 శ్లో॥ అట్లుచలించు మన
సును నిలిపి భార్యను విక్రయించెను బాలుడు అమ్మయని యేడ్వగా చంద్రమతిబాలకా
నిన్ను విక్రయించలేదు. నీవు మీతండ్రియొద్ద నుండుమని పలికెను. బ్రాహ్మణుడు మరి
కొంత ధనమిచ్చి బాలుని సహా కొనెను. బాలుడు తల్లికావలెననియు మరల తండ్రికా
వలెననియు నేడ్వనారంభించెను. భార్యాభర్తలు మిగుల దుఃఖించిరి. రాజు విశ్వామి
త్రునియందాగ్రహముంచక భగవంతునిపరీక్ష యని తలచి బాలునికై లభించిన ధనము
సహా బ్రాహ్మణునికిచ్చివేసెను. అనేకులచేత పూజింపబడిన యామె సత్యమునకై బ్రాహ్మ
ణుని యింటికార్యములెల్ల వారి యాజ్ఞానుసారముగ జేయుచుండెను. ఆమె చేయుచుం
డిన మితిలేని పనులం దొక్కపని పచ్చికసవుకోసి ఆకట్టతెచ్చుట. చంద్రమతి యాకట్ట
నెత్తిమీద నుంచుకొని వచ్చునపుడు చంద్రుడామెయెదుట నిలువలేక మబ్బులలోడా
గును. ఇట్టిపతివ్రత నిట్టియిడుమలబెట్ట నావిశ్వామిత్రుని క్రౌర్యమెట్టిది. కాలకౌశికి చం
ద్రమతిని రాజస్త్రీయనుమాటే మరచి సూర్యోదయాదాది పునస్సూర్యోదయపర్యంత
ము కూర్చుండనీయక గోవులకడిగించుచు మేపించుచు పిడకలదట్టించుచు యెంతధనమిచ్చి
కొంటినని యుత్తిపాడుపుమాట లనుచు నానావిధముల కష్టపెట్టుచుండెను. చంద్రమతితన

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

పాటునకై భర్తను విశ్వామిత్రుని దూరక భగవంతుడా! యింక నెట్టికష్టములైన బెట్టుము సత్యమును మాత్రము తప్పింపకుమని వేడుచుండెను. పిమ్మట బ్రాహ్మణుడు తనశిష్యుకై పారితోషికమేమైన నిమ్మని యడుగ హరిశ్చంద్రుడు తన్నే అమ్ముకొనుటకుగోరి సేవకుడు కావలయునాయని వీధులందు కూతవేయుచు ధనికులను లక్షించుచు పోయెను. కాని రాజగు యీతని నెవరును కొనగోరలేదు. ఇది తెలిసి విశ్వామిత్రుడు యముని బంప నతడు శ్మశానరక్షకుడగు వీరబాహుడను నామముతో వచ్చి తన చేతిక్రిందివాడుగ నుండుటకై కోరి రాజుకోరిన ధనమిచ్చి యతని తనవశముచేసికొనెను. హరిశ్చంద్రుడు వీరబాహునకిచ్చిన ధనమును బ్రాహ్మణునకిచ్చిపంపి వీరబాహునియొద్ద సకలకార్యముల చేయుటకు సమ్మతించి, కాలని శవములను సరిగా త్రిప్పుచు వానిగుడ్డలను దీయుచు కాటిమీద వసూలు చేయుచు యితర కాలములందు వీరబాహుని భార్యకు పరిచర్యలుచేయుచు కాలము గడుపుచుండెను. హరిశ్చంద్రుని సలుపు యీకార్యమును తాము చేయజాలమని బ్రహ్మాదులనిరి. (అనగా యిట్టిస్థితి ప్రాప్తించినపుడు సహా సత్యమును బాటింపజాలమని భావము) లోహితాస్యుడు సమిధలు తెచ్చుటకై కాలకౌశికునిచే నియోగింపబడి ఊరిబాలురతోడ వనమునకు బోవుట దెలిసి విశ్వామిత్రుడు సుబ్రహ్మణ్యుని బంపగా నతడు సర్పమైవచ్చి బాలుని గరచెను. ఇతర బాలురు భయపడి పరువులెత్తుచుపోయి చంద్రమతి కీసంగతిదెలుప నామె దైవమా! కష్టమింక చాలునేయని దుఃఖించి వాని దహనసంస్కారమునకైపోవుటకు యజమానునియాజ్ఞగోర నాతడు భార్యనడుగుమనియానతిచ్చెను. చంద్రమతి యజమానురాలి కీసంగతి దెలిపి ఆమెచెప్పిన కార్యములన్నియు చేసి యేడ్చుచు, అడవికేగి వర్షాంధకారములందు వెదకుచుబోయి కాలికి దగిలిన తనబాలునెత్తి యొడిలోనుంచుకొని యనేకవిధముల దుఃఖించి మరల యజమానులకై భీతిజెంది భగవంతుని నాయంధకారమున దలచి శ్మశానమునకేగి దహనముచేయ నారంభించెను. అచట కావలియుండు హరిశ్చంద్రుడు సేవకునితోడవచ్చి నీవీయర్ధగాత్రమున మోసమున దహనముచేయుట తగదని చంద్రమతితో చెప్పి నిప్పును కాలితో తన్ని నీరుపోయించి కాటిమూడలమ్మనెను. చంద్రమతి యపుడు తాను శిబిచక్రవర్తి పుత్రికయై రాజుభార్యయై యన్నికష్టములుపడి పుత్రుని గోల్పోయి వానికాల్చుటకులేక యల్లాడుట యావిశ్వామిత్రునికింకను తృప్తికాలేదా యని దుఃఖింప రాజు ఆమెతనభార్యయని యెరిగియు సత్యమును బాటించి కాల్చరాదని యుత్తరువీయగా చంద్రమతి తనయజమానులవద్దకేగి యడిగి వారొక్క కాసైన నీయనందున మరల నామె శ్మశానమునకేగుచుండెను. విశ్వామిత్ర ప్రేరణచేత దస్యులు కాశీరాజు కుమారుని మెడనులిమి చంద్రమతికాలబడవేయ నామె తన పుత్రుడేయని యెత్తుకొని పోవుచుండెను. రాజభటులామెయే ఆకార్యమునర్చెనని యెంచి యామెను కట్టికొట్టి కాశిరాజు ముందు నిలిపిరి. ఆమె యానేర మెరుంగనని చె

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation Kolkata. Digitization: eGangotri.

ప్పినను ప్రత్యక్షమునుబట్టి రాజామె శిరచ్ఛేదముచేయుట కాజ్ఞాపించెను. వీరబాహుండీ సంగతి హరిశ్చంద్రునికి దెలుప నతడు స్వామియాజ్ఞ చెల్లింప సిద్ధుడై యుండెను. ఆసమయమున విశ్వామిత్రుడేతెంచి యిట్టి యన్యాయము పాపము సేయజనదనియు ఒక్క యసత్యము బలికిన కష్టము తొలగుననియు నుపదేశింప రాజు అన్నికష్టము లనుభవించి యాయెననియు, నింక నేమైనవచ్చిన రానిమ్మనియు సత్యమునకై భార్యనమ్మెనను పేరుతోడ చంపెనను పేరు సహా రానిమ్మనియు చెప్పి రెండవ పర్యాయము ఖడ్గమునువేయ గానది పూలమాలయైపడెను. రాజందుకు చింతించి కత్తిపదునుబెట్టి యీపర్యాయ మెట్లైన సంహారము కావలయునని వేయబోగా మోసమగునని యెంచి సపరివారులైన త్రిమూర్తులును, ముక్కోటిదేవతలు వారిస్త్రీలతోడ వచ్చిరి. అట్లువచ్చి నీవాచరించిన వ్రతము మాకలవి కాదని రాజును బ్రశంసించిరి. త్రిమూర్తులు వసిష్ఠవిశ్వామిత్రుల బిలిచి యితడు కాబట్టి యింతకష్టములకోర్చి వ్రతము నిర్వహించె నితరులిట్లు చేయజాలరు. ఇకముందెవ్వరి నిట్లల్లాడపెట్టకుడు. ఇతడుదారధైర్యవీర్యవంతుడు అని చెప్పి ఋషులకు స్నేహము కల్పించిరి. త్రిమూర్తుల యాజ్ఞచే వసిష్ఠవిశ్వామిత్రులు తమతపము ధారపోసి మృతబాలుర బ్రతికించిరి పిమ్మట త్రిమూర్తులు ముక్కోటిదేవతలు, విశ్వామిత్రవసిష్ఠాదులు కాశీరాజు మొదలగువా రయోధ్యకుబోయి శుభలగ్నమున గ్రహణము విడిచిన చంద్రుని యట్టి హరిశ్చంద్రుని సింహాసనమున గూర్చుండబెట్టి ఆశీర్వచించి పట్టాభిషేకము గావించిరి.

22 సౌదాసరాజచరిత్రము - శ్రీరామావతారము.

సూర్యవంశీయుడగు త్రిశంకునికి పిమ్మటి పరంపర యెట్లనగా హరిశ్చంద్రుడు, లోహితాస్యుడు, హరితుడు, చంపుడు, సుదేవుడు, విజయుడు, రురుడు, వృకుడు బాహుకుడు, సగరుడు. బాహుకమహారాజుభార్య గర్భవతియై యుండ నామెసవతులోర్వక విషప్రయోగము గావించిరి. రాజు ధర్మాత్ముడగుటంజేసి యాతనిభార్యాపుత్రులకేమియు విషబాధకలుగలేదు. శిశువు విషముతోడబుట్టెను. గరముతోడ బుట్టినవాడు గాన సగరుడనబరగెను. సగరుని కిరువురు భార్యలు. అందుజ్యేష్ఠభార్య సుకేశినికి అసమంజుడను పుత్రుడును, చిన్నభార్య సుమతికి అరువదివేల పుత్రులునుగలిగిరి. ఈసగరుడు రాజ్యమేలునపుడశ్వమేధయాగము చేయగా నింద్రుడసూయాపరుడై యాగాశ్వము నపహరించి పాతాళమునకేగి యందు తపమాచరించుచుండిన కపిలముని ప్రక్కన గట్టి పోయెను. సగరుని యరువదివేల పుత్రులును ఆయశ్వమును వెదుక బయలుదేరి నానాప్రదేశముల జుట్టి తుదకు తమగోళ్ళతో గోకుచుపోయి పాతాళమును జేరిరి. అపుడు కలిగిన పల్లమే సముద్రము. సగరసంబంధముచేత సాగర మనబడుచున్నది. పాతాళమున దపముగావించు కపిలముని ఘను

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

డనుటకు భగవద్గీత 10 అధ్యా 26 శ్లో సిద్ధులలో కపిలముని నేనని శ్రీకృష్ణుడు చెప్పి
యుండుటే నిదర్శనము. సగరపుత్రులు కనులుమూసికొని తపమాచరించు మహర్షి ప్ర
క్క గట్టియుండిన యశ్వమునుజూచి దాని నపహరించినవాడీతడేయనియెంచి యిట్టి దుష్టా
తపసినిజంపుదమనియెంచి శస్త్రపాణులై కపిలునిసమీపించిరి. కపిలుడు సమాధికలిసికన్ను
లుతెరువగా సగరుని పుత్రులు భస్మమైపోయిరి. సగరుడు దీక్షవహించియుండుటచేత పు
త్రులనుస్వయముగవెతుకలేకపోయెను. జ్యేష్ఠభార్య పుత్రుడగు అసమంజుడైనబంపుదమన్న
వాని నంతకుముందె వెడలగొట్టియుండెను. అసమంజుడు పూర్వసంస్కారమున విరక్తిపుట్టి
యోగాభ్యాసియై తనకు రాజ్యములభించబోవునన్న భయముచేత పిచ్చివాని యట్లు నటిం
చి నదియొడ్డునగూర్చుండి, స్నానమాచరింపవచ్చినవారి బిడ్డలనెత్తి నదిలో వేయజొచ్చెను.
ఈఘోరకృత్యమునకై తండ్రి యతని రాజ్యమునసుండవలదని తరిమివేసెను. ఆత డంతట
సంతోషించి ఊరివారి మృతశిశువుల బ్రతికించెను. రాజు మరల అసమంజుని రాజ్యమున
నుండుమనెను గాని యూరనుండిన నిట్లేయొనరింతునని చెప్పి యతడు రాజ్యమునకు రా
కుండెను. సగరు డాకారణమున నసమంజుని బంపలేక పోయెను. పిమ్మట అసమంజో
పుత్రు డంశుమంతుడనువాడు పినతండ్రుల వెదకుచు పాతాళమునకు బోయి యందు
కపిలుని, యతనిప్రక్కనుండిన యశ్వమును, అచటనుండిన భస్మమును, జూచికపిలునివలన
సంగతి దెలిసి యతనియాజ్ఞచేత గుర్రమును గైకొని గంగనురప్పించి దానియం దాభస్మ
మును కరిగించిన దన తండ్రులకు సద్గతి కలుగునని కపిలునివలన దెలిసికొని వె
గుడవచ్చి సగరునియొద్ద చేరగా యాగము సమాప్తమాయెను. సగరుడు తనమనుమనికిరా
జ్యమొసగి తాను దివ్యగతిని పొందెను. అంశుమంతుడు రాజ్యమేలు కాలమున బహువర్ష
ములు తపము గావించియు గంగను రప్పింపలేక పోయెను. అతని కుమారుడు దిలీపుడు
తపమాచరించి వ్యర్థమనోరథుడాయెను. అతని కొడుకు భగీరథుడు బ్రహ్మనుగూర్చి
తపమాచరించి గంగను బంపగోరగా నతడు గంగను ధరించువాని నేర్పరచుకొనుమని చె
ప్పెను. భగీరథుడు శివునిగూర్చి తపమాచరించి గంగను ధరించుట కతని యొప్పించెను.
వుడు తన్ను ధరించునా యను నాగ్రహముతో గంగ పడగా శివు డామె భావమెరి
యామెను తన జటలందడచి, భగీరథుని ప్రార్థన విని మరల విడిచెను. గంగ జహ్ను
మహర్షియాగశాలం బ్రవేశింప నత డాగంగను పానముచేసి, భగీరథుని ప్రార్థన
కరించి మరల చెవిగుండ విడిచెను. అందుచే గంగకు జాహ్నవియనియు, భగీరథునివలన
చ్చినదిగాన భాగీరథియనియు పేరులు కలిగెను. భగీరథు డాగంగయం దాభస్మమును
లుపగా నాయరువదివేలమందికిని సద్గతి లభించెను. ఇందుకై శుకు డాశ్చర్యపడెను.
గమాహాత్మ్యమెట్టిది. దానియందు స్నానము ఆచమనము పితృతర్పణము చేయక
క యుండియు భస్మము కలియుటచేత వారికి సద్గతి కలిగెను.

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation, Kolkata. Digitization: eGangotri.

క శ్రద్ధతో నిన్ను చేసిన వారికేమి కొరతయుండును. 400 యోజనముల దూరమున నుండి గంగ గంగయని స్మరించినను స్నానఫలము లభించును అశ్వమేధయాగ సహస్రఫలము గంగాస్నానఫలసమము కాదు. భగవద్గీత 10 అధ్యా 31 శ్లో. స్వామి గంగ నేనని ను. భగవద్వంశములోనివాడు సుదాసుడు. అతని కొడుకు సౌదాసుడు. సౌదాసుడు మదయంతి యనునామెను వివాహమాడెను. అతడొకనాడు వేటాడుటకుబోయి యచ్చటనుండిన యిద్దరురాక్షసులలో నొకని జంపి మరియొకని విడిచెను. తప్పించుకొని పోయిన రాక్షసుడీరాజు కెగ్గుచేయదలచి యీరాజింట వంటవాడై వేచియుండి ఒకవిశేషదినమందు వసిష్ఠునికి మాంసముతో గలసిన యన్నముబెట్టెను. వసిష్ఠుడాసంగతి నరసి యజాగ్రతగనుండినందుకై రాజుమీద నాగ్రహము కలిగి యతడు రాక్షసుడగునని శాపమిచ్చెను. నిర్దోషియగు తనకట్టి శాపమిచ్చినందుకై రాజు వసిష్ఠునికి ప్రతిశాపమీయదలచి జలమభిమంత్రించెను. ఇంతలో నతనిభార్యవచ్చి అడ్డగించి గురుశాపము నకై కోపించి ప్రతిశాప మీయజనదనియు, తమకాశాపము రాకున్న నింకొట్టియాపద మూడియుండునో యనియు, అదితెలిసియె గురువట్లు చేసియుండునుగాన నాతని శాపమనుగ్రహముని యెంచవలయు ననియుచెప్పి భర్తయాగ్రహ మాపెను. పిమ్మట రాజు భార్యచెప్పినది బాగుగనున్నదనితలచి తనచేతనున్న జలమును తనపాదముమీద నే పోసికొనగా నతని కాలనేకవర్ణములతో చెడి యందుచే కల్మాషపాదు డనబరగను పిమ్మట రాజు గురుశాపముచేత రాక్షసుడై యడవులందు సంచరించుచుండెను. ఆరాక్షసు డపుడు భార్యతోగూడియుండిన శక్తియను ఋషిని మ్రింగబోయెను. ఇపుడు వలదని యతనిభార్య యెన్నివిధముల జెప్పినను వినక ఆఋషిని మ్రింగివేసెను. అందునకాఋషిభార్య రాక్షసత్వము పోయిన పిమ్మట రాజుకు స్త్రీసౌఖ్య మబ్బరాదని శపించెను. రాజు శాపవిముక్తుడై తనరాజ్యమునకేగి యనేకదినములైనందున మిగుల ప్రియముతోడ భార్యం గలయగోరెను. కాని యామె ఋషిపత్నిశాపము దలచి వలదనెను. శరీరమున్న ననేకసుఖము లనుభవింపవచ్చునని తలచి రాజందునకు సమ్మతించెను. వీరికి సంతతిలేనందున వసిష్ఠుని యనుగ్రహమున మదయంతి గర్భవతియైయుండి వసిష్ఠుని మహావీర్యముకాన నేడుసంవత్సరములు ప్రసవించకుండి తుదకురాతితో గర్భమును గొట్టిన పిమ్మట ప్రసవించెను. రాతితో గొట్టబడి పుట్టినందున ఆశిశువు అశ్మకుడనబడెను. రాజుకు తనక్షేత్రమున బుట్టినవాడగుటచేత క్షేత్రజ్ఞుడుగ నుండెను. అశ్మకుని కొడుకు మూలకుడు. ఈపరంపరలోనివాడు ఖట్వాంగుడు. ఇతడు దేవాసురయుద్ధమున దేవతలకు సహాయుడైయుండి తన కు మరణమొక ముహూర్తమున నున్నదని బృహస్పతిచేత దెలిసి యాముహూర్తమున నిల్లుచేరి యింకొక యాముహూర్తమున వసిష్ఠునిచే తత్వోపదేశముపొంది మోక్షమునకేగెను. భక్తివైరాగ్యములు లేకుండ కాకి యట్లుగ దీర్ఘాయుస్సైన నేమిఫలము. కాకికి చిరజీవియ

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

నేపేరు ఖట్వాంగునియట్లు మంచిభావముతో ఆరఘుహూర్తమైనచాలు. ఈఖట్వాంగపుత్రుడు దీర్ఘబాహు. అతనికి రఘుమహారాజు, అతనికి అజమహారాజుపుట్టిరి. ఆయజమహారాజుకొడుకు దశరథుడు, దశరథునికి వేదవేద్యుడైన హరి నాల్గురూపములుగ నవతరించెను.

శ్రీరాముడు దశరథునిపుత్రుడై పుట్టుటకు కారణమేమనగ, రావణకుంభకర్ణాదిదానవులను భరింపజాలక భూదేవి బ్రహ్మతో మొరపెట్టుకొనెను. బ్రహ్మ ధ్యానదృష్టిచేత దేవతలు లవితరజనులు పడుకష్టములను చూసి, రావణాసురుని మదమునకు తానిట్టి నవరమే కారణమని యోజించి, యింద్రాదిదేవతలను భూదేవినిబిలుచుకొని క్షీరాబ్ధికేగి అందుశయనించియుండు నారాయణునితమమనవి నాలింపుమనిస్తోత్రపూర్వకముగబిలిచిరి. నారాయణుడుండునది అప్రాకృతస్థలము. బ్రహ్మ ప్రాకృతబద్ధుడు. ఇట్లగుటచేత బ్రహ్మ క్షీరసాగరముయొక్క గట్టునందుండియే నారాయణుని బిలిచెను. ఈసంగతి యధ్యాత్మరామాయణమున నున్నది (క్షీరసాగరశయనా యను త్యాగయ్యగారికృతి కీర్తి యర్థము చెప్పబడెను.) ప్రార్థించియు స్వామి రాకుండుటను జూచి,

బ్రహ్మ. స్వామీ! మీపుత్రుడగు నే బిలుచుచుండినను అత్తగారింట సుఖముగ బవళించియుండుటచేత రాకున్నావా లేక యోగనిద్రయా.

భగవంతుడు యీసుఖసమయమున వత్తునా.

బ్ర స్వామీ! వారణరాజును బ్రోవవచ్చితివే.

భ బంధువుల విషయమున నంతశ్రమకోర్చి రాను.

బ్ర. స్వామీ! నీబంధువగు ద్రౌపదిని రక్షించితివికదా.

భ. ద్రౌపది భక్తితో బిలిచెను. అజామిళుడెట్లు పిలచెను.

బ్ర ద్రౌపది మొదలగువారి సంగతి చెప్పవలదు. వారు ఘనులగుటచేత వారిని రక్షించితి సాధారణులనట్లు రక్షింపను.

భ. స్వామీ! రామదాసుని బంధము విడిపించితివికదా.

బ్ర. క్షీరసాగరమున బవళించియుండుటచేత లేచిరాలేను.

భ. స్వామీ! నీభార్యకొరకై సాగరము దాటితివే ఇకసాగరముయొక్క యొడ్డునకు వచ్చుట కష్టమగునాయని యడిగెను.

తారకనామా నీచేయుతోనే బ్రతుకుదుము. దయతో నేలుమని ప్రార్థించెను. అప్పటికి రాకుండుటగని యచ్చట నుండినవారందరును యేకగ్రీవముగ స్వామీ! త్వమేవ శరణమ్మని యంటిమికదా నీవురాకున్నయెడల భగవద్గీత 9 అధ్యా, 22 శ్లోక మబద్ధమగునే. అవ్యాజకరుణానిధీ రక్షింపవేయని ప్రార్థించిరి. నారాయణుడపుడు ముక్తస్థలమును విడిచి యముక్తస్థలమునకు వచ్చెను. అపుడాతని రూపమెట్లుండెననగ నింద్రనీలమణి యట్లు పళపళ మెరయుచుండెను. శరీరముపర్వతసదృశమైముఖము చంద్రతుల్యమైయుండె,

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

తమమీద నుదయించిన చంద్రునట్లుండెను నవ్వగా చంద్రచంద్రికయట్లుండె మాటలమృతకిరణములై యుండెను. ఇట్లు ప్రకాశించు హరి సంగతియేమని బ్రహ్మ యడిగెను. దేవతలపుడు స్వామీ యీబ్రహ్మ చేసిన కార్యమే మమ్మిట్లల్లాడించుచున్నది. అదానవుడు తనకెందునను చావు లేదని విరవీగి మీదాసులైన మమ్ము తనదాసులజేసికొని యల్లాడించుచున్నాడు. మేము వానికృప నెదురుమాచుచుండవలసినట్లున్నది అనేకదినములుగ గాచియుండు రాజాధిరాజులకు సహా వానిదర్శన మగుటరుదు. నవరత్నఖచితమైన గృహమునకు స్వర్ణమయమైన స్తంభములు గలవు ఆ స్తంభమునందు స్ఫటికపు బొమ్మ యున్నది. దానిచేత జంద్రకాంతపు బిందె యున్నది స్నానార్థమై రావణుడాబొమ్మక్రింద గూర్చుండినతోడనే చంద్రుడు సిద్ధుడై యుండి యాచంద్రకాంతపు బిందెకు సరిగ నిల్చి శీతల జలమును కలుగ జేయును. రావణుడు ఆనీటియందు స్నానము చేసి సంతుష్టుడై యెవరని ప్రశ్న చేయగా వేచియుండు చంద్రుడు నేనే యని చెప్పి వాని ప్రీతికిపాత్రుడగుచున్నాడు. ఇట్లే మేమందరము శ్రమపడుచున్నామని దేవతలు విన్నవించగా, భగవంతుడు వారిగతికి చింతించి బ్రహ్మతో నీవు స్తోత్రప్రియుడవై దుష్టులకిట్లు వరములీయరాదనియు, హిరణ్యకశ్యపునకు వరమిచ్చినపుడెంతో శ్రమతో నారసింహరూపమున వాని జంపితి ఇకముందెవ్వరికిట్టివర మీయవలదని చెప్పియుంటినను నిట్లే చేసితివనియు చెప్పి వాడేపదార్థములచేత జావుకూడదని కోరెనో తెల్పుమని యడిగెను. రావణు డలక్ష్యముచేత నిగ్గుపడి నరవానరులచేత జావుకూడదని యడుగకుండెనని బ్రహ్మ తెలుపగ, స్వామి తాను నరుడైపుట్టునట్లును దేవతలెల్లరును వానరులై పుట్టునట్లును దెలిపెను. బ్రహ్మాదులెల్ల అపుడె రావణ సంహారమైనట్లెంచి సంతోషించి తమతమ నెలవులకు బోయిరి సకలమునకు పితయగుతానెవ్వనికి బుత్రుడు కావలయుననియు, తన్ను భరించువారెవ్వరనియు యోజించి స్వామి అయోధ్యయందు కోసలమున అజునికిని యిందుమతికిని తనయుడైన దశరథునికి పుత్రుడై పుట్టగోరెను.

అయోధ్యాపట్టణము శత్రులువచ్చి యుద్ధముచేసి యాక్రమించుటకు వల్లకానిదై యుండెను. దేవాసురయుద్ధమున దేవతలకు సహాయుడైయుండి, యింద్రుని సింహాసనమున గూర్చుండిన శూరుడు దశరథుడు. ఇతడరువదివేల సంవత్సరములు రాజ్యమేలెను ఇతనికి పట్టపురాణులు మువ్వురును, తదితరభార్యలు మున్నూట యేబదిమంది యుండియు, పుత్రభాగ్యము లేకుండెను. అందునకై దశరథుడు చింతింప వసిష్ఠుడందులకేదియైన నుపాయము నేయుమని చెప్పెను. ఋష్యుని కొరకె గురువే తీర్పవలయునని దశరథుడు తెలుప, వసిష్ఠుడు రాజా! నీకు ధర్మార్థకామమోక్షములట్లు నలుగురు పుత్రులు కలుగుదురు. ఒకానొక సమయమున నిన్ను గూర్చి బ్రహ్మలోకమున బ్రశంసరాగా నీకు పుత్రభాగ్యమొక్కటిలేదనియు, లోకోత్తరులగు నలుగురు పుత్రులు కలుగుదురనియు నాతండ్రియ

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

గు బ్రహ్మచెప్పెను అందుననే నీకు పుత్రులుకలుగుదురని చెప్పుచున్నాను అని చెప్పగా గురునిమాట విని దశరథుడు తన కింకను పుత్రులు కలుగలేదని చింతించెను. సుమంత్రుడును బ్రహ్మదేవునిమాట యూరకపోదనియు, అందునకేదేని ప్రతిబంధకముండును గాన ప్రతిక్రియ చేయవలయుననియు చెప్పి మరియొక సంగతి దెలిపెను. విభాండకఋషిపుత్రుడు ఋష్యశృంగుడనువాడు తండ్రికి మిగుల భక్తితో శుశ్రూషచేయుచుండి అందుచేత లోకవ్యవహార మెరుగకుండి బ్రహ్మచర్యాశ్రమస్థుడై యడవియందుండెను. అంగదేశరాజు రోమపాదుడు తనదేశమునావృష్టిచే నవస్థచెందియుండుటను మాన్పగోరి ఋశ్యశృంగుడేదేశమునందున్న నచ్చట అనావృష్టియుండదని పెద్దలచే దెలిసి, యతని బిలుచుకొనివచ్చుటకై కొందరు విలాసినిజనులనంపగా వారొక యోడనింపుగ చెట్లనుంచి దానినొక వనముగ జేసికొని ఋషియాశ్రమము చేరి యాఋషి స్నానమాచరించునపుడు గానమొనరించిరి. ఋశ్యశృంగుడాడువారి నెన్నడును జూచినవాడు కాడు గనుక వీరందరును మహర్షులని భావించి వారినెదుర్కొని నమస్కరించి సత్కరించి పాదాదికేశపర్యంతము వారి యంగములజూచి తమకు వారికున్న విశేషములు లేవనియు, వారు తమకన్న శ్రేష్ఠులనియు నెంచి వారు వారి యోడలోనికి బోయినపుడు వారినిగూర్చియే చింతించుచుండెను. ఆస్త్రీలు మూడుదినములైవచ్చుచుపోవుచుండి పిమ్మట తమయాశ్రమము జూడరమ్మని యతనిబిలిచి యట్లైతోడ్కొనిపోయి యోడయందుండు విశేషములతనికి జూపుచు, ఓడనుతోలించి తమయూరు చేరిరి. విభాండకు డాసంగతి నెరిగి రోమపాదునియూరికి వచ్చెను. రాజు తనతప్పు మన్నింపబడుటకై తనకూతు శాంతను ఋశ్యశృంగునికిచ్చి వివాహముగావించెను. ఆఋశ్యశృంగుడు శాన్త్యాసహితుడై వచ్చెనేని నీకు పుత్రులుకలుగుదురని సుమంత్రుడు చెప్పగా, దశరథుడట్లే చేసి సరయూనది సమీపమున యజ్ఞముచేయనారంభించెను. దశరథుడు రాముని ఋత్వినిగ బడయుట కర్హుడు. వారపుడు పుత్రకామేష్టిచేయగా నగ్నియందు ప్రకాశమానమై యజ్ఞమూర్తి దివ్యపురుషరూపమున నవరత్నఖచిత పాత్రమున పాయసముతోడ సాక్షాత్కరించి దశరథుని కాపాత్రనిచ్చి యందుండు పాయస మాతని భార్యల కిమ్మనియు, సకలసాగరోత్తారులగు పుత్రులు కలుగుదురనియు చెప్పి అంతర్ధానమాయెను. దశరథుడు పాయసమం దర్ధభాగముఁ గౌసల్యకును, పాతికభాగమును సుమిత్రకును, పరకభాగమును కైకకును మరియొక పరకభాగము సుమిత్రకును పంచిచ్చెను. కౌసల్యకు శ్రీరాముడును, సుమిత్రకు లక్ష్మణశత్రుఘ్నులును, కైకకు భరతుడును, కలిగిరి. నారాయణుడు శ్రీరాముడుగను, ఆదిశేషుడు లక్ష్మణుడుగను, శంఖచక్రములు భరతశత్రుఘ్నులుగను అవతరించిరి. నారాయణుడు స్వయముగ రాముడై యవతరించి కడమముగ్గురియందు తనసన్నిధానము నుంచెను. అరణికట్టెలో సిద్ధమైయుండిన నిప్పు మథించినతోడనే పుట్టినట్లు

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation, Kolkata. Digitization: eGangotri.

దశరథునిహృదయమం దుండినస్వామి నే నున్నానని యావిర్భవించెను. అంతియెకాని యతనికి గర్భయాతనలతో సంబంధమేమియును లేదు. ఈకథ భారతమున నలువదియధ్యాయములుగను, భాగవతమున రెండధ్యాయములుగను చెప్పబడినది. చతుర్విధపురుషార్థము లేకకాలమున లభించినటుల దశరథుడు పుత్త్రులను జూచి యానందించుచుండెను.

23. గాధిరాజ చరిత్రము

శుకుడు సూర్యవంశవిస్తారమును చెప్పుచు, దశరథుని, దాశరథి (శ్రీరాముని)యొక్కకథనువిస్తరించి,చంద్రవంశవిస్తారమును చెప్పదలచి,శ్రీగీతాచార్యుని యొక్క ఆవంశములోని పరమభాగవతులగు రాజర్షులయొక్క చరిత్రమును వినుమని పరీక్షిత్తునకు రుచికలిగించి చెప్పనారంభించెను. పరీక్షిత్తునకు ఆయుష్షు స్వల్పదినములేయుండుటచేత తనకులదైవమును పాండవులకు బంధువును, తన్నుగర్భమందే కాపాడినవాడునుఅగు శ్రీకృష్ణుని కథను విస్తారముగ చెప్పుమనియు, ఆవంశములోని తదితరులకథను తెలియబనిలేదనియు చెప్పగా, శుకుడు ఆవంశమునబుట్టిన కొందరురాజులు పుణ్యకీర్తులనియు,వారికథాశ్రవణము సరవపావనమనియు, సకలపాపపరిహారమౌననియు, భగవంతునికి తనకథనువినుటకంటెను తనభక్తుల కథలను వినుటయెడల తృప్తికలుగుననియు, అట్లుగానున్న నేనేల చెప్పుదుననియు జాగ్రత్తగా వినుమనియును చెప్పి, చెప్ప నారంభించెను. సూర్యపుత్త్రుడు వైవస్వతమనువు పుత్త్రార్థమై యాగముసేయుగా నాతని భార్యప్రేరణచేత ఆడుశిశువు జనించెను. ఆమెయే యిలయనునామె. పిమ్మట వసిష్ఠునిచేత నామెపురుషునుగ మార్చబడియు, కుమారవనముపొచ్చి ఆవనప్రభావముచేత నాడుదై యందు చంద్రుని కుమారుడగు బుధునికి పురూరవునికనెను. ఆపురూరవునిపేరు వినిన సకలపాపపరిహారమౌను. అతడె మూలపురుషుడు ఆవంశమందలి వారట్టి మహనీయులు. ఈపురూరవుని సంగతి విని, యింద్రునిచే బంపబడిన యప్సరసలను దిరస్కరించునటుల నారాయణమునితొడలో బుట్టిన ఊర్వశి యంతటిది మోహించివచ్చి యాతనితోడ మెలగెను. నారాయణఋషి యూరువులందు బుట్టిన యూర్వశిని తనకిమ్మని ప్రార్థించి యింద్రుడామెను తనయొద్ద నుంచుకొనియుండెను. ఈయూర్వశి పురూరవుని సంగతి విని యతనియం దభిలాషకలిగి యాసంగతి యింద్రునికి దెలుప సిగ్గుపడి కాలము గడపుచుండెను. అభినయమునకు బ్రవర్తకుడగు భరతాచార్యుడు లక్ష్మీ స్వయంవరమను నాటకమునుచేసి దానిని అప్సరస్త్రీలకు చెప్పి యింద్రునిముందు నాటకమాడించెను. అపుడు రంభ వరుణునిభార్య పాత్రమును ధరించియుండి, లక్ష్మీపాత్రమును ధరించియుండిన యూర్వశినిజూచి అమ్మా నీకెవ్వనియందు మోహమని యడిగెను. ఊర్వశి తాను లక్ష్మీవేషధారి యనుటను మరచి పురుషోత్తమునియం దనుటకుబదులు పురూరవునియందు అని చెప్పెను. అపుడాచార్యుడు నీవు తలచి

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

నవానినె పొందుమని శపించెను. నీకోపము నాభాగ్యమని తలచి ఊర్వశి భూలోకమున పురూరవునితోడ బహుకాలముండి ఆయువుని కనెను. ఈవంశస్థు లిట్టి ఘనులు. ఈపురూరవునికి ఊర్వశియందు ఆయువు,శ్రుతాయువు, సత్యాయువు, రయుడు,విజయుడు,జయుడు పుట్టిరి.బ్రహ్మపుత్రుడు అత్రి అతనినేత్రమున చంద్రుడు పుట్టెను. చంద్రునిపుత్రుడు బుధుడు. బుధునికి పురూరవుడు. అతని యైదవపుత్రుడు విజయుడు (అమవసువు.) ఇతని వంశములోనివాడు జహ్నువు. ఇతడు తనయాగవాటమున ప్రవేశించినగంగను పానముచేసి భగీరథునిచే ప్రార్థింపబడి చెవినుండ విడిచెను. అగస్త్యుడు సముద్రమును పానముచేసినట్లితడు రాజర్షియైయుండియు గంగను పానముచేసి యగస్త్యతుల్యుడే యనుచున్నాడు. ఆవంశములో అజకుడు, పిమ్మట కుశుని నలుగురు పుత్రులలో నొకడు కుశాంబుడు. ఇతనికొడుకు గాధి. ఇతనికి విశ్వామిత్రుడు సత్యవతియను యిరువురు బిడ్డలు. సత్యవతి భృగువంశములోని ఋచికునికి భార్యయై, యతని తనకును తనతల్లికిని పుత్రభాగ్యము గలిగింపుమని కోరెను. ఋచికుడట్లె తనభార్యకు బ్రహ్మవిత్తుగను యోగ్యుడుగను నుండు పుత్రుడు కలుగునటులను, తనయత్తగారికి శౌర్యధైర్య వీర్యాదులతోనుండు పుత్రుడు కలుగునటులను యజ్ఞశేషాన్నమును మంత్రించియుంచి తానుస్నానమున కేగెను. సత్యవతి తనతల్లిమాట విని తనకని యుంచినది తల్లికిచ్చి తాను తల్లికై యుంచినది తీసికొనెను. ఋచికుడువచ్చి యీసంగతి తెలిసి కోపించి నీకు సపరాక్రముడై పరమహాక్రుడై యెపుడును యుద్ధము రక్తపరీవాహము చేయువాడు దండధరుడు పుట్టును. నీతల్లికి సాత్వికుడు పరమ వైదికుడుపుట్టును. నీతమ్ముడట్టివాడు పుత్రుడిట్టివాడుగనుండును. అనగా విని సత్యవతి అనుగ్రహింపుడని భర్తనువేడుకొనెను. ఋచికుడపుడు వేదమంత్రమది. వేదమబద్ధముకాదు. వేదమును భగవంతుడు మార్చవలెనుగానినాకు సాధ్యముకాదు. ఈశ్వరుని ప్రార్థించుకొమ్ము. నీవుచేసినందుకు ఫల మనుభవింపవలసినదియేను. అయిననునీవు వేడుటచేత నీకు మంచిపుత్రుడు కలుగునటులను నీమనుమడట్టివాడై పుట్టునట్లును అనుగ్రహించితినని చెప్పెను. ఆమెకె జమదగ్ని మహర్షి పుట్టెను. పిమ్మట ఋచికునికి సత్యవతికి కాలముచెల్లెను. సత్యవతిదేహము, ఉచ్చారణ శ్రవణ దర్శన స్పర్శనములచేత పాపమును బోగొట్టు,కౌశికినదియాయెను. ఈకౌశికినదిలో స్నానముచేసి యాజలమునెత్తియే శృంగి పరీక్షిత్తును యేడుదినములలో చచ్చునని శపించెను. జమదగ్ని ప్రసేనచిత్తుడను రాజు కూతురగు రేణుకయను నామెను వివాహమాడి వసుమత్ప్రభృతులనుకనెను.అందుకడపటివాడు పరశురాముడు. చంద్రవంశసంగతిగాధితో నిలిపి అతని కూతురిది భృగువంశమేల చెప్పవలయుననిన నిదికదా పావనమయిన సంగతి. జమదగ్ని రేణుకలకు బుట్టినపరశురాముడు సాక్షాత్తు భగవంతుడేను.

భగవంతుడు పరశురామావతారమెత్తి కార్తవీర్యార్జునుని జంపి ఆకారణమున నే

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation Kolkata. Digitization: eGangotri

క్షత్రియవర్గమును నిరువదియొకమారులు యుద్ధముచేసి నిర్మూలముచేసెనని శుకుడుచెప్పగా పరిక్షిత్తు ఆసంగతిని విస్తరించి చెప్పుమనెను. శుక డిట్లు తెలిపెను. చంద్రవంశస్థుడగు కార్తవీర్యార్జునుడు మాహిష్మతియను పట్టణమేలుచుండి భగవదవతారమైన దత్తాత్రేయముని ప్రసాదమున వేయుచేతులు గలిగిశత్రులబాధలేక నిర్భయముగ నుండెను. అత డొకనాడు జలక్రీడ లాడుటకు నదియందు దిగి, తన యేనూరుచేతులవడ్డుపెట్టి ప్రవాహమునాపి మరియొక యేనూరుచేతులలో జలక్రీడ సల్పుచుండెను. రావణు డాస్థలమునకువచ్చికూర్చుండగా కార్తవీర్యుడు తనచేతులను విడిచిపెట్టగా రావణుడు కొట్టుకొనిపోయి మరల కార్తవీర్యునితో పోరాడి, యతనిచేత చెరపెట్టబడెను. కార్తవీర్యుడు ఆడువారి ముందట రావణుని ననేకయాట లాడించెను. వారతని నొకకోతి యని తలచిరి. రావణుని పట్టగల శక్తియుతు డగు కార్తవీర్యార్జునుడు వేటాడబోయి జమదగ్ని యాశ్రమముసొచ్చి యాఋషిచేత సత్కరింపబడి యతడు పెట్టిన విందారగించి అతనియొద్దనున్న సమస్తమును దెచ్చియిచ్చు కామధేనువునాశించి దాని నెత్తుకొనిపోగా నాధేనువు హోయని విలపించెను. కార్తవీర్యుడు ధేనువును బలాత్కారముగ బట్టుకపోవుటను పరశురాముడు తండ్రియగు జమదగ్నిచేత దెలిసి యిదో తెత్తునని తండ్రికి చెప్పి సింహము యేనుగుకైపోయినట్లు కృష్ణాజినము మొదలగు ఋషిలక్షణములతోగూడి ధనుర్బాణములతోను గొడ్డలితోను పోయి వానియూరు ప్రవేశింపబోవుచుండిన కార్తవీర్యుని నిలువుమని పలికెను. కార్తవీర్యుడు తన చతురంగ బలములను పదునేడక్షౌహిణుల సైన్యమునుబంపెను. భగవదంశమగు పరశురాము డొక్కడె సమస్తబలములను జంపగా బ్రహ్మాదు లాశ్చర్యపడిరి. పిమ్మట కార్తవీర్యుడు తనయేనూరుచేతులతో ధనుస్సుల నెక్కుపెట్టెను. పరశురాము డొక్కచేత నొకబాణముతో వానిబాణములను ఛేదించెను. కార్తవీర్యుడు బాణములవలన ప్రయోజనములేదని యెంచి తనచేతులతో చెట్లను కొండలను జవురుకొనివచ్చుచుండగా పరశురాముడు తనవాడియైన గొడ్డలితో వానిభుజములను ఛేదించెను. వాడు శాఖలు తెగిన వృక్షమువలెను ఆడుచుండిన పాముకు తలపోయినట్లును క్షతుల బోగొట్టుకొని నిస్సారుడాయెను. చేతులయొక్క భాగములు కొంచెముకొంచెము వ్రేలాడుచుండెను. వాడు పరశురామునిమీదికి పరుగెత్తికొనిరాగా, పర్వతసదృశమయిన శరీరము తచ్ఛిఖరసదృశమైన తలయు గలిగియుండిన కార్తవీర్యుని దేహమును, యింద్రుడు వజ్రాయుధముతోవలె, పరశురాముడు గొడ్డలితో చంపెను. పిమ్మట కార్తవీర్యుని పదివేల పుత్రులు యుద్ధమునకువచ్చి భయపడి పారిపోయిరి. పిమ్మట వారినివిడిచెనా లేకమెనాయనిపరీక్షిత్తు అడుగశుకు డిట్లు తెలిపెను, పరశురాముడు తండ్రికడకేగి కార్తవీర్యునిజంపితినని యతనితో దెలుప నతడు దత్తాత్రేయునిచేత వరముపొందినవాడై జ్ఞానియైనవాని చంపితివి. రాజహత్య బ్రహ్మహత్యకు స

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

మయినదేను. అతడు రాజును ఋషియు నగుచున్నాడు. పవిత్రజలకాపాడువాడు. అట్టి వాని జంపితివికాన నీవీయాశ్రమమున నుండదగవు అని దుఃఖించి కోపించి పలుకగా పరశురాము డందుల కేదియైన ప్రాయశ్చిత్తము విధింపుమనివేడి, తండ్రివలన విధింపబడి భగవంతుని ధ్యానించుచు పోయి బ్రహ్మసృష్టిలో గల సకలతీర్థములలోను స్నానమాచరించి నిష్పాపుడైవచ్చి తండ్రియాజ్ఞచేత ఆశ్రమమునొచ్చి తండ్రికి శుశ్రూషచేయుచుండెను. అపుడొక్కనాడు రేణుక జలము తెచ్చుటకై నదికిపోయి యందు చిత్రరథుడను గంధర్వునిరూపు జూచి భగవద్గీత 6 అధ్యా. 34 శ్లోకమట్లు మనసుచలించి వానినింకను జూడవలయునని యెంచి చూచుచుండెగాన హోమకాలమునకు ఆశ్రమమునకు పోలేకపోయెను. కొంతతడవునకు పోయి జలపూర్ణఘటమును భర్తముందుంచ నతడు తనభార్యకు మానసవ్యభిచారమునంభవించినదని తెలిసి పుత్రులనుపిలిచి యామెను జంపుడని యాజ్ఞాపించెను. ఆపుత్రులపుడు మాతృవధము నరకహేతువని యందున కియ్యకొనరయిరి. జమదగ్ని యపుడు కడపటికొడుకయిన పరశురాము నిపిలిచి తనయాజ్ఞోల్లంఘులగు పుత్రులను భార్యనుజంపుమని యాజ్ఞాపింప నతడుతోడనే తండ్రియాజ్ఞను నడపెను. పరశురాముడీటు లేలయొనర్చెననిన నతడు జ్ఞాని. తండ్రివాక్యమును వేదవాక్యముగ నెంచియుండెను. తనతండ్రియొక్క శక్తియునెరిగియుండెను. జమదగ్ని పరశురాముని కార్యమునకు సంతసించి వరమేదయిన నడుగుమని చెప్పెను. పరశురాము డపుడు తనచేత జంపబడినవారందరును పునర్జీవితులు కావలయుననియు, తాను వారిని జంపిన వర్తమానము వారికి తెలియకుండవలయుననియు, వరముకోరగా నాజమదగ్ని ప్రభావమున నట్లెయయ్యెను. పితృభక్తి, భగవద్ధ్యానములకే యింతశక్తియుండ నిక భగవంతుని కెట్టిశక్తియుండును. పిమ్మట కార్తవీర్యునిపుత్రులు జమదగ్నిని జంపదలచి పరశురాముడు లేనిసమయము చూచివచ్చి ఔపాసనగృహమున గూర్చుండి భగవద్ధ్యానము చేయుచుండిన జమదగ్నితల దరిగిపోయిరి. రేణుకహా యని కూయగా పరశురాముడు వచ్చి సంగతితెలిసి తనతండ్రి వారితండ్రికంటెను హెచ్చైనవాడనియు తాను వారితండ్రిని జంపినందుకు ప్రతిగ వారు తనతండ్రిని జంపుట యుచితముకాదనియు తలచి మాహిష్మతికిపోయి కార్తవీర్యునిపుత్రులను జంపి ఆపట్టణమధ్యమున శిరఃపర్వత మేర్పరచి యీశ్వరార్పణము చేసెను. పిమ్మట క్షత్రియులాగ్రహులై యుద్ధమునకురాగా పరశురాము డిరువదియొక్క పర్యాయములు వారితోపోరాడి యారక్తముతొమ్మిదిమడుగులుగ కురుక్షేత్రమున స్యమంతకక్షేత్రమున చేసి యందు పితృతర్పణము గావించెను. పిమ్మట పరశురాముడు తండ్రి శిరఃకాయముల నొకటిగచేర్చి దర్భయందుంచి పశువుగనెంచి సర్వకర్మసమారాధ్యుడగు భగవంతునికి హోమముచేసెను. ఇంతఘనుడగు పరశురాముడేల తండ్రిని బ్రతికించలేదనిన, మరల తనతండ్రి యాశరీరముతో నుండుట కాతడుకో

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation, Kolkata. Digitization: eGangotri

రలేదు. పరశురాముడు హోమము గావించిన పిమ్మట జమదగ్నికి నేరుశరీరమువచ్చి సప్త ఋషిమండలమున నొక్కడాయెను. పరశురాము డతని నిత్యమును పూజించుచున్నాడు.

24. వసుదేవరాజ చరిత్రము, శ్రీకృష్ణావతారము.

చంద్రుని పుత్రుడు బుధుడు. బుధునికిని యిలకు గలిగినవాడు పురూరవస్సు. పురూరవుని ప్రథమపుత్రుడగు ఆయువు కొడుకు నహుషుడు. బ్రహ్మహత్యచేత ఇంద్రుడు పదభ్రష్టుడుకాగా, ఇత డతని రాజ్యమేలుచుండెను. అతనికి యయాతి కలిగెను. యయాతి రాజ్య మేలుచుండెను. ఆసంగతి యటులుండ, ఒకప్పుడు బృహస్పతి కొడుకగు కచుడు మృతసంజీవనివిద్య నేర్చుకొనుటకై శుక్రుని నాశ్రయించెను. శుక్రునికూతురగు దేవయాని యితని పెండ్లాడగోర అతడు నీవు గురుపుత్రి యగుటచేత నాసోదరివనిచెప్పి అందునకు సమ్మతించకపోయెను. అప్పుడామె నీవు గ్రహించిన విద్య నీకు ఫలింపకపోవునని శపింపగా నతడు నీవు బ్రాహ్మణుని కూతురవై యుండియు బ్రాహ్మణభర్తను వివాహ మాడకుందువుగాక యని ప్రతిశాపమిచ్చెను. భగవద్గీత 10 అధ్యా 37శ్లో. సూక్ష్మదర్శులలో శుక్రుడు నేనని స్వామిచెప్పిరి. ఇట్టిశుక్రునికి అసురులమీద మిగుల దయయుండబట్టియే వారు క్షేమముగ నున్నారనియు, ఇతనికిని అసురులకును విరోధము కల్పించిన వీరు క్షీణింతురనియు తలచి యింద్రుడు వేచియుండెను. ఒకనాడు వృషపర్వుడను అసురరాజుయొక్క కూతురగు శర్మిష్ఠయును, శుక్రుని కుమార్తెయగు దేవయానియును అనేక సఖులతోడ జలక్రీడలాడునపుడు తమ వస్త్రములను గట్టున నుంచియుండగా యింద్రుడు వాయురూపమునవచ్చి వీరి వస్త్రములను నొక్కటిగ చేర్చి పోయెను. అప్పుడాస్త్రీ లెల్లరును పార్వతితోడ నాకాశమార్గమున వృషభారూఢుడై సంచరించు శివునిగని యవసరముగ వస్త్రములు కట్టుకొనబోయిరి. శర్మిష్ఠ గురుతు తెలియక దేవయాని చీర గట్టుకొనెను. దేవయాని అహంకారపూరితయై శర్మిష్ఠనుజూచి ఓసీ మీతండ్రి మొదలగువారు మాతండ్రికి శిష్యులుగావున నీవు నాకును నాచీరకును నమస్కరింపవలసియుండగా నాచీర కట్టుకొనుట తగదని చెప్పి ఆమెకట్టుకొనిన చీరనీడ్చెను. శర్మిష్ఠ యపుడు తెలియక చేసినకార్యమునకై కోపింపక మన్నింపుమని వేడెనుగాని దేవయాని మాతండ్రిని మీతండ్రి అర్ఘ్యపాద్యాదులచేత సత్కరించుచున్నాడు కాని మాతండ్రి యట్లు చేయడుకదా యనియు, అనేక యసురులును, వారికి ప్రభువైన మీతండ్రియు నాతండ్రికి అంజలిబద్ధులై గౌరవించుచున్నారనియు, నీ వేధైర్యముచేత నట్టి పూజార్హుని పుత్రికనైన నాచీర కట్టుకొంటివనియు పూర్వమునవలెనే ముష్కరముగ నడిగెను. అందుకు శర్మిష్ఠ నీతండ్రి పూజ్యుడైనను యాచించి స్తోత్రముచేసి బిచ్చము తీసికొనువాడు. మాతండ్రి దానమిచ్చు ప్రభువు అని నిజమైన సంగతిని చెప్పగా దేవయా

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

నను మరింత కోపమువచ్చి మాతండ్రి నిగ్రహానుగ్రహ శక్తిచేత మీతండ్రి బ్రతుకుచు న్నాడు అని నిందించెను. కులవయోజ్ఞాన వృద్ధులు ధనవృద్ధులకంటె తగ్గినవారే యగుచు న్నారు అట్లనుటచేత శర్మిష్ఠ తాను గట్టుకొనియుండిన వస్త్రమేగాక తన స్వంతవస్త్ర మునుగూడ తీసికొని దేవయానను పాడుబావిలో బడద్రోసి సఖులతోడ తనదారిని బో యెను. దేవయాన స్త్రీరత్నమై చిన్నదై వివస్త్రయై కూసినను వినవట్టి బావిలో పడియుండెను. శుక్రుడు తనపుత్రిక సఖులతోడ నాటపోయెనని యెంచియుండెను. రాజకుమార్తెయగు శర్మిష్ఠయు భయపడి యెక్కలేనిదైన యీసంగతి శుక్రునికి దెలుపలేదు. దేవయాన యపుడు తనస్థితికి చింతించి తానీయాపదను తప్పించుకొనిన పక్షమున తండ్రితోడ చెప్పమెత్తుకొనుచు బ్రతుకవచ్చునుగాని యిక శిష్యులయాశ్రయ మక్కఱలేదని యెంచి యీయాపదను తప్పించుటకు ఆపద్బాంధవుడగు పరమాత్ముడే సమర్థుడగుటచేత నీవే ర క్షింపవలయునని భగవంతుని బ్రార్థించెను. దుష్టమృగసంచారములకు భయపడుచు అక లిదప్పులకు శ్రమపడుచు హృషీకేశుని ధ్యానించుచు తానున్నస్థలముననుండు క్రిములు మొసళ్లు నివసించియుండి తనబాధ చూచుచుండుటచేత తన్ను రక్షింపుమని భగవంతుని వేడుచునుండెను.

అపుడు భక్తవత్సలునికి కరుణకలిగి యయాతిని ప్రేరేపించెను. ఆతడు వేటకయి పోయి దప్పిగొని బావిదగ్గఱకువచ్చి అందున్న దేవయానను నీవెవరని యడిగెను. దేవయాన తనకథ నతనికిచెప్పి తన్నెత్తుమనగా నతడు బ్రాహ్మణకన్నదానచేయి నేనెట్లు తాకవచ్చు నానెను. అందునకామె ఆపద్ధర్మముగాన దోషములేదని నుడివెను. అపుడాతడు తనవ స్త్రమునిచ్చి యామెను బయటకెత్తి తనదారిని పోయి రాజ్యమేలుచుండెను. దేవయాన గట్టుచేరి పరపురుషుని వస్త్రము కట్టుకొనునట్లు తటస్థించినందులకై చింతించి, శర్మిష్ఠ త న్నిట్టికార్యము చేసినందున మరల నాయూరికి పోవిష్టములేక గట్టుననే కూర్చుండి తన తండ్రికీసంగతిని దెలుపువారెవ్వరునిలేరా యితరులుండరనియెంచి 'కృష్ణఏవ గతిర్మమ' యని భగవంతునిపై తనరక్షణభారముంచి యుండగా, పూర్ణిక యను సఖి యామెగతి నరయుటకై రహస్యముగ వచ్చెను. పూర్ణిక దేవయాన యాజ్ఞగొని యామె తండ్రియగు శుక్రాచార్యుని పిలుచుకొనిరాగా శుక్రుడు తనకూతురి దుస్థితిచూచి ఆమెవలన సంగతి తెలిసి యూరికిపోద మని పిలచెను. అందునకామె అన్నాహారములులేక ప్రాణము పోయినను యిందే యుండవలయునుగాని నేనాయూరికిరానని చెప్పెను. తండ్రి యేదో సమాధానము చెప్పజూడగా నామె, తండ్రీ రాక్షసరాజును భస్మముచేసెదనని ప్రతిన బట్టుటకు మారుగ నాకుసమాధానము చెప్పుటచేత నేనేమి తమకు బుట్టలేదాయని యడి గెను. శుక్రుడామాటవిని శిష్యునిముఖము చూడనని యామెకుచెప్పి యూరికిపోయి తన యారాధనను నెత్తుకొని బయలుదేరెను. పరమభక్తుడగు వృషపర్వుడీసంగతి తెలిసి ఆ

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation, Kolkata. Digitization: eGangotri

చార్యుడుండు స్థలమునకు వచ్చి సంగతి తెలుపుమని ప్రార్థించెను. శుక్రుడపుడు తన కేమి యు నాగ్రహములేదనియు ప్రాణతుల్యమైన పుత్రికకు దుఃఖము సంభవించినదనియు ఆమె దుఃఖమును మాన్పిన చాలుననియు చెప్పగా నావృషపర్వుడు ఆచార్యపుత్రిక పాదములకు సాష్టాంగముగ నమస్కరించి కర్తవ్యమేమని యడిగెను. అందునకామె తాను పెండ్లాడునతనినే శర్మిష్ఠయు పెండ్లాడి తనకుదాసియయి యుండుటకు సమ్మతించినయెడ తనకోపము తీరునని చెప్పెను. రాక్షసరాజు తనకూతురిని పిలిచి గురుపుత్రి కోపముచే నడిగిన సంగతి తెలిపి ఆమె కోర్కెయు చేయకున్న గురునికి కోపము వచ్చి నాశనమునకు హేతువగును. నీవు దాసివయ్యెదవా నేను శాపపాత్రుడ నగుదునాయని యడిగెను. అందుకామె తండ్రీ దేవయాన యుత్తమునినే పెండ్లాడును. నేనును అతని పెండ్లాడెదను. ఆమె గురుపుత్రి. నేను శిష్యపుత్రి నగుటచేత నామెకు దాస్యము చేసెదను. అందుచేత దోషములేదు. కాన నట్లె దాసినయ్యెదనని చెప్పెను. ఈవాగ్దత్తమైన పిమ్మట అందరును ఊరుచేరిరి.

శుక్రుడు శిష్యసహితుడై యూరుచేరి కొంతకాలముకాగా మరల శర్మిష్ఠ దేవయానలు సఖీబృందముతోడ వనవిహారము సలుపబోయిరి. అపుడు యయాతియు వేటకై రాగా దేవయాన యతని జూచి తన్ను పెండ్లాడుమని కోరెను. అందునకాతడు శుక్రాచార్యుని పుత్రికవగు నిన్ను క్షత్రియుడనగు నేనెట్లు పాణిగ్రహణ మాచరింపనగునని యడిగెను. నాకు బ్రాహ్మణేతరుడు పతియగునని శాపముకలిగియున్నది అందువలన క్షత్రియుడవగు నిన్నే పెండ్లాడ గోరెదనని దేవయాన యతనికి సమాధానము చెప్పెను. యయాతి యామెనంగీకరించుటకు సమ్మతించియు శుక్రాచార్యుని యనుమతిని గోరగా నామె తనతండ్రిని రావించి తండ్రీ ఇతడె నన్నా నాడు కాపాడినవాడు. నాడే పాణిగ్రహణ మాయెను. నాకుసహా శాపముండుటచేత నితనినే నాకు భర్తగావింపుమని యడిగెను. శుక్రుడంతయు నంగీకరింపగా దేవయాన శర్మిష్ఠసంగతియేమని యడిగెను శుక్రుడు శిష్యుని నడుగ వృషపర్వుడు తనకూతురగు శర్మిష్ఠ నడిగెను. శర్మిష్ఠ యపుడు తండ్రీ! ఆమెభర్తయే నాభర్త, ఆమెగృహమే నాగృహము, ఆమెకు దాసినయ్యెదనని నాడే చెప్పితి, మరల నందులకు విరుద్ధము లాడననెను. అటుపిమ్మట యయాతి దేవయాన, శర్మిష్ఠలను పెండ్లాడి వారిని రథమున గూర్చుండబెట్టుకొని తనరాజ్యమున కేగెను. శుక్రుడును శిష్యసమేతముగ ఊరుచేరెను. దేవయాన రాణిస్థానమున నుండగా శర్మిష్ఠ దాసిస్థానమున నుండెను. అగ్నిసాక్షిగ పెండ్లాడినదగుటచేతను, రూపవతి యగుటచేతను, ఐశ్వర్యవంతుని కూతురగుటచేతను శర్మిష్ఠయందు యయాతికి మోహ మధికముగ గలిగెను. దేవయానికీసంగతి తెలిసి రాజప్రీతి శర్మిష్ఠయందుండెనేని నేనేదాసినగుదునని యెంచి రాజును పిలువనంపి యనేకమాయలుపన్ని శర్మిష్ఠను అడవికి పంపుమని కోరెను. ఇది భగవత్సం

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

కల్పమున జనించిన కార్యముగాన తండ్రికార్యమునకు సహాయముగ మన్మథుడు కుసుమశరములను రాజుపైవేయగా నాడు దేవయానవశుడై యామె చెప్పినకార్యము సేయుటకు సమ్మతించి, ఉత్తానపాదుడు భార్యనుబంపినటుల, తాను శర్మిష్ఠను బంపుటకు సమ్మతించి యట్లె యామెను కాననమునకు బంపెను. యయాతికి శర్మిష్ఠయందు సహా ప్రీతియుండెనుగాన ఆమెను నప్పుడప్పుడు చూచుచుండెను. దేవయానికి పుత్రుడు కలుగుటగని శర్మిష్ఠ నేనుసహా భార్యనేకద. ఋతుస్నాతనై యుండు నాకు గర్భాధానము సేయుమని వేడుకొనగా యయాతి సమ్మతించెను. అప్పుడామెకు ద్రుహ్యుడనువాడు పుట్టెను దేవయానకు యదువు, తుర్వసువు కలిగియుండిరి. దేవయాని తనసవతికి పుత్రుడు కలుగుట తెలిసి తనభర్త తనమాట నతిక్రమించి యామెతోడ కలిసియుండెనా లేకదా యామెకు పుత్రుడు కలిగెనని యోజించి, ఆసంగతిని ప్రత్యక్షముగ తెలిసికొనుటకై శర్మిష్ఠ యుండు చోటికివచ్చి యామె పుత్రునిజూచి వీడు నీకెట్లుకలిగెనని యడిగెను. అందుకు శర్మిష్ఠ తనభర్త రాజర్షియేకదా యని భావించి ఋషియనుగ్రహమున వీని కంటినని యుత్తరమిచ్చెను. పిమ్మట, శర్మిష్ఠకు అనువు, పూరుడు అను నిద్దరు పుత్రులు కలిగి మొత్తమున ముగ్గురు పుత్రులైయుండిరి. ఇందుచేత నసూయపడువారికి ఫలముదక్కదయని తెలియుచున్నది. సవతికి మరియు నిరువురు పుత్రులు కలుగుట దేవయాని గని తన భర్తతోడ శర్మిష్ఠయింటికి పోయి అందు తనభర్తతో సమానులైయుండిన ముగ్గురు బాలురను జూచి మీయమ్మ యెవరని యడిగి, వారు శర్మిష్ఠనుజూపగా మీతండ్రియెవరని మరియునడిగెను. వారామెతోడవచ్చిన యయాతినిజూపి యితడె మాతండ్రియనిరి. అపుడామె తనభర్త తనకు తెలియక ముప్వొనికముటకు ఆగ్రహించి యిక నిట్టివాని సహవాసము తనకు తగదనియెంచి తనతండ్రికీయన్యాయము తెలుపుటకై బయలుదేరెను. రాజామెపాదములు పట్టుకొని వేడినను వినక యామె బయలుదేరెను. శుక్రునివలన తనకెట్టి యనర్థము మూడునోయని యయాతియు నామెవెంట జనెను.

దేవయాని యట్లుపోయి తండ్రియెదుట నేడ్చి తనదుస్థితిచెప్పి యతనికి కోపమువచ్చునట్లు చేయగా, శుక్రుడు రాజునుజూచి రాజా నీవు నాపుత్రికతోడ భోగము లనుభవించుచుండియు తృప్తిలేనంత యౌవనము కలిగియున్నావు. కాన నీయౌవనముపోయి వృద్ధాప్యము వచ్చుగాక యని శపింపగా తోడనే వృద్ధాప్యము ప్రాప్తించి కాలుసేతులు తలయు వణక నారంభించెను. రాజు నిలువజాలక మాటలాడలేక యుండెను. ఆహా శుక్రునిశక్తియు భగవద్ధ్యానయోగశక్తియు నెంత ప్రభావము కలిగియున్నవి. యయాతి శుక్రుని పాదములంబడి నేను రాజునుకదా యికను నెంతకాలమో సుఖపడవలదా శర్మిష్ఠ సుఖములు పోవుటతోడ నీపుత్రికి సుఖములుసహా అంతములేకదా యని విన్నవించగా శుక్రుడాసంగతి నిజమేయని తెలిసి యల్లునిజూచి నచ్చునపుడు కోటిమన్మథాకృతి

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation, Kolkata. Digitization: eGangotri.

పై వచ్చితి నిపుడిట్లయితివని దుఃఖించెను. శాపమిచ్చినవారికి దాని విముక్తిచేయు శ
క్తి యుండుననని యయాతిపలుకగా శుక్రుడు నీవృద్ధాప్యము నెవరైనను పుచ్చుకొను ప
క్షమున నీవు యౌవనుడ వగుదువని యనుగ్రహించి, నాపుత్రికతోడ సుఖము లనుభవింపు
మనియును చెప్పి యంతటితో నూరకుండక భగవంతా నిను నమ్మితిని. నిన్నునమ్మువాడు
చెడడు. కాన నాయల్లుని శాపము నెవడైన పరిగ్రహించునట్లు చేయుము అని ప్రార్థిం
చెను. యయాతి తనశాపము నంగీకరింపుడని తన నలుగురు పుత్రులను వరుసగ నడిగెను.
కాని వారు యింతవాడవయ్యును నీకే సుఖములందు తనివితీరకుండగ మాకు తీరునా నీ
వృద్ధాప్యము మాకు వలదనిరి. పిమ్మట శర్మిష్ఠ పుత్రుడును కడపటివాడును అగు పూరుడ
ను కొడుకునుజూచి బిడ్డా నాకింకను విషయవాంఛవీడలేదు. నీవు నావృద్ధాప్యము నను
భవింపుచుంటివేని నేను నీయౌవనము నింక కొన్నిదినము లనుభవించి మరల నీకే యిచ్చె
దనని చెప్పెను. అపుడాతడు తండ్రీ నీభావమెరిగి నీవడుగుటకు ముందె వృద్ధాప్యము
నాకిమ్మని యడుగనుండి నీవడిగినపిమ్మట సమ్మతించుటకు నాకు దుఃఖముగ నున్నది. చె
ప్పకనె చేయువా డుత్తముడు. చెప్పిన చేయువాడు మధ్యముడు. చెప్పిన దిట్టుకొనుచు
చేయువా డధముడు. చెప్పినను చేయనివాడు పుత్రుడుకాడు. మలమూత్రములట్లు వచ్చి
నవాడు. మీవృద్ధాప్యమును నే ననుభవించెదనని చెప్పగనే యయాతి తనయౌవనమును
పొందెను అట్లుపొంది వేయిసంవత్సరములు దేవయానితోడ సుఖము లనుభవింపుచుండి
యొకనాడు బాగుగ యోజించి (అగ్నికి ఆహారమీయవలచిన ఊరునే మ్రింగును. కా
మమునకు విషయము లీయవలంచిన ముగింపులేదు. కామమును వివేకముచేత అణపవల
యు. మన్మథునియొక్క, యింద్రియములయొక్క బల మేమనవచ్చు. భగవద్గీత 2అధ్యా
60శ్లో. అట్లు ప్రయత్నించుచుండినను ప్రమాదములైన యింద్రియములు బలాత్కార
ముగ నీడ్చుచుండును.) అని తలచి పుత్రులన్న వీడే పుత్రుడని యెంచి అయిదవవాడై
న పూరునకు తనసమస్తరాజ్యము నిచ్చి ముసలితనమును తాను తీసికొని దేవయానితోడ
భగవద్ధ్యానము సేయుటకై యడవి కేగెను. యయాతికథ యంతటితో ముగిసెను య
యాతి యైదవకొడుకు పూరుడు. ఆవంశమున ఘనుడు దుష్యంతుడు. విశ్వామిత్రునికిని
మేనకకును బుట్టి కణ్వమహర్షిచేత పెంచబడిన శకుంతలకును దుష్యంతునికిని బుట్టినవా
డు భరతుడు. ఆవంశమున రంతిదేవు డుద్భవించెను. అతడు తనసర్వమును దానముచేసి
భిక్షుకుడైయుండి నలువదియెనిమిది దినములు తీర్థపానములేకుండి ప్రాణధారణార్థమై
తీర్థము నుంచుకొనియుండి, పరీక్షార్థమై యతిథిగవచ్చిన భగవంతునిగని తనప్రాణమున
కన్న నతిథిప్రాణము హెచ్చైనదని తలచి యాతీర్థ మతనికీయగా నాయతిథి రంతిదేవు
డిచ్చినతీర్థమునుపానముచేసెను. త్రిమూర్తులపుడుప్రత్యక్షమైనిష్ఠావె నిన్నిట్లుపరీక్షించెనని
చెప్పిరి. పిమ్మట శుకుడు ద్రుహ్యుడు అనువు అనువారివంశము చెప్పి, దేవయాని పు

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

త్రులసంగతి చెప్పవలసియుండగా ప్రసక్తానుప్రసక్తిగా ఆవంశము (పూరువంశము) లోని ప్రతీపునిసంగతి వచ్చెను. ఆతనికొడుకులు దేవాపి, శంతనుడు, బాహ్లీకుడు అను వారు. శంతనుడు దాశరాజు కూతురగు సత్యవతిని పెండ్లాడి యామెవలన చిత్రాంగద విచిత్రవీర్యులను గనెను. విచిత్రవీర్యుని భార్యలు కాశిరాజపుత్రికలు అంబిక, అంబాలిక యనువారు. వీరిలో రెండవదియగు అంబాలికకు వ్యాసునివలన పాండురాజు, ఆతనికి అర్జునుడుపుట్టిరి. దేవయానికొడుకగు యదువువంశములోనివాడు శూరుడు. ఆతనికొడుకు వసుదేవుడు. ఈవసుదేవుడు పుట్టగనే దేవతలు భగవంతు డవతరించుటకు స్థానము కలిగెగదా యని వాద్యముల వాయించిరి. అందుచే నితనికి ఆనకదుందుభి యనిపేరు. ఈవసుదేవునికి ఐదుగురు చెల్లెండ్రు. దేవకీవసుదేవులకు ఆర్గురుబిడ్డలు పుట్టిపోయిరి. ఏడవబిడ్డ ఆదిశేషాంశయగు బలరాముడు ఏడుమాసములు గర్భమందుండి మరియొకస్థలమునకు మారెను ఎనిమిదవబిడ్డగ హరి తానే పుట్టి గోకులబృందావనము ప్రవేశించి రాక్షసులనుజంపి యనేకవేల భార్యలను పెండ్లాడి అనేకయజ్ఞము లాచరించి భగవద్గీత 3అధ్యా 21శ్లోకమున చెప్పినట్లు కర్మయోగమును ఆచరించి లోకమునం దనుకరణలోనికి తెచ్చెను. భూభార మధికమైనందున నర్జునుని నిమిత్తమాత్రముగ జేసికొని భూభారమడచి,తత్వోపదేశముచేసి మూలరూపము చేరెనని రెండుశ్లోకములందు శుకుడు భగవదవతారమును జెప్పగా పరీక్షిత్తు అతృప్తుడై శుకుని జూచి సూర్యవంశ చంద్రవంశ పరంపరలను విస్తారముగజెప్పి కృష్ణచరిత్రమును సంగ్రహముగ జెప్పితివి నూరధ్యాయములచేత నాతనికథ చెప్పుమనెను.

దశమస్కంధము

శ్రీ కృ ష్ణ జ న న ము.

శ్రీకృష్ణునిసంగతి యిదివరలో చెప్పబడినను మరల చెప్పబడుచున్నది. అందనేకవిషయములున్నవి. కడవరకును వేదాంతమేను. ఈసంగతిని చెప్పువారు వినువారును సాంతముగ అనుభవించుటకు భగవంతుని ప్రార్థింపవలయును. మీరును ప్రార్థింపుడు అనిరి. శ్రుతిస్మృతులు భగవంతుని స్తోత్రము చేయుచున్నవి. భగవంతుడు స్తోత్రముచేయబడువాడుగ నున్నాడు. అవతరించి దైత్యులనుజంపి శిష్టపరిపాలనముచేసి మనకు పరమోపకారకుడై యున్నాడు. సనకాదియోగులుసహా ఆతని ధ్యానించుచున్నందున మనమాతని దలపవలయు. ఇదివరలో సూర్య చంద్రవంశముల సంగతులు చెప్పి మరల కృష్ణకథ చెప్పుటకు న్యాయమేమన పర డావంశమునం దవతరించినదే కారణము. శ్రీకృష్ణచరిత్రమును గురించి శుకపరీక్షిత్తుల కీరీతి సంభాషణ జరిగెను ప.— శుకమహర్షీ సూర్య చంద్రవంశములం దనేకరాజుల చరితముల దెలిపితివి. విని సంతోషించి

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

లిని. అయినను మనయుద్దేశ్యమదికాదు. యాదవకులమున గృష్ణుడవతరించిన సంగతి తెలియుట ముఖ్యము. అతడవతరించి యేమిచేసెను. అవతారకారణ మేమి?యిత్యాది సకలవృత్తాంతములను తెలుపవలయును. ఇదివరకు కృష్ణునియొక్క సకల సంగతులను విస్తరముగ చెప్పితిరి. (అనగా అనేక అర్థములను గలిగిన కొలదిశబ్దములతో దెలిపితిరి.) అది బుద్ధిమంతులకు తగుమార్గము. మందమతులకు విస్తారముగ చెప్పవలయు (అనగా అనేక శబ్దములతో చెప్పవలయును.) శు.—పరీక్షిన్మహారాజా నా కొకసందేహము వొడముచున్నది. ఇతర అవతారములను జెప్పుచుండగా చెప్పినంతమాత్రము వినుచుంటివి. శ్రీ కృష్ణావతారమునుమాత్ర మడుగనేల. ఇదివరకు చెప్పినవిసహా భగవదవతారములే కద. ప-శ్రీకృష్ణుడుమాకులదైవము(కులదైవమనగా తమ వంశపరంపరచేత నారాధింపబడి వారిని అనుగ్రహించిన దైవము) నా తండ్రియగు అభిమన్యుడు, తాతయగు అర్జునుడు, పెద్దతాతలగు ధర్మరాజ భీములు, చిన్నతాతలగు నకులసహదేవులు, ప్రపితామహాపరంపరలు మొదలైనవారికి శ్రీకృష్ణమూర్తి కులదైవమై యున్నాడు. ఆ పదయందు కులదైవమునె భజింతురు పాండవులు శ్రీకృష్ణచరణారవిందము లనుయోడచేత, భీష్మద్రోణాదు లనుమొసళులు మత్స్యములు తిమితిమింగిలములతో నిండిన కౌరవసైన్య మనుసముద్రమును గోవత్సపదజలమును దాటినట్లనాయాసముగ దాటిరి. కృతార్థులైరి మాపూర్వజులను అనుగ్రహించినట్టి శ్రీకృష్ణుని చరిత్రమును దీర్ఘముగ దెలుపవలయును. శు—మీపూర్వజు లతని నారాధించి యనుగ్రహింపబడిరి. వారి కతనియందు భక్తియుండుట యుచితము నిన్ననుగ్రహించిన గదా నీకును భక్తియుండవలయును. ప-మా వాడపుట్టిపెరిగి స్వామిని పరిహాసములుసహా చేయుచుండి పిమ్మటనాపదలనుభవించి, ఆయాపదలనుండి కాపాడబడి యటుపై శ్రీకృష్ణభక్తిగలవారైరి. నేనతనిచేత గర్భములోనే కాపాడబడి విశేషసంబంధము కలిగియున్నాను. శు- రాజా, సంతోషము. శ్రీకృష్ణునివిషయము లెవ్వి తెలియవలయును. ప- శ్రీకృష్ణుడెట్లు జన్మించెను. జీవాత్మలవలె అతనికి పూర్వాపూర్వకర్మములు లేకుండియు జన్మమెట్లు కలిగెను అతనికి భార్యలు పుత్రులు ఎందరు. అత డెచ్చటనుండె నేమిచేసెను. ఎవ్వరివద్ద విద్యాభ్యాసముచేసె. ఎన్నిదినములలో నావిద్యలను గ్రహించెను. పాండవుల నేరీతి గాపాడెను. పాండవు లెట్టి విపత్తు లనుభవించిరి. ఏయుపదేశ మొనరించెను. ఉద్ధవుని కేమి యుపదేశించెను. ఎనిమిది బిడ్డలలో నేడవవా డాదిశేషుడంటివి. ఆయాదిశేషుడు రోహిణిబిడ్డయా దేవకి బిడ్డయాయని సంశయమగుచున్నది. స్వామి దుష్టశిక్షణ నేయుదునని యనెనే. ఏదుష్టుల శిక్షించె. ఏశిష్టుల రక్షించె. ఈసంగతుల చెప్పవలయును. శు-ఏమియు తెలియని నీకె కృష్ణునియందింత ప్రీతియుండగా సకలముననుభవించిన నాకెంతప్రీతి యతనియందుండును. (ఇట్లనిశుకు డానందమున బల్కెను.)ప-శ్రీకృష్ణునియం దతిశయానురాగ ముండియు న

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

తని చరితమును సంగ్రహించుటకు గారణమేమి. శు-రాజా నీవు ప్రాయోపవేశము సేసి యున్నాడవు. రెండవ యధ్యాయము మొదలు యెనిమిది యధ్యాయములు విని యలసి యున్నాడవు. నిద్రచేతను ఆకలిదప్పులచేతను శ్రమజెందియున్నావు అని తలచి సంగ్రహముగ దెలిపితిని. నీకుత్సాహముండుట తెలిసి విశేషముగ చెప్పెదనంటిని. ప- నాకాకలిదప్పులు లేవు. విస్తారముగ జెప్పుము. శు- మనుష్యునికి ఆకలి దప్పులు లేకుండున్నాయిది యుపచారమయిన మాటగాని నిజముగనుండదు. ప- శుకమహర్షీ నేను భుజింపకుండినగదా ఆకలికలుగును. నీముఖారవిందము నుండి వచ్చు భగవత్కథామృతమును భుజించుచున్నాను. (గురుశిష్యలక్షణం బన నిట్టిదియే. భగవద్గీత 10 అధ్యా 18 శ్లోకము నందును అర్జునుడును కృష్ణుని నిట్లే యడిగెను. ఇట్టిశిష్యుడు లభించుభాగ్యము కలిగెగదా యని శుకుడానందమున మునిగెను. ఈసంగతి సూతుడు శౌనకాదులకు జెప్పెను.

రాజా! యిట్టి శ్రమమైనకాలమునసహా ఆకలిదప్పులులేవని భగవత్కథను విస్తారముగ వినగోరితి. నీభాగ్యమే భాగ్యము. బుద్ధిమంతుడనిన నీవె యనందగును. ప-భగ స్మహిమములను దెల్పుమనికోరినందులకు నన్నిట్లుస్తోత్రము సేయుచున్నావు. భగవత్కథయం బాస్థయనుదాని కింతగౌరవము కలదా. శు- రాజా! భగవత్కథను చెప్పువారు వినువారు చెప్పించువారు సకలపాపపరిహారులై శుద్ధులై మోక్షపదవిని బడయుదురు. భగవత్ప్రక్షాళన జలముగు గంగయెటులో అటులే భగవత్కథయును. ఈరీతి శుకు డెరిగింపగా పరీక్షిత్తు సంతోషించి కృష్ణావతారకారణమును జెప్పుమనెను.

కంసాది దానవులు భూమికి భారమైయుండ, నామె గోరూపమున బ్రహ్మలోకమునకేగి,తనదుఃఖమును బ్రహ్మ కెరిగించగా బ్రహ్మదేవుడు భూదేవీ నీవు సర్వంసహాయనియు, భూతధాత్రి యనియు, భూతధారిణియనియు పేరుల గలిగియుండియు, భారమగుచున్నదంటివేలయని యడిగెను యోగ్యుల నెందరనైన భరింతునుగాని దుష్టుని నొక్కనినైనను భరింపజాలనని భూమి యనెను. (ఎట్టి శ్రీమంతుడైనను తన యింటనుండువారు దుష్టులైయుండిరేని అతనికి సుఖ ముండనేరదు.) బ్రహ్మ భూదేవి మాటలను విని అమ్మా నే నెల్లవారిని సృష్టించితిని. అందు యోగ్యులును అయోగ్యులును పుట్టియున్నారు. ప్రకృతియందు మూడుగుణము లున్నవి. నేను పంచభూతములతో చేయగా సకలమేర్పడును. (వంటవాడు ఉప్పుపులుసు అధికముగ వేసి రోగమును గల్పించెనేని ఆబాధ వైద్యునివలన తీరవలయును.) నావలనగలిగిన శ్రమమునునివారింపదగినవాడు భగవంతుడుఅనిచెప్పిభూదేవిని, శివుని, యింద్రాదులను బిలిచికొని క్షీరసముద్రమునకు బోయి యందు అముక్తస్థలమునుండి (అనగా స్వామియుండు స్థలమునకు బోక గట్టునం దుండి), నారాయణ = అనగా సముద్రమున బవళించినవాడాయని పిలిచిరి. స్వామి యుపేక్షించుటగని వారు స్వామీ, నీవు ఉపేక్షించిన మాగతి

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri

యేమని మొరబెట్టిరి భూదేవి యేడ్చుచుండెను. బ్రహ్మాదులు పురుషసూక్తములు చెప్పగా స్వామి సంతోషించి వచ్చెను. ఆపు డాతనిశరీరము యింద్రనీలమాణిక్యము ట్లుండగా ముఖము చంద్రుని బోలియుండెను. చూచువారికి పర్వకాలమున చంద్రోదయ మయినట్లుండెను. అతని నగవువెన్నెలను బోలి, మాట లమృతకిరణముల ట్లుండెను. ఇట్లు ప్రకాశించు భగవంతుడు బ్రహ్మాదులజూచి భూమికిని మీకును గలిగియుండు ఆపద నెరుగుదును. మీరెల్లరును దేవతా స్త్రీలును భగవత్సేవార్థము యాదవులై పుట్టుడు. నేను యదువంశమున బుట్టి భగవద్గీత 4 అధ్యాయము 8శ్లోకమట్లు సాధులనురక్షించి దుష్టుల శిక్షించి భూభారనాశము గావింతును. భయపడవలదని అభయప్రదానముచేసి పంపెను.

మధురమైన నామము గలిగిన మధురాపట్టణమును ఆహుకుని పౌత్రుడును, ఉగ్రసేనుని పుత్రుడును అగు కంసుడు పాలించుచుండెను. ఇతడు దేవకుడను తన పినతండ్రియొక్క కుమారి తెయగు దేవకిని యాదవకులజుడైన శూరునిపుత్రుడగు వసుదేవునికిచ్చి వివాహము చేసెను. అపుడు వధూవరులను ఊరేగించుటకు గోరి నవరత్నఖచితమైన స్వర్ణరథ సహస్రమును, బంధు యిష్టమిత్రులును, భూమ్యాకాశములను వ్యాపించిశబ్దార్ణవమా యనునట్టి అష్టాదశవాద్య ఘోషావిశేషములును, నాట్యమాడువారును తోడనడువ. అలంకరింపబడిన రథమందు దేవకీ వసుదేవులను గూర్చుండబెట్టి కంసుడు తాను రథారోహణముచేయ నారంభించెను ఆసమయమున అశరీరవాణి,కంసా! మూఢా నీవిటులేల సంతోషించెదవు. ఈదేవకిగర్భమునబుట్టునట్టి యెనిమిదవవాడు నిన్ను జంపును అనిపలుకగా కంసుడు తన్నట్లు నిర్భయముగ బిలిచి దూషించి చెప్పినది అశరీరవాణి యని తెలిసి చేలిపగ్గములను రథమునకుగట్టి తత్క్షణమే చెల్లెలిని జడపట్టియీడ్చి రథమునుండి దిగిచి మెడ పట్టి వంచి కృష్ణసర్పమునంటి ఖడ్గ మెత్తి వేయ గమకించెను. కంసుడు చెల్లెలిపట్ల వాత్సల్యము గలవాడైనను అశరీరవాణి పలుకుల కులికి యట్లుసాగ్రహుడాయెను. భగవద్గీత 16అధ్యా 1శ్లోకమట్లు నాసము డెవ్వడని తలచి యహంకరించుచుండువాడు నయిరేను పరమనుర్దశ ననుభవింపనగును. ఆపదసంపదలు చెప్పిరావు. శాశ్వతములుగావు. ఎట్టి విభవసమయమున నెట్టియాపదనంభవించెను. అపుడు అచటనుండినవారొక్కరును కంసుని నాపజాలరైరి. ఆసమయమున వసుదేవుడు తనకు గలిగిన విపత్తునకై చాల చింతించి యీశ్వరునిపై భారముంచి రథముడిగ్గి తనచెప్పుమాటను విని పిమ్మట యీమెను జంపుమని కంసుని ప్రార్థించెను. హృషీకేశుని సంకల్పముచేత శిరశ్ఛేదముసేయ శంకించుచుండిన కంసుడు వసుదేవునిపలుకులాలించుట కంగీకరించెను. వసుదేవు డిట్లాత్మబోధసేయ నారంభించెను. నే డీమెను జంపినను రేపు మృత్యువుతప్పదు. అదియునుగాక యీమెయొక్క అష్టమగర్భమేకద నిన్ను జంపును ఇపుడు భయములేదు. మృత్యువు సదా నీతోడనుండి సమయమును

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

వేచియున్నది. *అప్పటప్పుడు యత్నములు సహా సల్పుచున్నది. మృత్యువు
శరీరమునకేగాని ఆత్మకుగాదు. భగవద్గీత 2అధ్యా 12, 30 శ్లోకముల
ట్లునిత్యమైనది అనియిట్లు చెప్పిన వసుదేవుని మాటలువిని నిజమేయని నమ్మినాము కంసు
డు యీమెగర్భస్థుడు తన్ను జంపిన దిక్కెవ్వరని యెంచెను. పరీక్షిన్మహారాజా! కంసు
డసురుడగుటచేత వేదాంత తాత్పర్యమెరిగియును తన కార్యము మానకుండెనని శుకుడ
నెను. వసుదేవుడప్పుడు వేదాంతమును నిలిపి నీకు మృత్యుకారణ మీయమెగర్భస్థుడేగాని
యీయమెకాదు. కాన నీమెను బ్రతికించిన నీమెగర్భస్థులనెల్ల జంపనిచ్చెదను. పుట్టినతో
డనే శిశువు చంపచాలదుకదా యని కంసునికి దెలిపెను. వసుదేవుడు తన కొడుకుల నం
దరిని నిచ్చెదనని ప్రతిన బట్టినందులకు పరీక్షిత్తు ఆశ్చర్యపడి అతని మనస్సెట్లునచ్చెనని
శుకునడిగెను. రాజా వసుదేవుడు నాడుతప్పినయెడల వెనుకటిగతి చూచుకోనవచ్చునని
యు, బిడ్డపుట్టునో లేక వీడెచచ్చునో యనియు, భగవద్వ్యాపారము చిత్రము జరిగిన
పిమ్మటనే విశదమగును అనియు తలచెను. (ఇందున కొకయితిహాసము కలదు. బోయ
వాడొక్కడు మృగములజంపి దారపుత్రాదులను పోషించుచుండెను వానికొక్కనా
డు మధ్యాహ్నమువరకు నేజంతువును జిక్కనందున తనకై కనిపెట్టుకొని యధికఫలము
తోడవచ్చుననుఆశతోడనెదురు చూచుచుండు దారపుత్రాదుల యొద్దకువట్టిచేతులతో
బోవజాలక ప్రాణత్యాగము సేయదలచి కడపటి ప్రయత్నముగ నెంచి మరియొకవనము
ప్రవేశించెను. అందొక్క వృక్షమున రెండుపక్షులుండుటగని వానిజంపదలచి చెట్టుక్రిం
దకేగి గురిపెట్టి కూర్చుండెను. అపుడె ఆకాశమునవొకగ్రద్ద ఆపక్షులకై వేచియుండెను.
అపుడుమగపక్షి ఆడుపక్షితో శృంగారమైన మాటలాడనారంభించగా నాడుపక్షి క్రిం
దపైనజూచి మృత్యువువాతబడనున్న మనకెక్కడి సంతోషములని పలికెను బోయవా
డపుడుమోకాలిని భూమిపైనుంచి బాణమును సంధింపగా భూమియందుండిన పామొక
టివానిగరచెను. వాడు సంధించివిడిచిన బాణము గ్రద్దప్రాణమపహరించెను) ఇందుచే
తనే వసుదేవుడు నేడు గడచిన నాడు చూచుకొందమని యెంచి అట్లు వాగ్దత్తము చేసె
నని శుకుడు పరీక్షిత్తునకుజెప్పెను. కంసుడు వసుదేవుని యోజన బాగుగనున్నదని యెం
చి చెల్లెలిని జంపక మన్నించి యథావిధిగ వివాహ కార్యముల జరిపి ఆదంపతులను చెర
యుంచెను. వీరి ప్రథమ పుత్రుడు కోటిమన్మథాకృతియైజన్మింపగా వసుదేవుడాశి
శువు కంసునకప్పగించెను. కంసుడాశిశువుయొక్క అందమునుజూచి యానందించితన్ను
జంపువాడెనిమిదవ వాడగుటచేత నిర్దోషియగు వీనినేల చంప వలయునని యెంచి మన్నిం
చితినని పలికెను. నారదుడపుడు కంసునివద్దకువచ్చి, కంసా నీవు దేవతలమాయను నమ్మ
కుము. ఎట్లు లెక్కించినను అందరును యెనిమిదవ వారగుదురు. కడపటివానివద్దనుంచి లె
క్కించినటులైన నీమొదటివాడె యెనిమిదవ వాడగును. కాన యోజింపక చంపుము

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation Kolkata. Digitization: eGangotri.

బోధించెను. (దేవకికి పుట్టబోవు ఆర్గురను మరీచిబిడ్డలగుటచేత పుట్టిన తోడనే మరణము కల్గునట్టిశాపము వారికి వచ్చియుండుటచేతను దేవరహస్యమును తెలిసిన నారదుడిట్లు కంసునికి బోధించెను. తన యార్గురుబిడ్డల దలచి దేవకి చింతింపగా కృష్ణుడామెకు వారినిజూపెను. ఆసంగతి ముందువచ్చును.) నారదముని యుపదేశమును పొంది కంసుడు దేవకియొక్క ఆర్గురుబిడ్డలను చంపెను. పిమ్మట ఆదిశేషుడు యేడవగర్భముగ ప్రవేశించెను. తానును ఆదిశేషుడును గలిసి కార్యముల చేయవలసియుండుటచేత భగవంతుడు మాయాశక్తిని బిలిచి వసుదేవుని స్నేహితుడగు నందునింట నుండు వసుదేవుని మరియొకభార్య యగు రోహిణిగర్భమున నీగర్భమునుంచుమని యాజ్ఞాపింపగా దుర్గాదేవి యట్లే చేసెను. ప్రజలు సప్తమగర్భము విచ్ఛిన్నమాయెనని దుఃఖించిరి. రోహిణీదేవి నిద్రలేచి తన యేడునెలల గర్భమునుచూచి యిదేమని యోజింపసాగెను. ప్రజలామెనుజూడసాగిరి. అపుడు అశరీరవాణి ప్రజలను రోహిణిని సంబోధించి, జనులారా! వసుదేవుని వీర్యమిది. సంశయించితిరేని మీరు పతితులగుదురు. రోహిణీ నీవు సాధ్వివి. నీకు సత్పుత్రుడు పుట్టును అని పలుకగా వారు నిస్సంశయులై యుండిరి. దేవకికి యెనిమిదవగర్భము కలిగెను. దేవతల కభయమిచ్చినట్టియు, హృదయమందు సిద్ధముగ నుండునట్టి స్వామి కొంత పళపళమెరయగా దేవకికి గర్భచిహ్నములు కలిగెను. కంసుడీ దంపతుల నొక చిన్నగదియందుంచి సంకెళ్ళను సహా తగిలించి యాగృహమున కనేక బీగములు వేసి వాని తనయొద్దనే యుంచుకొనియుండెను. చిన్నగదియందు వారు, వారియందు భగవంతుడు, అతనియందు బ్రహ్మాండము ఉండెను. భగవద్గీత 15అధ్యా. 12శ్లో. సూర్యచంద్రాగ్నుల తేజస్సు భగవంతుని తేజస్సులో కోట్యంశము కాదని చెప్పబడియున్నది. అట్టిప్రకాశుడైన స్వామి దేవకిగర్భమున వెలుగగా నాఅంధకారమైన గృహము వెల్గుచుండెను కంసుడావెల్గుచూచి దీపమెవ్వరుంచిరని యెంచి పరీక్షించిచూచి, దీపము కానకుండుటగని, దేవకిగర్భమునందున్నవాడు భగవంతుడే యనియు, అతడవతరించి తన్ను జంపుననియు నిశ్చయించి అగునదగునని యెంచెను. దేవకికి నవమాసములుకాగా కంసుడు దినములు లెక్కించుచు జాగ్రతగా నుండెను. క్షీరసముద్రము వైకుంఠములకంటె దేవకిగర్భము పరిశుద్ధమైయుండుటచేత భగవంతుడావిర్భవింపకుండెను. బ్రహ్మాదిదేవతలు అవతరింపుడని స్వామిని ప్రార్థించుటకై ఆగదియందు ప్రవేశించగా దేవకీవసుదేవులు వారలం గాంచిరి. బ్రహ్మాదు లాగదియందెట్లు చొరగలిగిరనుకొనవచ్చును. బ్రహ్మాండనాయకుడే అందుండె కదా. దేవకీగర్భమున భగవంతుడును, ప్రక్కన వసుదేవుడును ఉండగా బ్రహ్మాదులు దేవకి యెదుట అంజలిబద్ధులై నిలిచి, స్వామీ! మాయొక్క కష్టముల దీర్చుటకై యిచటికి వచ్చితిరి అట్లగుటచేత నవతరింపవలయును అని ప్రార్థించిరి. ఆపుడు బ్రహ్మ విశేషముగ భగవంతుని స్తుతించెను. ఆస్తుతి అనేకవేదాం

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata, Digitization: eGangotri.

ళార్థములు కలిగినది బ్రహ్మాదులు తనకు మ్రొక్కుచున్నారేమోయని దేవకి సందేహిం
చగా వారు తాము మ్రొక్కినది గర్భస్థునికే యని తెలిపిరి. స్వామీ నిన్ను సత్యమువలన
పొందనగును నీవు సత్యము జెప్పువాడవు, మాకు వేదములందును తత్వమని చెప్పబడిన
వాడవు, బ్రహ్మాది స్తంబపర్యంత ముండువాడవు, సూర్యచంద్రులు యిట్టి నిన్ను నమస్క
రింతుము అనియు, జగదీశ్వరుని చరణారవిందములను ధ్యానించి సంసారసాగరమును గో
వత్సపదజలమట్లు దాటనగునని యుస్తోత్రములుచేసి, స్వామీ, శీఘ్రముగ నవతరింపవలయు
నని ప్రార్థించిరి. అంతనకు స్వామి యిదివరలో ననేక యవతారము లెత్తియుంటిని గ
దా యనెను. ఇదివరలో ననేక యవతారము లెత్తినటులే యదువంశమునం దవతరించి
దుష్టనిగ్రహము గావింపుము. మా స్వరూపమే నీదిగ నున్నది. మేము నీకేమియు నీయ
జాలము అని స్తోత్రముచేసి బ్రహ్మదేవుడు దేవకిని అమ్మా యని పిలచెను. దేవకి యప్పు
డు నీయంతటివాడు నన్ను అమ్మా అననగునా యనెను. బ్రహ్మ అందులకు ప్రారబడితి
ని: నీవు మాతండ్రికి తల్లియగుటచేత నిన్ను అవ్వా యని పిలచియుండవలయునని సవరించు
కొని ప్రత్యుత్తర మిచ్చెను.

పాపియగు కంసుడు జన్మించినతోడనే శిశువును జంపునే యని వారు భయపడ
గా బ్రహ్మాదులు వానినప్పుడే సంహరించియారయి నని యెంచుమనియు, మిమ్మును సకల
చరాచర ప్రపంచములను అతడు కాపాడుననియు చెప్పి తమ నెలవులకు బోయిరి. శు
క డిటులనెను. స్వామి అవతరింపదలపగా రోహిణీనక్షత్రమును, ఆదిత్యాదిగ్రహము
లు శుభస్థానములందును ఉండి భగవదవతారమును నిరీక్షించుచుండిరి. (మనము పుట్టిన
యుననినచో భగవంతుకు తోచియవలయును. భగవంతుడు తనయిచ్ఛచేత నవతరించు
వాడు. కాన సరిగానుండనిచో అపచారమగునని యెంచి గ్రహములు శుభస్థానముల
దుండిరి.) కృష్ణాష్టమి రాత్రియందు, అరణికట్టయందు అగ్ని జనించినట్లు, భగవంతుడా
విర్భవించెను. అవంశమూలపురుషు డగుటచేత ఆనందముచేత చంద్రు డుదయించెను.
లోపలవెల్గిన భగవంతుడే బయటవెలిగెను. అపుడు వసుదేవు డిట్టిస్వామిని జూచెను.
ఈశ్లోకములు నిత్యానుసంధేయములు.

శ్లో. తమద్భుతం బాలక మంబుజేక్షణం। చతుర్భుజం శంఖగదా ద్యుదాయుధమ్।
శ్రీవత్సలక్ష్మం గళశోభికౌస్తుభం। పీతాంబరం సాంద్రపయోదసౌభగమ్॥

శ్లో. మహార్హవైఢూర్యకిరీటకుండల । త్విషాపరిష్వక్తసహస్రకుంతలమ్। ఉ
ద్దామకాంచ్యంగదకంకణాదిభి । ర్విరోచమానం వసుదేవ ఐక్షత॥

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation Kolkata. Digitization: eGangotri

య మ ళా ర్జు న భ ం గ ము.

దివ్యలాంఛనములతో నవతరించిన హరిని జూచి దేవకీవసుదేవులు యితడు భగ
వంతుడేకాని సాధారణశిశువు కాడని నిశ్చయించుకొని, బ్రహ్మకును తండ్రియగు నిత
ని గనుటకు నేమిపుణ్యము చేసితిమో అనియు, అట్టిమహాపుణ్య మాచరించినవారు తమ
లో నెవరై యుందురనియు, యిరువురి పుణ్యావిశేషమై యుండవలయుననియు యోజిం
పసాగిరి. దీనిని వినుచుండిన భగవంతుడు, తల్లిదండ్రులారా! మీరు స్వాయంభువ మన్వం
తరంబున పృశ్నిి తపస్సు అనువారై యుండి నన్నుగూర్చి తపమాచరించి నేను ప్రసన్ను
డనుకాగా నాయట్టిపుత్రునిగోరితిరి. నాసదృశు డితరుడుండమిచేత నేనే మీకు పుత్రు
డనగుటకు నిశ్చయించి ప్రథమజన్మమున పృశ్నికిపుట్టి పృశ్నిగర్భుడను నామముతో బర
గితిని. రెండవజన్మమున మీరలు అదితి కశ్యపప్రజేశ్వరులు కాగా నేను వామనావతా
రుడనై పుట్టితిని. ఉపేంద్రుడను పేర బరగితిని. ఈజన్మమున దేవకీవసుదేవులై జన్మించి
యుండు మీకు గృష్ణుడనైయవతరించితిని. హరియె అవతరించెనని తెలిసి సంతోషింతురని
యీరూపమునబుట్టితిని. మీరుపూర్వజన్మమున గొప్పతప మాచరించితిరి అని పలుకగా దే
వకీవసుదేవులు భగవంతునిమాటలువిని చెవులతోను, అతనిదర్శించి కన్నులతోను, తమ పూ
ర్వజన్మపుణ్యావిశేషమును దలచి మనసుతోను మిగుల ఆనందించిరి. పిమ్మట వారు భగ
వంతుని ననేకవిధముల స్తోత్రములుచేసి, స్వామీ! నీ వీరూపముననుండిన బంధువులు చూ
డవత్తురు అదియునుగాక ఉపనయనాది క్రియల జేయవలసియుండు. నీవిల్లై యుండుప
క్షమున నిన్నుపూజించి ధ్యానించుచుండవలసినదియేను. అందుచేత నీవిలక్షణరూపు
ను మనుష్యరూపముగ మార్చవలయునని ప్రార్థించిరి. వారిప్రార్థన నంగీకరించి స్వామి
తననిజరూపును మాన్పి సాధారణశిశు వాయెను. దేవకీవసుదేవులు భగవంతునిశక్తికై యా
శ్చర్యపడిరి. భగవంతుడపుడు వసుదేవా నన్ను భుజమున నెత్తుకొనిపోయి నందునింటజే
ర్చి అందు యశోదప్రక్కను పరుండియుండు ఆడుశిశువును నెత్తుకొనివచ్చి యిందుంచు
మని యాజ్ఞాపించగా అతనిరూపు దర్శించి సాక్షాత్తుగ మాటలు వినినందున భక్తికల్గి వ
సుదేవు డట్లె చేయుటకు కోరెనుగాని తాము కారాగారమునుండి త
ప్పించుకొను నుపాయములేదని యోజించెను. అందుకు నీవట్లు యోజింపక నన్నెత్తికొని
పొమ్ము అన్నియు సరిపడునని స్వామి చెప్పెను. దేవకీవసుదేవులు మునుపు కంసుడు చం
పునని భయపడుచుండిరి. ఇపు డాభయము వీడి యిట్టిబిడ్డను యెడబాయవలసివచ్చెగా
యని చింతించిరి. భగవదాజ్ఞయైనందున వసుదేవుడు శిశువునెత్తికొని బయలుదేరెను. సూ
ర్యు డుదయించినతోడనే ప్రయత్నములేక చీకటి వీడిపోవునట్లు 'కర్తుమకర్తు మన్యథాక
ర్తుం' శక్తియుతుడగు భగవంతుని వసుదేవుడెత్తుకొని బయలుదేరగనే కంసుడు వేసియుం

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

చిన బీగములన్నియు వీడిపోయెను. ఆగృహద్వారమునకు పోగనే వసుదేవుని కాలిసంకె
ళ్ళు వీడిపోయెను. ఎల్లవారును గాఢనిద్ర జెందుటకయి భగవత్సంకల్పముచేత వర్షమా
రంభమాయెను. శిశువు వర్షమునదడియునని వసుదేవుడు తనవస్త్రముతో కప్పబోయెనుగా
ని యపుడొక గొప్పప్రకాశము కలుగగా వెనుకకు తిరిగిచూచెను. సర్వకాలములందు స
ర్వరూపములతో దాస్యముసేయుచు శేషుడను నామమును పొందియుండు ఆదిశేషుడపు
డు తనపడగనుకప్పి స్వామికి వర్షము తగులకుండ చేసెను. అందరు స్వామికి శేషభూతు
లేయయినను ఆదిశేషుడు సరిగా కైంకర్యముచేయుటచేత శేషుడనబడును. భగవద్గీత 7
అధ్యా. 14 శ్లో॥ భగవన్మాయచేత సర్వప్రాణులును నిద్రించుచుండిరి. ఆదిశేషుని పడ
గయందుగల రత్నముయొక్క ప్రకాశముచేత వసుదేవుడు దారినడచుచుండెను. వసుదే
వుడట్లు చనిచని వర్షాకాలమగుటచేత గొప్పశబ్దముతో ప్రవహించుచుండిన యమునానది
దీనినెట్లు దాటనగునని యోజించి భగవదాజ్ఞనుస్మరించి అందు కాలుపెట్టబోయెను. అ
పుడు ప్రవాహముపార్లి యిటుకొంచెము అటుకొంచెము తొలగి మధ్య మార్గమిచ్చెను.
తిరుప్పావునందు మాయనమన్ను అను అయిదవపాశురములో తూయ-పెరు-నీర్-య
మునైత్తురైవనై అనగా పరిశుద్ధమై మిక్కిలిలోతుగల జలము కలిగిన యమునానదిగట్టున
నర్తించువాడై అనియున్నది. వర్షాకాల మగుటచేత యమునప్రవాహము పారుచుండు
టచేత పరిశుద్ధమయి యెటులుండెననగా కృష్ణునికి దారియిచ్చి కైంకర్యమును చేసియుం
డుటచేత పరిశుద్ధురా లాయెను. యమునానది యట్లు మార్గ మిచ్చుటకు కారణమేమన
గా నామె స్వామిని చూచినతోడనే తనభర్త యగు సాగరమును దలచెను. రామావ
తారమున లంకకు బోవనెంచి మార్గమున కడ్డముగనుండుటచే తనబాణము
చే నింకింప దలచినవాడు నన్నేమి చేయునో యని తలచి యమునానది మార్గమిచ్చెను.
అందరును పరిచితులైయుండుటచే, గోకులము ప్రవేశించి యెట్లీకార్యము రహస్యముగ
జేయుదునని యోజించుచుపోయి వసుదేవుడు తనబాలుని యశోదప్రక్కను పరుండబెట్టి
అందుండిన ఆడుశిశువును నెత్తుకొని యథాస్థానము చేరి ఆబిడ్డను దేవకిప్రక్కను పరుండ
బెట్టగాసంకెళ్లుమరలతగులుకొనెను. యశోదకుబుట్టినది ఆడుశిశువాయగ శిశువాయనిఅచటి
వారు భగవన్మాయచేత చూడకుండినందున పిమ్మటచూచి మగశిశువని తెలిపిరి. నందుడా
నందభరితు డాయెను. యశోద తనకుకుమారుడు పుట్టినట్లానందించెను. కోటిమన్మథాకృ
తియైన రత్నముపుట్టె నేమిభాగ్యమని అందరు ఆనందించిరి. సాధారణముగ గర్భస్థశి
శువు యేడుమాసములు కాగనే అవయవములు పుష్టికలిగి జ్ఞానముకలిగి కర్మభూమికి పో
ననియు క్రిందద్రోయకుమనియు భగవంతుని ప్రార్థించుచుండును. స్వామి ప్రసూతివా
యువును ద్రోయగనేశిశువుపుట్టియేడ్చును. ఆప్రకారమే దేవకిప్రక్కనుపరుండియుండినఆ
డుబిడ్డ యేడ్వగా భటులు విని కంసుని కెరిగింపగా కంసుడువచ్చెను. అట్లువచ్చి ఆడుబి

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation, Kolkata. Digitization: eGangotri.

డ్డనుచూచి భయములేదని తలచి అయినను చంపుదమని యెంచి కాళ్ళనుబట్టి గిరగిరత్రిప్పి క్రిందకొట్టగా బిడ్డచేతినుండి యూడ్చుకొని పైకెగిరి ఆకాశమున నిలిచి కంసా మూఢా! నన్నేలచంపెదవు నిన్నుజంపువాడు అన్యత్ర పెరుగుచున్నాడని చెప్పి, దుర్గ అనేకచేతులు ఆయుధములతో నెగిరిపోయెను. కంసుడు యీనిమిదవశిశువు మృత్యువు కాదనియు, అన్యత్ర నున్నాడనియు చెప్పినమాటలు విని దైవముసహా అసత్యమాడుచున్నదని ఆశ్చర్యపడి దేవకీవసుదేవులవద్దకేగి వినయమయిన మాటలతో దైవముమాట విని మిమ్ము హింసించితిని. నావలన తప్పులేదు. పుట్టినబిడ్డలనందరిని నాకప్పగించితిరి. పాపినై వారినెల్ల జంపితిని. మీరును ఆదైవమునే నిందింపవలయునని చెప్పిపోయెను. కంసుడు చింతించి మంత్రులను బిలిచి యెచటనో నామృత్యువుపుట్టి పెరుగుచుండుటచేత మూడుమాసములకు లోపలివయసుగల శిశువులను క్రూరరాక్షసులబంపి చంపింపుడని యాజ్ఞాపించెను. కంసునాజ్ఞప్రకారమే అసురులనేకబాలహత్యలు గావించిరి. కంసునికి కప్పముకట్టుటకై నందుడుపోయిన సమయముచూచి ఘోరరూపముగల యొక యసురస్త్రీ తనరూపును మార్చుకొని దివ్యమైన యలంకారముచేసికొని అప్సరస్త్రీరూపమును పొంది నందునింటికిపోవుటకై వీధులందు పోవుచుండెను. ఆమెను చూచువారందరును, నందగోపునింట భగవంతుడె పుట్టియున్నాడు. అతని జూడ మహాలక్ష్మియే యేతెంచుచున్నది అని యెంచిరి. పూతన యను రక్కసి నందునింటికిపోయి ప్రసవగృహముచేరగా యశోద బిడ్డనెత్తి ఆమెచేతి కిచ్చెను. పూతన బిడ్డను తీసికొని యిట్టిబిడ్డనుగనిన నీ భాగ్యమే భాగ్యమని ప్రశంసించి, వజ్రశరీరమునైనను పొడిపొడిచేయునట్టి పూతన స్వామిని జంపదలచి తనపాలు గుడిపింపసాగి యొకకంట స్వామిని మరియొకకంట యశోదను చూచుచుండెను. సర్వభుక్కై దుష్టులనే సంహరింప నవతరించినవాడు గాన నీరక్కసిపాలు గుడువ నారంభించెను. దానికి బాధగలిగి బిడ్డ పాలుత్రాగుటను మాన్పదలచెను గాని స్వామి విడువలేదు. రక్కసి హాహాకారములు సేయుచుండగా స్వామి పాలతోడ దానిపంచప్రాణములను సహా భక్షించెను. అధికముగ మధురమును భుజించుటకు చేతగానివారు కొంతకారమును నంజుకొని భుజించునట్లు స్వామిమాయావినియగు దానిపాలధికమధురముగ నుండుటచేత నడుమ నడుమ క్రూరమగు దానిప్రాణవాయువులను నంజుకొని దానిపాలు గుడిచెనని కవి యనిరి. పిమ్మట నారక్కసి మృతినొంది దీర్ఘశరీరముతో పడెను. వారు దానినెత్తి వీధిలోబడవేసిరి. స్వామిదానిచేతులలోనుండి ఆశరీరముననాడుకొనుచుండెను. యశోద మొదలగువారాబాలుని దైవముకాపాడెనని యెంచి భగవంతుని ప్రార్థించిరి. నందుడు కంసునికి కప్పముకట్టి వచ్చునప్పుడు, భగవద్గీత 15 అధ్యాయమందు చెప్పబడిన వృక్షమును ఛేదింపవలసినట్లు పూతన శరీరమును ఛేదింపవలసినట్లు చూచెను. అతడు యిల్లుచేరి సంగతి తెలిసి బాలుని కనేకరక్షలుబెట్టించి భగవద్భా

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

గవతారాధనలు చేయించెను.

పూతనాసంహారమునకు పిమ్మట నందాదులు ఔత్థానిక మహోత్సవము గావింప నెంచిరి. ఔత్థానికమహోత్సవమనగా పుట్టిన శిశువును సుదినమున భగవత్సన్నిధికి పిలుచుకొనిపోవుట. అందుచేత యశోద కృష్ణునికి స్నానముచేయించి అలంకరించి ఒక్కచోట మెత్తనిపరుపుమీద పరుండబెట్టెను. ఆప్రక్కనే అలంకరింపబడిన చిన్నబిడ్డలెక్క బండియొకటియుండెను. అందొక్క యసురుడు శిశుహత్యకై కాచియుండెను. దుష్టశిక్షణకై యవతరించిన స్వామియు వానిజంపుటకై వేచియుండి, శిశుచేష్టలననుసరించి తనరెండుపాదములెత్తికొట్టగా పెద్దధ్వనితోబండివిరిగిఅందుండినశకటాసురుడుహతుడాయెను. ఆధ్వనివినియశోదమొదలగువారుకృష్ణుడేమాయెనోయనిపరుగులిడుచువచ్చి యతని సురక్షితముగజూచి అతని కాపాడినందుకై భగవత్ప్రార్థనలుచేసి భగవత్సన్నిధులందు అర్చనలు మొదలగు కార్యములుచేసి రక్షలుపెట్టిరి. యశోద యొకనాడు కృష్ణుని తొడయం దిడుకొనియుండగా నొక్క రక్కసుడు బయలుదేరెను. స్వామి యాసంగతిదెలిసి తల్లికి బలువైతోచగా నామె యతనిక్రింద గూర్చుండబెట్టెను. అందుచేత కృష్ణు డేడ్వనారంభింపగా తల్లి సమాధానము సేయుచుండెను. ఇంతలో పెనుగాలివీవ యశోద కన్నులుమూసికొని, మరల తెరచిచూచి బిడ్డనుగానక అతని కేయపాయము వాటిల్లెనో యని యేడ్వనారంభించెను. శ్రీకృష్ణుడు గాలిరూపమైవచ్చిన తృణావర్తునితోడ నాకాశమునకేగి ఆరక్కసుడు విడిపించుకొనజూచినను తానువిడువక వాని మెడబట్టుకొనెను. వాడు శ్వాసమాడక హతుడై క్రిందపడ స్వామి వానిపైబడెను. ప్రాణముతోనుండిన కృష్ణునిజూచి నందాదు లనేక రక్షలుపెట్టిరి. యశోద యొకనాడు కృష్ణుడు తనకన్నకుమారుడని తలపగా, తాను శుక్లశోణితసంబంధములేక అరణికట్టెలోని యగ్నియట్లు జనించుట ఆమెకు దెలుపుటకై స్వామి నోరు తెరచెను. అపుడాయశోద స్వామినోట సముద్రము మొదలగు విశేషములజూచి యితడు భగవంతుడే యని భావింప నారంభింపగా స్వామి మాయను గప్పెను. వసుదేవుడు రోహిణి, యశోద, పుత్రులకు నామకరణముసేయుటకై గర్గుడను పురోహితుని నందునికడకు బంపగా నతడువచ్చి వసుదేవుని యుద్యమము నందునికి దెల్పి యతనియనుమతి వడసి బలిష్ఠుడను నర్థము తెలుపుచు బలభీముడని రోహిణిబిడ్డకును, పూర్ణస్వరూపుడు పరబ్రహ్మము అను నర్థమునుసూచించుచు కృష్ణుడని యశోదపుత్రునికిని నామకరణములుచేసి బాలురను జాగ్రతతో కాపాడుడని చెప్పి యతనియాజ్ఞగొని తనయూరికి పోయెను. బలరాముడు సాధు కృష్ణుడు తులిపి. కృష్ణుని చుడుకులను గ్రంథకారులీరీతి వర్ణించిరి. కృష్ణుడు అకాలమున నావులతోడ దూడనుచేర్చి పాలెల్ల ద్రావునను భయముతో వాటియొద్దకు పరుగెత్తువారిని జూచి నవ్వుచు పోవును. అతడు పెరుగువెన్నల భుజించుచుండును. ఆకారణముచేత యింటివారు భాండములను

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation, Kolkata. Digitization: eGangotri.

యెత్తుగనుంచినను పీటలు మొదలగువాని వేసికొని వానిమీద నెక్కి దానినిసహా భుజించును. వారంతకన్న నెత్తైనచోటుననుంచగా కుండలకుతూట్లుపొడిచి స్రవించు పాలువెన్నలను నోరు తెరచి త్రాగుచుండును. బిడ్డలనుగిల్లి వారేడ్వగా నవ్వుచుపోవును. ఇట్లనేకచిన్నెలు సల్పుచుండి ఒక్కనాడు మన్నుతినగా బాలురు యశోద కెరిగించిరి. యశోద శ్రీకృష్ణుని నొక్కదెబ్బవేసి నోరు తెరువు మనగా నతడు అమ్మా నే మన్ను దినలేదని చెప్పి, నోరు తెరచి తననోటియందామెకు సకలప్రపంచమును బ్రహ్మాదిదేవత లను గోకులమును తనయూరును తనయిల్లును అందు ఆమెను, ఆమెయొడిలోనినన్ను జూ పెను. యశోద భయపడి యితడు బిడ్డకాడు. ఈశ్వరుడేయని భావింపగా తన్నిక పూ జింపనారంభింతురని తలచి స్వామి మాయగప్పగా యశోద యీసంగతి మరచి తాను కొట్టినందులకు బాలునిబుజ్జగించి పాలిచ్చెను. శుకుడిట్లుచెప్పగా పరీక్షిత్తు ఆశ్చర్యపడెను. భగవద్గీత 5 అధ్యా 29 శ్లో. 9 అధ్యా 24 శ్లో. లవలె యజ్ఞ భోక్త యశోదముఖము చూచుచు ప్రియముతో నామెపాలద్రావునంతటి ప్రాశస్తికలిగెనాభార్యాభర్త లెట్టి సుకృతమాచరించిరో యనెను. యశోదానందులు సామాన్యులుకారు. వారు ధరయను భార్య ద్రోణుడను భర్తలై యుండిరి. ద్రోణుడనువాడు వసువు బ్రహ్మదేవుని యాజ్ఞ చేత దేవతలెల్ల యాదవులై పుట్ట సమ్మతించిరి. ఈధరద్రోణులు మాత్రము స్వామి తమ యింట నవతరించిననే తాము పుట్టుదుమనియు, అట్లు కాకున్న బుట్టమనియు పృథము గ జెప్పిరి. స్వామి దేవకీవసుదేవులకు బుట్టునట్లేర్పాటు జరిగియున్నది. కాన వారింట బుట్టి మీయింటనే పెరుగునని చెప్పి బ్రహ్మ వారిని సమాధానపరచెను. వారే యశో దానందులై పుట్టిరి. వారట్టి భాగ్యశాలులు. వారికి స్వామి సకలభాగ్యములు చూపె ను. అనిచెప్పి శుకుడీసంగతి ముగించెను. అష్టదిక్పాలకులలో నొకడును, ధనాధ్యక్షు డును, శివునికి స్నేహితుడును, రాజరాజను నామాంతరము గలవాడును అగు కుబేరుని పుత్రులును, ధనకులరూపమదాంధులును అగు నలకూబరమణిగ్రీవులనువారు తమయందు మోహముగల అప్సరసలతోగూడి అనేకవిధములగు ఆటపాటలతోడ నానాప్రదేశము లు తిరుగ నారంభించి తుదకు ఆకాశగంగనుచేరి అందు వస్త్రహీనులై ప్రపంచమును లక్ష్యముసేయక జలక్రీడ లాడుచుండిరి. భగవత్సంకల్పముచేత నారదు డాస్థలమునకు రాగా అప్సరసలు సిగ్గుపడి గట్టెక్కి తమవస్త్రముల గట్టుకొనిరి. కుబేరునిపుత్రులు నార దుని రాక నెరుగనందున వస్త్రములేల ధరించిరని ఆస్త్రీలనడిగి వారివలన నారదునిరా క దెలిసి యీదరిద్రునికొరకా అట్లు పారిపోతిరి. ఎట్టి ఘనులు వచ్చిరోయని యెంచితి మికదాయని చెప్పిరి. ఇది యంతయు చూచుచుండిన నారదుడు వారలను బిలిచి, ఓరీ! యిటురండు. నన్నుజూచి వస్త్రములు ధరింపకుండుటె యపరాధమగుచుండగా నన్నుదూ షించి మిగుల అపరాధము చేసినవారలైతిరి. నేను బ్రహ్మపుత్రుడననియు కర్తుమకర్తు మ

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

న్యథాకర్తుం శక్తిగలవాడననియు తెలియక యిట్లాడితిరి. ప్రాణము పోవగనే శరీరము మన్నగునో అమేధ్యమగునో క్రిములగునో భస్మమగునో. ఇట్టిదానిమీద నింత అభిమానముంచవగునా అని చెప్పగా, వారు మాశరీరముమీద మాకభిమానముండిన నేమి తప్పని యడిగిరి నారదు డప్పుడు శరీరము మీది కాదు. దాని కనేకకర్త లున్నారు. గర్భాధానముచేసిన తండ్రి నాపేర్య మనును. తల్లి నేను నవమాసములు గర్భమున ధరించి కంటినను. అన్నదాత నేనన్నముబెట్టితిగాన నేను కర్తననును. మాతామహ పితామహులు మావారిది అందురు. పనిచేయించుకొను యజమాని నాకు అధికారమనును. శత్రువులు మాదిఅందురు. అగ్ని నాదియనును. బాగుగ కాలకున్న శునకాదులు మాదియనును. విషయ మిటులుండ మీరు అహంకరింపవచ్చునా మీకు తగుప్రాయశ్చిత్తము సేయవలసినదేను. అట్లు చేసినటులైన నితరులకును బుద్ధికల్గును. ఎట్టివాడైనను అహంకారము కలిగియుండరాదు. పెద్దలవిషయమున నపరాధపడి వృక్షములట్లు వస్త్రహీనులరై నిలిచితిరి. అట్టి వృక్షరూపము నేపొందుదు అనిశపించగా నలకూబరమణిగ్రీవులు నారదునికినమస్కరించి యనేకవిధముల శాపమోచనము గానింపుడని ప్రార్థించిరి పిమ్మట నారదుడు కరుణించి మీరు నందగోపునింట మద్దివృక్షములై జన్మించి వేయిసంవత్సరములు నాయనుగ్రహమున నాజన్మమందు పూర్వజన్మజ్ఞానముకల్గి, కృష్ణావతారమున కెదురుచూచుచుండుడు. పిమ్మట ఆకృష్ణుడె మీకు శాపవిమోచనము గావించుననగా వారలై నందునింట వృక్షజన్మమెత్తి భగవదవతారమును నెదురుచూచు చుండిరి. ఒకనాడు పరిచారకులు ఏదోకారణముచేత లేకపోగా యశోద స్వయముగ దధిని చిలుకవలసివచ్చి ప్రాతఃకాలమున నిదురలేచి ముఖము కడుగుకొని పట్టువస్త్రము ధరించి శ్రీకృష్ణుని బాలక్రీడలనుబాడుచు పెరుగుచిలుకనారంభించెను. తెల్లవస్త్రముధరించినదియును, నవరత్నఖచితమైన ఒడ్డాణమును వేసికొనినదియు, కదలుచుండు స్తనములు కలదియు, కృష్ణుడు లేచునోయను జ్ఞాపకము వచ్చుటచేత స్తనములందు పాలు చేపినదియు, హస్తకంకణారవములతో గూడినదియు, కదలుచుండుటచేత కర్ణాభరణము వెలుగగా ముఖమున చెమ్మట కలుగగా జాజిమల్లె మొదలగు పుష్పములు ముడుచుకొని యుండినదియునగు యశోద చిలుకుచుండగా కృష్ణమూర్తి నిదురలేచి తల్లిని గానక పాలుగుడుచుటకుగోరి తల్లియొద్దకేతెంచి అమ్మా నన్ను విడిచివచ్చితివికదా నాకు పాలిమ్ము అని యశి కవ్వమును బట్టగా యశోద ప్రక్కను నిలుచుండు కృష్ణునికి సమాధానముచెప్పుచుచిలుకుచుండెను. కృష్ణునికప్పుడు కోపమువచ్చి నటనమాడెను యశోద చిలుకునపుడు శ్రీకృష్ణమూర్తికోపముచేత అందెలు శబ్దించునట్లు కాళ్ళను మార్చిమార్చి క్రిందకొట్టుచుండెను. యశోద చేతికినొప్పికలిగి చిలుకుట మానగా శ్రీకృష్ణమూర్తి ఆడక నిలుచును. శ్రీకృష్ణస్వామి సేయుచుండిన నవనీతనాట్యమునకు యశోద చిలుకగా గలిగిన శబ్దము తాళ

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation, Kolkata. Digitization: eGangotri.

ముగనుండెను. (ఇట్టినాట్యము కాపాడవలయునని యొకకవియనిరి.) పిమ్మట యశోద పుత్రునికి కొంతపాలిచ్చిపొయిమీదిపాలుపొంగుచుండినందున లేచిపోయెను. కృష్ణునికితృప్తికానందున గోపమువచ్చి ఆపెద్దపెరుగుకుండను పగులగొట్టి వెన్నయుంచినపాత్రకు రంధ్రముచేసి అందుండినవెన్ననంతయుక్రిందజారవిడిచెను. అంతమాత్రమేగాక రోటిమీద కూర్చుండి పిల్లులకు వెన్న పెట్ట నారంభించెను. యశోద తుంటరియగు కృష్ణుని బెత్తము జూపి భయపెట్టగా నతడు పారిపోవ నారంభించెను. కామక్రోధాదుల నణచి తపమాచరించియుండు సనకాదియోగులును వసిష్ఠాదిమునులును పరమాత్ముని పట్టజాలకుండగా నట్టిపరమాత్ముని పట్టవలచెనే యశోద యెంతవెర్రిదని శుకుడనెను. కృష్ణమూర్తి యశోద తన్నువెంబడించుటగని తాను వెన్న తినినది తెలియకుండవలయునని యెంచి నాలుకతో పెదవిని నాకికొనుచు, నమస్కరించుచు, తప్పుచేయను చేయననుచు పరుగెత్త నారంభించెను. కర్మయోగజ్ఞానయోగాదులు చేసి మోక్షమునకు పోవువారికిని యీసుఖము అనందము ఉండదని దేవాదులనిరి. పిమ్మట యశోద తనయునిబట్టి రోటికి దారముతోకట్టపోగా రెండు జానలుదారము తగ్గెను. ఆమె ఒకటివెనుక నొకటిగ ననేకదారములను తెప్పించి కట్టిచూచెనుగాని తుదకు రెండుజానలు చాలకయే పోవుచుండెను. కృష్ణు డామెకష్టముచూచి తనకు స్వల్పకైంకర్యము సేయువారలే సుఖపడుచుండ పాలిచ్చి కాపాడుతల్లి యిట్టిశ్రమపడరాదని యెంచగా చాలకుండిన దారము రెండుజాన లధికమాయెను. యశోద ఒక్కొకదారముగ విప్పుచువచ్చెను గాని రెండుజానలే మిగులుచువచ్చి తుదకు మొదటిదారమే రెండుజాన లధికముగనుండెను. సకలప్రాణిబంధమోచకుడనగు నేను కట్టబడను. భక్తిచేత కట్టబడుదునని తెలుపుటకై స్వామి కట్టబడెను. భక్తియుతులకు స్వామి వశ్యుడను సంగతిని శుకుడీరీతి దెలిపెను. బ్రహ్మాదులు నారదాదులు ధ్యానము చేసి తపముచేయుదురు గాని యశోదయట్లు లిట్టికొట్టినవారు లేరు. లక్ష్మీదేవియు స్వామికి అణిగియె యుండును. పిమ్మట యశోద కృష్ణుని రోటగట్టి యిక నిన్ను విప్పను. నేటితో నీవుప్పటేనము అణచితినిఅని చెప్పిపోయెను. శ్రీబాలకృష్ణుడు దారముతో రోటిని మెల్లగ నీడ్చుకొనిపోయి జంటగ నిలిచియుండిన మద్దివృక్షములకు నడుమదూరి రోలు అడ్డముగదొర్లి తనతోడ రానందున గట్టిగ నీడ్వగా వృక్షములు గొప్పధ్వనితోడ క్రిందపడెను. అందుండి తేజస్సులుకల్గి స్వామిని సమీపించి శాపమోచకుడగు స్వామిని ననేకవిధముల స్తోత్రములుచేసి దివ్యరూపులై వృక్షజన్మము కలిగినను స్వామిదర్శనము స్పర్శనము కల్గెనని సంతోషించి తమదారినిబోయిరి. ఈకథకు యమళార్జునభంగము అనగా జోడుగనుండిన మద్దివృక్షశాపమోచనమనియు నలకూబరమణిగ్రీవశాపమోచనమనియు పేరు. స్వామి యిట్లు దుష్టశిక్షణ శిష్టపరిపాలన సేయును.

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

వ త్సా ప హా ర ము

భగవంతుడు మత్స్య కూర్మ వరాహ నృసింహ వామన రామ పరశురామాద్యవతారము లెత్తుట దుష్టశిక్షణము శిష్టపాలనము సేయుటకే కద. దుష్టులను శిక్షించుటకు సాధ్యులైయుండిన కార్యముకానేరదు. అందుచేతనే భగవంతుడు ప్రతి యవతారమునందును తన ఘనతను కొంత తెలుపుచునే యవతరించును. దానిచేత జనుల కాతనియందు భయముసహా కలుగుచుండును. ఈ కారణముచేతనే భగవంతుడు కృష్ణావతారమెత్తి తనవారు తిట్టినను కొట్టినను సహించియుండి తన సౌలభ్యమును వెల్లడించెను. గీతోపదేశమునేసి యాచార్యుడై యున్నాడు. సౌలభ్యుడై సర్వజనసమాశ్రయుడై నందగోపకుమారుడై యున్నాడు. ఇట్టివాని నెల్లరును నిర్భయముగ శరణుపొందనగును. కృష్ణునికి రక్కసులవలన నేదైన నపాయము సంభవింపబోయినపుడు అతడు సకల చరాచరప్రపంచమును గాపాడువాడని యెఱుగక నందాదులు తమబిడ్డను భగవంతుడు కాపాడెనని చెప్పుచు బ్రాహ్మణభోజనములు జపహోమములు మొదలగు ఆయుర్వృద్ధి, దురితపరిహారకములగు క్రియలు చేయుచుందురు. బిడ్డలు లేరని యనుభవించు దుఃఖముకంటెను నిత్యము వేయు ఆపదలతో గూడిన బిడ్డను కలిగి చూచుచుండుట దుఃఖతరమని వారు భావించిరి. నందయశోదాది సకలప్రాణులును దివ్యమంగళవిగ్రహుడగు కృష్ణునికి వచ్చు ఆపదలవలచి దుఃఖించి తాముండు గోకులమువిడిచి బృందావనమునకు బోవదలచిరి. నందుడు మొదలగు గోపకులు తమ గోధనముల (ఆవుల) గోరసముల (పాలు పెరుగు మొదలగువాని)తోడను సస్త్రీబాలవృద్ధ కుటుంబ పరివారముగ బృందావనముచేరి అందు తమకు నెలవులేర్పరచుకొని స్వస్థులైయుండిరి. బృందావన స్థలమునందుసహా కొందరు దుష్టుల శిక్షింపదలచి భగవంతుడు వారికట్లుతోచించి కార్యము జరిపించి అందు తానొక్క వత్సబాలుడై (దూడల మేపువాడై) తోడిబాలురతోడ దూడల మేపుచుండెను. పుట్టిననాటనుండియు పూతనాది రక్కసులను జంపుచుండుటచేత కంసుడు కృష్ణుడే తనమృత్యువని దృఢముగ నమ్మియుండెను. అందుచేత కంసు డొక్క రక్కసుని బంపగా వాడు వత్సరూపుడైవచ్చి యితరవత్సములతోడ మేయుచు కృష్ణునిజంపు సమయమును వేచియుండెను. భగవద్గీత 4 అధ్యా॥ 8 శ్లోకమట్లు అవతరించినవాడుగాన స్వామి మాయావత్సమును సమీపించి దాని వెనుకటికాళ్ళను తోకతోడ బట్టుకొని గిరగిర త్రిప్పి నేలగ చెట్టుకు కొట్టగా నాచెట్టు కదలి కాయలురాలెను దానితోడ కపటమైన దూడయును పడెను. గోపబాలుర యిదేమి యన్యాయమని భయపడగా శ్రీకృష్ణమూర్తి బాలురారా నేను దుష్కార్యము చేసితినని యెంచవలదు. మీదూడలను ఎన్నుకొనుడు. వీడు మోసముగ వచ్చిన రాక్షసుడుగాని నిజమైన దూడకాదు అని సమాధానపఱచి వత్స

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation, Kolkata. Digitization: eGangotri.

సురసంహార మొనర్చెను. మరియొకనాడు కృష్ణస్వామి బాలురతోడ సంచరించుచుండగా నొక రాక్షసుడు కొంగరూపముతో వచ్చి స్వామిని సమీపించి నోరు తెరచి యతని మ్రింగెను. కృష్ణుడు దానినోట ప్రవేశించి తన తేజస్సును జూపగా గొంతుకాలి ఉమ్మివేసెను. అతడు దానినోట ప్రవేశింపగనే తోడిబాలుర అయ్యో కృష్ణుడు మ్రింగబడెను. మనలనింక గాపాడువారెవరు అని పెద్దగొంతుతో నేడ్చిరి. ఆబకాసురుని నోరు పెద్దదైయుండినది గాన కృష్ణుడొక మహాద్వారములోవలె లోపలపోయి వెలుపలవచ్చెను. బకాసురుడు శ్రీకృష్ణుని మ్రింగజాలక ముక్కుతో పొడిచిచంపుటకు నిశ్చయించి సమీపించగా నతడు దానినోటినిబట్టుకొని బిడ్డలు గడ్డిపోచనుచీల్చునట్లు చీల్చివేసెను. జగత్పతియగు బ్రహ్మకును తండ్రియైనవాడు గోపాలసూనుడై సాత్వికులను గాపాడవచ్చెను. కాన కంససఖుని జంపెను. పైన దేవతలును క్రిందగోపబాలురను జూచుచుండగ నీకార్యము ననాయాసముగ జేసెను. దేవతల సంతోషమునకై యిట్టికార్యము చేసెను. గోపబాలుర కృష్ణుడుగావించిన ఘనకార్యమునకై యతని ననేకవిధముల గొనియాడి యానందభరితులైరి. గోపబాలురు తాము దూడలను మేపుటకై పోవునపుడు తమతోడ చద్దులెత్తుకొని పోవువాడుక. ఒకయుట్టిమీద కొందరి అన్నముంచినపాత్రలను వరుసగనుంచి ఒక్కొకదిన మొక్కొకడు తీసికొనిపోవు వాడుక. ఒకనాడు గోపబాలుర ఒకస్థలము శుద్ధిచేసి వారిచద్దులను అచటనుంచి అందొకబాలునికావలియుంచి తామెల్ల దూడలమేపుచు ఆటలాడుచుండిరి. అపుడు పాపియగు అఘాసురుడను రక్కసుడు కొండపాము రూపముతోవచ్చి దారికడ్డముగ నోరు తెరచుకొని పడుండియుండెను. తెరచియుండిన వాని క్రిందిపెదవి భూమికిని పైపెదవి ఆకాశమునకును వ్యాపించియుండెను. గోపబాలుర వత్సములతోడ వాని ముఖద్వారమున ప్రవేశించిరి. కాని,వాడు కృష్ణుడు ప్రవేశించువరకును వేచియుండి, వాని సంహరించుటకై స్వామి లోపల ప్రవేశింపగనే తననోరు మూసికొనెను. కృష్ణుడు వానినోట ప్రవేశించి యందు త్రివిక్రమావతారము నెత్తి వానినోట నిండగా శ్వాసములాడక వానికడుపులోని వాయువు అందెనిండి శిరసును ఛేదించగా అందుండి ప్రాణములు పోయెను. స్వామి యిట్లు వాని సంహరించి వానిగర్భమున ప్రవేశించి చూచునప్పటికి అందుండిన గోపబాలుర వత్సములతోడ భస్మమైయుండిరి. శ్రీకృష్ణభగవాను డపుడు తనమనుష్య భావమును వదలి పరత్వమును దలచి యాదృష్టితో వారలను జూడగా నెల్లవారును సజీవులై బయటికి వచ్చిరి. బ్రహ్మాదులపుడు శ్రీకృష్ణుని స్తోత్రములుచేసిరి. వీరంచరు రెండుగంటలకాలము నడచి మధ్యాహ్నమునకు యమునచేరి శ్రీకృష్ణుని మధ్యనుంచుకొని యతని జుట్టి కూర్చుండి చద్దులారగింపసాగిరి. వారు ఊరుగాయలు అన్నముల నొకరిది మరియొకరు మార్చుకొనుచు యమునలో మేయుచుండిన దూడలను జూచుచు భుజించుచుండిరి. తమయన్నమును

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

స్వామికిచ్చి స్వానుదితాము భుజించిన బాలురభాగ్యమే భాగ్యమని కవి యనిరి. నడుమునకు వస్త్రముకట్టుకొని యావస్త్రమునకును నడుమునకును మధ్య వేణును దోపుకొని, దూడల తోలుటకొరకు చంకలో బెత్తమును, దుష్టమృగముల దోలుటకు మరియొక చంకలో కొమ్మునుంచుకొని యెడమచేత చల్దిముద్ద నుంచుకొని వేళ్ళమధ్యమున నూరుగాయల నుంచుకొని బాలురకందరికిని ప్రీతిసేయుటకై వారిమధ్య గూర్చుండి పరిహాసములతో భుజించెను. ఈసంగతి చెప్పుచు వినుచున్నాము. ఇదియే మనభాగ్యము. బ్రహ్మాదులె సాక్షాత్తుగ చూచి ఆనందించిరి భగవద్గీత 9 అధ్యా॥ 24 శ్లో॥ 5 అధ్యా॥ 29 శ్లో॥ వలె సర్వయజ్ఞభోక్త యగువాడు బాలక్రీడలకై యట్లాచరించెను అని యిట్లు కృష్ణుడు చల్దిగుడిచిన విధమును శుకుడు వర్ణించెను. ఈయర్థముగల శ్లోకమును నిత్యము పారాయణము చేసినయెడల శ్రీకృష్ణునితోడ మనమును విందు గుడిచినటు లగును.

శ్లో॥ బిభ్రద్వేణుం జఠరపటయో శ్శృంగవేత్రే చ కక్షే।
వామే పాణౌ మసృణకబళం తత్ఫలాన్యంగుళీషు।
తిష్ఠన్మధ్యే స్వపరిసుహృదో హాసయన్నర్మభి స్స్వైః।
స్స్వర్గే లోకే మిషతి బుభుజే యజ్ఞభు గ్బాలకేళిః॥

గోపబాలురతోడ వేడుక లనుభవింపుచుండి యమునప్రక్క చూచునప్పటికి దూడలన్నియు మాయమైయుండెను. బాలురందరు కృష్ణా యిదివరకు వచ్చిన కష్టములు కష్టములుకావు. దూడలులేకనే యింటికి పోతిమేని మాతలిదండ్రులు మమ్ము శిక్షింతురు. నీ విప్పుడుమాత్రము కాపాడుము. మే మికముందు జాగరూకులమై యుందుము అని వేడుకొని యేడ్చిరి. కృష్ణమూర్తి, బాలులారా! మీరు నిర్భయముగ భుజింపుడు. నేను మీ దూడలను వెదకి తెచ్చెదనని యోదార్చి వాటిని వెదకబోయెను. శ్రీకృష్ణమూర్తి వత్సములను నానాదిశలందు వెదకిచూచి యెందునుగానక బాలురను విడిచిపోయిన స్థలమునకుబోయి యందు బాలురుసహా కానకుండుట గని యోజించి యిది తన పెద్దకుమారుని (బ్రహ్మయొక్క) కార్యమని తెలిసి వానిని యాచింపదగదనియు, వత్సములకు బాలురకు ఆహారము వేళవేళకు బెట్టుటచేత శ్రమకలిగి వాని (బ్రహ్మయొక్క) గర్వ మడచవలసినదేయనియు నెంచి బ్రహ్మ తన్ను ప్రార్థించి సమర్పించునంతవరకు తానే బాలురగను వత్సములుగను అగుటకు సంకల్పించి అట్లై వారువారు మాబాలుడుకాడు మాదూడకాదు అని సందేహింపకుండునట్లు అనేకరూపములెత్తి తానే తోలుకొనిపోయి వారి వారి స్థలములుచేరెను. శుకు డిట్లనెను. శ్రీకృష్ణమూర్తి బాలుర వత్సముల రూపమెత్తి వారి ఆకారము లెట్లుండెనో, దేహమందలి అవయవము లెట్లుండెనో, వస్త్రాభరణము లెట్లుండెనో, స్వభావము పేరు వయసుయెట్లుండెనో అట్లేయుండి సర్వంవిష్ణుమయమ్మను వాక్యమును వ్యక్తపరచెను. అంతమాత్రమేకాక అన్ని యావులపాలను ద్రావి,

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

అందరి గృహములందు భుజించెను. అట్లె మరల వత్సములమేపుచు వత్సరకాలము గడపి తనకొడుకగు బ్రహ్మదేవుని శ్రమమును దలచి తన అనేక రూపములను ఒక్కరూపముగ మార్చునట్లు నిశ్చయించి తనయట్టి బిడ్డగోవులకును గోపకులకును ముందు లభింపనందుచేత యిపుడే తిన్న ముద్దాడనిమ్మని తలచి సంకల్పించగా గుట్టలమీద ఆవులమేపుచుండిన గోపకులందరు త్వరితముగ వచ్చి తమతమ బాలుర ముద్దులు పెట్టుకొనిరి. గోగణములు తమదూడలందు ఆశతో తోకలెత్తి గొల్లవారిని త్రోసికొని దూడలనద్దచేరను. ఎన్నడు జరుగని యీ వేడుకను జూచి బలరాముడు ఆశ్చర్యపడి యిది భగవన్మాయయని తలచి దీనిని జూడనోరెను. ఇది దేవాసురుల మాయకాదు. భగవన్మాయయేను. ఏలన, నేనాదిశేషుడనయ్యును నాకీమాయ తెలియకున్నది. ప్రస్తుతమున బుట్టియున్న బిడ్డల, దూడలయం దుండు ప్రీతి పెరిగిన బిడ్డల దూడలయందెట్లు యీ గోపకులకు గోగణములకు గల్గె ఈ గోపబాలురు కృష్ణుడు నాయందు జూపు ప్రీతిని జూపుచున్నారు. వీరియందును నాకును కృష్ణునియందువలె ప్రీతి కలుగుచున్నది. ఇది మహాద్భుతము. కాభర్తయగు వాని మాయగాని యితరముకాను అని బలరాముడు నిశ్చయించెను. కృష్ణుడపుడు సర్వమును మాయముచేయగా బలరాము డాశ్చర్యపడెను. బ్రహ్మదేవుడు కృష్ణభగవానుడుండు స్థలమునకువచ్చి తానపహరించిన వానివలెనే యుండు వత్సములను గోపబాలురను జూచి యితడెట్లు యిన్నిప్రాణుల సంపాదించెనని యోజించి ఆశ్చర్యపడెను. అట్లు చూచుచుండగనే అన్నియును భగవన్మూర్తులుగ నగుపడెను. ఘనశ్యాముడు, పీతాంబరధరుడు, చతుర్భుజుడు, శంఖచక్రగదాఖడ్గశార్ఙ్గపాణియు, కిరీటకుండలధారియునగు స్వామినిజూచి బ్రహ్మదేవుడు మిగుల భయపడెను. బ్రహ్మదేవుడు పూర్వక్షణమున గోపబాలురు వత్సములుగను, ఉత్తరక్షణమున భగవన్మూర్తులుగనుచూచి నేను పెద్దవాడనయ్యును భగవద్విషయమున నపచారపడితినని చింతించి నాగర్వమడచుటకె భగవంతు డిటుల చేసెనని తలచి జగత్కర్తనని నేను గర్వపడితినిగాని యితడు నాకును కర్తయని యెన్నలేనైతినని మూర్ఛనొందెను. పెద్దలయెడ నపరాధపడరాదు. పడిరేని వారిగతి యిట్లెయగును అని కవి తెల్పిరి. బ్రహ్మదేవుడు వచ్చునపుడు గోపబాలురు వత్సములను జూచి మూర్ఛపడునపుడు భగవన్మూర్తులను జూచి మరల కన్ను తెరచునప్పటికి మునుపు తాను బాలురను వత్సములతోడ నపహరించినపుడు వారికై వెదకుచుండిన ఒకే కృష్ణునిగ జూచెను. శుకుడిట్లనెను జ్ఞానానందాత్మకమగు సాక్షాత్పరబ్రహ్మ అసదృశుడు అగువాడు వత్సములను బాలురను వెదకెను. ఇట్టివాని బ్రహ్మచూచి కృష్ణాయని పిలువజాలక మనసు నుద్దేశించి ఓమనసా! కృష్ణుడని బాలుడని గోపాలుడని నందకుమారుడని యశోదబాలుడని తలపకుము. పరబ్రహ్మమని తలంపుము. ముక్తులతోడ నుండిన పరబ్రహ్మము గోపకులతోడ నాడుచున్నాడు అని బ్రహ్మ మానసబోధ చేసికొనెను. బ్రహ్మ

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation, Kolkata. Digitization: eGangotri.

పడియుండునపుడు కృష్ణునిజూచి పరబ్రహ్మమని యెంచి లేచి కన్నులదుడుచుకొని భగవద్గీత 11అధ్యా॥ 15శ్లో॥ అట్లు భయపడి శిరసానమస్కరించి స్తోత్రముచేసెను. ఇంద్రనీలమాణిక్యాగ్రహము (తత్కాలమున జలము నాకర్షించిన మేఘములట్లు వెల్గువాడు) మెఱుపుతో సమమయిన పీతాంబరధారి, గుంజావతంసము(గురిగింజల ఆభరణము), నెమలి పింఛముల నలంకరించుకొనినవాడు, వైజయంతి మాలకుబదులుగ నడవిపూవుల ధరించినవాడు, చంకలందు కొమ్ము బెత్తములను నడుమున వేణువు గలిగినవాడు అగు నీయొక్కశోభ అతిశయముగ నున్నది పరబ్రహ్మమగు నీవు నందగోపునికి పుత్రుడవై పుట్టితివి. ఇదె అపూర్వము అని బ్రహ్మదేవుడు సకల ఉపనిషదర్థసారమును దెలుపునట్లు స్తోత్రముచేసెను. మరల మరల నమస్కారములు చేసెను. పిమ్మట కృష్ణమూర్తి బ్రహ్మను జూచి బ్రహ్మా నీవిపు డపచారపడితివి. అయినను సమర్థుడనుగాన నాకేమియుతక్కువలేదు. పోనిమ్ము నీ వపహరించినవారికి క్షేమమా. నీ కేమివరము కావలెనో కోరుముఅని చెప్పెను. బ్రహ్మదేవు డపుడు, స్వామీ! తపమాచరించినవారికి వరము లీయవలయును. నే నట్టివాడనుగాక అపరాధమే చేసియున్నాడనని విన్నవించెను. శ్రీకృష్ణమూర్తి అయిననేమి? నేను నామాయను ఆపితిని. నీవలన నామాహాత్మ్యము వెల్లడియాయెను. పాలువెన్నల పూర్తిగ నారగించితిని. నీవు చేసినది అపరాధమైనను మన్నించితి వరమడుగుమనెను. అపుడు బ్రహ్మ, స్వామీ! త్రిమూర్తులలో నొక్కడనగు నేనే యిట్టికార్య మాచరించితి. నా కీయపచారఫలముగ శునకాది హీనజన్మము కలుగునని యెంచెద. అట్లయిన నగుగాక ఆజన్మమున నీపాదభక్తిమాత్రము కలిగించుము అని యడుగగా, స్వామి బ్రహ్మ నీకోరికప్రకార మగును. నీవాచరించిన కార్యమును నే నపరాధమని యెంచినగదా నీకాగలి పట్టును. నీ కేకొరతయుండదు అని సెలవీయగా బ్రహ్మ మూడుప్రదక్షిణములుచేసి తనమార్గమున బోయెను. అటుపిమ్మట కృష్ణమూర్తి గుహకుపోయి బ్రహ్మచేత బాగుగ కాపాడబడియు కృష్ణదర్శనము లేనికారణమున చిక్కియుండిన బాలురను వత్సములను కలిసికొని తన కరస్పర్శచేత బలము కల్పించెను. ఒక్కసంవత్సరము కృష్ణుని నెడబాసితిమని తెలిసినయెడల గోపబాలుర ప్రాణము లెగిరిపోవునని యెంచి స్వామి వారికి కృష్ణవిశ్లేషము అరక్షణము కలిగినట్లు తోపించెను. పిమ్మట కృష్ణమూర్తి గోపబాలుర వత్సములతోగూడి ఊరుచేరెను. శుకుడిట్టి కృష్ణలీలలు దెలిపి యింకను ననేకకథలు చెప్పెదనని పరీక్షిత్తున కెరిగించెను.

కాళీయమర్దనము

శ్రీకృష్ణమూర్తి మూడునెలల శిశువుగ నుండినపుడు పూతనాసంహారము చేసి, శిశుభావము ననుసరించియే తనకాళ్ళను పైకెత్తి తన్ని శకటాసురుని హతముగావించి, గా

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation, Kolkata. Digitization: eGangotri

లికి గొట్టుకొనిపోయినట్లే పోయి తృణావర్తాసురుని జంపి, తల్లిచేత రోటగట్టబడి యమ
ళార్జునభంగము గావించెను. పిమ్మట బృందావనమున వత్సబాలుడై తోడిబాలురతోడ వ
త్సములమేపుచు నాటల సందర్భముననే వత్సాసుర,బకాసుర,అఘాసుర,సంహారములొనా
ర్చెను. ఇవియున కార్యములేయైనను శ్రీకృష్ణునిపరాక్రమమును బాగవిశదపరచలేదు. శ్రీకృష్ణమూ
ర్తితన్ను వంచింపవచ్చిన బ్రహ్మదేవునిగర్వమునణచిననసామర్థ్యమునుపూర్ణముగజూపెను ఇట్లె
శ్రీకృష్ణమూర్తి పెరుగను పెరుగను తన సామర్థ్యమును జూప నారంభించెను. పిమ్మటవ
త్సబాలుడుగ నుండిన శ్రీకృష్ణమూర్తి గోపాలుడాయెను. అన్నయగు బలరామునితోడ
ను, సమానవయస్కులగు గోపబాలురతోడను కలిసి నిత్యమును గోవులను మేపుటకు బో
వుచుండిన స్వామి యమునాతీరమున దొక్క కార్యము సేయదలచి, బలరాము డందుల
కియ్యకొనడని యెంచి అన్న నిదురించుసమయము చూచి కొందరు బాలురతోడ నావు
ల మేపుకొనుచు యమునాతీరమున కాళీయుడను క్రూరసర్పము వసించుస్థలమునకు బో
యెను. బలరాముడు నిదురలేచి తమ్ముని గానక అతడెచ్చటి కరిగెనని గోపబాలుర నడిగి
అతడొక్క క్రొత్తమార్గమున బోయెనని వారు తెలుప నామార్గ మెద్దియైయుండునని
యోజించియు నూహింప జాలకుండెను. కృష్ణుడు పోయినది యమునయం దొకభాగ
మెయైనను దాని నెల్లవారును పరిత్యజించి యుండిరి. అందొక్క చెట్టుతీగలైనను మొ
లువవు. ఆప్రదేశమున దాకాశమార్గమున బోవు పక్షులైనను భస్మమై పడిపోవును ఇన్నిటి
కిని కారణ మాజలమున వసించు నూరుశిరసులుగల కాళీయుని విషజ్వాలలేను. ఇట్టి దు
ష్టనిగ్రహము గావించుటకు గోరియె శ్రీకృష్ణమూర్తి యాస్థలమునకు బోయెను గ్రీష్మ
కాల మగుటచేత గోవులును గోపబాలురును దప్పిగొని నదిలోదిగి నీరుద్రావి హతుల
యిరి. స్వామి యొక్కడే నిలిచెను. పరీక్షిత్తా ఆనాడప్పుడచట నాజలముంద్రావి వార
ట్లు చావవలయునని భగవత్సంకల్పము అని శుకుడనెను. ఆవిషజలమును పానముచేసినతో
డనే క్షణమైన నాలస్యములేక మృతులైన గోవులను గోపబాలురను జూచి యిందరు మృ
తులైరికదా యని స్వామి చింతించెను అతడట్లు దుఃఖింపతగునా యనిన కరుణానిధిగా
న నట్లు దుఃఖించెను అట్టితావుల కేలపోవలయుననిన శిష్టపరిపాలనము చేయవలసియుండు
టచేత భగవద్గీత 4 అధ్యా॥ 8 శ్లో॥వలె కరుణానిధిగాన అతడు సత్పతి అనగా సత్పుల
కు పతి అసత్కాలుడు = అసత్తులకు యముడు. మనుష్యలీలల ననుసరించి దుఃఖించె
ను ఇట్లు కొంత దుఃఖించి తన నిజస్వరూపమును జూప నారంభించి నదియొడ్డున వరు
సగ పడియుండినవారిని జూచుచు పేరులబెట్టి పిలుచుచుపోగా గోపబాలురు కృష్ణాయ
నిపిలచుచు గోవులతోడ లేచిరి. ఇట్లు వారు లేచుటకు కారణము భగవంతుని కరుణా
ర్ద్రదృష్టియే. మృతులైనవారిని బ్రతికించుట సాధ్యమా యనిన భగవంతుడుకదా భగ
వంతుడైన నేమి యట్లు జరుగునాయనిన శ్రీరామావతారమున సహా ఆట్లే చేసెను. శ్రీ

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation, Kolkata. Digitization: eGangotri.

రాముడైనప్పుడు మృతులైన వానరులజూచి యిందరు చచ్చిరేయని వారిని వరుసగ జూచునప్పటికి వారందరును బ్రతుకుచునచ్చిరి. భగవంతుని యమృత దృష్టిచేతనే వారట్లు లేచుచుండిరి ఇందాశ్చర్య మేమున్నది. ఇపుడు సహా ఆట్లె తనకటాక్ష వీక్షణముచేత నందరిని లేపెను. గోవులును గోపబాలురును త్రావిన విషజలము అమృతముకాగా నారదప్పితీరి స్వస్థులైయుండిరి. తాముచచ్చి బ్రతికిన సంగతిని వారెరుగరు యోగీశ్వరుడగుటచేత శ్రీకృష్ణుడీకార్యముచేసెనని శుకుడనెను. యోగీశ్వరుడనగా సర్వోపాయములను వరిశుద్ధ సామదానభేద దండోపాయముల నెరిగినవాడు. సామోపాయముచేత (మంచిమాటలాడి) బలిని మోసపుచ్చి త్రైలోక్యము లపహరించెను దానము ననేకులకు యిచ్చుచున్నాడు. నారదునిబంపి భేదోపాయము చేయుచుండును. ఇంతకును కాకుండిన దండోపాయము నుపయోగించును. ఇట్టిగుణముల నుపయోగించి దుష్టశిక్షణమును శిష్టపరిపాలనమును చేయును. భగవద్గీత 11అధ్యా 9 శ్లోకమున యోగీశ్వరుడగు హరి తన యీశ్వరరూపమును జూపెనని చెప్పబడెను. ఆట్టివాడగుటచేతనే భగవద్గీత 1 అధ్యా 47 శ్లోకమున చెప్పినట్లు శరచాపముల నదలి యుద్ధవిముఖుడైన అర్జునుని మనసును త్రిప్పి 18 అధ్యా 73 శ్లో. అట్లు యుద్ధమేకాక నీవేమిచెప్పినను చేసెదను అనునట్లు చేసెను ఇట్లనేక ఘనకార్యములసేయు సమర్థుడుగాన తన్ను నమ్మివచ్చినగోవులను బాలురను బాసిపోవుట తగదనియు, అట్లుచేసిన తనకే యగౌరవమనియు దలచి యమృతవృష్టి గురిపించి వారల బ్రతికించెను. వారు కృష్ణుడు చేయబోవు కార్యమిట్టిదని తెలియలేకుండిరి. ఈవిషసర్పమువలన నెన్నిగోవులు యెందరు బాలురు మహర్షులు చచ్చియుందురు. నేను వచ్చియుండుటను సహా పాటింపక నా బాలురను గోవులను జంపివేసెను ఇట్టివిషసర్పము నవశ్యము నాశమొనరింప వలసినదేను ఆట్లుచేసి పిమ్మట యీ జలముయొక్క విషవేగమును బోగొట్టి అమృతముగచేసి యీజలమును గోవులు త్రాగునట్లు చేయవలయు ననియు, చెట్లుచేమలు మొలవ వలయునని యు అచ్చటికి గోపికాస్త్రీ లెల్లరును రావలయుననియు పరిత్యజింపబడిన అస్థల మెల్లవారికిని నుపయోగముగ నుండవలయు ననియు నెంచి కృష్ణమూర్తి తన యంగవస్త్రము ను నడుమునకు గట్టుకొని ఆకాశపర్యంతము వ్యాపించియుండిన యొక కదంబవృక్షము నెక్కెను ఈ కార్యము చేయవలయునని స్వామికేల పట్టుదల యనగా భగవంతుడు కాన దుష్టశిక్షణ మొనర్చి శిష్టపరిపాలనము సేయవలదా. మంచిమాటలతో చెప్పిన కాళీయుడు పోడనియెంచి దండోపాయమున దరుమవలయునని యెంచెను. చెట్లుచేమలు మొలవని స్థలమునసీవృక్షముమాత్ర మెట్లుండెననగా, గరుడుడు అసురులతో యుద్ధముచేసి అమృతమును దెచ్చునపుడు విశ్రాంతిగోరియీవృక్షముపైన గూర్చుండగా అమృతబిందువు పడెను. అందుచేతనే యీవృక్షము విషమును సహించగలిగెను. ఈసంగతి మహాభారతమ

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation, Kolkata. Digitization: eGangotri

న ఆదిపర్వమున చెప్పబడియున్నది. ఇట్లస్పృతము పడినదనుటకంటెను భక్తుడగు గరుడునికి గూర్చుండుటకు చోటిచ్చి యతని శ్రమపరిహారము చేసినదగుటచేతను, అతని పాదస్పర్శచేతను అస్పృశ్యము వనియుండెనని చెప్పుట శ్లాఘ్యతరమని యొకకొం యనిరి. కృష్ణమూర్తి ఆవృక్షమునెక్కి తన పదాంబుజముల నమ్మిన ఆవులు బాలురు విషముచేత చత్తురనియెంచి తనకృపారసమును వారిపై ప్రసరింపజేసెను. అతని కృపారస మొక యేరుగ పారుచుండెను. కృష్ణునియందలి ప్రీతిచేత గోవులును బాలురును అతని చూచుచుండిరి. శ్రీకృష్ణమూర్తి వినోదార్థముగ నాచెట్టునుండి నీట దూకెను. సర్పవిషజ్వాలలచేత నీటియందు చటచట నగ్నిజ్వాలలు పుట్టగా కృష్ణస్వామి వేడుకతో వాని మ్రింగెను. స్వామి నీటదూకగనే జలము యిటునటు నూరుకోసులదూరము పోయెను. పరీక్షిత్తు యిందున కాశ్చర్యపడగా మూడునెలలలోనే పూతన యను రక్కసిని జంపినవాడుకదా ఆశ్చర్యమేమని శుకు డనెను.

శ్రీకృష్ణమూర్తి నీటదూకి అడుగుభాగమునకు పోయి ఆప్రదేశమును బాగుగ కలుపగా భార్యలతోడ గూడియుండిన కాళీయుడు కోపించి పైకివచ్చి నూరుపడగలను విప్పి కృష్ణుని మ్రింగవచ్చెను. ఆసర్పమును జూచి ఆవులు భయపడి అరచెను. తోకతో గొట్టి ప్రాణులను జంపుశక్తిగల పాము పైకివచ్చుటగని గోపబాలురు మిగుల భీతిజెంది, కృష్ణు డాయాపదను దప్పించుకొని వచ్చునాయని కోరుచు చూచుచుండిరి. కాళీయుడు తన నూరుతలలతో శ్రీకృష్ణుని మ్రింగుటకు యత్నము చేసెనుగాని యతడు దానికి తోడనే చిక్కక కొంతసేపు అలపించి తుదకు దానినోటికి చిక్కెను. బాలురు, కృష్ణా తప్పించుకొని రమ్ము రమ్ము అని గట్టిగ చెప్పిరి. గోవులు కృష్ణునికేదో ఆపద సంభవించెనని యేడ్వనారంభించెను. పాము కరచుటయే ప్రాణాపాయము. అందునను మహాగ్రహముగల పాము కరచుటయనిన చెప్పవలయునా. శ్రీకృష్ణమూర్తి దొరకగనే కాళీయుడు తన నూరుతలలతో నతని పాదాదికేశపర్యంతము కరచి దేహమును బాగుగజుట్టుకొని శ్వాసము ఆడకుండునట్లు చేసెను. కృష్ణు డదృశ్యుడయ్యెనని బాలురు యేడ్చిరి. ఈయాపద యేరీతిగ తప్పునో యని బ్రహ్మాదు లల్లాడిరి. శుకు డిట్లనెను. సుకుమారశరీరుని పాపి కరచెను. నగుచుండువాడును, పీతాంబరధారియు, శ్రీవత్సాంకుడును, సుందరుడును, నీలమేఘశ్యాముడును అగు స్వామిని మర్మస్థానములలో గరచి మరుగుపరచెను. గోపబాలురు కృష్ణుడు వచ్చునను ఆశలేనివారై, ఆసర్పము తమ్ముసహా కరచునను భయముతో బలరాముడుసహా యుండలేదు. ఇచ్చటినుండి పోవుటకు దారి తెలియదు అని నానావిధములుగ చింతించి, కృష్ణా తప్పించుకొని రమ్ము మాకేమియు తోచకున్నది యని పిలచిరి. (నినువినా నామదెందు అను కీర్తనమున కీవిధముగ అర్థము తెలుపబడెను.) నినువినా నామదెందు నిలువదే శ్రీహరిహరి= శ్రీకృష్ణా మా కేమియును తోచక నీయందే

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

మనసు లయించి యున్నది. కనులకు నీసొగసెంతో కన్పిట్టియున్నది గనుక= నిన్నే తలచు
చుండుటచేత నీమువ్వటీరూపమే మాకు స్ఫురించుచున్నది. వచ్చి కనుపడుము. నీదుకథ
లు వీనులందు నిండియున్నది= నీవు మాతో ముచ్చటలాడినదంతయు మా చెవులం దట్లే
నిలచియున్నవి. శ్రీవ నీనామము నోట చెలగియున్నది గనుక=స్వామీ నిన్ను కృష్ణాకృ
ష్ణాయని పిలచిన మాటమాత్రము మానోట ఆడైయున్నది నేను యెచట చూచినను నీ
వైయున్నది= స్వామీ నీయందె కలవరముచేత నిన్నే ధ్యానము సేయుచుండుటచేత నీ
వు ప్రక్కనను యెచ్చటను నిలిచినట్లై తోచుచున్నది భానువంశతిలక నీదు భక్తవశము
పేరు గనుక= రవికులతిలకా. మేము నీభక్తులము కాకున్నను పేరునకైనను నీభక్తులమే
ము. కపటమా మాటలెల్ల కవ్వమైనది= స్వామీ మమ్ము గాపాడెదనని చెప్పియుం
టివే యిపుడిట్లు చేయుచున్నావకటా. తపముయొక్క ఫలము నీవె త్యాగరాజసన్నుత=
నాతో చేరినవారని యెంచి దర్శనమిచ్చుటకు తలపరాదా అని ప్రార్థించిరి శ్రీకృష్ణమూ
ర్తికి వినోదముగ నున్నందున బాలభావము ననుసరించియు, బ్రహ్మాదుల మోసపుచ్చుటకు
అట్లు చేసెగాని సహస్రఫణియగు నాదిశేషునియందు పరుండువానికి శతఫణియగు కా
ళీయు డొక హెచ్చగునా ఇచటస్థితి యిట్లుండగా బృందావనమున వనశకునములు క
లిగెను. నందాదులు కృష్ణమూర్తిని వెదకి అతడు కనుపడకుండుట గని బల
రాముని జూచి కృష్ణుడెక్కడ యని యడిగి అతడును తనకు తెలియద
ని చెప్పగా కృష్ణుని కేదో గొప్ప యాపద గలిగినదని నిశ్చయించి దుఃఖించి,
కృష్ణుడెచ్చట నుండునదియును యెరుగజాలకుండిరి. వృద్ధులగువారు మాకీయాపద వచ్చి
కృష్ణుడు సౌఖ్యముగ నుండరాదా యని విలపించిరి. మాతోడ నాడుకొనువాడు
కానమే ' యని గోపబాలురు దుఃఖించిరి. పిమ్మట నందగోపుడును యశోదయు
పురజనులును బాలురును వృద్ధులును గోపికాస్త్రీలును కృష్ణుడు పోయిన త్రోవ తెలియ
క నానాప్రదేశములు వెదకి తుదకు శంఖము, చక్రము, కల్పవృక్షము, ధ్వజము, తా
మరపువ్వును, అంకుశము, వజ్రాయుధములను దివ్యలాంఛనములతో గూడిన శ్రీకృష్ణు
ని దివ్యచరణముల గుర్తుగ గనుగొని అతని పాదచిహ్నములు కదాయని సంతోషముతో
అచ్చటిధూళిని నెత్తిని చల్లుకొనుచు పాదమె యింత అందముగ నున్నది యిక అతని
సౌందర్యమేమని చెప్పగలము, ఇట్టి సుందరమూర్తికిట్టి యాపద తటస్థించెగాయని దుః
ఖించుచు పోయి ఆస్థలముచేరి కృష్ణుడెచ్చట నున్నాడనుచు బాలురను సమీపించిరి.
బాలురు కృష్ణుని కరచి అతని జుట్టుకొని తాటిచెట్టువలె నిలిచియుండిన పామును నం
దాదులకు జూపిరి. అపుడు వారందరు యేడ్చి యిట్టివాని విడిచిపోవుట తగదని యెంచి
యమునలో బడుటకు నిశ్చయించి ఒండొరులను బట్టుకొని (అధికదుఃఖ మగుటచేత న
ట్లుపట్టుకొని) నీటియందు దిగి తమ గొంతువరకు పోగా బలరాముడు వారిని నివారించి

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation, Kolkata. Digitization: eGangotri.

అఘాసురుని నోటినుండి బయట వచ్చినవాని కిదియొక ఘనకార్యము కాదు. కడకు జరుగబోవునది చూడుడు. ఆకృష్ణుని కేదేని యాపద తటస్థించిన నాతోడ కలసిరేయే యానీటపడుదు అని చెప్పగా నందరును నీటమునుగుటమాని, కృష్ణా! బలరామునిమాట నిజమాయెనేని నీవు బయటవచ్చి నీముఖము చూపుము అని ప్రార్థింపగనే భక్తులమాటలు విని శ్రీకృష్ణమూర్తి తన శరీరమును కొంత పెద్దది చేయగా సర్పమునకు శ్రమకలిగి చుట్లు విప్పెను. శ్రీకృష్ణుడు తనశరీరమును పెంచను పెంచను పాము తనచుట్లను విప్పుచువచ్చి తుద కన్నిచుట్లను విప్పివేసెను. ఈకథను వినునపుడే మనకింత యానందమగుచుండ ప్రత్యక్షముగ జూచుచుండిన బ్రహ్మాదుల కెంతయానందము కలిగియుండవలయు. పిమ్మట కృష్ణమూర్తి కాళీయుని తోకను తనయెడమచేత బట్టుకొనగా పాము శిరోభారముచేత శిరసుల నాడించెను. అపుడు దానిని తలలెత్తనీయక శిరసులందు కాలుంచెను. అది ఒక్కొకతల నెత్తునపుడు ఆయాతలమీద తనకాలునుంచుచు పోయెను. ఇట్లె నూరుశిరసులందును శ్రీకృష్ణమూర్తి నృత్యముచేసెను. వంగనిశిరసులం దతడు తన కాలుంచునపుడు దాని శిరస్సులందుండిన రత్నస్పర్శచేత నది యొకఅందముగా నుండెను. అతడట్లుచేసినది యొక నృత్యముగ దోచె.

సీ॥ ఘనయమునానదీకల్లోలఘోషంబు సరసమృదంగ ఘోషంబుగాఁగ ।
సాధుబృందావనచరచంచరీకగానంబు గాయకానుగానంబుగాఁగ ।
కలహంససారసకమనీయమంజు శబ్దంబులు తాళశబ్దములుగాఁగ ।
దివినుండి వీక్షించు దివిజగంధర్వాది జనులు సభాసీనజనులుగాఁగ ॥

తే॥ పద్మరాగాది రత్నపరిభాసమాన ।
మహితకాళీయఫణిఫణామండపమున ।
నళినలోచనవిఖ్యాతినర్తకుండు ।
నిత్యనైపుణ్యమునఁ జేర్చి నృత్యమాడె॥

అపుడాసర్పముయొక్క నాసికామూలమునుండి రక్తము ప్రవహించెను. ఈ ఘోరబాధను చూడలేక నాగపత్నులు శ్రీకృష్ణుని సమీపించి యుక్తియుక్తముగ నిట్లనిరి. కృష్ణా యితడు మహాపాపి. ఆనేకులను జంపెను. ఇతని నింకను అనుగ్రహింపుము. నీవిందుకే కద అవతరించితివి. ఇట్లు శిక్షించియే యితనికి బుద్ధిగరపవలయును. అందుచేత నిది శిక్ష కాదు. ఇందుచేత నితనికి బుద్ధికలుగును. ఇట్టి పాపి బాగుగ శిక్షింపబడిన చూడవలయుననియె యుంటిమి. ఇపు డీతడు తమపాదధూళి స్పర్శచేత శుద్ధుడాయెను. కాన నితనియందు మాకిపుడు భక్తికలిగెను. ఇతడు సర్వదా పరహింసచేయుచుండెను. ఇట్టివాని శిరస్సులందు నృత్యముచేయుచున్నావు. ఇతనిపుణ్య మిట్టిదని యిపుడె తెలిసెను. కాన నితని బాగుగ శిక్షింపుడన, కృష్ణమూర్తి నాగపత్నుల

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

మాటలకు సంతోషించి, వరమేదియైన నడుగుడనన, వారు మాంగల్యభిక్ష మడిగిరి. స్వామి అట్లే కరుణించి పామును ఒడిచి వీని మీకొరకు విడిచితి ననెను. ఈదృష్టాంతమువలన భర్త పాపియైనను భార్య యోగ్యురాలయ్యేనేని సర్వశ్రేయములు కలుగునని తెలియుచున్నది. కృష్ణమూర్తి కాళీయునికి యమున విడిచి సముద్రమున రమణక మనుద్వీపమునకు పొమ్మనియాజ్ఞాపించెను. మున్నా ద్వీపమున ననేకసర్పములువసించుచుండుటగనిగరుడుడు ఒక్కొకసర్పమును భుజించుచుండెను. అందుచేత నాసర్పములు పర్వతిథులలో మాత్రము గరుడునికి బలియిచ్చుచుండెను. కాని కాళీయుడు మాత్రము తాను గరుడుని కాహారమగుటకు యిష్టపడకపోగా గరుడుడు తన్నెను. అపుడే యీసర్పము పారివచ్చి యీమడుగు చేరెను. ఈప్రాంతమున తపమాచరించుచుండిన సౌభరిమహర్షి తనయెదుట మత్స్యముల బట్టుచుండిన గరుడుని నీవిచ్చటికి వచ్చిన కాలిపోదువని శపించియుండెను. అందుచేత గరుడుడు అచటికి రాకుండెను. సర్ప మీసంగతి తెలిసి యిచ్చట వచ్చిచేరెను. స్వామి మనల పూర్వస్థలమునకు బొమ్మనగా సర్పము భయపడెను. స్వామి, అపుడు కాళీయా: భయపడకుము. నీశిరస్సునందు గల నాపాదచిహ్నమును జూచి గరుడుడు నీకు నమస్కరించి పోవును అనిచెప్పి పామునుబంపెను. ఇపుడు నాగుపాముతలలోగల గురుతు స్వామి పాదచిహ్నమే. చిన్నవాడు గట్టివాడే అనియు, భగవదనుగ్రహమనియు నందాదులు తలచిరి. శ్రీకృష్ణు డావిషజలమున బడి పొర్లగా నాతని యంగస్పర్శచేత నాజల మమృతజలమాయెను. నాటినుండియు గోవులు బాలుర ఋషులు యెల్లవారును నీజలమును నుపయోగించుచు అచ్చట వసించుచుండిరి. ఈకథను చెప్పినను పారాయణముచేసినను వినినను సర్పదర్శనమే కాదు. అట్లయినను విషబాధ కలుగదు.

రాసక్రీడ

వత్సాపహారమునకును కాళీయమర్దనమునకును నడుమ ధేనుకాసురసంహారమని అద్వైతులకును విశిష్టాద్వైతులకును, కృష్ణుడు కాళీయమర్దనముచేసి, అగ్నిని మ్రింగినపిమ్మట, ధేనుకాసుర ప్రలంబాసురులను బలభద్రుడు చంపెనని ద్వైతులకును పాఠము. వత్సాపహారమను కథ ద్వైతులకు లేదు.

బ్రహ్మ వత్సములతోడ గోపబాలురను శ్రీకృష్ణమూర్తికి సమర్పించిపోగనే, యతడు తోడిబాలురతోడ తాటివనమునకు బోయెను. బాలురు తాటిపండ్లను తినగోరగా చెట్టు నాడించి పండ్లనురాల్చి వారియభీష్టము దీర్చెను. బలరాముడు పండ్లకై తాటిచెట్టు నాడించినతోడనే ధేనుకాసురుడు గార్దభరూపముతో వచ్చెను. బలరాముడు వాని రెండుకాళ్ళనెత్తి గిరగిరత్రిప్పి చెట్టుమీద బడవేసెను. అచటనుండిన యితర రక్కసులను కృష్ణమూర్తి యంతమొందించెను. ప్రలంబాసుర ధేనుకాసురులను బలభద్రుడె చం

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

పెను. కాళీయమర్దనము కాగనే ప్రొద్దుగ్రుంకినందున నెల్లవారును అచ్చోటనే నిలిచిరి. అపుడు వృక్షములనన్నింటిని భస్మముసేయుచు కార్చిచ్చు వచ్చుట గని యెల్లవారును కృష్ణునిసామర్థ్య మెరిగియుండుటచేత నతని నె కాపుమని వేడుకొనిరి. పెద్దలెల్లగును నతని నాలింగనము చేసికొని కాపాడుమనిరి. చిన్నవారలెల్ల రతనికి నమస్కరించి ప్రార్థించిరి. శ్రీకృష్ణుడు వారికభయప్రదానముచేసి తొలగుడని చెప్పి నోరు తెరచి దానిన్మ్రింగెను. శుకు డిట్లనెను. స్వజనమును తాను కాపాడునట్లు నిర్ధారించియుండెనుగాననిదిపరక తనచేతనె కాపాడబడుచుండువారిని భవిష్యత్కాలమునసహా కాపాడవలయుననియెంచి అట్లు చేసెను. బ్రహ్మకును తండ్రియగుటచేత బాలుడగువా డిట్టికార్యము చేయగలిగెనా యని సంశయింపబనిలేదు. సర్వదహనుడగు అగ్నిని మ్రింగెగదాయని బ్రహ్మాదులాశ్చర్యపడిరి ఒకకవి యిటులనిరి. బ్రహ్మాదులెల్లరును స్తోత్రంబులు సేసిరికాని నేనట్లు చేయను ఇది యితరరక్కసుల జంపినంతటి ఘనకార్యముకాదు. అగ్ని భగవంతునిముఖమున బుట్టెను. కార్యార్థమై బయటవచ్చి మరల తనస్థలముచేరెను. ఇందాశ్చర్యమేమి పురుషసూక్తప్రతిపాద్యుడైన పరబ్రహ్మ విషయమం దాశ్చర్య మేమున్నదనిరి. అగ్నిచల్లారుటను నెల్లవారును జూచి సంతోషించి తమనెలవులు చేరిరి. పిమ్మట నొకనాడు ఆటలందు ప్రలంబాసురుని బలభద్రుడు చంపెను. పిమ్మట వచ్చిన కార్చిచ్చును శ్రీకృష్ణుడడచెను. శరత్కాలమునం దొక్కనాడు మేఘశ్యాముడగు స్వామి వనప్రదేశమున కేగి వేణుగానము సేయగా కృష్ణునే ధ్యానించుచుండిన గోపికలు కృష్ణుని బాలలీలను వర్ణింపనారంభించి కృష్ణమయులైరి. కృష్ణమూర్తిసేయు వేణుగానమునువిని మెచ్చుకొని అంతటితో తృప్తిపొందక యిట్టివానియంగసంగము కలిగినకదా జన్మసాఫల్యమని తలచిరి. వారిలో నొకతె, అమ్మలారా! ఆకృష్ణుని చర్యలనుజూడ నతడొక మహాత్ముడై యుండునని తోచెడిని. అదియునుంగాక నితడు రాజకుమారుడై యున్నాడు. కాన నిట్టివాని భర్తగబడయ వలయుననినచో పార్వతిని పూజించి యటుపిమ్మట నాభాగ్యముబడయవలయు. (సీతారుక్మిణులును, రామకృష్ణులకై పార్వతిని పూజించిరి) అని చెప్పుకొని హేమంతరుతువునందలి మొదటిమాసమున గోపికలెల్లరును కృష్ణుని భర్తగగోరుచు యమునగట్టునవ్రతముసలుపనారంభించిరి. అందరికిని పతిగనుండువాడు మాకును బతికావలయునని వ్రతము సల్పిరి. శ్రీకృష్ణమూర్తి మనుష్యావతారమునను సరించి గోపికలు యేదోవ్రతమాచరించుచున్నారనియెంచినట్లుండెను. పరబ్రహ్మరూపమునను సరించితనకయ్యే చేయుచున్నారనియెరిగియుండెను గోపికలుతమవస్త్రములను గట్టుననుంచి నదిలోస్నానమాచరించుచుండగా శ్రీకృష్ణుడావస్త్రములెత్తి చెట్టుమీదనుంచి తానునుఅందెకూర్చుండియుండెను. గోపికలు హేమంత ఋతువగుటచేతమిగులచలితో వడకుచు గట్టెక్కి వస్త్రములు గానకుండుటగని కృష్ణునికార్యమేయని యెరిగి తమగూఢాంగముల మూసికొని వెన్నదొంగలించినది చా

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation Kolkata. Digitization: eGangotri.

లక చీరలెత్తితివా క్రిందివేయుమురా యనిరి. ఇచటికి వచ్చినచీరలిత్తునని స్వామియనగా వారట్లె చెట్టును సమీపించి చీర లడిగిరి. నమస్కరించిన నిత్తునని స్వామియన తప్పుచే సినవారె నమస్కరింపవలయు! మేము వ్రతమాచరించుచున్నాము. తప్పేమి చేసితిమి అని గోపికలనిరి. అందునకతడు, సకల దేవతాసన్నిధానమగు నీటియందు మూత్రపురీషము లను విసర్జింపరాదు. వస్త్రములేక స్నానమాచరింపరాదు. వ్రతమాచరించు మీరు జా గ్రతలేక దేవతాపచార మొనర్చితిరి. తప్పరిహారముగ నాకంజలిచేసి నిర్దోషులై మీవ స్త్రము లందుకొనుడనగా వారు ఒక్కచేత తమయొడలు గప్పుకొని మరియొకచేతి నమ స్కరించిరి. ఒంటిచేతితో నమస్కరించుట శాస్త్రసమ్మతము కాదు రెండుచేతు లతో నమస్కరింపుడని కృష్ణుడన కృష్ణార్పణమ్మని వారట్లె చేసి తమవస్త్రముల గట్టుకొనిరి. ఇంతశ్రమతో నీవ్రత మాచరించుటేల యని స్వామి యడుగ గా నీయంగసంగార్థమేయని వారుచెప్పగా స్వామి అట్లె కల్గునని చెప్పిపోయెను. మరి యొకనాడుబలరామునితోడనుండు కృష్ణుడు ఆకలిచేతడస్సి సమీపముననుండినయాగశాల కుగోపబాలురనుబంపి అచటనుండు మహర్షుల తానడిగెననిచెప్పి అన్నమును తెమ్మనెను. బాలురట్లెఋషులనడిగిరి కాని వారుయజ్ఞమాచరించుచుండుటచేత హవిర్భాగమీయనిదే అన్నమీయజాలమనిచెప్పి వారినదలించి పంపిరి. బాలురీసంగతి కృష్ణుని కెరిగించగానతడు ఋషిపత్నులకు తనమాహాత్మ్య మెరిగించి అన్నమడుగుడని వారిని బంపెను. ఋషిపత్ను లు గోపబాలురు చెప్పిన శ్రీకృష్ణుని మాహాత్మ్యములను విని ఒక్కొక సంగతి ననుసంధిం చి పరమభక్తికలిగి లేచి అరటికాయ యజ్ఞపాత్రలందు చతుర్విధాన్నముల నెత్తుకొని బయ లుదేరిరి. అయ్యో యజమానపత్ని యజ్ఞకాలమున బయట పోవుచున్నదే యని అచ్చట నుండినవా రరచిరి. కాని వారాకూతలను పెడచెవినిబెట్టి యెవ్వనికై యజ్ఞమాచరింపు చున్నారో వాడే ప్రత్యక్షముగ వచ్చియున్నాడని చెప్పిపోయిరి ఋషిపత్నులను గోప బాలురు శ్రమపడి పిలుచుకొని పోయిరా యనిన నట్లు జరుగలేదు. నదులు సముద్రము న గలియుటకు బోవునట్లు పతులను భ్రాతలను బంధులను బిడ్డలను వలదని వదలి శ్రీకృ ష్ణసమీపమునకు అస్త్రీలు పోయిరి. స్వామి ఋషిపత్నులు తెచ్చినయన్నమును యిష్టమి త్రులతోడ నారగించి వారిని కటాక్షించి పంపగా నాయాడువారు తమయాశ్రమము చేరి స్వామి ననేకవిధముల బ్రశంసింపగా హృషీకేశుని ప్రేరణచేత ఋషులకు దుఃఖముకలిగె ను. భగవద్భక్తిలేనివారు నిప్పువద్ద కూర్చున్న నేమి? కామ్యకర్మల చేయువారికి మోక్షము లేదని వేదవాక్యము. ఇట్లు మోసపోతిమే యీయాడువారి కిట్టిభాగ్యము లభించెను గా ని మనకిట్లు లభింపక పోయెనే యని వారు చింతించిరి వారిలో నొకమహర్షి యిట్టి భక్తిగలవారు మనకు భార్యలైయుండు భాగ్యముకలిగియున్నామని, యిట్టి భార్యలవలన నేకదా మనకు భక్తికలిగెనని చెప్పగా నందరును నిజమేయని సంతోషించిరి.

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation, Kolkata. Digitization: eGangotri.

భగవంతుడు శ్రీకృష్ణమూర్తియై యవతరించి దుష్టశిక్షణ శిష్టపరిపాలనము సేయుచుండగా నొకనాడు తమయింట భోజనపదార్థము లధికముగ తెచ్చి పడవేసియుండుటను జూచి తండ్రీ మనయింట నేమి విశేషమని నందుని నడిగి, గోధనమునకు గావలసినది పంట. పంటకు వర్ష మావశ్యకము. ఆవర్షమును దయచేయుటకై సంవత్సరమున కొకదినము ఇంద్రుని నారాధించుట వాడుకగనున్నది. కాన ప్రస్తుత మింద్రునినారాధించుటకే యీ ద్రవ్యార్జనమని యతడు చెప్పెను శ్రీకృష్ణమూర్తి నందుడు మొదలగువారి భ్రమముల బోగొట్టవలయుననియు, ఇంద్రునిగర్వముసహా అణపవలయుననియు నెంచి, తండ్రీ: తడవు తడవునకు దానవులకు భీతిల్లి సింహాసనమును విడిచి పారిపోవునట్టి యింద్రుడా మనల గాపాడును. వర్షమెటులైనను కాలమున గురియును. పైరుపచ్చల నిచ్చునది గోవర్ధనగిరి యగుటచేత దాని నారాధించుట న్యాయమగును. తన దైవము నారాధింపక అన్యదైవమునారాధించువాడనన్నారాధింపలేదనిస్వంతదైవమును, నావాడుకాడనిపరదైవమునువలచుటచేతవీరిలోనెవ్వరునుఫలమిచ్చుటకుత్వరపడరు.అందుచేతవీనికిఫలమభావమగును(ఇట్లనివేదవాక్యము)అనినందునికిచెప్పెఆట్లెగోపకులకునుచెప్పగావారెల్ల యనుసంతసించి బాలుడైనను కృష్ణుడుచెప్పయోజనయుక్తముగనున్నదనియెంచి పర్వతమునకెపూజసల్పిరి. అణువులో నణువై మహత్తులలోమహత్తై యుండు స్వామియె పర్వతమునకు సమర్పించినదానినెల్ల భుజంచెను. తాము సమర్పించు పదార్థములను పర్వతము మ్రింగుటను జూచి నందాదులు ఆహా యిన్నిదినములు యీపర్వతమునకు పెట్టక ఇంద్రుని నారాధించి వ్యర్థులైతిమి గదా. కడువృద్ధులై యుండియు నేమి ప్రయోజనము. బాలుడైనను కృష్ణుడెంత ధీమంతుడు అని శ్రీకృష్ణుని పొగడిరి పర్వతమున నుండిన భగవంతుడు, నందగోపాలా యికముందు నన్నే యారాధింపుడు, మీరిచ్చునదెల్ల నేను భుజించెదను, నన్నారాధింపక చెడితిరి. అని పలుకగా నందాదులు పర్వతములోని భగవంతుడు భుజించెనని పరమానందభరితులైరి శ్రీకృష్ణమూర్తియొక్క కార్యము నెరిగి యింద్రుడు కోపించి బృందావనమున నొక్క కుటీరమైనను ఒక్కజనుడైనను ఉండరాదని తలచి ప్రళయకాల వర్షమును గురిపించగా, గోపకులు భీతిల్లి గోవిందుని శరణుపొంది, స్వామీ నీవు మున్ను కాపాడినది కాపాడుటగాదు. దాగుటకు స్థలములేక అల్లాడుచుండు మమ్మిపుడు కాపాడుటే కాపాడుట. నీమాటవిని పర్వతమును నారాధించితిమి. పర్వతమిపుడు కాపాడగలదా? అలస్యమైన మేమెల్లర మీనీట గలసిపోదుము, లేచి యేదేని యొకఉపాయ మాలోచింపుమని ప్రార్థించిరి. శ్రీకృష్ణమూర్తి యపుడు వారి కభయప్రదాన మొనర్చి, ఆట్లాడుచుండు బాలుడు కుక్కగొడుగు నెత్తునట్లు అనాయాసముగ గోవర్ధనగిరిని వ్రేలితో నెత్తి, పర్వతము క్రింది పల్లమున వాసస్థానము లేర్పరచుకొనుడని నందాదులకుజెప్పెను. భగవంతుని బాలభావమునకు గోవర్ధనగిరి కుక్కగొ

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation, Kolkata. Digitization: eGangotri.

దుగై యుండెను. శుకుడు స్వామిచేసిన యీకార్యమున కానందించి చెప్పుచుండిన కథను నిలిపి, రాజా గోపకులందరి కిది యొకగొప్పయాపద. బృందావనమె పాడైయుండును. కృష్ణుని చెప్పువారు వినువారు భగవంతునిచేత కాపాడబడుదురు అనెను. పిమ్మట వజ్రాఘాతములు పడునట్లుగ నేడుదినములు వర్షించి నిలిచెను. ఈదినములలో శ్రీకృష్ణమూర్తి యెల్లవారిని అహోరాత్రములు కాపాడెను. మేఘములుతమయొద్దనుండిన జలమును వర్షించిపోయి యింద్రుని కెల్లసంగతులను విశదపరుపగా నతడు భగవదపచారము తలపెట్టించినదని భయపడెను. వర్షము నిలిచియుండినచో నెప్పటియట్లె పర్వతము నుంచుటకు గోరి శ్రీకృష్ణమూర్తి వర్షము నిలిచెనాచూడుడని కొందరు గోపకులకాజ్ఞాపించెను అపుడు వారికిట్లు సంభాషణజరిగెను. గో-స్వామీ! వర్షమునిలిచెను. కృ-ఇంకను వర్షధారలు పడుచున్నవే. గో-స్వామీ ఆధారలుపడలేదు. నీతో చేరినవారి ప్రేమాశ్రుధారలు పడుచున్నవి. కృ- ఉరుముచున్నట్లున్నదే. గో- స్వామీ ఆకాశమున యక్షగంధర్వకిన్నర కింపురుష విద్యాధరాదులు నిన్నుగూర్చి చేయుచున్న స్తోత్రములేను. కృ- మెరుపులున్నవే. గో-స్వామీ, మిమ్ము పొగడుచు నాట్యమాడు రంభాదులచేతి రత్నములగాజుల ప్రకాశముగాని మెరుపులు కావు కృ- ఇంకను గాలికొట్టుచున్నదే. గో-స్వామీ దేవతలు మీమీదపుష్పములు కురిపించుచున్నారు ఈసువాసనకై భ్రమరములు పూలతోడ వచ్చుచున్నవి వాటి రెక్కలవలన గలిగిన గాలి వచ్చుచున్నది. గాని మునుపటి గాలి కాదు. కృ- ఆకాశమున నలుపు కనబడుచున్నదే. గో- స్వామీ మేఘములు తమ కార్యమును జూపి తెల్లబడగా నింద్రుని ముఖము నల్లబడెను. కృ-మేఘసంచారము కనబడుచున్నదే గో- స్వామీ మిమ్ము స్తోత్రముచేయుచు తిరుగుచుండు విద్యాధరగంధర్వుల విమానములే గాని మేఘ సంచారము కాదు. కృ- ఇంకను కొంచము చీకటి యున్నట్లున్నదే. గో-స్వామీ! ఇట్టిఘనకార్యమొనర్చిన మిమ్ము మనుష్యుడనిభావించువారిహృదయములందు చీకటియున్నది గాని మరెందును లేదు. కృ- మీకెవరికైనను భయముగ నున్నదా. గో- స్వామీ మీతో చేరినవారికి భయములేదు ఇంద్రునికే భయము. అనియిట్లు వారు చెప్పగా శ్రీకృష్ణమూర్తి అందరిని బయట రండనిచెప్పి వారురాగా పర్వతమునెప్పటియట్లె స్థానస్థలమునచేర్చెను. ఎల్లవారును సుఖముగ నుండిరి. ఇంద్రుడు క్షమాపణకై వచ్చి, స్వామీ మా ప్రార్థన నంగీకరించియే యిచటికి వచ్చితిరి. ఐశ్వర్యమదముచే నేనాసంగతి మరచి అపరాధినై చెడితిని. నన్ను మన్నింపుమా యికముందెప్పుడును నిట్టి దుష్టబుద్ధి పుట్టకుండునట్లాశీర్వదింపుము. అని యనేకవిధముల స్తోత్రముచేసి, నమస్కరించి తనతోడ దెచ్చిన కామధేనువుయొక్క క్షీరముతో నభిషేకము గావించి పోయెను.

నందుడు యేకాదశీవ్రతము చేసి ద్వాదశి యనుటకుముందే ఆకలిచేత పీడితుడై

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

అర్ధరాత్రమున స్నానమాచరించుటకు నదిలోదిగగా ఆకాలమగుటచేత వరుణదూతయ
తని బట్టుకొనిపోయి ప్రభునిముందు నిలిపెను. వరుణుడు నీవిట్లు చేయనగునా యని నం
దుని దండించుచుండగా శ్రీకృష్ణమూర్తి యచటికి పోయెను. వరుణుడు శ్రీకృష్ణుని న
ర్చించెను. నందుడు తనకృష్ణుని జూచి ధైర్యముపొంది యిట్టివాడు నాకు కొడుకుకదా
యని ఆనందించెను. పిమ్మట కృష్ణుడు తండ్రిని బిలుచుకొని పోయెను. నందుడు తానొ
క దివ్యపట్టణమును జూచితిననియు, కృష్ణుడాస్థలమున సత్కరింపబడెననియు చెప్పగా
నెల్లవారును తమకాస్థలమును జూపుమని కృష్ణమూర్తి నడుగ నారంభించిరి. స్వామి వా
రినెల్ల నీటమునుగుడని చెప్పి వారికి వైకుంఠమును జూపెను. మరియును శరత్కాలము
సంప్రాప్తమాయెను. గోపికలును సంవత్సరకాలముగ కృష్ణమూర్తికై వేచియుండిరి.
శ్రీకృష్ణమూర్తి లక్ష్మీసంవృతుడై లోచిన చంద్రుని, అతనికిరణములతో గూడిన వనము
నుజూచి ఆనందమును పొంది వేణుగాన మొనరించెను. సంగీతము స్త్రీలకు రుచించున
ట్లు పురుషులకు రుచించదు. సంగీతముచేత స్త్రీలు చెడుదురు గాన పురుషులును చెడుదు
రని వేదవాక్యము. శ్రీకృష్ణుని యనుగ్రహమును పొందియుండిన స్త్రీలు తదేకధ్యానము
తో పరుండియుండిరి. వారు వారియిష్ట మిత్రబంధులు అత్తమామలు భర్తలు పరుండి
యుండగా మెల్లగలేచి కృష్ణుడుండు చోటికి పోయిరి శ్రీకృష్ణమూర్తి వారలనుజూచి
స్త్రీలారా మీయత్తమామలను విడిచి యిట్లు రాదగునాయని యడుగగా వారు సర్వసం
గ పరిత్యాగముచేసి వచ్చిన మమ్మిట్లు నీయంగసంగమీయక పొమ్మనుట తగదని చెప్పిరి.
కృష్ణమూర్తి ధర్మశాస్త్రమును బోధించిచూచెను గాని వారు దానిని పాటింపక అతని
పాదములబడి వేడుకొనిరి. మరికొందరు స్త్రీలు కృష్ణసందర్శనార్థము పోవుటను తెలిసి
యింటివారు వారి నదిలింపగా నాస్త్రీలు పరుండి మరలలేవ పోబోయిరి. అది తెలిసి
యింటివారు నొకయింటబడవేసి బీగముల వేయగా నాస్త్రీలు అందే మృతినొందిరి.
ఆస్త్రీలు కృష్ణుని విరహవేదనచేత ననేక కోటిజన్మకృత పాపము ననుభవించి, యతని
దివ్యచర్యలను తలచి యానందించి యనేక జన్మకృత పుణ్యము ననుభవించి త్రిగుణాత్మక
మైన దేహమును వదలి మోక్షమును పొందిరి. కృష్ణమూర్తి గోపికలకు తనయంగసంగ
మిచ్చెను అతడు గోపికలతోడ క్రీడల సల్పుటచేత మన్మథునికి కొంత గౌరవము కలి
గెనని శుకుడనెను మహాలక్ష్మికి సహా లభింపని భాగ్యము మరవు అనన్యభావమైన
భక్తివలన లభించెనని తలచుటకు మారుగ గోపికలు తమయంగసౌందర్యమును కృష్ణు
డాశించెనని యెంచి తమసాటి యెవ్వరనియెంచగా వారిగర్వమడచి భక్తికల్పించి అధిక
ముగ కటాక్షింపదలచి యదృశ్యుడాయెను. గోపికలతని చింతించి మార్గమున గనబడు
వృక్షములను పేరులబెట్టి పిలచుచు కృష్ణుని గంటిరాయని యడుగుచుపోయి తమ్ముదామె
పిలచుకొని తమలో నొకతె కానకుండుటగని కృష్ణుని నామె పిలచుకొని పోయెనని

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

యెంచి గోపికలు స్వామి యొక్కయు నవనీతోడ బోయిన గోపికయొక్కయు నడుగుల జూచుచుపోగా కొంతదూరమునకు పిమ్మట స్వామియడుగులు మాత్రము కాన్పించెను. స్వామి దానెత్తుకొని పోయెనని భావించిరి. ఒకచోట పడియుండిన పుష్పములను కూర్చుండిన గురుతులను జూచి స్వామి దానికి జడవేసెనని యెంచిరి. ఇట్లు వీరెల్లరును దుఃఖించుచుండగా కృష్ణునితోడ నుండిన గోపిక తాను సమర్థురాలనని తలపగా స్వామి దానిసహా విడిచెను. అంద రొక్కచోటచేరి కృష్ణా కృష్ణా యని విలపింపసాగిరి. అదియే గోపికాగీతలు. కృష్ణా నీయరికాలిస్పర్శచేత మాయురముల తాపము లడగును. నీయధరామృతముచేత మా సర్వాంగతాప మడగును. అనన్యభావమున నిన్ను నమ్మివచ్చి నీయంగసంగము లభింపగా సుఖసముద్రమున మునిగిన మాకిట్టి యవస్థ ఘటిల్లించుట న్యాయమా! పతి,సుత,నంత, భ్రాతృ, బాంధవులను విడిచితిమే యని విలపింపగా వారి యహంకారనాశ మాయెనని యెంచి స్వామి దర్శన మిచ్చెను కోటిమన్మథ మన్మథుడైన స్వామి రాగా నొకతె పాడ, నొకతె తాళమువేయ, నొకతె యాడెను. పిమ్మట కృష్ణమూర్తి యిద్దరు స్త్రీలనడుమ తానొకడు నిలుచుకొని వారిభుజములమీద చేతులుంచుకొనెను. ఇట్లె నడుమ నడుమ తానైయుండెను. వారెల్లరు నొక్కటిగ కూర్చుండుచు లేచుచు ఆటలాడిరి. పిమ్మట గోపికలు కృష్ణునుద్దేశించి, హేమారజనకా! నీవు కోటి మన్మథాకృతివి. నిన్ను నమ్మితిమి. మమ్ము వదలరాదు. ఇట్లె యుండనగును. కాపాడవలయును. నీవు లేని సమయమున మారుపేము వలనను చంద్రునివలనను నీపుత్రుని (మన్మథుని) వలనను బాధజెందితిమి. ఇకమీద మేము అహంకారపడము. అని విన్నవించి స్తోత్రము చేసిరి. పిమ్మట వారెల్లరును గొబ్బిపట్టి అనేకలీలలం దేలిరి. పిమ్మట శ్రమపరిహారముగ జలక్రీడలు సలుపగోరి యమునకు బోయిరి. మందించిన యేనుగు పెంటియేనుగులతోవలె స్వామి స్త్రీలతోడ పోయి నీట దిగెను.

అక్రూరాగమనము.

వేణుగానమొనర్చి తమయుల్లముల పల్లవింపజేసిన కృష్ణమూర్తితోడ గోపికాస్త్రీలెల్లరును కొంతకాలము గడపి పిమ్మట తమయిండ్లకు బోగా భగవదనుగ్రహముచే వారినెవ్వరును దండింపలేదు. ఒక్కనాడొక గొప్పసర్పము నందగోపుని మ్రింగ నారంభించి సగముభాగము మ్రింగివేయగా, చూచుచుండిన గోపబాలురు కొరకఱులతో నా పామునుగొట్టి అందుచేత బ్రయోజనము లేనందున తండ్రి కొడుకులకు పరస్పర సంఘర్షణము గావింపదలచి కృష్ణుని నచటికి బిలుచుకొనివచ్చిరి. శ్రీకృష్ణుడు తన పాదముతో నాసర్పమును స్పృశించగా నదియంతమొందెను. అందుండిన తేజస్సు ఆకాశమున కెగిరి

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

కృష్ణాయనిపిలచి తాను సుదర్శనుడనువిద్యాధరుడననియు శాపకారణముననీసర్పరూపుడనైతిననియుచెప్పి శ్రీకృష్ణుని స్తుతించితనదారిని బోయెను. పూర్వయుగమునఅహల్య శాపమోచనము గావించిన ట్లీయుగమున నుపనయనము కాకమునుపె సుదర్శనుని పాపపరిహార మొనర్చెను. శ్రీకృష్ణమూర్తి తాను పరమాత్మ యని తెలియుట కనేక కార్యములు చేయుచుండినను మనమాసంగతి నెఱుగజాలకున్నాము. శంఖచూడుడను కుబేరుని సేవకుడు వచ్చి స్త్రీలతోడ వేడుకగ మాటలాడుట కారంభించుటగని కృష్ణమూర్తి ఓరీ! నేను బలరాముడు నుండగా మాసముక్షమున నిట్టికార్య మాచరింప సాహసింపకుమని బోధించెనుగాని వాడు పోనందున స్వామి వానితలయందుండిన నాగరత్నము నెత్తివేయగా వాడును మృతుడాయెను. కృష్ణుడామాణిక్యమును బలరాముడు కోరగా నతని కిచ్చెను. మరియొకనాడు కృష్ణమూర్తి వనమునకేగి వేణుగాన మొనర్పగా గోపికలు వర్ణించిరి. అవర్ణన వేణుగీతి యనబడును. గోపికలెల్లనుగూడి ఓసీ! ఏమివేణునాదము దీనిని వినియెకదా మనమెల్లరమును సర్వసంగపరిత్యాగ మొనర్చి వాని దలచితిమి కృష్ణుడు ఊరువిడిచిన నూర, వనమునకేగ నచట మన మనసు వసించుచుండును. అతని గానమునకు అడవి మృగముల, జింకల, వృక్షముల, నదుల, సర్వసంగ పరిత్యాగ మొనర్చిన మహర్షుల మనసు మారును వేణుగీతయందలి యొక శ్లోకాభిప్రాయము ఆకాశమున గంధర్వ విద్యాధరాదులు తమభార్యలతోడ విమానములందు సంచరించుచుండగా శ్రీకృష్ణుని వేణునాదమును విని స్త్రీలు విమానములను నిలుపవలెనని కోరగా నాపురుషులైె విమానముల నిలిపి గానమున ప్రసిద్ధినొందిన తమకుసహా తెలియని యనేకఅపూర్వ ప్రయోగములను శ్రీకృష్ణమూర్తి ప్రయోగింపగా ప్రాసికొందురు. స్త్రీలన్నో పరపురుషుని తమపురుషుల ముందు స్తుతించుటకు వెరచి మాటలాడక వినుచుండిరి. అట్లు వినివిని ఆనందముచేత తమవశములేకయే తలల నాడింపసాగిరి. పిమ్మట వారిమనసు కృష్ణునియొద్ద కేగెను. వారి వస్త్రములును వీడిపడెను అని పైశ్లోకార్థము ఇట్టిజగన్మోహనమైనవేణుగానము మహిమ యేమియని గోపికలు వర్ణించిరి. కంసుడు అరిష్టాసురుని బంపగా నాయసురుడు పెద్దమూపును శరీరమును గలిగిన వృషభరూపమున భూమి నెగరదన్నుచు కదలించుచు వచ్చెను. దుష్టశిక్షణకనియే అవతరించి కాచియుండుటచేత కృష్ణుడావృషభముయొక్క కొమ్ములనుబట్టి దూరమున త్రోయగా నామాయావృషభము మరల కృష్ణుని మీదికి వచ్చెను. స్వామి దాని కొమ్ములను గట్టిగబట్టుకొని పాదములతో దన్ని క్రిందపడవేసెను. పిమ్మట దానికొమ్ములను విరిచి, దానిని తడిగుడ్డను పిండునట్లు పిండివేసెను. దాని శరీరము కొంచ మాడుచుండగా చేతనుండిన కొమ్ముతో గొట్టి బొత్తిగ చంపివేసెను. శ్రీకృష్ణమూర్తి యిట్లు చిన్నచిన్నదుష్టుల సంహరించుచుండుటగని దేవతలు కాలము గుచున్నదనియు, మూలస్థానమును సంహరింపవలయుననియు నెంచి నారదుని బిలిచి

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation, Kolkata. Digitization: eGangotri.

కంససంహారమునకుదగుయేర్పాటు గావింపుమని చెప్పిపంపిరి. నారదుడు కృష్ణునియొద్దకు వచ్చి చిన్నయసురుల జంపుచున్నావనిన నతడు మధురనుండి యిచటికి వచ్చితిని. మరల పిలువని దెట్లుపోవుదునని చెప్పెనని దయించి ప్రథమమున కంసునిదిద్దుటకు నెంచి యతనియొద్ద కేగెను. నారదునకి దేవదానవు లెల్లరును సములే. విరోధులులేరు కంసుడు నారదుని పూజించి సంగతియేమని యడిగెను. మున్నాకసమున కెగసిపోయినది నీచెలియలి బిడ్డకాదని నారదుడు కంసుని కెరిగింప, నతడు దైవ మబద్ధమాడెనని తలచియుంటినే అదితప్పని యెరిగి, మరి యాయాడుశిశు వెవరిదని యడిగి యశోదకు బుట్టినదని తెలిసి, తనచెలియలి పుత్రుడెవడని నారదుని నడిగెను. నీవు పంపుచుండుచిన్నచిన్న యసురులను జంపుచుండువాడే యనియు బలరాముడు వసుదేవుని కింకొకభార్యకు బుట్టినవాడనియు చెప్పి జరిగిన సకలవృత్తాంతము నెరిగించెను. కంసుడు తనబావచేసిన కార్యమును యెరిగి అతడంతసాహసుడా యని తలచి మరల చెలియలికిని ఆమెభర్తకును సంకెలలను వేయించెను. కృష్ణ బలరాములు నీకు మృత్యువులు, నీవు ముందు మోసపోతివి. వారి నిపుడె చంపుట మంచికార్యము. ఇంకను కొన్నిదినములు గడిచెనేని వారింకను బలాఢ్యులగుదురు. నారాక నెవరికిని నెరిగింపకుము అని చెప్పి కలహప్రియు డగు నారదుడేగగా, కంసుడు యోజించి పరమశివుని ధనుస్సునకు సేయబోవు ఉత్సవమును జూడరమ్మని తన మేనల్లుండ్లను బిలిపించి వారినియావనమునకు ముందె చంపుటకు తీర్మానించుకొని, మల్లులబిలిపించి ఉత్సవమునకు రాబోవు రామకృష్ణులను ద్వారమున బ్రవేశించునపుడే యేనుగచేత జంపింపుడనియు, వారట్లు చావకేని మీరు చంపుడనియు వారి కాజ్ఞాపించెను. ఈసంగతి దెలిసి మంత్రులలో నొకడు ప్రభూ! కృష్ణుడు నీచెలియలికొడుకని తెలిసినందున సంతోషింపరాదా. రామకృష్ణులు పరమశూరులు. సుందరులు. వారినిచంపదలచితివేయని యడిగెను. కంసు డందులకు దేవకీవసుదేవులకును కృష్ణునకును నాకును బంధుత్వమే లేదనియు తనతండ్రియగు ఉగ్రసేనునికే తాను బుట్టలేదనియు చెప్పెను. మాతల్లి ఋతుస్నాతయై వనమున,దిరుగుచుండి భర్తను దలఁపగా ద్రవిళుడను గంధర్వుడాసంగతి నెరిగి ఆపెభర్తరూపమున వచ్చి భోగింపగా నేను బుట్టితిని. కాన నాకును వీరికిని సంబంధమే లేదు. వీరియం దాశయును నాకులేదు. అని తెలుపగా మంత్రినేడే యజమానుల అవతార విషయము తెలిసెననెను. కంసు డిట్లాజ్ఞాపించి యంతఃపురమున కేగెను. కృష్ణుడు శివధనురుత్సవమునకు వచ్చులోపలనే చచ్చినను జావనిమ్మని కంసుడుయెంచి కేశి యను రక్కసునిబంపగ వాడు పెద్దగుర్రమై తనతోకవెండ్రుకలచేత నాకాశమున దిరుగు విమానములను ఆడించుచు మనోవేగముగ రాగా పదునాలుగు లోకములును ఆడెను. ఇట్టివానిని కృష్ణుడు తన్ని విసరగా నూరుకోసులదూరము పోయిపడి మరల నోరు తెరచుకొని కృష్ణునిమీదికి రాగా నతడు తనచేతిని దాని నోటదూర్చి లోపలపోగనే

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation, Kolkata. Digitization: eGangotri.

దానినోరు పట్టనంత పెద్దచేయిగ చేయగా నది శ్వాసములాడక చచ్చెను. కేశిని సంహరించి కూర్చుండియుండగా స్వామివద్దకు నారదు డేతెంచెను. నారదుడు శ్రీకృష్ణుని వేషమును జూచి, మనసా! వేదములకందని వస్తువు. అవాఙ్మనస గోచరుడు. బ్రహ్మాదుల కందనివాడు ఇట్టి పరబ్రహ్మము అట్లాడు బిడ్డడాయెను. ఈరూపవేష చేష్టలను జూచి మోసపోకుము. పరబ్రహ్మముగ నుండువాడు సులభుడై పెరుగు వెన్నల దొంగయై గోపకామినులకు జారుడై యుండుటచేత నితని జూచి మోసపోకుము. ఇట్లున్న పరమాత్మను జూచి కృష్ణుడని గోపాలుడని గొల్లవాడని తలచి మోసపోకుము. వాఙ్మనసుల కందని వస్తువు. చరాచర ప్రపంచమును సృష్టించి రక్షించి సంహరించునట్టి పరమాత్మ. ఇతని ధ్యానించినవాడు పరమాత్మ అగును అని వేదవాక్యము అట్టి పరబ్రహ్మ శ్రీరమణీసుచదుర్గ విహారిగనున్నది. ఇట్టి పరమాత్మను జూచి మోసపోకుమని నారదుడు మానసబోధచేసికొనుచురాగా, సకలమును దెలిసియుండియు స్వామి తెలియనిభంగి, నారదా సంగతియేమని యడిగెను. చిన్న రక్కసులను సంహరించినందువలన ఫలమేమి. కంససంహారము చేయుమని నారదుడనెను. స్వామిపిలువని దెట్లుపోదునని బదులుచెప్పగా నారదుడుతానుకంసునియొద్ద చేసి వచ్చిన కార్యము నంతియు జెప్పెను. కంసాహ్వానము కాగనే బయలు దేరదనని స్వామి నారదుని కరిగించెను. కంసుడు యోజించి వసుదేవునికిని కృష్ణాదులకును ఆప్తుడైయుండి, తనతో చేరినవాడగు అక్రూరుని బిలిచి, నేను చేయబోవు ధనుర్యాగమునకు పాలు పెరుగు వెన్నలను బండ్లనిండుగ తీసికొని సకలమైన నీవారిని బిలుచుకొని వచ్చి యాగమును జరుపవలయునని నాయాజ్ఞయని నందుని కరిగించి వారల బిలుచుకొని రావలయునని ఆజ్ఞాపించగా అక్రూరుడు నల్లెయని బయలుదేరెను.

కంసునిపంపున వ్యోమాసురు డనువాడు గొల్లపిల్లవానిరూపముస వచ్చి ఆడుచుండెను. బాలురెల్లరును రెండు కక్షులుగ నుండిరి. ఆరక్కసుని మోసికొనినను వానిపై కూర్చున్నను సరిపడలేదనియు, కృష్ణా నీవిదివరలో నెందరినో జంపితివి. మనవలెనే వచ్చియుండు వీని నిపుడు చంపుము ఇది పెద్దయాపద యని మొరబెట్టగా స్వామి వాని జంపెను. అక్రూరుడు కంసునాజ్ఞ గొని శ్రీకృష్ణుని నెపుడు చూతునో యని చింతించుచు రాత్రి నిదురించలేదు. బృందావనమున నన్న కృష్ణబలరాముల జూచి వచ్చెదననిన పాపియగు కంసుడు చంపుననియెంచి వెరచి యడుగకుంటిని. అట్టికంసుడు యితరమంత్రులను బంపక నన్నే యీకార్యమునకు బంపెను అని తలచి యానందించెను. (త్రిపురసుందరి యను పేరు కలిగిచూడ ఘోరముగ నుండునట్లును, గంగయను పేరుగలిగి నీరు లేకుండునట్లును, నీలాయతాక్షియను పేరుగలిగి కన్నే లేకుండునట్లును గాక) అక్రూరుడను పేరుకు సార్థకముగనున్నాడని నిరూపణకారులనిరి. అక్రూరుడు రాత్రియంతయును కృష్ణ ధ్యానమునగడపి తెల్లవారగనే రథమునెక్కి ప్రయాణముచేసెను. అతడు పోవునపుడు ది

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

వ్యాకసనము లగుటజూచి భక్తితోను,పరమానందముతోను నిండియుండెను. ఎడమప్రక్క రెండు గరుడపక్షు లగుపడెను. అందుచేత సకల కార్యసిద్ధి. దీని జూచి ఆనందించుటకు లోపల ఇద్దరు వేదవేదాంగ పారంగతులగు బ్రాహ్మణుల దర్శన మాయెను. గరుడద ర్శనముచేత గరుడవాహనుని దర్శనమగును. శుక డిటు లనెను. అక్రూరుడు తాను వి ఘ్నములేక ఊరుచేరి కృష్ణదర్శనము చేసికొని యతనితో మాటలాడి తనతోడ బిలుచు కొని రావలెనని యెంచి, కృష్ణుడు తనతోడ వచ్చుట కెవరి పురుషకారమయిన నుండవ లయునని యెంచి సర్వేశ్వరా సర్వసాక్షీ యని ధ్యానించి యతని యొద్దకు భక్తుడొక డు వచ్చు చున్నాడని తెలుపుటకు భక్తియను దూతికను బంపెను. భక్తీ నీవు నన్నుగూ ర్చి చెప్పినపుడు స్వామి వాడు కంసదాసుడు,పతితుడని చెప్పును.అయిన నేమి నీవు పతి తపావనుడవే యని బదులు చెప్పుము అని యుక్తిచెప్పెను. కృష్ణుని కింకను ఉపనయనము కాలేదు.వాని కేమి తెలియునని భక్తి యడుగగా,పోయిన అవతారమున వసిష్ఠునిచేత ను పదేశమును బొందెను. మహారూపవంతుడు త్యాగరాజహృదయ నివాసి,అతడు అని య క్రూరు డుత్తర మిచ్చిపంపెను.(చని తోడితేవే యను త్యాగరాజకృతి కీరీతియర్థము చె ప్పబడెను)అక్రూరునిగూర్చి శుక డిట్లనెను ఏజన్మమున నేపుణ్య మొనరించితినో,ఏతప ము గావించితినో,ఏవేద విత్తగు బ్రాహ్మణునికిని దానం బొసగితినో, అనేకజన్మార్జిత పాపసంఘము నేటితో వీడిపోయెను. భగవంతుడు నాబంధుడు,స్నేహితుడు, మిత్రుడు కాడే యిక నాజన్మమేలయని యెంచియుంటిని. నేడె జన్మసాఫల్యమాయెను.సనకాదు లు తమ హృదయములందుంచి ధ్యానించు చరణములనుకదా నేనిపుడు సేవింప బోవుచు న్నాను అని తలచి యొడలుమరచి ప్రపంచవాసన లేక ధ్యానించుచుబోయెను.అట్లు పో వునపుడు యెందరో మిత్రులుండగ తన్నుబంపిన కంసుని యుపకారమునుదలంచి రథము డిగ్గి సాష్టాంగముగ కంసునికి ప్రణామంబాచరించెను. కంసుడేకారణమున బంపిననునా కు కృష్ణుని దర్శనమగును కదా. భగవంతుని చరణారవిందములు వెలుగుచున్నవి. దా నిచేత చీకటిపోవును. భగవచ్చరణములందలి నఖముల ప్రకాశముచేత సనక నారదాదు లకు హృదయమందలి చీకటిపోయెను. అట్టి చరణములను చూడబోవుచున్నాను. సంసా రసాగరమున బడియుండు నేను నేడు దానినివిడుతును అని యిట్లు స్వామియొక్క లీలల ను దలచి తలచి అశ్రుధారల విడిచెను. కృష్ణాయని పిలుచుచు మైమరచి రథముతోలక ని శ్చలుడై యుండెను. మరల తెలివిరాగా రథము తోలుకొని పోవుచుండెను. అక్రూరుడు ను మనుష్యుడు. మనమును మనుష్యులము. అట్లుండియు మనకు అక్రూరునికి యుండు భ క్తియందు సహస్రాంశమయిన నున్నదా యని కవి యనిరి. అక్రూరుడు స్వామి పాద మును దలచి ముఖమును దలచి మరల పాదమును దలచెను. ఆశ్రయించుటకు సా ధకముగ నుండుటచేత పాదమే అధికముగ వర్ణింపబడుచున్నది. తిరుమంత్రార్థమున

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation Kolkata. Digitization: eGangotri.

భగవంతుని చేరుటకు వానిపాదమే మార్గము అని చెప్పబడినది. తన యజ్ఞానాంధకార
మును బోగొట్టు చరణసందర్శనము కాబోవునని యానందించెను. దేవాదులచేత పూ
జింపబడుచు, లక్ష్మీదేవిచేత నామెతొడలో నుంచుకొనబడి ఋషులహృదయమున
నుంచబడి, మహోపాసకులచేత నుపాసింపబడినది యగుని పాదములు అట్టిపాదము
లు సౌలభ్యముచేత ఆవులను దూడలను తోలుకొనుచు అడవిలో తిరుగుచున్నవి. ఈపా
దములకొరకే నే నింత యల్లాడుచున్నాను. ఇట్టి పాదముల స్పర్శచేత గోపికలు తమ
హృదయ తాపహరణము గావించు కొనుచున్నారు. ఆ గోపికలకు నమస్కారము. ఆ
హా అతని ముఖము యొక్క అంద మేమనవచ్చును. రత్న కుండలములతో గూడిన కర్ణ
ములును అందపు చెక్కిళ్ళును కలిగి ముఖము ననుజూచి నవ్వునట్లున్నది. అతని కుంతల
ముల అందమేమన నగును. అట్టి ముఖముయొక్క దర్శనమగునని యెంచెదను. పక్షులు
ప్రదక్షిణముగ పోవుచున్నవి అని తలచుచు పోవుచుండెను. కన్ను తుడుచుకొనెను.
పాపికంసుని నిన్నిదినములు చూచు చుంటిని. కన్నులు కలిగినందునకు నేడె సఫలమా
యెను. భగవద్గీత 4 అధ్యా 6 శ్లోకమట్లు భగవంతుడు తన సంకల్పమున నవతరించెను.
భగవద్గీత4అధ్యా 8శ్లోకమట్లుసాధులనుగాపాడి దుష్టులనుశిక్షించుటకేఅవతరించెను. అట్టి
వాని జూడ బోవుచున్నాను గాన కండ్లకు ప్రయోజనమున్నది. అతని జూడని కండ్లకు
ప్రయోజనము లేదు. అక్రూరుడిట్లు తలచి తాను కృష్ణునికి నమస్కరించునట్లును, కృష్ణు
డు అక్రూరా వచ్చితివాయని చెప్పి తనశిరసును అతని కరముతో స్పృశించునట్లు భా
వించి అహా అది సాధారణమైన హస్తమా కాలసర్పముచేత హింసింపబడుచు, మా
యాబంధ సంసారమును అనుభవింపుచు శరణాగతు లైనవారికి భయపడవలదని అభ
యమిచ్చు హస్తముకదా. (భక్తు లిట్లు తలపవలయును.) నేను కృష్ణుని యింటివా
కిటికి పోవగా ద్వారపాలకులు కంసుని మంత్రినగుటచేత నన్ను లోపల విడువ నందు
రు. అతడును అట్లె యను నేమో. ఆహా తప్పుగ భావించితిని. అతడు సాధారణ ప్రభు
వుకాదు. హృదయములోపల నుండు ముఖ్యక్షేత్రజ్ఞుడు మనసు సంగతి నెరిగియున్నా
డు. మనసుతన కిచ్చి యున్నానని తెలిసికొనును. నేడె నాజన్మసాఫల్యము. అతడునన్ను
పిలచును నేడె నేను మనుష్యుడ నగుదును. (వారట్లు పిలువకున్న జన్మము కాదాయనిన
భగవద్భాగవతులు మంచివాడనని జన్మము జన్మమే కాదు. వాని జన్మమును గాల్పవలసి
నదేను.) అని యకూరుడిటుల కృష్ణుని పాదాదికేశపర్యంతమును అతని సకలలీలలను
ధ్యానించుచు కలుగబోవు సుఖముల దలచుచు బోవునంతలో సూర్యాస్తమయమాయె
ను. మహా భాగవతుడు వచ్చెనని సూర్యు డస్తమించెను. ప్రొద్దు చీకటి వెలుతురులతో
మిళితమై యుండెను. శ్రీకృష్ణమూర్తి అపుడే గోవులను తోలుకొని యింటికిపోయెను.
అక్రూరుడు అపుడె పడియుండిన శ్రీకృష్ణపాద రేఖలను జూచి రథము దిగి ఆమట్టిలో

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

పార్శి ఆమన్ను నెత్తి తలలో వేసికొని, బ్రహ్మాదులు సేవించి మెరయుచుండు కిరీటములు మరియు ప్రకాశించుటకు తమ శిరములందు స్వామి పాదధూళి వేసికొందురు అట్టి పాదమిది ఇట్టి పాదధూళి లభించెను. అనిచెప్పి శ్రీకృష్ణపాదధూళి యని అచటి మన్ను నెత్తి దేహమునకు పూసికొనెను. అటుపిమ్మట అచటనుండిన ఒకరిద్దరు బాలురనుజూచి కృష్ణుడిపుడేమి చేయుచుండునని యడిగెను. రామకృష్ణు లిప్పుడె యిల్లుచేరమవస్త్రములను ధరించి గోవులను నిలిపి భుజమున దారమును వేసికొని పాలుపిదుటకు సిద్ధులైయుండు సమయమని వారు తెలిపిరి. అక్రూరుడు రథము తోలుకొనిపోయి బాలురు చెప్పినట్లె యుండిన రామకృష్ణులను జూచెను. బలరామ కృష్ణులు నీల, పీత, అంబరముల ధరించియుండిరి రజత మరకత పర్వతములవలె నుండిరి. వా రటుయిటు కదలునపుడు మత్తాపువలె వెలుగుచుండిరి. పరీక్షిత్తా! చలింపక బాగుగ వినుమని శుకుడనెను అక్రూరుడు యిట్టి రామకృష్ణులగని రథముదిగి వారియొద్దకేగి అచటిగోమూత్ర గోమయములను పాటింపక సాష్టాంగముగ సేవించెను. నీ వెవరవని వారడుగ తాను అక్రూరుడనని చెప్పెను. వారిమాటవిని మరియొకని పాలుపిండుట కాజ్ఞాపించి అక్రూరునిరాక కానందించి లోపలికిపోయి తండ్రికతని నెరిగించి అతనిలోగలిసి భుజించిరి నందుడు పరుండుటకు పోగనే కృష్ణమూర్తి అక్రూరునితో కంసుని సంగతి యేమని యడిగెను. ధనుర్యాగమను వ్యాజమున మిమ్మురప్పించి చంపదలచెనని అక్రూరుడు చెప్పెను వాడే చంపునో మేమే చంపుదుమో చూతమనియు, తండ్రికీసంగతి చెప్పిన తమ్ముచటకి బంప నిష్టపడడు కాన నతనికి చెప్పవలదనియు వారక్రూరునికి తెల్పిరి. ఊరివారెల్లరును కంసుని యాగమునకు పాలు పెరుగు వెన్నల నీయవలయుననియు రేపు ప్రయాణమనియు నందుడు చాటించెను.

అక్రూరుడును కృష్ణ బలరాములును మాటలాడుచుండగా రాత్రిగడచెను తెల్లవారగనే వీరు మువ్వురును స్నానానుష్ఠానముల జేసికొని వస్త్రముల ధరించి ప్రయాణమునకు సిద్ధులైయుండిరి. వాకిట నిలిచియుండిన రథమునుజూచి గోపికలందరును ఒకటిగ గూడి ఓసీ ఈరథసన్నాహమేమి కృష్ణుని నెవ్వడో పిలుచుకొనిపోవునట. ఇకసిగ్గుచే నూరకున్న కార్యములేదు. రండి పోవుదము అని పరస్పరము చెప్పుకొని అత్తమామలకు భయపడక గుంపుగగూడి కృష్ణునింటివాకిట నిలచి కృష్ణుని బిలుచుకొని పోబోవు పాపియెవడు అని యడిగిరి. కృష్ణునివిడిచి యొకక్షణమైన నుండగలమా. మనము చూచుచుండగా కృష్ణుని నతడెట్లు పిలుచుకొనిపోవునో చూతమని కొందరనిరి. అక్రూరుని, కృష్ణుని నిందించనేల. ఆచతుర్ముఖుని నిందింపవలయును. బ్రహ్మదేవుడు కృష్ణుని నిలె సుందరునిగబుట్టించి, యీయూరిలో నుండునట్లుచేసి మాకతనితో స్నేహము కల్పించి యిపుడు మాకతని విశ్లేషము కలిగించిచాడుగాన అతడు నింద్యుడు. పసిబాలురు పట్టి

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation Kolkata. Digitization: eGangotri.

తో నిల్లుకట్టి తల్లి రమ్మ పిలువగనే దానికలిపివేయుదురు. అట్లైమా గతియు నాటలాయెను ఓ బ్రహ్మదేవా యిట్టిసృష్టి నేల చేసితివి యని బ్రహ్మనుదూరిరి. యమునలో బడుదము రండని యొకతెయన, మరియొకతె అటుల చేయరాదు. కృష్ణుడొకవేళమనయందు దయతలచి ప్రయాణము మానునేమొ రథము పోవువరకును నిదానింపుమనెను. మా ప్రాణమగు కృష్ణుని బిలచుకొనిపోయి మమ్ము చంపువానికి సంధ్యావందన మెక్కడిదియా యని నిందించిరి. మంగళవారమని పేరుకలిగి శుభమయిన దినము కాకుండునట్లు యిలడక్రూరుడను పేరుకలిగి క్రూరుడైయున్నాడు. ఇతని కీపేరెవరు పెట్టిరి అనిరి. వీరిట్లు మాట్లాడుచుండు సమయమున అక్రూరుడు బయటరాగా నతని జూచి అక్రూరా చండాలా నీవు మా ప్రాణమును దీసికొనిపోవుచున్నావు. నీ కార్యమునవలన నిందరు స్త్రీలు మృతిజెందుదురు. ఈ పాపపరిహార మెట్లు చేసికొందువో యనిరి. వీరు తన్నిట్లు నిందించుచుండినను అక్రూరునికి కొంచెమయినను కోపము రాలేదు. ఆహా కృష్ణునియందు వీరికి కలిగియుండు భక్తివిశేషమేమి యని యచ్చెరువందెను. కృష్ణుడు మోసగాడు. తా నావుల దోలుకొనిపోవునపుడు వాకిట పోవుచున్నాడని మన మెరుగుటకు వేణు నూదుచు పోవును. వానిజూచుటకు మనము వాకిటరాగా కడకంట చూచుచుపోవును. అంతటితో నూరకుండక కనుసైగ సేయును ఇట్టివాడు మనల విడిచిపోయిన బ్రతుకగలమాయని మరియొకతె చెప్పెను. అక్రూరుడు వీరికి నమస్కరించెను. శ్రీకృష్ణమూర్తి రథమునెక్కిపోగా గోపికయొకతె అతని వస్త్రమును బట్టుకొని కృష్ణా మమ్ము విడిచిపోవుట న్యాయమా. నీవుపోయిన మాగతి యెట్లని యడిగెను. కృష్ణుడు రాజుకొడుకు. నచ్చి పిలచువాడును ఘనుడు. ఇది న్యాయమా కాదాయని అడిగిన ప్రయోజనములేదు. అతని పాదములబడి కరుణించరా కరుణానిధే యని ప్రార్థించుటే యుచితమని మరియొకతె చెప్పెను. ఇట్టి భజనయును గలదాయని అక్రూరుడు చూచుచుండెను. మీకు సకలమయిన బంధువులు ఆప్తులు ఉన్నారుకదా? నన్నేల తొందరపరచెదరని స్వామి యడుగగా గోపికలు కృష్ణా! సర్వసంగపరిత్యాగము చేసితిమని నాడే చెప్పితిమి. మరిమరి తెలుపవలయునా అనిరి. (ఇది న్యాయమా శ్రీరామచంద్ర, కరుణించరా కరుణానిధే, మరివేరే దిక్కెవరయ్య రామా, అను కృతులకీ సంభాషణ చెప్పబడెను.) గోపికలిట్లు దుఃఖించగా శ్రీకృష్ణమూర్తియును వారియందు గల ప్రీతిచేత యేమియును చేయజాలకుండి, మరల ప్రతిపక్షమున గల దాక్షిణ్యమును, కార్యమును యోజించి గోపికలారా! నేను శీఘ్రముగ వచ్చెదనని చెప్పి వారి నోదార్చి రథము తోలుమనెను. గోపికలెల్లరును రథముయొక్క చక్రములకు ముందు వరుసగ పరుండిరి భగవంతుడగు శ్రీకృష్ణమూర్తి అపుడు రథము నిలిపి గోపికలారా మీకుగల ప్రీతి నాకు లేదా. ఇది రాజాజ్ఞకదా యని ప్రీతితో కన్నీటితో సమాధానము చెప్పెను. అందులో నొకతె రథమును పోనిందు

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation, Kolkata. Digitization: eGangotri.

ఇట్టి వజ్రహృదయునితో నేమి లాభము. ఇతనికి కృతజ్ఞత దయలేదు అనెను. గోపి
కలు రథమునకు మార్గమిచ్చి పిమ్మట యేడ్చిరి. గోవింద దామోదర మాధవ యని వారే
డ్చుటయు నొక అందముగ నుండెనని శుక లనిరి. ఆగోపికలు రథము కనుబడునంతవర
కును చూచుచుండి, రథము కనుబడక పోగా ధూళి కనుబడునంతవరకు చూచుచుండి కృ
ష్ణాయని యేడ్చుచు తమయిండ్లకుబోయి కృష్ణాకృష్ణా యని సదా తలచుచుండి కృష్ణమ
యులైరి. బలరామకృష్ణులు, అక్రూరునితోడ బోవుచుండగా మార్గమున నది వచ్చుటగ
ని పరమ అనుష్ఠాతయగు అక్రూరుడు మాధ్యాహ్నికమునకై రథము దిగెను. అక్రూరు
డు కృష్ణునిజూచి కృష్ణా నేను వచ్చుపర్యంతమును నీవిందె కూర్చుండుము. నీటిలో దిగ
వలదు. మిమ్ములను మరల మీయిల్లు చేర్చుభారము నాదిగ నున్నది. జాగ్రతయని చెప్పి
స్నానమునకుపోగా కృష్ణు డతనివెంట దిగి మరియొకగట్టునకు పోయి వలసిన నీరుదాగి
అన్నతోడ కూర్చుండెను. అక్రూరుడు జపించి నీట మునిగి కృష్ణబలరాములను అందు
జూచి తనమాటవినక తనకంటెను ముందు నీటదిగిరని యెంచి పైనజూడ రథమున గూ
ర్చుండియుండిరి. కృష్ణుడు నామాటవిని రథముననె కూర్చుండియున్నాడు. నాకు కృ
ష్ణునియందే ధ్యానమగుటచేత నీటియందును నున్నా డనుకొంటిని అని తలచి యక్రూరు
డు నీటమునుగగా మునుపటియట్లె కనుబడెను. అక్రూరుడిట్లె నీటను రథమునను మరల
మరలజూచి అందు యిందు కనుబడుచుండు కృష్ణుని సంగతి యిట్టిదని తెలియక భగవ
ద్గీత 7అధ్యా॥ 14శ్లో॥ భగవన్మాయయని తలచి మరల నీటమునుగగా కృష్ణుని ప్రక్కనునుం
డిన బలరాము డాదిశేషుడై తోచెను. కృష్ణు డనంతునిపై కూర్చుండి నారాయణుడై క
నుపడెను. ఆస్థలము వైకుంఠముగ దర్శనమాయెను. బ్రహ్మాదులు వేదపురుషులును శ్రీమన్నా
రాయణుని స్తుతించుచుండిరి. బలరాముడు కృష్ణా! మామ రాలేదే యని యడుగ నీయా
నందమున మునిగినవాడు పైకిరానియెంచి కృష్ణమూర్తి తన దివ్యరూపమును
మరపించెను. అక్రూరుడు తనసర్వస్వమును గోల్పోయినట్లు దుఃఖించి . పైనచూడగా
కృష్ణుడు ఆకలి యగుచున్నది. త్వరగా రండి యని పిలచెను. అక్రూరుడు రథమునెక్కి
ఆనందముచేత తలనాడించుచు పోగా శ్రీకృష్ణమూర్తి మామా జలమున నేమి విశేషము
ని యడిగెను. అందున కతడు పరమాశ్చర్యమును జూచితిని. భగవద్గీత 2అధ్యా 27శ్లో.
ఆ యాశ్చర్యవస్తువు నీవేను. అనిచెప్పెను మామా నేనేమియును చేయలేదె యిందే కూ
ర్చుండి యుంటినేయని స్వామిచెప్పెను. వారిట్లుమాట్లాడుచు మధురచేరి శ్రీకృష్ణమూ
ర్తి రాబోవుచున్నాడను సంగతిని ఆయూరివారెరిగియుండిరి. కొానతడురాజమార్గమున
వచ్చుచుండగా, కొంత భుజించినవారు అటె లేచిరి. అంబరములనుసరిగా కట్టుకొనని
వారును రవికలను సరిగా వేసికొనని వారునుఅట్లెవచ్చి శ్రీకృష్ణునిజూచిరి వృద్ధులెల్లరును
ఆ గజరాజును కాపాడినవాడు కదా. వీనిదర్శింపుడనియు, దివ్యమంగళ విగ్రహుడని

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

యు చెప్పిరి యౌవనవతులగు స్త్రీలు పురుషుడనిన నిట్లే కదా యుండవలయునని ప్రశంసించిరి. పసివారెల్లను ఆహా ఆపురుషుడు ధరించియున్న ఆభరణములెల్లు ప్రకాశించుచున్నవని మెచ్చుకొనిరి. ఇట్లెల్లవిధంబుల నెల్లవారును ప్రశంసించుచుండగా శ్రీకృష్ణమూర్తి మధురయందుగల ఇండ్లు వాపీకూపతటాకాదులను చూచుచు అన్నకును జూపుచు కడకంటిచూపుతో భక్తులను సంతోషింపజేయుచు పోయి తమకని యేర్పరచియుంచిన విడిదియందు దిగెను. అక్రూరుడు తనగృహమునకు రావలయునని కృష్ణుని బిలువగా నతడు కంసుని సంహరింపకుండ రాననియు అంతకు ముందు మనసు స్వస్థముగ నుండదనియు వచ్చిన కార్యము కాగనే వచ్చెదననియు చెప్పెను. శుకుడిట్లనెను. కృష్ణుని మాటలవలన అక్రూరునికి తృప్తికలుగలేదు. రేపటి సంగతి యెట్లెన్ననగును. రేపటివరకు బ్రతుకవచ్చునని యెట్లు తలపనగును అని యేడ్చెను. శ్రీకృష్ణబలరాముల తోడితెచ్చితినని అక్రూరుడు కంసునితో చెప్పి తన గృహమునకు బోయెను. పరమభాగవతుడగు అక్రూరుని తల్లి కాందిని, తండ్రి శ్వఫల్కుడు. శ్రీకృష్ణమూర్తి బృందావనమున చిన్న రక్కసులను జంపి నారదునిచేత తాను మధురకువచ్చు కార్యము చేయించి అట్లె మధురచేరెను.

కంసవధము.

కంసుడుపంపగా తమ్ము పిలువవచ్చిన అక్రూరుని గలిసి కృష్ణబలరాములు మధురచేరి అందొక్క దివ్యమందిరమున విడిసియుండగా, నింతలో నందుడు, సామాసులు స్త్రీలు పురజనులు మొదలగువారితోడ, వచ్చిచేరెను. సాధారణముగ వయసు చెల్లినవారు తమకార్యమునే ముఖ్యముగ గమనింతురు పసివారు తీర్థస్థలములకు బోయి ఆయా ప్రదేశములందుగల విశేషములను కన్నులార చూడగోరుదురు. అట్లుమన శ్రీకృష్ణమూర్తి మధురాపట్టణమునందలి విశేషము లరయుటకు గోరి సాయంసమయమున అన్నయగు బలరామునితోడను, తనకు మిగుల ప్రీతిపాత్రులుగ నుండు కొందరు గోపబాలురతోడను గలిసి రాజవీధులం జూచుచు పోవుచుండెను. దివ్యమంగళవిగ్రహుడగు శ్రీకృష్ణమూర్తి అన్నతోడను స్నేహితులతోడను గలిసివచ్చుటను జూచుటకు ఆపురజనులెల్లరును వీధులందు క్రిక్కిరిసియుండిరి. శ్రీకృష్ణుని జూచినవృద్ధులు ఆహా యితడు మనుష్యుడని యెట్లెన్ననగును. మొసలిచేత పట్టుబడి యల్లాడుచుండిన గజరాజునుగాచిన వరదుడు. ఇతనివర్ణింపుడనిరి. యౌవనవతులగు స్త్రీలు స్వామిని పాదాదికేశపర్యంతము అవలోకించి ఆహా యితఁడతి సౌందర్యవంతు డగుటచేతనే కద లక్ష్మీదేవి సదా యితని ముఖమును జూచుచుండ గోరి యితని వక్షస్థలమున కూర్చుండియున్నది అని ప్రశంసించిరి. బాలురు ఆహా యీతడు ధరించియుండు హారములందలి పతకము లెట్లు ధగద్ధగాయమానముగ వెలుగు

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

 Funding: Tattva Heritage Foundation, Kolkata. Digitization: eGangotri.

చున్న ననుకొనిరి. శుకుడు యిట్లనెను. మథురాపట్టణమునం దొక్క పాత్ర,విరిగిన యిల్లైన నుండలేదు. అన్నియును స్ఫటికములతో గట్టబడినవిగ నుండెను. నలుప్రక్కల స్ఫటిక గోపురద్వారము లుండెను. నవరత్నఖచిత తోరణములు కట్టబడియుండెను. ఏనుగుల గుర్రముల శాలలు మొదలగునవి రాగి యిత్తడితో కట్టబడియుండెను. శత్రులు ప్రవేశింపకుండుటకై అగాధమైన అగడ్తలు కట్టబడియుండెను. ఉద్యానవనములును ఉపవనములును, నింకను నెన్నో వైభవములతో నొప్పుచుండిన మథురాపురియొక్క రాజమార్గములందు శ్రీకృష్ణమూర్తి ఆతని జూచుచుండిన పురజనులను క్రీగడకంటి చూపులతో ననుగ్రహించుచు బోయెను. అట్లు పోవునపుడు కంసునిచాకలి యొకడు చలువచేసి పళపళ మెరయుచుండిన వస్త్రములను దీసికొనిపోవుచుండుట గని కృష్ణుడు ఓరిచాకలీ నీవెవరవు ఈ వస్త్రములందు నాకు కావలసినవి యిచ్చెదవా యని యడుగ, నారజకుడు తానట్లు యిచ్చుటకు వీలుపడదని మన్నింపైనను వేడుకొనక, నీ తండ్రికాలమున నిట్టి వస్త్రముల గట్టితివా? అడవియందు బుట్టి పెరిగి ఆవుల మేపుచుండువాడ వగుటచేత నీకు మర్యాద తెలియకున్నది. అదియును గాక పసివాడవుగ నున్నానని మన్నించితిని. నీవు బలాత్కారముగ నీవస్త్రముల దీసికొనుటకు యత్నింతువేని నీప్రాణమే పోవును. జాగ్రత్తగ నుండుము అని ప్రేలెను. ఈమాటలను వినుచుండిన బలరాము డాగ్రహించి వానిమీద పడజూచెను గాని కృష్ణమూర్తి వలదని వారించి, చాకలి నుద్దేశించి వస్త్రములిచ్చెదవా, యీయవా చెప్పుమని ఖండితముగ నడిగెను. వాడందులకు ఒక్కపర్యాయము చెప్పిన బుద్ధిలేదా? ఈవస్త్రము లిచ్చినను నీవు వీనిగట్ట నర్హుడవుకావని తెలియవా? చింపివస్త్రములు, కంబళి, మురికి, దుర్గంధములతోగూడిన వస్త్రములు కట్టుకొను మీవంటివారు యీవస్త్రము లడుగుదురా. ఇట్లడుగుటచేతనే నీకు బుద్ధిలేదని తెలియుచున్నదనెను. శ్రీకృష్ణుని యనుచరులు కంససేవకుని కింతటి దురభిమానమని యనుకొనుచుండగా స్వామి యీయవా యని యడుగుచునే వానిశిరసును తన నఖములతో గిల్లి పారవేసెను. ఆచాకలవాని యనుచరులు నానాముఖముల బారిపోగా కృష్ణుడావస్త్రములందు వలసినవాటిని ధరించి అన్నకునిచ్చి తోడిబాలురకు గట్టబెట్టి మరియును కొంతదూరము పోవగా నొకవాయకుడు వీరలగని విచిత్రవర్ణములతో గూడిన దివ్యతరమైన ఉడుపులను యిచ్చెను. కృష్ణబలరాము లాదుస్తులను ధరించిరి. వానికి దేహానంతరము సారూప్యము కలుగునట్లును, ఈదేహమున నైశ్వర్యము సకలేంద్రియపాటవము దేహకాంతి యింక ననేకభోగములు గలుగునట్లు కృష్ణు డనుగ్రహించెను. భగవద్విషయమున శ్రద్ధాభక్తులతో మెలగినయెడ నాతడు ప్రీతుడగును. శ్రియఃపతియు నిత్యతృప్తుడును అగుటచేత వానికేమి యీయజాలుదుమని యోజింప నక్కరలేదు. భగవద్గీత 9 అధ్యా॥ 26 శ్లో॥

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation, Kolkata. Digitization: eGangotri.

భక్తితో వానికేమి సమర్పించినను అంగీకరించును. భగవంతు డీరీతి దుష్టనిగ్రహ శిష్టప
రిగ్రహముల స్వల్పకాలముననే చేసి చూపెను. పిమ్మట వారు సుదాముడను మాలాకా
రునింటికి బోగా నాతడు బలరామకృష్ణులంగాంచి ఆదిశేషుడును పరమాత్మయు తనగృ
హమునకు దయచేసిరనియు, వారితోడి బాలురు పుణ్యశాలులనియు భావించి సాష్టాంగ
ముగ నమస్కరించి వారిని ఉచితాసనములం గూర్చుండబెట్టి తాను కంసునికొరకు చేసి
యుంచిన వెలగలమాలలను శ్రీకృష్ణబలరాములకును గోపబాలురకును సమర్పించి యింత
కంటె నెక్కువైన పదార్థము సమర్పించుటకు లేదుకదా యని చింతించి త్వమేవశరణం
మమ యని కన్నీటినుంచెను. భగవంతు డప్పుడు సంప్రీతుడై నీకేమి వరముకావలయునని
యడుగగా నాసుదాముడు స్వామీ! నేను శునకము క్రిమికీటాదులు మొదలగునీచజన్మ
ముల బడసినను నీచరణములం దచంచలభక్తిమాత్రము కల్గున ట్లనుగ్రహింపుము. అంత
మాత్రమేకాను. మీచరణభక్తి గల భాగవతులందును భక్తి కల్గించుము. సర్వప్రాణుల
కును సుహృత్తై యుండున ట్లనుగ్రహింపుము అని వరము లడిగెను. స్వామి వాడడిగిన
వరములిచ్చి, సుదామా నీవు భక్తుడవు ఇట్టివాడవగు నీసంతతి వృద్ధి కావలయు. అనంత
రి యశస్సుతో గూడినదిగ నుండవలయు. నీవును దీర్ఘాయుష్మంతుడవై పిమ్మట ముక్తి
నొందుమని యాశీర్వదించి, అచటినుండి బయలుదేరి సాక్షాన్మన్మథమన్మథుడై పోవుచుం
డి, మార్గమున పొట్టిదై యౌవనవతియై ముఖముమాత్రము అందముగనుండిన యొకస్త్రీ
తనచేత నవరత్నఖచితమైన గిన్నెయందు సువాసన గల గంధమును దీసికొనిపోవుటను
జూచి, చిరునవ్వుతో ఓసీ! నీవెవ్వతెవు, నీపేరేమి, నీచేత నుండునదేమి, 'నీవు దీని
నెవ్వరికై తీసికొనిబోవుచున్నావు, అబద్ధమాడక సత్యము వచింపుము, దీనియందు మాకు
కొంతయిమ్ము కర్చుఅగునని తలపకుము, దానిఫలము తోడనే పొందుదువు అనిచెప్పెను.
భగవంతుని మందస్మితము దానిమనసునచొచ్చి మనసును త్రిప్పెను. అతని హాసము శృం
గారమును గల్గించెను. ఆస్త్రీ జన్మాంతర పుణ్యవశమున శ్రీకృష్ణుడు భగవంతుడని తలచి
జాగ్రతతో బదులు చెప్పెను. స్వామీ: ఈచందనము కంసునికై తీసికొని బోవుచున్నా
ను నిత్యమును నిట్లే దీసికొని పోవుచుందును. నేను వానిదాసినై యుంటిని. మిమ్ము ద
ర్శించిన యీక్షణమునుండియు మీదాసురాల నైతిని. అందుచేత కొంతమాత్రముకాదు.
ఈచందనమునంతయు నుపయోగించికొనుడు. మన్మథుని తండ్రియు మన్మథరూపుడు
ను అగు నిన్నుజూచి నాబుద్ధికి అట్లుతోచినది. అని కుబ్జచెప్పిన మాటలు విని స్వామి నీ
కేమి కావలయునని యడిగెను. అందున కామె, దీనవత్సలా. నాకేమియును తోచలేదు.
మీదయమాత్రి ముండవలయునని కోరెను. పిమ్మట శ్రీకృష్ణమూర్తి చందనమును అన్న
కును గోపబాలురకును యిచ్చి తానును పూసికొనెను. కుబ్జ చందనస్వీకార ఫలముగ
శ్రీకృష్ణుని అంగసంగమడుగగా నాతడు యిది యిట్లగునని తెలిసియుండిన చందనము

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation, Kolkata. Digitization: eGangotri.

పూసికొనియే యుండవని యెంచి సత్యసంకల్పుడుగాన దానివక్రములను సరిపరుపనెంచి దాని కాలియందలి రెండు పెద్దవ్రేళ్ళమీద తనరెండు పెద్దవ్రేళ్ళనుంచి ఆదిమి, దాని గడ్డమును తనరెండు వ్రేళ్ళతో పట్టి పైకెత్తగా దానివక్రములు పోవుటయే కాక మహాలక్ష్మితో సమానమయిన సౌందర్యము గలదాయెను. శుక డనెను. అనన్యభావముతో భక్తి చేసిన ఫలము గలదని స్వామి తెలిపిరి. ఏయే అవయవము లెట్లెట్లుండవలయునో అట్లట్లె యాయెను. రంభోర్వశీలిలోత్తమలో మహాలక్ష్మియో యనునట్లాయెను. పిమ్మట, ఆమె స్వామీ. ఈవక్రశరీరముతో మీతోడి సౌఖ్య మెట్లు పొందుమునని తలచియుంటిని. ఇపుడు నేనెవతెనో తెలియజాలకున్నాను. ఇట్టి రూపమును బొందితిని. మీరు చందనమడిగితిరి. నే నంగసంగ మడిగితిని. నేనిచ్చిన చందనము బూసికొని నా వక్రములం బోగొట్టితిరి. అచిరకాలమున ఫలము కల్గునని చెప్పియుండుటచేత మాయింటికి వచ్చి నాకోర్కె దీర్చిపోవలయునని చెప్పి స్వామి కొంగు పట్టి యాడ్చెను. నడివీధియం దిట్లు చేయదగదని దానితో చెప్పి, యిపుడేమి చేయనగునని తోడివారల నడుగ వారు కృష్ణా: నీవుచందనమును బూసికొనునపుడే ఆసంగతియోజించియుండవలయు అట్లుచేయక అంగసంగమునకు సమ్మతించితివి. ఆమెవక్రములసహా పోగొట్టితివి. అందుచేత నామె చెప్పినట్లు ఆమె యింటికి బోవలసినదియే యనిరి. అప్పటికని స్వామియోజించు చుండగా నామె స్వామీ. సద్యఃఫలమని చెప్పి యిట్లుపోవుట న్యాయముకాదు. నీరూపమును జూచి నీదాసురాలి నంటిని. ఇపుడు నేబిలువ రానని చెప్పుట మీవంటిఘనులకు తగునా ఆడినమాట తప్పరనికదా నమ్మియుంటిని అని బలాత్కరింప నారంభించెను. శ్రీకృష్ణమూర్తి దాని నావలపొమ్మని ధిక్కరించి పల్కి మరల వచ్చెదనని చెప్పి వెడలిపోయెను. కృష్ణు డట్లు చెప్పిపోగా నాసుందరి అయ్యో కృష్ణుడు మరల నన్ను వెదకికొని వచ్చుటకు నేను రూపవతినా ధనవంతురాలనా? బ్రహ్మదేవునికని ప్రార్థించినను దొరకని యతని నే నెందు వెదకుదును అని యేడ్వనారంభించి, అయినను అతడసత్య మాడునని తోచలేదు వచ్చును. మూడుదినములు నిదానించి చూచెదనని తీర్మానించుకొని ఊరడిల్లెను.

శ్రీకృష్ణమూర్తి సుదామునింటినుండి వెడలి కంసుని ధనుసును జూడబోవగా, వసుదేవునికి నందగోపునికి పుత్రుడగుటచేత నచటిజను లతని బహుమర్యాదతో ధనురాశగశాలలోనికి బిలుచుకొనిపోయి శివధనుసును దర్శనము చేసికొనుమని చెప్పిరి. శ్రీకృష్ణమూర్తి ధనువిదేనాయని యడుగుచు అచట నుండినవారు హాహాకారములు సేయుచుండగా దాని తన వామహస్తముతో నెత్తి యెక్కుపెట్టి వేడుకతో నీడ్వగా నాక్షణమునందావిల్లు, రామునిచేతి శివధనుసువలె, విరిగెను. కంసుడు పరమశివుని నారాధించి యతని యనుగ్రహమున బడసిన ధనుసును శ్రీకృష్ణమూర్తి, మదపుటేనుగు చెరకుగడను విరచిన

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation, Kolkata. Digitization: eGangotri.

ట్లు, అనాయాసముగ విరువగా పిడుగువంటి శబ్దముగలిగి బలరాముడు గోపబాలురు మొదలగు ప్రాణికోటిని వడకించెను. పురజనులు అనర్థమేమో సంభవించెనని భావించి తమతమగృహములకు బోయి తలుపులు మూసికొనిరి. కంసుని కీసంగతి తెలిసి రేపు కృష్ణుడిట్లె తన్ను జంపునని నిశ్చయించుకొనెను కృష్ణుడు తనయొద్దవచ్చునట్లును తన్నుజంపునట్లును స్వప్నముగని అల్లాడుచుండెను. ఈసంగతి యిటు లుండగా నందగోపుడు యశోద మొదలగువారు అయ్యో రేపు కంసుని చూడవలయునే కృష్ణుడు చిన్నవాడగుటచేత వానివయసు తగినట్లు నడువవలదా వాని విరోధము చేసికొననగునా సాయంసమయమున బోయినవాడింకను రాకున్నాడు అని కృష్ణునిగూర్చి పరితపించుచుండిరి. అపుడె కృష్ణుడు రాగా వారతని నడిగి జరిగిన సకల వృత్తాంతములును తెలిసికొనిరి సూర్యోదయానంతరము కంసుడు పిలువ నంపగా కృష్ణ బలరాములు పోయిరి. కంసు డున్నతాసనము నధిష్ఠించియుండగా నతని బంధువులును మహర్షులును రాజులును పురజనులును స్త్రీలును ఉచితాసనములం గూర్చుండియుండిరి. శ్రీకృష్ణబలరాములు వచ్చునపుడు రంగద్వారమున కువలయాపీడమను యేనుగు అడ్డపడియుండి, మావటివాని సంకేతమును తెలిసి యా యున్నతమయిన యేనుగు తన తొండమున నుంచుకొనియుండిన యినుపరోకటితో కృష్ణునివీపుమీద మోదెను కృష్ణుడారోకటిని దీసికొని మోదగా నాయేనుగు క్రిందపడెను. కృష్ణుడు యేనుగుమీద కాలుంచి తన్ని, దాని దంతమును దీసికొని సమభాగుడగు అన్నను సహా మరియొక దంతమును దీసికొమ్మని చెప్పి యిరువురును దంతములతో నొక్కొకదెబ్బవేయగా నాయేనుగ చచ్చెను. కుంజర మేపాటిదై యుండినను సింహమునకేమి భయము అట్లె కృష్ణమూర్తి కువలయాపీడమను యేనుగును సింహవిక్రమమున జంపి మావటివాండ్రనెల్ల బరిమార్చెను మావటివాండ్రతోడ నేనుగునుగూల్చి దానిదంతమును భుజములందు దాల్చి కృష్ణ బలరాములు గోపబాలురతోడ మల్లరంగమున బ్రవేశించిరి. శుకుడనెను, పరీక్షి న్మహారాజా! గమనింపవలసిన ఘట్టమిది కువలయాపీడమును జంపినతోడనే చేతికి తెల్లదంతమేల వచ్చెననగా, వారు దానిని జంపిన కీర్తి నెత్తుకొని పోయిరి. కంసు డున్నతాసనమున నుండగా నెల్లవారు ఉచితాసనము లందుండిరి. రామకృష్ణులు ద్వారమున ఘనకార్యమొనర్చి నిశ్చింతగను, నిర్భయముగను వచ్చిరి శ్రీకృష్ణుని జూడగా చాణూరముష్టికులకు తమపాలి పిడుగుగ దోచెను. సాధారణులకు రాజలక్షణములతోడ పురుషోత్తముడై తోచెను. స్త్రీలకు మన్మథుడై తోచెను. గోపాలురకు బంధువైతోచెను. రాజులకు శాసకుడైతోచెను. తలిదండ్రులకు బిడ్డయైతోచెను. కంసుడు నారదులు చెప్పినట్లు తనకుమృత్యువని భావించెను. తత్వమెరుగని వారు పాపి కంసుని ముందు యీబిడ్డలను జూచి జాలిబుట్టుచున్నదని య

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation, Kolkata. Digitization: eGangotri.

నకొనెను మహాత్ములు పరబ్రహ్మమని తలచిరి. యాదవులు తమకులమున నవతరించినట్లు తలచి ఆనందించిరి. ఇట్లు వారు వారు తమ తమ మనోబుద్ధులకు దగినటుల. పూర్వకర్మానుసారముగ దలచిరి. ఒకరని యిట్లు స్మరించిరి. శ్రీకృష్ణుని ముంనుంచుకొనియుండెను మన్మథుడు తనకుగల బాణముల నన్నిటిని బ్రయోగించి తనసామర్థ్యమును జూప సిద్ధమైనాడని స్త్రీలు తలచిరి. సంసారమునదగిలి భగవద్భక్తి గలవారగు పెద్దలు యీతని కటాక్షవీక్షణము మన సర్వసంసారార్ణవతరణమని భావించిరి. మల్లులు మహాప్రళయకాలమున సర్వసంహారార్థమై వచ్చిన రుద్రునిగ భావించిరి. జననీజనకులు పాలుత్రాగిన పసని యింకలేదని తలచిరి. గోపబాలురు స్నేహితుడని తలచిరి. యోగులు ఉపనిషత్తులకు అందనివాడని, వేదవృక్షముయొక్క ఆకుల చిగురని భావించిరి. సర్వసంహారమూర్తి యగు నీతని జూచి తనరాజ్యలక్ష్మి భయపడి తొలగిపోయెనేమోయని యోచించి కంసుడు తన చుట్టుపట్ల జూడ నారంభించెను. ఎప్పుడును పాలు పెరుగు వెన్న నేయి మొదలగు పదార్థములను సమర్పించుచుండిన నందుడు క్రొత్తవస్తువును కంసునికి సమర్పింపదలచి శ్రీకృష్ణమూర్తిని దెచ్చెనోయని పురజనులు తలచిరి. అజ్ఞానులుగ నుండినవారు అయ్యో ఇట్టి పసివారిని మల్లులతోడ పోరాటకు విడువవనగునా ఈ సభయందిందరుండియు నీకంసునికి ధర్మసూక్ష్మమును దెలుపకున్నారే యిట్టి స్థలమందుండనే యుండరాదు. అని లేచిరి. సభికులకు బుద్ధిలేదు బలిష్ఠులను అబలులకును యుద్ధమా. అన్యాయమును జూచు రాజు రాజా పెద్దలు పెద్దలా. కొండవలెను వజ్రశరీరులుగను నుండు మల్లులతో పుష్పశరీరులగు బాలురకు జతయా! వీరికి ఉపనయనమే కాలేదు. సములనుకదా పోటీకి విడువవలయు ఇట్టియన్యాయము జరుగుచోట నుండరాదు అని స్త్రీలు చెప్పుకొనిరి పిమ్మట బలరామ కృష్ణులు మునుపు బాగుగ నలవడియుండిన రీతిగనే మల్లులతో పోర నారంభించిరి. అట్లుపోరాడి శ్రీకృష్ణుడు చాణూరుని బలరాముడు ముష్టికుని జంపిరి. ఆ యాగ్రహమున కూటుడనువాడు రాగా బలరాము డొక్కదెబ్బతో వానిజంపెను. శ్రీకృష్ణుడు శల, తోశలకుల తలలను కాలితోదన్ని హతులగావించెను. మిగిలియుండిన మల్లులు భీతిజెంది పారి పోవగా బలరామకృష్ణులు కంసుని సమీపించిరి. రామకృష్ణులు తన్ను సమీపించుటంగాంచి వసుదేవనందనులయిన వీరుదుర్మార్గులు. ధనుసును విరిచి యేనుగునుచంపిరి. అడవినిబుట్టి పెరిగినవారు ఇట్లన్యాయముగవర్తించు టే వీరియలవాటు. వీరినితరిమివేయుడు. నందగోపునితోచేరినవారినందరిని విడువకుడు. వారి యిండ్లుకాల్చి ధన మపహరింపుడు నందగోపుడే వీరిని గాపాడుచున్నాడు. వానిబట్టి కారాగృహమునం దుంచుడు నన్ను మోసముచేసి పుత్రులను గాపాడుకొనిన దుర్బుద్ధియగు వసుదేవుని బట్టి తన్నుడు. చంపుడు. నాతండ్రియగు ఉగ్రసేనుడు వసుదేవునిపక్ష ప్రీతిగలిగి యున్నాడు. వానిబట్టి చంపుడు. అని కంసుడు తన

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation Kolkata. Digitization: eGangotri.

భృత్యుల కాజ్ఞాపించగా వినుచుండిన శ్రీకృష్ణస్వామి వీనికై యిందరు చచ్చుటకంటెను వీడొక్కడును చచ్చుట మేలని తలచి కంసుని యెత్తయిన సింహాసనముమీదికి లాఘవముగను ధైర్యముగను దుమికి వానిపైకి పోనుంకించగా కంసుడు మృత్యువాసన్నమాయెనని యు, కువలయాపీడమునకును మల్లులకును అయినగతి తనకును అగునని భావించి, అయినను ఆత్మరక్షణార్థము ప్రయత్నింప వలయునని యెంచి సింహాసనమునుండి లేచి ఖడ్గము త్రిప్ప నారంభించెను. శుకుడనెను ఆహారార్థము వేచి తిరుగు డేగవలె కంసుడు కృష్ణుని బట్టుకొనుటకును అతని గాపాడుకొనుటకును యిటునటు తిరుగుచుండెను. ఒకరిన మయమును మరియొకరు చూచుచుండగా కృష్ణమూర్తి, గరుడుడు సర్పమును బట్టుకొను నట్లు, కంసుని కేశపాశమును బట్టుకొని బలాత్కారముగ నాడించగా వానికిరీటము అడి క్రిందపడెను. పిమ్మట స్వామి వానిని త్రోయగా రంగమున బడెను. తోడనే స్వామి క్రిందికిదిగి వాని కాలితో రాచి చంపెను. అపుడు దేవవాద్యములు ఘోషించెను. బ్రహ్మరుద్రేంద్రులు మొదలగువారు పుష్పవృష్టి కురిపించిరి. రంభాదులు నాట్యమాడిరి శ్రీకృష్ణమూర్తి కంసునిజంపి తలిదండ్రులగు దేవకీవసుదేవులకు మ్రొక్కి తలిదండ్రులారా నన్ను కనియును యిట్టికష్టము లనుభవించితిరి అని కన్నీరువిడిచి తనచేతితో వారిసంకెళ్ళను దీసెను. (కృష్ణబలరాములె వసుదేవుని పుత్రులని నారదుడు చెప్పినదిమొదలు కంసు డాగ్రహించి దేవకీవసుదేవులకు మరియును సంకెళ్ళు వేసి యుండెను.) శుకుడనెను. భగవంతుడు అతిని నమ్మినవారి భవబంధమునుదీర్చును. పిమ్మట కృష్ణుడును బలరాముడును తండ్రియగు వసుదేవునింటికిపోగా వారితలిదండ్రులు ఆనందబాష్పముల రాల్చి ఆహా మీరూపము శౌర్యమువెట్టిది ఎచ్చోటనైనను బాగుగ నుంటిరికదా. ఇంకముందైనను మీవేడుకల జూతుముగాక యనిరి నందుడీసందర్భము చూచి యిక పుత్రులు తనవెంట రానందురేమో యని శంకించి, కృష్ణా యిక మనయూరికి పోవుదమా యని యడిగెను. కృష్ణుడపుడు తండ్రీ! నేను వారిబిడ్డను. కార్యార్థమై మీయొద్దనుంటిని. కనినవారుగాన వారిమనసును తృప్తిపరచవలయును. తేకున్న ఋణగ్రస్తుడ నగుదును అని చెప్పి నందాదులను సమ్మతింపజేసి కొంతదూరము వారివెంట బోయి వారిని బంపివేసెను. కంసునికి వెరచిపారిపోయిన బంధువుల బిలిపించి వారి గృహములయందు వసించునట్లు చేసి, వారుంచిపోయిన ధనముకంటె నెక్కుడుధనము కంసునిధనాగారమునుండి వారికిచ్చి, వారియిండ్ల నాక్రమించుకొనియుండిన కంసజనులను దరిమివేసి, ఉగ్రసేనుని సింహాసన మెక్కుమని చెప్పెను. అతడందులకు కృష్ణా నీవె సింహాసనమునకు తగుదువని చెప్పగా యయాతిశాప ముండుటచేత యాదవులకు సింహాసనము లేదు. అందుచేత యాదవుడనగు నాకు సింహాసనము వలదనియు నీవె యుండవలెనని చెప్పి ఉండ కొడబడుమనియు కృష్ణుడు ఉగ్రసేనునికి దెలుప నతడు కడువృద్ధుడనగు నేను రా

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

జ్యమేలు పక్షమున నన్ను జూచి భయపడువారెవరు. కప్పమెవరు కట్టుదురు. రాజ్యకా
ర్యము లెట్లు జరుగును అని శంకించెను. నేను భృత్యుడనై ప్రక్కను నిలిచియుండగ
యింద్రుడు మొదలగు దేవతలు నీవు కోరినచో స్వయముగ వచ్చి నమస్కరించి సమర్పిం
తురు అని చెప్పి కృష్ణుడు తాతకు రాజ్యము యిచ్చెను. ఎల్లవారును తమతమ యిండ్లలో
మునుపటికంటె యెక్కువ ధనములో కాపురములు చేయుచుండిరి. బలరామకృష్ణుల నా
ల్గుభుజములే ఆయూరికి కాపువలగనుండెను. ఎల్లవారును కృష్ణబలరాములను దర్శించు
చు వారిభుజములను నమ్మి సంతోషముతో నుండిరి

శ్రీకృష్ణబలరాముల ఉపనయనము, విద్యాభ్యాసము.

శ్రీకృష్ణమూర్తి కంససంహారము చేసి, జన్మమునకు ప్రయోజనమగు మాతృపితృ
శుశ్రూష చేయలేదని చింతించి, బాలక్రీడలు మీరు చూచితిరి. ఇకమీది వ్యాపారముల
ను వీరు చూడనిండనియును, త్వరలోనే వచ్చెదననియు యశోదానందులతో జెప్పి వారి
ని బంపివేసి, మథురయందు వసించుచు దుష్టనిగ్రహము శిష్టపరిగ్రహముల చేయుచుం
డెను శ్రీకృష్ణు డవతరించినది మొదలనేక ఘనకార్యములు చేసి ముగించియుండుటచే
త, నతని కెంతో వయస్సుండునని తోచును. కంససంహారమైనపు డతని కేడుసంవత్స
రముల వయసేను. అప్పటికి ఉపనయనము కాలేదు. కార్చిచ్చు మ్రింగిన, పూతనను
శకటాసురుని. తృణావర్తుని జంపిన, యమళార్జున భంగము గావించిన, అనేక గోవులు
గను బాలురుగను రూపము లెత్తిన, యమునయందుండిన కాళీయుని నూరుశిరసులందు
నృత్యము చేసినవాడును, వేణుగానముచేత గోపికలను మోహింపజేసిన పరమ సౌందర్య
మూర్తియగు పరబ్రహ్మమునకు ఉపనయనము సేయనేల. అక్రూరునికి దర్శనము నిచ్చి కు
వలయాపీడమును, కంసుని జంపినంతమాత్రమే యితడు సామాన్యుడు కాడని తెలియుచుం
డలేదా యీ సందేహము పొంద నవసరము లేదు. మాతృగర్భమున బుట్టిన కారణమున
నాకార్యము చేసి తీరవలయునని చెప్పి యదుకులాచార్యుడగు గర్గాచార్యులు రామకృష్ణు
లకు శుభదినమందు శుభలగ్నమున మంత్రలోప తంత్రలోపములు లేకుండ విధిప్రకారము
ఉపనయనము గావించెను. రామకృష్ణులకు ద్విజత్వము (బ్రాహ్మణత్వము) వచ్చెను. గా
యత్రి యుపదేశము ఆయెను. రామకృష్ణులు బ్రాహ్మణుల రాజులయొక్క ఆశీర్వా
దములను పొందిరి. కృష్ణమూర్తి భగవద్గీత 3అధ్యా॥ 21శ్లో॥వలె ధర్మమును తా ననుష్ఠించి
చూపువాడగుటచేత విద్యాభ్యాసము చేయుటకై అన్నతోడ కాశియందుండు సాందీ
పునియొద్ద చేరెను. సకలలోకములకును గురువుగనుండు భగవంతునికి సాందీపుడు గురు
వాయెను. అతని భాగ్యమేమనవచ్చును. భగవద్గీత 4అధ్యా॥ 34శ్లోకమున శుశ్రూషచే
సి విద్య తెలిసికొనవలయునని చెప్పబడుటచేత, స్వామి నిమిత్తమాత్రము అతనియొద్ద

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation, Kolkata. Digitized by: eGangotri.

ద్యనభ్యసింపనారంభించి సర్వజ్ఞుడుగాన అరువదినాల్గు దినములలో నరువదినాల్గు విద్యలను నేర్చెను. గురువు క్రొత్తపాఠమును జెప్పచుపోగా వీరును కూడచెప్పచు సర్వమును గ్రహించిరి. వారు బ్రహ్మాదులకు లేని కౌశలముతో విద్యలనేర్చిరి. ఇక మాయింటికిపొండని గురువు ఆజ్ఞనొసగగా గురుదక్షిణ కోరుమని వారనిరి. అందుకు గురువు సర్వజ్ఞుడవగు నీవు గురువనుటే గౌరవమగుచుండ నాకింక వేరు పారితోషిక మేలయని చెప్పెనుగాని వారు అనుష్ఠించి చూపవలెనని చెప్పి నిర్బంధముగ నడిగిరి. అంత సాందీపుడు తనభార్యతోడ యోజించి యితడు మహాత్ముడు అసాధ్యుడు గాన నడిగినది యిచ్చునని తలచి ప్రభాసక్షేత్రమునసముద్రమునమునిగి మృతినొందినతమపుత్రుని తెచ్చియిమ్మని యడుగగా స్వామి అన్నతోడరథమునెక్కి సముద్రమునకుబోయి సముద్రునుద్దేశించి, సముద్రుడా కొంచమైన యోజించలేదా. మునుపు రామావతారమున నేజూపిన ప్రభావమును మరచితివా అని యడిగి నీవు అన్నిటికంటెను గొప్పవాడవుకదా యని స్తోత్రముచేయగా సముద్రుడు సిగ్గుపడి స్వామీ నాకు యోగ్యతయేమియున్నది. నాకంటెను ఘనమైనది నీక్షీరాబ్ధి. అది దేవభోగ్యమైన సముద్రము. నీకు భార్యను నిచ్చి శయనించుటకు చోటుసహా యిచ్చియున్నది. అట్టియుపకారి యుండగ నేనెట్లు గొప్పనగుదును అని స్వామిని కొనియాడగా శ్రీకృష్ణుడు, సముద్రా! నాయాచార్యపుత్రుడు నీయందు మునిగి పోయెను. వానిదెచ్చి యిమ్మని యడిగెను. సముద్రుడు దండులకు స్వామీ! పంచజనుడను అసురునికార్య మది. వానిని బట్టుకొమ్మని చెప్పగా స్వామి దట్టికట్టి నీటమునిగి వానిజంపి వానియెముకను శంఖముగజేసికొని అన్నతోడ రథమునెక్కి సంయమని యను యముని స్థానమునకుబోయి ఆక్రొత్తశంఖమును పూరించగా యముడు భగవద్గీత 10అధ్యా 34 శ్లోకమట్లు లేనను మృత్యువుగనుండు భగవంతునికి భయపడి వచ్చి స్వామీ! తప్పేదియైన నుండిన క్షమింపవలయునని వేడుకొనగా శ్రీకృష్ణుడు నాయాచార్యపుత్రుని నిమ్మని యడిగి అతడు సమర్పింపగా గైకొని వానిదెచ్చి గురువునకు సమర్పించెను. గురువందులకు సంప్రీతుడై ఆహా నిన్ను శిష్యునిగ బడసినందున నిట్టిఫలము లభించెను. బ్రహ్మాదులైన నిట్టికార్యము చేయజాలరని ప్రశంసించి వివాహము చేసికొనుడని ఆశీర్వదించి పంపెను. స్వామి జయలుదేరి వచ్చునపుడు అనేకకోట్ల ప్రజలు చూచుచుండిరి. నిన్న భుజించినను నేడు మరల భుజించునట్లు స్వామిని జూచువారు మరలమరల క్రొత్తవస్తువును జూచునట్లు చూచుచుండిరి. శ్రీకృష్ణుడు మధురయందు బుట్టినవాడైనను ఆయూరు వదలిపోయి మరల వచ్చినందున ప్రజలు గొప్పవస్తువును గోల్పోయి మరల లభించినట్లతని జూచి యానందించుచుండిరి.

కృష్ణమూర్తి మధురావాసము చేయుచుండి, మున్ను తాను వేణుగానమొనర్చి గోపికలనెల్ల మోహింపజేసినదియును, వారితోడ రాసక్రీడలు సల్పినదియును, శీఘ్రముగ

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation, Kolkata. Digitization: eGangotri.

వచ్చెదనని వారికి వాగ్దత్తము జేసినదియును దలచి బృహస్పత్యవతారమగు తన మి
త్రుడైన ఉద్ధవుని బృందావనమునకు బంపగోరి యతని నుద్దేశించి, యుద్ధవా! నీవు బృం
దావనమునకు బోయి ప్రియముమున తలిదండ్రులకు నా క్షేమసమాచార మెరిగింపుము. గోపి
కలు వచ్చి నాసంగతి నడుగుదురు. వారితో నేరీతి బలుకవలయునో ఆరీతిం బలుకుము
అని చెప్పిపంపెను. ఉద్ధవుడు బృందావనముజేరి రథములో బోవుచుండగా నొక్కొక
యింటను నందగోపకుమారుని నామముచెప్పుడు వేరువిషయములేమియు అనుచుండు గోపి
కల పలుకులు వినబడెను. శుకుడనెను. బృందావనమున వృద్ధులును యౌవనులును బాలురు
ను గోపికలును సర్వకాలములందును శ్రీకృష్ణుని సంగతులందె మనసుంచినవారై యుండి
రి. ఉద్ధవుడు నందగోపునియింటికి పోగా నతడతని సత్కరించి మధురాపట్టణమున నెల్ల
వారును క్షేమముగ నున్నవారా, కృష్ణుడు నన్ను జ్ఞాపకమున నుంచియున్నాడా. అత
డు చేసిన దుడుకుతనములను సహించిన తల్లిని, అతనితోడ నాడిన బాలురను, అతడుతో
లిన ఆవులను బృందావనమును గోవర్ధనగిరిని జ్ఞాపకమున నుంచుకొనియున్నాడా అను
సంగతులను నడుగగా సర్వదా మీయందె జ్ఞాపకము నుంచియున్నాడు అందుననే న
న్నిచటికి బంపెనని ఉద్ధవుడు నందగోపుని కెరిగించెను నందగోపు డందులకు కృష్ణుని
ముఖము మరలజూతునా. ముందటివలె నతడు పెరుగువెన్నల దొంగలించునా. విద్య నే
ర్చి పెద్దవాడైయున్నాడు. అతడొక్కపర్యాయ మీయూరికి వచ్చినట్లైన నతని ముఖ
మండలమును సేవింతును. మీరట్లు సేయుదురాయని యడిగెను. ఈమాటలువిని ఆహా పరబ్ర
హ్మముబిడ్డగబడసితిరి అతనియందే ధ్యానముకలిగియున్నారు. అట్టివానిబిడ్డబాగుగనున్నా
డా యనియడిగితిరి. మీభాగ్యమే భాగ్యమని ఉద్ధవుడు నందగోపుని స్తుతించి కృష్ణు
డిచటికి రాగోరుచున్నాడనియు, వచ్చుననియు, మీరాతని జూతురనియు చెప్పెను. మ
రునాటి యుదయమున గోపికలు మరల నక్రూరుడే వచ్చెనని తలచి, యొండొరులతో
నోసీ దుష్టుడగు కంసునిమంత్రి యగుటచేత నతడును దుష్టుడేను. ఇతడెవ్వరికాపురము
ను గూల్చవచ్చెనో మున్ను మనప్రాణము నపహరించుకొని పోయెను ఇపుడితడు శ్రీకృ
ష్ణుని ధ్యానించువారిని చంపుమని కంసుడుపంపగా వచ్చెనేమొ అని యనుకొనిరి. పిమ్మ
ట కృష్ణుడు పంపగా సమాధానము చెప్పుటకై వచ్చెనని తెలిసికొనిరి. ఉద్ధవుడు గోపి
కలగని వారితో గోపికలారా: మీరు దుఃఖింతురనియు, భుజింపకుందురనియు, దలచి
ఆట్లు దుఃఖపడవలదనియు మీయొద్దకు వచ్చెదననియు కృష్ణుడు చెప్పిపంపెననెను. వా
రందుకు ఓయి! ఇక, ఆమాటలేటికి విద్యను గ్రహించిన పిమ్మట ఆచార్యునితోను, అన్న
ము భుజించిన పిమ్మట అన్నదాతతోను, దక్షిణ తీసికొన్న పిమ్మట దాతతోను, నేమి
కార్యముండును. వృక్షములతో నిండియుండునపు డాచోటికి మృగములు మొదలగునవి
వచ్చుచుండును కార్చిచ్చువచ్చి కాల్చినపు డామృగాదులం దేల ప్రవేశించును. వృద్ధా

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation Kolkata. Digitization: eGangotri.

ప్యము, విచిత్రరూపము, ఆసక్తత కలిగినవు డిట్టిస్త్రీలతో జారుని కేమికార్య ముండును. కృష్ణునికి మేమా కాలమున గావలసియుంటిమి. ఇపు డతడు మమ్ము మరచినాడు. అగ్ని సాక్షిగ వివాహమాడిన వారము కాముకదా? అనిరి. ఉద్ధవుడిందులకు సమాధానము చెప్పదలచి సమీపమునకు పోగా వారందులకు. ఓయీ దూరముగ పొమ్ము నీవు మహా యోగ్యుడవు నిన్ను బంపినవాడు తానే వచ్చియుండరాదా అని సూచించుచు భ్రమరము నుద్దేశించి, భ్రమరమా ఇటకేల వచ్చెదవు సపత్నులకుచములయందు నలంగిన పూదం డ కంటుకొన్న కుంకుమపంకమున నమరు మీసములతో మాపాదంబు ముట్టవలదు. మేము పల్లెటూరివారము పట్టణమువారివద్దకె పొమ్ము నీవు పుష్పమందలి తేనె గ్రోలి పిమ్మట దాని విడిచిపోయిన ట్లాతడు తనయధరసుధ నిచ్చి మమ్ము మోహింపజేసి పోయెను. ఇట్టి మోసగాని నెట్లా లక్ష్మీదేవి భర్తగ వరించెనో. అతని శరీరమును రూపమునుజూచి మేము మోసపోయినట్లె ఆమెయును మోసపోయి యుండవలెను అనగా వినుచుండిన ఉద్ధవుడు వారిని సమీపించి కృష్ణుడు త్వరలోనె వచ్చునని నెను. అనిన వారు అతనికిక పెరుగు వెన్న లేల. మీరుండలేదా, అమధురాపురియందుండు స్త్రీలను జూచినవాడు మావద్దకేలవచ్చును. పరమసౌందర్యవతి యగు మహాలక్ష్మికి భర్తయగువాడు మావద్దకు వచ్చునా అతనిపేరు చెప్పుచు బ్రతుకుదుము అనిరి. వారట్లు చెప్పునపుడు దీర్ఘశ్వాసము విడుచుచు కృష్ణా కృష్ణా యని పలవరించుచు నిట్లనిరి. అయ్యా మీరాతనికి మిత్రులు మీ కాతని రహస్యము లన్నియును దెలిసియుండును. మమ్మాతనికి జ్ఞాపకమున్నదా యనిరి.

కృష్ణుడు మమ్మెడబాసినది తలచువారయని దీర్ఘశ్వాసములతో నడిగిన గోపికలం గాంచి, గోపికలారా మీయట్లు భగవంతునియందు మనసుంచినవా రుండరు. యత్నించుచుండు బ్రహ్మకును మహర్షులకును నాకును మీయట్టి భక్తికుదురలేదు గొల్లవారయిన స్త్రీలైన నేమి. అనంతకథారసమును గ్రోలువారికి బ్రాహ్మణజన్మమె కలుగవలయునని నియతియేల. అట్లు భగవత్కథారసమును ద్రావని జన్మము బ్రాహ్మణజన్మమయిన నేమి ప్రయోజనము అని చెప్పి ఉద్ధవుడు గోపికలు నడచిన స్థలమునబడి పొర్లి, ఈగోపికల పాదధూళిపడి అందు మొలచిన కసవుగనయినను బుట్టకపోతినిగదా యని చింతించి, పొ నిమ్ము మరుజన్మమందయిన నట్లు కలుగవలయునని తలచెను. ఇట్టిభక్తిగల మీరు ప్రాణములతోనుండుట ఆశ్చర్యమని గోపికలను బ్రశంసించి మధురాపురికేగి శ్రీకృష్ణుని దర్శించి స్వామి నీవొక్క పర్యాయము గోపికలకు దర్శనమిచ్చి రాగూడదాయని విన్నవించెను. కృష్ణుడందులకు నేనాయూరికి పోయినపక్షమున వారు మరల నన్ను రానిత్తురా. భక్తిపాశముతో గట్టియున్నారే యని యుత్తరమిచ్చెను. అట్లు గోపికలసంగతిని యోచించునపుడు కుబ్జచేలి చందనము బూసికొని దాని యభీష్టమును దీర్చలేదనియు ఆమె

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation, Kolkata. Digitization: eGangotri.

మోసగాడని భావించుననియు దలచి, ఉద్ధవునితోడ నామె గృహమున కేగెను శ్రీకృష్ణమూర్తి తాను వచ్చుసంగతి ముందుగ తెలియపరచగనే ఆస్త్రీ స్నానమాచరించి మంచి వస్త్రాభరణాదుల నలంకరించుకొని పుష్పములను ధరించి, తాంబూలము వేసికొని, చందనతాంబూలాదులను సిద్ధము చేసియుంచి కృష్ణుని రాక కెదురుచూచుచు తలవాకిటనిలిచి,సిగ్గుచేత లోపలికిపోయి మరియును వాకిటవచ్చెను. కృష్ణు డాసమయమున ఉద్ధవునితోడ కుబ్జాగృహమునకుబోయి కొంతతడవు అతనితోగూడియే ఆమెతో ముచ్చటలాడుచుండి, పిమ్మట ఉద్ధవుని నొక్కచోట గూర్చుండ నియోగించి యేకాంతస్థలమునకు కుబ్జతోడనేగెను. దీనిరూపమునకు నేను తగుదునా యని తలచెను. లక్ష్మీపతియగువానికి చందనమిచ్చి అంగసంగము నడిగితి. ఇతనినెట్లు మెప్పింతునని కుబ్జయోజించుచుండగా స్వామి కుబ్జ యిపుడేల సిగ్గుపడెదవని అందమయిన కంకణములుగల చేతినిబట్టి యిటురమ్మని పిలచెను. కుబ్జ తపమాచరించలేదు. యాగము చేయలేదు. వేదాంతవిచారము చేయలేదు. భక్తితో చందనమిచ్చిన ఫలమేను. ఆమెయొక్క పుణ్యలేశఫలమే స్వామి బలాత్కారముగ గూర్చుండబెట్టుకొనెను. ఆస్త్రీ యపుడు శ్రీకృష్ణుని చేతిని తన హృదయమునందును కండ్లయందును అద్దుకొనెను. అతని పాదమును అద్దుకొనెను. సాధారణపురుషుని యంగసంగముచేత మన్మథతాపము దీరనట్లు గాక భగవంతుని యంగసంగముచేత ఆధ్యాత్మికాధిభౌతికాధిదైవికతాపము లడగును శ్రీకృష్ణు డామెగృహమున రెండుమూడు దినములుండి ఆమెనెట్లు తృప్తురాలిని జేయవలయునో అట్లుచేసి తనగృహమునకేగి కంసవధానంతర మక్రూరునింటికి వచ్చున ట్లతనితో చెప్పియుండిన మాటను దలచి అన్నతోగూడి యచటికిపోయెను. అక్రూరు డపుడు స్వామియింతను తనగృహమునకు రాలేదని యెంచి, కృష్ణా త్వమేవ శరణమ్మనినవారినికాపాడుదునంటివి,ఆమాట మరచితివాయని చింతించుచుండెను.కృష్ణబలరాములువచ్చుటగని వారి నేకవిధముల బూజించి భగవత్పాదధూళి పడుటకు భాగ్యములేని యీయింటిని విడువ నుద్యుక్తుడనై యుంటిని. నే దలచినట్లుగాక యీగృహము మహాభాగ్యము చేసినదేను. నీరాక బ్రహ్మయు, దేవతలును పితృదేవతలును వచ్చుటతో సరియగును. (అనగా అన్నియునీవే నీస్వరూపమేయనిభావము.)నీపాదధూళిపడకదా గంగ త్రిజగత్పావనియాయెను. అట్టిధూళిపడని యీగృహమునకు ప్రయోజనములేదని యుండ నిట్లు తటస్థించెనేమిభాగ్యము. ఇపుడే నాగృహ మొకగృహమాయెను అని యిట్లు స్తుతించుచుండు అక్రూరుని జూచి కృష్ణబలరాములును, ఉద్ధవుడును విస్మితులైరి కృష్ణమూర్తి రెండుదినములుండి బయలుదేరగా నక్రూరుడందులకు సమ్మతింపక ఉండుడుం డనుచుండెను. నాకు వేరుకార్యములేదా ఎన్నిదినము లిచ్చట నుందునని స్వామి యడుగగా, వివేకముగలవాడు నిన్నెపుడును విడిచియుండడని అక్రూరుడు ఉత్తరమిచ్చెను. కారణమేమని కృ

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation Kolkata. Digitization: eGangotri.

ష్ణుడుగగా, స్వామీ ఒక్కొక్కవిషయ మొక్కొక్కయింద్రియమునకు సుఖము గలి
గించునట్లుగాక నీవిషయము సకలజ్ఞానేంద్రియ కర్మేంద్రియములకును సుఖము గలిగించు
చున్నది. అందుచేతనిన్ను విడువజాలనని చెప్పి యక్రూరుడు కృష్ణుని గాఢాలింగనము చేసికొ
నెను అక్రూరుని కుంతున్నవనలెనని యోచించి యతని నొకకార్యార్థము పంపి తానుతనగృహము
నకు బోవదలచి కృష్ణమూర్తి యతనితో నిట్లనెను. అక్రూరా పాండవులను కౌరవులుహిం
సించుచున్నారు. నీవు హస్తినాపురమునకు బోయి ధృతరాష్ట్రునితో నామాటగ నిట్లు చెప్పు
ము. ధృతరాష్ట్రమహారాజా పాండవులు తండ్రి లేనివారనియు, అనాథలనియు భావింపవల
దు. వారు నాయత్తబిడ్డలు. వారికేమైన హానికలిగెనేని మీకు కష్టము వాటిల్లును. నీవు
దుర్యోధనాదులం దత్యంతపక్ష ముంచి పాండవులను ద్వేషించుచుండునట్లు వింటిని. నీ
పుత్రులైననేమి? పాండుపుత్రులైననేమి? నీవాభేదము పాటించకుంటివేని ఇహపరములందు
ను చెడుదువు, అని యిట్లు కృష్ణుడు చెప్పగా అక్రూరు డాసందేశమును ధృతరాష్ట్రుని
కెరిగించి మగుడివచ్చి జరిగిన సంగతులను కృష్ణుని కెరిగించెను. భర్తృవియోగమున గుం
దిన అస్తిప్రాప్తులు తండ్రియగు జరాసంధునితో మొరపెట్టగా నతడు ఉగ్రుడై పదు
నేడక్షౌహిణీసైన్యములతోడ వచ్చి మథురాపట్టణమును ముట్టడించెను. కృష్ణు డాసంగ
తి తాతకుచెప్పి అన్నతోడ యుద్ధమునకుబోయి వాని గెలిచి పంపెను. జరాసంధు డి
ట్లె పదునేడుమారులు యుద్ధమునకువచ్చి యోడిపోయెను ఒకపర్యాయము కృష్ణుడు భ
యపడి పారిపోయినట్లుపోయి కరవీరపురాధిపతియును తానె వాసుదేవుడనని యహంకరిం
చినవాడును అగు సృగాలవాసుదేవు డనువాని జంపి, గోమంతపర్వతము నెక్కి అచట
నుండిన విగ్రహరూపుడైన భగవంతుని దర్శించెను. (వైకుంఠనాథుని కిరీటమును బలిచ
క్రవర్తి అసురావేశముచేత గొనిపోవుచుండగా స్వామి దాని తెమ్మని గరుడుని బంపె
ను. గరుడుడు దానిని తెచ్చునపుడు పర్వతముమీద నుండిన స్వామి కాకిరీటము నుంచ
గా వైకుంఠనాథు డావిగ్రహముసహా తానే యగుటచేతను, కలికాలమున తనయవతార
ము లేకుండుటచేత తనప్రతినిధిగ కిరీట ముండవలసినదేయని తోచినందునను, ఆవిగ్రహ
మునకే. యుంచియుండనిమ్మని గరుడుని కాజ్ఞాపించెను. ఆకిరీటము అనిరుద్ధునిపుత్రు
నికిని, అట్లె పరంపరగవచ్చి యిపుడు తిరునారాయణస్వామికి వచ్చియున్నది. అదియే
మేలుకోట చెల్వపిళ్ళకు వైరముడి యనబరగుచున్నది.) ఆకిరీటమును ధరించిన స్వామినే
కృష్ణమూర్తి దర్శించినది. పిమ్మట నారదుని ప్రోత్సాహమున కాలయవనుడనువాడు మ
థురాపట్టణమును ముట్టడించగా, జరాసంధుడుసహా మరల యుద్ధమునకు వచ్చుననియు,
తామిరువురితో పోరవలసియుండుననియు, అందుచేత ప్రజలను సురక్షితమైన ప్రదేశము
న నుంచవలయుననియు దలచి, కృష్ణమూర్తి విశ్వకర్మచేత సముద్రమధ్యమున పన్నెం
డుయోజనముల వెడల్పును, ప్రాకారముగలిగిన నవరత్నఖచితమైన యిండ్లనుగలిగిన ద్వార

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

కాపట్టణమును నిర్మింపజేసి, అందు భగవద్గీత 7 అధ్యా॥ 14 శ్లోకమట్లు మాయచేత నివరించుచుండిన సకలప్రాణులను తెల్లవారునప్పటికి ఆపట్టణమున జేర్చి, మాంధాతపుత్రుడును, ఇక్ష్వాకు వంశజుడును, సత్యసంధుడును మహాజ్ఞాతియు నగు ముచుకుందుని నిదురలేపి మోక్షమీయువాడెననియు, యానఘ్నుడు చావవలయుననియు దలచి కాలయవనునికి భయపడినట్లు పారిపోయెను. మున్నొకకాలమున దేవాసురయుద్ధము జరిగినపుడు ముచుకుందుడు దేవతలకు సహాయముచేసి యలసియుండుటచేత నిద్రపోవువలయును, నిద్రపోవుపుడు సంధ్యాద్యనుష్ఠానములు చేయనిదోషము కలుగకుండుటకును, తన నిద్రాభంగము గావించినవాడు భస్మమగునట్లును దేవతలచేత వరమువడసి యొకగుహయందు దీర్ఘకాలముగ నిద్రించుచుండెను. కృష్ణుడాగుహలోపలబోయి నిదురించుచుండిన ముచుకుందునిపై తనపీతాంబరమును గప్పగా యవనుడును లోపలప్రవేశించి ఓరి చోరుడా యిందు నిదురించునట్లు నటించెదవాయని కాలితో తన్నగా ముచుకుందుడు లేచి వానిజూచెను. అతనిదృష్టి పడినతోడనే యవనుని శరీరమునుండి యగ్ని వెడలి వానిదహించి భస్మముగావించెను. ముచుకుందుడు పరియొకప్రక్క జూచి శ్రీకృష్ణమూర్తిని దర్శించి స్వామీ! భగవద్గీత 18అధ్యా॥ 61శ్లోకమట్లు నిద్రించుచుంటిని. నన్ను లేపి కటాక్షించితివని చెప్పి, ఆనందించి ఆనందబాష్పములతోను గగుర్పాటులతోను అనేకశాస్త్రములతో గూడిన స్తోత్రము జేసెను. అందొక్కసంగతి యేమన, ఈశ్వరా! నీమాయకేమిశక్తి. మాయయను తెరమరుగున నుండుటచేత ప్రాణులు చెడుచురుకదా? ఈసుఖములందు కపట సుఖమున్నదా సుఖార్థము వివాహము చేసికొనును. అందువలన నెందరికి విరోధము కలుగునో సుఖముకలుగునో, అన్నవస్త్రములనుసహా సరిగా ననుభవింపక ధనమును వృద్ధి చేయగా పుత్రుడు నాభాగము నాకిమ్మనును. ఇట్టి విషయములంచే సుఖమున్నదని భావింతురు. ఇదియే నీమాయ. నాకు యేజన్మము వచ్చినను వచ్చుగాక. నీ పాదారవిందములందలి భక్తిమాత్రము కలుగునట్లనుగ్రహింపుము. వివేకి సంసారబంధమును బోగొట్టు నిన్నాశ్రయించి విషయసుఖముల గోరునా (ముప్పదిమూడువేల సంవత్సరములు ఆయువీయగా ఋషి వేడ్చెను.) ప్రకృతిబంధమోచకుని దర్శించి సంభాషించి, ఆలింగనముగావించి యానందమును బొందుచున్నానని అల్లాడెను. కాన నీపాదారవిందసేవయు నిన్నారాధించి నీకటాక్షమును బొందుటయు చాలును. వేరుప్రయ మేమియు నడుగజాలనని. అనగా మోక్షమిమ్మని భావము. ఇట్లడిగిన ముచుకుందునిగని నీ వీక్షత్రియజన్మము వదలి మరుజన్మమున మహాబ్రాహ్మణుడవై జన్మించి మహాజ్ఞానివై పలువుర నుపదేశించి పిమ్మట మోక్షముపొందుము. అట్లై భగవత్సంకల్పమని తెలుపగా, అనేకజన్మములకుగాక మరుజన్మమున నీయవి స్వామి చెప్పినందులకు ముచుకుందుడు సంతోషించిగుహ వెలుపలకచ్చి తపమాచరించెను. కాలయవనుని సైన్యములు మ్లేచ్ఛులుతమయూరును ము

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation Kolkata. Digitization: eGangotri.

ట్టడించియుండగా స్వామి వారినెల్ల జంపెను. ఇది విని జరాసంధుడు యిరువదియూడ క్షౌహిణీసైన్యములతోడ రాగా స్వామి భయపడినట్లు పారిపోయి గోమంతపర్వతము నెక్కెను. పదునొకండు యోజనముల ఉన్నతమైన యాపర్వతమునకు జరాసంధుడు నిప్పంటించి చచ్చెనని తలచి పోవుచుండగా స్వామి దిగి వానివెంబడించి జయించి ద్వారకానాథుడై యుండి, పాండవులు లక్క-యింటగాలి చచ్చిరనుమాట విని ఆసంగతి నరయుటకు కృతవర్మను హస్తినాపురికి బంపెను. అతడు పోయివచ్చి స్వామీ నీయనుగ్రహము గలవారు చావరని చెప్పెను. వారు ద్వారకయందు వసించుచుండునపుడు రైవతుడను రాజు రేవతియను నామెను బలరామునికిచ్చెను. కృష్ణుడు భీష్మకుని కూతురు రుక్మిణిని వివాహమాడెనని శుకుడు చెప్పగా పరీక్షిత్తు మాస్వామి వివాహమును విస్తారముగ జెప్పుమని కోరెను.

రుక్మిణీకల్యాణము.

శ్రీకృష్ణుని వివాహవిషయము విస్తారముగ జెప్పవలయునని పరీక్షిత్తు అడుగగా శుకుడు రాజా. అట్లే తెలిపెదనని చెప్పనారంభించెను. విదర్భదేశమున కుండినమను పట్టణమును భీష్మకుడనురాజు పాలించుచుండెను, అతడు మహాదాతయు, జ్ఞాతయునై యుండెను అతనితో దేవేంద్రుడుసహా సరిపోలకుండగ నిక భూపాలుర సరిసత్తురా. అతనికి రుక్మి, రుక్మరథ, రుక్మబాహు, రుక్మకేశ, రుక్మమాలి యను యేవురుపుత్రులును రుక్మిణి యను కూతురునునుండిరి. రుక్మమనగా బంగారను అర్థముగాన ఆపేరుకాపేరు పెట్టబడెను. అందు కడపటిదియగు రుక్మిణి మంచిబాలిక. ఇతరులు చెడ్డవారాయనిననట్లుకాదు. ఈమె అ అనిచెప్పబడు భగవంతునిభార్య. సర్వాంగసుందరి జగన్మోహిని. బ్రహ్మవలకరచరణము లాడుట యీమెవలననె. ఈమె భగవంతునికి తగ్గినదై బ్రహ్మములకు హైచ్చనదై యుండును లక్ష్మ్యవతారము ఇన్నివిశేషములతో గూడినది. భీష్మకుడు తనజ్యేష్ఠపుత్రుడగు రుక్మియందు రాజ్యభారముంచి తనయొద్దకు వచ్చుచుపోవుచుండు పెద్దలతో బ్రహ్మవిచారము సేయుచుండెను. భీష్మకునియొద్దకు మహాజ్ఞానులు తత్వజ్ఞానులువచ్చుచుందురు. భగవద్గీత 0అధ్యా॥ శ్లో॥ వలెవారు ద్వారకానాథుని సేవర్శించుచుందురు. ప్రతిదినము వచ్చుచుండు బ్రాహ్మణుడు కొన్నిదినములుగ రాకపోగా రాని కారణమేమని భీష్మకుడడిగెను. అందుకాతడు భగవద్గీత 4అధ్యా॥ 8శ్లోకమున పరిత్రాణాయ సాధూనాం అనిన పరమాత్మ ద్వారకయందు చాడుకొనుచున్నాడు అతని దర్శింపబోతినని యుత్తరమిచ్చెను. భీష్మకుడామాటలు విని అతని పుత్రునిగబడసిన తల్లిదండ్రుల భాగ్యమేమని, ఆనంద బాష్పములతో నానందించు చుండెను. సాధారణముగ నొక డొకని పొగడించు నెడల వారివారికి హితులగువారిని వారువారు ప్రేమించుచున్నారని యెన్న

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation, Kolkata. Digitization: eGangotri.

వగును. కృష్ణునివిషయ మట్లుగాక వచ్చువారెల్లరును అతనినే వర్ణించుటచేత నతనియం దనేక కల్యాణగుణము లున్నవని రుక్మిణి భావించి యతని పెండ్లాడదలచెను.

ఆంధ్రభాగవతమున

కం॥ లలితశ్రీగేహమునకుం, జనుదెంచుచు నున్న యతిథిజనులవలనఁ గృ।
ష్ణునిరూపబలగుణాదులు, విని కృష్ణుఁడు దనకుఁ దగినవిభుఁడని తలఁచెన్॥

ఆమె యతని దనకు సదృశునిగ భావించెను మరియు నతని అసదృశుని=అనగా అ అని చెప్పబడు విష్ణుసదృశునిగ తలచెను రుక్మిణీదేవి కృష్ణుని వివాహమాడవలయునని తలచినంతనే ప్రయోజనమేమి. బంధువు లియ్యకొనవలదా (ఒకానొక పేదబ్రహ్మచారి యొక శ్రీమంతుని పుత్రికనుచూచి వివాహమాడదలచి నిశ్చయముచేసికొని ముహూర్తమును నిర్ణయించి బంధువులకెల్లను శుభలేఖలవ్రాసెను. శ్రీమంతునికి అల్లుడుకాబోవుచున్నాడని యు తామునహా బంధుత్వము కలుపుకొనవలయుననియు తలచి దూరబంధువులెల్లరును వానివివాహమును జూడవచ్చి యాబ్రహ్మచారియింటికి పోగా నచట మంచిదీపమయిన నుంచియుండలేదు వారదిచూచివిస్మితులై బ్రహ్మచారిని బిలచి వివాహవిషయ మేమనియడుగ వాడు, బంధువులారా! వివాహమనుటకు రెండు విషయములు ముఖ్యములు. ఆ దేమన వరుడు వధువును ప్రేమించుట. వధువు వరునివరించుట. నేనిపుడా బాలికను వరించితిని గాన వివాహము అర్ధభాగము నిశ్చయమాయెను. మరియొక అర్ధభాగము బంధువులగు మీరే నిశ్చయింపవలయుననెను.) రుక్మిణి వివాహ విషయ మట్లుగాక, బ్రహ్మములచేత ధ్యానింపబడు స్వామియు రుక్మిణిని దలచుచుండెను.

ఆంధ్రభాగవతమున

కం॥ ఆలలనరూపుబుద్ధియు, శీలము లక్షణము గుణముఁ జింతించి తగన్।
బాలారత్నముఁ దనకి, ల్లాలుగఁ జేకొందుననుచు హరియుందలఁచెన్॥

ఇట్లిరువురును వివాహకాలము నెదురుచూచుచుండిరి. భీష్మకు డపుడు కూతురికి వివాహము చేయవలయునని యోచింపగా రుక్మియనువాడు యెవరి కీయదలచితివని యడిగెను. రాజు నేను కృష్ణుని కీయదలచితినని చెప్పగా నట్లుదలచుటకు గారణమేమని వాడడిగెను. రాజు మనయింటికి దయచేయుచుండు పెద్దలెల్లరును కృష్ణుని సకలకల్యాణగుణ పరిపూర్ణుడనియు దోషగంధరహితు డనియు చెప్పియుండుటచేత నతని కీయదలచితినని చెప్పెను రుక్మి యామాటలు విని తండ్రీ పెద్దవాడవగుటచేత నీకు బుద్ధిమాంద్యమై యున్నది. కృష్ణుడు మనకే విషయమున సరియగును వివాహమునకును, వివాహమునకును సరియగువారుగ నుండవలదా అట్లగుటచేత నన్నివిధములలోను మనకుదగినవాడు చేదిదేశరాజగు శిశుపాలుడేను అనిచెప్పగా విని భీష్మకుడు అసత్సహవాసముచేత వీనిబుద్ధి యిట్లున్నదని తలచియూరకుండెను. భీష్మకుడొక్క మహాసభగావించి జనులనుద్దే

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation, Kolkata. Digitization: eGangotri.

శించి జనులారా నాకూతురిని ద్వారకానాథుని కీయదలచితిని మీయభిమతమెరిగింపుడని కోరగా వారెల్లరును అది మంచికార్యమని వక్కాణించిరి. విషయమిట్లునిర్ధారింపబడగా రుక్మి లేచి తండ్రియగువాడు కడుపునబుట్టిన బిడ్డను యోజించికదా తగువాని కీయదలచును. ప్రభునిముఖప్రీతికై ప్రజలెల్లరును సమ్మతించియుందురు అని చెప్పి యిటుచూచి ప్రజలారా ద్వారకానాథు డెవ్వడు మీరాతని జూచితిరా మీబిడ్డలకును యీరీతిగనే వివాహము గావింతురా కొంతనిదానించి పోకుడు. శిశుపాలుని కీయదలచితిని. మీరేమందురు అని కోపముచేత ఒడలువడక కన్నులెర్రచేసి పలుకగా ప్రజలు అట్లేచేయుడని యుత్తరమిచ్చిరి రుక్మి యపుడు ప్రజలారా నామాటను తండ్రిమాటను సమ్మతించితిరి కన్యను యిరువురికెట్లు యీయనగును. కాన తండ్రిమాటను వదలి నామాటను స్థిరపరచుడనగా వారట్లే సమ్మతించిరి.

రుక్మిచెల్లెలిని శిశుపాలున కీయదలచి అతడు భూమిపతీశుడు సద్గుణకోశుడు చేదిదేశేశుడు మారుక్మిణీశుడని వాని పొగడెను. కృష్ణుని కీయతగదని తలచి అతడు జారచోరశిఖామణి, వసుదేవనందుల కొమరుడు, సదాచోరత్వ మతనివృత్తి అట్లు దొంగిలించినను గొప్పవస్తువులను సంపాదించెనా రాజ్యముల సంపాదించెనా యనిన పాలుపెరుగు వెన్నలవంటి అల్పవస్తువులనె కోరును శూద్రుడని తలచుటకుసహా గోవులను మేపువాడు. గోపస్త్రీజారుడు, గోధనచోరుడు, గోపకుమారుడు, మారుక్మిణీశుడు కాడు. వివాహమయిన తరువాత పెండ్లికుమారునిరీతి దుర్మార్గమున బ్రవేశించెనేని బాలికయొక్క నోసటివ్రాత యని యున్నదను. తెలిసి తెలిసి యిట్టివాని కీయదగునా కూడదని కృష్ణుని నిందించెను. రుక్మిణీదేవి ప్రత్యక్షముగ తానీసంగతినరయుటకు సిగ్గుపడి బుద్ధిశాలినియగు బాలిక నొకతెను ఆసంగతి నరయుటకు బంపియుండెను. ఆమె రుక్మిణిసమీపమునకుబోయి అమ్మా సంసారరోగహరుడగు వాసుదేవునికి నిన్నిచ్చునట్లు నీతండ్రియును బంధువులును దలచిరి. భగవద్ద్వేషియగు మీయన్న శిశుపాలుని కిచ్చునట్లు తీర్మానించెనని చెప్పెను. రుక్మిణియీమాటవినినదై మూర్ఛనొందిమరలసేదదేరి యీశ్వరా మాతండ్రి అన్నను విద్యగరపి శాస్త్రకోవిదుని చేయలేదా, అతనికి బుద్ధిమాత్రము లేకపోయెనే, నాకును తండ్రికినివలె అతనికి ద్వారకానాథునియందు భక్తియేల కలుగకపోయెను, నీయాజ్ఞలేక తృణముసహా కదలదే, ఇట్లేలచేసితివి, అని ఆమె చింతించెను. ఈవివాహకార్యము జరుగుటకు భగవత్సంకల్పము కలిగెను. రుక్మిణిసంగతిని దెలియుటకై యొకవృద్ధబ్రాహ్మణుడామెనగరునకేగి ఆమెనుగాంచి అమ్మా! నీవుమనఃపూర్వకముగ భగవంతుని నమ్మియుంటివి సకలకల్యాణపరిపూర్ణుడగు ఆస్వామికే నీవుతగినదానవు, అనెను. అందునకామె తాతా నాకుతగనట్టి చేదిదేశేశునికి నన్నిచ్చుటయా. నేనేమి చేయుదునని చింతించి పలుకగా నాబ్రాహ్మణుడు అమ్మా మేము తత్వవిచారార్థము మీతం

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation, Kolkata. Digitization: eGangotri.

డ్రియొద్దకు వచ్చుచుండుటయే మీయన్నకు సరిపడకున్నది. ఇక నీసంగతి యతని కెరిగించిన మమ్ము రాజుండనే చేయును అనగా రుక్మిణి తాతా తండ్రికిని మీకును యీ కార్యమున బ్రవేశించుటకు వెరపగుచున్నదిగాన నేనొక్క యుత్తర మాకృష్ణమూర్తికి వ్రాసి యిచ్చెదను. ఆలేఖ నతనికి యిచ్చెదరా యని యడిగెను. అందున కాబ్రాహ్మణు డాకార్యము తనచేత నగునని బసు లుత్తర మిచ్చెను. అందున కామె స్వామిభవనమును మీరెట్లు చొత్తురనగా బ్రాహ్మణుడు అమ్మా అతడు బ్రాహ్మణప్రియుడు, అట్లు కాకున్నను యాచనార్థము చేతి చెంబునెత్తుకొందు నేని ఇంద్రుడు చంద్రుడు పోనట్టి స్థలమునకు పోజాలుదును. నన్నడ్డగించువారే యుండరు. యాచకుని జూచిన పక్షమున యజమానులే లోపల పొమ్మని యాజ్ఞాపించుదురు. కాన నేను అనాయాసముగ పోజాలుదునని చెప్పి బ్రాహ్మణుడు బయలుదేరి ద్వారకకు పోవుచుండెను. బ్రాహ్మణుడు రుక్మిణికి ధైర్యముచెప్పినను తన మనసునమాత్రి మధైర్యములో నుండెను. అందుచేత నతడు భగవంతుని ధ్యానించుచు, ఆతని నామోచ్చారణ చేయుచుపోవుచుండెను. ఆసమయమందతనికి వామపార్శ్వమున గరుడదర్శనమాయెను. అదిచూచి యతడు పరమసంతోషభరితుడయి పోవుచుండ వేదవేదాంగపారంగతులగు నిద్దరు బ్రాహ్మణులదర్శన మాయెను. ఈశుభశకునములగని బ్రాహ్మణుడు స్వామి తనతోడవచ్చి రుక్మిణిని వివాహమాడవలయునని తలచుచుపోయి ద్వారకాపురి చేరెను. సాక్షాత్ వైకుంఠనాథుడు లక్ష్మీపతియగు భగవంతునకి నివాసముగ నుండునదియు, భగవద్గీత 15అధ్యా 6శ్లోకమట్లు ప్రకాశమై విచిత్రస్థానముగ నుండునదియు, నవరత్నఖచితమయి స్వర్ణగృహములతో గూడినదియునగు ద్వారకాపురిని అగ్నిద్యోతనుడను బ్రాహ్మణుడుచూచి యిట్టి శ్రీమంతుడగుటచే తనే మనబిడ్డ యితని భర్తగ గోరెనని తలచి పరమానందభరితుడై శ్రీకృష్ణమూర్తిగృహమును గుర్తించి అనేక రక్షకభటులతో నిండియుండు యీగృహము నెట్లు చొత్తునని శంకించుచు బోయెను. కాని అతని నెవ్వరును ఆటంకపరచలేదు. ఆబ్రాహ్మణుడు అంతఃపురము ప్రవేశించునప్పటికి కృష్ణమూర్తి దివ్యసింహాసనముపై గూర్చుండియుండి తనవద్దకు వచ్చు బ్రాహ్మణుడు భయపడతగడని యెంచి సింహాసనముదిగి బ్రాహ్మణుని కెదురేగి యతని బిలుచుకొనివచ్చి తన సింహాసనమున గూర్చుండబెట్టి షోడశోపచారపూజ గావించి, నేపూజించు స్వామి నన్ను పూజించుచున్నాడని బ్రాహ్మణుని కాశ్చర్యము బుట్టించెను. బ్రహ్మాదిదేవతలకు దైవముగనుండు స్వామి బ్రాహ్మణుడు తనదైవమని తలచి భక్తితో పూజించెను.

శ్రీకృష్ణమూర్తి రుక్మిణీదేవి పంపిన బ్రాహ్మణుని భక్తితో పూజించి యతని నుద్దేశించి బ్రాహ్మణోత్తమా! మీయూరెద్ది? మీరాజుపేరేమి? అప్పుడమికేడు వర్ణాశ్రమధర్మములను గాపాడుచున్నాడా మీతపస్సు వృద్ధిపొందుచున్నదా యను ప్రశ్నల నడుగ

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

గా బ్రాహ్మణుడు రాజునకు బిడ్డలున్నారా యని యడిగిన రుక్మిణిసంగతి చెప్పనగునే. అట్లడుగక పరమవైదికమార్గము ననుసరించి మాటలాడుచున్నాడేయని మనసున విచారపడుచుండెను. హృషీకేశుడుగాన నాతలం పెఱింగి లోన నవ్వియుండి, ప్రత్యక్షముగ దర్శించిన బ్రాహ్మణుని దుఃఖపెట్టుట పాడిగాదని భావించి బ్రాహ్మణోత్తమా ఆరాజుకు సంతానముకలదా, కుమారితెయును గలదా. ఆమెకు వివాహమాయెనా యని ప్రశ్న చేసెను ఆబ్రాహ్మణుడు కృష్ణమూర్తి యడిగిన ప్రశ్నల కన్నిటికిని బదులుచెప్పికడపటి ప్రశ్నకు బదులు వివాహార్థమే యిచటికి వచ్చితినని చెప్పి రుక్మిణిజాబునెత్తి! స్వామిపాదములందు సమర్పించెను. జాబేమనికృష్ణమూర్తి యడుగగా బ్రాహ్మణుడు ఆబిడ్డయేవ్రాసియిచ్చెనని చెప్పెను. అందులకు స్వామి బ్రాహ్మణోత్తమా నేనాకన్యనుజూడలేదు. ఆమెయునన్ను జూచియుండలేదు. ఇట్లుండగా పరపురుషుడనగు నాకామె యెట్లు జాబు వ్రాసె రాజపుత్రికయగుటచేత తెల్లునని యిట్లు వ్రాసెనా యని యడిగెను. బ్రాహ్మణుడందులకు కృష్ణా యదివిజ్ఞాపనమని యెంచుకొనుము విదర్భనికూతురగు రుక్మిణి మీసేవకు శాలు యిట్లు ప్రార్థించెనని విన్నవించగా స్వామి ఆయుత్తరమును అంగీకరించెను.అగ్నిద్యోతనుడపుడుస్వామీ యెపుడోచదువుటకాదు. ఈయుత్తరమిపుడే చదువుకొనవలయునని తెలుపగా కృష్ణమూర్తి బ్రాహ్మణోత్తమా. తమతో మాటలుమానియీపెద్దజాబును జదువుట యుచితమా యని యనెను. బ్రాహ్మణు డందులకు స్వామీ! మీరెంచినట్లాజాబుదీర్ఘముగవ్రాసియుండలేదు. సంగ్రహముగ నేయున్నదని తెలిపెను. కృష్ణమూర్తిబ్రాహ్మణునితో సంభాషించుటమానియుత్తరమును చదువుకొనుట తగదనియోజించుచుండ,వివాహపత్రికను తోడనేచదువవలయునుగాని విలంబముచేయదగినదని విప్రుడుచెప్పెను. శ్రీకృష్ణమూర్తి ఆయుత్తరము నందుకొని బ్రాహ్మణోత్తమా ఆయూరిలోని సంగతియేమి ఆకన్నియ నెవరికిచ్చునట్లుతలచిరి అనియడుగగా బ్రాహ్మణుడు,కృష్ణా రాజామెను నీకీయదలచెను. ఆమెయు నిన్నే కోరియున్నది. రుక్మి శిశుపాలున కీయదలచెను. ఈవిషయమును చర్చించుట కొకగొప్పసభ కూర్పబడెను. తుదకామెను శిశుపాలునకిచ్చునట్లు రుక్మినిర్ధారించెను. అప్పటినుండియుఆకన్నియ మిగుల చింతించుచున్నది. ఆమనోవ్యథను నీవే తీర్పవలయును అని చెప్పెను కృష్ణుడా యుత్తరమును వీక్షించి ఆమెవ్రాత ప్రశంసనీయముగ నున్నదనగా బ్రాహ్మణుడు ఆమె బహుబుద్ధిమంతురాలు ఆమె వ్రాసినవ్రాత మాత్రమేకాదు. అర్థవిశేషములు సహా కొనియాడ దగియుండును.| ఆమె మీకేమి వ్రాసియుండెనో దానిని వినిపింపుమని యామెనే యడుగవలెనని యెంచితిని. మరల నామెలజ్జ నాలోచించి అట్లడుగనైతిని. నేనును ఆయుత్తరమునందు గల సంగతులను వినుట కర్హుడనగుదునేని వినిపింపుమని కోరెను. శ్రీకృష్ణమూర్తి యందులకు బ్రాహ్మణోత్తమా! నేను స్వామిని. ఆమె లక్ష్మి మాశృంగారవిషయము వేదములందు వర్ణిం

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation, Kolkata. Digitization: eGangotri.

పబడును. ఆవేదములు మీవాక్కున నిమిడియుండును. కాన మీకు దెలియగూడని విషయమేయుండదు అని చదువ నారంభించెను. బ్రాహ్మణుడప్పుడు భగవంతా! యీ తని కాయుత్తరమందలి విషయములు బాగుగ బోధపడవలయు. నాతోడ రావలయు. రుక్మిణిని పెండ్లాడవలయునని చింతించుచుండెను. కృష్ణుడాసంగతి నెరిగి అట్లైకానిమ్మని చెప్పిన తనగౌరవము కొంత తగ్గుననియు, చెప్పకున్న బ్రాహ్మణుడు భయపడుననియు భావించి తనకటాక్షవీక్షణము, మందహాసము, రూక్షు, చెన్నుమాటలచేత తనయంగీకారమును దెలియపరచెను. బ్రాహ్మణుడు కృష్ణభగవానుని రీతినిజూచి ఆహా యీయుత్తరమును చదువుటకునారంభించినతోడనే యితనికి శృంగారరసముకలిగెనని సంతోషించుచుండెను. రుక్మిణీదేవి వ్రాసిన ప్రథమ శ్లోకాభిప్రాయ మేమనిన, హేభువనసుందరా! లోకమున నీవంటిసుందరు డుండనేరడు. నీకల్యాణగుణములనువింటిని అవిలోపల ప్రవేశించి దేహతాపమును బోగొట్టుచున్నవి. కన్నులకు ప్రయోజనకరమగు రూపమని వింటిని. నిన్ను పెండ్లాడ దలచితిని. అందునకు ప్రతిబంధకము కలిగెను. నేకూరకుంటినేని నాజన్మము వ్యర్థమగును. అందుచేత క్షణమాత్రము లజ్జను త్యజించినయెడల ప్రయోజనము కలుగునని యెంచి అట్లై లజ్జాత్యాగ మొనర్చి యీయుత్తరమును వ్రాసితిని అని రుక్మిణి వ్రాసిన ప్రథమశ్లోకమును జదువుకొని, ఈరుక్మిణి సాధారణముగ సుందరులు సుందరులను కోరునట్లు కోరి వ్రాసె గాని భగవద్గీత 4అధ్యాయ శ్లో అట్లు సాధుజనులను రక్షించి దుష్టజనులను శిక్షించి ధర్మసంస్థాపనము చేయుటకై యవతరించినవాడవని నన్నెరుగకపోయెను నీచరణారవిందసేవ చేసెద ననగా యోజనయేలయని వ్రాయలేదు అనియెంచి కృష్ణమూర్తి ఆయుత్తరమును దిగువపడవైవగా బ్రాహ్మణుడు కృష్ణా! మీరు యోజించు విషయమున కామె తగినయుత్తర మిచ్చియుండును. మరల చదివిచూడవలయునని చెప్పెను. శ్రీకృష్ణు డాయుత్తరమును మరల చదివిచూచి యిట్లన్వయించుకొనెను. స్వామీ వేదాంతవిచారము చేసిన పురుషులకు నీగుణములు చెవులందు జొరబడి త్రితాపములను బోగొట్టి అపరోక్షజ్ఞానము గలుగజేయును, ఇట్టి ఫలము కలుగునని నారదమునివలన విని సిగ్గువిడిచి మీయందు నామనసు లగింపజేసితిని. మీకు ప్రియుడగు బ్రాహ్మణుని బంపితిని. లక్ష్మినగు నేను లక్ష్మీనాథుడవగు నిన్ను ప్రార్థించితిని అని వ్రాసిన రుక్మిణి భావమెరిగి కృష్ణమూర్తి సంతసించి ఆయినను నాసృష్టిస్థిత్యాది కార్యములను గమనింపక అందమునే గమనించెనని కొంతయోజించి మరల యిది వివాహసమయ మగుటచేత ఆవిషయమునెత్తి వ్రాసెను. ఇది వేదాంత విచారసమయము కాదు. పెండ్లి నిశ్చయముకాగనే బాలిక తనభర్త సుందరుడేనా యని గమనించునుగాని సుఖదుఃఖము లెరుగని దగుటచేత నతడు వివేకుడా కాడా యని యోజింపదు. బాలికతల్లి అల్లుడు ధనవంతుడాయని యోజించును. తండ్రి

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation, Kolkata. Digitization: eGangotri.

బుద్ధిమంతుడా యని యోజించును? బంధువులు కులము యోజింతురు. ఇతరులు మృష్టాన్నమునే కోరుదురు అందుచేత రుక్మిణి భువనసుందరా యనినది తగునని కృష్ణమూర్తి సంతోషించెను. పరపురుషునికిట్లు వ్రాయదగునా యని స్వామి యోజించగా బ్రాహ్మణుడు బాగుగ చదివిచూడుమనెను మరల చదువగా నిట్లున్నయది యాయెను కృష్ణా నీ కల్యాణగుణములను విని నేనిట్లు వ్రాయుట తప్పకానేరదు. నిన్నుజూచిన పురుషులు సహా మోహింతురు. అట్టి నీగుణములు విని వివాహమాడదగిన వయసున నుండు నేనిట్లు వ్రాయుట తప్పుకానేరదు. ఇది తప్పేయని భావింతువేని నీవట్లు భావించుటే పొరపాటగును. ఎట్లన నీవు సర్వమనస్సాక్షిభూతుడవై సర్వాంతర్యామివై యున్నాడవు. ఇట్లంతరాత్మవై సకలమును నెరిగియుండు నీకడ నాభావము దెలుపక దాచుటచేత నేమి ప్రయోజనము కలదు. ఈభావము నెరిగి కృష్ణుడానందించెను గాని, నాయంతటి రూపవంతునికి తాను భార్యయగుటకు తగుదునాయని రుక్మిణి యోజింపకపోయెనని తలచి, బ్రాహ్మణుని ప్రేరణచేత మరల చదివి యిట్లన్వయించుకొనెను. కృష్ణా భువనసుందరుడవగు నీకు నేను తగుదునా యని యోజింతువు. ఐలము నేని యీ బ్రాహ్మణుని నడిగి తెలిసికొనుము. ఇతడు నాతో చేరనివాడని భావించునెడల నీవారి నడుగుము నన్ను నేను వర్ణించుకొనరాదు. నన్నుజూచిన మహర్షులకు సహా మనసు చలించును. ననుంజూచుటే కన్నులుకలిగినఫలము ఈవిషయమును విచారించుము. భయములేదు అని వ్రాసియుండుటకు కృష్ణుడానందించెను. నాగుణములు వినుటచేత నాయందనురాగము కలిగెను రేపు శిశుపాలునిగుణములు విన్న వానియందును ప్రీతిచేయునెడల నేను మరలి పోవలసినవాడనేకదా యను సంశయము స్వామికి పుట్టి మరల జాబు చదివిచూడగా స్వామీ విప్రులు నన్ను మోసపుచ్చుటకై శిశుపాలుని గుణములను వర్ణింపగా నాదేహముమండ నారంభించెను. పరమాత్మా నీరూపమును దర్శించుటచేత నిఖిలార్థలాభము కలుగును. వానిరూపును జూచుటచేత ప్రయోజనములేదు. శిశుపాలుని యందు నామనసు తగులకుండుటకై వానిదోషములను సదా యెన్నుచున్నాను. తామీవిషయమున యోజింపక దయచేయనగును అను భావము తెలియవచ్చెను.

శ్రీకృష్ణమూర్తి యనేకసమాధానములతో గూడియుండిన రుక్మిణీదేవి యుత్తరము నంగీకరించెనుగాని, వివాహమునకు మొదటనే జరాసంధాదులతో పోరవలసియుండుటను యోజించి, యింతకన్న వేరొకకన్యను పాణిగ్రహణ మొనర్చుట మేలని భావించి, ఆయుత్తరమును క్రిందవేయగా బ్రాహ్మణుడు కృష్ణా మరియొకసారి చూడుము నీయోజనకు సమాధానము వ్రాయబడియుండు ననెను. శ్రీకృష్ణుడాయుత్తరము నందుకొని చదివి దారుకా. రథమాయత్తము చేయు మనెను. బ్రాహ్మణుడాశ్చర్యముతో నిదేమియని యోజించుచుండెను. లజ్జాత్యాగ మొనర్చితినని వ్రాసియుం

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation, Kolkata. Digitization: eGangotri.

డుటే శ్రీకృష్ణుని త్వరకు కారణము. సుందరులగు స్త్రీపురుషులకు పరస్పరము కలుగు అనురాగము దశవిధములై యున్నది వారలన్యోన్యము నిని చూచినయెడల, చూడవల యుననెడి యాశ మొదటిది. ఆయాశచేత మనసు లగించును. ఇది రెండవయవస్థ. ౩ ఇట్లాశ వదలియుండుటచేత నెట్లు లభించుననని సంకల్పము కలుగును ౪. ఇట్లు యోజించుచుండుటచేత నిద్రపట్టకుండును ౫. నిద్రలేమిచేత దేహము కృశించును ౬. పిమ్మట సకల విషయములందును యిచ్ఛలేకపోవును ౭. ఆపైయవస్థయే లజ్జాత్యాగము. క్రింది ఆరవస్థల ననుభవించి యేడవస్థితికి వచ్చితిని నీవిపు డనుగ్రహింతువేని బ్రతుకుదును. అట్లు కరుణ జూపవేని ఏడవ యెనిమిదవ అవస్థలగు ఉన్మాదము, మూర్ఛనముల ననుభవించి, కడపటి యవస్థయగు మరణమునుసహ పొందుదును అని రుక్మిణి తెలుపగా స్వామి తానామెను ఆదరింపకుండిన నామెకు ప్రాణహానియే యగునని నిశ్చయించుకొనెను. మరియును రుక్మిణీదేవి యిట్లు విన్నవించెను. స్వామీ నేను కులదేవతయాత్రకై వచ్చునపుడు నన్నెత్తికొనిపొమ్ము. నీ వనుగ్రహించి రాకపోయినయెడల ఆశిశుపాలుని మాత్రము నేపెండ్లాడను. నిన్ను మరుజన్మమున పెండ్లాడెదను. అట్లు తటస్థింపకుండిన యెడల నూరుజన్మము లయినను యెత్తి నిన్నే పరిణయమగుదును. అప్పుడుసహా నీవు నన్నుగైకొనవేని యట్లు కఠినమునందుండు నిన్ను పెండ్లాడుటకన్న పెండ్లియే లేకుండెదను అని యాకీతిగల యుత్తరమును చదివి కృష్ణమూర్తి ఆమెనుగూర్చి బ్రాహ్మణునితో బ్రశంసించి యతనితోడ బయలుదేరెను ఈసంగతినంతయును తెలిసి ద్వారపాలకులు పెద్దవారికి తెలిగింపగా, బలరాముడు యిదేమికార్యము. ఈకృష్ణుడు స్త్రీవిషయమున నిట్లే త్వరపడుచుండును. తల్లిదండ్రుల యోజనపనిలేదా. ఆకన్య వార్తయుట, వీను పోవుట బహుబాగుగనున్నది. ఆసమయమున జరాసంధాదులు యుద్ధమునకు వత్తురుగాన నేనును అతనికి సహాయార్థమై పోయెదనని తలచెను. శ్రీకృష్ణమూర్తి పోవులోపల రుక్మిణీదేవి స్థితి యెట్లుండెనని పరీక్షిత్తు అడుగగా శుకుడు తెలిపెను. రుక్మిణి బ్రాహ్మణునిబంపి కృష్ణా కృష్ణా యని స్మరించుచు స్వామీ నేను వ్రాసిపంపిన యుత్తరము నంగీకరించివచ్చి నన్ను వివాహమాడవలయునని తలచుచుండెను. తడవాయెనని యోజించుచు స్వామియు బ్రాహ్మణుడును రాలేదని చూచుచుండెను ఒక్కయామము గడచెనిక మూడుయామములే యున్నవి. నిర్భాగ్యురాలనగు నా కాగొప్పభాగ్యమెట్లు లభించును. బ్రాహ్మణుడును స్వామియు రానికారణము తెలియకున్నది. వివాహపూర్వమే యీరీతి సిగ్గులేకయుండు దీనితో నేనెట్లు కాపురముచేయగలనని తలచి రాకున్నాడో, శివునికిని పార్వతికిని నాయందు కరుణకలుగకున్నదే. నలువదియెనిమిది దినము లావంపతుల సన్నిధికి బోయి వారి నర్చించితినిగదా,

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation Kolkata. Digitization: eGangotri.

ఆంధ్రభాగవతమున

మ॥ ఘనుఁ డాభూసురుఁ డేఁగెనో నడుమ మార్గశ్రాంతుఁడై చిక్కెనో।
విని కృష్ణుం డిది తప్పుగాఁ దలఁచెనో విచ్చేయునో యీశ్వరుం।
డనుకూలింపఁ దలంచునో తలఁపఁడో యార్యామహాదేవియున్।
నను రక్షింప నెఱుంగునో యెఱుఁగదో నాభాగ్య మెట్లున్నదో॥

అని తలచి చింతించి తోడిబాలికలలో నొకబుద్ధిశాలినియగుదానిం బిలిచి చెలియా శ్రీకృష్ణుడు వచ్చునా, రాడా? చెప్పుమని యడిగెను అందున కాబాలిక అక్కటో అవసరమేలనే యనగా రుక్మిణి యీసమయమందే కద వచ్చి యాదరింపవలయు ననెను. ఇంకొకబాలిక నుద్దేశించి సఖీ కృష్ణుడేల రాకున్నాడు? నేజేసిన తప్పేమని యడుగ నామె నేడేకదా బ్రాహ్మణుని బంపితివి. త్వరపడవలదనగా రుక్మిణి అతనిబంపినది నేడేనా. ఒక్కమాస మాయెగదాయని యుత్తరమిచ్చెను. నిండు వెన్నెలలో గూర్చుండి రుక్మిణి చటుక్కుమనిలేచి ఆవరణమందు గూర్చుండగా సఖియొకతె యేలనమ్మా యిటకు వచ్చితివన నన్నేమో యీవెన్నెల యెండవలె కాల్చుచున్న దనెను. సూదివలె గుచ్చుచున్నదని పూలహారమును పారవేసెను. తాంబూలము చేనకేలయని తలచి యుమ్మివేసెను. ఇట్లనేకమన్మథబాధల ననుభవించు తుదకు కృష్ణుడు రానందున సహింపజాలక ప్రాణత్యాగ మొనర్పదలచి మంచముకోడునకు తనజడను జుట్టి ఈడ్వనారంభించెను. శ్రీకృష్ణు డాసంగతిదెలిసి అపుడే ఆమెకు దర్శన మొసగుటకు లేనందున నామెకు శుభమును దెలుపుచు ఆమె యెడమభుజము, తొడ, కన్ను అదరునట్లు చేసెను. రుక్మిణి యాశుభశకునమునుజూచి తాను జేయుచుండిన కార్యమునుమాని కృష్ణుడు దయచేసెనో యని ద్వారమునద్ద కేగి చూచి యతని కనుగొనక స్వామీ నామనోబుద్ధులు నీయందుదగిలి యల్లాడుచున్నవి. శరీరము నిలువజాలకున్నది. నిన్ను జూడలేకయుండుటకు నీకథలే చెవులందు నిండియున్నవి నిన్నెట్లు మరువగలను కృష్ణా యని తలచుచు ప్రొద్దుపుచ్చుచున్నాను. నిన్ను సదా తలచుచుండుటచేతె యెచట చూచినను నీవుగనే కనబడుచున్నావు ప్రత్యక్షముగ మాత్రము రాకున్నావు. నిన్ను గోరువారిని రక్షింతువని చెప్పినమాట కల్లయేనా నేజేసిన సకలపుణ్యకర్మలును నిన్ను భర్తగపొందుటకేకద అని స్వామి నుద్దేశించి పలుకుచు నాల్గుమార్గముల జూచుచుండెను. స్వామీ నేను నీకు జాబువ్రాసినది తప్పుకాదు. అది నీతప్పే యగును. కారణమేమన నీవంతటి యందముగ నుండుటచేను పతివ్రతులై సంసారములు నేయుచుండు యువతులుసహా నీయందు రంగుపడుచున్నారు నీవేణుగానమునువిని నీయొద్దకువచ్చి కోరినగోపికలకు నీయంగసంగమిచ్చి వారు గర్వపడగా నదృశ్యుడవై మరల వారు దుఃఖించి (గోపికాగీతలు) పాడగా దర్శనమిచ్చి వారిని సంతోషపెట్టితివి. నీవిషయమున వారట్లు అల్లాడుచున్నారు. అ

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation, Kolkata. Digitization: eGangotri.

ని యాకీలగ జింతించుచు రుక్మిణీదేవి చూచుచుండగా నొక్కొక్క రాజుగ వచ్చుచుండిరి. వారలంగని రుక్మిణి కోటిమన్మథరూపుడగు యదుపతి రాలేదు కదా. తెల్లవారిన నేకద పెండ్లి శుభశకునమును దలచిన కొంతధైర్యము గలుగుచున్నది అని తలచుచుండగా అగ్నిద్యోతనుడను బ్రాహ్మణుడు మహోజ్జ్వలాగాన నుత్తమదూత లక్షణమును దెలుపుచు, వచ్చెను వచ్చెను వచ్చెనుఅనుచు రుక్మిణికడకు వచ్చి అమ్మా నీకును కృష్ణునకును వివాహమగునని చెప్పెను. అపుడామె పరమానందభరితయై బ్రాహ్మణునికి పారితోషిక మీయదలచి పాదాదికేశపర్యంతము గల ఆభరణము లీయనగునాయని యోజించి అతడు చేసిన కార్యమున కాబహుమానము లేదని యెంచి ఇంద్రపదవి బ్రహ్మపదవి యీయదలచెను. అపదములును నూరేండ్లకు భ్రష్టమగుటచేత మోక్షమిచ్చుట సమంజసమని భావించెను గాని మహానుభావుడగు అతనికే అస్థానము స్వంతముగ నుండుటనుదలచి, నమస్కారము తప్ప అలేదు గావించిన యుపకృతికి సమములేదని నమ్మి యట్లె ప్రణమిల్లెను. రుక్మిణీదేవి మంగళస్నాన మాచరించి దివ్యాభరణములు ధరించి పార్వతీశుల నారాధింప బయలుదేరగా, కృష్ణుడువచ్చి రుక్మిణిని అపహరించుకొనిపోవునను భయముచేత ననేకవేల జనులిరుపార్శ్వములందును కావలియుండిరి. రుక్మిణీదేవి పార్వతీశులసన్నిధి కేగి ప్రదక్షిణము అర్చనము గావించి, ఓ పార్వతీశులారా నేను జాబు వ్రాసితిని. కృష్ణుడు విచ్చేసెనని బ్రాహ్మణుడు చెప్పెను. అవి సన్మతీసులాడను. నన్ను కృతార్థురాలినిగ జేయవలయును అని ప్రార్థించి వాకిటికిరాగా సకల వాద్యఘోషము లారంభమాయెను. స్వామి చిన్నవాడగుటచేత నేకర్ణాటకదేశపు రాజు చేక్కాజేబలో నణిగిపోయియుండునో యనితలచి రుక్మిణి రాజులనెలను పరికించుచు మెల్లగ బోవుచుండెను. రాజు లెల్లరును దమ్మె చూచుచున్నదని భావించి మూర్ఛనొందిరి. ఆమెకడకంటి చూపుచేత నేకదా రాజులకెల్లను సకలభాగ్యములు కలుగును అట్టియామె స్వామి గడువుమీరునే యని తలచుచు పోవుచుండగా కృష్ణమూర్తి కనుపడెను.

ఆంధ్రభాగవతమున

మ॥ కనియెన్ రుక్మిణి చంద్రమండలముఖుం గంఠీరవేంద్రావల
గ్నున్ నవాంభోజదళాక్షుఁ జారుతరవక్షున్ మేఘసంకాశదే।
హు నగారాతిగజేంద్రహస్తనిభబాహుం జక్రిఁ బీతాంబరున్।
ఘనభూషాన్వితుఁ గంబుకంఠు విజయోత్కంఠున్ జగన్మోహనున్॥

ఇట్టి స్వామిని జూచి రుక్మిణి కుంతలములను సవరించుకొనునట్లు రెండుచేతులతో నంజలి చేసి తన్నంగీకరింపుమని తెలుపగా శ్రీకృష్ణమూర్తి ఆమెభావ మెరిగి వచ్చుచుండెను. అతడు రుక్మిణిసమీపమునకు వచ్చునపుడు మెరుపువంటి ప్రకాశము కలుగగా నెల్లవారను గన్నులు మూసికొనిరి. అంతలోపలనే శ్రీకృష్ణమూర్తి రుక్మిణి నెత్తుకొనిపోయి రథ

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

మానం దుంచుకొని ఆమెకంఠమున తనహస్తమునిడికొని వేడుకతో ముచ్చటలాడుచు పోవుచుండెను. జరాసంధాదులపుడు నిలునిలుమని పలుకుచుండగా శ్రీకృష్ణమూర్తి రుక్మిణీదేవిం గాంచి భువనసుందరా యని యంటివికదా. నాపరాక్రమమిపుడు చూపుమనా యని యడుగ నామె సమ్మతించెను. బలరాముడపుడు కృష్ణా నీవు భద్రముగపొమ్ము. నేను వీరితో పోరెదనని చెప్పి శత్రులను నాగలితో యీడ్చి రోకలితో కొట్టుచుండెను. రుక్మియను వాడు బలరామునితో పోరలేక. దానితో యుద్ధమొనర్చుటయు గృష్ణునికి సమ్మతముగ నుండదనియెంచి బలరాముడు రుక్మితోపోరకుండెను. వాడు తనచెలియలిని దీసికొనిపోవు చుండు కృష్ణునిమీదికిపోయి యుద్ధముచేసి రథ్యంబులు సారథిబాణము లాదిగాగలవాని నెల్లగోల్పోయి రథంబుడిగ్గి కత్తితోపోర నారంభింపగా స్వామి వానిఖడ్గకవచంబులుచూర్ణంబుచేసి వానిశిరము ద్రుంచుటకు సిద్ధుడుకాగా రుక్మిణి భయపడి స్వామి నుద్దేశించి స్వామీ. వాడధముడు నీకసమానుడు వానినిడిచి పొమ్మనుట మేలు వానియందు దోషములేకపోలేదు. ముకుందుడు మాయల్లుడాయెనని పరమానందభరితులై యుండు మాతలిదండ్రులు పుత్రశోకమున గుందుదురు అని చెప్పగా స్వామి నిజమనియెంచి చంపుట మాని దుష్టుడగువాని కొకగుఱుతు గలిగింపగోరి వాని యొంటిప్రక్కమాత్రము గొరిగింపగా వా డవమానముజెంది పోయెను. శ్రీకృష్ణస్వామి జయలక్ష్మిని పొంది ద్వారకకుపోయి తాను దెచ్చిన గొప్పవస్తువును తలిదండ్రులపాదములందు సమర్పించి మీకృపచేత జరాసంధాదులను జయించి తెచ్చితినని విన్నవించెను. వసుదేవుడపుడు శ్రీరుక్మిణీ కృష్ణులకు మిగుల విభవముగ వివాహము గావించెను.

సత్యభామాదుల పరిణయము

శ్రీరుక్మిణీకృష్ణులు సంసారము చేయుచుండగా, మునుపు పరమశివుని కోపాగ్నిచేత దహింపబడినవాడును ఆశివుని శ్రీమపరదినవాడును అగు మన్మథుడు, పరమరూపలావణ్యుడై ప్రద్యుమ్నుడను నామముతో వారికి పుత్రుడై జనించెను. శంబరాసురునికి మన్మథుడు విరోధియగుటచేత నాయసురుడెట్లో పురిటింట బ్రవేశించి పుట్టిన శిశువు నెత్తుకొనిపోయి సముద్రమున బడవేయగా నాశిశువు నొక్క మత్స్యము మ్రింగెను. మన్మథుడు శంబరారియని అమరమున జెప్పబడియున్నది. సాధారణముగ రూపము లేని స్త్రీలుసహా గర్భము ధరించియుండునపుడు కొంత కాంతితో నుండురీతి మన్మథుని మ్రింగి గర్భము ధరించియుండు మత్స్యము పళపళ మెరయుచుండెను. చెంబడివాండ్రు చేపను వలవేసిపట్టి ప్రభువగు శంబరాసురునికి కానుకగ సమర్పించిరి. శంబరు డామత్స్యమును వంటవారి కప్పగింపగా వారు దానిచీరిగి అందొక ప్రకాశముగల మగశిశువుండుటనుజూచి తమకు పైవిచారణ కర్తగనుండు మాయావతిచేతి కిచ్చిరి. మాయావతి యెవరనగా

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

భర్తయగు మన్మథుని వెదకికొనుచు వచ్చిన రతీదేవియే. ఆరతీదేవి వంటవారిచ్చిన శిశువును పుత్రభావమున బెంచుచుండినను దన కాశిశువునందు మోహము జనించుచుండుట గని యిదేమి విపరీతమని చింతించుచుండగా, ఆమె యట్లు పుత్రభావముతో నుండరాదని యెంచి నారదుడచటికివచ్చి ఆశిశువుయొక్క సకల వృత్తాంతము నెరిగించి యితడు నీభర్తయేయని చెప్పిపోయెను. నారదు డీరీతి చెప్పిపోయిననాటినుండియు రతీదేవి యాబాలుని తనభర్తగ భావించి కొంచము లజ్జయు, కడకంటి చూపును, సంకేతమును, నవ్వుటయు ఇత్యాది కార్యముల నారంభించగా వంటవారామెయెడ సందేహముతో నుండిరి. పిమ్మట ప్రద్యుమ్నుడు యౌవనవంతుడు కాగా నతని పత్ని మన్మథవిరహాక్రాంతయై తన మనోరథ మీడేర్పుమని యతని ప్రార్థించెను. నీవు నన్ను బెంచినందున నిట్లు తలపకుమని యతడు పలుక నారంభించగా పతిభావముతోడనే నిన్ను బెంచితిని, కుసుమశరుని బాధ సహింపజాలనని యామె ప్రార్థించెను. నీవు నన్ను రక్షించినందున నీకు నాయందు పుత్రభావ ముండవలయును గాని యీరీతి తలచుట మర్యాదకాదని ప్రద్యుమ్నుడు బుద్ధిగరపగా నామె నారదుడు చెప్పిపోయిన వృత్తాంత మతని కెరిగించెను. అటుపిమ్మట మన మీరీతియుండుట శంబరు డెరిగెనేని చంపక మానడని ప్రద్యుమ్నుడనగా మాయావతియగు నామె సర్వమాయావినాశిని యగు మహామాయ యను విద్య నతనికి ఉపదేశించి యతనితోడ సుఖముగనుండెను. వంటలవారు యీసంగతిని శంబరుని కెరిగించిరి. నీటియందు నూనెబొట్టు వేసిన పక్షమున నది జలమంతయు నెట్లా వరించునో అట్లె మనము పరమరహస్య మని యెంచి యుండు సంగతియును బయలుపడును. రహస్యము, విద్య కస్తూరివాసన, అను నీమూడును దాచియుంచినను దాగవు. శంబరుడు పరిచారకులవలన సంగతి దెలిసి యుద్ధమునకు రాగా ప్రద్యుమ్నుడు పోరాడి వాని శిరశ్ఛేదనము గావించి కిరీటకుండలములతో వాని శిరము క్రిందపడునట్లు చేసెను. ఆరాక్షసుని వధానంతరము ప్రద్యుమ్నుడు మాయావతియగు రతీదేవితోడ ఆకాశమార్గమున బోయి తనతల్లియగు రుక్మిణిదేవి మేడమీద దిగెను. అంతఃపురకాంత లతడు కృష్ణుడని భ్రమించి లోపల పోయిరి. రుక్మిణికిసహా సందేహము వొడమునంతలో నామె పయోధరంబుల పాలుఊరెను. పిమ్మట స్వామి యితడు తమవాడేయని చెప్పి జరిగినసంగతి నంతయును వివరించెను. దేవకీవసుదేవులు బలరామకృష్ణులు రుక్మిణియును దక్కిన స్త్రీలును ఆదంపతుల నాలింగనము చేసికొని పరమానంద భరితులైరి. దేవతలును నారదాదులును భగవంతుని స్తుతించి స్వామీ: నీసంకల్పము కార్యమునకు పిమ్మట తెలియునేగాని ముందుగ తెలియదు ఇట్టి విలక్షణ విచిత్రసంకల్పము నీది నీతో మిగుల సంబంధము కలవారికైనను దెలియునా యనిన పంకేరుహాసనాసీనుడైన బ్రహ్మకు సహా తెలియదు అని యీరీతి స్తుతించిరి. (కొడుకు కోడలిని జూచుకొ-

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

నుచు ఔపాసనాదుల జరుపుకొనుచు రుక్మిణీదేవితోడ కాలము గడపుటకు కృష్ణమూర్తి
కోరెనా. ఎంతమాత్ర మట్లుకోరలేదు.) సత్రాజిత్తు స్వామివిషయమున నపచారపడి శ్య
మంతకమణితోడ దన కూతురి నిచ్చెనని శుకుడు తెలుపగా పరీక్షిత్తు ఆసంగతిని విశద
ముగ దెలుపుమని కోరెను.

సత్రాజిత్తు సూర్యునిగూర్చి తపమాచరించి శ్యమంతకమణిని బడసెను. ఆమణి యుం
డుచోట బంగారు కురియుచుండును ఆమణి నతడు కంఠమున గట్టుకొని వచ్చుచుండ
గా పరిచారకులు కృష్ణునొద్దకుబోయి స్వామీ సూర్యుడు నిను జూడవచ్చుచున్నాడనగా
సత్రాజిత్తు సూర్యునివరమువడసి వచ్చుచున్నాడని స్వామి తెలిపెను. కృష్ణుడొక్క
నాడు సత్రాజిత్తునింటికిబోయి లోకోత్తర వస్తువులభించెనేని యది రాజునకీయవలయున
ట్లగుటచేత దాని నిమ్మనియడుగగా సత్రాజిత్తు రాజునకు యిచ్చుటకా నేనింత తపమాచ
రించినది నేనుదీని నీయజాలననెను. సత్రాజిత్తుని తమ్ముడగు ప్రసేనుడాశ్యమంతికమణి
ని కంఠమునధరించి యశ్వారూఢుడై వేటకుబోగా వళవళ మెరయుచుండు మణినిజూచి
మాంసమనియెంచి సింహమొకటి పరుగెత్తివచ్చి గుర్రముతోడ ప్రసేనునిజంపి మణినె
త్తుకొనిపోవుచుండగా జాంబవంతుడాసింహమునుజంపి యామణిని గ్రహించి దానిని తన
కుమారుని వేడుకకై తొట్లయందు గట్టియుంచెను. సత్రాజిత్తు తనసోదరునితోడ బోయిన
వారుమాత్రము వచ్చుటయు, నతడుమాత్రము రాకుండుటయుగని యసని కృష్ణుడే చంపి
ఆమణిని గ్రహించియుండునని భావించి యెల్లవారితో నారీతియే చెప్ప నారంభించెను.
పురజనులెల్లరును దమలో నీసంగతిని గుసగుసలాడుకొనుచు స్వామి కెరిగింపగా, కృ
ష్ణుడాయపవాదమును పోగొట్టుకొనదలచి ఆజనులతోడనే పోయి గుర్రముయొక్క జా
డయును దాని జంపిన సింహముయొక్క అడుగులను కనుగొని సింహమే యతని జంపిన
దని యూహించి మరియును గొంతదూరము పోయి యెలుగుబంటియొక్క కాలియడు
గులను గుర్తించి యదిపోయిన మార్గముననే పురజనులతోడపోగా నాయడుగు లొక గు
హవద్ద నిలిచియుండెను. కృష్ణుడామణిని వెదకుటకు గుహలో ప్రవేశింతము రండని
పిలువగా వారు మణివలదు మే మీగుహ జొరబడవెరతు మనిరి. శ్రీకృష్ణుడాగుహలో
ప్రవేశించి చూడగా నాప్రదేశమంతయు నొకేప్రకాశముగ నుండెను. జాంబవంతుడచ
ట శ్రీరామతారక మంత్రమును జపించుచు ధ్యానించుచుండెను. ప్రసేనుని జంపిన సిం
హమును సంహరించి మీతండ్రి యీమణినిదెచ్చి నీతొట్లకుగట్టెను దీని జూడుమని పా
డుచు దాది తొట్ల నూచుచుండుటను గని శ్రీకృష్ణమూర్తి నిస్సంశయుడై ఆమణి నీడ్వ
గా నాస్త్రీ హాయని యరచెను. అందుచేత జాంబవంతుని ధ్యానముచెదిరి లేచివచ్చిచూ
చి భగవన్మాయామోహితుడై యితడొక తస్కరుడని భావించి యొక్కదెబ్బ గొట్టెను.
భక్తకరస్పర్శ మాయెనని శ్రీకృష్ణుడు సంతోషించెను. పిమ్మట భక్తుని యాలింగనము

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

గోరి స్వామి జాంబవంతునితో ముష్టిద్వంద్వయుద్ధముల నారంభించి యిరువదియెనిమిది దినములు పోరాడెను. కృష్ణునితోడ వచ్చినవా రతనియందలి ప్రీతిచేత పండ్రెండు దినములు వేచియుండి కృష్ణుడు రాననుచు సింహమును జంపిన భల్లూకమగుటచేత దానిచేత నతడు పడిపోయియుండునని భావించి యూరికిపోయి కృష్ణుడు మృతుడాయెనని తెలిపిరి. దేవకీవసుదేవులు మొదలగు సకలప్రాణులును దుఃఖించుచుండిరి. జాంబవంతుడిరువదియెనిమిది దినములు పోరాడి శక్తిహీనుడై తానిక బ్రతుకజాలనని యెంచి భగవద్గీత 8అధ్యా. 5శ్లోకమట్లు తనదైవమైన శ్రీరాముని ధ్యానించెను. అట్లు కన్నుమూసి ధ్యానించి కను తెరువగా నిరువదియెనిమిది దినములుగ తనతో పోరాడిన కృష్ణమూర్తి రాముడై దర్శనమిచ్చెను. అట్లేలచేసెననగా భగవద్గీత 4అధ్యా. 11శ్లోకమున నెవరెట్లు ధ్యానించిన నాకీతి వత్తునని చెప్పియుండుటచేతనే. జాంబవంతుడు తన హృదయమున ధ్యానించి వెలుపలనుండు రాముడారీతిగనే యున్నాడా లేడాయని పరీక్షించి చూచి అట్లెయుండగా నానందించుచుండెను. ఇట్లు పలుమరు చూచుచుండగా ముందు తనతో పోరాడిన కృష్ణుడై తోచెను. ఇట్లు రాముడు కృష్ణుడుఅయి తోచగా జాంబవంతుడేమియు దోచక స్వామీ నాకిపుడంతకాలము ప్రాప్తించియున్నది ఇట్టి సమయమున పరిహాసము సేయజనదు. నీ నిజరూపము చూపుమని ప్రార్థించగా స్వామి యతని బిలిచి ఆ శ్రీరాముడు, దశరథరాముడను నేనే యని చెప్పెను. అటులైన నీరూపమున నేలవచ్చితివని జాంబవంతుడడుగగా ఆదేశకాలములు వేరు ఇప్పటివి వేరు భగవద్గీత4అధ్యా॥ 7, 8శ్లోకములరీతి యాకాలమునకు దగినట్లీరీతి యవతరించితి నేనేఆరాముడను. భేదము లేదు. అయినను నీ వారామునినే యారాధించితివి కాన నీయిష్టదైవమైన రాముడనైదర్శనమిచ్చితిని కాన దర్శింపుమని చెప్పెను. జాంబవంతుడారాముని సేవించునపుడు ఋశ్యమూకపర్వతమున తమ కతనితో స్నేహము కలిగినది మొదలు శ్రీరామపట్టాభిషేకమువరకు జరిగిన సకలసంగతులును జ్ఞాపకమునకు రాగా అశ్రీరాము నుద్దేశించి స్వామీ సౌమిత్రీచాపము నెత్తుమని నీవనగా సముద్రుడు గడగడ వడకెనుగదా. సేతువునుగట్టి లంకకుబోయి యుద్ధము చేసితివికదా. నీవు బాణమును సంధించినది వేసినది తెలియకుండెను గాని తెగి క్రిందపడుచుండిన తలలు మాత్రము కనుపించెను. అట్టి రణశూరుడవు నీవు అని స్తుతించెను. అట్టి నేనే యిపుడు కృష్ణుడనైతినని చెప్పి స్వామి కృష్ణరూపము ను జూపగా జాంబవంతుడు తన యపచారపరిహారార్థమై తనపుత్రిక యగు జాంబవతి నిచ్చి వరదక్షిణగ శ్యమంతకమణిని నిచ్చెను.

శ్రీకృష్ణమూర్తి జాంబవతీ సమేతుడై తనకొరకు దుఃఖించుచుండిన సకల ప్రాణులకును ఆనందము కలుగునటుల ద్వారకాపట్టణమునకు బోయి సత్రాజిత్తును పిలిపించి మణియొక్క సంగతినంతయు దెలిపి నేను మణిని కన్యామణిని దెచ్చితిని. నాకు కన్యా

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

మణి చాలును. ఈమణిని నీవు పుచ్చుకొనుమని చెప్పి యతని కామణి నిచ్చెను. సత్రాజిత్తు మణి సంగతినంతయు దెలిసికొని తాజేసిన యపచారమునకు సిగ్గుజెంది లక్ష్మీపతిగాన నతనికేమి యిచ్చుటయును తోపక యెవరి కేది కావలయునో దానినే యిచ్చుట మంచిదని తలచి తన కూతురగు సత్యభామను శ్యమంతకమణిని యిచ్చెను. కృష్ణమూర్తి సత్యభామను గైకొని సత్రాజిత్తునుద్దేశించి నీవీమణి నీయుమని చెప్పియుంటి నదిగాక నింద మోపితివి. అట్లగుటచేత నాకీమణి వలదు. ఆరమణీమణియె చాలునని ప్రియవాక్యములతో చెప్పి మణిని ఆతనికేయిచ్చివేసెను. పాండవులు కుంతీదేవితోడ లక్కయింట దగ్ధులైరనివిని, సకలము నెరిగినవాడయ్యును లీలార్థము ధృతరాష్ట్రుని దుఃఖమును విచారించుటకై బలరామునితోడ హస్తినాపురి కేగెను. హరి యూరలేని సమయమున నక్రూరుడును కృతవర్మయును శతధన్వుని సత్రాజిత్తుమీదికి బంపగా వాడు రాత్రిసమయమున వచ్చి అంతఃపురము ప్రవేశించి, స్త్రీలెల్ల హాయని మొరలిడుచుండినను, సత్రాజిత్తును జంపి శ్యమంతకమణి నెత్తుకొనిపోయెను. సత్యభామ తండ్రిమరణము నెరిగి హస్తినాపురమున కేగి జరిగిన సంగతిని భర్తకెరిగింపగా హరి లీలార్థమై సత్రాజిత్తు మరణమునకు చింతించెను. సత్యభామయు బలరాముడును యేడ్చిరి. పిమ్మట వారు ద్వారక చేరిరి. బలరామకృష్ణులు వారణావతమున లాక్షాగృహపద నుండి విముక్తులైన పాండవుల వివాహమునకు బోయియుండి మరల స్వస్థానము చేరిరి. సత్యభామచేత ప్రేరేపింపబడిన కృష్ణమూర్తి శ్యమంతకమణిని గ్రహించుటకొరకు తనమీదికి వచ్చుచున్నాడని శతధన్వుడు తెలిసికొని కృతవర్మ, అక్రూరులకడ కేగి తనకు సహాయులుగ రండని కోరగా వారు పరమాత్ముడగు కృష్ణమూర్తికి విరోధముగ వర్తింపమనిరి. ఇంతలో కృష్ణమూర్తి తనపైకి వచ్చుటగని శతధన్వుడామణిని అక్రూరునివద్ద దాచియుంచుకొని నూరుయోజనము లొక్కదినమున నడుపగల గుర్రమునెక్కి పారిపోవనారంభించెను. స్వామియు వాని దరుమగా వానిగుర్రము నడువలేక పడిపోయెను. అయినను వాడు నిలువక పరుగెత్తగా స్వామియు దరుముచుపోయి చక్రాయుధముతో శిరశ్ఛేద మొనర్చి వానివస్త్రమును బరీక్షించి మణిని గానక బలరామునికాసంగతి దెలిపెను. తన కామణిని సంపాదించి యిమ్మని యడిగియుండిన బలరాముడు కృష్ణుడు తన్ను వంచించి ఆమణిని తనభార్య కీయదలచెనని భావించి, వానికి భార్యయే పెద్దఆయెనని తలచుకొని అతనితోడ బోవుట కిష్టములేక కృష్ణునెడ నపచారపడి నేను మిథిలకు బోయెదనని చెప్పిపోయెను. వీరివిరోధము నెరిగి దుర్యోధను డచటికివచ్చి బలరాముని స్నేహముచేసికొని యతనివద్ద గదాయుద్ధమును సాంతముగ గ్రహించెను. మణి చిక్కలేదని సత్యభామకెరిగింపగా నామె యలిగిపోయెను శతధన్వుడు శ్యమంతకమణి నపహరించుటకు తామే కారణమగుటచేత నక్రూరుడును కృతవర్మయును భీతులై ఊరువిడిచిపోగా వర్ష మ

CC-0. Bhagavad Ramanuja National Research Institute; Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

భావమై మారికాసులు సంభవించెను అక్రూరుని రప్పించినపక్షమున నీసర్వబాధలు నివ
ర్తించునని పౌరులు కృష్ణుని కెరిగింపగా నతఁడు అట్లగుటకు కారణమేమనెను కాశీరా
జు తనయూర వర్ష మఘానుగుటచేత శ్వఫల్కునిరావించి కూఁతునిచ్చి వివాహము సే
యగా నాడేశమున వర్షముకురిసెను అక్రూరుఁడు ఆట్టివానిపుత్త్రుఁడని వా రెరిగించిరి.
స్వామి అక్రూరుని బలరామునిఁ బిలిపించి మంచిమాటలాడి నీయొద్ద మణియున్నది దాని
జూపుమని యడుగగా నక్రూరుఁ డామణిని జూపెను కృష్ణుఁడేరీతి తన యపవాదమును
బోగొట్టుకొనగా బలరాముని ముఖము చిన్నబోయెను సాత్యకి బంధుమిత్త్రులతోడ కృ
ష్ణదర్శనార్థమై వచ్చెను. కృష్ణమూర్తి ఇంద్రప్రస్థమున కుశలముగ నుండు పాండవులఁజూ
డఁగోరి సాత్యకి ప్రముఖులతోడ నచటి కరిగి, యొక్కనా డర్జునునితోడ యమునాతీర
మునకు బోగా, నదియొక్క అలలు స్వామిపాదములను దట్టెను. అదెట్లుండెననగా
స్వామీ గంగనునాకు సఖిగఁజేసితివి ఇంక నెవరినైనను అట్లు చేసితివాయని యమున
అడిగినట్లుండెను. అపు డాప్రదేశమున నొక్క యువతి తపము గావించుచు వసించుట
గని యామె యెవతెయో తెలిసికొని రమ్మని కృష్ణుఁ డర్జునుని బంపగా నతఁడామెయొద్ద క
రిగి యామెసంగతిని విచారించెను. అపుడామె తాను సూర్యపుత్త్రిక కాళింది నని
యు, భగవంతుని వివాహమాడుటకు గోరి తప మాచరించుచున్నాననియు, అతఁడు భర్త
కాఁడేని యీజన్మమున వివాహమే వలదనియు అనాథబంధువను పేరుకలిగియుండువా
డు రక్షింపకున్న నిక ఆపే రతని కనవసరమేయనియు చెప్పగా అర్జును డాసంగతి కృ
ష్ణుని కెరిగించెను. (నీదశ యిట్లున్నది నీ కనేకభార్యలు లభించుట కాశ్చర్యమగుచున్న
దని పార్థుఁడనగా మీరనేకులొక్కతెను వివాహమాడుటయు నాకాశ్చర్యముగ నున్నదని
వాసుదేవుఁ డనెను.) పిమ్మట కృష్ణుఁ డాకాళిందిని రథముపై నిడికొని యింద్రప్రస్థము న
కు వచ్చిచేరెను. పాండవులు కోరినందున హరి మయునిచేత నింద్రప్రస్థము న
లంకరింపజేసెను. కృష్ణార్జును లొక్కనా డగ్నిదేవుఁడు కోరగా నతనికోర్కె ప్రకారము
ఖాండవము నతని కాహారముగ నిచ్చి దహింపజేసిరి కృష్ణుఁడట్లు పాండవులకు మేలుచే
యుచుండి వారియనుమతి వడసి కాళిందీసహితుఁడై సాత్యకి ప్రముఖులతోడ ద్వారకకే
తెంచి శుభనక్షత్రాది యోగయుక్తమైన దివ్యముహూర్తమున నెల్లవారి కానందమగు
నట్లు కాళిందిని పరిణయమాయెను. వసుదేవుని చెలియలగు రాజాధిదేవి కూఁతురు మిత్ర
వింద ఆమిత్రవింద తన స్వయంవరమునకు వచ్చియున్న కృష్ణునిజూచి మోహించి యత
ని కంఠమున పుష్పమాలను సమర్పింపబోగా, దుర్యోధనుని స్నేహితులు విందానువిం
దులు తమ చెలియలి నడ్డగించి భూమీశుఁడుగాని యీతని వరింపదగదనిరి. శ్రీకృష్ణుఁడపు
డు రాజులందరు చూచుచుండ మిత్రవిందను బలాత్కారమున గొనిపోయి రథమున
గూర్చుండబెట్టుకొని తన్నెదిరించిన శత్రువులను లక్ష్యము సేయక ద్వారకకుబోయి యా

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

మెను పెండ్లాడెను. కోసలదేశాధిపతి యగు నగ్నజిత్తు కూతురు నాగ్నజితి, లేక సత్య. వాడికొమ్ములు గలిగి, వీరులు చెంత జేరిన గాలఁద్రవ్వుచు, నతిమదమత్తంబులై యుండు యేడు వృషభంబులను పట్టినవానికి తనపుత్రికనిచ్చునట్లారాజు ప్రతినబట్టగా నెల్లరాజులును ప్రయత్నించి వానిచేత దెబ్బలుతిని పోయిరి కృష్ణుఁడా సంగతి నెరిగి ఆరాజుచెంతకేగి తనకాకన్య నీయుమని యడుగగా నతడు నీయంతటివాడు నాయల్లుడగుట పరమసంతోషమే అయినను నేనొక్క ప్రతిన బట్టియుండుటచేత నీసప్తవృషభంబుల జయించి యాకన్యను గైకొనుమనెను. నీవు కోరిన దిదియేనా లేక యింకనేమైన నడుగుదువా యని కృష్ణుఁడడుగగా నగ్నజిత్తు నీ వాబలీవర్దంబులను జయించి కన్యనెత్తుకొని పోవచ్చునని దృఢముగ జెప్పెను. శ్రీకృష్ణుఁడపుడు దట్టికట్టి వాటియందొక్కటని బట్టబోగా నితరమైన ఆబోతులు లేన్నవచ్చెను. స్వామి ఆయేడు వృషభముల కేడురూపములుగ గాన్పించి వాటి నొకటిగఁబట్టి యీడ్చి తన్నగా నాగోవృషభంబులు రాక్షసులుగ మారెను. నగ్నజిత్తు మిగుల ఆశ్చర్యమొంది ఇవెరు లొక్క వృషభంబులైన బట్టజాలకుండగ నీత డేడింటినిం బట్టి కట్టెను. ఎట్టిచిత్రము, ఇట్టి పురుషుఁడెందుగలడు. నాపట్టి భాగ్యంబెకాని యన్యంబుగాదని తలచి శ్రీకృష్ణమూర్తి కాసత్య నిచ్చి వివాహము గావించెను. అటు పిమ్మట కృష్ణమూర్తి తన మేనత్తయగు శ్రుతకీర్తి కూతురు భద్రను ఆమె యన్నలగు సుదర్శనాది కేకయేశ్వరు లొసంగగా గైకొని పరిణయమాయెను. మద్రదేశ రాజపుత్రికయును సర్వలక్షణ లక్షితయు నగు లక్షణయను కన్యను కృష్ణుఁడు స్వయంవరమున నందరినిగెల్చి గైకొనెను. మద్రదేశరాజొక్క యంత్రము నాకాశమునగట్టి దానిని మరుగుపరచి దాని ఛాయ నొక్కచోట బడునట్లు చేసియుంచి ఆఛాయను సహా కన్నులార చూడక నీటియందు జూచి కొట్టునట్లును అట్టివానికే తనకూతు నిచ్చునట్లును శపథముగావించెను. ఎవ్వరికిచేతకాని యాకార్యమును కృష్ణమూర్తిచేసి గరుడుఁడు అమృతమును గ్రహించినట్లు ఆకన్యను గైకొనెను. భగవంతుని వాహనమునకే అంతటిశక్తి యుండగ భగవంతుని కుండుటాశ్చర్యమా? రుక్మిణి మొదలగు కృష్ణునియొక్క భార్యలు అష్టపట్టమహిషు లనబడుదురు. అని శుకుఁడెరిగింపగా నటుపిమ్మటి సంగతియేమని పరీక్షిత్తు అడిగెను. (పలుమరు మేళతాళములతోడ పెండ్లియాడుట శ్రమముగనున్నదని తలచి) కృష్ణమూర్తి నరకాసురుని జంపి యతని యంతఃపురంబున నుండిన పదియారువేల స్త్రీలను పెండ్లాడెనని శుకుఁడెరిగించెను.

నరకాసురవధము.

శ్రీకృష్ణమూర్తి నరకాసురుని వధించి వాని యంతఃపురముననుండిన పదునారువేల నూర్గురు స్త్రీలను పరిణయమాడెనని శుకుఁడెరిగింపగా, నరకాసురుడు బలశాలి, అట్టి

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

వాడు తెచ్చిన స్త్రీలను కృష్ణుడెట్లు పెండ్లాడె నాసంగతిని వివరముగ జెప్పుమని పరీక్షిత్తు అడిగెను. శుకుడంతటకు రాజా వినుము. నరకాసురుడు పరమసామర్థ్యుడు. బలపరాక్రమములు గలవాడు. బ్రహ్మదేవునియొద్ద వరము బడసినవాడు ఇట్టివాడు తనపరాక్రమమున నెల్లదేవతలను జయించి వారిస్థానముల నాక్రమించుకొని యేలుచుండెను. పూర్వము భగవంతుడు వరాహమూర్తియై నీటమునిగియుండిన భూమిని పైకితేగా నాభూదేవి భగవంతుడు తనభర్తయగుటచేత నాతని గలయుటకుగోరెను. ఇది ప్రదోషసమయమగుటచేత వలదని భగవంతు డామెకు బోధించెనుగాని యాబోధ వ్యర్థమాయెను. అపుడు భూదేవికి జన్మించినవాడె నరకాసురుడు. నిషిద్ధకాలమున జన్మించినవారు దుష్టులగుదురని చూపుటకే భగవంతు డీకార్యముచేసెను. నరకాసురుడు పేరువినినను భయముగలిగించుచు ప్రాగ్జ్యోతిషమను పట్టణమేలుచుండి తనపరాక్రమమున అష్టదిక్పాలురనుజయించి వరుణునిగొడుగును మహామేరుపర్వతముననుండిన యింద్రుని స్వర్ణరత్నమయమైన మణిపర్వతముననుండిన బంగారుశాను, అదితియొక్క కర్ణకుండలములను అపహరించెను. భూమికొడుకగుటచేత నరకాసురునికి భౌముడనియు పేరుకలదు. ఈయసురునిభీతిచేత యింద్రుడు మొదలగువారు పారిపోయి అడవులలోను, పర్వతగుహలలోను దాగియుండిరి కొంతకాలమట్లు ఒకరినొకరు తెలిసికొనలేకుండి పిమ్మట వారెల్లరును పరస్పర మొక్కరినొక్కరు వెదకికొని ఒక్కటిగ జేరి తమగతినిగూర్చి చింతించి భగవద్గీత4అధ్యా॥8శ్లోకమట్లు అవతరించి యుండు కృష్ణపరమాత్మని నాశ్రయించి తమకార్యమునుసాధించుకొనవలయునని నిశ్చయించి అట్టిఘనునిసన్నిధికి పోవునపుడు పురుషకారిగనుండుటకై నారదునిబిలిచుకొనిపోవుటకుకోరియతనిస్మరించగా నతడువచ్చెను. ఇంద్రాదులు నారదునితో దమసంకటము నెరిగించగా, నతడు దేవతలారా! అసురులకు సుఖము కలిగెనేని యది బహుకాలముండదు మీరు సత్పురుషులగుటచేత మీకష్టము నిలిచియుండదు. మీరు కోరినట్లు ద్వారకకురండి అని చెప్పి వారిని బిలుచుకొనిపోయి ద్వారకానాథు నింటివాకిట నిలువబెట్టి తాను ముందుగ స్వామిదర్శనార్థము లోపలపోయెను. కృష్ణమూర్తి నారదునిగాంచి పరమానంద భరితుడై రమ్మురమ్మని పిలచెను. నన్నుజూచిన నీకేలయింత సంతోషమని నారదుడడుగగా కృష్ణమూర్తి ఆసంతోషము నాపుటకు తనగర్భము చాలలేదనెను నీకడుపు చిన్నదికాదేయని నారదుడడుగగా మహాప్రళయకాలమున చరాచరప్రపంచమునుకడుపునబెట్టుకొని (శ్రీరంగమున నేకాదశికివచ్చినజనులు చోటులేక అల్లాడునట్లుగాక) అప్రాణులనువిశాలమైనస్థలముననుంచిసౌఖ్యముగ గాపాడునంతటి విశాలమైనగర్భము గలవాడనైనను నిన్ను జూచుటచేత గలిగినసంతోషము నాపుటకు నాగర్భమునస్థలముచాలలేదని శ్రీకృష్ణుడుత్తరమిచ్చెను. హీనస్థితియందుండు దేవేంద్రాదులు నిన్ను దర్శింపగోరి నాతోడవచ్చి తలవాకిట వేచియున్నారు. వారికి దర్శనమీయవలయునని నారదు డెరిగింపగా, స్వామి తే

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation, Kolkata. Digitization: eGangotri.

వేంద్రాదులను బిలిచి మీసంగతి యేమని యడిగెను. ఇంద్రుడు దాని చెప్పలేక యేడ్వ నారంభించగా స్వామి వారిసంగతి నెరిగింపుమని నారదుని నడిగి యతనివలన నరకాసురుని కథనంతయు విని కర్మానుసారమైన కష్టముల ననుభవించవలసినదే యని చెప్పెను. దేవేంద్రాదు లాపలుకు లాలించి స్వామీ! నారదుని ముందుంచుకొనివచ్చి త్వమేవశరణమ్మని విన్నవించితిమి. భయపడకుడని అభయమీయక నీవే యిట్లు పలుకనగునా. కఠినాత్ములుకదా అట్లు పలుకవలయును. నీవు కరుణాకరుడవుకదా. మేము, నారదుడు, హాహాహూహూ గంధర్వులు మొదలగువారితో గూడి సదా నిన్ను పాడుచుండువారముకదా యని విన్నవించగా కృష్ణమూర్తి దేవతలారా! అనన్యభావముతో నన్నాశ్రయించిన పిమ్మట మీకాచింతవలదు. భగవద్గీత 9 అధ్యా. 22శ్లోకమట్లు అచింతనాదెను. అందుచేత భయపడకుడని చెప్పి నారదునితోడ వారికి విందుబెట్టి రేపటిదినము నరకాసురవధమని వారితో చెప్పిపంపెను. దేవతలపుడు స్వామి యింటినుండి బయలుదేరి ఆకాశమునజేరి జరుగబోవు కార్యమును జూచుటకై వేచియుండిరి. కృష్ణమూర్తి తన యష్టభార్యలతో జెప్పి పోవదలచెనుగాని పొద్దులేమిచేత సత్యభామతోమాత్రము చెప్పి పోవదలచి యామెగృహమునకేగి తనపయన మామెకెరిగించెను. ఆమె తానుసహావచ్చెదనని కోరెను యుద్ధమున వేడుకలేమియునుండదని స్వామియనెను. ఆసంగతి తెలియును, నీ ప్రతాపము నెరుగను, నన్ను బిలుచుకొనిపోయిన నేనుమగుడివచ్చి నాసవతులకునీపరాక్రమమును దెలుపుదునని సత్యభామ తెలిపెను. అటులైన వేరొకభార్యను బిలుచుకొనిపోయెదనని స్వామి చెప్పగా నామె స్వామీ నాకు కొంచెముసామర్థ్యముండుటచేత నే నాస్థలమునకు రాగలను అని విన్నవించెను. కృష్ణుడపుడు యుద్ధమనునది వేడుకకాదు. వనవిహారముకాదు. మదించిన తేనెటీగల ఝుంకారములుకావు. అనేకమదపుటేనుగుల ఘీంకారమేను. మారుతముతో గూడివచ్చు పద్మవనరేణువులుగావు. శూరులు వచ్చునపుడు వారిగుఱ్ఱముల కాలిక్రింది ధూళి బయలుదేరును. గాలిచేత గొట్టబడి వచ్చునీటితుంపరలుగావు. బాణములు వచ్చిపడును. కలహంససారసకాసారములు గావు. శత్రుసైన్యముల జూడవలసియుండును. సౌగంధికములు తామరలు కానబడవు. ఖడ్గశూలాయుధములు కనుబడును. అందుచేత కన్య నీవెక్కడ యుద్ధమెక్కడ అని తెలుపగా సత్యభామ స్వామీ నినుబాసి యుండజాలననెను. త్వరలో వచ్చెదనని స్వామి చెప్పెనుగాని ఆమె, స్వామీ! నీవెక్కడ యుద్ధమెక్కడనని చెప్పినమాటను జ్ఞాపకముంచుకొనుము. నిత్యమును పై దలిపినవేడుకలు చూచుచుండుటచేత నెన్నడునుజూడని ఆయుద్ధమునే చూడగోరుచున్నాను అనిచెప్పి నమస్కరించి యతని ప్రార్థించెను.

ఆశ్వీయుజ కృష్ణపక్ష త్రియోదశి నాటిరాత్రి దేవాదులకు విందుబెట్టి, చంద్రోదయము కాగా రాక్షసుని జంపుట కెన్నిదినములగునో యని అభ్యంజనస్నాన మాచ

24

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation, Kolkata. Digitization: eGangotri.

రించి శుచియై నూతన వస్త్రము ధరించి చతుర్దశినాడు శ్రీకృష్ణమూర్తి సత్యభామాసమేతముగ గరుడారూఢుడై ప్రాగ్జ్యోతిషపురమున కేగెను. శత్రులకభేద్యమైన నరకాసురునియొక్క ఆరుకోటలను భార్యకు జూపి యిట్టిస్థలమునకటచేతనే రావలదంటి ననెను. అందు కామె నన్ను రావలదనిన మాట జ్ఞాపకముంచుకొనుడంటేని కదా యనెను. భగవదభిప్రాయానుసారముగ గరుడుడు మొదటిదగు పర్వతపుకోటకు ప్రదక్షిణము రాగా స్వామియా ఆకొండను తన గదతో తాకుచు పోయెను. ఆరాతికోట పొడిపొడి యాయెను. శ్రీకృష్ణుడీరీతిగనే ఆయుధముల కోటను తన బాణప్రయోగముచేతను, వాయుజలాగ్నిదుర్గములను తన దివ్యచక్రముతోను నాశము గావించి నరకాసురుని మంత్రి యగు మురాసురునిబుద్ధిచేత నిర్మింపబడిన దారముల కోటను తన నందకమను ఖడ్గమునెత్తి చంద్రహాసముతో కోసి, లోపల ప్రవేశించి తన రాకను శత్రులెరిగి భీతిజెందునట్లు పాంచజన్యమును పూరించి, అచట నుండిన యొక ప్రాకారమును గదాస్పర్శచేత పాడుచేసెను. (నారదుడా, దేవతలారా, సత్యభామా, జరిగిన కార్యమును గమనించితిరాయని స్వామిపలికెను.) నరకాసురునికి గావలిగాయుండిన అయిదు తలలు పదిచేతులను గలిగి (అర్ధరావణుడై) యుండిన మురాసురుడీసంగతి తెలిసి, ఆరుకోటలను దాటివచ్చినవాడు సామాన్యుడుకాడని తలచి శూలాయుధము నెత్తుకొని ప్రళయకాల సూర్యుడో అగ్నియో యని తోచునట్లుండి మహావిషము గల పాము గరుడునియొద్దకు వచ్చునట్లు కృష్ణమూర్తియొద్దకు వచ్చెను. అట్లు వచ్చి స్వామిని జూచి యీతడు రథములేక సైన్యములులేక పక్షివాహనుడై భార్యతోడ విలాసముతో వచ్చినాడు. చిన్నవాడు బుద్ధిలేనివాడు. వీని ననాయాసముగ జంపనగునని తలచి గరుడునిమీద శూలాయుధమును వేసెను. గరుడుడాశూలమును పాడుచేయుటకు శక్తుడైయుండినను తన రక్షణభారము యజమానునిదగుటచేత నూరకుండెను. కృష్ణభగవానుడపుడొక బాణమును వేయగా మురాసురునిశూలము తునుకలాయెను మురాసురునిచేత బాధపడుచుండు దేవతలయొక్క మనశ్శూలముసహా వీడిపడెను. మురాసురుడపుడు గదనునిడువగా స్వామి ఊరక చూచుచుండి తనసమీపమునకురాగనే గదతో దానిని వేయితునకలు చేసెను. ఆయసురుడు నిరాయుధుడై చేతులెత్తికొనిరాగా స్వామి వానిపంచశిరముల చక్రముతో ననాయాసముగ ద్రుంచెను (శ్రీకృష్ణుడపుడు ప్రక్కనుండినభార్యను పైనుండిన నారదాదులనుజూచెను) పరమశివుని వరమువలన నైదుశిరస్సులు పదిచేతులుపొందిన మురాసురుని జంపినందుకై కొందరుజ్ఞానులు స్వామినిస్తుతించిరి. పదితల లిరువదిచేతులును గలిగియుండిన రావణుని జంపిన స్వామికి వీని జంపుటొకమహాకార్యము కాదని మరికొందరు జ్ఞానులనిరి. నరకాసురుడీసంగతి విని మురాసురుని యేడ్వురు పుత్రులను పీఠుడను సేనాపతిని బంపగా తండ్రిని జంపినాడను క్రోధపూరితులైన మురసూనులు పీఠునితోడ వచ్చి యుద్ధమొనర్చి

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation, Kolkata. Digitization: eGangotri.

శ్రీకృష్ణునిచేత నాశమొందిరి. శ్రీకృష్ణభగవానుడపుడు రాహువు విడిచిన చంద్రుని యట్లు ప్రకాశించెను. ఈసంగతి తెలిసి నరకాసురుడు అనేక వేలయేనుగులతోడ వచ్చి గరుడవాహనుడై దివ్యభూషణాలంకృతుడై భార్యాసమేతుడై పెండ్లికుమారునియట్లుండిన శ్రీకృష్ణమూర్తిని జూచి నాయారు దుర్గములను మురాసురుని వానిపుత్రులను పీఠుని నాశము గావించినవాడు వీడు కాడ నితలచి (ఓఅత్తగారింటి యల్లుడా) యిన్నికార్యములు చేసిన శూరుడెవడో వాని దెల్పుము అని యడిగెను. స్వామి యందులకు నేనె అఘునుడనని చెప్పగా నూతనవస్త్రము ధరించి చందనాదులలది అత్తగారింటికి వచ్చినట్లు వచ్చితివి. ఇచ్చట నరకాసురు డుండు సంగతి నెరిగవాయని యడిగెను. శ్రీకృష్ణుడపుడు సత్యభామంగాంచి కాంతామణీ వీడిదివరకు వచ్చినవారివంటివాడు కాడు. జగత్తును జయించిన శూరుడు. ఇట్టి వీని జూచితివికదా. రా వలదనిన నామాటను పాటింపక వచ్చితివికదా యనెను. సత్యభామ తనపతిని జూచి నాథా అడుగడుగున కీరీతియనవలను. మీరు కొంత శ్రమదీర్చుకొనుడు అని చెప్పెను. నే నూరకుండిన నీవేమి చేసెదవని స్వామి యడుగగా నామె చూచుచుండుడని చెప్పి ఆశ్చర్యకరముగ ధనువు నందుకొని వంచి అల్లెత్రాటి నీడ్చి బాణములు వేయదొడగెను. అపు డామెవేలి గాజులధ్వనియును ధనుష్టంకారమును చేరి స్వామికి పాటగ దోచెను. సత్యభామ కపుడు భయము, శ్రమము, చెమ్మటలు కలిగెనో యని స్వామి చూడగా నతని కామె ముఖము వజ్రాల కమ్మల కాంతులతో గూడియుండి చంద్రబింబముగ గాన్పించెను. ప్రకాశించుచుండిన ఆమె కడకంటిదృష్టి బాణజ్వాలల నణచుచుండెను.

సత్యభామ మరిమరి బాణములను వేయుచుండిననుఆమె యెత్తునది వేయునది స్వామి కగోచరముగ నుండెను. ఆమె వేసిన బాణముల ధ్వని యెదిరిశబ్దముల నణచెను. వీర శృంగార భయరౌద్ర విస్మయములు గలిసి భామిని యయ్యెనుగాని పంచభూతముల చేరికచేతగాదని స్వామికితోచెను. శ్రీకృష్ణమూర్తి సత్యభామగావించిన యుద్ధమునకు మెచ్చుకొని ఆమెనుద్దేశించి నీవే యీయసురుని జంప శక్తిగలదానవైనను నేను దుష్టశిక్షణార్థమై యవతరించియుండుటచేత నీవిక విశ్రాంతిగొనుమని చెప్పి తాను విల్లందుకొనెను. పిమ్మట గరుడుడు నరకాసురుని యేనుగులను ముక్కుతో పొడిచి రెక్కలతోగొట్టి గోళ్ళతోగీచి చంపివేయగా నాయసురునిగజమొక్కటిమాత్రమునిలిచియుండెను. నరకాసురుడు ముందుగ గరుడుని నాశమొనర్చుట కర్తవ్యమని తనశక్త్యాయుధమును బ్రయోగింపగా నాపక్షిరాజు ఈషత్తైనను భీతిలేకకదలకుండెను. నరకాసురుడు తా నలక్ష్యముచేసిన పక్షియొక్క, స్త్రీయొక్క సామర్థ్యములను దెలిసికొని అనేకుల హృదయమునశూలము గ్రుచ్చుకొనునట్లు స్వామిమీద శూలము ప్రయోగించెను. దానికి ప్రతిగ కృష్ణమూర్తి చక్రాయుధమును బ్రయోగించి నరకుని శూలమును,గజమును, కిరీటకుండలము

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation, Kolkata. Digitization: eGangotri.

తోఁగూడినశిరము చ యేక కాలమునకి(గిం)దపడజేసెను. ఋషులెల్ల అత్యాశ్చర్యమనిరి. హాహాకారములు కలిగెను. దేవతలెల్లరు కృతార్థులమైతిమి అని పలికి స్వామి శిరమున పుష్పవృష్టి గురిపించిరి భూదేవి నరకు డపహరించియుండిన అదితియొక్క కుండలములను వరుణుని గొడుగును యింద్రుని మణిపర్వతమందలి భవనమును స్వామికి సమర్పించి అదిగాక నరకాసురునియొద్ద నుండిన వైజయంతిమాల నాతని కంఠమునవేసి సూర్యునియట్లు ప్రకాశించునట్టి మణినిచ్చి, నరకాసురుని పుత్రుడగు భగదత్తు డనువానిని స్వామిపాదములపై బడవేసి నామనుమడగు వీని రక్షింపుమని ప్రార్థించెను. శ్రీకృష్ణమూర్తి నాకుసహా పనుమ డేయని చెప్పి భగదత్తునితోడ పట్టణమున ప్రవేశించి స్వహస్తముతో శుభముహూర్తమున వానికి బట్టముగట్టెను. మనుమని పట్టాభిషేకమును, పెద్దభార్యయగు భూదేవిని, సత్యభామ సామర్థ్యమును జూచుటచేత కృష్ణమూర్తి సంతోషము గలవాడై యచటగల విశేషముల నెల్లను జూచుచుపోయి అంతఃపురముననుండిన పదునారు వేల నూర్గురు రాజకన్యకలను గాంచి వారిభావమెరిగి వారినెల్ల పల్లకులందు గూర్చుండబెట్టి వారితోడ నచటి ధనాగారములందుండిన రత్నములు మొదలగు అపరిమితధనమును బండ్లుబండ్లుగగూర్చి ద్వారకకు బంపెను. ఎంతధనమును నెత్తుకొనిపోయినను ధనాగారములు తరుగలేదు. శ్రీకృష్ణు డపుడు మనుమని చూచుకొనుచుండుమని భూదేవి కాజ్ఞాపించి సత్యభామతోడ స్వర్గమునకేగి అదితిని జూచి, అమ్మా (వామనావతారమున నాకు తల్లివైయుండినదానా!) నే నాపాపిని జంపి నీకుండలముల దెచ్చితిని. వీని ధరింపుమా యని చెప్పి యామెకు నమస్కరించి, అచటినుండి నందనవనమున కేగి యచటి వినోదములను సత్యభామకు జూపగా నామె పారిజాతవృక్షము కావలెనని కోరెను. ఈవృక్ష మిందునికే యుండనిమ్మని స్వామిచెప్పగా నామె చెట్టులేక తానాస్థలమును విడిచిరానని పట్టుపట్టెను. కృష్ణమూర్తి యావృక్షమును భార్యకీయగా నిందు్రడు స్వామిమీదికి యుద్ధమునకు వచ్చెను. హరి యపుడు ఇంద్రా యింతలోనే నీస్థితిని మరచితివా యని చెప్పి గరుడునికి అనుజ్ఞనీయగా వినతాసుతుడపుడు వారినెల్ల నోడించెను. శ్రీకృష్ణమూర్తి యింద్రుని భవనమును వరుణుని గొడుగును వారికిచ్చి సత్యభామాసమేతముగ ద్వారకకు వచ్చిచేరి పదునారువేల నూర్గురుస్త్రీలకు ప్రత్యేకముగ యిండ్లుకట్టించి వారి నందునిచి గర్గాచార్యుని నొక్క వివాహముహూర్తము చూడుమని చెప్పెను. ఇందరు స్త్రీల నెన్నిదినములకు వివాహము గావించుకొనబోయెదవని. యాచార్యు డడుగగా మీకాయోజనయేల యనిచెప్పి శ్రీకృష్ణమూర్తి యనేకరూపములు ధరించి పదియారువేల నూర్గురుస్త్రీలకొక్క ముహూర్తమున మాంగల్యధారణము గావించి నేను అందమైనదాన నగుటచేత స్వామి నాకే బొట్టుకట్టెనని ప్రతిస్త్రీయును దలచునట్లుచేసెను. ఇట్లు శ్రీకృష్ణమూర్తి పదునారువేల నూర్గురు స్త్రీలను వివాహమాడెను. ఆశ్వీయుజ కృష్ణపక్ష త్రియోదశి

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

చతుర్దశి దినములను కొనియాడువారు దారిద్ర్యముచేత పట్టుపడరు. చంద్రోదయము కాగా స్నానమాచరించి నూతనవస్త్రముల ధరించి బంధువర్గముతోడ నింబారగింపవలయు. భగవంతుడు స్నానమాచరించి నూతనవస్త్రము ధరించె గాన మనమును నట్లె చేయవలయును. ఆతడు బాణములను వేసినట్లు మనమును రెండు టపాసులు కాల్చవలయును.

ఉషాపరిణయము

కాశిదేశాధిపతియగు పౌండ్రకుడనువాడు లోకోద్ధారణార్థ మవతరించిన వాసుదేవుడు తానేయనియు, వాసుదేవుడని శ్రీకృష్ణుడుంచుకొనియుండు మిథ్యాభిధానమును తోడనే విడిచివేయవలయునని యు శ్రీకృష్ణభగవానునికి వర్తమానము బంపెను శ్రీకృష్ణుడా సంగతి నాలకించి కొందరు నన్ను భక్తిసేయుదురు. మరికొందరు సేయరు. కొందరు నాకును మరికొందరు నాభక్తులకును అపరాధములను గావింతురు గాని వీనియట్లెవరును జేసెనె వాసుదేవుడనని పలుకలేదు వీనిమద మణచివేయవలయునని తలచి కాశికిపోగా నా పౌండ్రకవాసుదేవుడనేకరీతుల యుద్ధము గావించెను కడపట శ్రీకృష్ణమూర్తి బాణప్రయోగములచేత వాని శిరశ్ఛేదము గావించి గాలిచేత నాళమునుండి తెగి దూరముగ కొట్టుకొనిపోయి పడిన తామరపుష్పమువలె దూరముగ బడునట్లుచేసి ద్వారకకు వచ్చిచేరెను. గతించినవాని పుత్రుడు సుదక్షిణుడనువాడు భగవంతునియందు సాగ్రహుడై అతడు స్వయముగ యుద్ధమునకేగి పోరుటకు శక్తిలేమిచేత నభిచారకహోమము గావించి యజ్ఞకుండమునుండి బయలుదేరిన భూతమును శ్రీకృష్ణమూర్తిమీదకి బంపెను. శూన్యముపెట్టుట మొదలగు నీచకార్యసాధకములగు అనేకమంత్రములు కడపటి వేదమున జెప్పబడి యున్నవి వేదము తల్లివంటిది గాన నెల్లవారికి అనగా సాత్త్వికరాజసతామసులకును నుపయోగించునట్లు చెప్పుచున్నది అట్లుండిననే ప్రతివారికిని వేదమున నమ్మిక కలుగును. అయితే వేదము ప్రవృత్తి కర్మలకు కామ్యకర్మములు చెప్పినట్లు కనబడుచున్నది. కాని నివృత్తి కర్మలకు అమంత్రములే మోక్షమార్గమైన అర్థమును దెలుపుచున్నవి వేదమున జెప్పబడియున్నదని కామ్యకర్మములను చేయరాదు. యోగ్యతకు దగినటుల సాత్త్వికమునే గమనింపవలయును. ఈసంగతి భగవద్గీత 2అధ్యా 42,43,44, శ్లోకములందు చెప్పబడియున్నది. అగ్నికుండమునుండి వెడలిన భూతము అగ్నిజ్వాలలతోడ ద్వారకయందు బ్రవేశింపగా జనులెల్ల సాకటము లాడుచుండిన శ్రీకృష్ణమూర్తి కాసంగతి నెరిగించిరి. కాని యతడు వారిమాటలను చెవినిబెట్టలేదు. జూదము మొదలగు నాటలాడువారిగతి యిట్టిదని తెలుపుటకే స్వామి యట్లు తాత్సారుడైయుండెను. పిమ్మట నాభూతము కృష్ణమూర్తి యింటివాకిటికివచ్చి నిలువగా నెల్లవారును కృష్ణాలేవకున్నావే యని యరచి చెప్పిరి. హరి యపుడు చక్రము స్మరించగా

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation, Kolkata. Digitization: eGangotri.

నది భూతమును పనముకొనిపోయి దాని బంపినవానియింటివాకిట నిలిపెను. ఆభూతము సుదక్షిణు డనువానిని యజ్ఞము చేయించిన ఋత్విజులతోడ మ్రింగివేసెను. (పుణ్యాపాపములు కర్మచేసినవానికి కలుగునుగాని మనకేమని దుష్కృత్యములను జేయించువారు తలపరాదు. ఆపాపఫలము వారికిని కలుగక తప్పదు) పరీక్షిన్మహారాజా బలరామకృష్ణులు రాజ్యమేలుచుండినపుడు ప్రళయకాలమున కలుగునట్లు సూర్యదర్శనమే లేకుండ గ్రహణము పట్టెను. శ్రీకృష్ణమూర్తి సకలమైనయాదవులతోడ బయలుదేరి, పరశురాముడు రాజులను జంపి రక్తప్రవాహము చేసి పితృతర్పణము గావించిన స్యమంతపంచకమను కురుక్షేత్రసమీప ప్రాంతమునకు బోయెను. అపుడచటికి బ్రహ్మర్షులు దేవర్షులు రాజులు పాండవులు యశోదానందులు గోపికలు మొదలగువారు వచ్చిరి శ్రీకృష్ణమూర్తి తల్లిదండ్రులకు నమస్కరించి, మమ్మెడబాసిపోతివే యని చింతించిన గోపికలకు సమాధానము చెప్పెను. గ్రహణస్నానముకంటెను శ్రీకృష్ణదర్శనము గొప్పదని యెంచి నారదాదులు వచ్చి శ్రీకృష్ణదర్శనము చేసికొనిరి. ఈదశమస్కంధముయొక్క ఉత్తరభాగమున మతభేదముచేత కొంత ముందువెనుకలుండును. ఒకరీతి ననుసరించి యీగ్రహణకథ యిపుడు చెప్పబడెను. దేవకీదేవి యొకనాడు శ్రీకృష్ణమూర్తినిజూచి నీయట్టి పుత్రులు ఆర్గురు మృతిజెందిరనియు, నిన్ను జూచుచుండగనే యింత సంతోషము కలుగుచుండ వారినెల్లను గలిగియుండి చూచుచుండిన నెంత యానందమైయుండునో యనియును దుఃఖించెను. శ్రీకృష్ణుడపుడు అమ్మా వారిని జూడగోరెదవాయని యడుగగనే వారు యెదుట వచ్చినిలిచిరి. స్మరుడు, ఉద్గీథుడు, పరిష్వంగుడు, పతంగుడు, క్షుద్రభృత్తు, ఘృణి యను నీయార్గురు బ్రహ్మపుత్రుడగు మరీచికి జనించిరి సుందోపసుందులకై తిలోత్తమ యను నప్సరసను బ్రహ్మ సృజించి యిట్టి రూపవతిని తానె యుంచుకొనిన బాగుండునని తలచెను. మనసున బుట్టినట్టి మన్మథుడు నవ్వెను. మరీచి యార్గురు పుత్రులును అతనితోడ నవ్విరి. బ్రహ్మదేవుడు శపించగా వారు ప్రథమమున హిరణ్యకశ్యపునికి బుట్టి, పిమ్మట దేవకిగర్భమున జనించి తోడనే శరీరత్యాగము చేసిరి. వారిని శ్రీకృష్ణుడు రప్పించగా దేవకి వారికి పాలుగుడిపించెను. భగవంతుడు త్రాగినందున వారామెపాలు అమృతముకంటె నెక్కుడైన రుచితో ద్రాగి ఇచటనే యుండెదరాయని స్వామి వారి నడుగగా వారు నేనుండను నేనుండను అనిచెప్పి దేవకీవసుదేవులకు కృష్ణబలరాములకు నమస్కరించి కార్యమాయె నిక పోయెదమనిచెప్పిపోయిరి.

కృష్ణమూర్తి రుక్మిణీదేవితో నొక్కనాడు సరసములాడుచుండి మనుష్యలీల నాశ్రయించి రుక్మిణీ నేను నిన్ను పెండ్లాడవలయునని తేలేదు. నాశత్రువులయొక్క మదము నణచుటకై తెచ్చితిని. శత్రులకు భీతిజెందిసముద్ర నాశ్రయించి యందు వసించువాడను. ఇపుడైన నేమి. నీకు తగుమైనవాని చేపట్టుము అని పలుకగా రుక్మిణిదేవి యే

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation Kolkata. Digitization: eGangotri.

డ్చెను కృష్ణుడామె ననేకవిధముల సమాధానపరచెను. కృష్ణమూర్తియొక్క ఒక్కొక భార్యకును పదుగురేసి బిడ్డలు పుట్టిరి. అందు పెద్దభార్యయగు రుక్మిణీదేవియొక్క జ్యేష్ఠ పుత్రుడు ప్రద్యుమ్నుడు. రుక్మిణీదేవియన్న యగు రుక్మి యనువాడు తనకూతురగు రుక్మవతిని మేనల్లుడగు ప్రద్యుమ్నునకిచ్చి వివాహము చేసెను. వారికి అనిరుద్ధుడనువాడు జనించెను. రుక్మి యనువాడు కృష్ణునియందు బద్ధవైరము గలవాడైనను చెలియలియందలి ప్రేమచేత తన పౌత్రిని (కుమారునిపుత్రిక) రోచనను దౌహిత్రునకు (కూతురికొడుకు) అనిరుద్ధునకు నిచ్చి వివాహముచేసెను. (ఇతనికి ఇంకను నెవరైనను భార్యలు కలరాయని పరీక్షిత్తడుగగా రాజా మరియొకభార్య స్వయముగ స్వీకరించినది కలదు పెద్దలుయోజించిచేయు పెండ్లియందే అనేకవిరోధములు లటస్థించును. ఇక స్వయముగ గావించుకొనిన విషయమున విరోధములు లేకుండునా యని శుకుడాసంగతి చెప్ప నారంభించెను.) ప్రహ్లాదుని మనుమడును విరోచనుని పుత్రుడును అగు బలిచక్రవర్తినూర్గురు పుత్రులలో పెద్దవాడగు వేయుచేతులను గలిగియుండిన బాణాసురుడు పరమశాంభవుడై పార్వతీశులను భక్తితో పూజింపుచు వారివలన మయూరధ్వజము వాహనము బడసి వారికి మూడవ పుత్రుడై అనగా విఘ్నేశ్వరుడు సుబ్రహ్మణ్యుడు అను వారితోడ తానొక పుత్రుడైయుండెను. అయిన అగ్నికోటలను గలిగి శోణితపురము నేలుచుండిన ఆబాణాసురుడు ప్రతిదినమును కైలాసమునకు బోయి పార్వతీశులను పూజించియె పిమ్మట భుజించుచుండెను. ఇట్లుండి యొకనాడు తన సహస్రబాహువులకు మదము కలిగియున్నదిగాన యుద్ధమునకు రమ్మని పరమేశ్వరుని బిలిచెను. నే నారాధ్యుడ నగుటచేత నీకు నాతోపోరుట తగదు. నీభుజబలము నణచగల నావంటివాని నితరు నొకని జూపెదను. వాడెవడన ద్వారకానాథుడని పరమేశ్వరుడు బాణుని కెఱింగించగా వాడు యెప్పుడు వచ్చునో యని వేచియుండెను. బాణాసురుడు కైలాసమునకు బయలుదేరగా ఉష యను వానికూతురు తానును వచ్చెదనని కోరి తండ్రితోడ కైలాసమునకు పోయెను. బాణుడు కూతురిని కూర్చుండబెట్టి తాను ప్రదక్షిణాదులు చేయబోయెను. పార్వతీశులు చదరంగమాడుచు సరసము లాడుచుండుటను ఉషచూచి తాను నొక్కవరుని వివాహమాడి యట్టియానందము ననుభవింపవలయునని తలచుకొనెను. పార్వతి ఆమెభావ మెరిగి బిడ్డను బిలచి, అమ్మా! నీకోరికప్రకార మచిరకాలమున నొక్కవరుని వివాహమాడుదువని చెప్పెను. అతడెవ్వడని ఉష యడుగగా హరివంశమున బుట్టినట్టివాడు నీకు తగినవాడనియు, వైశాఖశుక్లపక్ష ద్వాదశిరాత్రి నీస్వప్నమున వచ్చి ఆలింగనాదుల నొనర్చుననియు అతడె నీభర్తయగుననియు పార్వతి చెప్పెను. ఉష యీసంగతిని సిగ్గుచేత తండ్రి కెఱిగించలేదు. ఇది యొకగొప్పసంగతి కాదని పార్వతియు వానికి కెఱిగింపలేదు. ఉష పార్వతిమాటలు విన్నప్పటినుండియును నానాటికిని కృశించి పోవుచుండెను.

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

చెలులతోసహితము మాట్లాడుట ఆటలాడుట చాలించెను. ఈమెజాడలు కనుగొని సఖులు ఆమెతల్లి కాసంగతి జెప్పిరి. బాణాసురుడు అనేక మంత్రవాదులను వైద్యులను పురోహితులను బిలిపించి ఆమెజాడ్యమును మాన్పింప యత్నించెనుగాని ఆప్రయత్నము లన్నియును వ్యర్థములాయెను. ఉషయొక్కతల్లి కూతురిని జూచి, అమ్మా వ్యధకు కారణ మెరిగింపుము. ప్రతి గావించెదమని యడుగ, నామె తనకుమన్మథజ్వరము కలిగియున్నదని యుత్తరమిచ్చెను అంతన కామెతల్లి బిడ్డా త్వరలోనే నీకు పెండ్లిచేసెదమని ధైర్యము చెప్పెను. ఉష పార్వతీదేవి చెప్పిన దినమును నిరీక్షించుచుండి యామె చెప్పినదినమున నతిసుందరుడగు పురుషుడు తనతోడ ననేకసుఖముల ననుభవించి తన్నువదలించుకొని పోయినట్లు స్వప్నముగని అట్లుపోవుట న్యాయముకాదని గట్టిగ బలికెను. బాణాసురుని మంత్రి కుంభాండుడనువాని కూతురును, ఉషయొక్క ప్రాణసఖియు నగు రామ యనునది ప్రక్కన పరుండియుండి తనచెలి పలవరించుచున్నదని యెంచి యామెను మేల్కొలిపి సంగతి నడిగెను. ఆకాశగంగాతీరమున నొక్కనాడు శివుడు పార్వతితోడ వేడుక లనుభవించుచుండగా నంది మొదలగువారు చేతులు జోడించుకొని నిలిచియుండిరి. చిత్రలేఖాదులు నాట్యమాడి వారిని సంతోషింప జేయుచుండిరి చిత్రలేఖయను నచ్చర పార్వతిరూపమును ధరించి నిజమైనపార్వతి యెవ్వతెయోయెరుగక శివుడు మోసపోవలయునని యెంచియుండెను. పరమశివు డీసంగతి దెలిసి సంకల్పించగా నచటనుండిన స్త్రీలెల్లగును పార్వతులైరి. నంది మొదలగువారికి సైగచేయగా వారెల్లరును శివరూపులై నిలిచిరి. పార్వతి రూపముతోనుండిన చిత్రలేఖ మిథ్యాశివుని నొకని చేయిపట్టబోవగా వాడు నవ్వెను. ఆస్త్రీ యపుడు పరమశివుని ప్రార్థించగా నతడామె యసురస్వభావమును జూపినది గాన అసురునింట బుట్టుమని శపించెను ఆ యచ్చరయే బాణుని మంత్రి కుంభాండుని కూతురై పుట్టి ఉష చెలికత్తెయై యుండెను. ఈకథ భాగవతమున సంగ్రహముగ దెలుపబడియున్నది. హరివంశమున విస్తారముగ జెప్పబడియున్నది. ఉష తన స్వప్నవృత్తను సఖియగు రామకు తెలుపగా నామె స్వప్నమున వచ్చినవానిని కోరుటకు నీవు పిచ్చిదానివిగ నున్నావనెను. ఉష పార్వతిచెప్పిన సంగతినంతయు దెలిపెను. అటులయిన నాకార్యము జరుపుభార మాపార్వతిదిను. పార్వతి చెప్పిన సంగతి శివు డెరుగునాయని సఖి యడిగెను. శివుడును నట్లె జరుగునని యాశీర్వదించెనని చెప్పి యుష సఖిప్రేరణచేత శివుని స్తుతించి, వారినే నమ్మియుండిన నెట్లు మనము ప్రయత్నింపవలదా యనిచెప్పెను. చిత్రలేఖయొక్క అంశసంభూతయగు రామ తనకు శాపకారణమున శక్తియుడుగుట నెరిగించి నిజమైన చిత్రలేఖవచ్చిన నీకార్యము ఫలించునని తెలిపెను. ఉష చిత్రలేఖను పిలిపించి తన వేదన నామెకు తెలిపి తనకోరికను కొనసాగింపుమని వేడెను. స్వప్నమున ప్రాప్తించిన వానిని గుర్తించి తెచ్చుట అసా

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation, Kolkata. Digitization: eGangotri.

ధ్యము కాన చిత్రలేఖ యొకవారము దినములు అవకాశము కోరెను.

ఆంధ్రభాగవతమున

చ॥ సరసిజనేత్ర యేటికి విచారము నాకుశలత్వ మేర్పడన్ ।
నరసురయక్షకింపురుషనాగనభశ్చరసిద్ధసాధ్యకి ।
న్నరవరముఖ్యులం బటమునన్ లిఖియించినఁ జూచి నీమనో ।
హరుఁగని వీఁడె పొమ్మనిన నప్పుడె వానిని నీకుఁ దెచ్చెదన్ ॥

వారమునకైనను తెచ్చియిచ్చెదనని చిత్రలేఖ ధైర్యము చెప్పుటకు ఉష మిగులసంతోషించెను. నారదమునిశిష్యురాలగుటచేత చిత్రలేఖ బ్రహ్మసృష్టిలోని సకలము తెలిసియుండెనుగాన నామె వర్ణములు తెచ్చి పటములను వ్రాయ నారంభించి త్రిమూర్తులను అష్టదిక్పాలురను గంధర్వ యక్షకిన్నర కింపురుషాదులను, ఇంద్రాది సకలదేవతలను, పాతాళములోని శేషుని, అచటి సకలరాజులను వ్రాసిచూపెను. ఉష వీరు కారు కారనుచుండెను చిత్రలేఖ భూమండలమందలి సకలదేశాధిపులను వ్రాయుచువచ్చి ద్వారకాపట్టణము నెత్తికొని యాదవులను, శ్రీకృష్ణమూర్తిని వ్రాసి చూపి,

సీ॥ కమనీయశుభగాత్రుఁ గంజాతదళనేత్రు వసుధాకళత్రుఁ బావనచరిత్రు ।
సత్యసంకల్పు నిశాచరోగ్రవికల్పు నలపన్నగాకల్పు నాగతల్పుఁ ।
కౌస్తుభమణిభూషు గంభీరమృదుభాషు శ్రితజనపోషు నంచితవిశేషు ।
నీలనీరదకాయు నిర్జితదైతేయు ధృతపీతకౌశేయు నతవిధేయు ।
తే॥ నఘుమహాగదవైద్యు వేదాంతవేద్యు ।
దివ్యమునిసన్నుతామోదు దీర్ఘబాహు ।
జిష్ణు వరసద్గుణాలంకరిష్ణుఁ గృష్ణుఁ ।
జూడు దైతేయకులబాల సుభగలీల ॥

అని యిట్లు పలికిన చెలికి తన స్వప్నమందు వచ్చినవా డింతటిరూపవంతుడు కాడని ఉష తెలిపెను.

ఆటుపిమ్మట నామె కృష్ణుని కుమారుడు ప్రద్యుమ్నుని వ్రాసిచూపి యతనికంటెను తక్కువ రూపవంతుడేయని యుష చెప్పగా ననిరుద్ధుని లిఖించెను. ఉష ఆయనిరుద్ధునిపటమును జూచి యితడే యీక్షణముననే పోయి యీతని తోడితెమ్ము. కల్పకోటిసహస్రములకైనను దొరకని యీతని నీమంచియుక్తిచేత కనుగొంటివి అనిచెప్పి చిత్రలేఖను కొనియాడెను. శ్రీకృష్ణమూర్తియొక్క పౌత్రుడే స్వప్నమున తటస్థించినందులకు చిత్రలేఖ చాల సంతసించి పార్వతి యనుగ్రహము వ్యర్థము కాదని తలచుకొని యాకాశమార్గమునపోయి ద్వారకను సమీపించి తాను సమర్థురాలయినను స్వామి యింటినుండి యతనిపౌత్రుని నెట్లు రహస్యముగ గొంపోవనగునని యోజించి నారదుని పాదస్మర

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation, Kolkata. Digitization: eGangotri.

ణచేసెను. నారదు డపుడు శిష్యురాలికి ప్రత్యక్షమై కార్యసాధనమునకు భగవత్పాదస్మరణచేసి భయపడకుమని యామెతో జెప్పి మరియు నిట్లనెను. చిత్రలేఖా నీ విచటికి సంగతి దెలియక వచ్చితివి. ఈయూరిలో రాత్రులందు భగవచ్చక్రమే కావలి కాచుచుండును. నీవు పోవునపుడా చక్రాయుధము అడ్డపడి నీవెవరని యడుగును. నారదుని శిష్యురాలనని ప్రమాణము చేసి చెప్పుము నిన్ను వదలును. నే నిపుడు మహామోహిని మంత్రము నుపదేశించెదను. నీవు అంతఃపురము ప్రవేశించి యామంత్రోచ్చారణ చేయుము. స్వామిసహా నిద్రించును. మంత్రమును అధికముగ ప్రయోగించితివేని యనిరుద్ధుడు గాఢనిద్రజెందును. నీ వపుడు వానిని మంచముతోడ నెత్తికొనిపొమ్ము అని చెప్పి మహామోహిని మంత్రమును చిత్రలేఖకు నుపదేశించి యంతర్ధానమాయెను. చిత్రలేఖ నారదుని యాజ్ఞానుసారముగ నంతఃపురము ప్రవేశించి యచట రోచన, యింకననేక రాజస్త్రీలమధ్య నరుండిన యనిరుద్ధుని జూచి సుమశరకోటిసమానుడై యుండు వీని జూచిన పిమ్మట నాయుష యేరీతి సహింపగలుగును అని తలచి చూచుచుండెను. అనిరుద్ధుడుసహా ఉషతోడ గూడియుండి యామెను బాసిపోయినట్లు స్వప్నముగని పరితపించుచుండెను. చిత్రలేఖ మంత్రము నుపసంహారముచేయగా నతడు కన్నులు విప్పిచూచి చిత్రలేఖచేత ప్రశ్నింపబడి తన స్వప్నావస్థ నామెకు దెలిపి నీవెవ్వతెవని యామె నడిగెను. ఆమె తానువచ్చిన సంగతి నాతని కెరిగించి నాతోడ వచ్చెదవాయని యడుగ నాతడు రహస్యముగ గొంపోయిన వచ్చుటకు సిద్ధుడనైయున్నానని యుత్తరమిచ్చెను. అపుడామె మహామోహిని మంత్రప్రయోగముచేసి నిద్రించుచుండిన యాతని మంచముతోడ నెత్తుకొనిపోయి యుషయింట బ్రవేశించెను. నారదుని ప్రభావము, నారదుని ఉపదేశమును పొందిన చిత్రలేఖ ప్రభావమేమననగును. చక్రముసహా యామెమాటను నమ్మి విడిచిపెట్టెను. చిత్రలేఖ సంగతిని దెలిపిపోయెను. రామయను సఖి పరపురుషుడుండగా నచట నుండరాదని ఉషను విడిచిపోయెను. మహాప్రకాశముతో బ్రకాశించుచుండిన యాప్రదేశము నాయనిరుద్ధుడు పరికించి చూచుచుండెను. రతిసరూపవతియగు ఉషయును, రతిపతిసమానుడు అనిరుద్ధుడును పరస్పరము దర్శించి, భగవదనుగ్రహమున శ్రీనుచేత సాధింపబడినందున వారు ప్రేమాతిశయమున నానందించుచుండిరి. ఆయిరువు రీరీతి గడపుచుండగా యువతి గర్భముధరించెను. ఈసంగతి యంతఃపురస్త్రీలకు దెలిసి పిమ్మట కావలివారికి దెలియగా వారుభయపడి రాజెరిగిన ప్రమాదముకలుగునని యెంచి బాణునకాసంగతి దెలిపిరి. బాణాసురు డాసంగతిని స్త్రీలచేతపరీక్షింపజేసి గర్భముదాల్చియుండుట నిజమని తెలిసి ఆకాశమార్గమునవచ్చి యంతఃపురపాలకులను లక్ష్యముచేయక లోపల ప్రవేశించి తనపుత్రికకు మోహము కల్పించి యామెను గూడిన మోసగాడసాధ్యుడైయుండునని యెంచి అంతఃపురద్వారములను బంధించి బీగములు వేయించి యున్నది యుషాహ

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

ణుల సైన్యమును సిద్ధముగ నుంచి యాసంగతిని ప్రత్యక్షముగ నెరుగుటకొరకు కూతురియంతఃపురమునకు పోయి తలుపులుమూసి దాచియుంచిన అనిరుద్ధుని జూచి తన్నుసహా మోహింపజేయుచుండునట్టి వీడే యీకార్య మొనర్చినవాడని నిశ్చయించి యతని నుద్దేశించి ఓరీ నీవె ట్లీయంతఃపురము ప్రవేశించితివి. ఎన్ని దినములుగ నిచట నున్నావు. త్రైలోక్యమును నాకు వశపడుచుండగ నీవేల యీరీతి భయరహితుడవై యున్నావని గద్దించెను. అనిరుద్ధు డపుడు తలుపు గడియను దీసికొని బాణాసురుని నొకదెబ్బగొట్టెను. బాణుడు హా యని యరువగా సైన్యములెల్లవచ్చి చుట్టుకొనెను. భగవదనుగ్రహమున నాశత్రులెల్లరును అనాయాసముగనే హతులైరి. దూరమునుండి చూచుచుండిన యుష తన ప్రాణతుల్యుడైన అనిరుద్ధునితో పోరుచుండిన తండ్రి సహా పరివారముతోడ చావవలయునని కోరుచుండెను. మరియును యెన్నోకష్టములకు పిమ్మట లభించిన వాడీతడు. ఇతనివంశ మెట్టిది. ఎంత రూపవంతుడు ఇట్టివాని కిల్లాలనై గర్భముసహా ధరించియున్నాను. ఇట్టివాడు మృతించునేమొ యని దుఃఖింతునా. ఇతడు మృతిజెందిన నీతని వియోగదుఃఖ మెట్లు సహింతునని దుఃఖింతునా, నేనును ప్రాణత్యాగ మొనర్ప జూతునేని శిశుహత్యాపాతకి నగుదును గదా యని యుష పరిపరివిధముల విలపించుచు నారదునికిని చిత్రలేఖకును యెవ్వనివలన పరిభావము కలిగెనో అట్టి భగవంతునియాజ్ఞ లేకయే యీకార్యము జరిగియుండలేదు అని నిశ్చయించి భగవంతు నుద్దేశించి స్వామీ నీబిడ్డడగు నీతని రక్షించుట కిదియే సమయమని ప్రార్థించుచుండెను. అంతఃపురమున బ్రవేశించిన సైన్యమంతయును హతముకాగా, బాణుడు సైన్యముతోడ వచ్చెను. అనిరుద్ధు డాతనితో పోరాడి యతడు ప్రయోగించిన నాగాస్త్రమునకు బట్టుబడెను బాణాసురు డాతనినీడ్చి వధింపబోవగా, మంత్రియగు కుంభాండుడు అల్లుడైన యీతనియం దనేకయపరాధము లుండినను వధింపగాదనియు వివాహముకాకయుండు ఉషాకన్యను నితరు డెవ్వడును వివాహమాడడనియు కొంతనిదానింపుమనియు చెప్పెను మంత్రి చెప్పుమాట సత్యమేయని యెంచి నాగపాశములతోడనే అనిరుద్ధుని నొకచోటనుంచి కాపాడుచుండెను. చిత్రలేఖ తాననిరుద్ధుని నెత్తుకొని పోవునపుడు మహామోహిని మంత్రము నుపసంహరించి పోగా నెల్లవారును మేల్కాంచి యనిరుద్ధుని గానక భూమండలమున నెల్లప్రదేశములందును వెదకి యతని నెందును గానక దుఃఖించుచుండిరి. ఇట్లై నాల్గు మాసములు గడువగా కృష్ణబలరాములు లీలార్థము మిగుల దుఃఖించుచుండిరి. అట్లు దుఃఖించి చండశాసనుడును సర్వనిర్వాహకుడును నగు నేనుండగా నిట్టి యన్యాయ మెట్లు జరిగెనని దుఃఖించెను. అపుడు నారదుడు వచ్చి స్వామీ నిన్ను, నీచరణములను ధ్యానించు వారలకే దుఃఖము కలుగదు. అట్లుండ నీకక్కడి దుఃఖము. భగవద్గీత 9అధ్యా 22 శ్లోకమట్లు నీభక్తుల యోగక్షేమములు నీవే వహ.

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation, Kolkata. Digitization: eGangotri.

౯అధ్యాయ శ్లో. నాభక్తుడు నశింపడని చెప్పినావు కద అని విన్నవించెను. శ్రీకృష్ణుడప్పు
డు నారదా! బిడ్డడు బాగుగ నున్నాడు కదా. నీవాసంగతి నెరిగియున్నావా
యిప్పుడతడెచట నున్నాడు అని యడిగి, అనిరుద్ధుని దెచ్చుటకై బలరామ ప్ర
ద్యుమ్నులతోడ బయలుదేరెను. నారదుడప్పుడు స్వామీ. పోవలసిన స్థలమిచ్చటికి పదు
నొకండువేల యోజనముల దూరముననున్నది. గరుడుని తలచుకొమ్మని చెప్పగా స్వామి
గరుడుని స్మరించెను. పాదాదికేశపర్యంతము వేదస్వరూపముగ నుండు గరుడు డా
క్షణమె వచ్చినిలచెను. గరుడుడు వేదస్వరూపుడని వేదమున జెప్పబడెను. భగవంతునికి
దగినవాహన మాగరుడుడు. ఆతనికి దగినవా డాభగవంతుడు. నారదుడు శ్రీకృష్ణునుద్దే
శించి స్వామీ. యిపుడు సైన్యములతో బనిలేదు. నీవిపుడు శృంగార పురుషుడవై
యుండిన కార్యము కాజాలదు. నీవు సహస్రమూర్తివి కావలయును అని చెప్పెను. లో
డనే స్వామి సహస్రముఖములను అష్టబాహువులను జూపెను. బలరామప్రద్యుమ్నుం
తోడ నాసహస్రమూర్తి గరుడారూఢుడై శోణితపురము చేరెను. ఆకాశపర్యంతము
వ్యాపించిన అగ్నిజ్వాలలతో గూడిన అయిదుకోటలుగల ఆపురిలోపలకు బోవుటకు గ
రుడునికి వలనుపడలేదు. గరుడుడపుడు తనపై నారోహించియుండినవారిని దించి సహ
స్రాననుడై గంగకుపోయి వేయినోరులతో గంగాజలము నెత్తుకొని శోణితపురముచేరి
యుమ్మివేయగా నాయగ్నిజ్వాలలు చల్లారిపోయెను. అయిదుగురు అగ్నిపుత్రులు యు
ద్ధమునకు రాగా వారిని జయించి లోపల ప్రవేశించిరి బాణాసురుడు యుద్ధముచేసి చే
తులు నొవ్వగా తనకిట్టిస్థితి కలుగనగునా యని శివుని ప్రార్థించెను. భక్తవాత్సల్యమును
జూపుటకై పరమశివుడు భూతప్రేతగణములతోడను సుబ్రహ్మణ్యునితోడను స్వామి
మీదికి వచ్చెను. బాణాసురుడు కొంత విశ్రాంతి తీసికొనెను ప్రద్యుమ్నుడు ప్రస్వాప
నాస్త్రమును ప్రయోగింపగా పరమశివుడు తప్ప నెల్లవారును నిదురించిరి. శివుడు
పైకిరాగా స్వామి జృంభణాస్త్రమును బ్రయోగించెను. శివుని కపుడు సో
మరితనము కలుగగా స్వామి నోరు తెరచెను. అందుండి యగ్ని బయలుదేరి యూరిని
గాల్చుటకు యత్నించెను. ఇంతలో బ్రహ్మదేవుడు వచ్చి మనుష్యలీల ననుసరించు స్వా
మితో యుద్ధముచేయుట తగదని శివునికిజెప్పి, మీలో మీరిట్లు పోరాడినయెడల త్రి
లోకములకే హానికలుగునని చెప్పగా కృష్ణమూర్తి జృంభణాస్త్రము నుపసంహరించెను.
ప్రద్యుమ్నుడు ప్రస్వాపనాస్త్రమును నిలుపగా నెల్లవారును లేచి యుద్ధముచేయ నారం
భించిరి. బాణుడు స్వామితోపోరుట కారంభించి పోరునపుడు శక్తిహీనుడు కాగా వా
నితల్లి పుత్రునిపై దయచే వస్త్రహీనయై సైన్యములమధ్య వచ్చి నిలిచెను. స్వామి కొంత
తొలగిపోగా బాణుడు తప్పించుకొనిపోయి మరల శివురథమున కూర్చుండి యుద్ధము
సేయ నారంభించెను. బాణునితల్లి మరల వివస్త్రయై యెదుటవచ్చి నిలువగా స్వామి క

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation Kolkata. Digitization: eGangotri.

న్నమూసికొని పోరి బాణునిచేతులను, మార్గమున కష్టపడిన శాఖలను త్రోసికొని పోవునట్లుగ, నరికివేసి శేషించిన నాల్గుచేతులనుసహా నశించుట కుద్యుక్తుడుకాగా శివుడు స్వామిదగ్గరకువచ్చి, స్వామిచేతిని జట్టుకొని నీభక్తుని నేను నాభక్తుని నీవు కావవలయు. వాని చేతులు వానికి బరువై తోచెను. ఆభారము తీసినది లాభమేను అనగా స్వామివానిని నాల్గుచేతులతో విడిచిపెట్టి ప్రహ్లాదునివంశజు డెట్టియపరాధ మొనర్చినను జంపనని నాప్రతిజ్ఞగాన వీనిని సంతోషముతో మన్నించెదనని చెప్పెను. నాకైన నీకైన నిద్దరికైననేమి. వీడు మన్నింపబడుటే ముఖ్యమని శివుడనెను. బాణుడు వైరాగ్యయుక్తుడై శివునితోడ కైలాసమునకేగి నంది మొదలగువారితోడ సుఖముగనుండెను. మంత్రియగు కుంభాండుడు స్వామి మొదలగువారిని నంతఃపురంబునకు బిలుచుకొనిపోగా గరుడుని ప్రవేశముచేత ననిరుద్ధుని బట్టియుండిన నాగాస్త్రము వీడిపోయెను. అనిరుద్ధుడు లేచెను. మంత్రి రాజ్యమీయబోవగా స్వామి యతనినే రాజుగజేసెను. ఉష కుంభాండునిచేత పెంచబడిన బిడ్డగాన నతడే అనిరుద్ధునికిచ్చి అగ్నిసాక్షిగ వివాహము చేసెను. స్వామి కుంభాండుడు మొదలగువారితోడ ద్వారకకు పోయెను. కుంభాండుడు స్వామికి జాంబవతియందు బుట్టిన సాంబునికి తనకూతురు రామనిచ్చి వివాహము చేసెను. ఉషయును రామయును పౌండ్రులు బాసియుండరనియే యట్లు గావించెను. పదునారువేల నూట యెనమండ్రుగురు భార్యలతోడ శ్రీకృష్ణమూర్తి లోకోద్ధారకుడై పరిపాలించుచుండెను.

శ్రీకృష్ణమూర్తి తనభార్యలకు పరస్పరవిరోధము కలుగకుండునట్లుగ వర్తించి వారితోడ గాపురము సేయుచుండుటను జూడగోరి నారదుడు ద్వారకాపురి కేగెను అపట్టణముయొక్క వెలుపలను లోపలను యిండ్లయందును తోటలుండెను. వృక్షములు పుష్పఫలభరితములై యుండినవి. నవరత్నఖచితములైన గృహములే ఆయూరనుండినవి. శ్రీకృష్ణస్వామియొక్క 16108 భార్యలయొక్క యిండ్లు ఒక్కవరుసగ నుండినవి. శ్రీకృష్ణమూర్తి తనభార్యలను దివ్యవస్త్రాభరణాదులనిచ్చి సమత్వమున నేలుచుండెను. శ్రీకృష్ణు డేయింట నుండునదియును దెలియక నారదుడావిరుసలో మొదటియింటికిబోయి శ్రీకృష్ణుడొక్క భార్యతోడ వేడుకగ నుండుటను జూచి యీస్త్రీయే యీతని వశపరచుకొనెనని తలచి, రెండవయింటికి బోవగా నాయింట శ్రీకృష్ణమూర్తి వంట చేయుచుండెను. మూడవ యింట నతడు తలంటుకొనుచుండెను. ఒకచోట సాకటము లాడుచుండెను. మరియొకచోట తొట్లయందుంచిన బిడ్డను ఊచుచుండెను. ఇట్లనేక స్థలములం దనేకలీలల సల్పుచుండిన స్వామిని గనుగొని యోగీశ్వరుడగు స్వామి భగవద్గీత 9 అధ్యా 29 శ్లోకమట్లు సర్వసముడై వర్తించుచు యెల్లవారిని సంతోషింపజేయుచున్నాడని బరీక్షింపవచ్చినది నాతప్పగునని నారదుడెంచెను. శ్రీకృష్ణు డొక్కయింట పూజ సల్పుచున్నాడని విని బ్రిష్ణామలకు స్వామియగువాడే దైవమును బూజించియుండుననని యోజించి యూహింప

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

నేరక హరిపద్మభవరకు గాచియుండి యతడు రాగ నే భగవద్గీత 11అధ్యా. 43శ్లోకమట్లు చరాచర ప్రపంచమునకు పూజ్యుడవగు నీ వేనని పూజించితినని యడిగెను. మీముబోటి భాగవతుల పాదధూళి నాకారాధ్య మగుటచేత దాని బూజించితినని చెప్పి శ్రీకృష్ణమూర్తి భాగవతపాదధూళిని శ్లాఘ్యపరచెను (ఈవిషయము పురాణాంతరమున జెప్పబడియున్నది.) నారదు డపుడు శ్రీకృష్ణచర్యల కాశ్చర్యమొంది స్వామీ నీసామర్థ్యమే సామర్థ్యమగును. ఎల్లపత్నులను సమభావముతో జూచుచు వారికెల్లరకును సంతోషము గలిగించుచున్నాడవు అని కొనియాడిపోయెను. శ్రీకృష్ణమూర్తి నిత్యోపభోగములతోడ నెల్లభార్యల సేవించుచుండెనని శుకుడు చెప్పగా శ్రీకృష్ణుడేల అట్లు సల్పెనని పరీక్షిత్తు అడిగెను. మనుష్యలీలార్థ మట్లు నటించెను. వారివారి మనసునకు చేష్టలకు దగినట్లు తానును నటించుకొనుచు ప్రాతఃకాలమున నిద్రవిడిచి లేచి గజేంద్రమోక్షణము మొదలగు స్తోత్రములనుజేసి దంతధావనాది కృత్యముల గావించి నదియందు స్నానమాచరించి మడివస్త్రముల ధరించి సంధ్యావందన అగ్నిహోత్ర ఔపాసన మంత్రజపాది నిత్యనైమిత్తిక కృత్యములను భగవద్గీత 3 అధ్యా. 23శ్లోకమట్లు లోకోద్ధారణార్థము విధిప్రకారము తాననుష్ఠించి చూపెనని శుకుడు తెలిపెను. ఇట్లుండ నొకనాడొక దూత శ్రీకృష్ణునొద్దకువచ్చి స్వామీ అనేక రాజులను జరాసంధుడు పట్టి కారాగృహమున నుంచియున్నాడు. వారినెల్ల నరమేధముచేయుటకు గోరియున్నాడు. ఈసంగతి నాకారాగృహమున నుండు రాజులు మీకెరిగించి ఆజరాసంధుని వధించి మమ్ము కాపాడవలయునని తమమాటగ విన్నవింపుమనిరి. పదునెనిమిదిమారులు నీచాతని నోడించినవాడవగుటచేతనీకీకార్యమొక ఘనమైనదికాదు. మేము నీభక్తులమగుటచేత మమ్మురక్షించుభారము నీది యోజింపుమని యనున్నవించిరి అని తెలిపెను. ఆసమయమున నారదుడును వచ్చి కృష్ణా! ధర్మరాజు రాజసూయయాగము సేయబోవుచున్నాడని చెప్పగా నాయాగము శ్రమసాధ్యమైనదిగనున్నదే యని కృష్ణుడనెను. నారదుడపుడు స్వామీ ధర్మరాజున కాయిచ్ఛ కలుగుటకు నేనే కారణము నీయానతి వహించి మయుడు చేసియిచ్చిన సభనుజూచి మెచ్చుకొంటిని. ఇంద్రసభను వర్ణించి మరి ఆసభాసదుల పేరులను జెప్పుచువచ్చి హరిశ్చంద్రుడునచట నుండునట్లు చెప్పి యముని సభయందు పాండురాజున్నాడని పలికితిని. పాండురాజు యమసదనమున నుండుటకు గారణమేమని ధర్మనందనుడు నన్నడిగెను. రాజసూయయాగము చేయనికారణమున నాకీచోట వాసము కలిగెను. శ్రీకృష్ణ సాహాయ్యమున నాపుత్రులగు మీరేవురును రాజసూయయాగ మాచరించి దానిఫలము నాకర్పింతురేని నేనును ఇంద్రసభను జేరుదునని మీతండ్రి మీకు ఆజ్ఞాపించెనని నేను ధర్మరాజున కెరిగించితిని. శ్రీకృష్ణభక్తిగల ధర్మరాజు నీయాధ్యక్షమున నాయాగ మాచరింపగోరి, పలుమరు నిన్ను శ్రమపరచుటకును యిష్టములేనివాడై నీవు లేనిదే యాయజ్ఞకార్యము జరుగ

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

నేరవు గాన నిన్ను పిలుచుకొని రమ్మని నన్నుబంపెను. కాన కృష్ణా నీవు దయచేయవలయునని చెప్పెను. రాజసూయయాగము సేయుటయందు కోరికకలదని కృష్ణమూర్తియోజించుచుండగా నారదు డతని నుద్దేశించి స్వామీ (రాజసూయయాగమున నేమి గొప్పగు యజ్ఞముచేసి నిన్నారాధింప బోవుచున్నారు. దీనికింత బిగువు చేయుచున్నా వేలనని యడిగెను ఇంతపరిహాస మేలనని కృష్ణమూర్తి యడుగగా భగవద్గీత ౫అధ్యా ౨౯శ్లో. ౯ అధ్యా ౨౪ శ్లోకముల ప్రకారము నీవు సర్వయజ్ఞభోక్త వగుటచేత నిన్నుగూర్చియే యజ్ఞ మాచరింపబడును. సకల మంత్రముల చేత హవిర్భాగములు నీకొసగబడును. నీవీలోకమున సంచరించి గోవుల మేపుచున్నాడవుగాని పరబ్రహ్మవుకదా! సృష్టిస్థిత్యాదులను జేయువాడవు త్రిలోకములందును గల మంగళకీర్తి వీవు. ఇదియునుగాక పాదప్రక్షాళన జలము లోకమున బహు శ్రేయముగ నెన్నబడుచున్నది. నీపాదజలమన్ననో స్వర్గమున మందాకిని యనియును భూలోకమున గంగ యనియు పాతాళమున భోగవతి యనియును పేరులతో దర్శన స్పర్శన ఆచమనమాత్రమున త్రైలోక్యమును పావనము చేయుచున్నది. ఇక నీకెంతటి ప్రభావముండును అని స్తుతించి యజ్ఞమునకు రావలయునని పిలిచెను. కృష్ణమూర్తి అట్లె చేయుటకు సమ్మతించి నారదునిబంపి తనకెదుట నిలబడియుండిన దూతనుజూచి ఓరీ నీవిపుడు జరిగినదంతయును జూచుచున్నావు కద. కారాగృహబద్ధులగు రాజులనెల్లను గాపాడదలచితిని ఐనను ఘనకార్యమగు యజ్ఞమునకు ముందు పోవలయును. శీఘ్రముగవచ్చి కాపాడెదను చింతింపవలదని వారికెల్ల నామాటగ జెప్పుము అనిచెప్పి వాని బంపివేసి, సేనాపతిని బిలిచి రథగజ తురగపదాతులను సిద్ధపరుపుమని యాజ్ఞాపించెను. కృష్ణమూర్తి తన పదునారువేల నూట యెనమండ్రుగురు భార్యలతోడను బంధుమిత్రులతోడను బయలుదేరి పల్లకులందు పోవుచుండగా మార్గమం దాయాప్రదేశములందుండు స్త్రీలు భగవంతునిస్త్రీలను దర్శనముచేసికొని మర్యాదలు సల్పిరి. పురుషులును శ్రీకృష్ణదర్శనము చేసికొని ఫలపుష్పాదులచేత సత్కరించిరి. శ్రీకృష్ణభార్యలం గాంచి ఆహా స్త్రీజన్మమనిన వీరిదేను. పురుష మోహనుడగు పరమాత్మ వీరిని పెండ్లాడెను. వీ రేస్వామిని పూజించిరో, యేపూజ గావించిరో, యేభాగవతుని పూజించిరో, యేపుణ్యఫలమో యీతని పెండ్లాడిరి. స్త్రీలమైన మనము పురుషులను పెండ్లాడితిమి. వీరు పురుషోత్తముని పెండ్లాడిరి. అని యిట్లు స్త్రీలెల్లరును ప్రశంసించిరి శ్రీకృష్ణునిభార్య లతని ననుసరించి పోవుచు చందురునితోడ బోవు నక్షత్రములట్లుండిరి. నక్షత్రములమధ్య నుండిన చంద్రునియట్లు స్వామి భార్యల మధ్యమున ప్రకాశించెను. కృష్ణు డీరీతి వైభవముతోపోయి యింద్రప్రస్థము చేరెను.

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

శిశుపాలవధము.

కృష్ణమూర్తి తనవారితోడ యింద్రప్రస్థపురము చేరి ధర్మరాజుచేత సత్కరింపబడి యతని ప్రార్థన ప్రకారము రాజసూయయాగము చేయించుటకు సమ్మతించి ఆ యాగాత్పూర్వము సకలమైన రాజులను జయింపవలసియుండుటచేత నెల్లరాజులను పశుల ను గావింపజేయదలచి రాజులందు మేటియైన జరాసంధుని ప్రథమమున నోడించుట యుక్తమనియెంచి భీమార్జునులతోడ నతనియొద్దకు బోవదలచెను. కృష్ణు డట్లుతలచి మగధదేశమున గిరివ్రజమను పట్టణము నేలుచుండిన జరాసంధునొద్దకు బావమరదులతోడ బ్రాహ్మణవేషమున బోయి జరాసంధునిచేత సత్కరింపబడి యుద్ధభిక్ష మడుగగా నతడు నావాన మెసగి కృష్ణుడు తన్ను మోసపుచ్చెనని కనుగొనెను. శ్రీకృష్ణమూర్తి నీ వెవ్వరితో పోరదలచెదవని యడుగగా జరాసంధుడు కృష్ణా! నీవు రాజవుకావు. అదియునుగాక పదునెనిమిది మారులు నాతోబోరి పరాజితుడవై యున్నావు. కాన నేను నీతోడ యుద్ధము చేయగోరను. అర్జును డన్ననో నాసమవయస్కుడు కాడు గాన భీమునితోడ బోరదలచెదనని చెప్పి గదనెత్తుకొని వచ్చెను. భీమజరాసంధు లిరువదియేడు దినములు పోరిరి. యుద్ధమునగల సకల రహస్యములను ప్రయోగించియు జరాసంధుని కొంకగాయ మైనను కలుగలేదు. జరాసంధుడు శూరుడగుటచేత యుద్ధము చేయునపుడు చేసి తదితర సమయములందు కృష్ణ భీమార్జునులను సకల విధముల సత్కరించుచుండెను ఇరువది యే డుదినములు పోరుసల్పియు జరాసంధుడు చావకుండగా శ్రీకృష్ణమూర్తి యొకచెత్తనెత్తి నిడివికి రెండుగ చీల్చెను. ఇదికని భీముడు జరాసంధుని పడద్రోసి వాని యొకకాలిమీ ద తనకాలుంచి మరియొకకాలును చేతబట్టుకొని, యేనుగు తరుశాఖనువలె, చీల్చెను. బృహద్రథుడను రాజు చండకౌశికుని నాశ్రయించి యతని యనుగ్రహమున నొకఫలము గైకొని తన యిరువురుభార్యల కిచ్చెను. ఆఫలమట్లు విభజింపబడినందున తత్ఫలమగు శిశు వుసహా రెండై రాజపత్నులకు పుట్టెను ఇట్లు జనించినందున నాఖండములు పారవేయ బడెను. జరయను రాక్షసివచ్చి యారెండుఖండము లొక్కటిగజేర్చి తోమగా నాఖం డము లొక్క శిశువై యేడ్వ నారంభించెను. అధికారు లాశిశువు నెత్తికొనిపోయిరి. చండకౌశికుని ప్రభావమున గలిగినందున జరాసంధునికి శరీర మేమాత్రము బాధకలుగలే దు. జర సంధించినందున నాభాగము మాత్రము శక్తియుతమైనదికాదు గాన నాతనిశరీ ర మెట్లు సంధింపబడెనో అట్లే విడదీయవలసియుండెను. ఈసన్న మెరిగిన కృష్ణమూర్తి జాడచేత కనుపరచగా భీము డాసంగతిదెలిసి యాజరాసంధుని జీల్చివేసెను. శ్రీకృష్ణు డీరీతి జరాసంధుని జంపించి యతనిపుత్రుడగు సహదేవుని పూజలంగీకరించి పరమభాగవ తులగు మీచేత నాతండ్రికి చావు తటస్థించె. పరమభాగ్యము. మీకు వలసిన ద్రవ్యముల

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation, Kolkata. Digitization: eGangotri.

సు గైకొనుడని విన్నవించిన సహదేవుని గౌరవించి వలసిన ద్రవ్యమును దీసికొనిపోయెను.
ధర్మరాజు శ్రీకృష్ణునియానతిచొప్పున సహదేవుని దక్షిణమునకును, నకులుని పశ్చిమము
నకును, అర్జునుని నుత్తరమునకును, భీముని తూర్పునకును బంపగా వారెల్లవారిని తమకు
వశవర్తులను గావించుకొనిరి లోబడినట్టి సకలరాజులును కానుకలు తెచ్చిరి. బావమర
దులను నాల్గుదిక్కులను జయించుటకు బంపి శ్రీకృష్ణమూర్తి తన స్త్రీల నెల్లను నచ్చట
నేయుంచి తనయూరికిపోయి సకలమైనవారును వచ్చిరని ధర్మరాజు సందేశము బంపగా
తానును మరలనచ్చిచేరి ముఖ్యముగ రావలసిన దుర్యోధనుడు రాలేదని తలచి వానినిస
హా పిలువగోరెను. ఒకమనుష్యునికి సంపద గలిగినపుడు ముఖ్యముగ శత్రులు మిత్రులు
చూడవలయును. అసూయచేత సంకటపడుటకు శత్రులు, సంతోషపడుటకు మిత్రులు
ఉండినపుడే ప్రయోజనముగాన దుర్యోధనుని బిలుచుటకు నకులునిబంపెను. అసూయా
పూరితుడైన దుర్యోధనుడు దిక్కులేని ధర్మరాజాదులు కృష్ణునిసహాయమున నేరీతి యా
గమాచరింతురో యని యెంచి చూడగోరి సకల విభవములతో వచ్చిచేరెను. శ్రీకృష్ణమూ
ర్తి దుర్యోధనుని జూచి తాను జరాసంధుని చంపించిన సంగతి నతనికి తెలిపి యతనిరా
కకు సంతోషించి కూర్చుండుమని చెప్పెను. దుర్యోధనుడు తనకును నేదైన నొక యు
ద్యోగమును నియోగింపుమని కోరగా శ్రీకృష్ణమూర్తి యందుల కంగీకరించి ఘనుడవగు
నీకు ఘనకార్యమునే యీయవలయును. సకలరాజులును దెచ్చు కానుకలను నీవు ఊర
క స్పర్శించుచుండుము. నేను దానినెత్తుకొనిపోయి లోపల నుంచెదను. అదియునుగా
క శ్రీమంతుడవగు నీవు బాగుగ దానమిత్తువు. ఆకార్యముసహా నీవే చేయుము అని వా
నితో చెప్పెను. నీవేమి చేయబోవుచున్నావని దుర్యోధను డడుగగా నేను బ్రాహ్మణు
లురాగనే పాదప్రక్షాళనముచేసి వారిని పూజించి తదనంతరము వారుభుజించిన యెంగి
లియాకులను యెత్తి పారవేసెదనని స్వామి చెప్పెను. దుర్యోధనుని చేతిని ప్రీతికై పట్టు
కొనినట్లుపట్టుకొని యతని ధనరేఖను స్పృశించగా దుర్యోధనుడు తాకుచుండిన తబుకు
లలోని ధనరాసులు అనేకరెట్లధికమగుచుండెను. ఆయాగమును పరశురాముడు వ్యాసు
డు మొదలగువారును బ్రహ్మరుద్రేంద్రాది సకల దేవతలును ప్రశంసించిరి. ఇందరుగూ
డిన సభయం దీకృష్ణుడు ఎంగిలాకు లెత్తుచున్నాడు. మనయింట నెంత రాజసముగనుం
డునని దుర్యోధనుడు తిట్టుకొనుచుండెను. అంతయేకాక మహర్షులు పలుకుచుండిన మం
త్రములను విని సంకటపడుచుండెను. అధ్వర్యుడు మంత్రపూర్వకముగ నిచ్చిన హవిర్భా
గమును యింద్రుడు వరుణుడు తుదకు బ్రహ్మదేవుడు స్వయముగవచ్చి యంగీకరించిరి. ఆ
యాగమున నొక లక్షమందికి సంతర్పణ జరిగనేని యొకమారొకగంట కొట్టునట్లు
యేర్పరచబడెను. మరియొక దినమున రెండు పంక్తులవారు భుజించిరి. అపు డాగంట
మూడుమ్మారు కొక్కులుగడియ కొట్టెను. యాగమును జూడవచ్చిన శుకులు అదృశ్యుడైశుక

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

రూపముతో భగవంతుని హస్తస్పర్శయైన యుచ్ఛిష్టమున నోరునుంచి యొకపర్యాయము కొంత స్వీకరింపగా నందుచేత ననేకకోటి బ్రాహ్మణుల కన్నదాన మిడినట్లాయెను. గంట నిలువక కొట్టినందున కదియే కారణము. ఆమహాధ్వరము జరుగుచుండగా సోమాభిషవ దినమున యాజకులకును సదస్యులకును పూజగావింప దటస్థించెను. ప్రథమపూజార్హు డెవడని ధర్మరాజడుగగా భగవద్గీత 4అధ్యా॥ 8 శ్లోకమట్లు దుష్టనిగ్రహము శిష్టపరిపాలనము చేయునట్టివాడు, సకలాధికారము గలవాడు శ్రీకృష్ణమూర్తియని సభాసదులు నిర్ధారించిరి. అందరుచేరి తాంబూలమిచ్చువా డెవడని యోజించి సహదేవు నీయమనిరి. కృష్ణా! తాంబూలమును స్వీకరింపుమని పిలువగా యెంగిలాకు లెత్తుచుండిన స్వామి లోపలినుండి వచ్చి తాంబూలమును గైకొని పోయెను. వసుదేవుని చెల్లెలికొడుకు శిశుపాలుడు చేదిదేశేశు డసూయాపరుడై రాజులను బిలిచినది గౌరవించుటకా లేక అవమానించుటకా, ఈకృష్ణుడు విద్య తపసు రాజ్యము ఐశ్వర్యము మొదలగువానియం దేవిషయమున హెచ్చైనవాడు వీనికి పుంస్త్వమా పరాక్రమమా, నేను పెండ్లాడదలచినదానిని దొంగలించెను. పాలు వెన్నలను దొంగలించుచుండువాడు, వీనికి కులశీలములున్నవా, ఒకచోటబుట్టి మరియొకచోట పెరిగినవాడు, దేవర్షులెల్లరు గూడియుండునట్టి యీచోట యెంగిలాకు లెత్తుచున్నాడు. ఇట్టి వీనికి మునుముందుగ మర్యాదసల్పి యెల్లవారి నవమానించదగునా, యీనాసందేహమునకు ముందు సమాధాన మొసగబడిన పిమ్మటనే తాంబూలమును దీసికొనదగును అని పలుకగా నెల్లవారును భీతులైయుండిరి. ధర్మరాజు కృష్ణుని ధ్యానించి స్వామీ జరాసంధుని జంపినది యెంగిలెత్తునది సరియేను. ఈశిశుపాలు డేమిచేయునో యని భీతివొడముచున్నది. ఈయూర నిను నీపాదమునువినా గతి యన్యములేదు. యజ్ఞమూర్తివగు నీవు కాపాడవలయును. యజ్ఞము ముగిసిన నీకు విందు జరుగును. లేకున్న సగము విందేయగును. నినువినా రక్షకుడులేడు. ఇది నామనఃపూర్వకమైన విన్నపము అని విన్నవించుచుండెను. శిశుపాలుడు స్వామిని దూషించుచుండగా వీరు ప్రార్థించుచుండిరి. స్వామి తిట్లు రెన్నుకొనుచుండెను. నూరుతిట్లు ముగిసినూటయొకటవది బయలుదేరగనే స్వామిచక్రమును స్మరించి సభాస్థలికివచ్చి, సభ్యులారా, వీనిదూషణమును వినుచున్నారుగదా. వీనియొక్క నూరపరాధములను క్షమించునట్లు నాయత్తయగు వీని తల్లికి వాగ్దాన మొసగియుంటిని వీడు పుట్టినపుడు వీనినెత్తియందొకకన్ను మొలిచియుండెను. రెండుచేతు లధికముగ నుండెను. ఎవ్వని స్పర్శచేత నీశిశువుయొక్క అధికకన్ను, చేతు లడగునో వానిచేత వీనికి చావు కలుగునని ఆశరీరవాణి పలికినందున మాయత్త వీని నెల్లవారిచేత కందిచ్చుచుండి నాచేతికి సహా యీయగా నవి యణగిపోయెను మాయత్త నన్ను ప్రార్థింపగా నూరపరాధములను మన్నించెదనని చెప్పితిని. కానిపుడు చక్రమురాబో

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation, Kolkata. Digitization: eGangotri.

వృమన్నదని పలుకుచుండగా శ్రీకృష్ణచక్రముపళపళ మెరయుచువచ్చి శిశుపాలునిశిరశ్ఛేదమ్మొనర్చెను. కవి యిట్లనిరి. ఆచక్రము ప్రళయకాలసూర్యోదయమైన ట్లున్నది. వజ్రాయుధముచేత ఛేదింపబడిన పర్వతము పడునట్లు శిశుపాలుని శిరము క్రిందపడెను. పిమ్మట ప్రాయశ్చిత్తహోమము జరిగెను. ఎల్లవారికిని మర్యాదలు జరిగెను. వారువారు తమతమ నివాసముల కరిగిరి. అసూయాసహితుడగు దుర్యోధనుడు జలము ఉండు స్థలము ను గుర్తించలేక నీట మునుగగా నెల్లవారును నవ్విరి. స్త్రీలమధ్యనుండిన ద్రౌపదిసహా నవ్వెను. దుర్యోధనుని సమాధానపరచు విధమున నే యతని కరమును స్పృశించి స్వామి వాని ధనరేఖను దుడిచివేసెను. దుర్యోధనుడు స్వపురమున కరిగెను. రాజసూయ యాగ మను గొప్పకార్య మిట్లాచరింపబడెను. స్వామి భక్తులవిషయమున పాటుపడి ఆభక్తుల కవమానము కలిగించెను. ఎల్లవారును పాండవుల ట్లుండవలయును గాని దుర్యోధనుని యట్లుండరాదు.

కుచేలోపాఖ్యానము

శుకమహర్షి భగవత్కథలను పుంఖానుపుంఖముగ చెప్పుచుండినను పరీక్షిత్తు తృప్తిజెందక శుకుని నుద్దేశించి నీవిదివరలో భగవంతునియొక్క యనేక లీలావిశేషములను దుష్టనిగ్రహ శిష్టపరిపాలనాది కార్యములను వివరించితివి. తృప్తిమాత్రము కలుగకున్నది భగవంతు డింక నేయేకార్యముల జేసెను అని యడిగెను. భగవచ్చరితమును విడువక చెప్పుచున్నాను నీవును వినుచున్నావు ఇట్లుండియును నీకు తృప్తికలుగలేదా యని శుకు డడుగగా పరీక్షిత్తు యీరీతి బలికెను. శుకమహర్షీ! వచించుటచేత నోటికి వాక్కు అని పేరు కలిగినది. దేనివచింపవలయును. భగవంతునికల్యాణ గుణములను చెప్పునదే వాక్కు గాని లేకున్న నది యాపేర బరగజనదు చేయునదిగాన చేతికి కరమనిపేరు. చేయుట యన నెట్టిదానిని చేయవలయును. చీట్లాడిన నది కార్యమగునా. భగవత్కైంకర్యముచే యునదే కరము. తలచునది మనస్సనబడుచున్నది. స్థావర జంగమ రూపమగు ప్రపంచ మున నంతర్యామియై వెలయు భగవంతుని దలచు మనస్సు మనస్సగును. లేకున్న దాని కాపేరెట్లు తగియుండును. వినునదిగాన కర్ణమన బడుచున్నది. వినగూడని కథలను వినుట యొక వినడమగునా. భగవత్కల్యాణ గుణములను వినునదే కర్ణమగును. వంగునది శిరమనబడును. భగవంతునికి నమస్కారము చేయకున్న నది శిరమగునా. చూచుటచేత కన్ను చక్షువనబడును. చూడరానిదాని జూచి నరకమున బడునది కన్నెట్లగును. భగవం తుని సేవించునదే చక్షువగును. సంబంధపడునది గాన శరీరమునకు అంగమనిపేరు. సం బంధపడుట యన దేనితో సంబంధ మరుకొనవలయును. భగవత్పాద తీర్థముతో సంబం ధము. భగవత్పాదజలమును పూసికొనునట్టిది శరీరమగును గాని చందనాము, లలదుకొని

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

నంతనే యట్లనబడునా. (ఆత్మ పోయినపిమ్మట నీశరీర మమేధ్యమగునో భస్మమగునో లేక క్రిమికీటాదులగునో యని నారదులు పలికిరి.) ఇత్యాది కారణములచేత మరియును భగవద్గుణానుభవమును గోరుచున్నాను. అని పలికిన పరీక్షిత్తు పలుకులు శుకు డాలకించి పరమానందభరితుడై శ్రోతయన నీయట్లైకదా యుండవలెను. నాభాగ్యమే భాగ్యమని ప్రశంసించెను. కుచేలోపాఖ్యానమును భక్తిశ్రద్ధాపురస్సరముగ వినినట్లైన మహాభాగ్యము కలుగును. భగవంతుడు భాగ్యమును యిచ్చునా యనినవేదాంతదేశికులు యీరీతి దెలిపిరి సాధారణముగ నొకయూరిలోనుండు విద్వాంసుడు దారిద్ర్య మనుభవింపుచుండెనేని రాజు ఆపండితుఃయెడల గమన ముంచలేదని తాత్పర్యమగును ఈసంగతిని తెరిగియుండిన ఆకాలపురాజు మీకు కావలసిన సహాయమును గోరుడని వేదాంత దేశికులకు వర్తమానమును బంపెను. అందుల కాయన స్వల్పవిషయమునకై యొక ప్రభువును యాచింపవలయునా రాజనినను భూమికా స్వర్గమునకా. ఏదో స్వల్పమును గోరి నీ వింద్రుడవు చంద్రుడవని యొకమానవుని గొనియాడి వాక్కును వృథపుచ్చడమా అని బదులుపంపెను. మీకు ద్రవ్యము కావలసిన పక్షమున నేమిచేతురని రా జడిగెను. అందుకతడు రాజా! నాకాయిచ్చ కలుగదు. అట్లు కలిగినను నాకోరికను కొనసాగించు ప్రభు డితడున్నాడు. సాధారణుడైనవాని ముఖోల్లాసమునకుగాను యెన్నియో యుపాయములను పన్నవలసియుండును అనెను. నీవంటి దరిద్రునికి భగవంతుడు ప్రసన్నడగునాయని రాజడుగ, నాకంటెను దరిద్రుకు భగవంతుని నాశ్రయించి కుబేరుడాయెను. అతడు కుచేలుడు. మే మిరువురమును ఉంఛవృత్తులము. భగవద్గీత 9 అధ్యా. 27 శ్లోకమున నీవుచేయునట్టి సకల కార్యములను నాకర్పణము చేయుమని భగవంతుని యాజ్ఞగాననే నాభగవదాజ్ఞను శిరసావహించి కాలము గడపెదనని వేదాంతదేశికు లాయూరి కేనికి వర్తమానము బంపెను.

కుచేలు డనునతడు శ్రీగీతాచార్యునికి సఖుడు. అవంతీపురవాసి. మహాబ్రాహ్మణోత్తముడు. సార్థకనాముడై యుండెను. బ్రాహ్మణుడనగా పరబ్రహ్మమును తెలిసినవాడని యర్థము. కుచేలు డట్టివారిలో నుత్తముడు. హెచ్చైనవాడు. భగవద్గీత 18 అధ్యా. 42 శ్లోకమట్లు జ్ఞానముకలవాడు. జ్ఞానముండినను ఆశయుండెనేని భగవద్గీత 3 అధ్యా॥ 31శ్లోకమట్లు యోగ్యతను తగ్గించును. కుచేలుడు కేవల జ్ఞానిమాత్రమే కాదు. విరక్తుడునై యుండెను. విరక్తుడన పిచ్చివాని యట్లు దేనియందును ఆశలేకుండుటకాదు. వి=యన పరమాత్మయందు, రక్తుడు=ప్రేమగలవాడు విషయములందు విరక్తుడు. భగవద్గీత 2అధ్యా. 60శ్లో॥ మనసును బలాత్కారముగ నీడ్చునట్టి ప్రమాదములయిన యింద్రియములను జయించినవాడు. యదృచ్ఛాలాభసంతుష్టుడై భార్యతోడ గృహస్థాశ్రమధర్మము ననుష్ఠింపుచుండెను. సకాలమున నిదురలేచి సంధ్యావందన ఔపాసన అగ్ని

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation, Kolkata. Digitization: eGangotri

షోత్ర వేదాంత ప్రవర్తనాది కార్యములను నెరవేర్చి తదనంతరము ఉంఛవృత్తి ద్వారా లభించినదానితో భగవ ద్భాగవతారాధనము సల్పి భారత భాగవతాది గ్రంథములను పారాయణము చేయుచు సదా భగవన్నామము నేమరకుండెను. ఆమహాత్ముని సద్గుణ సంపత్తిని వినుటచే మహానందము కలుగుచుండినను అతని దారిద్ర్యమును స్మరించునెడ కంట తడికలుగును. గృహస్థాశ్రమ ధర్మములను నడపుటకు భార్యయొక్క అనుకూల్యముండవలయును- ధనికునికే యీభాగ్యము లభించును. దరిద్రుడగు కుచేలుని కేరీతి నర్మానుష్ఠానము జరిగెనుగా అతని జన్మాంతర పుణ్యవిశేషముచేత నెట్లు భక్త్యాదులు లభించెనో అట్లు అనుకూలభార్య లభించెను. అతనికి గల కల్యాణగుణము లన్నియు నామెకును ఉండెను లేక యతనికన్న నెక్కుడు గుణశాలినియై యుండెననియు చెప్పనగును. ఆమెకు క్షుత్క్షామి అనగా నాకలిగలదియని పేరు. ఆమె కాపురమునకు వచ్చినది మొదలు సదా ఆకలిరోయెను. ఉచితవిహిత సద్వృత్తిలోనుండు వీరిని పరీక్షింపగోరి భగవంతుడు వీరి కొకప్రతిదాన మొసగెను. వీరు సన్మార్గముననే వర్తించగా, భగవంతుడదిగని మరియును నిరువదియారు బిడ్డలను గలిగించెను. కుచేలు డాబిడ్డలకు నక్షత్రనామము లుంచెను కుచేలుడు తనయనుష్ఠానముల దీర్చుకొని ఉంఛవృత్తికి బయలుదేరిపోవు సమయమునకు ఊరివారు భోజనములను ముగించుకొని తాంబూలచర్వణము చేయుచుందురు. అట్లగుటచేత పోపొమ్మందురు. ఈ వైదికబ్రాహ్మణు డవైదికమార్గము ననుసరించుచుండువారొసగిన ధాన్యము నింటికిగొంపోయి, మహాత్ముడగు కుచేలునిచేతి తీర్థమునైనను స్వీకరించి పరిశుద్ధులగుటకు కోరుచువచ్చి వాకిట గూర్చుండియుండునట్టి శ్రోత్రియులను లోపల పిలుచుకొనిపోయి తెచ్చినదానిని గంజిగకాచి వారిని సత్కరించి శేషము మిగిలియున్న యెడల కుటుంబముతోడ కొంత ఆహారమును స్వీకరించును. ఏమియును మిగులని పక్షమున సాలగ్రామ తీర్థమును బుచ్చుకొందురు. కౌపీనమునకుస హాతగుమైనట్టి వస్త్రమును వారనాయాసముగ గడింపజాలకుండిరి. కుచేలు డీరీతిగ నిత్యకర్మానుష్ఠానములను సల్పుచు భగవద్ధ్యానము చేయుచుండగా నతనిభార్య పతిపాదధ్యానముతో కాలము గడపుచుండెను. కుచేలుని బిడ్డలు క్షుద్బాధకు తాళజాలక అన్నమని తల్లిని గ్రుచ్చి గ్రుచ్చి యడుగ నారంభించిరి. ఆసాధ్వి తనబిడ్డలుపడు శ్రమమును కన్నులార చూడజాలక భగవంతునిసన్నిధికి పోయి విన్నవింపదలచెను గాని పతికన్న దైవమెుండు హెచ్చుగ భావింపని యాపతివ్రతతానట్లు కర్తృత్వము నధిష్ఠింపరాదని యెంచి భర్తకే విన్నవింప దలచుకొనెను. అట్లు నిశ్చయించి తప మాచరించుచుండిన భర్త సమీపమునకు పోయి మహానందముతో గూడియుండు వీరి నెట్లు మరలింతును. అట్లు భంగము గావించిన యెడల నీమహనీయునకు గోపము రాకమానదు. అందుచేత నాపతివ్రతాత్వమునకే భంగము కలుగును అని యెంచి తానాచరింపబోయిన కార్యమునందు

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

విముఖురాలై పరలెను. మరియును తనబిడ్డలశ్రమమును జూచి. యెటులైనను భర్తతో విన్నవింపవలసినదే యని నిశ్చయించుకొనెను. ఇట్లామె భర్తయొద్దకు బిడ్డల యొద్దకును తిరిగి తిరిగి తుదకు భర్తయెదుట వచ్చి నిలిచి పిలువజాలకుండెను. అపు డామహాత్ముని ధ్యానము కలియుగా నాపడు కన్నులు తెరచిచూచి నాకేల తపోభంగము గావించితివని కోపమునబల్కెను. అపుడాసాధ్వి కొంతతాలిమితో వింటిరేని విన్నవించెదను. మిమ్ము వినా నాకు దిక్కెవ్వరు. సకలబంధులును మీరె యై యున్నారు. మిమ్ము వినా యెవ్వరితో మొరపెట్టుకొందును అని గద్గదస్వరముతో విన్నవించగా కుచేలుడు దయతో సంగతిచెప్పుమని పలికెను. అంతన కామె నాథా అకలిబాధచేత శ్రమపడుచు డు బిడ్డలనుజూడుడు భగవంతు డీబిడ్డలను నిర్భాగ్యురాల నగు నాగర్భమున పుట్టించెను అని విన్నవించెను. కుచేలు డామాటలు విని కొంత యోజించి తనసతినిజూచి నీవు వీరినిగూర్చి నాతో చెప్పవచ్చితివి. వారెవరు. వారికిని నీకును సంబంధమేమి పూర్వకర్మఫలము ననుభవించుటకే కద వారిచ్చట జనించిరి. ఇన్నిదినములుగ వేదాంతములు వినుచుండియును మూఢురాలివగిది పలికితివికదా నన్ను పెండ్లాడినందున నీకు ఆత్మజ్ఞానము పూర్ణముగ గలిగియుండునని తలచితిని అని చెప్పి భగవంతా దీనికి ఆత్మజ్ఞానమును ప్రసాదింపరాదా యని ప్రార్థించెను. అంతన కామె, నాథా నేను విన్నవింప వచ్చిన సంగతి వేరు. మీరు దానిని సావధానముతో వినవలయును తపము గావించినను రాసట్టి మహానుభావులు తాముగ వచ్చినపుడు వారికి షడ్రసోపేతముగ నన్నము బెట్టవలసియుండియును మన దౌర్భాగ్యమునకు నోచుకోక గంజికాచి పోయుచున్నాము. ఇది నా మొదటి దుఃఖము. భగవన్మహిమములను సదా మీవలన వినుచున్నాను. మహాప్రభువగు భగవంతునికి మీరు జలముచేతనే షోడశోపచార పూజలు సల్పుచున్నారు. భగవత్తత్త్వమును తెలియనివా రన్నివిధములచేతనో ఆరాధింపుచుండగ వాని విభవము తెలిసియుండు మీరెట్లగ పూజింపవలసియుండును. మన మిందుకు నోచుకోకపోతిమని నా రెండవదుఃఖము అని యామె భగవద్భాగవతారాధనము బాగుగ జరుపవలయుననియు, అందుకే సంపద కావలయుననియు విన్నవింపగా ఆరెండు కార్యములు యథావిధిగ జరుగనందున గలుగు దుష్కీర్తి నాకే కలుగును గాన నీకావిషయమై చింతకలుగ నవసరము లేదని కుచేలు డాతని ధర్మపత్నికి దెలిపెను. అందున కామె, నాథా భర్తయెట్టివాడైనను భార్య యతని ననేకవిధముల బూజించుచుండును. వేదశాస్త్రములతో నిండియుండు బుద్ధిగల మీకు మంచి భోజనము పెట్టుటకు నోచనైతిని గదా యని మహాదుఃఖముగ నున్నదని విన్నవించెను.

భగవద్భాగవతారాధనము చక్కగ జరుగలేదను చింత నీదికాదని కుచేలుడు తెలుపగా నామె భర్తయగు మిమ్ము లెగునిధముల పూజింపగోరుచున్నానని విన్నవించెను

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation, Kolkata. Digitization: eGangotri

అంగున కాలకు నన్నిపుడేమి చేయుమనెదవనియడుగగా నామె నాథా సాక్షాత్ లక్ష్మీ
పతి మీసఖుడైయున్నాడు బ్రాహ్మణులయందు ప్రియముగల ప్రభువు. శరణన్నవారి
సకల దుఃఖములను పోగొట్టుదునని దీక్షవహించినవాడు. మాట్లాడుచు ద్వారకయందు
ప్రకాశించుచుండు పరబ్రహ్మము. అట్టివాని దర్శించి రండియని చెప్పెను. కుచేలుడు
తనభార్య చెప్పినమాటలు విని శ్రీకృష్ణాశ్రయముచేత మనకు సంపద కలుగునా యని
యడుగగా, నాథా మీరాతని దర్శించి నీసమించిన శ్రీమంతుడును నాశమించిన దరి
ద్రుడును లేడని విన్నవించినయెడల నతడు తప్పక సంపద నొసగును. నమ్మినవారికి సా
యుజ్యము సహా యొసగు ప్రభువు కదా. నేనీసంగతి మీయనుగ్రహముచేతనే కదా తె
లియ గలిగితిని. మన మాతనితో చేరినవారము. ఆతడుమనకు ప్రభువు. మనలను రక్షింప
ను యితరునికి కాదు. మహాస్వామియు దాతయునై యున్నాడు అడుగనంగున తప్పు
మీదియగునుగాని అతనిది కాదు అని యాపతివ్రత బదులుచెప్పెను. శ్రీకృష్ణమూ
ర్తి బాల్యస్నేహమును మరునకుండునా. అట్లు మరచియుండిన యెడల మన యాభీష్టము
నెట్లు నెరవేర్చును అని కుచేలుడు భార్య నడుగగా నామె నాథా శ్రీకృష్ణుడు మీస
ఖుడని యెరిగియుండు వారెల్లరును స్వామి స్నేహితుని కింత దారిద్ర్యమాయని యందు
రు. సూర్యోదయము, సద్గురు దర్శనము, కాగనే అంధకారము, అజ్ఞానములుండునా.
శ్రీకృష్ణదర్శన మయినపిమ్మట కష్టము లుండునా. ఆకృష్ణు డేదియైన నిచ్చిన యిచ్చుగా
క లేకున్న నుత్తమశ్లోకుని చరణదర్శన మగుట తప్పదుగదా. అది మిగుల గొప్పలాభము
కదా యని బదులు చెప్పెను. కుచేలుడు తనభార్యమాటలను విని పరమానందభరితుడై
హితము చెప్పువారు గురునితో సమానులు. నేను భగవంతుడు భగవంతుడని కన్నుమూ
సికొని ధ్యానించుచున్నాను గాని ద్వారకానాథుని సేవింపనలయునని తలపకుంటిని. ఈ
విషయమున నీవు నాకు గురువగుచున్నావు అని భార్యను ప్రశంసించెను. అన్యశేషత్వము
కూడదు. అనగా భగవంతుడు శేషి నేను శేషభూతుడను అనుకొనవలయును. యముడొ
క పర్యాయము తన దూతలంగాంచి దూతలారా భగవద్భక్తులవద్దకు పోకుడు. భగవద్భ
క్తి లేకున్నను భగవంతుని వినా ప్రభువులేదను నిశ్చయము గలవారియొద్దకు సహా పోకు
డు వారు భాగవతులు భగవంతుని మరచినవానిని దప్ప భగవదితరుడు ప్రభువు కాడని న
మ్మికగలవారియెడల అంజలిబద్ధులై మెలగుడు అని యము డతనిదూతలకాజ్ఞాపించినటుల
తిరుమలిశై యాళ్వారులు అనతిచ్చిరి. భగవదితరుని ప్రభుడని భావింపకుండిన యెడల, భ
గవద్గీత 8అధ్యా, 22శ్లో. 9అధ్యా. 22శ్లో 13అధ్యా. 11శ్లోకమునందు చెప్పబడిన భక్తి
క్రమేణకలుగును. నూతనముగ కాపురమునకు వచ్చిన స్త్రీకిపతియందు భక్తి లేకుండినను
బాధకముకాదు. కాలక్రమమున నామెకు పతిభక్తి కలుగును. అత్తగారింటికివచ్చి రాక
మునుపె పరపురుషునిమీద కన్నుపడినటులైన నాస్త్రీకెన్నిజన్మములకైనను పతిభక్తికలుగు

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

వా అట్లె భగవంతుని యందవ్యభిచారమైన భక్తియుండ వలయును ఇట్టి దృఢభక్తిగల భాగవతశిఖామణి యగు భార్య యుపదేశము విని కుచేలుడు శ్రీకృష్ణదర్శనార్థము పోదలచెను ఋషి, నృప, దేవ, గురుదర్శనార్థము పోవునపుడు వట్టిచేతితో పోరాదనియు, శ్రీకృష్ణమూర్తి తన కన్నివిధములలోను సంబంధముగలవాడనియు దలచి యట్టివాని వట్టిచేతులతో బోయి దర్శించుట తగదనియెంచి భార్య నేదియైన నిమ్మని యడిగి ఆమె లేదనిచెప్పునేమొ యనుశంకకలిగి యేమియును లేదనకుము, స్వామి దర్శనార్థము పోబోవుచున్నారము గాన నేమియును లేకయుండదు. చూచి తెమ్మని భార్య కాజ్ఞాపించెను. భర్తయాజ్ఞగొని యాత్మస్వామి యాచనార్థముపోయి యొకయింటనొకస్త్రీ పారవేయ బోవుచుండిన రాళ్ళురప్పలతో గూడిన పిడికెడటుకులను తనచేత నిమ్మని యడిగిపుచ్చుకొని మరియు నితరచోటుల దిరిగి నాల్గుపిడికిళులు సంపాదించి యిల్లుచేరి జీర్ణవస్త్రమున మూటకట్టి భర్తచేతికిచ్చెను కుచేలుడామూట నెత్తుకొని ద్వారకానాథుని ధ్యానించుచు ప్రయాణమై పోవుచుండగా వామగరుడదర్శనమాయెను. భగవద్దర్శనమగునని సంతోషముతో బోవుచుండగా నెదుట వేదవేదాంగ పారగులైన బ్రాహ్మణుల దర్శనమాయెను కుచేలుడు దృఢముగ భగవద్దర్శనమగునని తలచుచు పోయెను. కుచేలుడిట్లు పోవుచు శ్రీకృష్ణదర్శనమాను సందర్శనమగుట దుర్లభము. పదునారువేల నూట యెనమండ్రుగుర భార్యలు గలవాడతడే భార్యయింట నుండునో యని యెంచి శ్రీకృష్ణు నుద్దేశించి స్వామీ నీవు శ్రీమంతుడవు నేను పరమదరిద్రుడను అణువులో నణువై మహత్తుకు మహత్తై యుండువాడవు కాన నామొరాలకించి నీదర్శనము ఆలింగనము నొసగుము అని విన్నవించి స్వామియొక్క పాదాదికేశ పర్యంతమును సేవింపబోవుచున్నాను గదా, ఆప్రభునితోడ భుజింపబోవున్నాను గదా, యతని నాలింగనము గావింపబోవుచున్నాను గదా యని పరమానందమునొంది యట్టిప్రాప్తికి తన భార్యయొక్క ప్రేరణయే కారణమగుటచేత యామెబుద్ధి యెట్టిదని ప్రశంసించి జన్మాంతరమున నేశ్రోత్రియబ్రాహ్మణుని కొకపూట భోజనము పెట్టితినో లేక నేజేసిన అష్టాక్షరమంత్ర ప్రభావమో నేచేసినట్టి యేపుణ్యఫలమో భగవద్దర్శనామలను గలిగించుటకు కారణమని తలచుకొని దారిద్ర్యసముద్రమును నేటితో వదలపోవుచున్నాను గదా యని యనుకొనెను. ఇట్లు తలచితలచి లేచినిలిచి నడుముకు వస్త్రముగట్టి దారిద్ర్యాయ నమస్తుభ్యం, దారిద్ర్యమా నీకు నమస్కారము నీవు మాయింట వాసము చేయుచుండుటనుబట్టికదా నాభార్య నన్ను ప్రేరేపించెను. నీవు లేకున్నపక్షమున నాసతి వృద్ధులగు మీరేల పోవలయును ఇష్టముండిన నాకృష్ణుడే రానిండనునుగదా యని అక్రూరుడు కంసునికి చేసినట్లుగ - దారిద్ర్యమునకు నమస్కరించెను. బహుదినములుగ మాయింట వసించుచుండిన పెద్దలైన దారిద్ర్యమా మమ్ము విడిచిపోయెదవాయని కుచే

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation, Kolkata. Digitization: eGangotri.

లుడు దారిద్ర్యమునకు నమస్కరించెననియు భగవద్దర్శనమును చేయించునది గాన దా
రిద్ర్యము పెద్దలనియు నొక వేదుకార్థమైన అర్థము చెప్పబడెను. కుచేలు డీరీతి దలచు
చు ద్వారకసమీపమునకు పోయి యెనురుపడిన జనులను జూచి స్వామి నావంటి
వారికేమైన నిచ్చునా యని యడిగెను. అందుకు ఆటంకము లేదని వా రుత్తర మిచ్చి
తమదారిని పోయిరి. కుచేలుడు ద్వారకకు ప్రయాణమై పోవుచుండిన యొక నావను
జూచి నిలుపుడనగా కదలినందున నావికులు నిలుపలేదు. కుచేలు డొక్కగంతువేసి యా
నావ నెక్కెను. అందున్నవా రితని పిచ్చివానిగ భావించి పరిహాసమునకై కానెక్కడ
యని యడిగిరి. భగవద్గీత 15అధ్యా 12శ్లో. సూర్యచంద్రాదులకంటెను ప్రకాశుడైన స్వామి
ని వారు ప్రకాశించుచున్నాడని చెప్పినారని యెంచి కుచేలు డానందముతో వారినికా
గిలించుకొనెను. ధనమేమైన నిచ్చునా యని యడుగుటకు మారుగ కుచేలుడు వారికి
పిడికిలిని జూపెను. నావ నెక్కినందున కెంతద్రవ్య మీయమంచురని కుచేలు డడుగు
చున్నాడని యెంచి నావికులు వీశె రూపాయ లనిరి. వి=యనగా గరుడుడని యర్థము.
ఈశుడనగా స్వామి. వీశ=యనగా గరుడధ్వజుడగు స్వామి యనియు నాతనిదర్శన ము
గునని వారనిరనియు భావించి కుచేలుడు వారి నాలింగనము చేసికొనెను. ఇట్లు నావికా
యాత్రచేసి కుచేలుడు ద్వారకాపురిచేరి నవరత్నఖచితమైన గృహములతో గూడిన వీధు
లు మొదలగువానిని జూచెను. అందు శ్రీకృష్ణమూర్తి యొక్క దివ్యసౌధమును జూ
చి యందు ప్రవేశింపదలచెను. రాజస తామసు లగువారి వాసముచేత కొంత యపరిశు
ద్ధమైయుండు తన పట్టణమును పరిశుద్ధపరుపవలయునని హృషీకేశుడు సంకల్పించగా ఆ
తని సంకల్పమాత్రమున కుచేలుని మనసు మారిపోయి ద్వారకాపురి యందలి వీధుల
ను జుట్టుకొని రావలయునని తోచెను. శ్రీకృష్ణమూర్తి కుచేలునికి ముందుగ తన దర్శన
మిచ్చి పిమ్మట ఊరుచుట్టి రమ్మనరాదా యనిన తన దర్శనమైన పిమ్మట నతడు గొప్పర
థమున గూర్చుండవలసియుండుననియు అపు డాతని పాదస్పర్శయగుటకు మార్గము లే
దనియు స్వామి ముందుగనే యతని కట్లు తోపించెను.

హృషీకేశుని సంకల్పముచేత కుచేలుడు ద్వారకా పట్టణమును జుట్టివచ్చునట్లు తీ
ర్మానించుకొని పోవుచుండగా నొకచోట యజ్ఞము జరుగుచుండెను. దానిని చూడగో
రి యచటికిపోగా భగవద్గీత 5అధ్యా. 29శ్లోకము, 9అధ్యా. 24శ్లోకములందు జెప్పబడి
న సర్వయజ్ఞ ప్రవర్తకుడును సర్వయజ్ఞ స్వరూపుడు సర్వయజ్ఞభోక్త సర్వయజ్ఞ ఫల
ప్రదాతయునగు భగవంతుడు నవరత్నఖచితమైన సింహాసనమున గూర్చుండి యుండుట
ను జూచెను. మరియొకచోట వివాహము జరుగుచుండగా నచ్చటను స్వామి వైభవ
ముతో వెలసియుండెను. మరియొకచోట నాట్యము జరుగుచుండగా భగవంతుడు చూ
చుచుండెను. ఇది తగునాయని కుచేలుడు యోజించి నిదానించగా నాదానీజనులు భగవం

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation Kolkata. Digitization: eGangotri.

తుని పాడుచుండిరి. కుచేలుడు స్వామికిని దాసికిని దండమిడి తనదారినిపోగా నొకచోట శాస్త్రవిచారము జరుగుచుండెను. మరియొకచోట అధ్యయనము జరుగుచుండెను. మరియొకచోట సంగీతము జరుగుచుండెను. ఊరియందుజరుగు వైభవములను అందందు వేంచేసియుండు భగవంతుని దర్శించుచుపోయి కుచేలుడు శ్రీకృష్ణమూర్తియొక్క యింటి వాకిటికివచ్చి నక్షత్రమండలములో చంద్రమండలమువలె ప్రకాశించుచున్న యతని సౌధమును జూచెను. కుచేలుడు లోపల పోవలయుననితలచి నవరత్నఖచితమైయుండు ఆయింటియందు కాలుంచుటకు సంకోచించి కన్నులద్దుకొనెను. శ్రీకృష్ణమూర్తియొక్క రక్షకభటులనుజూచి వీరు నన్నెట్లు లోపలపోనిత్తురని యోజించెను. కుచేలుడు లజ్జాభయములతోడ మెల్లమెల్లగ లోపల ప్రవేశింప నారంభించి సప్తద్వారములను దాటుకొనిపోగా గాయత్రి, వేదస్వరూపమైన నాల్గుగొలుసులు కట్టిన ఉయ్యాలయందు శ్రీకృష్ణమూర్తి గూర్చుండగా శ్రీరుక్మిణీదేవి ఊచుచుండెను. కుచేలుడు రుక్మిణీ కృష్ణులను జూచి వారియొద్దకుబోవ సంకోచించి వెనుకకు తిరిగెను. శ్రీకృష్ణుడు అంతర్యామియగుటచేత కుచేలుడు వచ్చు సంగతి దెలిసియుండియు భార్యనేల సమీపమున నుంచుకొనియుండెననగా ఐశ్వర్యము కలుగుటకు కారణము లక్ష్మీకటాక్ష మగుటచేత మహాలక్ష్మి యగు రుక్మిణీదేవి కటాక్ష మాకుచేలునిపై పడుటకు భార్యతోడ నుండెను. కుచేలుడు వెనుకకుపోవుటగని భాగవతాపచారము కలుగునని ఉయ్యాలదిగి త్వరితముగపోయి యాతని గాఢాలింగనము చేసికొని యీసుదినమున నెవ్వనిముఖము జూచితినో మహాబ్రాహ్మణ దర్శనమాయెననియు, యిట్టియనుభవము లభించి బహుదినములాయెననియు ఆతనితో జెప్పెను. రెండుకన్నులందు నానందబాష్పములనింపి యతనిచేతినిబట్టుకొని పిలుచుకొనిపోయి కూర్చుండుమని చెప్పెను. తనకుతగిన స్థలమెచ్చట నున్నదని యోజించుచు కుచేలుడు నిలబడియుండగా స్వామి మీకుతగినది లేదనుకొంటిరా. భగవద్గీత 7అధ్యా. 18శ్లో॥ నాకు మీకును భేదమేమున్నది అనిచెప్పి కూర్చుండుమనగా కుచేలుడాయుయ్యాలను కంటిచేత నద్దుకొనెను. శ్రీకృష్ణమూర్తి కుచేలుని బలాత్కారముగ తనయుయ్యాలలో గూర్చుండబెట్టి బంగారుపళ్లెరమును దెచ్చి రుక్మిణి జలమును విడుచుచుండగా నతనిపాదములు కడిగి మంత్రపూర్వకముగ శిరసున ప్రోక్షించుకొనెను. శ్రీభా: గమనింపుము నామోచ్చారణ స్మరణ దర్శనస్పర్శనములచేత దురితములడచునట్టి గంగకు తన పాదస్పర్శచేత మహిమను కల్పించిన ప్రభుడు. లోకక్షేమార్థమై భగవద్గీత 3అధ్యా. 21శ్లో. అట్లనుష్ఠించి చూపెను. స్వామి రుక్మిణిని స్వయముగ వంటచేయుమని యాజ్ఞాపించి తాను కుచేలుని పాదములను ఒత్తుచుండెను. రుక్మిణీదేవియు అంతఃపుర స్త్రీలును యీచర్యను జూచి యాశ్చర్యపడి యెట్టి బ్రాహ్మణ దర్శన మాయెనని యనుకొనిరి. శ్రీకృష్ణమూర్తి కుచేలుని జూచి అన్నా! రుక్మిణి యెన్నడును పాకముచేసి యెరుగదు. అందుచేత భోజనమునకు ఆలస్యమగును. నేనంతవరకు

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation Kolkata. Digitization: eGangotri.

ఆకలికి సహింపజాలదు నీవు వట్టిచేతులతో వచ్చియుండవు. నీవు యిచ్చి నేను భుజించిన విశేషము. లేక మహాపతివ్రత యీయగా మీరు తెచ్చిన దానిని భుజించుట విశేషము. తెచ్చినదాని నేరీతి యిత్తునని యోజింపవలదు. భగవద్గీత 9అధ్యా 26శ్లోకమట్లు నేను పరమసులభుడను అని యెన్ని విధముల చెప్పినను కుచేలుడు అటుకుల మూటను యెత్తక తన్ను, స్వామిని, రుక్మిణీదేవిని, యితరస్త్రీలను జూచుచు, క్రిందుమీద జూచుచుండెను. దరిద్ర్యాశయుండిన నితడిదివరకే నాయొద్దవచ్చియుండును. భార్యను సంతోషింపజేయుటకే యీతడిపుడు వచ్చియున్నాడు. ఆపతివ్రతను సంతోషింపజేయవలయును అనియెంచి శ్రీకృష్ణమూర్తి కుచేలుడు మూసియుంచుకొనిన అటుకులమూటను 'బలాత్కారముగ దీసికొనగా జీర్ణవస్త్రమగుట చేత చినిగి అటుకులెల్లక్రిందపడెను స్వామి ప్రసాదము క్రిందపడెనని చెప్పుచు అటుకులనేరి బంగారు పళ్లెరమున నుంచి యొకపిడికె డటుకులను నోటవేసికొని సఖా! యిట్టి రుచిగల పదార్థమగుటచేతనే నీవింత తడవు బిగువుచేసితివని చెప్పి, రెండవ పర్యాయ మటుకుల నెత్తి నోటవేసికొనపోగా వంటచేయుచుండిన శ్రీరుక్మిణీదేవి పరుగెత్తుకొనివచ్చి శ్రీకృష్ణమూర్తి చేతినిబట్టుకొని పలకనెను. కారణ మేమని స్వామి యడుగగా యీతనికి వలసినదాని నిచ్చుటకు మీవద్ద స్థితియున్నదాయని యోజించుకొనుడని రుక్మిణి పలికెను. మోక్షమిచ్చెదనని స్వామి తెలిపెను. ఆపదవి యాబ్రాహ్మణునికే గలదు. మీరొక్కసారి స్వీకరించుటచేతనే యీ బ్రాహ్మణునికి సకలము లభించెను– మరియొక పర్యాయ మీయటుకులను స్వీకరింతురేని నేను వారింటనే వసింతును. ఆయటుకులను నాకీయుడనిచెప్పి రుక్మిణి తానొక్క పిడికె డటుకులు భుజించెను. దీనిని జూచుచుండిన సకల దేవతలును పుష్పవృష్టి గురిపించిరి. శ్రీకృష్ణుడు కుచేలుని స్నానాహ్నికములనుచేయించి నవరత్నఖచిత పీఠమునువేసి యతనికూర్చుండబెట్టి యతనితో గలిసి భుజించి, భోజనానంతర మతని తనపడకలో పరుండజేసి పాదసేవసేయుచు సంభాషించెను. అన్నా చిన్ననాడు మనము కాశీక్షేత్రమున సాందీపునియొద్ద విద్యాభ్యాసము సేయుచుంటిమి కదా. ఒకనాడు సమిధలను దెచ్చుటకైపోయిన మనము వర్షమువచ్చినందున నావనప్రదేశముననే పరుండితిమి. మన గురుభార్య మన యిరువురికై యిచ్చియుండిన అటుకులను నీవు ఆకలిచేత నాకీయక భుజించితివి కదా. నేనారహస్యమెరిగి నీవుతినిన నాపిడికెడటుకులు నాకు వచ్చునరకు నీవు అల్లాడవలయునని శపించితిని. ఇపుడు నాయప్పు తీరెను. ఇక నీదారిద్ర్యము వీడిపోయెను అని చెప్పి ఇక నీవు పోయిరావచ్చును అని చెప్పెను. చంచలస్వభావము గల లక్ష్మి స్థిరముగ నుండుటకైకోరి స్వామి కుచేలునివస్త్రమును తన పెట్టెయం దుంచియుండెను. కుచేలుడు కట్టుకొనియుండిన పీతాంబరమును తీసియుంచుమనిచెప్పి యతని జీర్ణవస్త్రమాతని కిచ్చివేసెను. కుచేలుడు తన వస్త్రమును గైకొని వస్త్రమా. రమ్మ యీలోకమున నన్ను వదల

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation Kolkata. Digitization: eGangotri.

నివా రిరువురేమ. శ్రీకృష్ణుడును, అతని దర్శనమయిన పిమ్మటసహా వదలని నీవును. భగవంతునికి వేయికండ్లు. నీకండ్లకు లెక్కలేదు. అతడు పురాతనుడు. నీవును పురాతనమైనదానవేను. భగవంతు డాద్యంతరహితుడు. నీవును అటులే యున్నావు. అనిచెప్పి వస్త్రమును గట్టుకొనెను. అహా నేనెక్కడ మహాలక్ష్మికిస్థానమగు వక్షస్థలమెక్కడ. కృష్ణుడునన్ను కౌగలించుకొనెనుకదా యని తలచుచు కుచేలుడు ప్రయాణమాయెను. పరమదరిద్రుడనగు నాకు ఐశ్వర్య మొసగినయెడల నేను భగవంతుని మరచి భాగవతాపచార మొనరింతునని యోజించియే స్వామి సంపత్తు నీయలేదని యెంచుకొనెను. కుచేలు డిట్లు స్వామిని ధ్యానించుచుపోయి యవంతిపురి చేరి ద్వారకాపురి యట్లు ప్రకాశించుచుండిన దాని చూచి మరలపోయి ద్వారకను జూచి యిటు తిరిగి తిరిగి కడపట తనయూరని జనులవలన దెలిసి పోవుచుండగా తత్స్వామి భర్తరాకను దెలిసి సకలాభరణ భూషితురాలై యిరుపార్శ్వములం దిరువురు సఖులుగొలువ భర్తకు యెదురేగెను. ఆమె భగవంతునిచేత పంపబడిన లక్ష్మియతని కెదురేగునట్లుండెను. కుచేలుడామెను గుర్తించలేక దూరముగ తొలగెను. ఆమె భర్తను సమీపించి నమస్కరింపగా నతడు దీర్ఘసుమంగలీ భవ యని యాశీర్వదించెను. అపుడామె నన్ను తెలియలేదాయని భర్తనడిగి, అంతలోపల భగవంతుడు కుచేలుని తనయట్లుచేయుగా మిమ్మును సహా చూచుకొనుడు అని చెప్పెను. శ్రీకృష్ణుని యట్లు కుచేలుడును, శ్రీరుక్మిణి యట్లు తత్స్వామియు ద్వారకయట్లు అవంతియు అయియుండెను. భగవంతు డీరీతి సారూప్యమొసగెను. అనేకవాద్యవిశేషములతో వారు ఊరేగింపుచేసిరి. భగవద్గీత 9 అధ్యా 22 శ్లోకమట్లు తన్ను ధ్యానించుచుండిన కుచేలుని యోగక్షేమములను శ్రీకృష్ణమూర్తి వహించియుండెను.

శ్రీకృష్ణబలరాముల మహిమము

శ్రీకృష్ణమూర్తి శిశుపాలవధము గావించిన పిమ్మట కొన్నిదినములు పాండవులతోడ వసించి, శత్రుడగు సాళ్వుడు మనపట్టణమును ముట్టడించియున్నాడు. కార్యము సమాప్తిమైయుండెనేని తోడనే రావలయునని పుత్రుడగు ప్రద్యుమ్నుడు వర్తమానమును బంపగా ద్వారకాపట్టణమున కేగెను. సాళ్వుడనువాడు శ్రీకృష్ణమూర్తి యూరలేని సమయము చూచి ద్వారకాపట్టణమును ముట్టడింపగా శ్రీకృష్ణునియొక్క కుమారులందరును యాదవులతోడ గలిసి యుద్ధమొనర్చి, గొప్పరాక్షసు డగుటచేత వాని జయింపలేక కృష్ణమూర్తికి తెలియపరచిరి. సాళ్వుడనువాడు పరమశివునిగూర్చి తపము గావించి యతని యనుగ్రహమున నవరత్నఖచితమైన సౌభమను విమానమునుబడసెను. ఆవిమాన మొకపట్టణమురీతిగా ప్రజలకెల్లను వాసయోగ్యముగనుండి, ఇతరుల కగోచరమై తలచినచోటికెల్ల

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation, Kolkata. Digitization: eGangotri.

ను యెగిరిపోవునట్టిదిగ నుండెను సాళ్వుడీవిమానము నెక్కి ఒక్కొక పట్టణముపై బడుచుపోయి జగత్తునంతయును నాశము గావించుచుండెను. యాదవులకును సాళ్వునికిని పరస్పరవిరోధ ముండుటచేత వాడు నిర్భయుడై సంచరించుచు ద్వారకకు వచ్చెను. శ్రీకృష్ణమూర్తి రథసారథియగు దారుకుని బిలిచి నాలుగుగుఱ్ఱములను గట్టిన రథమునకూర్చుండి సాళ్వునితో పోరుట కారంభించెను. వాడు విమానముతో పైకి వెలిపోవుటను జూచి రథమునువిడిచి, తనభావము నెరిగి వచ్చిన గరుడునిమీద నారోహించెను. సాళ్వుడు విమానముతోడ నొక్కసారి ఆకాశమున మరియొకసారి భూమియందు, మరియొకసారి పర్వతముమీద, యింకొకసారి సముద్రముయొక్క మధ్య ప్రదేశమున తిరుగుచుండెను. ఇట్లుచేసి జగత్తంతయును బట్టివచ్చెను. గరుడారూఢుడైన శ్రీకృష్ణమూర్తియును వాని వెంబడి తరుముచుపోయి యుద్ధము చేసి చూచెను. కృష్ణమూర్తి శస్త్రాస్త్రముల నెత్తులోపల వాడు నిలువక మరియొకచోటికి పోవుచుండుటనుగని వీని విమానముండువరకును వీని బట్టుట అసాధ్యమనియెంచి కౌమోదకియను తనగదతో వాని విమానమును కొట్టెను అపుడా విమానము పొడిపొడికాగా సాళ్వుడు స్వామియెదుట నిలిచెను. నీవిమానము పొడిపొడి యాయెను. నీవును రమ్మని స్వామి పలుకగా విమానము పోయిననేమి నాగదయుండలేదా యని బింకములు పలుకుచు సాళ్వుడు గద నెత్తెను. శ్రీకృష్ణమూర్తి యూరక చూచుచుండి వాడు సమీపమునకు రాగనే బాణము ను వేసెను. తోడనే పళపళమను గదతోడ వాని భుజము ఛేదింపబడెను. శ్రీకృష్ణభగవానుడు చక్రము నెత్తుకొనెను. కోటిసూర్యప్రకాశమగు చక్రమును కృష్ణమూర్తి ధరించగా పర్వతసదృశుడై యుండిన యతనిమీద ప్రళయకాల సూర్యోదయ మైనట్లుండెను. స్వామి క్రింద, పైన చక్రము ఉండగా ఉదయపర్వతము సూర్యులయట్లుండెను. శ్రీకృష్ణమూర్తి యట్టి ప్రకాశమైన తనచక్రముచేత వాని శిరశ్ఛేదము గావింపగా దివ్యకిరీటముతో గూడి యది క్రిందపడెను. దుష్టశిక్షణమునకై యవతరించినవాడు గాన స్వామి వాని సంహరింప శక్తుడాయెను. ఇంద్రుడు వజ్రాయుధముచేత వృత్రాసురుని జంపినట్లు శ్రీకృష్ణమూర్తి సాళ్వుని జంపగా హాహాకారములు కలిగెను. సాళ్వుడను మహాయసురుని శ్రీకృష్ణమూర్తి సంహరింపగా దేవతలెల్లరును. వీని నెట్లు చంపనగును, వీ డేరీతి చచ్చును అని యోజించుచుంటిమి. వీని స్వామి చంపెనని సంతోషించిరి. విశ్వావసు ప్రభృతులు గానముచేసిరి. పుష్పవృష్టి కురిసెను అప్సరసలు నాట్యమాడిరి.

రాజసూయ యాగకాలమున దుర్యోధను డవమానమునుజెంది ఖిన్నుడై తనయామచేరి పాండవులను జూదమున నోడింపదలచి యొక మండపమును నిర్మించి, తనకోరికను కొనసాగించుకొనెను. శ్రీకృష్ణమూర్తి సాళ్వయుద్ధానంతరము పాండవుల క్షేమసమాచారము తెలియలేదని యోజించుచుండగా నొకనియొద్దకు ఒక యాచకుడు వచ్చి వ

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

హా పాపియగు దుర్యోధనునివలన నాకు జూదమున నోటువడి దారసహితముగ కానన మున కేగిరను సంగతి స్వామి యడుగగా తెలిపెను. శ్రీకృష్ణుడు మనుష్యలీల ననుసరించి దుఃఖించి దారుకుని రథము తెమ్మనిచెప్పి సమర్థురాలును ప్రేమాస్పదురాలును అగు సత్యభామతోడ ప్రయాణమై వనమునకేగి యందు ద్రౌపదితోడ పరమ దీనస్థితిలో కూర్చుండియుండిన పాండవులను జూచుటకు రథముదిగి బావాయని యేడ్చుచు పోయెను. భగవత్సంకల్పమున కేమిచేయనగునని వారే కృష్ణస్వామి నోదార్చిరి. కృష్ణుడు ధర్మరాజాదులను జూచి మీకీకష్టము తటస్థించుట నేనెరుగను అట్లెరిగియుండినయెడల మిమ్మీరీతి విడిచియుందునా యని పలుకగా, వారాతనితో కృష్ణా నిన్నుజూడక పదమూడు సంవత్సరము లెట్లు గడపుదుమనియు, నీదర్శనములేకయే బయలువెడలితిమనియు చింతించుచుంటిమి. నీదర్శనమున మాకీచోటు స్వర్గవాసముగ నున్నదిగాని వనవాసముగ నుండలేదు. అపుడపుడు నీదర్శనమగుచుండెనేని మాకీయిడుమలు తెలియవు వనములందు చరింపబోవు చోటులను మేము నీకు తెలియపరచజాలము. సర్వేశ్వరుడవగు నీవే తెలిసి వచ్చుచుండవలయును. అపుడె మాదుఃఖము వీడిపోవును అనిరి. సత్యభామయును ద్రౌపదినిగాంచి, అమ్మా! ఆహా యెట్టి అవభృథస్నానము. ఇంతలో నెట్టికష్టము సంభవించెను అని చింతించి, ఈపదమూడు సంవత్సరములు గడపిన పిమ్మట పట్టరాణి వగుదువులేయని ఆమె నోదార్చెను. ద్రౌపది సత్యభామను జూచి అమ్మా వస్త్రాభరణములు మొదలగువాటిచేత నాకు సుఖము కలుగదు.వనవాసమైననేమి. పట్టణవాసమైననేమి.సుఖదుఃఖములు పురుషులకేను.నాయేవురు భర్తలును నాతోడనుండ నాకేటి దుఃఖము.మీరుమాత్రము అపుడపుడు వచ్చుచుండవలయునని చెప్పెను స్వామి సత్యభామతోడ వారికి సమాధానముచెప్పి ద్వారకా పట్టణమునకు బోయి పదునారువేల నూటయెనమండ్రుగురు భార్యలతోడ దుష్టశిక్షణము శిష్టపరిపాలనము చేయుచుండగా నొకనాడు యాదవబాలురెల్లరును ఆడుకొనుచుండి యచటనుండినయొకపాడుపడియుండిన బావిలో నీరున్నదేమో చూతమనితలచి తొంగిచూచి,యందుపర్వతసదృశమై యుండిన యొక ఊసరవెల్లినిజూచి దానిని మరియొక మంచిస్థలమున విడువదలచి దారములుకట్టి యీడ్చిరి.అది కదలలేదు. అవసరముండిన తీగలనెల్లను దారముగవేసి యీడ్చిచూచిరి. ప్రయోజనములేకపోయెను అపు డాబాలురెల్లరును శ్రీకృష్ణమూర్తి యొద్ద కేగి ఆయూసరవెల్లియొక్క సంగతిని దెలిపి శూరులగు మావలనదాని నెత్తుటకు కాలేదనివిన్నవించిరి.శ్రీకృష్ణుడాబాలురతోడ నాబావికేగి తనముందొకసారిప్రయత్నింపుడని బాలురకాజ్ఞాపించి, వారివలనసాధ్యము కాకుండుటగని తనవామహస్తమునదానినెత్తి పారవేసెను. అందుచేతనతనికి చెమ్మటగాని శ్వాసముగాని కలిగెనా. లేకపట్టికట్టి శ్రమపడియెత్తెనా యనిన ఎంతమాత్రముకాదు అతడు దానినొకతృణముతో సమానముగ నెత్తిపారవేసె

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation Kolkata. Digitization: eGangotri.

ను. ఆ యూసరవెల్లిలోనుండి ప్రకాశము కలిగి ఆకాశమున కెగిరిపోయెను. అట్లు సూక్ష్మముగపోయి పళపళ మెరసి దివ్యకుండలాదులు ధరించిన యొకరాజు ఆకాశమున గాన్పించెను. శ్రీకృష్ణమూర్తి యతని జూచి రాజా నీవెవరవు. నీపేరేమి ఊరెయ్యది తెలుపుమని యడుగగా నతడు నేను సూర్యపౌత్రుడను వైవస్వతమను పుత్రుడను నృగమహారాజను నాపేరును మీరు వినియుందురని పలికెను. అవెందులకని స్వామి యడిగెను అతడందుకు దాతలను చెప్పునపుడు నాపేరేకదా ముందు చెప్పుదురు అనెను. మహాబాలునకు నీకేల యీజన్మము కలిగెనని శ్రీకృష్ణుడడుగగా నతడు స్వామీ నీయనుగ్రహమున శాపవిముక్తుడ నైతిని. నేనిచ్చిన గోవులకు లెక్కలేనేలేదు. భూమియందలి యణువులను, ఆకాశమందలి నక్షత్రములను వర్షధారలను లెక్కించిన నెన్నియగునో అన్నియగును. ఇట్లు జరుపుచుండగా నొకనాడొక బ్రాహ్మణుని కిచ్చినగోవు నామందలో చేరినందున గుర్తించలేక మరియొక బ్రాహ్మణున కిచ్చితిని. మొదటివాడు గోవును గానక వెదకికొనుచుపోయి తనగోవు మరియొకనియొద్ద నుండుటగని నాది నాకిమ్మని యతని నడిగెను రెండవవాడు యీపశువు నాదేయని దృఢముగ బల్కెను. వారిరువురును నిట్లు తర్కించి తర్కించి నావద్దకువచ్చి రాజా నిన్న నాకీయలేదా యనియు, నేను నాకీయలేదాయనియు అడిగియుంతటితో మానక నన్నుద్దేశించి, రాజా! నీవు శుద్ధ అయోగ్యుడవు గౌరవమును పాటించి నీవు దానమిచ్చినదానినే మరల గ్రహించి మరియొకనికి పునఃపునః దాన మొసగుచున్నావు. దానమిచ్చు పుణ్యపురుషుడ వనుకొంటిమి గాని యిచ్చి పుచ్చుకొను మహాపాపివని యెరుగమైతిమి. ఇచ్చియిచ్చ తీసికొనునట్టివాడ వట్టి వేషమేల వేసితివి. గోదానము చేయుట నిజమని నమ్మియుంటిమి. నేడె నీమోసమును దెలిసికొంటిమి. ధర్మశాస్త్ర వేదాంతశాస్త్రముల నెరిగియుండియు నిట్లుచేయుట తగునా యనిరి. వారిని సమాధానపరుపజాల నైతిని. నేను అపుడు తెలియక చేసితినని వారితో విన్నవించితిని అట్లు తెలియక యేల యీకార్యము చేసితివని ఒకడు గోవును యీడ్వగా మరియొకడు మరియొకప్రక్క నీడ్వ నారంభించెను. వీరిట్లు జగడము లాడుచుండగా నేను చచ్చి యమలోకమున కేగితిని. యమధర్మరాజు నన్నుజూచి, అబ్బా! నీవు పుణ్యాత్ముడవు. దానమిచ్చి పుచ్చుకొనినందున కొంతపాపము కలిగెను. ఆఫలము నీ వనుభవింపవలసియున్నది ఏఫలమును ముందు అనుభవింపగోరెదవని నన్నడిగెను. పాపమునే ముందు అనుభవించెదనని నేనాతని కోరిగించితిని. దాని ఫలమునే అనుభవించు నట్లాజ్ఞాపించితినని యముడు పలుకగా, నే నీపాడుబావిలో పడితిని. నీ దివ్యమంగళ హస్తస్పర్శచేత నాశాపమోచన మాయెను అని నృగమహారాజు యెరిగించెను. శ్రీకృష్ణమూర్తి సంతోషించి ఉత్తమలోకమునకు పొమ్మని యాజ్ఞాపించెను. ఆరాజపుడు స్వామీ! నీకరస్పర్శచేత నాకు దివ్యశరీరము లభించెను. లక్ష్మీపతివగు నీకేమి సమర్పింపనగు

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

ను అని ప్రదక్షిణము చేసి దివ్యకిరీటము ధరించిన శిరముతో నమస్కరించెను. శ్రీకృష్ణమూర్తి రాజా భగవదపచారముకంటెను భాగవతాపచారము గొప్పది. అందువలనే యిట్టికష్టము వాటిల్లెను ఇకముందు జాగరూకుడవై యుండుము. ఇక పొమ్ము అని ఆజ్ఞాపించగా నవరత్న విమానము వచ్చెను. నృగుడు దానిలో నెక్కి మోక్షమునకేగెను.

ఇదివరలో శ్రీకృష్ణమూర్తియొక్క కొన్ని మహిమములు తెలుపబడెను ఇపుడు శ్రీ బలరాముని మహిమ తెలుపబడుచున్నది శ్రీకృష్ణమూర్తి ఒక్కొక కార్యములోను ప్రవేశించి జరుపుచు బ్రహ్మాదులచేత కొనియాడబడుచుండ అన్నయగు బలరాముడు బలరాము డేయనిలోకమునకు తోచింపియతనికియశస్సు కలిగింపవలయుననికోరెను ధర్మరాజాదులు పదునాలుగు వర్షములను ముగించిన పిమ్మట భారత యుద్ధ మొకదినమని నిశ్చయింపబడెను. బలరాముడు కురుపాండవయుద్ధము జరుగబోవుటను దెలిసి యాకృష్ణుడు పాండవపక్షపాతి, కృష్ణుకుండు కోటనే జయముకలుగును. నాయొద్ద గదాయుద్ధము నభ్యసించినవాడగు దుర్యోధనుని విషయమున నాకునువిశ్వాసముగలదు. నాపుత్రికవత్సలను దుర్యోధనపుత్రునికిచ్చుటకు యత్నింపగా నీకృష్ణుడామెను అర్జుననిపుత్రుడగుఅభిమన్యునికిప్పించెను. కృష్ణుడు పాండవపక్షపాతియై యుండగా జరుగబోవు సమరమును జూచి దుఃఖమనుభవింపజాలను అని తలచి తన మనోభావమును కృష్ణమూర్తి కెరిగించి తీర్థయాత్రకు వెడలెను. బలరాము డలిగి తీర్థయాత్రయను నెపమున బయలుదేరిపోయి బ్రహ్మసృష్టియందుండునట్టి యొకస్థలమునైనను విడువక చూచివచ్చెను. అట్లు దేశిక స్థలములను జూచుకొనుచు వచ్చునపుడు నైమిశారణ్యమునకు పోగా నచట సత్రయాగము చేయుచుండిన శౌనకాదులు సూతుని నభిముఖునిగ జేసికొని యతనివలన పురాణములను వినుచుండిరి. బలరాము డచటికి పోగనే మహర్షులెల్లరును లేచి మర్యాద లొనర్చిరి. ఉన్నతాసనమున గూర్చుండి పురాణము చెప్పుచుండిన సూతుడు విధి ననుసరించి లేవక కూర్చుండియుండెను. పురాణము చెప్పుచుండువారు కూర్చుండియుండు ఆసన మునకు వ్యాసాసనమని పేరు. ఆయాసనము నధిష్ఠించి పురాణము చెప్పుచుండువారు పురాణమును ముగించుటకు మునుపు ఎట్టి మహాత్ముడు వచ్చినను మధ్య లేచి మర్యాద చేయబనిలేదని న్యాయముండుటచేత సూతుడు బలరాముని జూచి లేవకుండెను. బలరాముడు తాను ఆదిశేషాంశుడగుటనుసహింపక కూర్చుండియుండుసూతునిపై యలిగి తనచేతిపవిత్రము(శుచికై దర్భచేతచేయబడి వ్రేలియందు వేసికొనియుండుదాని)కొనతో సూతుని శిరమును తిన్నగా స్పృశింపగా నతని శిరము వీడి క్రిందపడెను. మునీశ్వరు లెల్లరును హాహాకారములు చేసిరి. సూత పౌరాణికుని జంపినపాపపరిహారార్థము ప్రాయశ్చిత్తమును గావించుకొనుమనియును చెప్పిరి. సకలమును జుట్టివచ్చిననే నేప్రాయశ్చిత్తము చేసికొందునని బలరాముడడిగెను. వారంతులకు బలరామా! మేము చెప్పు కార్యమును చేయు

CC-0. Bhagavad Ramaṇuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation, Kolkata. Digitization: eGangotri.

మక్తేని పాపపరిహారమగును. ఇల్వలుని పుత్రుడు బల్వలుడనువాడు గలడు. వాడు పర్వదినములగు అమావాస్య పౌర్ణమాస్యలందు యాగకాలమున యాచోటికి వచ్చి రాళ్లు మన్ను మొదలుగాగలవాటిని విసరివేయును. వాని సంహరించుటే నీపాపమునకు ప్రాయశ్చిత్తమగును అనిరి. బలరాముడందులకు సమ్మతించి యాగమును సాగుచేయుటకు వచ్చిన బల్వలుని నాగలితో నీడ్చి, రోకలితో కొట్టి సంహరించెను. బల్వలుడు ఘనుడైనను బ్రాహ్మణద్రోహిగాన బలరామునిచేత జిక్కి చచ్చెను. బలరాముడు గోకుల బృందావనమునందుండిన తన బాల్యస్నేహితులను జూడగోరి వారియొద్దకేగి వారలచేత నుపచరింపబడెను. బలరామునికి రహస్యముగ కొందరు స్త్రీలు ప్రీతిపాత్రులైయుండిరి. బలరాముడా స్త్రీలతోడ జలక్రీడలాడగోరి యమునయొద్దునకేగి స్త్రీయగుటచేత యమునను సహా తమతోడ నాడరమ్మని పిలిచెను. అందుకు యమున సముద్రునిభార్య నగు నేను వత్తునాయని యుత్తరమీయగా బలరాముడాగ్రహుడై యామెనుద్దేశించి నేబిలచినదే భాగ్యమని తెలపక రానంటివికదా యని నాగలితో నీడ్వగా యమున ఉండుచోటు తెలియక పోయి తన నిజరూపముతో వచ్చి సముద్రుని భార్యనగు నన్ను మన్నింపుము, అదియునుగాక నేను శ్రీకృష్ణమూర్తికి కావలసినదానను అని వేడుకొని బలరాముని మన్నన వడసిపోయెను. మైందుడను వానరునియొక్క తమ్ముడును, నరకాసురుని స్నేహితుడును నగు ద్వివిదుడనువాడు ద్వారకాపట్టణమున కేతెంచి నాశముచేయ నారంభించగా బలరాముడెచటికిపోయి వానిని చెట్టుకాడతో కొట్టెను. వాడుకొమ్మతో కొట్టెను. ఇట్లె విరోధము పెరిగి వారు వృక్షములను పెరికి యొండొరులను గొట్టుకొని ఆప్రదేశమున నొక చెట్టైనను లేకుండునట్లు చేసిరి. బలరాముడు తనముసలలాంగములను దిగవబెట్టి ముష్టియుద్ధమున కారంభించి ద్వివిదుని రెండుచేతులను బట్టుకొని కిడిభుజమునకొట్టగా వాడు నోట రక్తము కక్కుకొని చచ్చెను. దుర్యోధనునికూతురు లక్షణయను నామె తనస్వయంవరమునకు జాంబవతి కుమారుడు సాంబుడు వచ్చుటగని యతని వరించెను. అందుకు దుర్యోధనాదులు సమ్మతింపకపోవగా జాంబవతి తనయుడు శత్రులనెల్లను జయించి ఆమె నెత్తుకొనిపోయెను. శ్రీకృష్ణుని కుమారుడగుటచేత దుర్యోధనుడు సాంబునిమీనికి యుద్ధమునకు వచ్చి రథము విరుగగొట్టి కన్యతోడ బట్టుకొనిపోయి బంధమున నుంచెను. సాంబుడచట సుఖముగ భుజించుచు కాలము గడపుచుండెను. ఇట్లుండగా ద్వారకయందు యెల్లవారును సాంబుడు రానికారణము నూహింపజాలక దుఃఖింపసాగిరి. శ్రీకృష్ణమూర్తి అందరికంటె నధికముగ దుఃఖింపసాగెను. స్వామియును దుఃఖింప నారంభింపగా నెల్లవారి దుఃఖమునకు మేరలేక పోయెను. ముందు సాంబునిగతి తెలియనట్లు నటించి అందరును అధికముగ దుఃఖించుటగని సాంబుడు సుఖముగ నున్నాడు ఆశ్చర్యపడకుడని మరియును జెప్పుట తగదని యెంచి స్వామి నారదునిబిలచెను. నారదుడు తల్

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

క్షణమే రాగా నెల్లవారాలతనిగని మాబిడ్డడు క్షేమముగ నున్నాడాయని యడిగిరి. భగవంతునితో చేరినవారలకు మీకు చింతలేదా నారదుడు ఉత్తరమిచ్చెను శ్రీకృష్ణుడును సుఖించుచున్నాడని వారలతనికి విన్నవించిరి మాబిడ్డ దుర్యోధనుని యంతఃపురమున సుఖముగనున్నాడని నారదు డెరిగింపగా యుద్ధప్రయత్నములు గావింపబడెను కృష్ణమూర్తి బలరాముని నుద్దేశించి అన్నా మీరొక్కరు పోయిన చాలదా యింత ప్రయత్నము లేలనని చెప్పగా, బలరాముడు సూర్యోదయముతో సమమైన కాంతిగల రథమున గూర్చుండి ప్రయాణమైపోయెను. శత్రులైనను దుర్యోధనాదులు బంధువులగుటచేత బలరాముని సత్కరించిరి బలరాముడు వారిచేత నుపచరింపబడి మాసాంబుని మాకు ఒప్పజెప్పుడని యడిగెను. అతడు మాయొద్దలేడని వారనిరి మీరాతని జూపరేని నేను బలాత్కారముగ మీయంతఃపురమున బ్రవేశించి శోధింపవలసివచ్చునని బలరాముడు వారితో దృఢముగ చెప్పెను. దుర్యోధనాదులు బలరాముని మాటలకు కోపముగలవారై యెట్లు శోధింతువో చూతమనిరి. బలరాము డపుడు ఆగ్రహముజెంది నాగలితో భూమిని గ్రుచ్చియెత్తగా భూమి దానితోడవచ్చెను. బలరాముడు భూమిని క్రిందకొట్టునని యెంచి యెల్లవారును అతని శరణాగతిచేసిరి.అపుడు బలరాముకుండినరీతిని జూడగా నతడు త్రైలోక్యమును నాశము సేయునట్లుండెను. భీష్మద్రోణు లతని జూచి రామరామ అఖిలాధార నీవుకదా భూమిని భరించుచున్నావు ఆమెను నీవే నాశ మొనరింపనగునా. నీకంతటి పరాక్రమమున్నదని మేము తెలియమైతిమి అని శరణాగతిచేసి అనేకాభరణములు రత్నములు మొదలగు బహుమానములతోడ లక్షణను సాంబుని సమర్పించిరి. బలరాముడు కుమారుని కోడలిని బిలుచుకొని తనయూరికేగెను కృష్ణమూర్తి బలరాముని పరాక్రమము నిట్లు వెల్లడింపజేసెను.

శ్రీకృష్ణభగవానుడు ద్వారకయందు వాసము చేయుచుండిన కాలమున నతనికి మిథిలయందు బహుళాశ్వుడను రాజును, శ్రుతదేవుడను బ్రాహ్మణుడును స్నేహితులై యుండిరి. వారు పిలువనంపగా స్వామి దారుకుని రథము తెమ్మని యందు గూర్చుండి మిథిలకేగి మిత్రులతో సంభాషించి వారికి సంతోషము కలిగించి మరల ద్వారకకుపోయెను. పరీక్షిన్మహారాజా ఇంత సులభుడై వర్తించు స్వామి యెవరని తలంచితివి. సాక్షాత్ వైకుంఠనాధుడేను అని శుకు డెరిగింపగా రాజు ఆహా యని ఆశ్చర్యపడెను. ముందు జరుగబోవువేడుక చూడుమని శుకుడిట్లు చెప్ప నారంభించెను. దుర్యోధనుని మామ శకుని. అతని కొడుకు వృకుడు. వాడు పోవునపుడు మార్గమున నారదుని సందర్శించి అధికబలము గలుగుటకు కోరి యేదేవతనుగూర్చి తపమాచరించిన శీఘ్రముగ ఫలము లభించునని యడిగెను. వృకుడు సిద్ధిపొంది దేశమును నాశము సేయగోరుచుండుటను తెలిసి నారదు డతని చెరుప దలచి, ఓయీ! బ్రహ్మవిష్ణులు బిగువు కలవారు.

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

పరమశివుడు సులభుడు. ఆతనిగూర్చి తపమాచరింపుమని యుపదేశించెను. శుకునిపుత్రుడపుడు విభూతి రుద్రాక్షలను ధరించి ప్రణవముతో గూడిన పంచాక్షరి మంత్రమును కోటిమారులు జపించెను. శివుడు ప్రత్యక్షమై యేమివరము కావలయుననెను. వాడందులకు శంభూ! నీకును నాకును శ్రమ కలుగకుండునటు ఆరీతిగ వరము నడిగెదను. నేనెవ్వని శిరమున చేయి నుంచిన వాడు తత్క్షణమె చావవలయును అని కోరెను. తపమాచరించినవాని కోర్కె దీర్చవలసినది విధి యగుటచేత పరమశివుడందుల కంగీకరించెను. వృకుడు పార్వతీశుని గాంచి యీవరము ఫలించునాయని ప్రశ్న చేయగా నతడు ఫలించునని యుత్తరమిచ్చెను. వాడపుడు అట్లైన నాసమీపమునకురండి. మీతలయందు నాచేతినుంచి చూచెదను అని పలుకగా శివుడు పదునాల్గులోకములు చుట్టి వైకుంఠమునకేగి శ్రీమన్నారాయణునితో జరిగిన సంగతిని విశదపరచెను. వైకుంఠుడు వెలుపల వేంచేసి మీరు శుకునిపుత్రులుకదా సంగతియేమి అని ప్రశ్నచేయగా వృకుడు జరిగిన సంగతి దెలిపి తనచేతిని శివునిశిరమున నుంచవలయునని కోరెను. స్వామి వానితో నిట్లనెను. ఓయీ! ఈశివుడు దక్షునిశాపమును పొంది శక్తిలేనివాడై యున్నాడు. పిశాచములతోడ వసించువాడు. ఇట్టివాని గూర్చి తపమాచరింపుమని నీకెవ రుపదేశించిరి. అనగా వృకుడు స్వామీ! నారదు డట్లు చెప్పెను. ఆకోరిక ఫలించునో ఫలింపదో యనెను. హరి వానిజూచి ఓరీ ఈశివుని నింత వేడుకొనుచు ఆతని తరుముచు జట్టనేల, వారివారి హస్తమును శిరము వారివారికి స్వాధీనములుగ నున్నవి. శివుని వరము ఫలించునో లేదో నీవు స్వయముగ పరీక్షించుకొని చూడవచ్చునేఅని హితోపదేశము చేయగా, భగవద్గీత 7 అధ్యా, 14 శ్లో. రీత్యా భగవన్మాయామోహితుడై వృకుడు తన శిరమున చేయినుంచుకొని వజ్రాయుధముచేత ఛేదింపబడిన పర్వతశిఖరము పడునట్లు తల పడగా క్రిందపడెను. అపుడు బలెబలె, సాధుసాధు, నమఃనమః అని దేవాదులెల్లరు పలికిరి. ఈకథ భవిష్యోత్తర పురాణమున తెలుపబడియున్నది. ఇట్లు దుష్టనిగ్రహముచేసి లోకోద్ధారణము గావించిన ప్రభువు అతడు. సరస్వతీనదీతీరమున మహర్షులు సత్రయాగ మాచరించుచుండగా కడపట ఫలము యెవరికి సమర్పించెదరని నారదు డడిగెను. వారు వీరని వితర్కము జరిగి స్వల్పదేవతలను విడిచి ప్రసిద్ధులగు త్రిమూర్తులలో నెవ్వరికీయవలయునో యెరుగజాలకుండిరి. ఎవ్వడైనను స్వయముగ వారి గుణమును పరీక్షించిన బాగుగ నుండునని నిర్ధారించుకొనిరి. భృగుమహర్షి పరీక్షార్థమై బయలుదేరి కైలాసమునకు బోయి యందు శివుడు విషయసుఖవాంఛ కూడదని ఉపదేశించుచు పార్వతిని ప్రక్కన గూర్చుండబెట్టుకొని తన్ను గమనింపకుండుటవలన, బ్రహ్మకడకేగి, యతడు భార్యను నాలుకయందే యుంచుకొనియుండగా, వైకుంఠమునకేగి యచట స్వామి లక్ష్మితోడ శేషశయ్యపై శయనించియుండుటను గాంచి యాతడు శైవాదికంబెను. ద

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

ష్టుడని యెంచి తనకాలితో నతని వక్షస్థలమున తన్నెను. లక్ష్మీశు డతివేగముగ లేచి తైలము తెమ్మని లక్ష్మి కాజ్ఞాపించి భృగుమహర్షి నెనరొక్కని మహర్షీ! మీ మృదువైన పాదము అసురులతో పోరి బాణములు తగిలి వజ్రాయుధముతో సమమైయుండు నాయురము తగిలి యెట్లు నొచ్చెనో అని యతనిపాదములను గడిగెను శ్రీమహాలక్ష్మితోడ శృంగారముగ నుండునట్టి సమయమున తన్నిట్లు మర్యాదచేయుటగని యితడె యోగ్యుడని యెంచి భృగు వాసంగతి మహర్షుల కెరిగించెను. ఓర్పుచేత గౌరవము కలుగును. మాతృభక్తి ఆచార్యభక్తి భగవద్భక్తి కలుగుటకె కద విద్య నేర్చుకొనుట. అట్లుగాక వ్యతిరిక్తమయ్యెనేని యావిద్యవలన నేమిప్రయోజనము. తల్లి అన్నముపెట్టి కాపాడుటకు మారుగ విషముపెట్టిన నేమిగతి. సాధారణముగ విద్య యధికమగు కొలదిని అహంకారము కలుగును. దానిని విడిచినవాడు భగవంతుడు. భగవద్గీత 9అధ్యా 27శ్లో. తత్కురుష్వ మదర్పణం అన్నట్లు మహర్షులు యజ్ఞముచేసి భగవదర్పణము గావించిరి. భగవంతుడు చరాచర ప్రపంచమును రక్షించుచున్నాడు. భవిష్యత్కాలమున సంహారముచేసి తనగర్భమున నుంచుకొని యోగనిద్రజెందును మరల యెవ్వరి ప్రేరణచేత సృష్టించును. బ్రహ్మయొక్క నూరువర్షములు భగవంతుని కొక్కపగలు. 8అధ్యా 16శ్లో. మహాప్రళయమునకు కడపటిభాగమున వేదపురుషులు పోయి స్తోత్రముచేసి లేపుదురు. రాజునొద్ద జీతముపుచ్చుకొని తగినరాగమున తాళశుద్ధముగ పాడి లేపువారివలె వేదములుయీశ్వరా నిదురలేవవలయును. మరియును సృష్టి కావలయును అని లేపును. వేదములు భగవంతుని లేపినదానికి శృతిగీతమని పేరు. ఇరువదియేడు శ్లోకములు గలది. వేదములచేత స్తోత్రము సేయబడిన స్వామి లేచి సృష్టించును. కొత్తబ్రహ్మను పుట్టించును. అట్టివాడు స్వామి సారథియైయుండి యుద్ధము చేయించి జయము కలిగించి పట్టాభిషేకము గావించెను. శ్రీకృష్ణమూర్తి లోకరక్షణార్థము అశ్వమేధయాగము చేయుచు యాగదీక్షయం దుండెను. అపుడాచోటి కొకయువతి వచ్చి తన పదుగురుబిడ్డలు పుట్టినతోడనే కానకపోవుచుండుటకు దుఃఖించి యీయన్యాయ మేమియని మొరపెట్టెను. శ్రీకృష్ణమూర్తి ఊరక చూచుచుండగా అర్జును డామెను జూచి యిన్నిదినములు మాకెందులకెరిగింపకుంటివని యడిగెను. పోయినది పోయినను ముందు పుట్టబోవు శిశువును గాపాడుమనియు, ప్రసవకాలమును నెరిగించెదననియు ఆమెభర్తయగు బ్రాహ్మణుడనెను. పుట్టబోవు శిశువును గాపాడకున్న నగ్నిప్రవేశము గావించెదనని అర్జునుడు ప్రతినపట్టెను. బ్రాహ్మణుడు ప్రసవకాలమును దెలుపగా నర్జునుడు శస్త్రములచేత కోటగట్టియుంచి యెవ్వ డెత్తుకొనిపోవునో యని చూచుచుండెను. శిశువు జనియించినతోడనే అగుపడకపోగా నర్జునుడు అగ్నిప్రవేశము సేయుటకు సిద్ధుడాయెను. ఇంతలో కృష్ణమూర్తిరాగా బ్రాహ్మణుడు సంగతి దెలిపెను. శిశువు లభించినయెడల అర్జునుడు అగ్నిప్రవేశ

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

ము సేయ బనిలేనకదా యని చెప్పి స్వామి అర్జునునితోడ బహుదూరమున గాఢాంధకారముగల చోటికి పిలుచుకొని పోయెను. ఆయంధకారమునకు భీతిల్లి యర్జునుడాచోట బోవుటకు కోరలేదు. భయము కలుగుచున్నదా యని చెప్పి స్వామి చక్రమును దలచగా భళభళమని మెరయుచు చక్రము వచ్చెను. అర్జునుడు ఊరడిల్లెను. ఇకముందు అహం, మమ, యనకుమని స్వామి చెప్పెను. వారట్లు పోయిపోయి యొకచోట ముక్తులు గొలువ నాదిశేషునిపై శయనించియుండిన భగవంతుని గాంచిరి. శ్రీకృష్ణమూర్తి సేవించెను. అర్జునుడు దండములు వేసికొనెను. బ్రాహ్మణుని బిడ్డలు తాతా యని పిలుచుచు స్వామిపైన యెక్కి పారాడుచుండిరి. అర్జును డిదేమియని యోజించుచుండగా స్వామి నవ్వి నేనే యీబిడ్డలను రప్పించితిని నీవు కోటకట్టినను ప్రయోజనము లేకపోయెనుగదా. ఇకముందు అహం మమ యనకుము. మీయిరువురను జూడగోరి యిట్లు చేసితిని మీరు నరనారాయణులు. మీయంధకారమునకు లోబడినవారి నిట్లుచేసిన మీరు వత్తురనియే యిట్లుచేసితిని మీరీ శిశువులను బిలుచుకొనిపొండి అని చెప్పగా కృష్ణమూర్తి శేషశాయికి మ్రొక్కి మునుపువచ్చినట్లె అర్జునుని చేతిని బట్టుకొనిపోయి యూరుచేరెను.

శ్రీకృష్ణమూర్తి యిట్లు పరిపాలించుచుండగా కరూశదేశేశుడును సాళ్వుని స్నేహితుడును అగు దంతవక్త్రుడు యుద్ధమునకు వచ్చెను. వైకుంఠుని ద్వారపాలకులు శాపముచే మొదటిజన్మమున హిరణ్యకశిపు హిరణ్యాక్షులై జనించిరి. రెండవజన్మమున రావణకుంభకర్ణులై జనించిరి మూడవజన్మమున శిశుపాల దంతవక్త్రులై జనించిరి శ్రుతశ్రవస్సు కొడుకు శిశుపాలుడు. ఆమె చెల్లెలు శ్రుతదేవ అను నామెకొడుకు దంతవక్త్రుడు. వాడు యుద్ధముచేసి రక్తము కక్కుకొని క్రిందపడెను. వానితమ్ముడు విదూరథుడు. వానినిసహా వధించి కిరీటకుండలములతో శిరము క్రిందబడవేసెను. స్వామి యిట్లు దంతవక్త్ర విదూరథులను దుష్టులను సంహరించెను ఎన్ని బ్రహ్మకల్పములకైనను భగవంతుని క్రీడలను సంపూర్ణముగ చెప్పుటకు సరిపడదు. మనకు అవకాశము లేదు. ఈ దశమస్కంధమును భక్తిశ్రద్ధాపురస్సరముగ వినినవారికి భగవంతుడు ధర్మార్థకామమోక్షములను చతుర్విధపురుషార్థముల నిచ్చును అని శుకుడు పరీక్షిత్తున కెరింగించెను.

శ్రీకృష్ణమూర్తి బ్రహ్మాదులచేత ప్రార్థింపబడి నిత్యవిభూతిని విడిచి లీలావిభూతికి వేంచేసిన భగవంతుడే యగుటచేత లోకక్షేమార్థమై యనేకకార్యము లాచరించి యటు పిమ్మట వైకుంఠమునకు బోవదలచెను. అట్లుతలచి తాను సంకల్పించిన కార్యములెల్లను చేయబడినవా యని యోజించి, దేవకీవసుదేవులకు తనయుడగుట, యశోదానందులయింట పెరుగుచు అనేక బాలక్రీడలు సల్పుట, దుష్టనిగ్రహము శిష్టపరిపాలనము చేయుట యిత్యాదికార్యములు జరిగినవికాని అవతారమునకు ముఖ్యోద్దేశమైన భూభారనాశము కాలేదని గ్రహించెను. దుష్టులగువారిని మాయజాలక బ్రాహ్మణులతోడ

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

గోరూపముతో కేడ్చుచు క్షీరసాగరమునకు వచ్చి శరణుచేసిన భూదేవియొక్క సంకటమును బాపదలచెను శ్రీకృష్ణమూర్తి కంసకాలయవనాదులను సంహరించెను. దుర్యోధనాదులను హతముగావించెను భూభారము తీరిపోయెను. ఇక వైకుంఠమునకు బోవుటకు ఆటంక మేమియునిన, తాను వైకుంఠమునకు బోవుటచేత ప్రభువులేనివారై యాదవులు అమార్గమున వర్తింతురనియు, అందుచేత వారి నీలోకమున నుంచరాదనియు, తనవారిని తానే సంహరింపవలెననియు, ధన, జన, శరీరబలములతో తులతూగుచుండు తనవారిజోలికి శత్రులెవ్వరును రారనియు, యదుకులనాశమునకు మార్గమెద్దియనియు యోజించుటే వైకుంఠమునకు పోనికారణము. శ్రీకృష్ణమూర్తి కొంత యోజించి యాదవులు సుందోపసుందులట్లు పరస్పర విరోధమున జచ్చుట మేలని తలచి యేదియో యొక జగడమును గల్పించ సంకల్పించెను. ఏవృక్షములైనను అగ్ని తాకుటచేత మండవలయును, వెదుళ్ళు ఒండొంటి రాపిడిచేత మండును. యాదవులును పరస్పర విరోధమున నశించి చావవలయునని స్వామితలచెను అట్లు తలచి యేమి చేసెనని పరీక్షిత్తు అడుగగా, శుకుడిట్లు చెప్పెను. శ్రీకృష్ణమూర్తి యీవిషయమున తాను నిందాపాత్రుడు కాకూడదనితలచి, ఆత్మగుణ సంపన్నులును బ్రహ్మజ్ఞానులును అగు బ్రాహ్మణులకు అపచార మొనర్చి వారిశాపమున సమూలముగనాశము గావలయునని యెంచెను. పైతెలుపబడినట్లు బ్రాహ్మణాపచారమున నాశముగలుగునని సకల వేదశాస్త్రముల యభిప్రాయము. ఇతరులు తిరస్కరింపరాని యదుకులమున కెవ్వరు శాపముగల్పించిరని పరీక్షిత్తు ఆశ్చర్యపడెను. భగవత్సంకల్పమాత్రమున నిగ్రహానుగ్రహశక్తి గలవారును, అణిమాద్యష్టసిద్ధులు గలవారును అగు మహర్షులెల్లరును పిండారక క్షేత్రమున నొకపుణ్యకాలమున నొక్కచోట గూడిరి అప్పుడాస్థలమునకు యాదవులుకూడ పోయియుండిరి. యాదవబాలురు పనుగు రొక్కచోట గూడి జాంబవతి కుమారుడును సౌందర్యవంతుడును అగు సాంబునికి గర్భిణీస్త్రీ వేషముగట్టి మహర్షుల చెంతకు వెళ్ళి యీయామె గర్భమునం దుండునది స్త్రీశిశువా పురుషశిశువా సెలవిండని యడిగిరి. మహర్షులందరు యేదేనియొకటి పుట్టునని వారలతో పోవక యీయామెకు పురుషశిశువు జన్మించవలయునని కోరుచున్నాము. ముందుగ తెలిసిన సంతోషముతోడ నుండవచ్చునని అడుగుచున్నామనిరి. భగవత్సంకల్పమున నొక మహర్షి ముసలము (రోకలి) పుట్టునసెను రోకలియా పుట్టునని వారడుగగా నామహర్షి యినుపరోకలి పుట్టునసెను. (పుట్టినసేమి దానిలో బియ్యము మొదలగునవి దంచవచ్చు ననుకొనిరి) ఆమహర్షులపుడు ఆరోకలి బియ్యము దంచునది కాదు. మీకులమును వేరుతోడ నాశమొనర్చునట్టిది అనిరి. పెద్దలయెడ నపచారములు సేయరాదు. శమ ప్రధానులు శాంతిరసప్రధానులై యుందురు. వారిని తిట్టినను కొట్టినను కోపించుకొనరు. అప్పటికట భగవంతునుండి యట్లు చేయుచున్నాడని తలంపుదురు

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation Kolkata. Digitization: eGangotri.

వారిలోపల నొకశక్తి యున్నది. వారు దానిని చూపుదురేని తోడనే భస్మమయిపోవలసిన దేను. వారిశక్తి వెలుపల వచ్చినయెడల కష్టము సంభవించును. సూర్యకాంతపురాతిని స్పృశించువెనచ చల్లగనుండును. దానిశక్తిని పరీక్షించుటకై సూర్యునియెదుట గొనిపోతిమేని వస్త్రమునందుంచుకొనియుండినను ఆవస్త్రమును గాల్చివేయును అని కాళిదాసుడనెను. సత్యసంకల్పుడగు స్వామిప్రేరణచేత మహాశాంతిమూర్తులైన మహర్షులు యాదవులకు శాపమొసగగా నాబాలురు రాజగు ఉగ్రసేనుడు యీసంగతి నెరిగిన కోపించునని భీతిజెందినవారై మహర్షులను మన్నింపుమని వేడిరి. మానోట వచ్చినది వాక్యమేగాన తప్పదనిరి. సాంబుని స్త్రీవేషము మార్చినప్పటికి ముసలము జనించెను. బాలురెల్లరును రోకటిని ఉగ్రసేనునికిజూపి జరిగినసంగతిని విశదపరచగా నతడు భయపడి శ్రీకృష్ణమూర్తిని బిలువనంపి సంగతి దెలిపెను మహర్షులసంగతి యగుటచేత నాకీవిషయము జక్కబెట్టుటకు శక్తిలేదనియు భగవత్సంకల్ప మట్లున్నదనియు కృష్ణమూర్తి యుత్తరమిచ్చెను వారపుడు ప్రార్థింపగా దానిని బాగుగ రాచి సముద్రమున గలుపుడని స్వామి యుక్తిచెప్పెను. వారట్లె దానినీటగలిపి భయవిముక్తులై యుండిరి. మహర్షుల శాపజన్యమైన ఆయినుపవాడిని ధరింపలేక సముద్రుడు దాని గట్టునకు తెచ్చెను. ఆయనుపపొడులు తుంగలై మొలచెను. రోకలిని రాచిరాచి కడపట మిగిలిన చిన్నభాగమును వారట్లె సముద్రమున బారవేసిరి. ఆముక్క నొకచేప మ్రింగగా జాలరి యొక్కడు దాని దరిగి గర్భమునసుండిన యినుపముక్కను దీసికొని బాణముకొన నుంచియుండెను. యాదవులు తమశాపమును మరచుచరకును కృష్ణమూర్తి కొన్నిదినములు ఊరకయుండెను. కృష్ణమూర్తి వైకుంఠమునకు బోవుటకు ముందాతని నొకపర్యాయ మావిభూతియందే దర్శింపగోరి నారదు డేతెంచెను. స్వామి యాసమయమున నింటలేకుండగా నారదమహర్షి ఆత డెచ్చటనని వసుదేవుని నడిగెను. అధికప్రసంగి యగు వాడింట నుండనేరడని వసుదేవమహారాజు నారదుని కెరిగించెను. నారదు డామాటలను విని రాజా నీ తప్పేమున్నది. సంబంధ మధికమయ్యేనేని మర్యాదయెక్కడ జరుగును పరబ్రహ్మమని యుండిన బిగువుచేయును అని పలుకుచుండగా కృష్ణమూర్తియును వచ్చి చేరెను. నారదముని కృష్ణమూర్తిని అతనియొక్క బంధువర్గమును జూచి యానందించి వారివద్ద సెలవుగైకొని వసుదేవునియొద్దకు వచ్చి పోయివచ్చెదననగా నారాజాతని కేదైన తత్త్వోపదేశము సేయుమని కోరెను. సకల తత్త్వోపదేష్టలకును ఆరాధ్యమూర్తియగువాడు నీపుత్రుడుగ నుండుటచేత అతనియొద్దనుపదేశము బడయరాదాయని నారదుడడిగెను. పుత్రవాత్సల్య ముండుటంబట్టియే నేనతనియొద్ద బాగుగ నుపదేశము బడయజాలనని వసుదేవు డనెను. నారదుడంతలకు వసుదేవా నేను స్వయముగ చెప్పనేల. పూర్వము మహాత్ములు చెప్పినదానిని చెప్పెదను వినుమని యిట్లు చెప్పనారంభించెను. (ధ్రువునితండ్రి) ఉత్తానపాదుడు.

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

అతనియన్న) ప్రియవ్రతుడు అతనికొడుకు అగ్నీధ్రుడు. అతనికి నాభి, అతనికి ఋషభుడు, ఆఋషభునకు నూర్గురు పుత్రులు, వారిలో పెద్దవాడు జడభరతుడు. ఋషభుని తొమ్మండ్రుగురు పుత్రులు నవఖండాధిపతులైరి. ఎనుబదియొకరు విశ్వామిత్రుని యట్లు యోగులగు బ్రాహ్మణులైరి కవి, హరి, అంతరిక్షుడు, ప్రబుద్ధుడు, పిప్పలాయనుడు, ఆవిర్హోత్రుడు, ద్రమిళుడు, చమసుడు, కరభాజనుడు అను మరి తొమ్మండ్రుగురు మహానుభావులు విరక్తులై సకలలోకంబులందును సంచరించుచు విదేహదేశమునకు వచ్చిరి అపరసూర్యులై భూసంచారము సేయుచు వచ్చినవారిని విదేహరాజగు నిమి పూజించి ఉపదేశము సేయుడని వేడగా వారొక్కొకరుగా నుపదేశించిరి. ఆసంగతి జెప్పెదను వినుము. మనుష్యదేహము దుర్లభమైనది. ఎనుబదినాలుగులక్షల జీవరాసులలో క్రిమికీటాది యోనులలో జన్మించియుండిన నేమి చేయవచ్చును ఈజన్మమును సార్థకముగ చేసికొనువారు పరమభాగవతులు. శరీరముచేత నైహికాముష్మికసుఖము లనుభవింపవచ్చు దీనిచేత శ్రవణమననాదులు చేసికొననగును. ఇట్టి శరీరము లభించిరయే యున్నది యిక తక్కువేమి అనుకొనరాదు. పైక్షణమునకు ఉండునో పోవునో. భగవద్గీత 7 అధ్యా॥ 17 శ్లోకమట్లు వైకుంఠునికి ప్రీతులైనవారి దర్శనము పరమదుర్లభము. వారివలన లభింపవలసిన విషయము లభింపకపోవడమే పాపము. కలియుగము మంచియుగము దానియందు గొప్ప అనుకూలమున్నది అట్టి యనుకూలము పైయుగములందులేదు. తెలియనివారు కలిని దిట్టుదురు. అశుద్ధ మనస్కులకు తప్పులే తోచును. పంది సువాసనగల పుష్పములతోనుండు తోటకు పోదు. అమేధ్యముండు చోటికే పోవును. సారాంశము గ్రహించువారు కలిని స్తోత్రముచేయుదురు. పైయుగములందు కష్టముచేత లభించు ఫలము కలియుగమున భగవన్నామ సంకీర్తనమున గలుగును. నూరు దోషము లుండినను ఒక్కగుణ ముండెనేని దానినే గ్రహింపవలయును. భగవన్నామము జపింపుడు మీవద్ద రానని కలియనుచున్నాడు అని ఆతొమ్మండ్రుగురు చెప్పిరి అని నారదుడు చెప్పగా వసుదేవుడు మనుష్యులు చేయుపాపము వారిని బాధించునే యని ప్రశ్న చేసెను. భగవదనుగ్రహముచేత సదాచార్యుని యుపదేశమును పొంది భగవంతుని ధ్యానించునెడ దయాళుడగు స్వామి ఆచార్యానుగ్రహమున పిలుచుచున్నాడని తలచి మనసున ప్రవేశించి కూర్చుండి అందుగల అశుద్ధమును తొలగించును. వసుదేవా భయపడకుమని నారదు డనెను. అనేకుల మనసుల నెట్లు శుద్ధపరుపనగునని వసుదేవుడు యోజించగా నతని జూచి వసుదేవా స్వామి నీకొడుకని తలపకుము భగవద్గీత 15 అధ్యా॥ 15 శ్లో॥ పిపీలికాది బ్రహ్మపర్యంతము నిండియున్నాడు అందుచేత నత డాకార్యము సేయ సమర్థుడు అని చెప్పి నారదుడు వీణాగానము సేయుచు పోయెను.

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation, Kolkata. Digitization: eGangotri.

ఉద్ధవోపదేశము

శ్రీకృష్ణమూర్తి నిత్యవిభూతికి వేంచేయుటకు ముందొకపర్యాయ మాతని దర్శింపగోరి నారదుడు ద్వారకకుపోయి స్వామిని దర్శించెను. పిమ్మట బ్రహ్మాదులును అట్లే కోరి ద్వారకకువచ్చి శ్రీకృష్ణ భగవానుని సేవించి స్వామీ నీయద్భుతమైన శక్తియెట్టిది. యజ్ఞము దానము సత్కర్మము మొదలగువానిచేత మనశ్శుద్ధికలుగదు ఎట్టి దురాచారుడైనను భగవద్గీత 9అధ్యా-31శ్లో. అట్లు అధ్యయనము, వేదములచేత కాని కార్యము భక్తిచేత కలుగును. నీవైభవ మేమనవచ్చును.జగదీశ్వరా యీవిద్యలచేత మనస్సు శుద్ధికాదు అది యట్లుండగా తపసుచేసి పెద్దలవద్ద భగవత్కథాశ్రవణము చేసి.భక్తి శ్రద్ధ నమ్మికలు కలిగి మననాదులుకలిగి యీడుపడువారియట్లు నీయందు భక్తితో మెలగువారును అగుదురని తలపవచ్చు.వాడు ఎట్టిదుష్కర్ముడైనను పతితుడైనను భగవద్గీత 9అధ్యా 30శ్లో అట్టు సాధువని చెప్పబడును-4అధ్యా 36శ్లో-వలె మహానురాచారుడైనను పాపియైనను స్వామికథలువిని యీడుపడినటులైన తరించును అని స్తుతించి బయలుదేరిరి. వచ్చిన కార్యమును చెప్పుడని స్వామి యడిగెను. స్వామీ శ్రీమచేత మిమ్మునిభూతికి రప్పించితిమి ఇచ్చట నే యుండదలచుచున్నారు. ఈలోకమునం దుండువారు పైలోకములకు రావలయునని కోరుటమాని యాలోకులు యిచ్చటికి వచ్చుటకు కోరవలసియుండును. ఈభూమికి అంతగొప్పను కలిగించరాదు. దీనిని మాలోకములకంటెను హెచ్చైనదిగ చేయరాదు ఎచ్చట నుండినను మీకేమియును కొరతలేదు. మాకును మాలోకములకును మహిమ తగ్గిపోవును. మీరీలోకమునయుండి సంసారి యట్లు వర్తించుచుండిన మాగతియెట్లగును అని బ్రహ్మాదులు విన్నవించిరి. ఈమాటలు విని శ్రీకృష్ణమూర్తి నవ్వి; బ్రహ్మా! అవతారకార్య మాయెను మరియును కొంతకార్య మున్నది దానిని పరిపూర్తి చేసి వచ్చెదను అని చెప్పి వారిని పంపివేసెను. ఈసంగతి ఉద్ధవునికి తెలిసెను. కుబ్జయింటికిని తన్ను సహా పిలుచుకొనిపోయినంతటి స్నేహితుడు పోబోవుచున్నాడని యెంచి యతని దర్శనమునకు పోయి యిట్లడిగెను.

ఉ- కృష్ణా రహస్యమును వెలిపుచ్చనా.

కృ- ఏరహస్యమును.

ఉ- స్వామీ: నీవు యాదవకులమును సంహరించి పోవునట్లున్నది అట్లుగాకున్న బ్రాహ్మణు లెల్లరును యేకముగగూడ నేల. యాదవులేలవారిని దుష్టప్రశ్న చేయవలయును. వారట్లు అడిగినను నీవుతుప్రసన్నుడైనను యెంచక వారట్లేల శపింపవలయును. వారట్లు శపించినను నీవైన దానికి ప్రతిక్రియచేయక భగవత్సంకల్పమంటివి. గాయత్రి జపమున సిద్ధులైనవారి మాటను త్రిప్పుటకు వల్లకాదంటివి. ఈకారణములచేత్త నీవుపోవు

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation Kolkata. Digitization: eGangotri.

టకు వ్యాజ మేర్పరచుకొంటివని తలచుచున్నాను.

కృ- నిజమే- నీమనసున నుండనిమ్ము

ఉ- స్వామీ నేనును యాదవకులమున జేరినవాడను. నన్నును సంహరించిపోయెదవు. (అని యేడ్చెను.)

కృ. ఏల యేడ్చెదవు

ఉ- నీయంఘ్రికమలములను విడిచి యరక్షణమైనను సహింపజాలను.

కృ- అట్లేర్పాటుచేసితిని ఏమి చేయనగును.

ఉ- నీయిచ్ఛానుసారముగనే చేయుము. నన్ను మాత్రము నీతోడ బిలుచుకొని పొమ్ము

కృ- ఉద్ధవా, అట్లు కోరకుము. ఈలోకమున నీవు నాకు మిగుల ప్రియుడవే కాని ఇట్లని నిన్ను విభూతి కిప్పుడు పిలుచుకొని పోనగునా (యిట్లనగా ఉద్ధవుడు యేడ్చి)

ఉ- స్వామీ నీతోడ బిలుచుకొనిపోవుటకు తగియుండను- నేజేసిన యనేకపాపములను క్షమింపవలయును. నీవు దండించిన దండింపవచ్చును క్షమించినను క్షమింపవచ్చును. నీవిరహమును అరక్షణమైనను సహింపజాలను.

కృ- ఉద్ధవా, మన యాదవకులమును సంహరించి పోవదలచితిని. నీవును ఆట్టి దుర్మరణమున బడయవలదు. అయితే నిన్ను నాతోడ బిలుచుకొనిపోవుటకు సరిపడదు. నీవు బంధువులు స్నేహితులు మొదలగువారియందలి స్నేహపాశమును త్రెంపుకొని వారియందలి మనసునుత్రిప్పి నాయందుంచుము. ఈభూమియందుండవలదు. నీవుబయలుదేరిపోయి అనేక దివ్యక్షేత్రములు తిరుగుచు పెద్దలవలన శ్రవణము చేసి మననాదులుచేసి యింకను మనశ్శుద్ధికలవాడవై పిమ్మట నావద్దకు రావచ్చును.

ఉ- స్వామీ నీవు నిశాసనమును మీరి నడువవు నాయందు మిత్రభావము కలిగియుండుటచేత సదుపదేశము గావించితివి నాకు నీయట్టివాడితరు డెవడు లభింపబోవుచున్నాడు. నాకేదియైనను తత్త్వోపదేశము చేయుము.

కృ- ఉద్ధవా, నిన్ను అందందు తిరుగుచు కాలము గడుపమంటి నెందుకో తెలియవుకదా- అట్లు సంచారము చేయుటచేత అందందుగల విశేషములు తెలియగలవు.

ఉ- అట్లు తెలియవలయునా.

కృ- అవధూత గీతను చెప్పెదను వినుము. యాదవా పూర్వమొకయవధూత (వివస్త్రుడైనసన్యాసి) మంచితరుణమున నుండువాడు అందందు సంచరించుచు రాగా యదు వతని జూచి తత్త్వోపదేశము చేయుమని వేడెను. అతడందులకు రాజా! నాకిరువదినల్గురు గురువులు గలరు నేను వారియొద్ద విషయములను తెలిసికొని అభ్యాసము చేయుచున్నాను. ఆగురువు లెవ్వరనగా, పృథివి, వాయువు, ఆకాశము, జలము, అగ్ని,

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation Kolkata. Digitization: eGangotri.

చంద్రుడు, సూర్యుడు, కపోతము, అజగరము, సముద్రము, పతంగము, మధుకరము, గజము, మధుహారి, హరిణము, మీనము, పింగళ, కురరము, అర్భకుడు, కుమారి, శర కారుడు, సర్పము, ఊర్ణనాభము, పేశకారికీటము, అను నిరువదినలుగురు గురువులు. వారి నాశ్రయించి సంగతి తెలిసికొంటిని ఏయేగురువులవలన నేయేగుణము గ్రహించితినన గా, పృథివి తనయందు మలమూత్రములు విసర్జించినను, లొన్న గుంట గావించినను చలింపకుండును జడమైనభూమి యిట్లు సహించుచున్నది. ఆమెవలన క్షమాగుణము నేర్చితిని. వాయువు సర్వదా సంచరించుచుండును. దేనితోను సంబంధపడకుండును. సుగంధము దుర్గంధము మన్యవచ్చినదేమి. ఎట్టి హీనజన్మమైనను మన్యవచ్చినదని యెంచి హర్ష శోకములు పొందరాదని గ్రహించితిని. ఆకాశము అంతటను నిండియున్నది స్వచ్ఛమైనదిగాన ప్రతిబంధకము కలిగించదు. అనగా, మనము యింకొకరికిని మధ్య ఆకాశముండినను వాకిని మనకును మరుగుపరచదు. దీనిచేత మిత్రభేదము చేయరాదనియు, సంచరించునపుడు సంబంధపడిపడక యుండవలయును అని గ్రహించితిని. జలము నకు స్వభావసిద్ధరుచికలదు. తేలిక మాధుర్యము కలదు. మన్ను చేరిన దీనిరుచి,రూపుమారును. ఆత్మ స్వతః సుందరమైనది ప్రకృతి చేరికచేత చెడును. దీనివలన నిది గ్రహించితి.అగ్ని తేజస్సుచేత దీపమునకును పచనము గావించుకొనుటకును,శ్రాద్ధక్రియలకును,శవమును గాల్చుటకు నుపయోగపడినను అశుద్ధముకాదు.అట్లే జ్ఞానము సంపాదించినయెడల యెట్లుండినను యెవ్వరితో చేరినను దోషములేదని గ్రహించితిని.చంద్రుడు తన కళలు శుక్ల పక్షమున వృద్ధియగుచు కృష్ణపక్షమున క్షీణమగుచుండినను దుఃఖించడు.అట్లే మనము మన స్థితిగతులు తగ్గినను హెచ్చినను దుఃఖింపరాదని గ్రహించితిని.సూర్యుడు ఎనిమిదిమాసము లు జలమును గ్రహించి వర్షాకాలమున వర్షించును- ఇతనియట్లు సంపాదించునపుడుసంపాదించి యిచ్చునపు డీయవలయుననియు సంపాదించినదంతయు తానే యుంచుకొనరాదనియు గ్రహించితిని.కపోతమువలన గతించినవారికై దుఃఖించిమనమును మనియుండరాదని తెలచుటకూడదని గ్రహించితిని. స్త్రీపురుషకపోతములు ఆహారసంగ్రహార్థము బైటపోయి యుండిన సమయమున వేటకాడొక్కడు ఆపక్షిపిల్లలను వలవేసి యందు దవిలించెను. ఆడుపక్షి యీసంగతి దెలిసి సంకటపడి తానును అందు ప్రవేశించెను. పురుష పక్షియును అట్లేపడెను. పోయినవాటికై దుఃఖించుటచేత పక్షులు సమూలముగ నశించెను. అజగరము అనగా కొండపాము. నోరు తెరచుకొని కదలక ఉండుస్థలముననే యుండును. భగవత్సంకల్పమున నోట పడుదానినే ఆహారముగ గ్రహింపవలసియుండును. ఇట్టిదాని నొక్కటిని మార్గమునజూచి దీనికెట్లు ఆహారము దొరకునో యని చూచుచుంటిని. భగవద్గీత 9అధ్యా. 22శ్లోకమున అన్యచింతలేనివారి యోగక్షేమములను వహించెదనని చెప్పిన స్వామి ప్రతిదినమును దానికాహార మొసగుచుండెను. అందువలన ఆహారార్థ

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

ము ఊరూరు తిరుగనేల. ఉండుచోటనే భగవంతు డిచ్చునని గ్రహించితిని. సముద్రము భగవద్గీత 2అధ్యా. 70శ్లో. అట్లు జలము వచ్చినను పోయినను భేదము లేకుండును. నీరు వచ్చి చేరవలయునని ప్రయత్నింపదు. రాకున్నను దుఃఖింపదు. అట్లే విషయసుఖము లు లభించినను లేకున్నను సమత్వమున నుండవలయునని గ్రహించితిని. పతంగము నిప్పు నుజూచి పండను భ్రాంతిచేత దానియందు ప్రవేశించి చచ్చును. అట్లే మనకు లేగని ప దార్థమునందు ఆశయుండరాదు. మన యోగ్యతను దెలిసికొని పోవలయును. లేకున్న యెడ నాశము కలుగును అని గ్రహించితిని. మధుకరము మంచి పదార్థమునందు ప్రవే శించి తేనెను సంపాదించుకొనును. దీనిచేత ఒకేచోటున సంపాదించుటకు యత్నింప రాదు ఒకరికి శ్రమకలిగించక అందందు కొంచకొంచముగ ఆశ్రయించి సంపాదింపవ లయునని గ్రహించితిని. గజము అడవియందు అడగక సంచరించుచుండి పెంటి యేను గువలన చిక్కుపడును. అందుచేత ఆడుదానిచేత జిక్కిన నిదేగతియని గ్రహించితిని. మ ధుహారి—వీడు తేనెటీగలు సంపాదించిన తేనెను దీసికొనిపోవును. ఈరీతినే తానును అనుభవింపక యొరులకును బెట్టకుండినయెడల ఆధనమును ఒరుడు గ్రహించుకొని పో వునని గ్రహించితిని. హరిణము వేటకాని గానమునకు జిక్కి వానిని సమీపించి మరణ మునకు ప్రాప్తమగును. ఈరీతిగనే గానమునందాశయుంచరాదు. అందునను స్త్రీప్రా టయందు అపేక్ష కూడ నేకూడదు. వారి మధురస్వరము మనసు నాకర్షించి భార్యాపు త్రాదులనుసహా విడువు మనును. హరిణదృష్టాంతమున నీసంగతి గ్రహించితిని. మీ నము దీనిని బట్టుటకై చెంబడివాడు ఏదో ఆహారము అమర్చును. ఆయాహారమున కా శజెంది మీనము వానివలలో జిక్కును. దీనిచేత అధికముగ ఉపచరించువారిని నమ్మరా దు. అట్టివారేదో మనసున నుంచుకొనియున్నా రనుకొనవలయునని గ్రహించితిని. పిం గళ=విదేహదేశమందలి యొకదాసి. అది యలంకారము చేసికొని యెవ్వడైనను తన యిం టికి వచ్చునా యను తలంపుతో తలవాకిట నిలబడి చూచుచుండెను. ఎవ్వరును రాకుం డుటగని, యింటిలోపల పోయెను మరియును తలచి వీధివాకిటయందు నిలబడెను. ఇ ట్లే లోపలను వెలుపలను దిరిగి తిరిగి అర్ధరాత్రియై రెండు గంటలగువరకు వేచియుండి తుదకు యెవ్వడును రానందున విసుకుజెంది నిరాశజెంది సుఖముగ నిద్రించెను. పురుషు నియొక్క ఆశ యుండువరకు దానికి నిమురపట్టలేదు. ఆయాశతీరగనే సుఖమైననిద్ర వ చ్చెను. ఇందుచేత ఆశయుండె నేని పరమదుఃఖ మనియును నిరాశ పరమసుఖమనియును గ్రహించితిని. కురరము ఈపక్షి కీచుకీచని కూయుచునుండును. వాయువునందు వచ్చు ప దార్థములనుతినును ఇదితన ఆహారమును తన్ను బాధించు యితరపక్షులకిచ్చి సుఖముగనుం డును మన మేపదార్థమును మనతోడ దీసికొనిపోరాదు. అట్లు పోయినను యెదుటవచ్చు వాని కీయవలయునని గ్రహించితిని. అర్భకుడు, వానికి దేహాభిమానము లేనందున వస్త్ర

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

ము కావలెనని మానావమానములు కలిగియుండుటచేత వస్త్రము కావలయునని తోచును అవిద్ధవలె అభిమానము లేకుండ ఉండుపక్షమున సౌఖ్యమని గ్రహించితిని. అప్పుడే నావస్త్రములు త్యజించితిని. కుమారి ఈమె రహస్యముగ వడ్లుదంచగోరి దంచ నారంభించెను. ఆమె చేతిగాజులు శబ్దించుచుండినందున ఆమె తనగాజులను విరుగగొట్ట నారంభించి, ఒక్కొక చేతికిని రెండేసి గాజులనుమాత్రి ముంచుకొని యింకను కొంత శబ్దించుచుండుటగని ఒక్కొక గాజు మాత్రి ముంచుకొని శబ్దములేక తన పని ముగించుకొనెను ఇందుచేత నేకార్యమునకైనను పదుగురు చేరిన పెద్దసంతలేగాని కార్యము కాదనియు,యిద్దరుచేరినయెడల ప్రసంగములు చేయుట చేత అప్పుడును కార్యము కాదనియు, ఒక్క రేకాంతముగనుండిననే కార్యమగుననియు గ్రహించితిని. శరకారుడు. వాడు బాణమును సానపట్టుచుండెను తనప్రక్కన బోవుచుండిన రాజునుసహా గమనింపక యేకాగ్రమునసుండి కార్యమునుచేయుచుండెను. ఆరీతిగ నే మనదృష్టి భగవంతునియందుంచినయెడల ప్రపంచము కన్నులకు కనుబడకుండునని గ్రహించితిని. సర్పము ఇదివరకినరంధ్రమున ప్రవేశించును. ఇల్లె యిది మనయిల్లని యొకదానిని అనుకొనరాదు. తటస్థించినచోట ప్రవేశింపవలెనని గ్రహించితిని. ఊర్ణనాభము అనగా సాలెపురుగు. ఇదితననోటినుండి తంతువులనుగల్పించి తనయిచ్ఛ వచ్చినపుడు లోనికిగొనును. భగవంతుడు జంతువులను సృష్టించి మరల తన గర్భమున నుంచుకొనుననుట యెట్లు సంభవమని తలచియుంటిని. ఈ చిన్నజంతువే యీకార్యము సేయునపుడు భగవంతుడు సేయడాయని గ్రహించితిని. భ్రమరము కీటమును దెచ్చి తినునపుడు ఆకీటము శరీరముచేత నిజముగ మారకున్నను భ్రమరమునే దలచుచుండుటచేత దానివలెనేఅగును. అట్లె జగత్సృష్ట్యాది కార్యములను జేయుచుండుస్వామిని తలచి ఆయనవలెనో, లేక ఆయనగనో కానచ్చునని గ్రహించితిని. అని యిట్లు అవధూత యదుసంవాదమును శ్రీకృష్ణమూర్తి ఉద్ధవుని కుపదేశించి, నీవందుసంచారముచేయుచు పోయి బదరికాశ్రమముచేరి యందు నాపాదతీర్థమును (అలకనంద అనుపేర బరగుతీర్థమును) దర్శించి యందు స్నానమాచరించి పాపపరిహారము గావించుకొని మనసును వాక్కును నాయందుచేర్చి కందమూలాదులను దినుచు యింద్రియములను జయించి తపము గావించి పరిశుద్ధాంతరంగుడవై యటుపిమ్మట త్రిగుణములను వదలి నాయొద్దకువచ్చి చేరదగునని తెలిపి కాలము అయినది కాన పొమ్మని యాజ్ఞాపించెను. జగదీశ్వరుడును, ఆపద్బాంధవుడును, దీనబంధువును అగు స్వామి యీరీతి యాజ్ఞాపించగా. ఉద్ధవుడు బయలుదేరి పోయి బదరికాశ్రమముచేరి భగవదాజ్ఞానుసారముగ వర్తించి మోక్షమును బడసెను. శ్రీకృష్ణమూర్తి ప్రభాసతీర్థమునకు పోవుదము రండని యాదవులను ప్రేరేపించి వారితోడ అచోటికిపోయెను ఎల్లవారును ద్వారకాపట్టణమున యోడలనెక్కి పశ్చిమ సముద్రమును దాటి అందు రథములెక్కి ప్రయాణమై

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

పోయి ప్రభాసతీర్థముచేరిరి. అచటికి బోయినవారెల్లరును తీర్థోపవాసము సేయవలసి యుండగా భగవన్మాయామోహితులైనవారు అట్లుసేయక సురదాగి మత్తులై జగడము లాడి యొండొరులను గొట్టుకొని యాప్రదేశమున మొలచియుండిన తుంగను పెరికి దానితో గొట్టుకొని వెదురుకంపను నిప్పుపుట్టి కాలిపోవునట్లు హతులయిరి. ఈజరిగిన దానినంతయును జూచుచుండిన బలరాముడు యోగనిష్ఠయందు గూర్చుండి అంనుచేత నగ్ని కల్పించి మండిపోయెను. యదుకులమువారెల్లరును శాపమున మడియవలసిన విధి యగుటచే శ్రీకృష్ణమూర్తియును బోవదలచి యొక యశ్వత్థవృక్షముక్రింద గూర్చుండెను. స్వామిపాదమును జూచి పక్షియని భ్రమించిన వేటకాడొకడు బాణము వేయగా నది స్వామికి తగిలెను. వాడాసంగతి దెలిసికొని స్వామిసమీపమునకు వచ్చి తెలియక చేసితినని చెప్పి యేడ్చెను ఓరీ నీవు చేసిన కార్యముకాదు. నేనే నీకట్లు తోపించినవాడను. నీవు నాయభిప్రాయమునే యొనర్చితివి. భయపడకుము. నాయిష్టమును సల్పినందున నాకిప్పుడు నీపై దయ కల్గెను. నీకు మోక్షమును దయచేసెదనని స్వామి వాని కభయప్రదానము సేయగనే వాడు సాక్షాత్పరబ్రహ్మమగు స్వామికి ముమ్మారు ప్రదక్షిణము గావించి మోక్షమును పొందెను. సారథి స్వామిని గానక వెదకికొనివచ్చెను. శ్రీకృష్ణమూర్తి కొంత శ్రమపడునటుల నటించెను. రథము తనంతటనే మింటికెగసిపోయెను. చక్రాద్యాయుధము లెల్లను దానివెంట జనెను. సారథి యాచిత్రమును జూచి ఆశ్చర్యపడుచుండగా శ్రీకృష్ణస్వామి యిటు లనెను సారథీ నీవుపోయి జరిగిన వృత్తాంతమును దెలిపి ద్వారకాపురియం దుండువారిని యేడుదినములకు పైగా నచ్చట నుండవలదని చెప్పుము నేను పోయిన పిమ్మట సముద్రమువచ్చి ద్వారకను ముంచివేయును అని చెప్పి యాతని బంపివేసెను బ్రహ్మాదు లెల్లరును పుష్పవృష్టి గురిపించుచు ఆకాశమున నిలచి, స్వామీ మాలోకము లెల్లను శూన్యములుగ నున్నవి. నీవు వేంచేయవలయును అని పిలిచిరి దేవదుందుభులు శబ్దించెను. స్వామి బ్రహ్మాదులచేత పిలువబడి స్తోత్రము సేయబడి నిత్యవిభూతికి వేంచేసెను. అర్జును డీసంగతి దెలిసి శేషించియుండు స్త్రీబాలవృద్ధులతోడ యింద్రప్రస్థపురము చేరెను. మధురాపట్టణమునకు అనిరుద్ధుని పుత్రుడగు వజ్రుడనువానికి పట్టాభిషేకము చేసెను. శ్రీకృష్ణనిర్యాణ మాదిగాగల సంగతులను అర్జును డెరిగింపగా ధర్మరాజాదులు పరీక్షిన్మహారాజా నిన్ను పట్టాభిషిక్తుని గావించి మహాప్రస్థానమార్గమున బోయిరి. స్వామి ప్రభువు. వారెదుగురును దేవతలు. వారును మూలస్థానము చేరిరి. ఈకథ పరమ మంగళమయినది అని శుకుడు పరీక్షిత్తున కెరిగించెను.

ద్వాదశస్కంధము.

శ్రీకృష్ణనిర్యాణమువరకు జరిగిన సంగతుల నన్నిటిని శుకు డెరిగింపగా భావికాలమున జరుగగలదానిని జెప్పుమని పరీక్షిత్తు కోరెను. పరీక్షిత్తునకు పిమ్మట రాజుల విస్తా

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation, Kolkata. Digitization: eGangotri.

రమును శుకు డెరిగించెను. పరియు నిట్లు చెప్పనారంభించెను (శ్రీకృష్ణమూర్తి నిత్య విభూతికి వేంచేయగనే కలి ప్రవేశించెను పాండవులును రాజ్యమును వదలిపోయిరి కలి ప్రారంభమున పరీక్షిత్తు రాజ్య మేలుచుండినందున నతని శక్తి చూపజాలకపోయెను. (ఈసంగతి ప్రథమస్కంధమున దెలుపబడెను) పరీక్షిన్మహారాజా కలి ప్రవేశముచేతి ధర్మము యిపుడె చెడియున్నది. కాలక్రమమున మిగుల చెడును. ఏరీతి చెడునని యడిగెదవా! రాజా కలి మిగుల దుష్టుడు. వానివలన సత్యముయొక్క మహిమ తప్పును. సూర్యోదయాది పున సూర్యోదయపర్యంతము అసత్యమే భార్యాభర్తల రెండవు అసత్యము అమరియుండును. భర్త భార్యకు నిజమైన మనసును నీయడు. లేనిపోనియాశలు కల్పించి అట్లాచరింపక కాలము గడపును. భార్య కార్యార్థమై తన భర్తయెడల మిగుల భక్తికలిగినట్లు నటించును. తండ్రిని తనయుడు, గురుని శిష్యుడు మోసపుచ్చజాలుదు. శౌచము (దేహశుద్ధి) లేదు. క్షమ మొదలేలేదు. గురుశిష్యులకు, పితాపుత్రులకు, భార్యాభర్తలకు కోపగుణముండును. క్రిందివారిపై దయాగుణములేదు. ఇట్టి సద్గుణములు తగ్గుటలోడనే ఆయువు క్షీణించును. వేదమున నూరు సంవత్సరములు ఆయువని యుండినను అట్లు జరుగదు. బలము క్షీణించును. (మూలమూలల ముక్కుద్దపుసాపు లుండుట యును దాని యౌవన వయస్సుబును వేసికొనుచుండుటచేత యీకాలపు బలహీనత వ్యక్తమగుచున్నది.) జ్ఞాపకశక్తి తగ్గును. (తాను అదిమును భుజించిన పదార్థములను యితరులడిగినపుడు మరపుచేత చెప్పుటకు వీలులేనికాలము ప్రాప్తించియున్నది. శాస్త్రార్థము లెట్లు జ్ఞాపకముండును.) రాజా యిట్లు సత్యశౌచశమాది గుణములు తగ్గగనే, భూసారము తగ్గును. అంతయేకాక పదార్థములకు రుచియునులేదు. దానిరసము తగ్గిపోవును. జ్ఞానభక్త్యాదులు గలవాడు క్షీణించుట, పరమపతితులు వృద్ధికి వచ్చుట తటస్థించును. రాజులు ప్రజలను సన్మార్గమున బ్రవర్తింప జేయరాదా యనిన వారర్థపరాయణులై యుందురు. బ్రాహ్మణులు చేయరాదా యనిన వారె ప్రథమమున కర్మమును విడుతురు. స్త్రీలు మహా ఆచారవంతురాండ్రై వ్రతముల సలుపుచు భక్తికలవారై యుండియు వారియొక్క స్వధర్మమయిన పతిభక్తి సున్న. ఒకడు తాను సుఖించునపుడు ఆహా నాయీశరీరము నాతండ్రివలన గలిగినది. దీనిచే నేనెన్ని సుఖము లనుభవించుచున్నానని తలచునా తండ్రి యేమైన మాటచెప్పినను నీకావిషయము తెలియదు. నీవూరకుండుము అనును. రాజా! పాండవులు కలియం దీరీతి యుండుటను జూచి మనమిచ్చట నుండుట మర్యాదగాదని పోయిరి. కాలము చెడెను ఇంకను చెడును కలి మిగుల ప్రాబాపత్యమును జూపగా దుష్టులు చేరి చెడుపుదురు. అధర్మము మిగుల వృద్ధిబొందగనే భగవంతుడు కల్కిరూపమున అవతరించును కలిచే నాక్రమింపబడిన మనుష్యులు మనుష్యులా, ఖలులేను. స్వామి గంగాయమునల మధ్యప్రదేశమున శంబళపుర గ్రామమున

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

విష్ణుయశస్సు అను బ్రాహ్మణతనయుడై కల్కి యను నామముతో నవతరించును అట్ల వతరించిన స్వామి యేమిచేయుననగా. ఉత్తమాశ్వము నారోహించి భూమండలమునకు ప్రదక్షిణము గావించును. అపుడు ధర్మద్రోహులను జంపుచు నచ్చును దుష్టుల ధర్మ ద్రోహులను జంపగా కలి మహిమను కృష్ణపక్షచంద్రునియట్లు క్షీణించును. ఇపుడు శుక్లపక్షమువలె వృద్ధియగును. శుక డిట్లు చెప్పగా రాజు భయపడి అసాధుల గతి తెలిసెను. యోగ్యులు సహా చెడుదురకదా. సాధు సహవాసులు సత్కులజులును చెడుదురే అని యడిగెను. కలిచే నాక్రమింపబడినవాడు వాని తోసికొనుటకును మార్గము న్నది. కలియందు ముఖ్యముగ జనులు పరమాత్మను మరతురు. భగవద్గీత 8 అధ్యా॥ 5 శ్లోకమట్లు స్వామి అంత్యకాలమందైనను తలపుమనెను. సుఖముగ నుండునపుడు నీస్నే హితులు బంధువులు బిడ్డలు మొదలగువారితో కాలము గడపుము. నీకు మరణకాలము ప్రాప్తించి (నడవలోవేసి) యుండగా, నీవు సంపాదించిన ధనములో నూన్గురు భుజించు చుండగా నీకొక్క గిరటెడు పాలుసహా నోటియందు దిగక అల్లాడు స్థితియందయిన ను నన్ను దలపుమనిరి. నడచునపుడు గోకుడిడి రక్తము వచ్చునపుడు రామాయనరాదా. పడినపుడు దలపరాదా. అట్లు చేసినను భగవంతుడు ఉత్తమగతిని కలిగించును కలిలో అట్లుకూడ చేయడు. కలిలో స్మరణతప్ప వేరు ఉపాయములేదు. కలియందు దేహము చెడును. అందుచేత ధర్మములు జరుగవు ద్రవ్యము అన్యాయముగ సంపాదింపబడును. దానిచే ధర్మము చెడును. మనసు చేతను ధర్మము చెడును స్వామిని హృదయమందుం చుకొనునెడల నరేడు దోషములను హరించును భగవత్కల్యాణగుణములను వినవలయు ను. ధ్యానము చేయవలయును. చెప్పవలయును. అతని పూజించవలయును. భగవంతు డు గొప్పవాడని చెప్పువారిని పూజించువారు పెద్దలని సత్కరింపవలయును. మనమును ఆదరింప ప్రాప్తుల మగుదుమా యని కోరవలయును. ఇట్లు చేయుచున్న భగవంతుడు అ నేక జన్మములందాచరించిన పాపమును పరిహారము గావించును. కలియందు భగవంతు ని వినా ఉపాయములేదు. తీర్థయాత్ర దానము జపము చేసినయెడల పుణ్యము కలుగదా యనిన యీయుగమున ఆకార్యముల శక్తి ప్రయోజనముకాదు. భక్తియుండదు. కాశీ యందుండువరకు అసత్యము చెప్పక ఉండవలయుననిన సరిపడదు. (సంకల్పము చెప్పున పుడు ప్రక్కన నుండువారిపై కన్ను పోవుచుండునా.) అట్లు చేసిన సంకల్పముచేత ప్ర యోజనమేమి. కాన భగవద్ధ్యానము అతని కథాశ్రవణము అతని కథలను చెప్పుటచేత మనశ్శుద్ధి కలుగును. పైదానిచేకాదు భగవద్గీత 17 అధ్యా॥ 20 శ్లో॥ చెప్పిన సాత్విక దానము చేయుటకు సరిపడదు. మనసు సరిగానుండదు. వేరు ఉపాయము లేదు. కాన రాజా! ఒక్కకార్యము సేయుము. నేజెప్పినట్లు సకల కలిదోషములను పరిహారము గా విధించుకొనుము. భగవంతుని ధ్యానింపుము. నీకు ఆయుస్సు తీరెను. నీకు అనేకసంగతు

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation Kolkata. Digitization: eGangotri.

లను దెల్పియుంటిని. వాటినెల్ల జ్ఞాపకముంచుకొని జాగ్రత్తతోనుండి ధ్యానింపుము. అట్లు జ్ఞాపకముంచి ధ్యానించితివేని యుత్తమగతిని బొందుదువు అని శుకు డెరిగింపగా యిట్టి దుష్టుడైన కలి భగవంతుని ధ్యానించినటులైన పోవునా యని పరీక్షిత్తు అడిగెను. శుకు డంనులకు, రాజా! కలియెడల ననేకదోషము లుండును. భగవంతుని ధ్యానించిన ను అతని నామోచ్చారణ చేసినను వారియొద్ద రానని చెప్పునట్టి గుణమున్నది. కృతయుగమున ధ్యానముచేత, త్రేతాయుగమున యాగముచేత, ద్వాపరయుగమున పూజచేత, కలిలో నామకీర్తనముచేత ఫలము గలదు. చూచుటకు కలి దుష్టుడని తోచుచుండును గాని విచారించి చూచినటులైన వానియందు గొప్పగుణ మున్నది. అందుచేత వానిచే నాక్రమింపబడినవారు భగవత్కథ విని స్మరించి ధ్యానించుచుండిన యెడల కలి దూరమైపోవును. మరియును యిట్టి కలియుగముపోయి త్రేతాయుగము ప్రాప్తించును. మరల వరుసగవచ్చి కలియుగము వచ్చును. ఇట్లె యుగములు మారుచుండును భగవద్గీత 8 అధ్యా॥ 17 శ్లో॥ అట్లు చతుర్యుగ సహస్రములైన బ్రహ్మ కొక్కపగలు, అంత రాత్రి. ఇట్టిదినములుగల బ్రహ్మయొక్క నూరుసంవత్సరములు భగవంతుని కొక్కపగలు, అంత మాత్రము రాత్రి అది మహాప్రళయకాలము. రాజా! నీకు యేడుదినములు గడచెను. చెప్పవలసిన విషయములు చెప్పితిని. నేను పోయెదను. సకల చరాచర ప్రపంచమును సృష్టి స్థితిలయములు చేయు నారాయణుడు ఆధారభూతుడై ధరించును. వాని యవతారములను లీలలను దెల్పితిని అని శుకు డనగా సకల సంగతులును జెప్పబడినవా యని రాజు అడిగెను. సంగ్రహముగ జెప్పితిని. బ్రహ్మదేవునికిని భగవంతుని కథలు సంపూర్ణముగ చెప్పుటకు సరిపడదు అని శుకు డనెను. మీరు తెలిపిన భగవత్కథలను భక్తితో నాకర్ణించునెడ కలిదోషహర మగునా యని రాజడిగెను. రాజా! సంసారమను సముద్రమున మునిగి వివేకములేక అల్లాడుచున్నాము. దీనిని దాటుటకు ఓడ యొకటి కావలయును. సాక్షాత్ భగవంతుని యవతారకథలను వినుటే ఓడ యగును. అవివేకముచేత మనము ప్రాకృతవస్తువులనుజూచి సంతోషించుచున్నారము. అట్లు ఆనందించుచుండినను పోవునపుడు ఒక్కదానినైనను తోడ గొనిపోనజాలము. ఈరీతి తోచదు. సంసారమను అడవియందు దుఃఖమను అగ్నిచేత కాల్చబడుచున్నాము. దీనియందు సుఖములేదు. యోచించునెడల సంసారమం దీదుపడుటకు మార్గముండదు. ఒక్కొకడు అట్లు తలచుట కారంభించిన ప్రపంచమెట్లు జరుగును. అందుచేత భగవంతుడు మాయనుంచుకొని యున్నాడు. అందుచేత స్వామీ! సుఖములేనిచోట సుఖముండునట్లు తోపించుచున్నాడు అని యతని ప్రార్థింపవలయు నని శుకు డెరిగించెను. శుకమహర్షీ! మీరు అనేకావతార విషయములను చెప్పుచువచ్చితిరి. భగవంతుని దెలిసికొని యతని ధ్యానింపవలసియుండుటచేత మీరు చెప్పిన విషయములయొక్క సారమును మరియును చెప్పవలయు

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

నని కోరుచున్నాను అని రాజడుగగా శుకుడు,వేదాంతతత్వమును పరబ్రహ్మ తత్వమును చెప్పి రాజా! కాలమాయెను. నేను పోయెదను. మృత్యువువచ్చును. జాగ్రత్తగ నుండుము. ఆకాలమున భగవంతుని మరవకుము అని చెప్పెను. పరీక్షిన్మహారాజపుడు శుకమహర్షి మొక్కి. పాదముల బట్టుకొని నమస్కరించి లేచి నిలిచి యంజలిబద్ధుడై ఆనందబాష్పములతో నిట్లనెను. ధన్యుడనైతిని మీచే ననుగ్రహింపబడితిని. ఇంతకంటెను నాకు గావలసిన దేమున్నది. నేను మిమ్ములను స్తోత్రము చేయుచున్నా ననుకొనవలదు. మీరు జ్ఞాత, స్వామిని దెలిసినవారు. ప్రపంచము, విషయసుఖములు అసారమని గ్రహించినవారు. సకలమును తుచ్ఛముని భావించువారు, మీరు యీకోటికేల రావలయును. నేనడిగిన విషయముల నేల చెప్పవలయును. 'తమబోటివారు మముబోటివారితోడ కలిసియుండుట మేము కడతేరుటకేను. ఇదియే అనుగ్రహము. అని యిట్లు భాగవతమును వినిన రాజుచేత నుపచరించబడి శుకుడు లేవగా ఋషులందరును లేచిరి. జనసంఘమున భగవద్ధ్యానము సేయుట కష్టముగాన నేకాంతమున భగవద్ధ్యానము సేయుమని శుక డెరిగింపగా రాజు ప్రదక్షిణము గావించెను. (అందరును ఆచటినుండి వెడలిపోయిరి. అందరు గురునియొద్ద సమయము నెరిగి ప్రశ్నచేసి సంశయపరిహార మొనర్చుకొనవలయును. వినవలసిన శాస్త్రార్థములను విని జ్ఞాపకముంచుకొని ఆచార్యుని యుపకారమును మరువరాదు. స్వామీ! మీచే ననుగ్రహింపబడితిని జ్ఞానము లభించినది. మనుష్యుడనైతిని- ఈయుపకారమునకు ప్రత్యుపకార మేమి సేయగలనని ఆచార్యునికి తమయొక్క ఉపకార స్మృతిని పరీక్షిత్తుని రీతిగా దెలుపవలయును)

శుకమహర్షి భాగవతము నుపదేశించి జాగరూకుడవై భగవద్ధ్యానము చేయుమని చెప్పి వచ్చియుండిన మహర్షులతోడ వెడలిపోవగా పరీక్షిన్మహారాజు భాగవత తత్వవిచారార్థము కట్టియుండిన మేడయందు ధ్యానముసేయుచు కూర్చుండి యుండెను. శమీకమహర్షి పుత్రుడు శృంగియను నతడు పరీక్షిత్తు తక్షకుడను మహాసర్పముచేత నేడుదినములలో చావవలయునని శపించియుండినందున నామహాసర్పము బయలుదేరి పోవుచుండెను. అట్లు పోవునపుడు మార్గమున కశ్యపప్రజేశ్వరుని సంధించి యెచటికి పోవుచున్నావని యడిగెను. పరీక్షిత్తును గాపాడబోవుచున్నానని యతడనెను. నావంటివాడు కరచినను కాపాడగలవా, అటులైన నీశక్తిచూపుమని యొక గొప్పవృక్షమును గరచెను. సర్పవిషమున నావృక్షము భస్మముకాగా కశ్యపప్రజేశ్వరుడు మంత్రోచ్చారణముచేసి యావృక్షము నెప్పటియట్లు గావించెను. తక్షకు డాశ్చర్యమొంది అయ్యా! మీ కారాజు బంధుడా అతనినేల రక్షించెదరని యడుగ నాప్రజేశ్వరుడు కొంత ద్రవ్యాశచేత నతని గావబోవుచున్నానని తెలిపెను. నేనే మీకు వలయుధనము నిప్పించెదను. నాకార్యమునకు భంగము గావింపవలదని తక్షకు డెరిగింపగా భగవత్ప్రేరణచేత కశ్యపుడు సమ్మతిం

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation, Kolkata. Digitization: eGangotri.

చెను. అర్జునుని మనుమడగు పరీక్షిత్తు యీకలికాలమున నుండరాదనియే భగవత్సంకల్పము. (ఆప్రజాపతికే దర్శ్యాశయుండగ నిక మనుష్యమాత్రులసంగతి నేల యనుకొనవలయును) తక్షకుడు బ్రాహ్మణరూపముతో పోయి పరీక్షిత్తు దర్శనార్థము వచ్చితినని ద్వారపాలకులతో జెప్పి లోపలబోయెను. బ్రాహ్మణ సన్నిధానమున తన ప్రాణముపోవుట శ్రేయమని యెంచి పరీక్షిత్తు ఆబ్రాహ్మణుడు తనయొద్దకువచ్చుట కంగీకరించెను. కపటబ్రాహ్మణుడు పండునీయగా రాజు దానిని వాసనచూచెను. ఆఫలమును భేదించుకొని యందుండి యొక చిన్నక్రిమి వెలుపల వచ్చెను రాజు దానిని త్రోయపోగా నది పెద్దసర్పమై యతని గరచి చుట్టుకొనెను. తక్షకుని విషాగ్ని చేత పరీక్షిత్తు దేహము భస్మమైపోయెను. అపుడు పుష్పవృష్టి కురిసెను. దేవదుందుభులు శబ్దించినవి. అప్సరసలాడిరి. విద్యాధరులు పాడిరి. బ్రహ్మయును దేవతలును మహర్షులును ఆశీర్వాదములు చేసిరి శౌనకాది మహర్షులారా. శుకుడు పరీక్షిత్తునకు జెప్పిన భాగవతమును మీకు చెప్పితిని. వ్యాసుడు యిట్టి యనేక పురాణములను రచించి భగవత్కల్యాణ గుణములను తెలిపెను.

మార్కండేయ చరిత్రము.

శుకమహర్షి పరీక్షిన్మహారాజునకు దెలిపిన భాగవతమును సూతపౌరాణికుడు శౌనకాదిమహర్షులకు చెప్పగా వా రిట్లనిరి. సూతపౌరాణికా, భృగువంశమున బుట్టినట్టి, అనగా మావంశమున బుట్టిన మార్కండేయుడు ప్రళయకాలమున సముద్రమున నల్లాడి వటపత్రశాయియయిన స్వామిని జూచెనని వినియుంటిమి. ప్రళయకాలమున నతడెట్లుండెను. అతడు ప్రళయము నెట్లు చూడగలిగెను అని యడుగగా సూతు డిటులనెను. శౌనకాదులారా మార్కండేయుడు తపముగావింపగా నరనారాయణులు ప్రత్యక్షమై నీకుగావలసినది యేమని యడిగిరి అందు కతడు నాకు దీర్ఘాయువు కలదు. భక్తియున్నది నీవు ప్రళయకాలమున వటపత్రశాయివై యుందువని విందును ఆ వైభవమును జూడగోరెదను. అనగా స్వామి నీవు చూడజాలవు భయపడుదువని చెప్పి అయినను మిగులకోరుచుండు మార్కండేయుని కోర్కెదీర్చునట్లు చెప్పి అంతర్ధానమాయెను. మార్కండేయుడు తపము గావించుచుండగా సముద్రము ఉప్పొంగి వచ్చెను. అతడు లేచి మరియొకప్రక్కకుపోవగా నాప్రక్కను సముద్రమువచ్చెను ఇట్లె నాల్గుప్రక్కలను సముద్రముకూడి పొంగి మార్కండేయుని తలకుపైగా పోయెను. అతడు సముద్రమునందలి సుడులందుబడుచు, తిమింగిలముల మత్స్యములనోటబడి వెలుపలవచ్చుచు అల్లాడుచుండగా వటవృక్షముయొక్క కొమ్మ యొకటి కనుపించెను. క్రింద వృక్షముండుననియు దానిని బట్టుకొన వచ్చుననియు తలచి మార్కండేయుడు క్రిందికి

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

దిగెను. వటవృక్షమురొక్క చిగురునందు స్వామి పరుండియుండె. సూర్యమండలము చంద్రమండలము స్వర్గలోకము బ్రహ్మలోకములు మునిగిపోయి యుండినందున అంతట నొకే యంధకారముగ నుండెను. అట్టి యంధకారమున వటపత్రశాయి యేరీతి గాను పించెననగా, స్వామియొక్క మేనికాంతి పదివేల మతాపులు వెలిగించినట్లు ప్రకాశించుచుండెను. ఆప్రకాశముచేత మార్కండేయుడు భగవద్దర్శనము చేసికొనగలిగెను. వటపత్రశాయి తనరెండుచేతులతో కాలుపట్టుకొని కాలిపెద్దవ్రేలిని నోటనుంచుకొని చీకుచుండెను. స్వామినఖములు పద్మరాగప్రభలట్లు ప్రకాశించుచుండెను. అతని దివ్య హస్తములతో పాదమును నోట నుంచుకొనియుండెను మార్కండేయు డాబిడ్డను జూచి పెద్దవాడగు తానే అట్లు అల్లాడుచుండ ఆశిశువుయొక్క ఆపదను యోజింప వలయునా అని యెంచి సమీపమునకుబోయి శిశువును జూచెను. ఆచిన్నబిడ్డ శ్వాసము నీడ్వగా మార్కండేయుడు చిన్నదోమవలె లోపలపోయెను. చిన్ననాసికారంధ్రమున నెట్లు రాగలిగితినని భార్గవుడు యోజించుచుండగా, నతనికి స్వామిగర్భమున అనేక సముద్రములు పర్వతములు సకలచరాచర ప్రపంచము కనుబడెను. అట్లు సకలలోకములను తన్నుసహా చూచుకొనెను. వెలుపల నొక్కటియును లేకుండెను. అనగా స్వామి ప్రళయమున అన్నిటిని గర్భమందుంచుకొని కాపాడును. ఆవిధమును జూపిరి. పిమ్మట మార్కండేయుడు మరియొక నాసికారంధ్రమూలముగ వెలుపలవచ్చి అల్లాడుచుండెను. తనప్రభావమును మరియును జూపుచుండినయెడల దీర్ఘాయువయినను అతడు మనజాలడనియెంచి స్వామి అంతర్ధానమాయెను. మాయికులు యింద్రజాలము చేయగా పిమ్మట యేమియును నుండనిరీతి, వృక్షము సముద్రము ప్రళయము మొదలగునవి యేమియును అగుపడలేదు. స్వామియును లేడు. అతడు మునుపటివలెనే బదరికాశ్రమమున తపమాచరించుచుండెను. స్వామి యిట్లు మార్కండేయుని కొక్క క్షణము ప్రళయముం జూపెను మార్కండేయుడు పరమశివునిచేతననేకవరములను బడసి, యతనిబిడ్డవలె నుండుటచేత పార్వతీశులవద్దకేగి జరిగిన సంగతి దెల్పి దీర్ఘాయుష్కలవాడనుగాననేను బ్రదుకగలిగి మిమ్ముజూడగలిగితినని చెప్పెను. అని సూతుడు శౌనకాదుల కెరింగించెను.మరియు నతడు సూర్యుడు ద్వాదశమాసములు సంచరించుట అతనితోడ ఒక్కొక్క నెలయందును బోవు దేవతలు ఋషులు అప్సరసలుమొదలగువారి సంగతిని వర్ణించి సూర్యుడు లోకరక్షణార్థము సంచారము చేయుటనుజెప్పెను. అట్లుచెప్పి శౌనకాదుల నుద్దేశించి శౌనకాదులారా: నేను తీర్థయాత్రార్థము వచ్చితిని. మీరీనైమిశారణ్యమున యాగ మాచరించుచుంటిరి- భాగవతము నన్నడిగితిరి. చెప్పితిని. శుకమహర్షి దీనిని చెప్పునపుడు నేనొకమూల గూర్చుండియుండి వినుచుంటిని. ఆసంగతులనె చెప్పితిని. మీరడుగగా మార్కండేయ చరిత్రమును జెప్పితిని ప్రతిదినమును ఉపాసింపవలసిన

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

సూర్యునిసంగతి జెప్పితిని. ఇక తీర్థయాత్రకు బోసలయును. అనగా వారు మీరు వేదవ్యాసశిష్యులు మహానుభావులు మాకుపదేశించితిరి అనిస్తుతించిరి. వారట్లనగా సూతుడు మీరునన్ను స్తుతింపబనిలేదు. నేనేమిమ్ము స్తోత్రముసేయవలయును పరీక్షిత్తుప్రార్థింపగా భాగ్యవశమున శుకు డెరిగించెను. నేనొక్కమూలనుండి వినుచుంటిని. అపుడు మనన మెట్లుచేయనగును వ్యవధిలేకుండెను. మీ రడిగినందువలనకదా నాకావిషయములెల్ల నే మననమునకువచ్చెను. మీపుణ్యమున నేనాసంగతిని ఆద్యంతము సాంతముగ జెప్పగల్గితిని అని శౌనకాదులను ప్రస్తుతించెను. ఈభాగవతమును ఆద్యంతము సాంతముగ వినినవారు సంసారసాగరముయొక్క గట్టెక్కినవారని సూతుడు సూచించెను. కొన్ని దినములువినుచుండి మధ్యయందు వదలివేసిన ప్రయోజనమేమి. నీటమునిగినవాడు ఒక్కజానమునిగిననేమి, గజము మునిగిననేమి, ఇట్లు మునుగనివాడే గట్టెక్కినవాడు. ఈ భాగవతముయొక్క ఒక లేక అర్ధ, పాతిక, పరక శ్లోకమును వినినను యెట్టిపాపియు పుణ్యాత్ము డగును. శౌనకాదులారా! యెట్టిపరీక్షిత్తు యెట్టిశుకుడు. ఆయడిగిన చెప్పిన స్వారస్యమేమి, శుకపరీక్షిత్తుల సంవాదమైన భాగవతమేమని చెప్పగలను. తత్త్వదీపము వెలిగించిరి. మనము వారికేమి యుపకృతి గావింతుము. కేవలబ్రహ్మానందమున మునిగి, ఆశవిడిచి భగవద్విషయమున నీడుపడి యెల్లవారికిని దీపమట్లుండు భాగవతమును దయచేసిన శుకునకు మనమందరమును గలిసి భక్తిశ్రద్ధాపురస్సరముగ నమస్కరింతము అని సూతు డెరిగింపగా అందరును వ్యాసపుత్రుని స్మరించి పరమాత్మను ధ్యానించి నమస్కరింతమనిరి. ఏభాగవత ప్రతిపాద్యుడైన స్వామిని బ్రహ్మాదులు వేదములు స్తోత్రము సేయుదురో సామవేదులు గానమొనర్తురో యోగులు హృదయాకాశమున ధ్యానింతురో బ్రహ్మ వేదములు యింకను యేపురుషుని ముగింపు తెలిసికొనలేదో అట్టివానికి అందరము నమస్కరింతమని అట్లె నమస్కరించిరి. సూతుడు వారితో గలసి నమస్కరించెను. శౌనకాదులు సూతుని ఉపచరించగా నతడు శ్రీమత్ భాగవతముయొక్క మహిమ చెప్పిరి. ఓబ్రాహ్మణులారా! భాగవతముతోసమమైన పురాణముండదు. దీనిలో సకలతత్త్వార్థము లుండును. కేవల భగవత్తత్త్వము లుండును వీనిమరవకుడు.

భాగవతప్రతిపాద్యమూర్తి మనకు గతి యనిరి.

ముగిసినది.

శ్లో॥ యదక్షర పద భ్రష్టం మాత్రాహీనంచ యద్భవేత్।
తత్సర్వం క్షమ్యతాం దేవ నారాయణ నమోఽస్తు తే॥

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

THE ARYAN WISDOM SERIES.

ఆర్య నీతి మత బోధ గ్రంథములు.

వాల్మీకిరామాయణము ఆరుకాండలు యెడమవైపు పుటలలో శ్లోకములు, కుడివైపు పుటలలో ఆంధ్రతాత్పర్యములుగ ముద్రింపబడినవి. కనుక, పారాయణమునకు, లేదా, కథను చదువుటకు అనుకూలముగ నుండును.

బాలకాండ	రు. 1-3-0	కిష్కింధకాండ	రు.	1-3-0
అయోధ్యాకాండ	2-5-0	సుందరకాండ		1-4-0
అరణ్యకాండ	1-3-0	యుద్ధకాండ		2-5-0

వాల్మీకిరత్నములు 1-3-0

సుందరకాండ వచనము 0-10-0

భగవద్గీత - శ్రీమాన్ పండిట్ టి లక్ష్మణాచార్యులవారి ఉపన్యాససంగ్రహ సహితము (తెనుగుప్రతి) రు. 1. 4-0

డిటో (అరవప్రతి) దీనిలో శ్లోకములు గ్రంథ, అరవ, తెనుగు లిపిలోను, అర్థము అరవభాషలో, అరవ అక్షరములతోను ముద్రింపబడినది రు. 1- 8-0

భగవద్గీత-రామానుజభాష్యముప్రకారము అర్థముగలది రు 0-10 0

విరాటపర్వము(అర్థసహితము)1-4-0 సభాపర్వము(అర్థసహితము) 1-4-0

రామకృష్ణ పరమహంస జీవితము, 610 ఉపదేశవాక్యములు రు. 0-10-0

ఆంధ్రమహాభారత రత్నములు లఘుటీకసహా రు. 0. 10-0

రైతుపత్రిక 1-వ వాల్యూం 1-4-0 2-వ వాల్యూం రు. 1- 4.0

ఈ ధరలలో వి. పి. పోస్టుకర్చులు చేరియున్నవి.

గట్టుపల్లి - శేషాచార్యులు,

శశిలేఖ ఆఫీసు, మద్రాసు.

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

MUSIC BOOKS

మిగుల మేలయిన సంగీత గ్రంధములు.

ఈ గ్రంథములు

గొప్ప విద్వాంసులగు మెసర్సు టి. సింగరాచార్యులు బ్రదర్సుచే

వ్రాయబడి

30 సంవత్సరములనుండి వాడుకలోనున్నవి.

ఇదివరకు అనేకవేలు విక్రయమైనవి.

1 స్వరమంజరి—(8-వ కూర్పు) ఇందు స్వరావళులు, హెచ్చుస్థాయి వరుసలు, అలంకారములు, పిళ్ళారిగీతములు, గీతములు, స్వరజతులు, మొదలగు నంశములు గలవు ... ... వెల రూ. 0-4-0

2 గాయకపారిజాతము—(7-వ కూర్పు) ఇందు విశేషస్వరావళులు, హెచ్చుస్థాయివరుసలు, జంటవరుసలు, 35 అలంకారములు, గీతములు, తాళపథకమునందమర్పబడిన వర్ణములు, ఆయా విద్వాంసులచేచెప్పబడిన కృతులు, రాగమాలికయు గలవు. ... ... వెల రూ. 1-0-0

3 సంగీతకళానిధి—(4 వ కూర్పు) ఇందు సంగీతశాస్త్ర లక్షణాంశములు, మేళకర్తలు, జన్యరాగ ఆరోహణావరోహణ క్రమములుగల రాగప్రకరణము, రసకాముది, అభినయదీపిక, దీక్షిత త్యాగరాజ ప్రభృతులచే చెప్పబడిన కృతులు, జావళులు, పదములు, ఇత్యాది అంశములు గలవు ... వెల రూ. 1-4-0

4 గాయకలోచనము—(2-వ కూర్పు) ఇందు స్వరప్రస్తారము, రాగప్రస్తారము. తాళప్రస్తారము, వేయిరాగములకు లక్షణము, అనేకపెద్దలు రచియించిన కృతులు ఇంక నశేక గొప్పయంశములు కలదయి యున్నది వెల రూ. 5-0-0

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

5 గాయకసిద్ధాంజనము—మొదటిభాగము, (2-వ కూర్పు) ఇందు ద్వావింశతి శ్రుతిస్వరూపము, శ్రుతిజాతివిభాగపథకము, మూర్ఛనా ప్రస్తారము, మేళకర్తలు, జన్యరాగములు, అకారాది ఛాయాస్వరూపములతో గూడిన కృతులు గలవు ... ... వెల రూ. 2-0-0

6 గాయకసిద్ధాంజనము—రెండవభాగము, ఇందు గాయక విద్వత్కవిజీవితములు, సంపూర్ణషాడవ, సంపూర్ణౌడవ, షాడవ సంపూర్ణాదిభేదములు గల రాగముల ఆరోహణావరోహణ క్రమములు, రాగప్రస్తారక్రమములు, ఛాయాస్వరములతో గూడిన దీక్షిత త్యాగరాజప్రభృతుల కృతులు, జావళ్ళు, హిందూస్థాని, తిల్లానలు, మొదలగు ననేకాంశములు గలవు ... వెల రూ. 3-0-0

7 గానేందుశేఖరము—ఇందు పూర్వభాగమున 72 మేళకర్తలకును, అందలి జన్యరాగములకును దాదాపుగా 350 లక్షణగీతములు, పిదప, తానములు, ఇంగ్లీషు స్వరములు, స్వరప్రస్తారవిషయముగలవు. ఉత్తరభాగమున త్యాగయ్యగారి కృతులు, పెద్దలుపాడిన పల్లవులు, జావళ్లు, రాగమాలికలు, తిల్లానలు, క్షేత్రియ పదములు స్వరపరచి వ్రాయబడినవి ఇది సుమారు 400 పుటలగ్రంథము. 3-8-0

8 శ్రీభగవత్సారామృతము—ఇందు శ్రీత్యాగరాజుగారు రచియించిన భజన సంప్రదాయకీర్తనములు గలపూర్వోత్తరభాగములును అందులకు సంబంధించిన ఇతరకృతులును గలవు ... ... వెల రూ 0-4-0

9 అవయవార్థకౌముది—ఇది సంగీతముకాదు. సాహిత్యగ్రంథము. ఇందు నానా శబ్దముల వ్యుత్పత్త్యర్థములు వ్రాయబడియున్నవి. ఆయాశబ్దములు జన్మించిన సంస్కృత ధాతువులును నిండుగలవు ... ... వెల రూ. 0-8-0

ఈ ధరలలో వి పి పి. కర్చులు చేరలేదు.

తచ్చూరు - నరసింహాచార్యులు,

గానోల్లాసినీశాల (శశిరేఖ ఆఫీసు)

నెం. 2, తంబునాయకళవీధి, మద్రాస్.

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

ఇతీవ తైః ప్రాంజలిభిస్తపస్విభిః
ద్విజైః కృతస్వస్త్యయనః పరంతపః ।
వనం సభార్యః ప్రవివేశ రాఘవః
సలక్ష్మణస్సూర్య ఇవాభ్రమండలం ॥ ౨౨

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే శ్రీమద్వాల్మీకీయే చతుర్వింశత్సహస్రికాయాం సంహితాయాం శ్రీమదయోధ్యాకాండే-ఏకోనవింశత్యుత్తరశతతమస్సర్గః.

అయోధ్యాకాండస్సమాప్తః.

అయోధ్యాకాండఫలశ్రుతిః.

కాండం ద్వితీయం శృణ్వన్ యః ప్రోక్తేన నియమేన తు ।
సోఽగ్నిసాయుజ్యమాప్నోతి పఠనాద్వాఽపి శాస్త్రతః ॥

ధ్యానశ్లోకః

సీతాదేవీయుతం వీరం సర్వభూషణభూషితం ।
సీతాపతిం హరిం ధ్యాయేత్ అయోధ్యాకాండ ఉత్తమే ॥

ఓం తత్సత్

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collecti

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.

Funding: Tattva Heritage Foundation,Kolkata. Digitization: eGangotri.

CC-0. Bhagavad Ramanuja National Research Institute, Melukote Collection.